అజామోదం తథా హింగు మాతులుంగద్రవైస్సహ,
కోలదాడిమతోయైర్వా మర్దితం గోళకీకృతం,
కర్షంచ భక్షయేన్నిత్యసప్తాహం వహ్నిదీప్తయే. 196

తా. సర్జక్షారము, యవక్షారము, టంకణక్షారము, పంచలవణములు, మిరియాలు, పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శొంఠి, ఓమము, ఇంగువ-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి మాదీఫలరసముతో మర్దించి పిదప రేగుపండ్లరసముతోగాని, లేక దాడింబపండ్లరసముతోగాని మర్దించి కర్షప్రమాణము మాత్రలుజేసి ఏడుదినములు సేవించిన అగ్నిదీపనమును గలుగంజేయును.

అగ్నిమాంద్యమునకు తామ్రభస్మయోగము

మృతతామ్రం కణాచూర్ణం తుల్యం క్షౌద్రైర్విమిశ్రితం,
నిష్కార్ధం భక్షయేన్నిత్యం దుష్టవహ్నిం ప్రదీపయేత్. 197

తా. తామ్రభస్మము, పిప్పళ్ళు-వీనిని సమభాగములుగ చూర్ణముజేసి తేనెలో గలిపి అర్ధనిష్కప్రమాణమును ప్రత్యహము సేవించుచుండిన దుష్టమైన అగ్నిమాంద్యమును హరింపంజేయును.

అగ్నిమాంద్యమునకు ఆర్ద్రికకల్పము

ఆర్ద్రికస్య రసం క్షౌద్రం పలమాత్రం పిబేదను,
యథేష్టం ఘృతమాంసాని సద్యో భవతి పావకః. 198

తా. ఒకపలము అల్లపురసములో నొకపలము తేనె గలిపి సేవించి పిదపయథేష్టముగ నేతిని, మాంసమును భక్షించిన తత్క్షణమున అగ్నిదీపమును గలుగంజేయును.

గోమూత్రే భృంగవాసానాం స్వరసేషు పృథక్పృథక్,
సప్తవారంచ మండూరం భృష్ట్వా సంచూర్ణ్య సూక్ష్మకమ్.
తచ్చూర్ణం వ్యోషచూర్ణేన సంమాంశేన ఘృతాన్వితం,
కేవలంవా నిషేవేత శీతలంచాశు నాశయేత్.
జీర్ణజ్వరం పాండురోగం శోథంచానలసాధనం,
(చికిత్సాసారసిద్ధసంగ్రహే)

తా. ప్రాతచిట్టెమును చూర్ణముజేసి కొలిమిలో నునిచి యూది గోమూత్రము, గుంటగలగర, అడ్డసరము అనువానిరసములలో ప్రతిదానిలో నేడేసిమార్లు వైచి పిదప దాని సెండించి సూక్ష్మముగ చూర్ణముజేసి దానికి సమముగ త్రికటుకచూర్ణము గలిపి

గాని. లేక కలపకగాని నేలితో సేవించిన శీతలము, పురాణజ్వరము, పాండువు, శోఫ వీనిని మాంరింపంజేయుటయేగాక అగ్నిదీపనమును గలుగంజేయును.

చింతామణిరసము

రసం గంధం మృతం శుల్బం మృతమభ్రం ఫలత్రికమ్. 201
త్ర్యూషణం జయపాలంచ సమం ఖల్వే విమర్దయేత్,
ద్రోణపుష్పీరసే భావ్యం శుష్కం తద్వస్త్రగాలితమ్, 202
చింతామణిరసోహ్యేష హ్యజీర్ణే శస్యతే సదా
జ్వరమష్టవిధం హంతి సర్వశూలహరః పరః. 203
గుంజైకంవా ద్విగుంజంవా హ్యామవాతహరఃపరః, (ఆయుర్వేదే

తా. శుద్ధిజేసినరసము, శుద్ధిజేసినగంధకము, తామ్రభస్మము, అభ్రకభస్మము త్రిఫలములు, త్రికటుకములు, శుద్ధిజేసిన నేపాళవిత్తులు - వీనినెల్ల సమభాగములుగ ఖల్వములో నునిచి తుమ్మిపూలరసముతో మర్దించి భావనజేసి ఎండించి వస్త్రగాలితము జేసి యొకగురిగింజయెత్తుగాని, లేక రెండుగురిగింజలయెత్తునుగాని సేవించిన సర్వాజీర్ణములు ఎనిమిదివిధములైన జ్వరములు, సర్వశూలలు, ఆమవాతము హరించును.

ఆదిత్యరసము

దరదంచ విషం గంధం త్రికటు త్రిఫలాసమమ్. 204
జాతీఫలం లవంగంచ లవణానిచ పంచవై,
సర్వమేకీకృతంచూర్ణ మమ్లయోగేన సప్తధా. 205
భావయిత్వా వటీ కార్యా గుంజార్ధప్రమితాబుధైః,
రసోహ్యాదిత్యసంజ్ఞోఽయ మజీర్ణక్షయకారకః. 206
భుక్తమాత్రం పాచయతి జఠరానలదీపనః,

తా. శుద్ధిచేసిన ఇంగిలీకము, శుద్ధిచేసిననాభి, శుద్ధిచేసినగంధకము, త్రికటుకములు, త్రిఫలములు, జాజికాయ, లవంగములు, పంచలవణములు, - వీనినెల్ల సమభాగములుగ ఖల్వములోనునిచి * ఆమ్లవర్గరసముతో నేడుమార్లు భావనజేసి అరగురిగింజ యెత్తును సేవించిన అజీర్ణమును హరింపంజేయుటయేగాక అగ్నిదీపనమునుసగా గలుగంజేసి దేనిని భక్షించినను పచనంబగునటులంజేయును.

అజీర్ణబలకాలానలరసము?

ద్విపలం శుద్ధసూతంచ గంధకంచ సమంమతమ్. 207

* ఆమ్లవర్గమనగ రేగు, దాడిమ, పులిచింత, పుల్లప్రబ్బలి, మాదీఫలము అనునవి,

లౌహం తామ్రం హరితాళం విషం తుత్థం సవంగకం,
పలప్రమాణంచ పృథగ్లవంగం టంకణం తథా. 208
దంతిమూలం త్రివృచ్చూర్ణ మేకైకం పలసమ్మితం,
అజామోదా యవానీ చ ద్విక్షారలవణానిచ. 209
పృథగర్ధపలం గ్రాహ్య మేకీకృత్యచ భావయేత్,
ఆర్ద్రికస్వరసేనైవ వింశతిః పంచకోలజైః. 210
దశధా భావయేత్తోయై ర్గుడూచీనాం రసైర్దశ,
సర్వార్థం మరిచం దత్వా కాచకుప్యాంచ ధారయేత్,
చణమాత్రాం వటీం కృత్వా ఛాయాయాం పరిశోషయేత్,
రసోఽజీర్ణబలకాలానలఏష ప్రకీర్తితః.
అనేకకాలనష్టాగ్నే ర్దీపనః పరమస్స్మృతః,
ఆమవాతకులధ్వంసీ ప్లీహపాండుగదాపహః.
ప్రమేహానాహవిష్టంభ సూతికాగ్రహణీ హరః,
శ్వాసకాసప్రతిశ్యాయ యక్ష్మక్షయవినాశనః. 214
ఆమ్లపిత్తంచ శూలంచ భగందర గుదోద్భవౌ,
అష్టోదరాణి ప్లీహంచ యకృతం హంతి దారుణమ్. 215
ఆకంఠం భోజయిత్వాతు ఖాదయేచ్చ రసోత్తమం,
అర్ధయామేన తత్సర్వం భస్మీభవతి నిశ్చితమ్. 216
చతుర్విధరసోపేతం మహాభోజనమిచ్ఛతః,
భోజస్య నృపతేః కాంక్షా భోజనే కృపయా కృతః. 217
గహనానందనాథేన సర్వలోకహితైషిణా,

తా. శుద్ధిచేసినరసము ౨ పలములు, శుద్ధిచేసినగంధకము ౨ పలములు, లోహభస్మము, తామ్రభస్మము, శుద్ధిచేసిన తాళకము, శుద్ధిచేసిన నాభి, శుద్ధిచేసిన మైలుతుత్తము, తగరభస్మము, లవంగములు, పేల్చినవెలిగారము, దంతివేరు, శుద్ధిచేసిన తెగడ-ఇవి దినుసు కొక్కొకపలము, అజామోదము, ఓమము, సర్జక్షారము, యవక్షారము, పంచలవణములు ఇవి దినుసు కర్ధపలము - ఇటుల వానినెల్ల ఖల్వములో నునిచి అల్లపురసముతో ౨౦ భావనలు, పంచకోలములరసముతో ౧౦ భావనలు తిప్పతీగెరసముతో ౧౦ భావనలుజేసి ఈ యౌషధమున కర్ధభాగము మిరియపుచూర్ణముగలిపి సెనగలంత మాత్రలుజేసి గాజుపాత్ర లోనునిచి నీడనెండించి యందొకదానిని సేవించిన చిరకాలముగనుండు అగ్నిమాంద్యము,

ఆమవాతము, ప్లీహము, పాండువు, ప్రమేహము, ఆనాహము, మలబద్ధము, సూతికా
హాని, కాసము, శ్వాసము, పడిసెము, క్షయరోగము, శరీరకృశత్వము, ఆమ్లపిత్తము, శూ
భగందరము, మూలరోగము, ఎనిమిదివిధములైన యుదరములు, దారుణమైన యకృత్ప్లీహ
ములు - వీనిని హరింపంజేయును. మఱియు నిది తృప్తిగ భుజింపఁబడిన యన్నప
నంతయు అర్ధఘాములోపల జీర్ణము గావించును. మఱియు నీరసము భక్ష్య భోజ
లేహ్య, శోష్య, రసయుక్తమైన మహాభోజనమునం దిచ్ఛగల భోజమహారాజుకు మిక్కి
టముగ భోజనేచ్ఛను గలుగంజేయుటకై సర్వలోకహితమును గోరునట్టి గహనానం
నాథుని చే జెప్పంబడియెను.

శంఖద్రావకము

లవణాని తథా క్షారాః ప్రత్యేకం పంచభాగకాః. 2
కాసీసం టంకణం తుత్థం గంధకం నింబకద్రవం,
తిలాపామార్గజం క్షారం ప్రత్యేకం వేదభాగకమ్. 2
నవసాగర సౌరాష్ట్రీ నిర్జికా నేత్రభాగికాః,
ఏతత్సర్వం సమాలోడ్య భావ్యం జంబీరనీరతః. 2
సరంధ్రే నలికాయంత్రే యామయుగ్మం విపాచయేత్,
శంఖద్రావో భవేదేష సర్వాజీర్ణనికృంతనః. 2
లోహపాషాణశంఖానాం ద్రావకోఽయం న సంశయః,

తా. పంచలవణములు, [1]సర్వక్షారములు - ఇవి దినుసుకు ౫ భాగములు, శుద్ధిజే
అన్నభేది, వెలిగారము, శుద్ధిజేసిన మైలుతుత్తము, శుద్ధిజేసిన గంధకము, నిమ్మపండ్లరసః
నువ్వులక్షారము, ఉత్తరేణుక్షారము-ఇవి దినుసుకు ౪ భాగములు, నవాసాగరము,
కారము, లేక తోవరిమన్ను, సర్జక్షారము-ఇవి దినుసుకు ౨ భాగములు-ఇటుల వీని
నేకముజేసి నిమ్మపండ్లరసముతో మర్దించి రంధ్రముతోగూడియుండు నళి
యంత్రమున రెండుఝాములు పాకముజేసిన శంఖద్రావకము సిద్ధంబగును.

---

1 సర్వక్షారములన—మొక్కము, కొడిసె, మోదుగ, ఏపి, దేవదారు, త
రేల, జిల్లేడు, బొంతజెముడు, కలిగొట్టు, క్రానుగ, అడ్డసరము, ఆరటి, చిత్రమూల
నేలమదుగుమాను, ఏట్టి కాంచనము, ఏడాకులయరటి, కూరనెల్లి, పూసగురువింద,
అనువానివేళ్ళను, ఫలములను, ఆకులను, కొమ్మలను ప్రత్యేకముగ కాల్చి బూడిదె జే
వలయు ననుట.

సర్వాజీర్ణముల నశింప చేయుటయేగాక ఇనుము, తాయి, శంఖము అనువానినిసగా నిస్సంశయముగ ద్రవింపజేయును.

—అజీర్ణములయందు పథ్యము—

శ్లైష్మికే వమనంపూర్వం పైత్తికే మృదురేచనం, 222
వాతికే స్వేదనంవాథ యథావస్థం హితంచ తత్,
నానాప్రకారవ్యాయామో దీపనాని లఘూనిచ. 223
బహుకాలసముత్పన్నా ముద్గా లోహితశాలయః,
విలేపో లాజమండశ్చ మండో ముద్గరసస్తథా. 224
ఏణోబర్హిశ్శశోలావః క్షుద్రమత్స్యాశ్చ సర్వశః,
శాలిం శాకంచ వేత్రాగ్రం వాస్తుకం బాలమూలకమ్. 225
లశునం వృద్ధకూష్మాండం నవీనం కదళీఫలం,
శోభాంజనం పటోలంచ వార్తాకం లలదంబుజమ్. 226
కర్కోటకం కారవేల్లం బార్హతంచ మహార్ద్రికం,
ప్రసారణీచచాంగేరీ తథైవ సువిషణ్ణకమ్. 227
ధాత్రీఫలం నాగరంచ దాడిమం యవ పర్పటాః,
ఆమ్లవేతస జంబీర మాతులుంగాని మాక్షీకమ్. 228
నవనీతం ఘృతం తక్రం సౌవీరక తుషోదకం,
ధాన్యామ్లం కటుతైలంచ రామఠం లవణం తథా. 229
యవానీ మరిచం మేంధీ ధాన్యకం జీరకం దధి,
తాంబూలం తప్తసలిలం కటుతిక్తో రసోపివా. 230
మందానలేప్యజీర్ణేచపథ్యమేతన్నృణాంభవేత్, (మాధవనిదానే)

తా. శ్లేష్మాధిక్యమువలన అగ్నిమాంద్యము, అజీర్ణము, విషూచి, భస్మకము అనునవి జనించును. ఐనను వానియందు తొలుత వమనము జేయించవలయును. మఱియు.పిత్తాధిక్యమున మృదువుగ రేచనమున కొసంగవలయును. వాతాధిక్యమున స్వేదనక్రియం జేయవలయును. ఇట్లులం జేసినహితకరంబుగనుండును. మఱియు పలువిధములైన* వ్యాయామములు, దీపన లఘుకర శాకాదికములు, దీర్ఘకాలముమీఁద ఫలించెడి పెసలు, ఎఱ్ఱబియ్యము, పేలాలమండము, పెసల మండము, జింక, నెమలి, కుందేలు, లావుకపక్షి, సన్నజాతిమత్స్యములు అనువానిమాంసము, గోలుగుకూర, వెదురుగొమ్ము, చక్రవర్తికూర,

* వ్యాయామ మన-సంచారము.

లేతముల్లంగిగడ్డలు, వెల్లుల్లి, పండినగుమ్ముడుకాయ, క్రొత్తఅరటికాయ, మునగకాయ, పొట్లకాయ, వంకాయ, తామరయగరులు, నక్కదోసకాయ, కాకరకాయ, బార్హాతము, అల్లము, గొంతెమగోరుకూర, పులిచింత, సువిషణ్ణకము, ఉసిరికకాయ, శొంఠి, కానింబ, యవలు, పర్పాటకము, పుల్లప్రబ్బలి, నిమ్మపండు, మాదీఫలము, తేనె, వెన్న, నెయ్యి, మజ్జిగ, రేగుపండు, కలి, కూటిసీళ్లు, కారము, నూనె, ఇంగువ, లవణము, ఓమము, మిరియాలు, మెంతులు, కొతిమెర్లు, జీలకఱ్ఱ, పెరుగు, తాంబూలము, కాచిననీరు, చేదు, ఒగరుగలరసము ఇవి అగ్నిమాంద్యము, అజీర్ణము అనువానియందు పథ్యకరంబులు.

అజీర్ణములయం దపథ్యము

విరేచనాని విణ్మూత్ర వాతవేగవిధారణమ్. 231
అతిరిక్తంచాధ్యశనం జాగరం విషమాశనం,
రక్తస్రుతిం శింబిధాన్యం మత్స్య మాంస ముపోదకమ్, 232
జలపానంచ విష్టంభం జాంబవత్సర్వశాలుకం,
కూర్చికాం మోరటం క్షీరం కిలాటీ దుష్టవారిచ. 23
విరుద్ధాసాత్మ్యపానానాం విష్టంభీని గురూణిచ,
అగ్నిమాంద్యేప్యజీర్ణేచ సర్వాణి పరివర్జయేత్. 23

తా. రేచనము, మల మూత్ర అపానవాతముల బంధించుట, అధికము భుజించుట, జాగరణము, విషమాశనము, రక్తస్రావము, శింబిధాన్యము, మత్స్యమాంసము, బచ్చలికూర, జలపానము, సెనగలుమొదలగు కడుపునుబ్బించెడి పదార్థములు, నేరేడ కలువదుంపలు మొదలగుసర్వదుంపలు, ఈనిన యేడుదినములకుపిదప పితుకబడినయావు పాలు, జున్ను, విరిచినపాలు, విరుగుడుజున్ను, దుష్టమైననీరు, విరుద్ధమైన అన్నపానములు, మలబద్ధకరద్రవ్యములు, జడపదార్థములు, అగ్నిమాంద్యము, అజీర్ణము అనువానియం దపథ్యకరంబులు.

ద్వాదశ ప్రకరణమ్.

త్రయోదశప్రకరణము.

కుష్ఠరోగనిదానలక్షణచికిత్సాదయః

శ్లో. మహాదేవం మహాత్మానం దేవేశం శేషభూషణం,
శంకరం పార్వతీనాథం నీలకంఠమహం భజే. 1

తాత్పర్యము. దేవతలలో పెద్దవాఁడు, మహాత్ముఁడు, దేవతలకు ప్రభువు, నాగాభరణుఁడు, భక్తులకు సుఖమునిచ్చువాఁడు, పార్వతీవల్లభుఁడు నగు నీలకంఠుని నేను భజియించెదను.

శ్రీనీలకంఠవంశాబ్ధిచంద్రమా బసవాహ్వయః,
వక్ష్యామి వృషరాజీయ మహం వైద్యశిఖామణిమ్. 2

తా. నీలకంఠమనెడి క్షీరసముద్రమునకు చంద్రుఁడై బసవరాజని పేర్కొనఁబడిన నేను వైద్యగ్రంథములో కడుశ్రేష్ఠంబైన బసవరాజీయమను నీగ్రంథముయొక్క త్రయోదశప్రకరణమును వచించుచున్నాఁడను.

కుష్ఠనిదానము

విరోధీన్యన్నపానాని ద్రవస్నిగ్ధగురూణిచ,
భజతా మాగతాం ఛర్దిం వేగాంశ్చాన్యాక్ ప్రతిఘ్నతామ్. 3
వ్యాయామ మతిసంతాప మతిభుక్త్వా నిషేవినాం,
శీతోష్ణలంఘనాహారాక్ క్రమం ముక్త్వా నిషేవినామ్. 4
ఘర్మశ్రమభయార్తానాం ద్రుతం శీతాంబుసేవినాం,
అజీర్ణాధ్యశనానాంచ పంచకర్మాపచారిణామ్. 5
నవాన్నదధిమత్స్యాని లవణామ్లనిషేవిణాం,
మాషమూలకపిష్టాన్న తిలక్షీరగుడాశినామ్. 6
వ్యవాయంచాప్యజీర్ణేఽన్నే నిద్రాంచ భజతాం దివా,
విప్రాక్ గురూక్ ధర్షయతాం పాపం కర్మచ కుర్వతామ్. 7
వాతాదయస్త్రయోదుష్టా స్త్వగ్రక్తం మాంసమంబుచ,
దూషయంతి సకుష్ఠానాం సప్తకో ద్రవ్యసంగ్రహః. 8
అతః కుష్ఠాని జాయంతే సప్తచైకాదశైవచ, (ఆయుర్వేదే

తా. క్షీరమత్స్యాదివిరుద్ధాన్నపానములు, ద్రవము, స్నేహము, జడత్వముగల యన్నపానములు సేవించుట, వాంతి మూత్రపురీషాదివేగముల నడ్డగించుట, భుజించిన తోడనే మిక్కుటముగ వ్యాయామముసేయుట, ఎండలోదిరుగుట, శీతలము, ఉష్ణముగలయాహారములను, లంఘనమును చెప్పఁబడినక్రమమునకు విరుద్ధముగ సేవించుట, వేఁడి, శ్రమ, భయము అనువానివలన పీడితుఁడై తత్క్షణమునశీతోదకమును ద్రాగుట, అపక్వమైన యన్నమును భుజించుట, భుజించినతోడనే మరల భుజించుట, వమన, విరేచన, వస్తి, స్వేద, నస్య, పంచకర్మల జేయునపు డుపచారము జేయుట, నవీనాన్నము, పెరుగు, మత్స్యములు, ఉప్పు, పులుసు, ఉద్దులు, ముల్లంగి, పిష్టాన్నము, నువ్వులు, పాలు, బెల్లము, అనువానిని సేవించుట, భుజించినయన్నము జీర్ణమగుటకుముందు మైథునము సేయుట, పగటియందు నిద్రించుట, గురుబ్రాహ్మణుల దిరస్కరించుట, పాపకర్మలు సేయుట-ఈకారణమువలన వాతాదిదోషములు ప్రకోపించి దుష్టంబులై త్వగ్రక్త మాంసోదకములం జెఱచి కుష్ఠురోగమును గలుగంజేయును. మఱియు కుష్ఠురోగము జనించుటకు వాత, పిత్త, శ్లేష్మములు, త్వగ్రక్తమాంసోదకములు అను నీయేడును ముఖ్యకారణభూతంబులు. అట్లగుటచే పదునెనిమిదికుష్ఠువులు జనించుచున్నయవి. అందు మహాకుష్ఠువులు ౭, క్షుద్రకుష్ఠువులు. ౧౧.

కుష్ఠరోగపూర్వరూపము

అతిశ్లక్ష్ణఖరస్పర్శ స్వేదాస్వేదవివర్ణతాః. 9
దాహః కండూస్త్వచిస్వాప స్తోదః కోఠోన్నతిః క్లమః,
వ్రణానామధికం శూలం శీఘ్రోత్పత్తిశ్చిరస్థితిః. 10
రూఢానామపి రూక్షత్వం నిమిత్తేఽల్పేపి కోపనం,
రోమహర్షో సృజః కార్ష్ణ్యం కుష్ఠలక్షణమగ్రజమ్. 11

తా. కుష్ఠురోగము గలుగబోయెడిస్థలమునుదాఁకిన మిక్కిలి నున్నగగాని, లేక గరగరయనిగాని యుండుట, ఆస్థానమున చెమటబట్టుట, లేకపట్టకుండుట, ఆస్థలము వివర్ణంబై తాపము, దురదగలుగుట, చర్మమున స్పర్శజ్ఞానము లేకుండుట, పొడిచినటుల పీడగలుగుట, కందిరీగగరచినటుల దద్దులులేచుట, ఆయాసమునుజెందకనే శ్రమ గలుగుట, వ్రణమున మిక్కుటముగ పోట్లుగలుగుట, వ్రణము శీఘ్రముగ జనించి చిరకాలంబుండుట, పుట్టినవ్రణము రూక్షగనుండుట, ఒకింతనిమిత్తమువలన ప్రకోపించుట, రోమాంచముగలుగుట, రక్తము నల్లగనగుట-ఇవియకుష్ఠురోగమునకు పూర్వరూపంబులు.

కుష్ఠరోగభేదములు

పుండరీకం సవిస్ఫోటం పామాన్యం గజచర్మకం,
కాకణం కచ్ఛకం ఋశ్యజిహ్వాకం చాష్టమం స్మృతమ్. 12
గళితంచ మహాకుష్ఠం కాపాలం చాప్యుదుంబరం,
మండలంచ విచర్చ్యాఖ్య వైపాదీ కిట్టిభం తథా. 13
చర్మదద్రు తథా సిధ్మ శతారుష్యం దశాష్టకం,
శ్విత్రికాఖ్యం విసర్పంచ వింశద్భేదాః ప్రకీర్తితాః. 14
(మాధవనిదానే)

తా. పుండరీకకుష్ఠము, విస్ఫోటకకుష్ఠము, పామాకుష్ఠము, గజచర్మకుష్ఠము, కాకణకుష్ఠము, కచ్ఛకకుష్ఠము, ఋశ్యజిహ్వాకకుష్ఠము, గళకుష్ఠము అన నీయెనిమిదియు మహాకుష్ఠములు. కపాలకుష్ఠము, ఉదుంబరకుష్ఠము, మండలకుష్ఠము, విచర్చికకుష్ఠము, వైపాదికకుష్ఠము, కిట్టిభకుష్ఠము, చర్మదద్రుకుష్ఠము, సిధ్మకుష్ఠము, శతారుష్యకుష్ఠము అనికుష్ఠరోగములు ౧౮ విధంబులు. మఱియు శ్విత్రకుష్ఠము, విసర్పకుష్ఠము అన నీరెంటితోడ కుష్టురోగము ౨౦ విధంబులు.

పుండరీకకుష్ఠలక్షణము

పుండరీక [1]దళా కారం శ్వేతం రక్తాద్ఘనం గురు,
[2]క్లేదం కండూ స్సరాగంచ పుండరీకం కఫాదికే (మాధవనిదానే). 15

తా. తామరరేకులవలెనుండుట, రక్తమువ్యాపించియుండువఱకు తెలుపుగ, దట్టముగ, బరువుగ నుండుట, నీరుగారుచుండుట, దురదగలుగుట, మధ్యమున రక్తవర్ణముగనుండుట-ఈలక్షణములుగలది పుండరీకకుష్ఠమని తెలియవలయును. ఇది కఫాధిక్యము వలన జనించును. (ఇది మహాకుష్ఠము.)

విస్ఫోటకకుష్ఠలక్షణము

స్ఫోట కండూ తీవ్రదాహా మరుణం స్నిగ్ధ పాండురం,
పాణి కుక్షీ రుజా క్లేదం కుష్ఠవిస్ఫోటలక్షణమ్. 16

తా. స్ఫోటకము, దురద, తీవ్రదాహముగలుగుట, ఎఱ్ఱగనుండుట, మెఱయు చుండుట, పాండురవర్ణముగనుండుట, చేతులు, కడుపు అనువానియందు పీడగలుగుట, నీరుగారుట-ఈలక్షణములుగలదివిస్ఫోటకకుష్ఠమని తెలియవలయును. (ఇది మహాకుష్ఠము.)

1 దళంతామ్రం శ్వేతరక్తం ఘనం గురుమ్, 2 గళగండ సరాగంచ.

పామాకుష్ఠలక్షణము

సూక్ష్మాశ్చ బహ్వ్యః పిటకా స్రావవత్యో గుణాన్వితాః,
దాహః కండూః కఫాజ్జాతా పామేత్యుక్త్వా చికిత్సయేత్. 17

(మాధవనిదానే)

తా. సూక్ష్మమైనట్టి పిటికలు మిక్కుటముగ గలిగియుండుట, పిటికలయందు తెల్లని పులినీరుగారుట, తాపము, దురదగలుగుట-ఈలక్షణములుగలది పామాకుష్ఠమని తెలియవలయును. ఇది కఫమువలన జనించును. (ఇది మహాకుష్ఠము.)

గజచర్మకుష్ఠలక్షణము

[1]అస్వేదం ఘనకండూశ్చ యన్మత్స్యశకలోపమం,
[2]బహుళం హస్తిచర్మాభం తత్కృష్ణం గజచర్మకమ్. 18

(మాధవనిదానే)

తా. చెమటపట్టకుండుట, మిక్కుటముగ ఉదరముగలుగుట, మత్స్యపుతునకలవలె నధికముగనుండుట, ఏనుగచర్మముతో సమానముగ నలుపువర్ణముగనుండుట-ఈలక్షణములుగలది గజచర్మకుష్ఠమని తెలియవలయును. (ఇది వాతశ్లేష్మాధిక్యమువలన జనించును. ఇది మహాకుష్ఠము.)

కాకకుష్ఠలక్షణము

యత్కాకచంచుకావర్ణం సపాకం తీవ్రవేదనం
త్రిదోషలింగం తత్కుష్ఠం కాకణం నైవసిధ్యతి. 19

(మాధవనిదానే)

తా. కాకిముక్కుతో సమానమైన వర్ణముగలదిగనుండుట, ఒకింతపాకము, తీవ్రవేదనగలుగుట, త్రిదోషలక్షణయుక్తంబుగనుండుట - ఈలక్షణములుగలది కాకణకుష్ఠమని తెలియవలయును. ఇది అసాధ్యము. (ఇది మహాకుష్ఠము.)

కచ్ఛుత్వక్కుష్ఠలక్షణము

రక్తం స్నిగ్ధం ఘనం శ్యామ మతికండూ కఫోద్భవం,
ఊరు కక్ష కటీష్వేవం కచ్ఛుత్వక్కుష్ఠకాహ్వయమ్. 20

(మాధవనిదానే)

తా. ఎఱ్ఱనై మెఱయుచుండుట, ఘనమై నల్లగనుండుట, కడుదురదగలుగుట, తొడలు, చంక, మొల అనువానియందు జనించుట-ఈలక్షణములుగలది కచ్ఛుత్వక్కుష్ఠమని తెలియవలయును.

---

1 అస్వేదనం మహావాస్తు. 2 తదేవకుష్ఠంచర్మాఖ్యం బహుళం హస్తిచర్మవత్.

ఋష్యజిహ్వకుష్ఠలక్షణము

కర్కశం రక్తపర్యంత మంతశ్శ్యావమం సవేదనం,
యదృశ్యజిహ్వ సంస్థాన మృశ్యజిహ్వం తదుచ్యతే. 21

తా. కఠినముగనుండుట, చుట్టూ నెఱ్ఱగనుండుట, మధ్యనల్లగనుండుట, వేదనతో గూడియుండుట, దుప్పినాలుకవంటి యాకారముగలదిగ నుండుట - ఈలక్షణములు గలది ఋష్యజిహ్వకకుష్ఠ మని తెలియవలయును. (ఇది మహాకుష్ఠము.)

గళకుష్ఠలక్షణము

జిహ్వకా కృష్ణవర్ణాయా హంతి సత్యం త్రిమాసకే,
పాదయోశ్చ తథా తాపో వళిస్త్ర్యంగుళికాపివా. 22
నాసాప్రస్వరభంగంచ గళత్కుష్ఠం త్రిదోషజం,
(మాధవనిదానే)

తా. నాలుక నల్లగనుండుట, కాళ్ళయందు తాపము గలుగుట, మూడంగుళముల ప్రమాణము వళులుగలిగియుండుట, ముక్కున నెత్తురుగారుట, స్వరము జెడుట - ఈలక్షణములుగలది గళత్కుష్ఠమని తెలియవలయును. ఇది త్రిదోషజనితంబగుటచే మూడుమాసములలో నిశ్చయముగ జంపును. (ఇది మహాకుష్ఠము.)

కపాలకుష్ఠలక్షణము

కృష్ణారుణకపాలాభం యద్రూక్షం [1]కర్కశంతను. 23
[2]వాతోత్థతోదబహుళం కాపాలకుష్ఠమీదృశం,
(మాధవనిదానే)

తా. నల్లనిమచ్చలు, ఎఱ్ఱనిమచ్చలు గలుగుట, రూక్షముగ, బిరుసుగ, సూక్ష్మముగ నుండుట, సూదులతో బొడుచునటుల మిక్కుటముగ పీడగలుగుట - ఈలక్షణములు గలది కపాలకుష్ఠ మని తెలియవలయును. (ఇది అసాధ్యము.) ఈకుష్ఠము వాతాధిక్యము వలన జనించును.

ఔదుంబరకుష్ఠలక్షణము

రుగ్దాహ రాగ కండూభిః పిత్తోత్థం లోమపింజరమ్. 24
ఉదుంబరఫలాభాసం కుష్ఠమౌదుంబరం వదేత్, (మాధవనిదానే)

తా. శూల, మంట, ఎఱుపువర్ణము, దురద అనువానితో వ్యాప్తమైయుండుట,

1 పరుషం. 2 కాపాలాంతోదబహుళం తత్కుష్ఠం విషమంస్మృతమ్.

వెంట్రుకలు *పీతరక్తాధిక్యముగ నుండుట, మేడిపండుచాయవలెనుండుట-ఈలక్షణములు గలది ఔదుంబరకుష్ఠమని తెలియవలయును. ఇది పిత్తాధిక్యమువలన జనించును.

మండలకుష్ఠలక్షణము

శ్వేతం రక్తం స్థిరం స్త్యానం స్నిగ్ధముత్పన్నమండలమ్. 25
కృచ్ఛ్రమన్యోన్యసంయుక్తం కుష్ఠం మండల ముచ్యతే,

(మాధవనిదానే)

తా. తెల్లగ, ఎఱ్ఱగ, కఠినముగ, దట్టముగ, స్నిగ్ధముగ, మండలాకారముగనుండుట, మండలము లొకదానితోనొకటి గూడియుండుట-ఈలక్షణములు గలది మండలకుష్ఠమని తెలియవలయును. ఇది కష్టసాధ్యము-ఈమండలకుష్ఠము కఫాధిక్యమువలనజనించును.

ప్రసూతికుష్ఠలక్షణము

అంగతోదో మండలాశ్చ దేహస్పర్శ నవిందతి. 26
తథా మారుతపిత్తోత్థం కుష్ఠం ప్రసూతికా క్వచిత్,

(మాధవనిదానే)

తా. అంగములలో సూదులతో బొడుచునటుల వేదన, మండలము గలుగుట, శరీరమున స్పర్శజ్ఞానములేకుండుట-ఈలక్షణములుగలది ప్రసూతకుష్ఠమని కొందఱు వచించెదరు. ఇదే గ్రంథాంతరేణ మహాకుష్ఠమని జెప్పంబడును. ఇది వాతపిత్తప్రకోపము వలన జనించును.

విచర్చికకుష్ఠలక్షణము

శ్వేత రక్తా ఘనా క్లిన్నా వాతపైత్తోద్భవా బహూ. 27
సకండూ దాహసంయుక్తాజ్ఞేయం కుష్ఠం విచర్చికా,

(మాధవనిదానే)

తా. దట్టమైన మచ్చలుగలిగి తెల్లగ ఎఱ్ఱగనుండుట, నీరుగారుచుండుట, దురద, మంట గలుగుట- ఈలక్షణములుగలది విచర్చికకుష్ఠమని తెలియవలయును. ఇది తఱచుగ వాతపిత్తాధిక్యమువలన జనించును.

వైపాదికకుష్ఠలక్షణము

శ్లేష్మవాతోద్భవం కుష్ఠం స్ఫుటితం తీవ్రవేదనమ్. 28
రూక్షారుణం పాణిపాదం ఖ్యాతం వైపాదికం వదేత్,

(మాధవనిదానే)

* అనఁగా ఎఱుపధికముగాఁగల పచ్చరంగు.

తా. పగిలియుండుట, తీవ్రమైన వేదనగలుగుట, చేతులు కాళ్ళు ఉష్ణముగ ఎఱ్ఱగ నుండుట-ఈలక్షణములుగలది వైపాదికకుష్ఠమని తెలియవలయును. ఇది వాత శ్లేష్మాధిక్యమువలన జనించును.

కిట్టిభకుష్ఠలక్షణము

శ్యావం కిణం ఖరస్పర్శం సకండూ పరుషం ఘనమ్. 29
వాతశ్లేష్మోద్భవం ఖ్యాతం కిట్టిభం కుష్ఠమీదృశం,

(మాధవనిదానే)

తా. మచ్చలు నీలవర్ణముగ బిరుసుగనుండుట, దురదగలుగుట, రూక్షగ దళముగ నుండుట-ఈలక్షణములుగలది కిట్టిభకుష్ఠమని తెలియవలయును. ఇది వాతశ్లేష్మాధిక్యము వలన జనించును.

చర్మదళకుష్ఠలక్షణము

రక్తం శూలం ఖరం కండూః క్లేదస్ఫోటం దళత్యపి. 30
స్పర్శం సహ్యం ఘనం స్నిగ్ధం కుష్ఠం వై చర్మకం వదేత్,

(మాధవనిదానే)

తా. ఎఱ్ఱనిమచ్చలుగలుగుట, శూలయుక్తమై బిరుసుగనుండుట, దురదగలుగుట, నీరుగారుట, బొబ్బలులేచుట, పగులుట, తాఁకిన వేదనలేకుండుట, దట్టముగనుండుట, మెఱయుట-ఈలక్షణములుగలదిచర్మదళకుష్టమని తెలియవలయును. (ఇదిమహాకుష్ఠము.)

దద్రుకుష్ఠలక్షణము

కండూమద్భి స్సరాగై శ్చ గండై రలసకంచితమ్. 31
పిటికా మండలాశ్శుభ్రా దద్రూః పిత్తకఫోద్భవం,

(మాధవనిదానే)

తా. వ్రణములు దురదతోఁగూడి ఎఱ్ఱగనుండుట, అలసకమువలెనే వ్యాపించి యుండుట, పిటికలు గుండ్రముగ తెల్లగనుండుట-ఈలక్షణములుగలది దద్రుకుష్ఠమని తెలియవలయును. ఇది కఫపిత్తప్రకోపమువలన జనించును. (ఇది మహాకుష్ఠము.)

సిధ్మకుష్ఠలక్షణము

శ్వేతం తామ్రంచ తనుయద్రజోఘృష్టం విముంచతి. 32
*వాత శ్లేష్మోద్భవం సిధ్మ మలాబుకుసుమోపమం,

(మాధవనిదానే)

తా. తెలుపు, ఎఱుపుగలిసిన సూక్ష్మపుమచ్చలుగలుగుట, ఒరసికొనిన పిండివలె

---

* ప్రాయేణోరసి తత్సిధ్మ.

రాలుట, ఆనుగపువ్వులతో సమానముగనుండుట (తలుచుగ అట్టున్నంటే జనించుట) - ఈలక్షణములు గలది సిధ్మకుష్ఠ మని తెలియవలయును. (ఇది వాతశ్లేష్మాధిక్యమువలన జనించును.)

శతారుష్యకుష్ఠలక్షణము

రక్తశ్యావం ఘనం క్లేదం స్నిగ్ధం కండ్వార్తిదాహకమ్. 33
పిత్తశ్లేష్మోత్థితం కుష్ఠం శతారుష్యం బహువ్రణం,

(మాధవనిదానే)

తా. మచ్చలెఱుపుగ, నలుపుగ, దట్టముగనుండుట, నీరుగారుచుండుట, మెఱయుచుండుట, దురద, శూల, మంట, అనేకవ్రణములుగలుగుట-ఈలక్షణములు గలది శతారుష్యకుష్ఠమని తెలియవలయును. ఇది పిత్తశ్లేష్మాధిక్యమువలన జనించును.

శ్విత్రకుష్ఠలక్షణము

శంఖవర్ణం భవేచ్ఛ్విత్రే సాధ్యం సర్వాంగగోపివా. 34
శుష్కాంగే కృచ్ఛ్రసాధ్యంచ గుహ్యపాణితలాసుగం,
అగ్నిదగ్ధమసాధ్యం స్యాత్తథా వర్జ్యం చిరంతనమ్. 35

(మాధవనిదానే)

14 తా. *శ్విత్రకుష్ఠము శంఖవర్ణముగలదై సర్వాంగముల వ్యాపించి యుండిన అసాధ్యంబనియు, శరీరమంతట వ్యాపించి శరీరముకృశించియుండిన కష్టసాధ్యంబనియు, గుహ్యము, అరచెయ్యి అనువానియందు జనించి అగ్నివలె మండుచుండిన అసాధ్యంబనియు తెలియవలయును. మఱియు చిరకాలముగనుండు కుష్ఠువునగా అసాధ్యంబు. (ఇది వాతపిత్తాధిక్యమువలన జనించును.)

కుష్ఠరోగసాధ్యాసాధ్యములు

ఉదుంబరం తత్సదృశం శ్విత్రంస్యాచ్ఛంఖసన్నిభం,
కాకణం పక్వగుంజాభం చర్మాఖ్యం గజచర్మవత్. 36
పుండరీకం స్వసంజ్ఞాభం ఋశ్యజిహ్వం తథైవచ,
బహువ్రణం శతారుష్యమేకాఖ్యం మత్స్యశుక్తివత్. 37
పాణిభేద శ్చర్మదళం పాదభేదో విపాదికా,
దశైతాని నసాధ్యంతే శేషాణ్యష్టౌచ సాధ్యవత్. 38
కపాల మసితం రూక్షం విస్ఫోటాఖ్యం విసర్పవత్,
కిట్టిభం కిణవచ్ఛ్యామం దద్రుస్స్యాత్త్వచిపాకితా. 39

---

* శ్విత్రకుష్ఠ మన-శిబ్బెము.

తుంబీపుష్పనిభం సిధ్మ స్నిగ్ధం స్యాన్మండల స్థిరం,
విస్ఫోటదారుణా పామా సామస్రావా విచర్చికా. 40

తా. ఉదుంబరకుష్ఠము మేడిపండువర్ణముగ, శ్విత్రకుష్ఠము శంఖవర్ణముగ, కాకణకుష్ఠము పండిన గురివిందవర్ణముగ, గజచర్మకుష్ఠము ఏనుగుతోలుతో సమానముగ, పుండరీకకుష్ఠము తెల్లతామరపువ్వుతో సమానముగ, ఋశ్యజిహ్వాకుష్ఠము దుప్పినాలుకతో సమానముగ, శతారుష్కకుష్ఠము బహువ్రణయుక్తముగ, ఏకాఖ్యకుష్ఠము మీనుచిప్పతో సమానముగ, చర్మదళకుష్ఠము నరచేతులు దళమై పగిలినట్టుగ, వైపాదికకుష్ఠము కాళ్లు పగిలినట్టుగ నుండును ఈపదియు నసాధ్యంబులు. కపాలకుష్ఠము నల్లనై రూక్షముగ, విస్ఫోటకకుష్ఠము విసర్పితో సమానముగ, కిట్టిభకుష్ఠము మచ్చలతోగూడి నల్లగ, దద్రుకుష్ఠము పొక్కులతో గూడినదిగ, సిధ్మకుష్ఠము సొరపువ్వుతో సమానముగ, మండలకుష్ఠము మెరుపు, కాఠిన్యముగలదిగ, పామాకుష్ఠము దారుణమైన పొక్కులతోగూడినదిగ, విచర్చికాకుష్ఠము పులినీరును కార్చునదిగనుండును. ఈ యెనిమిదియు సాధ్యంబులు.

కుష్ఠరోగచికిత్సాక్రమము

స్విన్నస్నిగ్ధస్యమోక్తవ్యాః కుష్ఠినో బలినస్సిరాః,
కుష్ఠి వక్షః క్షతం పాత్యం శృంగాలాబు జలూకసైః. 41
పునఃపునశ్చ వమనం రేచనంచ ముహుర్ముహుః,

తా. సర్వకుష్ఠములయందు దార్ఢ్యముగలవానికి శరీరమున జెమటం దీసి చమురు బట్టించి సిరావేధనముగాని, లేక అలొమ్మున గత్తివాట్లువేసి కొమ్ములు, సొరకాయబుఱ్ఱలు, జలగలు అనువానితో రక్తస్రావమునుగాని జేయించవలయును. మఱియు కుష్ఠరోగమున పలుమారు వమన విరేచనంబుల కొసంగవలయును.

సర్వేషాం కుష్ఠినామాదౌ పంచకర్మ సమాచరేత్. 42
పక్షేపక్షేచ వమనం మాసేమాసే విరేచనం,
షణ్మాసేచ సిరామోక్షః నస్యం సప్తదినాంతరే. 43
ఇదం చిరస్థిరే కారం లేపనంచ త్ర్యహాం చరేత్,

తా. చిరకాలముగనుండు సర్వకుష్ఠములయందు తొలుత పంచకర్మలు అనఁగా, ప్రతి పక్షమునకొకతూరి వమనంబును, ప్రతిమాసమునకొకతూరి విరేచనంబును, ఆరుమాసములకొకతూరి * సిరామోక్షణమును, ఏడుదినములకొకతూరి నస్యంబును, మూడుదినములకొకతూరి లేపనమును చేయవలయును.

* సిరామోక్షణ మన నరమును వేధించుట.

వాతాదిభేదకుష్ఠలక్షణము

వాతజం సక్రిమిశ్యామం వేదనారుణవర్ణవత్. 44
సదాహం స్వేదసంయుక్తం రక్తం కుష్ఠంతు పిత్తజం,
స్నిగ్ధకం పిచ్ఛిలం గౌరం కండూయుక్తంచ శీతలమ్. 45
లక్షణం కఫకుష్ఠస్య సంమిశ్రంతు త్రిదోషజం,

తా. వాతమువలన జనించిన కుష్ఠువు క్రియలతోఁగూడి వేదనాయుక్తమై నల్లగ గాని, లేక ఎఱ్ఱగగాని యుండును. పిత్తజకుష్ఠువు తాపము, చెమట, ఎఱుపువర్ణముగలదిగ నుండును. శ్లేష్మజకుష్ఠువు మెరుపు, బంక, గౌరవర్ణము, నవ, శీతలముగలదిగనుండును. త్రిదోషజకుష్ఠువు వాత, పిత్త, కఫలక్షణయుక్తంబుగనుండును. (అది అసాధ్యము.)

కుష్ఠరోగసాధ్యాసాధ్యంబులు

సాధ్యం త్వగ్రక్తమాంసస్థం వాతశ్లేష్మాధికంచ యత్. 46
మేదసి ద్వంద్వజం యాప్యం వర్జ్య మజ్జాస్థి సంశ్రితం,
క్రిమి హృల్లాస మందాగ్ని సంయుక్తం యత్త్రిదోషజమ్. 47
ప్రభిన్నం ప్రసృతాంగంచ రక్తనేత్రం హతస్వరం,
పంచకర్మగుణాతీతం కుష్ఠంహంతీహకుష్ఠినమ్. (ఆయుర్వేదే) 48

తా. త్వక్, రక్త, మాంసధాతువులవఱకు వ్యాపించియుండుకుష్ఠువును, వాతకఫములు ప్రధానంబుగనుండు కుష్ఠువును సాధ్యంబులు. మఱియు మేదోధాతుగతకుష్ఠువు, ద్వంద్వజకుష్ఠువు యాప్యంబులు. మఱియు మజ్జ, అస్థులవఱకు వ్యాపించియుండుకుష్ఠువు, శుక్రధాతుగతకుష్ఠువు, మఱియు క్రిమి, హృల్లాసము, మందాగ్ని అనువానితోఁ గూడి యుండు కుష్ఠువు, త్రిదోషజకుష్ఠువు అసాధ్యంబులు. కుష్ఠము పగిలి నీరుగారుచుండుకుష్ఠురోగియు, ఎఱ్ఱనినేత్రములుగాని, లేక హీనస్వరముగాని గలకుష్ఠురోగియు, వమనవిరేచనాదిపంచకర్మల కనర్హుండగు కుష్ఠురోగియు మృతిజెందెదరు.

అసాధ్యకుష్ఠలక్షణము

గుహ్యపాణితలోష్ఠేషు జాతమప్యచిరంతనం,
వర్జనీయం విశేషేణ కిలాసం సిద్ధిమిచ్ఛతా. 49

తా. గుహ్యము, అరచెయ్యి, పెదవి అనువానియందు కుష్ఠువు తత్కాలమున జనించినను దానిని విశేషముగ వర్జింపవలయును. మఱియు యశస్సుగోరెడువైద్యుఁడు కిలాసకుష్ఠువునుసగా వర్జింపవలయును.

ద్విలింగంచ భవేత్కుష్ఠం విశేషేణ త్యజేద్భిషక్,
బహూపద్రవసంయుక్త మసాధ్యమురితం బుధైః. 50

తా. మఱియు ద్వంద్వలక్షణముతో గూడియుండు కుష్ఠవులను వైద్యుఁడు వర్జింపవలయును. మఱియు పలు ఉపద్రవములతో కూడియుండు కుష్ఠురోగం బసాధ్యంబని ఆయుర్వేదవేత్తలు వచించెదరు.

సంసర్గజరోగములు

ప్రసంగా ద్గాత్రసంస్పర్శా న్నిశ్వాసాత్సహ భోజనాత్,
సహశయ్యాసనాచ్చాపి వస్త్రమాల్యానులేపనాత్.
కుష్ఠంజ్వరశ్చ *శోషశ్చ నేత్రాభిష్యందఏవచ,
ఔపసర్గికరోగాశ్చ సంక్రామంతి నరాన్నరమ్. (మాధవనిదానే) 52

తా. కుష్టువు జ్వరము, ధాతుశోష, నేత్రరోగముగలవారితో సాంగత్యము చేయుట, వారిశరీరమును దాఁకుట, వారియొక్క శ్వాసోచ్ఛ్వాసములు సోఁకుట, ఏక పాత్రలో భుజించుట, ఒకటిగ పరుండుట, ఒకయాసనమున నేకముగ గూర్చుండుట, వారుధరించిన వస్త్రములను, పుష్పములను ధరించుట, వారు తాఁకిన గంధమును బూసి కొనుట-ఈకారణములవలన పూర్వోక్తకుష్ఠాదిరోగములు ఒకనివద్దనుండి మఱియొకని కంటును.

శ్వేతకుష్ఠవుకు భృంగ్యాదిచూర్ణము

భృంగీ వహ్ని త్రిఫలా వచాకణా వాకుచీ బ్రహ్మీశుంఠీ సకోష్ఠం,
భల్లాతాచాశ్వగంధా శిఖిగరకవిశాషోడశీభస్మసూతమ్. 53
కాంస్యేపాత్రేరజశ్చ త్రిఫలజయుతం ప్రాతరుత్థాయ పీతం,
షణ్మాసాద్రోగహారీ ఫలితవలితహృత్స్వర్ణ దేహీ శరీరీ. 54
(చింతామణౌ)

తా. గుంటగలగర, చిత్రమూలము, త్రిఫలములు, వస, పిప్పళ్ళు, భావంచివిత్తులు, మండూకబ్రహ్మి, మలయాళపుశొంఠి, చెంగల్వకోష్ఠు, శుద్ధిజేసినజీడిగింజలు, పెన్నేరుగడ్డ, శుద్ధిచేసిన మైలుతుత్థము, శుద్ధిచేసిననాభి, పసపు, రసభస్మము - వీనిని సమభాగములుగ ఖల్వములోనునిచి త్రిఫలకషాయముతో భావనజేసి ఎండించి కాంతపుగిన్నెలోనునిచి ప్రాతఃకాలమున ప్రత్యహము ధరణమెత్తుచూర్ణమును సేవించి వెంబడిగ చారెడు త్రిఫలకషాయమును పానముసేయవలయును. ఇటుల నారుమాసములు

---

* శోభశ్చ.

సేయుచుండిన శ్వేతకుష్ఠువు, వలీపలితములు హరించి బంగారుఛాయతో తుల్యమైన శరీరము గలుగును.

శ్వేతకుష్ఠువునకు పశుపతిచూర్ణము

సురతరుకృతమాలా వ్యాలడారుర్వ్వరాచ
తపనకనకపుష్పీచాపి గౌరీవిశాలా,
సమకృతశశిరేఖా సూతభస్మాపి భుక్త్వా
పశుపతికృతచూర్ణం శ్వేతకుష్ఠం నిహంతి. (మాధవనిదానే) 55

తా. దేవదారు, శేల, చిత్రమూలము, త్రిఫలములు, జీడిగింజలు, నేలతంగేడు, సమూలము - ఇవి పావుసేరు, పసపు నాటాకు, పాపరవేరు నాటాకు, వీనికన్నిటికి సమము క్రానుగచ్చవిత్తులు - ఇటుల వీనినెల్లదంచి చూర్ణముజేసి యొకతులము చూర్ణములో వీస మెత్తురసభస్మముగలిపి ఆవునేతితో ప్రతిదినము సేవించుచుండిన నారుమాసములకు శ్వేత కుష్ఠువు హరించును. ఇది శివునిచే జెప్పంబడియెను.

గీ. తామ్రభస్మంబు తెలగాచు తపనదుగ్ధ
మునను మర్దించి యచ్చోటఁ బూయవలయు
మేఁకయెఱు వాముదపుకాయమీఁదిపొట్టు
సెగనుగాచిన మానును శ్వేతకుష్ఠు.

పుండరీకకుష్ఠమునకు సర్వాంగసుందరరసము

విష్ణుక్రాంతా దేవదాలీ సర్పాక్షీ తండులీ మునిః,
నీలీ బ్రహ్మీ పలాశంచ యథాలాభం ద్రవం హరేత్. 56
ద్వితాణా మేవ నిర్యాసై స్సూతకం మర్దయే ద్దినం,
సూతైకం ద్విగుణం గంధ మేకీకృత్య క్షణం పచేత్. 57
లోహపాత్రే ధృతం యావ త్తథా శుల్బాభ్రకామృతం,
కర్పూరంచైవ ప్రత్యేకం సూతపాదాంశకం క్షిపేత్. 58
పుండరీకం హరే న్నిష్క మనుపానవిశేషతః, (ఆయుర్వేదే)

తా. శుద్ధిచేసినరసము ౧ భాగము, శుద్ధిచేసినగంధకము ౨ భాగములు - ఇటుల వీనిని ఖల్వములోనునిచి విష్ణుక్రాంతము, దావరదంగి, సర్పాక్షి, చిట్టి, అవిసె, నీలి, మండూకబ్రహ్మి, మోదుగ అనువానిలో దొరకినవానిని గ్రహించి రసముతీసి ప్రతిదానితో నొక్కొకదినము మర్దించి అందు పైఁజెప్పఁబడిన వృక్షములలో రెండు, లేక మూడువృక్షములయొక్క బంకనువైచి మరల మర్దించి ముద్దజేసి ఇనుపగిన్నెలోనునిచి

క్షణకాలము పాకముజేసి ఖల్వములో నునిచి అందు తామ్రభస్మము, అభ్రకభస్మము, శుద్ధిచేసిననాభి, కర్పూరము, అనువానింగో ప్రతిదానిని రసమునకు నాలవభాగము గలిపి మర్దించి నిష్కప్రమాణము మాత్రలుజేసి బాడిదెపాకురసముతో (ఒకటిన్నరసంవత్సరము) సేవించుచుండిన పుండరీకకుష్ఠము హరించును.

ఉదుంబరకుష్ఠమునకు కనకసంకోచరసము

మృతతామ్రాభ్రకం తుల్యం ద్వయోస్సూతం చతుర్గుణమ్. 59
యామైకం మర్దయే త్ఖల్వే రాష్టవిష్టంచ గోళకం,
త్రిభిస్తుల్యం శుద్ధగంధం లోహపాత్రాంతరే క్షిపేత్. 60
తన్మధ్యే గోళకం పాచ్యం యావజ్జీర్ణంతు గంధకం,
తావన్మృద్వగ్నినా యత్నా త్సముద్ధృత్య విచూర్ణయేత్. 61
గుగ్గులుం నింబ పంచాంగం త్రిఫలాచ మృతం విషా,
పటోలం ఖాదిరంసారం వ్యాధిఘాతం సమంసమమ్. 62
చూర్ణితం మధునాలేహ్యం నిష్కకౌదుంబరాపహం,
(మాధవనిదానే)

తా. తామ్రభస్మము ౧ భాగము, అభ్రకభస్మము ౧ భాగము, రసభస్మము ౪ భాగములు-ఇటుల వీనినెల్ల ఖల్వములోనునిచి విష్ణుక్రాంతము, డావరడంగి, సర్పాక్షి, చిత్తి, అవిసె, నీలి, మండూకబ్రహ్మి, మోదుగ, అనువాసరసముతో నొక్కొకఝాము మర్దించి యుంటజేసి ౧౦ భాగములు శుద్ధిజేసినగంధకమును ఇనుపగిన్నెలోవైచి దానిపై యుంటనునిచి దానిపై మరల గంధకమువైచి జీర్ణంబగువఱకు మృద్వగ్నితోవండి స్వాంగ శీతలమునదీసి ఖల్వములోనునిచి చూర్ణముజేసి శుద్ధిజేసిన మహిసాక్షిగుగ్గిలము, వేపపువ్వు, తానికాయలు, దానియాకు, దానిపట్ట, దానివేరు, త్రిఫలములు, శుద్ధిచేసిననాభి, అతివస, చేతిపొట్ల, కాచు, రేల అనువానిని సమభాగములుగ చూర్ణముజేసి గలిపి నిష్కప్రమాణమును తేనెతో (సాయంప్రాతఃకాలములయందు ౧౪ మాసములు) సేవించిన ఉదుంబరకుష్ఠము హరించును.

శ్విత్రకుష్ఠమునకు చంద్రప్రభావరసము

శుద్ధసూతం ద్విభాగంధం మర్ద్యం నింబమయూరయోః. 63
ద్వయోర్ద్రావైః స్నుగోమూత్రై ర్దినం కాకుచికాద్రవైః,
ముస్తా పిండీతకం క్షిప్త్వా తం రుద్ధ్వా భూధరే పుటేత్. 64
స్వాంగశీతం సముద్ధృత్య చూర్ణార్ధశగుణం క్షిపేత్,

తథాచ వాకుచీబీజం గోమూత్రే మర్దయే ద్దినమ్ 65
ద్వినిష్కాం వటికాం ఖాదే చ్ఛ్విత్రకుష్ఠవినాశిని,
ఖ్యాతాచంద్రప్రభాహ్యేషా కుర్యా త్తక్రేణ భోజనమ్. 66
కాకోదుంబరికామూలం జలై ర్ఘృష్టం పిబేదను, (నిత్యనాథీయే)

తా. శుద్ధిచేసినరసము ౧ భాగము, శుద్ధిజేసినగంధకము ౨ భాగములు-ఇటుల వీనిని ఖల్వములోనునిచి వేప, సెమలియాకు అనువానిరసములతో నొక్కొకదినము మర్దించి పిదప గోమూత్రముతోను, భావంచాకురసముతోను మర్దించి, తుంగముస్తెలు మ్రంగవేళ్లు అను వానిచూర్ణమును గలిపి, భూధరపుటంబిడి సాంగశీతలమునదీసి ఖల్వములోనునిచి చూర్ణము జేసి దానికిపదింతలు భావంచివిత్తులచూర్ణముగలిపి గోమూత్రముతో నొకదినము మర్దించి రెండునిష్కములంత మాత్రలుజేసి యందొకదానిని సేవించి వెంబడిగ బ్రహ్మమేడివేరు నుదకముతోనూరి దాసిరసమును ద్రాగిన ౧౮ మాసములకు శ్వేతకుష్టువు హరించును. పథ్యము మజ్జిగన్నమును భుజింపవలయును. (మఱియు చిత్రమూలమును నిమ్మపండు రసముతో గంధముదీసి సురాకారముగలిపి లేపనముజేసిన శ్వేతకుష్ఠము నశించును.)

కాకణకుష్ఠమునకు సూర్యకాంతరసము

పలత్రయం మృతం తామ్రం సూతమేకం ద్విగంధకమ్. 67
త్రికటు త్రిఫలాచూర్ణం ప్రత్యేకం స్యా త్పలంపలం,
నిర్గుండీచార్ద్రకద్రావై ర్వహ్నిద్రావై ర్విమర్దయేత్. 68
దినైకం తం నిరుధ్యాథ తుషాగ్నౌచ పచేద్దినం,
సముద్ధృత్య విచూర్ణ్యాథ వాకుచీతైలమర్దితమ్. 69
త్రిదినం భావయేత్తేన నిష్కమాత్రంచ భక్షయేత్,
కుష్ఠంచ కాకణం హంతి సర్వకుష్ఠం నిహంత్యలమ్. 70

తా. తామ్రభస్మము 3 పలములు, శుద్ధిచేసినరసము ౧ పలము, శుద్ధిచేసిన గంధకము ౨ పలములు, త్రికటుకములు ౧ పలము, త్రిఫలములు ౧ పలము-ఇటుల వీనిసెల్ల చూర్ణముజేసి ఖల్వములోనునిచి వావిలాకు, అల్లము, చిత్రమూలము అనువానిరసములతో నొక్కొకదినము మర్దించి ఇనుపగిన్నెలోనునిచి పైనమూసి వరియుముకతో నొక దినము పాకముజేసి సాంగశీతలమునదీసి మరల ఖల్వములోనునిచి భావంచివిత్తుల తైలముతో మర్దించి మూడుదినములు భావనచేసి నిష్కప్రమాణముచొప్పున ౧౮ మాసములు సేవించుచుండిన కాకణకుష్ఠము మొదలగు సర్వకుష్ఠువులు హరించును.

కాకణకుష్టమునకు కరంజతైలాదిలేపనము

తైలం కరంజబీజోత్థం వహ్ని సైంధవగాహితం,
చూర్ణితం లేపయే ద్ధంతి శీఘ్రమేనతు కాకణమ్. 71

తా. చిత్రమూలము, సైంధవలవణము అనువానిచూర్ణమును క్రానుగవిత్తులతైలములో గలిపి లేపనము సేయుచుండిన కాకణకుష్టువు శీఘ్రముగ హరించును.

గజచర్మకుష్టువునకు లంకేశ్వరరసము

పలైకం శుద్ధసూతంచ కర్షైకం శుద్ధగంధకం,
గంధతుల్యం మృతం తామ్రం సూతాంశం మర్దయేద్విషమ్. 72
సర్వతుల్యం పునర్గంధం దద్వా కించిద్విమర్దయేత్,
ఘృతాభ్యక్తే లోహపాత్రే పచేద్యామం సముద్ధరేత్. 73
రంభపత్రే పుటీచాథ పాచయే త్పర్పటీం యథా,
మాషైకం చూర్ణితం ఖాదే ద్గజచర్మ నియచ్ఛతి. 74
నిష్కైకం వాకుచీం క్షౌద్రై ర్లేహ్యోఽయం గజచర్మణి,

తా. శుద్ధిచేసినరసము ౧ పలము, శుద్ధిచేసినగంధకము ౧ కర్షము, తామ్రభస్మము ౧ కర్షము, శుద్ధిచేసిననాభి ౧ పలము-ఇటుల వీనినెల్ల ఖల్వములో నునిచి మర్దించి దీనికిసమముగ గంధకముకలిపి ఒకింత మరల మర్దించి నెయ్యిపూసినయినుపగిన్నెలో నునిచి యొకఝాముసండి దించికొని సాయంత్రమున అరటియాకులోబిళ్ళ జేసి యునిచి సన్నపు మంటను నప్పడమువలె గాల్చి చూర్ణముజేసి మాషప్రమాణమును సేవించి వెంబడిగ నిష్కప్రమాణము భావంచి విత్తులచూర్ణములో తేనెగలిపి సేవించుచుండిన గజచర్మ కుష్టువు హరించును.

విచర్చికాకుష్ఠాంతకరసము

శుద్ధసూతం విషం గంధం తుల్యం తాప్యం శిలాజతు. 75
శుల్బం తీక్ష్ణం మృతం లోహం సర్వం మర్ద్యం దినత్రయం,
కాకమాచీ దేవదాళ్యోః కర్కోటస్యద్రవైర్దృఢమ్, 76
శోషయే ద్భూధరే పాచ్యం త్రిదినంతు తుషాగ్నినా,
ఆదాయ భావయేచ్చాహ స్త్రైలై ర్వాకుచిసంభవైః. 77
నిష్కార్ధం లేహయేత్క్షౌద్రైః రసః కుష్ఠనికృంతనః,
భల్లాత వాకుచీ పథ్యా విడంగం చిత్రకం తథా. 78

జీరకం బదరీమూలం కటుతైలేంగుదేనతు,
భక్షయే దనుపానేన హంతి కుష్ఠం విచర్చికామ్. (ఆయుర్వేదే)79

తా. శుద్ధిజేసినరసము, శుద్ధిజేసిననాభి, శుద్ధిజేసినగంధకము, శుద్ధిజేసినస్వర్ణమాక్షికము, శుద్ధిజేసినశిలాజిత్తు, తామ్రభస్మము, ఉక్కుభస్మము, ఇనుపభస్మమువీనిని సమభాగములుగ ఖల్వములోనునిచి నల్లకాచాకు, డావరడంగి, గొడ్డుకాకర అనువానిరసములతో ప్రతిదానిచే నొక్కొకదినము చొప్పున 3 దినములు మర్దించి ఎండించి మూసలోనునిచి ఉముకతో మూడుదినములు భూధరపుటంబిడి సాంగశీతలమునదీసి భావంచివిత్తులతైలముతో నొకదినము భావనజేసి అర్ధనిష్క ప్రమాణము తేనెతో సేవించి వెంబడిగ శుద్ధిజేసిన జీడిగింజలు, భావంచివిత్తులు, కరక్కాయ, వాయువిడంగములు, చిత్రమూలము, జీలకఱ్ఱ, రేగువేరు అనువానిచూర్ణములో తెల్లఆవనూనెగాని, * కటుతైలముగాని, ఇంగుదీతైలముగాని గలిపి సేవించిన ౧౹ మాసములకు విచర్చికకుష్ఠువు హరించును.

బుష్యజిహ్వకకుష్ఠువునకు శైలేంద్రరసము

శుద్ధసూతం సమం గంధం కాంతభస్మ విషం తథా,
వాకుచీ త్రిఫలాచూర్ణం నింబ వహ్ని గుడూచిజైః. 80
దినం భృంగీద్రవై ర్మర్ద్యం వాకుచ్యాశ్చ కషాయకైః,
భక్షయే ల్లోహపాత్రస్థం కర్షార్ధం జహ్వికా ప్రణుత్. 81
గుంజాభల్లాతతైలాభ్యాం నిష్కం వాకుచిచూర్ణకం,
లేపయే దనుపానేన సర్వకుష్ఠవినాశనః. (పూజ్యపాదీయే) 82

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిజేసినగంధకము, కాంతభస్మము, శుద్ధిజేసిననాభి భావంచివిత్తులచూర్ణము, త్రిఫలచూర్ణము - వీనిని సమభాగములుగ ఖల్వములోనునిచి వేము, చిత్రమూలము, తిప్పతీగె, గుంటగలగర అనువానిరసములలో ప్రతిదానితోడను భావంచివిత్తుల కషాయముతోడను, ఒక్కొకదినము మర్దించి ఇనుపగిన్నెలోనునిచి అర్ధకర్షమును సేవించుటయేగాక గురిగింజవిత్తులు, జీడివిత్తులు అనువానితైలములో నిష్కప్రమాణము భావంచివిత్తులచూర్ణముగలిపి శరీరమునకు లేపనముజేసిన బుష్యజిహ్వకుష్ఠువు మొదలగు సర్వకుష్ఠువులు హరించును.

---

* కటుతైలమన—శ్లో. పృథ్వీకామూల జీమూతా దంతీ కవచ శిగ్రుజమ్ నింబాతసీకరంజార్క హస్తికర్ణీంగుదీ భవమ్, శంఖినీ నింబకం తైలం తైలం జ్యోతిష్మతీకృతమ్, కుసుంభసర్షపోద్భూతం తైలం సౌవర్చలం తథా. (ఇవియ కటుతైలములు.

శతారుష్యకుష్ఠమునకు లంకాధిపేశ్వరరసము

సూతాభ్ర శుల్బభస్మాని గంధం, [1]తాప్యం శిలాజతు,
ఆమ్లవేతస తుల్యాంశం చామ్లేన మర్దయే త్తతః. 83
మధ్వాజ్యాభ్యాం వటీః కుర్యా ద్ద్విగుంజం భక్షయే త్సదా.
[2]కుష్ఠం శతారుషం హంతి రసో లంకాధిపేశ్వరః. 84
త్రిఫలా నింబ మంజిష్ఠా వచా పటోలమూలకం,
కటుకీ రజనీతుల్యం క్వాథోఽయమనుపానతః. 85

తా. రసభస్మము, అభ్రకభస్మము, తామ్రభస్మము, శుద్ధిచేసినగంధకము, శుద్ధిచేసిన హేమమాక్షికభస్మము, లేక శుద్ధిచేసినతాళకము, శుద్ధిచేసినశిలాజిత్తు - వీనిని సమభాగములుగ ఖల్వములో నుసిచి వీనికి సమముగ పుల్లప్రబ్బలిచూర్ణముగలిపి నిమ్మపండ్లరసము, తేనె, నెయ్యి అనువానితో మూడుఝాములు మర్దించి రెండుగురిగింజలయెత్తు మాత్రలుజేసి యందొకదానిని త్రిఫలములు, వేము, మంజిష్ఠ, వస, చేదిపొట్లవేరు, ఆకాకర, పసపు అనువానికషాయానుపానముతోడ సాయంప్రాతఃకాలముల సేవించిన శతారుష్యకుష్ఠము హరించును.

కచ్ఛుకకుష్ఠమునకు కుఠారరసము

సూతాభ్ర శుల్బ కాంతానాం మృతానాం గంధకం సమమ్
తేషాం చతుర్గుణం చాజ్య మేతత్క్వాథై ర్విపాచయేత్. 86
అమృతా ముసలీ ముండీ హస్తికర్ణీ శతావరీ,
అయం పంచామృతక్వాథో ఘృతాచ్చాతుర్గుణో భవేత్. 87
మార్కవామృతజీవంతీ విదార్యాశ్చ కషాయకం,
పూర్వాంశం నిక్షిపే జ్జీర్ణే తస్మిన్ జీర్ణమిదం భవేత్. 88
ఘృతావశేషకం పక్త్వా సదా సేవేత బుద్ధిమాన్,
సర్వకుష్ఠా న్నిహంత్యాశు కచ్ఛుకంచ వ్యపోహతి. 89
(మాధవనిదానే)

తా. రసభస్మము, అభ్రకభస్మము, తామ్రభస్మము, కాంతభస్మము - ఇవి దినుసుకొక్కొకభాగము, శుద్ధిచేసినగంధకము ౪ భాగములు, నెయ్యి ౩౨ భాగములు, పంచామృతమన - తిప్పతీగె, నేలతాటిగడ్డలు, బోడతరము, సముద్రపాదపాకు, పిల్లిపీచర అనువానికషాయము ౧౨౮ భాగములు గలిపి ఘృతము శేషించునటుల గాచి

1 తాళం. 2 కుష్ఠం హంతి నసందేహః.

దీనికి నాలుగింతలు గుంటగలగర, తిప్పతీఁగె, మునుబాల, నేలగుమ్ముడు అనువానికషాయ
మును గలిపి అది జీర్ణంబై ఘృతము శేషించువఱకు మరల గాచి సేవించిన కచ్ఛపకుష్ఠవు
హరించును.

మండలకుష్ఠమునకు సర్వేశ్వరరసము

శుద్ధసూతం చతుర్గంధం పలం యామం విమర్దయేత్.
మృతతామ్రాభ్రలోహానాం హింగుళంచ పలంపలమ్. 90
జంబీరోన్మత్తవాసాభి స్స్నుహ్యర్కముష్టిజైర్ద్రవైః,
మర్ద్యం హయారిజద్రావైః ప్రత్యేకంచ దినందినమ్. 91
ఏవం సప్తదినం మర్ద్యం తద్గోళం వస్త్రవేష్టితం,
వాలుకాయంత్ర[1]కే పాచ్యం త్రిదినం లఘునాగ్నినా. 92
ఆదాయ చూర్ణయేచ్ఛ్లక్ష్ణం పలైకం యోజయేద్విషం,
ద్విపలం పిప్పలీచూర్ణం మిశ్రం సర్వేశ్వరో రసః. 9
ద్విగుంజం లేహయేత్క్షౌద్రై [2]స్సుప్తమండలకుష్ఠనుత్,
వాకుచీం దేవదారుంచ కర్షమాత్రం విచూర్ణితమ్. 9
లిహేదేరండతైలేన చానుపానం సుఖావహం,

(మాధవనిదా

తా. శుద్ధిచేసినరసము ౧ పలము, శుద్ధిచేసినగంధకము ౪ పలములు - ఈరెంటి ఖల్వములోనునిచి ఒకఝాము మర్దించి అందు తామ్రభస్మము, అభ్రకభస్మము, లోహ భస్మము, శుద్ధిచేసినఇంగిలీకము అనువానిని దినుసుకొక్కొకపలముచొప్పున గలిపి ని పండ్లరసము, ఉమ్మెత్తాకురసము, అడ్డసరపాకురసము, బొంతజెముడుపాలు, జిల్లేడుపా ముష్టిచెక్క, గన్నేరు అనువానిరసములలో ప్రతిదానిచే నొక్కొకదినము వంతున దినములు మర్దించి ముద్దజేసి బట్టలోగట్టి దానిపైచీలమన్ను లేపనముచేసి లఘ్వగ్నిత మూడుదినములు వాలుకాయంత్రమున పాకముజేసి యందుండితీసి మరల ఖల్వము నునిచి సన్నగ చూర్ణముజేసి శుద్ధిజేసిననాభిచూర్ణము ౧ పలము, పిప్పలిచూర్ణము పలములు గలిపి రెండుగురిగింజలయెత్తును తేనెతో భక్షించి వెంబడిగ కర్షప్రమాణ భావంచి, దేవదారు అనువాని రసములో ఆముదముగలిపి త్రాగిన మొద్దుబారియుం మండలకుష్ఠవు హరించును.

---

1 సంస్వేద్యం. 2 శ్విత్ర.

వైపాదికకుష్ఠమునకు మహాకాళరసము

శుద్ధసూతం మృతం తామ్రం కుష్ఠం గంధక టంకణమ్. 95
పిప్పలీచ సమం మర్ద్యం మాతులుంగద్రవైర్దినం,
త్రిఫలాం సర్వతుల్యాంశ మేకీకృత్యచ భక్షయేత్. 96
నిష్కైకం చ లిహేచ్చామ మృద్భాండే వాకుచీరసం,
కుష్ఠం వైపాధికం హంతి మహాకాళరసాహ్వయమ్. 97
ద్విగుంజం భక్షయేన్నిత్యం తథా విజయపర్పటీం,
మాలార్జునం పటుర్వహ్ని శాల్మలీ భృంగముండికాః. 98
కురంట నింబ పంచాంగం నిర్గుండీ వాకుచీసమం,
మధ్వాజ్యైర్లేహయేత్కర్ష మనుస్యా త్సర్వకుష్ఠజిత్. 99

తా. శుద్ధిచేసినరసము, తామ్రభస్మము, చెంగల్వకోష్టు, శుద్ధిచేసినగంధకము, వెలిగారము, పిప్పళ్లు-వీనిని సమభాగములుగ ఖల్వములోనునిచి మాదీఫలరసముతో నొక దినము మర్దించి దానికిసమముగ త్రిఫలచూర్ణముగలిపి మర్దించి మట్టిపాత్రలో నునిచి నిష్కప్రమాణమును భావంచివిత్తుల రసానుపానముతోడ సేవించిన వైపాదిక కుష్ఠవు హరించును. మఱియు మాలార్జునము, (కాచు), సైంధవలవణము, చిత్రమూలము, బూరుగ, గుంటగలగర, బోడతరము, గోరింట, వేపపువ్వు, దానికాయలు, ఆకు, చెక్క, వేరు, వావిలి, భావంచివిత్తులు - వీనిని సమముగ కర్షప్రమాణము గ్రహించి తేనె, నెయ్యి వీనితోనూరి రెండుగురిగింజలయెత్తు విజయపర్పటీరసమునుగలిపి సేవించిన ౧౪ మాసములకు సర్వకుష్ఠవులు హరించును.

విస్ఫోటకకుష్ఠమునకు బడబానలరసము

సూతకస్యపలేద్వేచ చత్వారి గంధకస్యచ,
వాలుకాయంత్రపక్వంతు జాయతే భస్మసూతకమ్. 100
అస్యసూతస్య భాగైకం టంకణం సప్తమాంశకం,
గంధకంచ క్షిపే త్తత్ర శుల్బచూర్ణం తథైవచ. 101
నాగరం కుష్ఠచూర్ణంచ పిప్పలీచూర్ణ మేవచ,
మాతులుంగరసైర్భావ్యం లేహయే న్మధుసర్పిషా. 102
సప్తసప్తప్రయోగేణ హంతి కుష్ఠాష్టకం దశ,
షణ్మాసంచ ప్రయోగేణ దేహసిద్ధిః ప్రజాయతే. 103
సంవత్సరప్రయోగేణ భవే దీశ్వరసన్నిభః,

తస్యమూత్రపురీషాణి శుల్బం భవతి కాంచనమ్. 104

(మాధవనిదానే)

తా. శుద్ధిచేసినరసము ౨ పలములు, శుద్ధిచేసినగంధకము ౪ పలములు - ఈ రెంటిని ఖల్వములోనునిచి మర్దించి కుప్పెలోనునిచి వాలుకాయంత్రమున పాకముజేసిన రసము భస్మంబగును. పిదప నారసభస్మము ౧ సేరు, పేల్చిన వెలిగారము, శుద్ధిచేసిన గంధకము, తామ్రభస్మము, శొంఠి, చెంగల్వకోష్టు, పిప్పలి అనువానిలో ప్రతిద్రవ్య చూర్ణము రసభస్మమున కేడవభాగము గలిపి మాదీఫలరసముతో భావనజేసి ప్రతిదినము ౫౧ చిన్నములయెత్తును తేనె, నెయ్యి అనుపానియనుపానముతోడ నేడేసిదినములచొప్పున నేడుమార్లు సేవించిన ౧౮ కుష్టువుల హరింపంజేయును. మఱియు దీనిని ౬ మాసములు సేవించుచుండిన కాయసిద్ధిగలుగును. ఒకవత్సరము సేవించుచుండిన ఈశ్వరునితో సమానుండగుటయేకాక వానిమూత్రపురీషములయందు తామ్రస్వర్ణము లుత్పత్తియగును.

పామాకుష్ఠ చికిత్స

వాకుచ్యాస్తైలలేపేన తైలైర్వా రాజవృక్షజైః,
పుత్రజీవోత్థతైలైర్వా లేపః పామాం వినాశయేత్. 105

(ఆయుర్వేదే)

తా. భావంచివిత్తుల తైలమునుగాని, లేక రేలతైలమునుగాని, లేక పుత్రజీవితైలమునుగాని లేపనముజేసిన పామాకుష్టువు హరించును.

గంధకం తిలతైలేన నిష్కమాత్రం సదా పిబేత్,
క్షీరశాల్యన్నభోజ్యంచ పామా కండూహరం పరమ్. 106

తా. నువ్వులనూనెలో నిష్కప్రమాణము శుద్ధిచేసినగంధకమును గలిపి పానము జేసిన పామాకుష్టువు, దురద హరించును. పథ్యము పాలతోడ వరిబియ్యపు వంటకమును భుజింపవలయును.

కపాలకుష్టువునకు సోమేశ్వరరసము

శుద్ధసూతం మృతంచాభ్రం గంధకం మర్దయేత్సమమ్,
దినం నిర్గుండికాద్రావై రుధ్వాహ్ని భూధరేపచేత్. 107
ఉద్ధృత్య వాకుచీతైలే వాకుచ్యావా కషాయకే,
దినైకం భావయేద్ఘర్మే నిష్కమాత్రంతు భక్షయేత్. 108
వాకుచీం కాకమాచీంచ త్రిఫలాం చూర్ణయేత్సమం,

మధ్వాజ్యే కర్షమాత్రంచ లేహయే దనుపానకమ్, 109
కపాలం విషమం కుష్ఠం హంతి సోమేశ్వరో రసః, (నిత్యనాథీయే)

తా. శుద్ధిచేసినరసము, అభ్రకభస్మము, శుద్ధిచేసినగంధకము-వీనిని సమభాగము లుగ ఖల్వములో నునిచి వావిలియాకురసముతో నొకదినము మర్దించి మూసలో నునిచి దానిమూతినిమూసి భూధరపుటంబిడి స్వాంగశీతలమునదీసి భావంచివిత్తుల తైలముతోగాని, లేక భావంచిసమూల కషాయముతోగాని, నొకదిన మెండలో నునిచి భావన చేసి నిష్క ప్రమాణమును భావంచివిత్తులు, కాచాకు, త్రిఫలములు అనువాని యొక్క కర్ష ప్రమాణ చూర్ణములో తేనె, నెయ్యి గలిపి ఈయనుపానముతోడ భక్షించిన కపాలకుష్టువు, విషమ కుష్టువు హరించును.

మండలకుష్ఠువునకు విద్యాధరరసము

శుద్ధసూతం ద్విధాగంధం లోహపాత్రే క్షణం పచేత్,
శీతలం చూర్ణయే త్ఖల్వే బధ్వా వస్త్రే చతుర్గుణే. 110
శోషయే త్పాచయే త్పశ్చా ద్దశాంశం వత్సనాభకం,
క్షిప్త్వా సర్వం త్ర్యహం భావ్యం తైలై ర్భావుచిజై ర్భవేత్. 111
గుగ్గులు త్రిఫలాగంధం సమమేరండతైలకే,
ద్వినిష్క మనుపానంస్యా న్నిష్కం మండలకుష్ఠనుత్. 112
(ఆయుర్వేదే)

తా. శుద్ధిచేసినరసము ౧ భాగము, శుద్ధిచేసినగంధకము ౨ భాగములు-ఈరెంటిని ఖల్వములోనునిచి మర్దించి ఇనుపగిన్నెలో నునిచి క్షణకాలమువండి చల్లారినపిదప ఖల్వములో నునిచి చూర్ణముజేసి నాలుగుమడతలుగల బట్టలోనునిచి చీలమన్ను లేపనము జేసి యెండించి పాకముజేసి పిదప పైయౌషధమునకు పదియవభాగము శుద్ధిజేసిననాభి గలిపి భావంచివిత్తుల తైలముతో మూడుదినములు భావనజేసి నిష్కప్రమాణమును శుద్ధి చేసిన మహిసాక్షిగుగ్గిలము, త్రిఫలములు, శుద్ధిచేసిన గంధకము-వీనిని సమభాగములుగ నాముదముతో మర్దించి రెండునిష్కములయెత్తు ముద్దజేసి ఈయనుపానముతోడ సేవించిన మండలకుష్టువు హరించును.

కిట్టిభకుష్ఠువునకు వజ్రపాణిరసము

శుద్ధసూతం మృతంచాభ్రం మృతం తామ్రం విషం సమం,
మర్దయే ద్భావుచీతైలే యామైకం కృతగోళకమ్. 113
ద్విగుణే పాచయే ద్గంధే సతైలే లోహపాత్రకే,

గంధతైలే విజీర్ణేతు తద్గోళాంశం మృతాయసమ్.
పంచాంగ నింబసంయుక్తం మధునా గోళకీకృతం,
నిష్కైకం కిట్టిభం హంతి వజ్రపాణి ర్మహారసః. 115
నిశాకణా నాగరంచ వేల్లచిత్రక తాప్యకం,
క్రమోత్తరగుణం పిష్ట్వా గోమూత్రేణ పిబేదను. 116

(మాధవనిదానే)

తా. రసభస్మము, అభ్రకభస్మము, తామ్రభస్మము, శుద్ధిజేసిననాభి వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి భావంచివిత్తుల తైలముతో నొకరుఘాము మర్దించి ముద్ద చేసి ఇనుపగిన్నెలో నునిచి దానికిరెండింతలు శుద్ధిజేసినగంధకము, తెల్ల ఆవనూనె గలిపి గంధకము, తెల్లఆవనూనె, జీర్ణమగువరకువండి ముద్దచేసి దానికి సమముగ అయోభస్మము, వేపపంచాంగములచూర్ణము గలిపి తేనెతో మర్దించి నిష్కప్రమాణము మాత్రలుచేసి యందొకదానిని సేవించి వెంబడిగ పసపు ౧ భాగము, పిప్పళ్లు ౨ భాగములు, శొంఠి ౩ భాగములు, పెద్దమ్రానుచెక్క ౪ భాగములు, చిత్రమూలము ౫ భాగములు, శుద్ధిచేసిన హేమమాక్షికము ౬ భాగములు-ఇటుల వీనిని గోమూత్రముతో నూరి త్రాగిన కిట్టిభ కుష్టువు హరించును.

దద్రుకుష్టువునకు పారిభద్రరసము

మూర్ఛితం సూతకం ధాత్రీఫలం నింబస్య చాహరేత్.
తుల్యాంశం ఖదిరక్వాథై ర్దినం మర్ద్యంచ భక్షయేత్. 117
నిష్కైకం దద్రుకుష్ఠఘ్నః పారిభద్రాహ్వయో రసః,
మయూరముష్కకక్షారం శుద్ధసూతంచ గంధకమ్.
త్ర్యూషణం టంకణం సర్జ తామ్రచూర్ణం సమం దినం,
మేషశృంగీద్రవైర్మర్ద్యం లేపా ద్దద్రువినాశనమ్. (రసరత్నాకరే

తా. మూర్ఛంజెందిన రసము, ఉసిరికపండు, వేపపండు-వీనిని సమభాగములు ఖల్వములోనునిచి తెల్లతుమ్మచెక్కకషాయముతో నొకదినము మర్దించి నిష్కప్రమాణవ మాత్రలుజేసి యందొకదానిని సేవించుటయేగాక నెమలిచెక్కక్షారము, మొక్కపుచెట్ల క్షారము, శుద్ధిచేసినరసము, శుద్ధిజేసినగంధకము, త్రికటుకములు, వెలిగారము, సర్జక్షారము, తామ్రభస్మము అనువానిని సమభాగములుగ ఖల్వములోనునిచి మొక్కపుచెక్కర ముతో ౧ దినము నూరి శరీరమున కారుమాసములు లేపనముచేసిన దద్రుకుష్టు హరించును.

సిధ్మకుష్టమునకు పారదాదిలేపనము

పారదం టంకణం గంధం మూలకార్ద్రకయోర్ద్రవైః,
దినం మర్ద్యంచ తల్లేపా త్సిధ్మహంతి మహాద్భుతమ్. 120
(మాధవనిదానే)

తా. రసము, వెలిగారము, గంధకము, - వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి ముల్లంగి, అల్లము అనువానిరసములతో నొకదినము మర్దించి శరీరమున కారు మాసములు లేపనముజేసిన సిధ్మకుష్ఠము హరించును.

భేతాళరసము

అభ్రకం మృతలోహంచ శుద్ధసూతం శిలాజతు,
తాప్యం [1]చాంకోలబీజాని త్రిఫలా ముసలీసమమ్. 121
నవాంశ్యూషం చూర్ణితం లేహ్యం మధునా నిష్కమాత్రకం,
మాసైకం నాశయే త్సిధ్మ భేతాళోఽయం మహారసః. 122
(మాధవనిదానే)

తా. అభ్రకభస్మము, లోహభస్మము, శుద్ధిజేసినరసము, శుద్ధిజేసిన శిలాజిత్తు, స్వర్ణమాక్షికభస్మము, ఊడుగవిత్తులు, లేక భావంచివిత్తులు, త్రిఫలములు, నేలతాటిగడ్డలు - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి అందు త్రికటుకచూర్ణము గలిపి నిష్కప్రమాణమును తేనెతో నొకనెలసేవించిన సిధ్మకుష్ఠముహరించును.

విచర్చికాకుష్టమునకు కుష్ఠనికృంతనరసము

శుద్ధసూతం విషం గంధం తుల్యం తాప్యం శిలాజతు,
శుల్బం తీక్ష్ణం మృతం లోహం సర్వం మర్ద్యం దినత్రయమ్.
కాకమాచీ దేవదాళ్యోః కర్కోటక్యాశ్చ ద్రవైర్దృఢం,
రుద్ధ్వావహ్నౌ భూధరే పాచ్యం త్రిదినంతు తుషాగ్నినా. 124
నిష్కార్ధం లేహయేత్క్షౌద్రైరసః కుష్ఠనికృంతనః,
భల్లాతవాకుచీపథ్యా [2]విడంగా లాంగలీ తిలః. 125
జీరకం బందరీమూలం [3]తుల్యం తుల్యం గుడంసమం,
భక్షయే దనుపానేన హంతి కుష్ఠం విచర్చికామ్. (శారీరే)

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిజేసిననాభి, శుద్ధిచేసినగంధకము, శుద్ధిజేసిన స్వర్ణమాక్షికము, శుద్ధిచేసినశిలాజిత్తు, తామ్రభస్మము, ఉక్కుభస్మము, లోహభస్మము-వీనిని సమ

---

1 వాకుచిబీజాని. 2 విడంగం చిత్రకం తథా. 3 కటుత్రైలేంగుదేనతు.

భాగములుగ ఖల్వములో నునిచి కాచివేళ్ళరసముతో నొకదినము, డావరడంగిచెక్క రసముతో నొకదినము, కాకరాకురసముతో నొకదినము మర్దించి ముద్దజేసి మూసలోనుంచి దానిమూతిని మూసి ఒకదినము భూధరపుటములోగాని, లేక మూడుదినములు ఉమ్మంటలోగాని పాకముజేసి అర్ధనిష్కమును తేనెతోడగాని, లేక జీడివిత్తులు, భావంచివిత్తులు, కరకపప్పు, వాయువిడంగములు, చెన్నచర్లగడ్డ, నువ్వులు, జీలకఱ్ఱ, రేగువేరు ఇవి సమభాగములు వీనికన్నిటికి సమము బెల్లముగలిపి త్రొక్కిముద్దజేసి యీయను పానముతోడగాని ౧౮ మాసములు సేవించుచుండిన విచర్చిక కుష్ఠము హరించును.

గీ. కోలముక్కిచెక్క నాలుగుభాగాలు
వోమమొక్కపాలు ప్రేమతోడ
సిందురంబు గూర్చి సేవింప మానును
గుష్టువ్యాధులెల్లఁ గుపలయమున.

క. వారిజపుచెక్కరసమున, బేరెన్నిక సిందురంబు బిప్పలి మోడిక్
గూరిచి సేవించినచో, మారాడెడికుష్టు గండమాల లడంగున్.

గీ. కలియుగంబున మున్నూఱు కరకకాయ
లించుకని చూడఁబోవక యెప్పుమీఱ
మడలం బారగించ భూమండలమున
గండమాలలుఁ గుష్టురోగములు మాను.

కుష్టురోగమునకు రసభస్మయోగము

గంధకస్యపలే ద్వేతు సూతకస్య పలం తథా,
కచ్ఛుయంత్రగతం పక్వం లేహయేన్మధుసర్పిషా. 127
మాషమాత్రప్రయోగేణ కుష్ఠం దహతి దారుణం,
(మాధవకల్పే)

తా. శుద్ధిచేసినగంధకము ౨ పలములు, శుద్ధిచేసినరసము ౧ పలము - ఈ రెంటిని ఖల్వములో నునిచి మర్దించి కచ్ఛపయంత్రమున పాకముజేసిన భస్మంబగును అందు మాషప్రమాణమును అద్దుగయెత్తు తేనెతోగాని, లేక నేతితోగాని ౧౮ మాసములు సేవించిన దారుణమైన కుష్ఠమును హరింపజేయును.

గంధకం త్రిఫలాయుక్తం ఘృతేన మధునా సహ. 128
భక్షితం తు మహారోగాన్ హంతి మాషేన దారుణం,

తా. శుద్ధిచేసినగంధకము, కరకకాయ, తానికాయ, ఉసిరికపరుగు - వీనిని

దినుసుకొక్కొక్కసేరుచొప్పున గలిపి ప్రతిదినము మాషమెత్తును నేతితోగాని, లేక తేనెతోగాని ౧౨ మాసములవఱకు సేవించుచుండిన *మహారోగముల హరింపం జేయును. (లేక ఈ గ్రంథములో జెప్పంబడిన గంధకకల్పమును సేవించినను సర్వకుష్ఠువులు హరించును.)

కుష్ఠములకు బడబానలరసము

హింగూలసంభవం సూతం గంధకం మృతతామ్రకమ్. 129
సమ్యక్సూతం తథాకాంతం వంగంచాపి శిలాజతు,
తుత్థం రసాంజనంచైవ తాళకం శుద్ధమేవచ. 130
వరాటకంచాపితుల్యం నేపాళం ద్విగుణీకృతం,
హపుషా పంచలవణం పంచైవ కటుకానిచ. 131
విడంగం పిప్పలీమూలం ప్రియంగు ఽజమోదకం,
ద్వాక్షారా కుష్ఠమేలాచ లవంగం జీరకద్వయమ్. 132
శటీదంతీ త్రివృచ్చైవ త్రిఫలా గజపిప్పలీ,
సర్వమేకత్ర సంచూర్ణ్య భావయే త్రిఫలాజలైః. 133
సప్తధా లఘుపాషాణే ప్రచండాతపశోషితం,
హరీతకీ రసేనాథ పునస్సంచూర్ణ్య యత్నతః. 134
పంచరక్తిప్రమాణంతు వటికాం కారయేద్భిషక్,
ఏకైకాం ఖాదయేత్ప్రాత శ్శృంగబేరరసాప్లుతామ్. 135
హంతి కుష్ఠం తథామేద ఆమమారుతమేవచ,
శ్లీపదం గండమాలాంచ గళగండం భగందరమ్. 136
నాడీదుష్టవ్రణంచైవ హ్యంత్రవృద్ధించ దారుణం,
అమ్లపిత్తం రక్తపిత్తం పక్తిశూలం హలీమకమ్. 137
వాతరక్తం వాతకఫ ముపదంశం సపీనసం,
పంచగుల్మాం స్తథాఽఽనాహం ప్లీహ శోఫ జ్వరానపి. 138
ఉదరాణి తథాకాసాన్ రసోఽయం బడబానలః, (ఆయుర్వేదే)

---

* శ్లో. వాతవ్యాధ్యశ్మరీకుష్ఠ మేహోదరభగందరాః, ఆర్శాంసి గ్రహణీత్యష్టౌ మహారోగాః ప్రకీర్తితాః. వాతరోగము, అశ్మరి, కుష్టువు, మేహము, ఉదరము, భగందరము. ఆర్శస్సు, గ్రహణి అన నెనిమిదియు మహారోగంబులు.

తా. ఇంగిలీకమునుండి దీయఁబడినరసము, శుద్ధిచేసినగంధకము, తామ్రభస్మము, రసభస్మము, కాంతభస్మము, వంగభస్మము, శుద్ధిచేసినశిలాజిత్తు, శుద్ధిచేసిన మైలుతుత్థము, * రసాంజనము శుద్ధిచేసినతాళకము, గవ్వలభస్మము-ఇవి సమభాగములు-వీనికి రెండింతలు శుద్ధిజేసిననేపాళములు, బోడతరము, పంచలవణములు, పంచకటుకములు, వాయువిడంగములు, మోడి, ప్రేంకణము, అజామోదము, సర్జక్షారము, యవక్షారము, చెంగల్వకోష్టు, ఏలకులు, లవంగములు, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, కచ్చూరములు, దంతివేరు, శుద్ధిజేసిన తెగడ, త్రిఫలములు, ఏనుగపిప్పలి - ఇటుల వీనినెల్లదంచి చూర్ణముజేసి త్రిఫలరసముతో నేడుమారులు భావనజేసి దళములేని పెంకులోనునిచి తీక్ష్ణమైన యెండ నెండించి మరల కరకాయలరసముతో మర్దించి ౫ రక్తికాప్రమాణములంత మాత్రలుజేసి యందొకదానిని ప్రాతఃకాలమున అల్లపురసములో గలిపిసేవించిన సర్వకుష్ఠములు, మేదోరోగము, ఆమవాతము, శ్లీపదము, గండమాల, కంఠగండమాల, భగందరము, పాడీవ్రణము; దుష్టవ్రణము, దారుణమైన ఆంత్రవృద్ధి, ఆమ్లపిత్తము, రక్తపిత్తము, పక్తిశూలము, హలీమకము, వాతరక్తము, వాతకఫము, ఉపదంశము, పీనసము, పంటగుల్మములు, ఆనాహము, ప్లీహము, శోఫ, జ్వరము, ఉదరరోగములు, కాసము - వీనిని హరింపంజేయును.

తాళకభస్మయోగము

అపామార్గస్యభస్మాని ఘటే నిక్షిప్య యత్నతః. 139
తన్మధ్యే తాళకం క్షిప్త్వా పచే ద్ద్వాదశయామకం,
ధవళం జాయతే భస్మ సర్వకుష్ఠనివారణమ్. 140
సర్వవాతప్రశమనం సర్వరోగనివారణం, (సిద్ధరసార్ణవే)

తా. ఉత్తరేణుబూడిదెను నీళ్ళతోనూరి పెద్దయుంటగజేసి యెండించి దానిం దొలిచి శుద్ధిచేసినతాళకముతో నిండిచి దానిపై ఉత్తరేణుబూడిదెను దళముగ పెత్తి దానిముఖముల చీలమన్ను లేపనముజేసి యెండించి అడుగున రంధ్రము జేయఁబడిన కుండలోనునిచి ౧౨ ఝామములువండిన తాళకము తెల్లగ భస్మంబగును. అందొకభాగమును రెండుభాగములు పిప్పలిచూర్ణములో గలిపి తెల్లఆవనూనెతోగాని, లేక తేనెతో

* రసాంజనమన—మ్రానిపసపును అష్టమాంశముగ కషాయముగాచి దానికిసమముగ మేకపాలుపోసి గట్టియగువఱకు నినుపబాణలిలో గాచి యెండించి చూర్ణము జేయుట.

గాని సేవించిన ౧౮ కుష్ఠములు. ౮౦ వాతరోగములు, సర్వరోగములు - వీనిని హరింపంజేయును.

కునటీ తాళకం తుల్యం స్నుహీక్షీరేణ మర్దితమ్. 141
కృత్వా తచ్చక్రికాం శోష్య కింశుకస్యతు భస్మనా,
ఖర్పరీం ఘటమాత్రంచ విధాయాస్మిన్ నివేశయేత్. 142
చక్రికోపరిచించాద్య క్షారైశ్చుల్యాం విపాచయేత్,
పూరితంచ ఘటీయంత్రే క్షారేణైవ పిధాయచ. 143
క్రమాగ్నినా చైకదినం స్వాంగశీతళముద్ధరేత్,
సంమర్ద్యచ వ్రీహిమాత్రం శర్కరేణ ఘృతేనవా. 144
ప్రాతస్సాయం ప్రదాతవ్యం సర్వవాతవికారజిత్,
వాతగ్రంథౌ ధాతుశోషే ప్రసృతౌ రసవైకృతౌ. 145
అష్టాదశసు కుష్ఠేషు గవ్యాజ్యం దధి తక్రకం, (ఆయుర్వేదే)

తా. శుద్ధిచేసిన తాళకమునకు సమముగ శుద్ధిచేసిన మణిశిల చూర్ణముగలిపి బ్రహ్మజెముడుపాలతో మర్దించి బిళ్ళచేసి యెండించి మోదుగక్షారమును నూరి, మూకుడువలె నోరు వెడల్పుగనుండునటుల నొకకుండనుజేసి అందు చింత మొదలగువానిక్షారముల పరచి దానిపై తాళకపుబిళ్ళల నునిచి దానిపై చింత మొదలగువాని క్షారములపరచి మఱియొకకుండలోనునిచి దానినిండ చింత మొదలగువాని క్షారములుపోసి గట్టించి బాగుగ చీలమన్ను లేపనముజేసి పొయిమీఁదనునిచి క్రమాగ్నులతో నొకదినమువండి యందలి తాళకపుబిళ్ళల స్వాంగశీతలమునదీసి ఖల్వములోనునిచి మర్దించిన తెల్లగ భస్మంబగును. ఈ తాళకభస్మములో వరిగింజయెత్తును పంచదారతోగాని, లేక నేతితోగాని, సాయంప్రాతఃకాలముల సేవించుచుండిన ౮౦ వాతరోగములు, వాతగ్రంథులు, సప్తధాతువులు శోషించుట, వాపు, రసవైకృతము, ౧౮ కుష్ఠములు - వీనిని నశింపంజేయును. పథ్యము: ఆవునెయ్యి, పెరుగు, చల్ల - వీనిని సేవింపవలయును. (శుద్ధిచేసిన తాళకమును ఖల్వములోనునిచి నిమ్మపండ్లరసముతో నొకదినము, వేపాకురసముతో 3 దినములు మర్దించి నిడుపుగ కణికలుజేసి యెండించి పిదప ఏపివిభూతిని యుంటగగట్టి దానిందొలిచి అందు తాళకపుకణికెలనునిచి దానిపై ఏపిబూడిదెపోసి గట్టించి దానిపై చీలమన్ను లేపనముజేసి ఎండించి ౮ ఝామములువండిన భస్మంబగును. ఇట్టి తాళకపుభస్మములో నొకభాగమును గ్రహించి దానితోఁడ రెండుభాగముల పిప్పలి చూర్ణమునుగలిపి తేనెతోనూరి సేవించిన క్షయము, పాండువు, చిప్పికాశ్వాసము,

అతిసారము, వాతరోగము, కుష్ఠము - వీనిని హరింపజేయును. పథ్యము-నల్లవరిబియ్యపు వంటకము, నెయ్యి, తోటకూర - వీనిని భుజింపవలయును.)

దేహే కిలాసే సంజాతే కండ్వావా చర్మపీడితమ్. 146
కాసమర్దకబీజాని మూలకానాం తథైవచ,
గంధపాషాణమిశ్రాణి సిధ్మ హంతి న సంశయః. 147

తా. శరీరమున శిబ్బెముగలిగి దురదవలన చర్మము పొట్టువలె రాలుచుండిన దురదగొండివిత్తులు, ముల్లంగివిత్తులు, గంధకము, ఉల్లిపాషాణము - వీనినుదకముతో నూరి లేపనము జేసిన శిబ్బెము నిస్సంశయముగ హరించును.

గంధకోత్పత్తి,తత్సేవనాక్రమము

శృణు దేవి ప్రవక్ష్యామి యత్రోత్పన్నశ్చ గంధకః,
తమహం కథయిష్యామి శృణుష్వాయతలోచనే. 148
అమృతోదోత్థితస్సాక్షా ద్దివ్యతేజా మహాగుణః,
పీతశ్చైవ తథా శ్వేతః కపోతశ్చ తృతీయకమ్. 149
ఆరక్తశ్చ చతుర్థస్స్యా త్క్రమోత్తరగుణం ప్రియే,
తస్యగంధస్య గంధేన మోహితాశ్చాపి దానవాః, 150
గంధకో నామ తేనైవ విఖ్యాతః క్షితిమండలే,
తథాక్రమగుణాశ్చైవ భవంతి గిరిజాఅపి. 151
తత్ర క్షేత్రోత్థితస్యైవ శుద్ధిం కుర్యా ద్విచక్షణః,
తత్రానీతక్రమేణైవ తృతీయంచ సమాహితః. 152
*వమనం రేచనం కుర్యా త్కర్తవ్యస్యచ నిశ్చయః,
క్రియాం కృత్వా ప్రయత్నేన శుచిర్గంధం సమాచరేత్. 153
శుభే ముహూర్తే నక్షత్రే హ్యర్చయిత్వా జగద్గురుం,
విధినైవతు సుప్రాజ్ఞః కర్తవ్యో నిత్యమేవహి. (సిద్ధరసార్ణవే). 154

తా. ఓపార్వతీ! గంధకము జనించునట్టిస్థలమును వచించెద వినుము. గంధకము క్షీరసముద్రమున జనించి దివ్యమైన తేజస్సు, మహాగుణసంపత్తి గలదై పసుపువర్ణము, శుభ్రవర్ణము, కపోతవర్ణము, ఒకింతరక్తవర్ణము అన నాలుగు విధంబులుగలదై ఒకదానికంటె నొకటి గుణాధిక్యము గలదిగనుండును. ఈగంధకముయొక్క పరిమళమువలన దానవులు మోహితులైనందున దీనికి గంధకమను నామము భూమండలమునగలిగెను. ఇటు

* వమనం రేచనం పూర్వం శుద్ధించైవ సమాచరేత్.

లనే పర్వతమున జనించినగంధకమునగా నాలుగు విధంబులుగలదై ఒకదానికంటె నొకటి గుణాధిక్యము గలదిగనుండును. భూమియందు జనించిన నాలుగువిధములగు గంధకముల లోఁ మూడవదియైన కపోతక మనుదానిని బుద్ధిమంతుఁడగు వైద్యుఁడు క్రమముగ శుద్ధిచేసి రోగికి వమనవిరేచనంబులు చేయించి తాను స్నానాదులచే శుద్ధుఁడై సుముహూర్త నక్షత్రంబున విధిప్రకారము జగద్గురువును బూజించి గంధకకల్పము నొసంగవలయును. మఱియు గంధకకల్పము నొసంగునప్పుడెల్ల యీవిధినే వైద్యుఁడాచరింపఁదగును.

గంధకసేవనయందు పథ్యాపథ్యంబులు

భోజ్యానిచ ప్రవక్ష్యామి త్యాజ్యాని వివిధానిచ,
షష్టికాశ్చ తథాశాల్యో గోధూమాశ్చ విశేషతః. 155
జాంగలానీచ మాంసాని *లాఘువాని ప్రదాపమేత్,
ఏవం ముద్గాసితా స్సర్పి స్సిౕ క్షీరం మధూత్కరమ్. 156
ఏవం భోజ్యం తథాపథ్యం మయాఖ్యాతం వరాననే,

తా. గంధకసేవనకాలమున ౬౦ దినములకు ఫలించినవడ్లబియ్యము, గోధుమలు, జాంగలమాంసము, లఘుకరద్రవ్యములు, నల్లపెసలు, నెయ్యి, పంచదార, పాలు, మద్యము అనువానిని పథ్యమునందు గ్రహింపవలయును. సుందరమైన ముఖముగల యోపార్వతీ! ఇటుల పథ్యాపథ్యంబులు నాచే జెప్పంబడియెను.

గంధకసేవనోపయుక్తమంత్రము

అథ మంత్రం ప్రవక్ష్యామి గంధకస్య చ భక్షణే. 157
ఓం నమోఽమృతశిఖాయ అమృతరూపజీవనే,
దానవేంద్రేణచాజ్ఞాత అమృతత్వం దేహిస్వాహా 158

తా. గంధకమును సేవించునపుడు "ఓంనమో" అనుమంత్రమును బఠింపవలయును.

కుష్ఠరోగమునకు గంధకకల్పము

గంధకస్య పలంచైవ సూతకస్య పలం తథా,
గగనస్య పలంచైవ హాటకస్య పలం తథా. 159
నీలాంజనం పలంచైవ త్రిఫలానాం పలత్రయం,
ద్విసప్తకంతు పక్షంవా షణ్మాసంవా ప్రయోగతః. 160
వలీపలితనిర్ముక్తో సర్వరోగవివర్జితః,
దివ్యదృష్టిః ప్రవర్తేత జీవే దబ్దాయుతం నరః. 161

---

*ఛాగలాని ప్రయోజయేత్ — మేకమాంసము.

వాతారితైలసంయుక్తం త్రిఫలా గుగ్గులేనచ,

తా. శుద్ధిచేసిన గంధకము, శుద్ధిచేసినరసము, అభ్రకభస్మము, స్వర్ణభస్మము, శుద్ధిచేసిననీలాంజనము - ఇవి దినుసుకొక్కొకపలము, త్రిఫలములు 3 పలములు - ఇటుల వీనినెల్ల చూర్ణముజేసి ఆముదము, త్రిఫలములు, శుద్ధిచేసినమహిసాక్షిగుగ్గిలము అనువాని గాని సేవించిన వలీపలిత విముక్తుండై సర్వరోగవివర్జితుండై దివ్యదృష్టిగలవాఁడై పది వేల సంవత్సరములు జీవించును.

గంధకస్య పలంచైకం రసస్యార్థం క్షిపేత్తథా. 162
కుమారీరససంఘృష్టం దినైకం గోళకీకృతం,
అంధమూషాకృతం ధ్మాతం లేహయే న్మధుసర్పిషా. 163
మాషమాత్రప్రయోగేణ జరాదారిద్ర్యనాశనం,

తా. శుద్ధిజేసినగంధకము ౧ పలము, శుద్ధిచేసినరసము ½ పలము - ఈరెంటిని కలబందరసముతో నొకదినము కాటుకవలె మర్దించి ముద్దజేసి అంధమూషలోనునిచి సంధిలేపనముచేసి నిప్పులో బెట్టి యూది దానిని దీసి మాషప్రమాణమును తేనె లేక నేతితో భక్షించిన జరాదారిద్ర్యముల హరింపంజేయును.

గంధకస్య పలే ద్వేతు సూతకస్య పలం తథా. 164
కచ్ఛయంత్రగతం పక్వం లేహయే న్మధుసర్పిషా,
మాషమాత్రప్రయోగేణ కుష్ఠం హంతి దారుణమ్. 165

తా. శుద్ధిజేసినగంధకము ౨ పలములు, శుద్ధిజేసినరసము ౧ పలము-ఈరెంటిని కజ్జలిగ నూరి కచ్ఛపయంత్రములో నునిచి పాకముజేసిన భస్మంబగును. అందొకమాష ప్రమాణమును తేనె, నేతితో భక్షించిన దారుణమైనకుష్ఠమును హరింపజేయును.

త్రిఫలా గంధకం చూర్ణం భృంగరాజసమన్వితం,
సంవత్సరప్రయోగేణ జీవే ద్వర్షశతం నరః. 166

తా. త్రిఫలములు, శుద్ధిచేసినగంధకము - వీనిని చూర్ణముజేసి గుంటగలగరాకు రసముతో నొకవత్సరమువఱకు సేవించుచుండిన ౧౦౦ వత్సరములు జీవించును.

గంధకస్య పలంచైవ పిబే త్క్షీరేణవా నిశి,
అర్ధమాసప్రయోగేణ హంతి కండూం విచర్చికామ్. 167

తా. ఒకపలము శుద్ధిచేసినగంధకమును రాత్రులయందు పాలలో వైచి కాచి అర్ధమాసమువఱకు సేవించుచుండిన దురద, విచర్చిక, కుష్ఠము హరించును,

ఘృతం గవ్యం పలంచైవ తదర్ధంచైవ సూతకం,
గంధకం పలమాత్రేణ జరావ్యాధివినాశనమ్. 168
వాచస్పతిసమో బుద్ధ్యా షణ్మాసాచరణేనతు,

తా. ఆవునెయ్యి ౧ పలము, శుద్ధిచేసినరసము ½ పలము, శుద్ధిచేసిన గంధకము ౧ పలము-ఇటుల వీనినేకముజేసి ౬ మాసములు సేవించిన ముదిమిని హరింపఁజేయుట యేగాక బృహస్పతితో సమానమైన బుద్ధిని గలుగంజేయును.

గంధకం త్రిఫలాయుక్తం ఘృతేన మధునా సహ. 169
భక్షితంతు మహారోగం హంతి మాసేన దారుణం,

తా. శుద్ధిజేసినగంధకము, త్రిఫలములు-వీనిని చూర్ణముజేసి నేతితోగాని, తేనెతోగాని ఒకమాసమువఱకు సేవింపుచుండిన దారుణమైన కుష్ఠువు హరించును.

స్వర్ణకరణవిధి

గంధకంచాంధమూషస్థం సబీజంచైవ మర్దితమ్. 170
భూమిస్థం మాసమేకంతు తారం భవతి కాంచనం,

తా. శుద్ధిచేసినగంధకమును కాలకూటము, వత్సనాభి, శృంగము, ప్రదీపనము, హాలాహలము, బ్రహ్మపుత్రము, హారిద్రము, సక్తుకము, సౌరాష్ట్రికము అను మహావిషంబులచే మర్దింపంబడి సప్తకంచుకదోషరహితముగ చేయఁబడినరసమును నేకముజేసి కాటుకవలె మర్దించి అంధమూషలో నునిచి ఒకమాసము భూస్థాపనముజేసి దానిని గరిగించి వెండితోడ గలిపిన బంగారమగును.

గంధకకల్పసేవనామహిమ

అభ్రకం హారబీజంచ షడంశేనతు కాంచనమ్. 171
ధ్మాతం ప్రస్రుతమూషాయాం గంధకేన సుసంయుతం,
మూషాం త్యక్త్వా సమారోహే దూర్ధ్వంతు ఖగవద్రసః. 172
రాజికార్ధార్ధమాత్రేణ పర్వతానపి వేధయేత్,
రాజసర్షపమాత్రేణ తద్రసం యది భక్షితమ్. 173
ఖేచరత్వ మవాప్నోతి క్రీడతే నిర్జరైస్సహ,

తా. అభ్రకభస్మము, పైప్రకారము శుద్ధిచేయఁబడినరసము-ఈరెంటికి నారవభాగము సువర్ణభస్మము, శుద్ధిజేసినగంధకమును గ్రహించి విశాలమైనమూషలోనునిచి యూదిన రసము పక్షివలె పొడవుగ నెగురును. పిదప నారసములో రాజికార్ధప్రమాణ

మును సేవించిన పర్వతముల భేదింపఁదగిన బలము గలవాఁడగును. మఱియు తెల్లఆవగింజంత సేవించిన దేవత్వమును జెంది దేవతలతో క్రీడించును.

తుల్యాయసం తథా సూతం గంధరాజేన రంజితమ్. 174
మ్లేచ్ఛంచ ఘటియంత్రేణ క్షారేణైవ పిధాయచ,
క్రమాగ్నినా చైకదినం సాంగశీతలముద్ధరేత్. 175
సంమర్ద్యంచ వ్రీహిమాత్రం శర్కరేణ ఘృతేనవా,
ప్రాతస్సాయం ప్రదాతవ్యం సర్వవాతవికారజిత్. 176
వాతగ్రంథౌ ధాతుశోషే ప్రసారే రసవైకృతౌ,
అష్టాదశసు కుష్ఠేషు గవ్యాజ్యం దధితక్రకమ్. 177

తా. ఇనుపభస్మము, శుద్ధిచేసినరసగంధకములు, తామ్రభస్మము-వీనిని సమభాగములుగ మర్దించి ఘటికాయంత్రములో నునిచి దానిని చింతమొదలగువానిక్షారములతో మూసి క్రమాగ్నులతో నొకదినము వండి సాంగశీతలమున దీసి మర్దించి వడ్లగింజంతను శర్కరతోగాని, నేతితోగాని, సాయంప్రాతఃకాలముల సేవింపుచుండిన సర్వవాతవికారములు, వాతగ్రంథులు, ధాతుశోష, అతిసారము, రసవైకృతము, ౧౮ కుష్ఠువులు-వీనిని హరింపజేయును. ఆవునెయ్యి, ఆవుపెరుగు, ఆవుచల్ల-వీనిని పథ్యమునందునిచికొనవలయును.

సువర్ణకరణవిధి

హేమగైరికసంయుక్తం సమాంశం గంధకం రసం,
దేవదాలీరసేనైవ తారం భవతి కాంచనమ్. 178

తా. బంగారు, కావిరాయి-ఇవి దినుసుకొక్కొకభాగము, శుద్ధిచేసినరసగంధకములు దినుసుకు ౨ భాగములు-ఇటుల వీనిని ఖల్వములో నునిచి దావరడంగిరసముతో మర్దించి వెండిపై లేపనముచేసి పుటంబిడిన బంగార మగును.

సూతకేనసమాయుక్తం ధాత్రీగంధకసంయుతం,
సంవత్సరప్రయోగేణ చిరాయుః పురుషో భవేత్. 179

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిచేసిన నెల్లికాయగంధకము - ఈరెంటిని మర్దించి పుటంబిడిన రసభస్మం బగును. ఈరసభస్మమును నొకవత్సరము సేవింపుచుండిన నరుఁడు దీర్ఘాయువు గలవాఁడగును.

తారం సుగంధంసహషోడశాంశం శుల్బంభవేత్సూర్యశశాంకవర్ణం,
మయూరకేణ సంయుక్తం పాండురోగం వినాశయేత్. 180

మహాకాలాయసంయుక్తం హరేత్కుష్ఠాన్యశేషతః,

తా. రజతభస్మము, శుద్ధిచేసిననల్లగంధకము - ఇవిసమభాగములు - ఈరెంటికి ౧౬వ భాగము తామ్రభస్మము గలిపి మర్దించి పుటంబిడిన సూర్యచంద్రవర్ణతుల్యంబుగ నగును. దీనిని బ్రహ్మమేడిచూర్ణముతోఁగలిపి భక్షించిన పాండువును, మహామునిణిచెక్కచూర్ణముతోఁడఁజేర్చి భక్షించిన కుష్టువులును హరించును.

శుల్బస్య గగనస్యాపి హేమధాతో రథాపి వా, 181
సమాంశం పిష్టకం కృత్వా అంధమూషా నివేశితం,
నింబపంచాంగసంయుక్తం కుష్ఠ మౌదుంబరం జయేత్. 182
శశిరేఖాసమాయుక్తం కల్పాయుర్జాయతే నరః. 183

తా. తామ్రభస్మము, అభ్రకభస్మము, సువర్ణభస్మము-వీనిని సమభాగములుగ నూరి ముద్దజేసి అంధమూషలో నునిచి పుటంబిడి వేపసమూలానుపానముతోఁడ భక్షించిన ఔదుంబరకుష్ఠమును హరింపఁజేయును. మఱియు దీనిని తిప్పసత్తుతోఁడ భక్షించిన నొక కల్పకాలమువఱకు జీవించును.

గంధకరసాయనము

శుద్ధోబలిర్గోపయసావిభావ్య తతశ్చతుర్జాతగుడూచికాభిః,
పథ్యాక్షధాత్ర్యౌషధభృంగరాజైర్భావ్యోఽష్టవారంపృథగార్ద్రకేణ.
సిద్ధేసితాంయోజయతుల్యభాగాంరసాయనంగంధకసంజ్ఞితంస్యాత్,
ధాతుక్షయం మేహగణాగ్నిమాంద్యం శూలంతథాకోష్ఠగతాంశ్చరో
కుష్ఠాన్యథాష్టాదశభేదవంతి నివారయత్యేవచ రాజయోగం, [గాన్.
కర్షోన్మితం సేవితమేతి మర్త్యో వీర్యంచపుష్టిం బలవాన్ ప్రదీప్తిమ్. 186
వమనం రేచనం పూర్వం శుద్ధించైవ సమాచరేత్,
జాంగలానితు మాంసాని ఛాగలాని ప్రయోజయేత్. 187

(ఆయుర్వేదే)

తా. ఆవుపాలతో శుద్ధిచేయఁబడిన గంధకమును చాతుర్జాతకములు, తిప్పతీఁగె, కరక్కాయ, గచ్చపలుకులు, ఉసిరికవరుగు, శొంఠి, గుంటగలగర, అల్లము అను వానిరసములలో ప్రతిదానిచే నెనిమిదేసిమార్లు భావనజేసి పిదప దానికి సమముగ పంచదార గలిపిన గంధకరసాయన మనంబడును. దీని కర్షప్రమాణము సేవించిన ధాతుక్షయము, సర్వమేహములు, అగ్నిమాంద్యము, శూల, కోష్ఠగతోపద్రవములు, సర్వకుష్టువులు మొదలగు బలిష్ఠమైన రోగముల హరింపఁజేయుటయేగాక పరాక్రమము, పుష్టి,

బలము-వీనిని సహా గలుగంజేయును. మఱియు నీరసాయనము నిచ్చుటకుముందు వమన, రేచనముల కొసంగవలయును. మఱియు జాంగలమాంసమును, మేకమాంసమును, భోజనమునందు జేర్చికొనవలయును.

యావనాళంచ తక్రంచ వ్యంజనం తైలపాచితం,
దుగ్ధం మాహిషసర్పిశ్చ లవణంచ వివర్జయేత్. 188
తథా తీక్ష్ణకషాయాంశ్చ కాంజికం కేవలం తథా,
అత్యుష్ణంచాతిశీతంచ నసేవేత కదాచన. 189
యవాన్నం క్షుద్రధాన్యాని విషమాన్నం వ్యవాయకం,
సంజాతంచ పతేద్వీర్యం తస్మాత్సర్వం పరిత్యజేత్. 190
స్త్రియం యానాధిరోహంచ వహ్నించైవాతపం తథా,
యదిదం పరమం గుహ్యం తతః ప్రీత్యా మయోదితమ్. 191
గోపనీయం ప్రయత్నేన నదేయం యస్యకస్యచిత్,
అమృతంచ తథాచైవ శుద్ధం కృత్వాతు గంధకమ్. 192
అమృతం విధిసంయుక్తం విధిహీనంచ తద్విషం,
యస్తు వై భక్షయే న్మోహా త్సాధక స్సిద్ధికాంక్షయా. 193
సమూఢో గంధకం ప్రాప్య క్షిప్రం పశ్యే ద్యమాలయం,

తా. పై యోగములను సేవించునపుడు జొన్నలు, మజ్జిగ, నూనెతో చేయఁబడిన పదార్థములు, బఱ్ఱెపాలు, బఱ్ఱెనెయ్యి, లవణము, తీక్ష్ణద్రవ్యములు, కషాయద్రవ్యములు, కలి, అత్యుష్ణము, అతిశీతలముగలద్రవ్యములు, యవాన్నము, క్షుద్రధాన్యములు, విషమాన్నము,*వ్యవాయికద్రవ్యములు, స్త్రీసంపర్కము, వాహనము, అగ్ని, ఎండ అనువానిని వర్జింపవలయును. ఇట్లు జేయనియెడల శుక్రమునష్టంబగును. ఓపార్వతీ! ఇట్టి మహారహస్యముగల యీయోగములను ప్రీతివలన నీకు నేను వచించితిని. కావున దీని నెవ్వరికిం జెప్పక రహస్యముగనుంచు కొనుము. క్రమముగ శుద్ధిచేయఁబడిన గంధకమును సేవించిన అమృతప్రాయంబగును. విధివిహీనముగ సేవించిన విషతుల్యం బగును. గంధకభక్షణ యందిచ్ఛగలవాఁడు అజ్ఞానమువలన దానిని విధివిహీనముగ భక్షించిన యమాలయంబున కేగును.

గంధకస్య పలం న్యస్య సూతకస్య పలం తథా. 194
నాగస్యతు పలంచైవ టంకణస్య పలం తథా
కన్యాపలత్రయం చైవ విషాణస్య పలత్రయమ్. 195

* వ్యవాయికద్రవ్యములన-గంజాయి యాకు, నల్లమందు మొదలగునవియ.

ద్విసప్తకా ద్విశేషేణ షణ్మాసాత్తు ప్రజాయతే,
దివ్యదృష్టిః ప్రవర్తేత జీవే దాచంద్రతారకమ్. 196

తా. శుద్ధిచేసినగంధకము, శుద్ధిచేసినరసము, నాగభస్మము, వెలిగారము - ఇవి దినుసుకొక్కొక్కపలము, కలబంద 3 పలములు, దుప్పికొమ్ముభస్మము 3 పలములు ఇటుల వీని నేకముజేసి ౧౪ దినములు భక్షించిన సర్వకుష్ఠువులు హరించును. మఱియు దీనిని ౬ మాసములు భక్షించిన దివ్యదృష్టిగలవాడై చంద్రసూర్యులుండువఱకు జీవించును.

గంధకం త్రిఫలాయుక్తం మధురత్రయమిశ్రితం,
భక్షయే త్ప్రాతరుత్థాయ వలీపలితశాంతయే. 197

తా. శుద్ధిజేసిన గంధకముతో త్రిఫలచూర్ణముగలిపి పంచదార, తేనె, నెయ్యి అనువాని యనుపానముతో ప్రాతఃకాలమున సేవించిన వలీపలితములు హరించును.

కుష్ఠువులయందు పథ్యము

శాలీయ యవ గోధూమా శ్శ్యామాకాశ్చ ప్రియంగవః,
ముద్గా మసూరా స్తువరీ తిక్తశాకాని జాంగలమ్. 198
వరాపటోల ఖదిర నింబశ్చ బృహతీఫలం,
కస్తూరీ గంధసారశ్చ కుంకుమంచ సరామఠమ్. 199
యథాదోషం సమస్తాని పథ్యా న్యేతాని కుష్ఠినాం,
(మాధవనిదానే)

తా. ప్రాతవడ్లు, యవలు, గోధుమలు, చామలు, కొఱ్ఱలు, పచ్చపెసలు, చిఱుసెనగలు, కందులు, చేదుగలకూరలు, జాంగలమాంసము, పిల్లపీచర, పొట్లకాయ, చండ్ర, వేపపువ్వు, నేలములకపండ్లు, కస్తూరి, చందనము, కుంకుమపువ్వు, ఇంగువ-ఇవి కుష్ఠువులయందు దోషానుగుణ్యముగ పథ్యకరంబులు.

కుష్ఠువులయం దపథ్యము

అన్నపానం హితం కుష్ఠే నత్వమ్లలవణోషణమ్. 200
దధి దుగ్ధగుడం సూప తిలమాషాం స్త్యజేన్నరః,

తా. పులుసు, ఉప్పు, కారము గలయన్నపానములు, పెరుగు, పాలు, బెల్లము, పప్పు, నువ్వులు, మినుములు-ఇవి కుష్ఠరోగమునం దపథ్యకరంబులు.

విసర్పనిదానము

లవణామ్ల కటూష్ణాది సంసేవా దోషకోపతః. 201
విసర్ప స్సప్తధా జ్ఞేయ స్సర్వతః పరిసర్పణాత్, (మాధవనిదానే)

తా. ఉప్పు, పులుసు, కారము, ఉష్ణము మొదలగుపదార్థముల సేవించుటవలన వాతాదిదోషములు ప్రకోపించి ఏడువిధములైన విసర్పరోగముల గలుగంజేయును. ఇది సర్వశరీరమునందు వ్యాపించుటచే విసర్ప మనంబడును.

రక్తం లసీకా త్వఙ్మాంసం దూష్యం దోషాస్త్రయో మలాః. 202
విసర్పాణాం సముత్పత్తౌ విజ్ఞేయాః సప్తధాతవః,

తా. రక్త, రస, త్వఙ్మాంసములు, వాత పిత్త శ్లేష్మములు దుష్టంబు లగుటవలన సప్తధాతువులయందు విసర్పరోగము జనించును.

వాతవిసర్పలక్షణము

వాతాత్కళోత్థ సదృశాః స్ఫోటాస్స్యుశ్చాగ్నిదగ్ధవత్. 203
సంజ్ఞానాశో వ్యథా శోషో నిద్రాతిశ్వాసకజ్వరాః,
యథా వాతజ్వరే చిహ్నం తథా వాతవిసర్పకే. 204
విరేచ వమనంచైవ లేపనా సృగ్విమోక్షణైః, (మాధవనిదానే)

తా. ఉలవలతో సమానముగ పొక్కులు గలిగి కాలినట్టు లుండుట, ప్రజ్ఞలే కుండుట, వేదన, శోష గలుగుట, మిక్కుటముగ నిదుర, ఉబ్బసము, జ్వరము, వాత జ్వరచిహ్నము గలుగుట - ఈలక్షణములు గలది వాతవిసర్పియని తెలియవలయును. దీని యందు రేచన, వమనముల గొసంగుటయేగాక లేపనములను, జలగలవలన రక్తస్రావమును జేయింపవలయును.

పైత్తవిసర్పలక్షణము

పిత్తాత్పిత్తజ్వరే యస్య చిహ్నం ద్రుతగతిస్తథా. 205

తా. పిత్తజ్వరలక్షణంబులన్నియుం గలిగి పిత్తధాతువు తీవ్రముగ నడుచుచుండిన పైత్తవిసర్పియని తెలియవలయును.

శ్లేష్మవిసర్పలక్షణము

కఫాత్కండూయతస్నిగ్ధః కఫజ్వరసమానరుక్,

తా. దురద, మెఱుపు, శ్లేష్మజ్వరలక్షణములు గలిగియుండిన శ్లేష్మవిసర్పి యని తెలియవలయును.

సన్నిపాతవిసర్పలక్షణము

సన్నిపాతసముత్థశ్చ సర్వరూపసమన్వితః. 206

తా. వాత, పిత్త, శ్లేష్మవిసర్పిలక్షణంబు లన్నియుం గలది సన్నిపాతవిసర్పి యని తెలియవలయును.

కర్దమవిసర్పలక్షణము

కఫపిత్తాజ్జ్వరస్తంభో నిద్రా తంద్రా శిరోరుజః,
అంగావసాద విక్షేప ప్రలాపారోచక భ్రమాః. 207
మూర్ఛాగ్నిహాని ర్భేదోఽస్థ్నాం పిపాసేంద్రియగౌరవం,
ఆమోపవేశనం లేప స్స్రోతసాం సవిసర్పతి. 208
ప్రాయేణామాశయం గృహ్ణ న్నైకదేశం నచాతిరుక్,
పిండకైరవకీర్ణోతి పీతలోహితపాండురైః. 209
స్నిగ్ధోఽసితో మేచకాభో మలినశ్శోథవాన్ గురుః,
గంభీరపాకః ప్రాజ్యోష్మా స్పృష్టః క్లిన్నోఽవదీర్యతే. 210
పంకవచ్ఛీర్ణమాంసశ్చ స్పష్టస్నాయుసిరాగణః,
శవగంధిశ్చవీసర్పః కర్దమాఖ్య ముశంతి తమ్. (సిద్ధరసార్ణవే) 211

తా. కఫ, పిత్తములవలన తాపము గలుగుట, శరీరము స్తంభించుట, నిద్ర, తంద్ర, తలనొప్పి, శరీరమున బడలిక గలుగుట, కాళ్ళు చేతు లీడ్చుట, తఱుచుగ వదరుట, అరుచి, భ్రమ, మూర్ఛ, అగ్నిమాంద్యము గలుగుట, ఎముకలు పగిలినటుల నొచ్చుట, దప్పి, ఇంద్రియములయందు జడత్వము గలుగుట, ఆమముపడుట, ముఖాదిస్రోతస్సులయందు కఫము నిండి లేపనము జేయంబడినటు లుండుట, ఆమాశయము పై జనించి కడువేదనారహితంబై పసపు, ఎఱుపు, తెలుపువర్ణముగల మొటిమలతో గూడినదై సర్వశరీరమునందు వ్యాపించియుండుట, మెఱయుచు నల్లనై నెమలికన్నుల యొక్కవర్ణముగలదై మలయుక్తమై వాపు, జడత్వము ననువానితో గూడియుండుట, లోనం బండుట, మిక్కుటముగ యూష్మముగలిగియుండుట, అదిమినతోడనే చెమ్మగలుగుట, చిట్లిన ట్లుండుట, బురదవలెనే మాంసము శిథిలంబై సిరాస్నాయువులు తెరచికొనియుండుట, పీనుగవాసన వేయుట - ఈలక్షణములు గలది కర్దమవిసర్పి యని తెలియవలయును.

గ్రంథివిసర్పలక్షణము

కఫేన రుద్ధః పవనః భిత్వా తం బహుధా కఫం,
రక్తంవా వృద్ధరక్తస్య త్వక్సిరాస్నాయుమాంసగమ్. 212
దూషయిత్వాచ దీర్ఘాణు వృత్తస్థూలఖరాత్మనాం,
గ్రంథీనాం కురుతే మాలాం రక్తానాం తీవ్రరుగ్జ్వరామ్. 213
శ్వాసకాసాతిసారస్య శోష హిక్కా వమి భ్రమైః,

మోహవైవర్ణ్యమూర్ఛాంగ భంగాగ్నిసదనైర్యుతామ్. 214
ఇత్యయం గ్రంథివీసర్పః కఫమారుతకోపజః, (పూజ్యపాదీయే)

తా. స్వకారణమువలన ప్రకోపించినకఫముచే నడ్డగింపఁబడిన వాతము కఫమునుగాని, లేక వృద్ధిబొందినరక్తముగాని భేదించి చర్మము, సిరలు, స్నాయువులు, మాంసము అనువానిఁజెందించి దోషయుక్తముగ జేసి పొడవుగ, చిన్నదిగ, గుండ్రనుగ, లావుగ, గరగరగ, ఎఱ్ఱగనుండు గ్రంథులసరమును గలుగంజేయుట, వానియందు మిక్కుటమైనశూల, బలమైనజ్వరము, శ్వాసము, దగ్గు, అతిసారము, నోరెండుట, ఎక్కిళ్ళు, వాంతి, భ్రమ, భ్రాంతి, వైవర్ణ్యము, మూర్ఛ, ఒడలువిరుపు, అగ్నిమాంద్యము గలుగుట-ఈలక్షణములుగలది గ్రంథివిసర్పియని తెలియవలయును. ఇది కఫవాతప్రకోపమువలన జనించును.

అగ్నివిసర్పలక్షణము

వాతపిత్తాజ్జ్వరచ్ఛర్ది మూర్ఛాతీసారతృడ్భ్రమైః. 215
అస్థిభేదాగ్నిసదన తమకారోచకైర్యుతః,
కరోతి సర్వమంగంచ దీప్తాంగారావకీర్ణవత్. 216
యంయందేశం విసర్పశ్చ విసర్పతి భవేచ్చ సః,
శాంతాంగారాసితో నీలో రక్తోవాశూపచీయతే. 217
అగ్నిదగ్ధఇవస్ఫోటైః శీఘ్రగత్వా ద్రుతంచ సః;
మర్మానుసారీ విసర్ప స్స్యాద్వాతోఽతిబలస్తతః. 218
వ్యథేతాంగం హరేత్సంజ్ఞాం నిద్రాంచ శ్వాసమీరయేత్,
హిక్కాంచ సతతోఽవస్థా మీదృశీం లభతే నరః. 219
క్వచిచ్ఛర్మా రతిగ్రస్తో భూమిశయ్యాసనాదిషు,
చేష్టమానస్తతఃక్లిష్టో మనోదేహసముద్భవామ్. 220
దుర్బోధా మశ్నుతే నిద్రాం సోఽగ్నివీసర్పఉచ్యతే,

(ఆయుర్వేదే)

తా. వాతపిత్తమువలన గలిగిన విసర్పమునందు జ్వరము, వాంతి, మూర్ఛ, అతిసారము, దప్పి, ఒడలువిరుచుట, ఎముకలువిరిగినటుల నొచ్చుట, అగ్నిమాంద్యము, నేత్రములయందు మబ్బు, అన్నద్వేషము అనునవి గలుగును. దానిసంబంధమువలన సర్వశరీరముపై నిప్పులుపోసినటులుండుట, విసర్పి వ్యాపించుచుండుస్థలమున నల్లగ, నీలముగ, ఎఱ్ఱగనుండునదై త్వరితముగ వాపుగలుగుట, అగ్నిదగ్ధంబైనటుల పైన బొబ్బలు

లేచి శీఘ్రగతిగలదై కడుతీవ్రముగ హృదయమునుజెందుట, లేక వాతము కడుబలిష్ఠం బగుటవలన శరీరమున వ్యథను గలుగంజేయుట, సంజ్ఞను నిద్రను నశింపంజేయుట, శ్వాసమును వృద్ధిపఱచుట, ఎక్కిళ్ళుగలుగుట, భూమిమీఁదగాని, లేక పడకమీఁదగాని గూర్చుండినను సుఖముగలుగకుండుట, సంచారమువలన క్లేశముగలుగుట, మనోదేహ ములకు క్లేశమువలనగలిగెడు దుర్బోధనిద్ర (అనగా మరణరూపకమైననిద్ర) ప్రాప్తం బగుట - ఈలక్షణములుగలది అగ్నివిసర్పియని తెలియవలయును.

క్షతవిసర్పలక్షణము

బాహ్యహేతోః క్షతాత్క్రుద్ధ స్సరక్తం పిత్తమీరయన్.   221
విసర్పం మారుతః కుర్యా త్కుళుత్థసదృశై శ్చితం,
స్ఫోటై శ్శోథ జ్వర రుజా దాహాఢ్యం శ్యావశోణితమ్.   222

తా. బాహ్యకారణమువలన గాయముగలిగి దానివలన వాతము ప్రకోపించి రక్తసహితపిత్తమును వ్రణమునందుజేర్చి విసర్పమును గలుగంజేయుట, దానిపై ఉలవలతోసమానమైన శ్యామలవర్ణముగల కురుపులు, వాపు గలుగుట, జ్వరమువచ్చుట, శూల, దాహముగలుగుట, రక్తము, శ్యామలవర్ణముగనుండుట - ఈలక్షణములు గలది క్షతజవిసర్పి యని తెలియవలయును.

విసర్పోపద్రవములు

జ్వరాతిసార. వమథు తృణ్మాంసదరణం క్లమః,
అరోచకా విపాకౌచ విసర్పాణా ముపద్రవాః.   223

తా. జ్వరము, అతిసారము, వాంతి, దప్పి గలుగుట, మాంసము పగులుట, అనాయాసముగ శ్రమ, అరుచి గలుగుట, అన్నము జీర్ణముగాకుండుట అనునవియ విసర్పి రోగపద్రవంబులు.

విసర్పసాధ్యాలక్షణము

సిధ్యంతి వాతకఫపిత్తకృతా విసర్పా
స్సర్వాత్మకః క్షతకృతశ్చ నసిద్ధిమేతి,
పిత్తాత్మకోఽంజనవపుశ్చ భవే దసాధ్యః,
కృచ్ఛ్రాశ్చ మర్మసు భవంతి హి సర్వఏవ.   224

తా. వాత, పిత్త, కఫములవలన గలిగిన విసర్పము సాధ్యము. సన్నిపాత, క్షత మువలన గలిగినవిసర్పము అసాధ్యము; పిత్తమువలనగలిగిన విసర్పములో ఒడలు నల్లగ నగుటవలన నసాధ్యంబు. మర్మస్థానమునగలుగు సర్వవిసర్పులు కష్టసాధ్యంబులు.

అంతర్బహిశ్చ విస్ఫోటై ర్విసర్పి స్స్యాద్విసర్పణాత్,
సామాన్యం తస్య సంస్థానం సజ్వర శ్శోభ దాహరుక్. 225
అంతఃకృఛ్రోబహిస్సాధ్యో దుశ్చికిత్యోస్య ద్విరాశ్రయం,

(ఆయుర్వేదే)

తా. లోపల, వెలుపల పొక్కులు వ్యాపించుటవలన విసర్పి యనంబడును. దీని యందు జ్వరము, వాపు, దాహము, వేదన గలిగియుండుట సామాన్యలక్షణము, లోనం బుట్టిన విసర్పి కష్టసాధ్యము. వెలపటజనించిన విసర్పిసాధ్యము. లోన, వెలపట జనించినది యసాధ్యము.

విసర్పులకు కాలాగ్నిరుద్రరసము

సూత కాంతాభ్ర తీక్ష్ణానాం భస్మమాక్షిక గంధకమ్. 226
వంధ్యా కర్కోటకీద్రావై స్తుల్యం మర్ద్య దినావధి,
వంధ్యా [1]కర్కోటకీ కందే క్షిప్త్వా లేప్యం మృదా బహిః. 227
భూధరాఖ్యే పుటే పాచ్యం దినైకం తద్విచూర్ణయేత్,
దశమాంశం విషం యోజ్యం మాషమాత్రంతు భక్షయేత్. 228
రసః కాలాగ్నిరుద్రోఽయం దశాహేన విసర్పనుత్,
పిప్పలీ మధుసంయుక్త మనుపానం ప్రకల్పయేత్. 229

(మాధవనిదానే)

తా. రసభస్మము, కాంతభస్మము, అభ్రకభస్మము, ఉక్కుభస్మము, శుద్ధి జేసిన హేమమాక్షికము, శుద్ధిజేసినగంధకము - వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి గొడ్డుకాకరాకురసముతో నొకదినము మర్దించి ముద్దజేసి మధ్యమున ఛిద్రము జేయఁబడిన గొడ్డుకాకరగడ్డలో నునిచి దానిపై చీలమన్ను లేపనముజేసి యొకదినము భూధరపుటంబిడి సాంగశీతలమున దీసి ఖల్వములో నునిచి చూర్ణముజేసి దానికి పదియవ భాగము శుద్ధిజేసిననాభిని గలిపి మర్దించి మాషప్రమాణమును పిప్పలి, తేనె అనువాని యనుపానముతోడ పదిదినములు సేవించిన వాతవిసర్పి హరించును.

పైత్తవిసర్పికి ప్రపౌండరీకాదిలేపనము

ప్రపౌండరీక మంజిష్ఠా పద్మకోశీర చందనైః,
[2]మేషశృంగి సమంయష్టి క్షీరమిశ్రం ప్రలేపయేత్. 230

---

1 కర్కోటికాం పిష్ట్వా స్థాప్యం లేప్యం మృదా బహిః.

2 సయష్టీందీవరైః పిత్తే క్షీరపిష్టైః ప్రలేపనమ్.

దినసప్తప్రయోగేణ విసర్పం పైత్తికం హరేత్, (శారీరే)

తా. అంతరదామర, మంజిష్ఠ, పుష్కరమూలము, వట్టివేరు, శ్రీగంధము, ఒద్ది, యష్టిమధుకము - వీనిని సమభాగములుగ పాలతో నూరి యేడుదినములు శరీరమున లేపనము జేసిన పిత్తవిసర్పి హరించును.

క. చందనమును జమ్మాకును,చందనమును గూడపాల సద్యోఘృతముకా
పొందించి త్రాగి యలందిన,సందియమును లేదు వేవిసర్పులు మానున్.

శ్లేష్మవిసర్పికి మదనాదిచూర్ణము

మదనం మధుకం నింబం వత్సకస్య ఫలానిచ. 231
*అనేన వమనం దేయం విసర్పే కఫసంభవే, (మాధవనిదానే)

తా. మ్రంగ, ఇప్ప, వేము, కొడిసెకాయ, - వీనిని సమముగ చూర్ణముజేసి వమనమునకొసంగిన శ్లేష్మవిసర్పులు హరించును.

శ్లేష్మపిత్తవిసర్పికి వారిసాగరరసము

శుద్ధసూతం విషం గంధం మృతాభ్రం టంకణం శిలామ్. 232
ముసలీం హయమారంచ ప్రత్యేకంచ విమర్దయేత్,
ద్విగుంజం భక్షయే న్నిత్యం శ్లేష్మపిత్తవిసర్పనుత్. 233
దురాలభా పర్పటికం పటోలం కటుకీ తథా,
త్రిఫలా గుగ్గులూం తుల్యం కషాయ మనుపాయయేత్. 234
(సిందూరమణిదర్పణే)

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిచేసిననాభి, శుద్ధిచేసినగంధకము, అభ్రకభస్మము, వెలిగారము, శుద్ధిచేసినమణిశిల - వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి తాటిగడ్డల రసముతో నొకదినము, గన్నేరురసముతో నొకదినము మర్దించి ౨ గురిగింజలయెత్తును దురదగొండి, పర్పాటకము, చేతిపొట్ల, కాకర, త్రిఫలములు, శుద్ధిచేసిన గుగ్గిలము - వీనిని సమభాగములుగ దంచి కషాయము గాచి ఈయనుపానముతోడ సేవించిన శ్లేష్మపిత్తవిసర్పులు హరించును.

శ్లేష్మవాతవిసర్పికి చికిత్స

సూతం గంధం దగ్ధశంఖం మాక్షీకంచ శిలాజతు,
ద్వినిశాచామృతాచైవ తుల్యాంశం నీలికారసైః. 235
మధ్వాజ్యాభ్యాం సహోపేష్యం విసర్పే లేపయేత్తథా,

---

* వమనంచ విధాతవ్యం విసర్పే కఫపిత్తజే.

దేయః కాలాగ్నిరుద్రోఽత్ర రసం గుంజాద్వయం హితమ్. 236
పటోల త్రిఫలా నింబం మధునా లేహయేదను,

తా. రసము. గంధకము, కాల్చినశంఖము, హేమమాక్షికము, శిలాజిత్తు, పచ్చిపసపు, మ్రానిపసపు, తిప్పతీఁగె - వీనిని సమభాగములుగ ఖల్వములోనుసిచి నీలియాకురసము, తేనె, నెయ్యి అనువానితో మర్దించి విసర్పియందు లేపనముజేయుట యేగాక రెండుగురిగింజలయెత్తు కాలాగ్నిరుద్రరసమును చేదిపొట్లవిత్తులు, త్రిఫలములు, వేపచిగుళ్ళు - వీనిని తేనెతోనూరి యీయనుపానముతోడ సేవించిన శ్లేష్మవాతవిసర్పులు హరించును.

వాతపిత్తవిసర్పికి గుళూచ్యాదిలేపము

గుళూచీ పిచుమందాంబు బదరేంద్రయవాంబుదాః. 237
విస్ఫోటం నాశయంత్యాశు వాయుపిత్తవిసర్పకం,

తా. తిప్పతీఁగె, వేము, కురువేరు, రేగు, కొడిసెపాల, తుంగముస్తెలు - వీనిని సమభాగములుగ నూరి లేపనముజేసి విస్ఫోటకము, వాత, పిత్త, విసర్పులు హరించును.

విసర్పమునకు శోభాంజనాదిలేపము

శోభాంజనం గంధమూలం లవణం కాంజికైస్సహ. 238
లేపాత్స్నాయుగతం హంతి విసర్ప మతిదుస్సహం,

తా. మునగచెక్క, కురువేరు, ఉప్పు - వీనిని కలితోనూరి శరీరమున లేపనము జేసిన కడుదుస్సహమైన స్నాయుగతవిసర్పిని హరింపజేయును.

సన్నిపాతవిసర్పమునకు చికిత్స

రసః కాలాగ్నిరుద్రోఽత్ర మధుమాగధిమిశ్రితమ్. 239
పటోల నింబవాసాశ్చ సప్తపర్ణీ ఫలత్రికం,
గుళూచీ కటుకీ ముస్తా ఏభిస్సంపాచయేద్ఘృతమ్. 240
పానాచ్చ లేపనా ద్ధంతి సవిస్ఫోటం విసర్పకం,

తా. కాలాగ్నిరుద్రరసమును తేనె, పిప్పలితో సేవించినను, లేక చేదిపొట్ల, వేము, అడ్డసరము, ఏడాకులయరటిగడ్డ, త్రిఫలములు, తిప్పతీఁగె, కాకర, తుంగముస్తెలు అనువానిని సమభాగములుగ దంచి చూర్ణముజేసి నేతిలోఁగలిపి వండి సేవన, లేపనముల జేయుచుండినను బొబ్బలతోఁగూడియుండు విసర్పి హరించును. (శ్రీగంధము, చందనపుచూర్ణము, గూడపాలగంధము, జమ్మియాకురసము, ఆవునెయ్యి - వీనిని సమముగ

గలిపి అందు సగమును పానముజేసి తక్కినసగమును శరీరమున లేపనముజేసిన సర్వ విసర్పులు హరించును.)

విసర్పోపచారక్రమము

తత్ర వై శోధనం శస్తం తథా శోణితమోక్షణమ్. 241
ప్రశస్తం సర్వవిసర్పా పర్ణినాం వా చతుష్టయం,
బలాత్రయంవా సఘృతం పానలేపనసేచనైః. (అశ్వినీనిఘంటౌ)

తా. పైజెప్పఁబడిన సర్వవిసర్పులయందు వమన, విరేచనములు, రక్తస్రావము జేయించుట ప్రశస్తము; మఱియు కోలపొన్న, ముయ్యాకుపొన్న, కారుపెసలు, కారు మినుములు వీనిని సమముగ కషాయముగాచి అందావుసెయ్యి గలిపిగాని, లేక *బలాత్రయమును కషాయముగాచి అందావుసెయ్యిగలిపిగాని, సేవన, లేపన, సేచనములు జేయుచుండిన సర్వవిసర్పులు హరించును.

పక్వేతు వ్రణనిర్దిష్టాం చికిత్సాం కారయేద్భిషక్. 243

తా. విసర్పులు పక్వంబులైన వైద్యుఁడు వ్రణచికిత్సం జేయవలయును.

ప్రపున్నాటాదిలేపము

ప్రపున్నాటబీజం నిశానింబపత్రం నవంవైకపాలం తథైవాభయా చ,
స్నుహీపత్రతోయేనపిష్ట్వాప్రలేపః క్షణాద్దేహదద్రూవిసర్పాపహంతా.

తా. తగిరిసెవిత్తులు, పసపు, వేపాకు, క్రొత్తచిల్లపెంకులు, కరక్కాయలు - వీనిని జెముడాకురసముతోనూరి (పటుదామెరపైన) మంగలకత్తితోగీచి లేపనముజేసిన పటుదామెర, దద్రువు, విసర్పులు తత్క్షణమున హరించును.

(శొంఠి, మిరియాలు, నల్లేరు, తేనె, నువ్వులు, ఆవాలు, తగిరిసెవిత్తులు, ఓమము, వెల్లుల్లి, పంచదార - వీనిని సమభాగములుగ నుదకముతోనూరి పటుదామెరను రేగగోకి దానిపై లేపనము జేసినను, లేక నాగమల్లెవేరును నిమ్మపండ్లరసముతో గంధము దీసి లేపనముజేసినను, లేక పటుదామెరను మంగలకత్తితో రేగగోకి బీట్లవేరును కలితో గంధముదీసి లేపనముజేసినను, లేక రేలకొనలు, వెల్లుల్లి, చిన్నంగివేరు, కరక్కాయ, మైలుతుత్థము - వీనిని నిమ్మపండ్లరసముతో గంధముదీసి పటుదామెరను రేగగోకి లేపనముజేసినను, లేక ముప్పాతికయెత్తు తగిరిసెవిత్తులను, ముప్పాతికయెత్తు కరకపప్పును, నీరు కలియని ఒకసేరు బఱ్ఱెపాలలో మూఁడుదినములు నానబెట్టి యందరతులము మణిశిల,

* బలాత్రయమన - ముత్తవపులగము, పెదముత్తవపులగము, నాగబలయనునవి.

ముప్పాతికయెత్తు బెల్లము గలిపి భాగుగనూరి శేగగోకి పటుదామెరపై లేపనముజేసినను, పటుదామెర మానును. ఈక్రియల నొకమండలమువఱకు జేయవలయును.

విసర్పమునందు పథ్యము

పురాణ యవ గోధూమ కంగు షష్టికశాలయః,
ముద్గా మసూరా శ్చణకా స్తువర్యో జాంగలోరసః. 245
నవనీతం ఘృతం ద్రాక్షా దాడిమం కారవేల్లకం,
వేత్రాగ్రం కులకం ధాత్రీ ఖదిరో నాగకేసరః. 246
ద్రాక్షా శిరీష కర్పూరం చందనం తిలలేపనం,
యథాదోషం పథ్యమిదం సేవితవ్యం విసర్పిభిః. (మాధవనిదానే)

తా. ప్రాతయవలు, గోధుమలు, కొఱ్ఱలు, ౬౦ దినములకు ఫలించెడివడ్లు, పెసలు, చిరుసెనగలు, కందులు, జాంగలమాంసరసము, వెన్న, నెయ్యి, ద్రాక్షపండు, దాడిమపండు, కాకరకాయ, వెనురుగొమ్ము, చిట్టితుమికికూర, ఉసిరికపండు, చండ్ర, నాగకేసరములు, ద్రాక్ష, దిరిసెనము, కర్పూరము, చందనము, నువ్వులు అనువానిలేపనము దోషానుగుణ్యముగ విసర్పిరోగమునందు పథ్యకరంబులు.

విసర్పమునం దపథ్యము

వ్యాయామ మహ్నిశయనం సురతిం ప్రవాతం
క్రోధం శుచం వమనవేగవిధారణంచ,
గుర్వన్నపాన మఖిలం లశునం కుళుత్థాన్
మాషాం స్తిలాణ్ సకలమాంసమజాంగలంచ. 248
స్వేదం విదాహి లవణామ్లకటూని మద్య
మర్కప్రభామపి విసర్పగదీ త్యజే త్తత్,

తా. సంచారము, పగలునిద్ర, మైథునము, గాలి, క్రోధము, దుఃఖము, వమన, మల మూత్ర వేగధారణము, జడాన్నము, జడకరమైనపానము, వెల్లుల్లి, ఉలవలు, మినుములు నువ్వులు, అరణ్యమునందలి సర్వజంతుమాంసము, చెమటదీయుట, విదాహకర ద్రవ్యములు, ఉప్పు, పులుసు, కారము, మద్యము, ఎండ - వీనిని విసర్పరోగములవారు వర్జింపవలయును.

సీ. వాయువిడంగ లవంగము లేలకుల్ జాపత్రి కాచును జాజికాయ
ప్రాతకొబ్బెరకడుఁబాఁతబెల్లంబును బోఁకలు త్రికటంబువామపొట్టు
పిప్పలిమూలంబు వెసజీడిగింజలు గుఱుతైనయట్టి యాకొడిసెపాల

యిన్నియుసమకూర్చియన్నియు సమభాగములు గూర్చి త్రొక్కియుఁ
గీ. లమరఁజేసియు మండలం బవనియందు [భోసఁగమాత్ర]
శ్వేతరోగంపుమనుజులు సేవఁజేసి
పరఁగఁ బథ్యంబు లుండినఁ బాఱిపోవుఁ
బ్రళయమేఘుని వాయువు తోలచునట్లు.

విస్ఫోటకనిదానము

కట్వమ్ల తీక్ష్ణోష్ణవిదాహి రూక్ష క్షారైరజీర్ణాధ్యశనాతపైశ్చ,
తథర్తుదోషేణ విపర్యయేణ కుప్యంతి దోషాః పవనాదయస్తు.
త్వచమాశ్రిత్య తే రక్త మాంసాస్థీని ప్రదూష్యచ,
ఘోరాన్ కుర్వంతి విస్ఫోటాన్ సర్వాన్ జ్వరపురస్సరాన్. 250
(మాధవనిదానే)

తా. కారము, పులుసు, తీక్ష్ణము, ఉష్ణము, విదాహము, రూక్ష, క్షారము గల రసముల సేవించుటవలనగాని, లేక అజీర్ణమువలనగాని, లేక అధికముగ భుజించుటవలన గాని, ఎండ ఋతువిపర్యయదోషము అనువానివలనగాని, వాతాదిదోషములు దుష్టంబులై చర్మము నాశ్రయించి రక్త, మాంసము, అస్థులం జెరచి కడుభయంకరమైన కురుపుల గలుగంజేసిన విస్ఫోటక మనంబడును. దానియందు జ్వరము గలిగియుండును. (సర్వవిస్ఫోటకములకు రక్తపిత్తములే ముఖ్యకారణంబులు.)

విస్ఫోటకస్వరూపము

అగ్నిదగ్ధనిభాః స్ఫోటాః సజ్వరా రక్తపిత్తజాః,
క్వచిత్సర్వత్రవా దేహే విస్ఫోటా ఇతి తే స్మృతాః. 251

తా. రక్తపిత్తమువలన గలిగిన సర్వవిస్ఫోటకములయందు తొలుత జ్వరముగలిగి అగ్నివలన గాల్చఁబడినట్టి కాంతిగల విస్ఫోటకములు శరీరముయొక్క నొకప్రదేశము నందుగాని, లేక సర్వశరీరమునందుగాని జనించును. దీనినే విస్ఫోటక మనియెదరు.

వాతవిస్ఫోటకలక్షణము

శిరోరుక్శూలభూయిష్ఠం జ్వర తృట్పర్వభేదనం,
సకృష్ణవర్ణతాచేతి వాతవిస్ఫోటలక్షణమ్. 252

తా. కపాలము నొచ్చుట, కురుపులయందు కడుశూలగలుగుట, జ్వరము, దప్పి గలుగుట, సంధులుపగిలినటుల నొచ్చుట, కురుపులు నల్లగ నుండుట - ఈలక్షణములు గలది వాతవిస్ఫోటక మని తెలియవలయును.

పిత్తస్ఫోటకలక్షణము

జ్వర దాహ రుజా స్రావ పాక తృష్ణాభిరన్వితం,
పీత లోహిత వర్ణంచ పిత్తవిస్ఫోటలక్షణమ్. 253

తా. జ్వరము. దాహము, పోట్లు, స్రావము, పాకము, దప్పి గలుగుట పచ్చగ గాని, రేక ఎఱ్ఱగ గానియుండుట-ఈలక్షణములు గలది పిత్తవిస్ఫోటకమని తెలియవలయును.

కఫవిస్ఫోటకలక్షణము

ఛర్ద్యరోచక జాడ్యాని కండూ కాఠిన్య పాండుతాః,
అవేదన శ్చిరాత్పాకీ సవిస్ఫోటః కఫాత్మకః. 254

తా. వాంతి, అరుచి, జడత్వము, దురద, కాఠిన్యముకలుగుట, తెల్లగనుండుట, అల్పవేదన, చిరకాలముమీద పాకము - ఈలక్షణములుగలది కఫవిస్ఫోటకమని తెలియ వలయును.

కఫపిత్తవిస్ఫోటకలక్షణము

కండూ ర్దాహో జ్వర శ్ఛర్ది రేతై స్తు కఫపైత్తికః. 255

తా. దురద, దాహము, జ్వరము, వాంతి గలిగిన కఫపిత్తవిస్ఫోటకమని తెలియ వలయును.

వాతపిత్తవిస్ఫోటకలక్షణము

వాతపిత్తకృతో యస్తు కురుతే తీవ్ర వేదనాం,

తా. మిక్కుటముగ పోట్లుగలిగిన వాతపిత్తస్ఫోటకమని తెలియవలయును.

కఫవాతవిస్ఫోటకలక్షణము

కండూ స్తైమిత్య గురుభి ర్జానీయాత్కఫవాతికమ్. 256

తా. దురద, స్తబ్ధత్వము, జడత్వముగలది వాతకఫవిస్ఫోటకమని తెలియవలయును.

సన్నిపాతవిస్ఫోటకలక్షణము

మధ్యే నిమ్నోన్నతోఽంతేచ కఠినోఽల్పప్రపాకవాన్,
దాహ లాలా తృషా మోహ ఛర్ది మూర్ఛారుజో జ్వరః 257
ప్రలాపో వేపథు స్తంద్రాసోఽసాధ్యశ్చ త్రిదోషజః,

తా. మధ్యప్రదేశముపల్లముగ, చుట్టూ మిట్టగ, కఠినముగగాని, లేక యొకింతపం డినట్టుగగాని యుండిన త్రిదోషజవిస్ఫోటకమని తెలియవలయును. దానిసంబంధమువలన దాహము, జొల్లుగారుట, దప్పి, మోహము, ఓకర, మూర్ఛ, పోట్లు, జ్వరము, తబ్బి ఋమాటలు, కంపము, మబ్బు అనునవి గలుగును. ఈవిస్ఫోటక మసాధ్యము.

రక్తజ విస్ఫోటకలక్షణము

రక్తా రక్తసముత్థానా గుంజా ఫలనిభా స్తథా. 258
వేదితవ్యాస్తు రక్తేన పైత్తికేనచ హేతునా,
నతే సిద్ధిం సమాయాంతి సిద్ధైర్యోగశతైరపి. 259

తా. గురిగింజవలె నెఱ్ఱనై పిత్తదోషయుక్తంబై రక్తదూష్యంబై యుండునది రక్తజవిస్ఫోటకమని తెలియవలయును. దీనియం దనేకోపచారములం జేసినను సాధ్యంబు గాకుండును.

విస్ఫోటకసాధ్యాసాధ్యలక్షణము

ఏకదోషోత్థిత స్సాధ్యః కృచ్ఛ్రసాధ్యో ద్విదోషజః,
సర్వరూపాన్వితో ఘోర స్త్వసాధ్యో భూర్యుపద్రవః. 260

తా. ఏకదోషవిస్ఫోటకము సాధ్యము. ద్విదోషజవిస్ఫోటకము కష్టసాధ్యము. త్రిదోషజనితంబై యనేకోపద్రవయుక్తంబై భయంకరముగనుండు విస్ఫోటక మసాధ్యము.

విస్ఫోటకోపద్రవములు

హిక్కా శ్వాసోఽరుచి స్తృష్ణా *చాంగసాదో హృదివ్యథా
విసర్ప జ్వర హృల్లాసా విస్ఫోటానా ముపద్రవాః. 261

తా. ఎక్కిళ్ళు, ఉబ్బసము, అరుచి, దప్పి, ఒడలు గృశించుట, ఱొమ్మునొప్పి, విసర్పము, జ్వరము, నోట కారముగ నీళ్ళూరుట-ఇవి విస్ఫోటకోపద్రవము లని దెలియవలయును.

విస్ఫోటకమునందు సామాన్యోపచారము

తత్రాదౌ లంఘనం కార్యం వమనం పథ్యభోజనం,
యథాదోషం బలం వీక్ష్య ప్రోక్తం యుక్తంచ రేచనమ్. 262
(ఆయుర్వేదే)

తా. విస్ఫోటకమున తొలుత లంఘనము జేయించి పిదప వమనమున కొసంగి పథ్యకరమైన భోజనముల భుజింపం జేయవలయును. మఱియు, విస్ఫోటకదోషబలము నెఱింగి యథాయోగ్యముగ విరేచనము జేయించవలయును.

ద్విపంచమూలాదికషాయము

ద్విపంచమూలం రాస్నాచ దార్వీ శీరం దురాలభాం,
సామృతం ధాన్యకం ముస్తాం క్వాథయిత్వా కృతం పిబేత్. 263

* చాంగమర్దో.

విస్ఫోటం వాతసంభూతం హంత్యేతన్నాత్ర సంశయః,

తా. దశమూలములు, సన్నరాస్నము, ప్రాచీనపసపు, వట్టివేరు, దురదగొండి, తిప్పతీగె, ధనియాలు, తుంగముస్తెలు-వీనిని సమభాగములుగ దంచి కషాయము గాచి త్రాగిన వాతవిస్ఫోటకము నిస్సంశయముగ నశించును.

ద్రాక్షాదికషాయము

ద్రాక్షా కాశ్మర్య ఖర్జూర పటోలారిష్టవాసకైః. 264
లాజా కుళక దుస్పర్శైః క్వాథ శ్శర్కరయా యుతః,
విస్ఫోటం పిత్తజం హంతి సోపద్రవ మసంశయమ్. 265

తా. ద్రాక్ష, గుమ్ముడు, ఖర్జూరము, చేదుపొట్ల, వేప, అడ్డసరము, పేలాలు, చిట్టితుమికి, దురదగొండి-వీనిని కషాయముగాచి అందు శర్కరగలిపి త్రాగిన ఉపద్రవ ముతోగూడియుండు పిత్తవిస్ఫోటకము నిశ్చయముగ హరించును.

భూనింబాదికషాయము

భూనింబ నింబ యాసాశ్చ త్రిఫలేంద్రసవాసకాః,
పిచుమందః పటోలీచ క్వాథ మేషాం సశర్కరమ్. 266
పీత్వా విముచ్యతే నూనం కఫవిస్ఫోటకా న్నరః,

తా. నేలవేము, వేము, దురదగొండి, త్రిఫలములు, కొడిసెపాలవిత్తులు, అడ్డసరము, కటునింబ, చేదుపొట్ల,-వీనిని కషాయము గాచి అందు పంచదారగలిపి త్రాగిన కఫ విస్ఫోటకము హరించును.

ద్వాదశాంగకషాయము

కిరాత తిక్తకారిష్ట యష్ట్యాహ్వాంబుద పర్పటైః. 267
పటోల వాసకోశీర త్రిఫలా కౌటజై శ్శృతం,
ద్వాదశాంగం నరః పీత్వా విస్ఫోటేభ్యో విముచ్యతే. 268
ద్వంద్వజేభ్య త్రిదోషోత్థ రక్తజేభ్యో హితాశనః,

తా. నేలవేము, వేము, అతిమధురము, తుంగముస్తెలు, పర్పాటకము, చేదుపొట్ల, అడ్డసరము, వట్టివేరు త్రిఫలములు, కొడిసెపాలవిత్తులు,-వీనిని కషాయము గాచి త్రాగిన ద్వంద్వ, త్రిదోష, రక్తదోషములవలనగలిగిన విస్ఫోటకము హరించును. మఱియు దీని యందు లఘుకరముగ నుండుపదార్థముల సేవించుట పథ్యకరము.

అమృతాదికషాయము

అమృతవృషపటోలం ముస్తకం సప్తపర్ణం
ఖదిరససితవేత్రం నింబపత్రం హరిద్రే,

శృతమితి సవిసర్పాన్ కుష్ఠ విస్ఫోట కండూ
రపనయతి మసూరిం శీతపిత్తజ్వరంచ. 269

తా. తిప్పతీఁగె, అడ్డసరము, చేదుపొట్ల, తుంగముస్తెలు, ఏడాకులరటి, చండ్ర వెదురుగొమ్ము, వేపాకు, పసపు, మ్రానిపసపు-వీనిని కషాయము గాచి పంచదార గలిపి త్రాగిన విసర్పి, కుష్ఠువు, విస్ఫోటకము, దురద, మసూరిక, పిత్తజ్వరము హరించును.

పటోలాదికషాయము

పటోలామృత భూనింబ వాసారిష్టక పర్పటైః,
ఖదిరాష్టయుతైః క్వాథో విస్ఫోటజ్వరశాంతయే. 270

తా. చేదుపొట్ల, తిప్పతీఁగె, నేలవేము, అడ్డసరము, వేము, పర్పాటకము, ఖదిరాష్టకము-వీనిని కషాయముగాచి త్రాగిన విస్ఫోటకము, జ్వరము హరించును. (ఖదిరాష్టకమన—చండ్ర, త్రిఫలములు, చేదుపొట్ల, తిప్పతీఁగె, అడ్డసరము, వేము అనునవి.)

విస్ఫోటకములయందు పథ్యము

విస్ఫోటక హితార్థాయ సేవయేచ్ఛ యవాదిభిః,
ముద్గాఢకి మసూరాణాం రసైర్వా విశ్వసంయుతైః, 271
సునిషణ్ణక వేత్రాగ్రం తండులీయకటిల్లకైః,
కులకా భీరుకై రేభి స్సపర్పటసతీనకైః. 272
తిక్తయూషసమాయుక్తై ర్భోజనం సంప్రయోజయేత్,
(మాధవనిదానే)

తా. యవలు, పెసలు, కందులు, చిఱుసెనగలు-వీనికట్టుతో శొంఠిచూర్ణమును గలిపిగాని, చెంచలికూర, వెదురుగొమ్ము, చిఱ్ఱికూర, కాకరకాయ, చిట్టితమ్మాకు, పిల్లిపీచర, పర్పాటకము, లంకలసెనువడ్లు, చేదుగలయూషము అనువానినిగాని విసర్పి రోగమునందు భుజించుట పథ్యకరము.

విస్ఫోటకములయం దపథ్యము

తిలాన్మాషాన్ కుళుత్థాంశ్చ లవణామ్ల కటూనిచ. 273
విదాహి రూక్ష ముష్ణంచ విస్ఫోటీ పరివర్జయేత్.

తా. నువ్వులు, ఉద్దులు, ఉలవలు, ఉప్పు, పులుసు, కారము, దాహకరపదార్థములు, రూక్ష, ఉష్ణము-వీనిని విస్ఫోటకరోగముగలవారు వర్జింపవలయును.

త్రయోదశ ప్రకరణమ్.

చతుర్దశ ప్రకరణము.

శ్లో. శ్రీజంగమేశపాదాబ్జభృంగం శుద్ధం మహేశ్వరం,
సర్వజ్ఞం సకలాధారం బసవేశ మహం భజే. 1

తాత్పర్యము. జంగమేశ్వరుని పాదపద్మముల సేవించువాఁడు, శుద్ధుఁడు, మహేశ్వరుఁడు, సర్వజ్ఞుఁడు, సకలజగత్తున కాధారభూతుఁడు నగు బరమేశ్వరుని నేను భజియించెదను.

శ్రీనీలకంఠవంశాబ్ధిచంద్రమా బసవాహ్వయః,
వక్ష్యామి వృషరాజీయ మహం వైద్యశిఖామణిమ్. 2

తా. నీలకంఠవంశమనెడి క్షీరసముద్రమునకు చంద్రుఁడై బసవరాజని పేర్కొనంబడిననేను వైద్యగ్రంథములలో కడుశ్రేష్ఠంబైన బసవరాజీయమను నీగ్రంథముయొక్క చతుర్దశప్రకరణమును వచించుచున్నాఁడను.

అర్శోరోగస్వరూపము

అర్శాంసి శుకజిహ్వాశ్చ కౌక్కుటం జలుక స్తథా,
ప్లక్షోదుంబరసంకాశా న్యేతాన్యర్శాంసి పంచచ. 3
(చికిత్సాసారసిద్ధసంగ్రహే)

తా. కొన్నిమూలరోగములు చిలుకనాలుక, కోడిజుట్టు, జలగ, జువ్వికాయ మేడికాయ అనువానితో దుల్యములుగనుండును. ఇటుల మూలరోగం బైదువిధంబులు

బింబీ కర్కంధు ఖర్జూర కార్పాసీ ఫలసన్నిభాః,
కేచిత్కదంబపుష్పాభాః కేచిత్సిద్ధార్థకోపమాః. 4
బహుస్రావీచోష్టజిహ్వా శంబూకావర్తతుల్యభం,
భేషజక్షారశస్త్రాగ్ని *సాధ్యానాంచ ప్రశస్యతే

తా. మఱియు మూలరోగములు దొండపండు, రేగుపండు, ఖర్జూరకాయ ప్రత్తికాయ, అనువానితో తుల్యములుగ, కొన్ని కడిమిపువ్వులతో తుల్యములుగ, మఱి కొన్ని ఆవాలతో తుల్యములుగ, ఎల్లపుడు స్రావముగలవిగ, లొట్టిపిటనాలుకతో

---

* సాధ్యత్వం యాప్యముచ్యతే.

సమానములుగ, నత్తగుల్లతో సమానమైనవలయములు గలవిగనుండును. అందు సాధ్యంబులుగనుండు అర్శోరోగముల ఔషధ, క్షార, శస్త్రాగ్నికర్మలవలన జికిత్సింపవలయును.

శస్త్రోపయుక్తయంత్రలక్షణము

బాలానాం గోస్తనాకారం యంత్రకం చతురంగుళం,
సహి పంచాంగుళం పుంసాం ప్రమదానాం షడంగుళమ్. 6
ద్విచ్ఛిద్రమర్శసాం వేధే హ్యేకచ్ఛిద్రంతు కర్మణి,
అధస్థం త్ర్యంగుళం ఛిద్ర మంగుష్ఠోదరవిస్తృతమ్. 7

తా. మూలరోగోపయుక్తయంత్రము గోస్తనాకారముగలదై పట్టికొనుటకు క్రిందిభాగమున మూడంగుళములపొడవు అంగుష్ఠోదరప్రమాణమైన వెడల్పుగలదై రెండుఛిద్రములుగలదిగ నుండవలయును. మఱియు నాలుగంగుళములపొడవుగల యంత్రముతో బాలురకును, ఐదంగుళములపొడవుగలదానితో పురుషులకును, ఆరంగుళముల పొడవుగలదానితో స్త్రీలకును చికిత్సింపవలయును. మఱియు రెండుఛిద్రములుగలయంత్రమును మూలరోగమును వేధించుటయందును, ఒకఛిద్రముగలదానిని శస్త్రకర్మయందును నుపయోగింపందగును.

అర్శోరోగసామాన్యగుణములు

అరోచకాగ్నిమాంద్యంచ హ్యంత్రకూజనమేవచ,
గుల్మం ప్లీహంచ శ్వయథు ర్నేత్రే కర్ణధ్వనిర్భ్రమః. 8
అష్ఠీలక ముదావర్తో మలబంధ స్తథైవచ,
కట్యూరు వంక్షణే శూలం జ్వరమన్నేచ ద్వేషితా. 9
శోషా వివర్ణతా దేహే హ్యర్శసాం లక్షణం విదుః,

తా. అరుచి, అగ్నిమాంద్యము, ప్రేగులరచుట, గుల్మము ప్లీహము, నేత్రములయందు వాపు, చెవిలో ధ్వనిగలుగుట, ఒడలుదిరుగుట, అష్ఠీలికావాతము, ఉదావర్తముగలుగుట, మలము బద్ధగించుట, నడుము, తొడలు, గజ్జలు అనువానియందు శూలగలుగుట, జ్వరము, అన్నద్వేషము, శోష, శరీరవైవర్ణ్యము గలుగుట-ఇవియ మూలరోగమున సామాన్యలక్షణంబులు.

అర్శోరోగభేదములు

అర్శాంసి షట్ప్రకారాణి రక్తదోషా త్త్రిదోషతః. 10
జాయంతే మారుతా త్పిత్తా త్కఫాద్ద్వంద్వాద్వళిత్రయే,
(మాధవనిదానే)

తా. రక్తార్శస్సు, త్రిదోషార్శస్సు, వాతార్శస్సు, పిత్తార్శస్సు, శ్లేష్మార్శస్సు, ద్వంద్వార్శస్సు అను మూలరోగ మారువిధంబులు.

అర్శోరోగసాధ్యాసాధ్యములు

ఏకదోషోత్థితం బాహ్యం సుఖసాధ్యం తథాచిరాత్. 11
ద్వంద్వజం యాప్యకంచైవ కృచ్ఛ్రసాధ్యం భిషగ్వరైః
అంతర్వర్తి త్రిదోషోత్థా న్యసాధ్యార్శాంసి తానిచ. 12
కుర్వంతి సర్వరోగాంశ్చ తస్మాద్యత్నేన తజ్జయేత్,

తా. మూలరోగము ఏకదోషమువలనగాని, లేక వెలపటివళియందుగాని జనించి యుండినను, మఱియు జనించి చిరకాలముగాకయుండినను సుఖసాధ్యంబు. ద్వంద్వ దోషమువలన జనించిన మూలరోగము కష్టసాధ్యం బగుటచే యాప్యంబు. అంతర్వ యందు జనించిన మూలరోగంబును, త్రిదోషమువలనజనించిన మూలరోగంబును అస ధ్యంబులు. మఱియు మూలరోగము సర్వరోగోత్పత్తికి కారణంబగుటచే దానిని సర ప్రయత్నములవలన హరింపంజేయవలయును.

అర్శోరోగపూర్వరూపము

విష్టంభో జఠరాటోప శ్చార్శాంసి గ్రహణీతథా. 1
కార్శ్య ముద్గారబాహుళ్యం పూర్వలక్షణముచ్యతే,

తా. అన్నము, జీర్ణము గాకుండుట, కడుపులోగుడగుడశబ్దముగలుగుట, గ్రహ రోగముగలుగుట, శరీరము కృశించుట, మిక్కుటముగ ఓకరింతలుగలుగుట-ఇవిం అర్శోరోగపూర్వలక్షణములు.

వాతార్శస్సునకు కారణము

కటు తిక్తకషాయైశ్చ రూక్షతీక్ష్ణాతిశీతలైః. 1
భోజనైర్లంఘనైర్వాపి మద్యమైథునసేవనైః,
జాయంతే హ్యంకురైశ్శ్యామై శ్శుష్కార్శాంసిచమారుతాత్.

తా. కారము, చేదు, వగరు, రూక్ష, తీక్ష్ణము, కడుశీతలముగల పదార్థమ భుజించుట, ఉపవాసముసేయుట, మిక్కుటముగ మద్యపానము, స్త్రీసంభోగముసేయ ట-ఈకారణములవలన నల్లనైశుష్కమైన మొలకలతో గూడియుండు వాతార్శః జనించును.

వాతార్శస్సులక్షణము

బింబ సర్షప కార్పాస బీజవ త్స్ఫుటితాననః,

సశబ్దధూమసంయుక్తం స్తోకంవాథ ప్రవాహికా. 16
విష్టంభదాహకం శూలం నానారోగాశ్చ మారుతాత్,
(ఆయుర్వేదే)

తా. మొలకలు దొండపండు, ఆవాలు, ప్రత్తిగింజ అనువానితో సమానంబై లియుండుట, గుదమున శబ్దముగలుగుట, పొగవెడలుచుండుట, పలుమారు కొంచె ంచెముగ విరేచనము లగుట మలము బద్ధగించుట, మంటలు, శూల, పలువిధరోగములు ుగుట. ఈలక్షణములుగలది వాతార్శస్సని దెలియవలయును.

వాతార్శకారణ తల్లక్షణములు

కట్వమ్ల లవణోష్ణాని వ్యాయామాగ్న్యాతపశ్రమాః. 17
సేవనాత్స్రవతే రక్తం నీలపీతోష్ణవర్చసః,
రక్తానీలాః స్సితాః పీతా మృదవశ్చాంకురాస్తథా. 18
దాహ పాక జ్వర స్వేద తృణ్మూర్ఛాః పిత్తజార్శసాం, (చరకే)

తా. కారము, పులుసు, ఉప్పు, ఉష్ణము, వ్యాయామము, అగ్ని, ఎండ, శ్రమ నువానిసేవనవలన రక్తముగారుట, మలము నల్లగ, పచ్చగ, ఉష్ణముగవెడలుట, ఎఱ్ఱగ, ల్లగ, తెల్లగ, పచ్చగ, మృదువుగ నుండు మొలకలు జనించుట, మంట, పాకము, ్వరము, చెమట, దప్పి, మూర్ఛ, కలుగుట - ఈలక్షణములుగలది పిత్తార్శస్సని తెలియ లయును.

శ్లేష్మార్శనిదాన, తల్లక్షణములు

అతిశీతగురుస్నిగ్ధ క్షారామ్లస్య నిషేవణాత్. 19
శ్లేష్మోల్బణాత్ స్థిరం శుభ్రం పిత్తార్శః గోస్తనోపమం,
స్పర్శే కండ్వాః ప్రియం స్నిగ్ధం నానారోగకరం కిల. 20
వసాభసకఫప్రాయః పురీషా స్సప్రవాహికాః,
జ్ఞేయాః శ్లేష్మార్శసా హ్యేషాం రక్తమోక్షోత్సుఖావహమ్. 21
శ్లేష్మార్శసాంగుదే పార్శ్వే రక్తమోక్షం జలూకయా,
కృత్వాచార్కరసైర్లేప్యం దాహశ్చాత్రాపి శస్యతే. 22
(సిద్ధవిద్యాభూః)

తా. కడుశీతలము, జడము, స్నిగ్ధము, క్షారము, పులుసుగలపదార్థముల సేవిం చుటవలన శ్లేష్మము ప్రకోపించి కఠినముగ, తెల్లగ, పచ్చగ, గోస్తనాకారముగ నుండు మొలకల గలుగంజేయుట, తాకిన నవ శమించుట, మెఱయుచుండుట, పలువిధరోగ

ములకు గారణంబుగ నుండుట, మలము మాంసముక్రొవ్వుతో సమానముగ ఆమయుక్త ముగ నీరుతో సమానముగ వెడలుట-ఈలక్షణములుగలది శ్లేష్మార్శస్సని దెలియవలయును. దీనియందు రక్తస్రావమును జేయించుట సుఖకరము. మఱియు దీనియందు గుదపార్శ్వ మున జలగలతో రక్తస్రావమును జేయించుటయే గాక జిల్లేడుపాలలేపనమును, దాహకర్మను సహా జేయుట ప్రశస్తంబు.

అర్శోభేదలలితము

గుదద్వారా త్పృష్ఠదేశే జాయంతే పాండురాంకురాః,
లలితాస్తే విశుష్యంతే మూలరోగస్య లక్షణమ్. 23
శ్లేష్మార్శసామయం భేదో హన్యాల్లేపరసాయనైః,
(పూజ్యపాదీయే)

తా. గుదమునకు పైభాగమున మృదువైన తెల్లని మొలకలు జనించి శుష్కించును. ఇదియ మూలరోగలక్షణము, ఇది శ్లేష్మార్శస్సుయొక్క భేదముగలదిగ నుండును. దీనిని లేపన రసాయనములచే హరింపం జేయవలయును.

ద్వంద్వ, త్రిదోషార్శోలక్షణము

మిశ్రితే ద్వంద్వజం జ్ఞేయం సర్వరూపం త్రిదోషజమ్. 24
న స్రవంతే నభిద్యంతే స్నిగ్ధపాండుత్వగాదయః, (మాధవనిదానే)

తా. రెండుదోషలక్షణములుగలది ద్వంద్వజార్శస్సనియు, వాత, పిత్త, శ్లేష్మ లక్షణయుక్తంబై స్రావభేదనరహితంబై చర్మాదులు మెఱయుచు, పాండురవర్ణముగ నుండిన త్రిదోషార్శస్సనియు తెలియవలయును.

రక్తార్శోలక్షణము

రక్తోల్బణా గుదే కీలాః పిత్తాకృతిసమన్వితాః. 25
శృంగాద్యైశ్శోణితస్రావో హ్యధో వాయు ర్నగచ్ఛతి,
వాతపిత్తకఫాహ్యత్ర ద్వంద్వజాశ్చ త్రిదోషజాః 26
లక్షణైః పూర్వవద్జ్ఞాత్వా చికిత్సా శోణితార్శసాం,
(భేషజకల్పే)

తా. గుదమున రక్తము స్రవించుట, మొలకలు పిత్తార్శలక్షణయుక్తంబులుగ నుండుట, వాత మధోముఖముగ సంచరింపకుండుట, పూర్వోక్తవాత, పిత్త, శ్లేష్మ, ద్వంద్వ, త్రిదోషలక్షణయుక్తంబుగనుండుట-ఈలక్షణములుగలది రక్తార్శస్సని దెలియ వలయును. దీనియందు కొమ్ములు, సొరకాయబుఱ్ఱలు మొదలగువానిచే రక్తస్రావమును

జేయించుటయే గాక వాత,పిత్త,శ్లేష్మ,ద్వంద్వ, త్రిదోషార్శచికిత్సలనుసహా జేయవలయును.

అర్శోరోగసామాన్యలక్షణములు

మాంసకీలాని గుదజా న్యర్శాంసి మునయో విదుః. 27
తదస్రజంచ సహజం దోషజం సాన్నిపాతికం,
సామాన్యలక్షణం తేషాం మలస్రంసోఽగ్నిమందతా. 28
నిస్సారతా వివర్ణత్వం సకలామయసంభవః, (మతాంతరే)

తా. గుదమున మాంసపుమొలకలుజనించిన అర్శస్సని మునులు వచించెదరు. అది రక్తజ,సహజ,పిత్తజ,వాతజ,శ్లేష్మజ,సన్నిపాతజములన నారువిధంబులు. అందు మలము పలచగవెడలుట, అగ్నిమాంద్యము గలుగుట, సత్వములేకుండుట, శరీరము వివర్ణంబగుట, సర్వరోగోత్పత్తికి గారణంబుగనుండుట - అనునవి సామాన్యలక్షణములు.

దోషజం రక్తజం సాధ్యం శిష్టే ద్వేతు పరిత్యజేత్. 29
(మతాంతరే)

తా. అంచేకదోషమువలన జనించిన అర్శస్సు రక్తార్శస్సుసాధ్యంబులు. ద్వంద్వజ త్రిదోషార్శస్సులు అసాధ్యంబులు.

అసాధ్యార్శోపద్రవములు

హస్త పాదే ముఖే నాభౌ శోభా వృషణయో ర్గుదే,
హృత్పార్శ్వశూల మోహంచ ఛర్ది స్తృష్ణా జ్వరారుచి. 30
రక్తాతిసారో రుక్కార్శ్య మర్శాంసి మారయంతి తం,
(బాహటే)

తా. చేతులు, కాళ్లు, ముఖము, నాభి, వృషణములు, గుదము అనువానియందు వాపుగలుగుట; రొమ్ము, పార్శ్వములు శూలించుట; మోహము, వాంతి, దప్పి, జ్వరము, అరుచి, రక్తాతిసారము, పీడ, శరీరకృశత్వముగలుగుట-ఈయుపద్రవములు గల అర్శోరోగులు మరణము జెందెదరు.

సహజాని త్రిదోషాణి యానిచాభ్యంతరాం వలిమ్. 31
జాయంతేఽర్శాంసి సంశ్రిత్య తాన్యసాధ్యాని నిర్దిశేత్,

తా. జననకాలము మొదలు స్వాభావికముగ గలిగియుండు అర్శస్సు, త్రిదోషార్శస్సు, లోనివళులయందు జనించియుండు అర్శస్సు అసాధ్యంబులు.

హృత్పార్శ్వశూలం సంమోహ శ్ఛర్ది రంగస్య రుగ్జ్వరః. 32
తృష్ణా గుదస్య పాకశ్చ నిహన్యు ర్గుదజాతురం,

తా. హృదయపార్శ్వములయందు శూల, ఇంద్రియమనస్సులయందు మోహము, వాంతి, శరీరశూల, జ్వరము, దప్పి, గుదవ్రణము-ఈలక్షణములతో గూడియుండు మూలరోగి మృతిజెందును.

తృష్ణారోచక శూలార్త మతిప్రస్రుతశోణితమ్. 33
శోథాతిసారసంయుక్త మర్శాంసి క్షపయంతి హి,

తా. దప్పి, అరుచి, శూల, కడురక్తస్రావము శోఫ అతిసారముగల మూలరోగి మృతిజెందును.

అర్శోరోగసుఖసాధ్యలక్షణము

బాహ్యాయాంతు వలౌ జాతా న్యేకదోషోల్బణానిచ. 34
అర్శాంసి సుఖసాధ్యాని నచరోత్పతితానిచ,

తా. వెలపటివళియందు జనించిన మూలరోగము, ఏకదోషప్రకోపమువలన జనించిన మూలరోగము, ఒక సంవత్సరకాలము గతించకుండెడి మూలరోగము సుఖసాధ్యంబులని తెలియవలయును.

అర్శోరోగకృఛ్రసాధ్యలక్షణము

ద్వంద్వజాని ద్వితీయాయాం వలౌ యాన్యాశ్రితానిచ. 35
కృఛ్రసాధ్యాని తాన్యాహుః పరిసంవత్సరాణిచ,

తా. ద్వంద్వదోషమువలన జనించిన అర్శస్సు, రెండవవళియందు జనించిన అర్శస్సు, ఒకసంవత్సరకాలము గతించినఅర్శస్సు కష్టసాధ్యంబులని తెలియవలయును.(మఱియు వెలపట ద్విదోషప్రకోపమువలన జనించినఅర్శస్సు, మఱియు ఏకదోషప్రకోపమువలన రెండవవళియందు జనించిన అర్శస్సు కష్టసాధ్యంబులు.)

అర్శోత్పత్తికి స్థానాంతరము

మేఢ్రాదిష్వపి వక్ష్యంతే యథాస్వం నాభిజాన్యపి. 36
గండూపదాస్యరూపాణి పిచ్ఛిలాని మృదూనిచ,

తా. మేఢ్రము, నాసిక, కర్ణములు, మొదలగువానియందు దోషభేదమువలన అర్శస్సు (అంకురము) జనించుచున్నదని ముందుగ జెప్పందగియున్నయది. అట్లేయగునట్లే నాభియందుసహా అర్శస్సు జనించి ఆఁడు ఎఱ్ఱముఖములో సమానముగ, జిగటగ, మృదువుగ నుండును.

వాతార్శస్సునకు అర్శఃకుఠారరసము

శుద్ధసూతం పలైకంతు ద్విపలం శుద్ధగంధకమ్. 37
మృతం తామ్రం మృతం లోహం ప్రత్యేకంచ పలత్రయం,
త్ర్యూషణం లాంగలీ దంతీ చిత్రకం [1]పీలుకం తథా. 38
ప్రత్యేకం ద్విపలం యోజ్యం యవక్షారంచ టంకణం,
ఉభే పంచపలే యోజ్యే సైంధవం పలపంచకమ్. 39
ద్వాత్రింశత్పలగోమూత్రం స్నుహీక్షీరంచ తత్సమం,
[2]మృద్వగ్నినా పచే త్సమ్య క్స్థాల్యాం యావత్సుపిండితమ్. 40
మాషద్వయం సదాఖాదే ద్రసో హ్యర్శ కుఠారకః,

(మాధవనిదానే)

తా. శుద్ధిచేసినరసము ౧ పలము; శుద్ధిజేసినగంధకము ౨ పలములు, తామ్రభస్మము, లోహభస్మము-ఇవి దినుసుకు 3 పలములు, త్రికటుకములు, చెన్నచర్లగడ్డ, నేలదంతి, చిత్రమూలము, దొండ, లేక పుష్కరమూలము-ఇవి దినుసుకు రెండేసిపలములు, యవక్షారము, టంకణక్షారము-ఇవి ౫ పలములు, సైంధవలవణము ౫ పలములు-ఇటుల వీనినెల్ల ఖల్వములో నునిచి నూరి చూర్ణముజేసి గోమూత్రము ౩౨ పలములు, బొంతజెముడుపాలు ౩౨ పలములు గలిపి మృద్వగ్నితో ముద్దయగువఱకు బాగుగవండి రెండు మాషములయెత్తును ఎల్లపుడు సేవించుచుండిన మూలరోగము హరించును.

వచా హింగు విళంగాని సైంధవం జీర నాగరైః. 41
మరీచం పిప్పలీ కుష్ఠం పథ్యాచ హ్యజమోదకం,
క్రమోత్తరగుణం చూర్ణం సర్వేషాం ద్విగుణం గుడమ్. 42
అక్షం ముద్గజలైశ్చాను పిబే ద్వాతార్శసాం జయేత్,

తా. వస ౧ భాగము, ఇంగువ ౨ భాగములు, వాయువిడంగములు 3 భాగములు, సైంధవలవణము ౪ భాగములు, జీలకఱ్ఱ ౫ భాగములు, శొంఠి ౬ భాగములు, మిరియాలు ౭ భాగములు, పిప్పళ్ళు ౮ భాగములు, చెంగల్వకోష్టు ౯ భాగములు, కరక్కాయ ౧౦ భాగములు, చిత్రమూలము ౧౧ భాగములు, ఓమము ౧౨ భాగములు-ఇటుల వీనినెల్ల చూర్ణముజేసి దీనికిరెండింతలు బెల్లముగలిపి మర్దించి అక్షప్రమాణమును భక్షించి వెంబడిగ పెసరునీరుత్రాగిన వాతార్శస్సు హరించును.

---

1 పుష్కరంతథా. 2 మృద్వగ్నినా పచే త్సర్వం యావత్తచ్చ సుపిండితమ్.

పిత్తార్శస్సునకు రాజవల్లభరసము

లోహభస్మ విడంగాని త్రిఫలాని శిలాజతు. 43
త్ర్యూషణం పిప్పలీమూలం చవ్యం కృష్ణతిలాస్సమం,
లోహస్య త్రిగుణం వహ్నె ర్లోహా ద్భల్లాతకీ తథా. 44
చాతుర్జాతంచ లోహాంశం సర్వస్య ద్విగుణం గుడం,
కర్షం భుక్త్వా నిహంత్యాశు హ్యర్శో మందాగ్ని పాండుకమ్.
శ్వాసం భగందరం కాసం శ్వయథుంచ వినాశయేత్,

తా. లోహభస్మము, వాయువిడంగములు, త్రిఫలములు, శుద్ధిచేసినశిలాజిత్తు, త్రికటుకములు, మోడి, చవ్యము, నల్లనువ్వులు-ఇవి దినుసుకొక్కొకభాగము, చిత్రమూలము 3 భాగములు, శుద్ధిచేసినజీడివిత్తులు 3 భాగములు, ఏలకులు, లవంగములు, ఆకుపత్రిక, నాగకేసరములు-ఇవి దినుసుకొక్కొకభాగము-ఇటుల వీని నెల్ల చూర్ణముచేసి దీనికి రెండింతలు బెల్లముగలిపి కర్షప్రమాణమును నాలుగు మాసములవఱకు సేవించుచుండిన పిత్తార్శస్సు, అగ్నిమాంద్యము, పాండువు, శ్వాసము, భగంధరము, కాసము, వాపు వీనిని హరింపంజేయును.

సామాన్యచికిత్స

సూరణం కాసమర్దంచ శిగ్రు వార్తాక వాలుకమ్. 46
సుపక్వం యోజయేచ్ఛాకం పథ్యం గోధూమ తండులం,
కుసుంభ మృదుపత్రాణి హ్యారనాళేన పేషయేత్. 47
భక్షయే చ్ఛాకవచ్చాంత్యే స్వయమగ్నిరస స్తథా,
నిష్కత్రయం త్రయం నిత్యం గుంజంవానందభైరవమ్. 48
(రసరత్నాకరే)

తా. కందగడ్డ, తీటకసింద, మునగ, వంకాయ, కూతురుబుడమ-వీనిని పక్వముగ వండి భుజింపవలయును. పథ్యము-గోధుమలను, బియ్యపువంటకమును భుజింపవలయును. మఱియు లేతకుసుంబచిగుళ్ళను కలితోనూరి శాకమువలెనే భక్షింపవలయును. మఱియు మూడునిష్కములయెత్తు స్వయమగ్నిరసమునుగాని, లేక గురిగింజయెత్తు ఆనందభైరవమును గాని ప్రత్యహము సేవింపవలయును.

శాకతుండీంద్ర వారుణ్యో ర్దేవదాళ్యాశ్చ బీజకం,
సగుడం గుదలేపేన మూలరోగహరం పరమ్. 49

తా. పెద్దగురిజవేరు, పాపర, డావరదంగివిత్తులు, బెల్లము-వీనిని నూరి గుదమునందు లేపనముచేసిన మూలరోగము హరించును.

సూరణాదిలేపనము

సూరణం రజనీ వహ్ని టంకణం గుడమిశ్రితం,
పిష్ట్వారనాళకై ర్లేపో హంత్యర్శాంసి మహాంత్యపి. 50

తా. కంద, పసపు, చిత్రమూలము, వెలిగారము, బెల్లము-వీనిని కలితోనూరి లేపనముజేసిన త్రిదోషార్శస్సు మొదలగు బలిష్ఠములైన అర్శస్సులు హరించును.

నింబాదిలేపము

నింబాశ్వత్థస్య పత్రాణాం లేపో దుర్నామనాశనః,
ఆరనాళేనవాహన్యా త్స్నగుడాశటుతుంబికా. 51

తా. వేపాకు, రావియాకు-వీనిని నూరి లేపనముజేసినను, లేక చేదుసొరాకు, బెల్లము-వీనిని కలితోనూరి లేపనముజేసినను మూలవ్యాధి హరించును.

స్నుహ్యాదిలేపము

స్నుహ్యగ్నిలాంగలీ దంతిమూలై ర్లేపోఽర్శసాం హితః,

తా. బొంతజెముడుపాలు, చిత్రమూలము, చెన్నచర్లగడ్డ, దంతివేరు - వీనిని నూరి మూలరోగమునందు లేపనముజేయుట హితకరంబు.

అర్కాదిలేపము

అర్కం పయ స్సుధాకాండం కటుకాలాబుపల్లవాః. 52
కరంజో బస్తమూత్రేణ లేపనం శ్రేష్ఠ మర్శసాం,

తా. జిల్లేడుపాలు, జెముడుపాలు, కటుకరోహిణి. చేదుసొరచిగుళ్ళు, క్రానుగవిత్తులు - వీనిని మేకమూత్రముతోనూరి మూలరోగమునందు లేపనముజేయుట కడు శ్రేష్ఠకరంబు.

న్యగ్రోధపత్రపము

దగ్ధ్వా న్యగ్రోధపత్రాణి తైలేన సహ లేపయేత్. 53

తా. మఱ్ఱియాకులగాల్చి బూడిదజేసి నూనెతో మర్దించి లేపనముజేసిన మూలరోగము హరించును.

దేవదాళ్యాదిలేపము

దేవదాల్యాశ్చ బీజాని సైంధవేన సుచూర్ణితం,

ఆరనాళేన లేపోఽయం మూలరోగనివృత్తయే. (శారీరే) 54

తా. డావరడంగివిత్తులు, సైంధవలవణము - వీనిని కలితో నూరి లేపనముజేసిన మూలరోగము హరించును.

త్రిదోషార్శస్సునకు వైక్రాంతాఖ్యరసము

మృతసూతాభ్ర వైక్రాంత కాంత తామ్రం సమంసమం,
సర్వతుల్యేన గంధేన మర్ద్యం భల్లాతకాన్వితమ్. 55
దినైకం తద్ద్రవై రేవ వటీం కుర్యా ద్ద్విగుంజకాం.
భక్షయే ద్గుదజార్శ హంతి ద్వంద్వజంచ త్రిదోషజమ్. 56
ప్రత్యష్టముసలీ వహ్ని భాగాః కుష్ఠస్య షోడశ,
పిప్పలీ పిప్పలీమూలం శుంఠీ ద్భాగద్వయం ద్వయమ్. 57
చతుష్కంతు విడంగస్య మరిచం కటుశుంఠికా,
బ్రహ్మదండి తథైకైకం చూర్ణితం ద్విగుణం గుడమ్. 58
కర్షాంశం భక్షయేచ్చాను హ్యర్శోరోగ ప్రశాంతయే,
వైక్రాంతాఖ్యో రసోనామ సాధ్యాసాధ్యార్శశాంతయే. 59
(రసరత్నాకరే)

తా. రసభస్మము, అభ్రకభస్మము, వైక్రాంతభస్మము, కాంతభస్మము, తామ్రభస్మము-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి వీనికి సమముగ శుద్ధిచేసినగంధకచూర్ణము, శుద్ధిచేసినజీడిగింజలచూర్ణము కలిపి జీడివిత్తులతైలముతో నొకదినము మర్దించి రెండుగురిగింజలంత మాత్రలుచేసి యందొకదానిని నేలతాటి గడ్డలు ౮ భాగములు, చిత్రమూలము ౮ భాగములు, చెంగల్వకోష్టు ౧౬ భాగములు, పిప్పళ్ళు, మోడి, రెండేసి భాగములు, వాయువిడంగములు ౪ భాగములు, మిరియాలు, చేతిబీర, శొంఠి, బ్రహ్మదండి - ఇవి దినుసుకొక్కొకభాగము-ఇటుల వీనినెల్ల చూర్ణముచేసి దీనికి రెండింతలు బెల్లముగలిపి కర్షప్రమాణానుపానముతో సేవించిన అర్శస్సు, ద్వంద్వార్శస్సు, త్రిదోషార్శస్సు, సాధ్యాసాధ్యార్శస్సులు హరించును.

అభ్రకహరీతకి

మృతాభ్రకపలం పింశ న్మృతలోహస్య పంచకం,
గంధకస్య పలం పంచ త్రిభి ర్ద్విగుణమాక్షికమ్. 60
పథ్యా శతపలం యోజ్యం ధాత్రీపలశతద్వయం,
సర్వమేకత్ర తచ్చూర్ణం జంబీరై ర్భావయే ద్దినమ్. 61

భృంగీ పునర్నవాద్రావైః *కుమార్యై గుడసంయుతైః,
భల్లాతవహ్నికోరంటై ర్హస్తిశుండీతు లాంగలీ. 62
క్షీరిణీ జలకుంభీచ ప్రత్యేకం ప్రత్యహం ద్రవైః,
భావయే న్మర్దయేదిత్థం మధ్వాజ్యాభ్యాం విలోలయేత్. 63
స్నిగ్ధభాండే స్థితం ఖాదే న్నిత్యం నిష్కద్వయం ద్వయం,
సిద్ధశాబరయోగోఽయం త్రిదోషార్శాంసి నాశయేత్. 64

(మాధవనిదానే)

తా. అభ్రకభస్మము ౨౦ పలములు, లోహభస్మము ౫ పలములు, శుద్ధిచేసినగంధకము ౫ పలములు, స్వర్ణమాక్షికము ౬౦ పలములు, కరకబెరడు ౧౦౦ పలములు, ఉసిరికపప్పు ౨౦౦ పలములు-ఇటుల వీనినెల్ల చూర్ణముచేసి నిమ్మపండ్లరసముతో ౧ దినము భావనచేసి యెండించి పిదప గుంటగలగర, గలిజేరు, కలబంద, బెల్లము, జీడిపలుకులు, చిత్రమూలము, గోరింట, హస్తిశుండి, ఏనుగపిప్పళ్లు, చెన్నచర్లగడ్డ, తవక్షీరి (అడవిబిత్తైపాలు), చేదానుగ అనువానిరసములలో ప్రతిదానిచే నొక్కొకదినము మర్దించి భావన చేసి తేనె, నెయ్యి, గలిపి నేతితో మాగిన కుండలోబెట్టి ప్రతిదినము రెండునిష్కముల యెత్తును సేవించుచుండిన త్రిదోషార్శస్సు హరించును. ఈయోగము సిద్ధశాబరునిచే జెప్పంబడియెను.

అర్శోరోగములకు సూరణవటికములు

పలాని పంచ పథ్యాయాః పలం మరిచకం తథా,
పిప్పలీ పిప్పలీమూల చవ్య చిత్రక నాగరమ్. 65
పలవృద్ధిక్రమేణైవ యవక్షారం పలత్రయం,
సూరణస్య పలాన్యష్టౌ తథా భల్లాతకస్యచ. 66
గుడేన గుళికాం కుర్యా దక్షమాత్ర ప్రమాణికామ్,
సా భక్షితా హరత్యర్శ శ్చామ్లతక్రానుపానతః. 67
కాంకాయనేన కథితం శస్త్రక్షారాగ్నిభీరుణః,

తా. కరకబెండు ౫ పలములు, మిరియాలు ౧ పలము, పిప్పళ్ళు ౧ పలము, మోడి ౨ పలములు, చవ్యము 3 పలములు, చిత్రమూలము ౪ పలములు, శొంఠి ౫ పలములు, యవక్షారము ౪ పలములు, కందగడ్డ ౮ పలములు, శుద్ధిచేసినజీడిగింజలు ౮ పలములు-ఇటుల వీనినెల్ల దంచి చూర్ణముచేసి బెల్లముగలిపి త్రొక్కి అక్షప్రమాణము

* పాతాళగరుడాకులైః=దూసరితీగె, నేలతంగేడు.

మాత్రలుచేసి పుల్లనిచల్లతో నొకవత్సరమువఱకు సేవించుచుండిన అర్శోరోగము హరించును. ఈయోగమును కాంకా యనుఁడనువాఁడు శస్త్రక్షారాగ్నికర్మలకు భయపడువారి నిమిత్తమై వచించెను.

అర్శోరోగచికిత్స

అరుష్కరే మూలరోగే చిత్రకం వాప్యరుష్కరమ్. 68

తా. చిత్రమూలమునుగాని, లేక శుద్ధిచేసినజీడిగింజలనుగాని సేవించిన వేదనతోఁ గూడియుండు అర్శోరోగము హరించును. (లేక నేలగొలిమిడిచూర్ణము ౧ భాగము, చానమల్లెచూర్ణము ౧ భాగము, పిప్పళ్ళు ౪ భాగము, మోడి ౪ భాగము-ఇటుల వీనినెల్ల నేకముచేసి సేవించినను, లేక పుల్లకందనునూరి వెన్నతో సేవించినను వేదనతోఁ గూడియుండు అర్శోరోగము హరించును. పథ్యము పుల్లకందవంటకమును భుజింపవలయును. మఱియు చానమల్లెను నేతితో వేయించి దానితోఁడ కమ్మికెడన్నమును భుజింపలయును.)

రక్తార్శస్సునకు భల్లాతకామృతము

భల్లాతక చతుష్షష్టిపలం దుగ్ధంచ తత్సమం,
దుగ్ధా చ్చతుర్గుణం వారి పాచ్యం దుగ్ధావశేషకమ్. 69
దుగ్ధతుల్యం ఘృతం యోజ్యం ఘృతపాదం సితాం క్షిపేత్,
మధు ధాత్రీ సితాతుల్యం సితార్ధ మభయారజః. 70
మృతలోహం గుడూచ్యాశ్చ ప్రత్యేక మభయార్ధకం,
క్షిపే త్స్నిగ్ధఘటే సర్వం ధాన్యరాశౌ నివేశయేత్. 71
సప్తాహాదుద్ధృతం తత్తు ఖాదే న్నిష్కత్రయం త్రయం,
భల్లాతకామృతంనామ హంతి రక్తార్శసాం కిల. 72
క్షారతీక్ష్ణం నభో క్తవ్యం తైలాభ్యంగంచ వర్జయేత్,
(సూత్రస్థానే)

తా. శుద్ధిచేసిన ౬౪ పలముల జీడిగింజలకుఁ ౬౪ పలములపాలు, ౨౫౬ పలముల నీళ్ళుపోసి పాలు మిగులునటుల కాచి ఆ పాలకు సమముగ నెయ్యి, నేతికి నాలవ భాగము పంచదార, పంచదారయెత్తు తేనె, ఉసిరికపప్పు, పంచదార కర్ధభాగము కరక్కాయలపొడి, కరకపొడి కర్ధభాగము లోహభస్మము, లోహభస్మమునకు సమము తిప్పతీఁగ చూర్ణముగలిపి నేతితో మాగినకుండలోఁ నునిచి ధాన్యరాశిలోఁ ౭ దినంబు లిడి మూఁడేసినిష్కములయెత్తుగ సేవించుచుండిన రక్తార్శస్సు హరించును. దీనిసేవనకాలంబున

ఉప్పు, తీక్ష్ణద్రవ్యము, తైలాభ్యంజనము అనువానిని వర్జింపవలయును. (రక్తార్శస్సు హరించుటకై యోగరాజగుగ్గులమును సగా సేవింపవలయును.)

అర్శోరోగోపచారము

అర్శస్సు చ గుడంచైవ కాకోదుంబరికాన్వితమ్. 73
ముండ్యార్ద్రికరసంచైవ ఖాదిరం చ ప్రయోజయేత్,

తా. బెల్లము, బ్రహ్మమేడికాయలరసము అనువానిలోగాని, లేక బోడతరరసము, అల్లపురసము అనువానిలోగాని, లేక చంద్రచెక్కరసములోగాని సిందూరము గలిపి సేవించిన అర్శోరోగము హరించును.

ఔషధసేవనకాలనియమము

క్షయార్శ శ్శూలరోగే చ గుల్మే మాస చతుష్టయమ్. 74

తా. క్షయము, అర్శస్సు, శూల, గుల్మము గలవారలు తత్తద్రోగోక్తౌషధముల ౪ మాసములవఱకు సేవింపవలయును. (పైఁ జెప్పఁబడిన ఔషధములవలన అర్శోరోగము మానకుండిన మాడయెత్తు గౌరీపాషాణమును, కమికెడు మంచివేపాకులను ఉదకముతో ౪ ఝాములు నూరి ౧ దినములు పట్టించి అగ్నియందుకాచిన అర్శస్సులు ఊడి పడును. పిదప వేపాకు నుడికించి కట్టిన వ్రణము మానును.)

గౌరీపాషాణలేపము

గౌరీపాషాణైకకర్షం స్నుహీకాండే వినిక్షిపేత్,
పాచయే త్పుటపాకేన తత ఉద్ధృత్య యత్నతః. 75
రేవాచినీచ కుష్ఠం చ కల్కీకృత్య త్రయం సమం,
లేపయే త్తేనచార్శాంసి నివార్యంతే న సంశయః. 76

తా. జెముడుకాడలయందు ఒకకర్షప్రమాణము గౌరీపాషాణము నునిచి *పుటపాకముతో పక్వముజేసి పిదప దానితోడ రేవల్చిన్ని, చెంగల్వకోష్ఠు, సన్నరాష్ట్రము అను వానిని సమభాగములుగజేర్చి మర్దించి కల్కముజేసి లేపనముచేసిన మూలరోగము నిస్సంశయముగ హరించును.

---

* పుటపాక మన—పచ్చివనస్పతులను దంచి ముద్దజేసి దానిని గుమ్ముడు, మఱ్ఱి, నేరేడు మొదలగువానియాకులలో దేనిచేనైనను జుట్టి రెండంగుళముల ప్రమాణంబైనను, అంగుళప్రమాణంబైనను మన్ను లేపనముజేసి యది యెఱ్ఱగనగువఱకు పిడకలపుటంబున నునిచి పిదప దానియందుండి తీసి పైమంటెని ఆకులను నూడతీసి లోపలిముద్దను బిసికి రసమును దీసికొనుట యగును.

అర్శోరోగహరధూపము

అర్కమూలం శమీపత్రం నృకేశా స్సర్పకంచుకః,
మార్జాలచర్మసాజ్యం చ గుదే ధూపోఽర్శసాం హితః. (చరకే) 77

తా. జిల్లేడువేళ్ళు, జమ్మిఆకు, మనుజుని వెంట్రుకలు, నాగుబాముకుబుసము, పిల్లి చర్మము - వీనిని చూర్ణము జేసి నేతితో దడిపి ౪౦ దినములు ఆసనమున పొగవేసిన అర్శో రోగములు హరించును. మఱియు ఎండిన ఏదుపందికొక్కులచర్మము, సోలెడు మంచివే పవిత్తులు, తులముతాళకము - వీనిని చూర్ణము చేసి కానుగకాయలగాల్చి నిప్పుజేసి దానిపై నీచూర్ణమును వైచి ౭ దినములు రేపుమాపు ఆసనమున పొగవేయుచుండిన అర్శో రోగములు మానును. పిదప గచ్చకొనల నానుదముతో దడిపి వెచ్చజేసి రేపుమాపు ఆసనమున కట్టుగట్టవలయును. మఱియు నాసనమునుపసపునీళ్ళతో గడుగుచుండవలయును. నేల గొలిమిడిఆకురసములో మిరియపు చూర్ణము, ఆవునెయ్యి గలిపి త్రాగవలయును. చప్పిడియన్నము, ఆవుపాలు - వీనిని పథ్యమునం దునిచికొనవలయును. మఱియు పందిపురీషమును పొగవేసిన అర్శోరోగము హరించును.

కపిత్థాదియోగము

కపిత్థ బిల్వ మజ్జాశ్చ శుంఠీ సైంధవకం సమం,
పిబే త్తక్రేణ చాఽర్శాంసి ప్రవాహం గ్రహణీ జయేత్. 78

తా. వెలగగుజ్జు, మారేడుగుజ్జు, శొంఠి, సైంధవలవణము - వీనిని సమభాగము లుగ చల్లతోనూరి సేవించిన అర్శస్సు, అతిసారము, గ్రహణి హరించును.

మూలరోగమునందుపథ్యము

కతకకందపటోలపునర్నవం తక్రమాజ్యనవనీతరామఠం,
మరిచకం సురదారుఫలంతథా పటుబృహతీద్వయజీవనీవచా. 79
సమసినవ్యముదుంబరవాస్తుకం ఇతిహితః గుదకీలగదేషు చ. 80

తా. ఇందుపుకాయ, కందగడ్డ, పొట్లకాయ, గలిజేరుకూర, ఆవుచల్ల, ఆవు నెయ్యి, ఆవువెన్న, ఇంగువ, మిరియాలు, దేవదారుకాయలు, సైంధవలవణము, చిన్న ములకకాయలు, పెద్దములకకాయలు, మనుబాలకూర, వస, చేతలాసికూర, లేతమేడి కాయ, చిట్టికూర - ఇవి అర్శోరోగమునందు పథ్యకరంబులు.

మూలరోగమునం దపథ్యము

పిండాల మాష పిణ్యాక దధీ మత్స్యాతిశీతలం,
అలాబూ వార్తకంచైవ పిష్ట బిల్వ ముపోదకీ. 8

హిమాంబు సూపమాంసాని కఠినం కుక్కుటాసనం,
అశ్వాద్యారోహణం స్నాన మపథ్యం ప్రాహురర్శసామ్. 82

తా. చారకంద, మినపప్పు, తెలికపిండి, పెరుగు, మత్స్యములు, కడుశీతకర ద్రవ్యములు, ఆనుగపుకాయ, వంకాయ, పిండివంటకము, మారేడుకాయ, బచ్చలికూర, శీతోదకము, పప్పు, మాంసము, కఠినపదార్థములు, గొంతుకూర్చుండుట, గుఱ్ఱము మొదలగువాని నెక్కుట, స్నానము - ఇవి అర్శోరోగమునం దపథ్యకరంబులు.

* ఉపదంశరోగనిదానము

హస్తాభిఘాతాన్నఖదంతఘాతా దధావనాద్రత్యతిసేవనాద్వా,
యోనిప్రదోషాచ్చ భవంతి శిశ్నే పంచోపదంశావివిధాపచారైః.
(నిత్యనాథీయే)

తా. చేతులతో బిసుకుట, గోళ్ళతో గీచుట, దంతములతో గొరుకుట - ఈమొదలగువానియొక్క యభిఘాతమువలన సురతానంతరము మేఢ్రమును గడుగక నుపేక్షించుట, కడుమైథునముసేయుట, యోనిదోషము, చకారమువలన దుర్గంధముగల యుదకముతో గడుగుట - ఈకారణముల వలన శిశ్నమున ౫ విధములైన ఉపదంశరోగములు జనించును.

శేఫోపర్యుపదంశస్స్యా త్సచ పంచవిధస్స్మృతః,
స్తబ్ధమేఢ్రోఽతిరుగ్వాతా త్పిత్తాద్రక్తాతిదాహవాన్. 84
కఫాత్కాఠిన్యకండూవాన్ రక్తజః పిత్తలక్షణః,
సర్వలింగస్త్రిదోషాఖ్య స్సతు లింగవినాశకః. (మతాంతరే) 85

తా. మేఢ్రముమీఁద వాత, పిత్త, శ్లేష్మ, రక్త, త్రిదోషజములన నైదువిధములైన యుపదంశరోగములు జనించును. అందు వాతోపదంశమున మేఢ్రము మ్రానుపడి కడునొప్పితో గూడియుండును. పైత్యోపదంశమున మేఢ్రము ఎఱ్ఱనై మంటలతోగూడియుండును, శ్లేష్మోపదంశమున మేఢ్రము కఠినమై దురదతో గూడియుండును. రక్తోపదంశమున పైత్యోపదంశలక్షణయుక్తంబుగ నుండును. త్రిదోషోపదంశమున మేఢ్రము నశించును. (ఇది అసాధ్యము.)

వాతోపదంశలక్షణము

సతోదభేదస్ఫురణైస్సకృష్ణై స్స్ఫోటైర్వ్యవస్యేత్పవనోపదంశం,

తా. మేఢ్రమున నల్లనిపొక్కులు జనించి సూదులతో బొడుచుచునటుల వేదన, పగుళ్లు, చలనము అనునవి గలిగియుండిన వాతోపదంశ మని తెలియవలయును.

* ఉపదంశ మన కొరుకుజాడ్యము.

పిత్త, రక్తోపదంశలక్షణములు

పీతైర్బహుక్లేదయుతైస్సదాహైః పిత్తేనరక్తాత్పిశితావభాసైః. 86

తా. పసపువర్ణముగలకురుపులు జనించి కడుస్రావము, మంటలు గలిగియుండిన పిత్తోపదంశ మనియు, మాంసమువంటి ఎఱ్ఱనికురుపులు జనించిన రక్తోపదంశ మనియు దెలియవలయును.

కఫోపదంశలక్షణము

సకండురైశ్శోథయుతైర్మహద్భిశ్శుక్లైర్ఘనస్రావయుతైః కఫేన,

తా. దురద, వాపు అనువానితోడంగూడి తెల్లనివర్ణముగల పెద్దకురుపులవలన వ్యాప్తమై గట్టిగ చీమును గార్చుచుండిన కఫోపదంశమని దెలియవలయును.

సన్నిపాతోపదంశలక్షణము

నానావిధస్రావరుజోపపన్న మసాధ్యమాహుస్త్రిమలోపదంశమ్. 87

తా. పలువిధస్రావవేదనలంగలది సన్నిపాతోపదంశ మని దెలియవలయును. ఇది అసాధ్యము.

అసాధ్యోపదంశలక్షణము

విశీర్ణమాంసం కృమిభిః ప్రజగ్ధం ముష్కావశేషం పరివర్జయేత్తు,

తా. శిథిలమై మాంసముగల ఉపదంశరోగిని, క్రిములవలన మేఢ్రము భక్షింపంబడి వృషణములుమాత్రము శేషించియుండు ఉపదంశరోగిని వైద్యుఁడు వర్జింపవలయును.

సంజాతమాత్రే నకరోతిమూఢః క్రియాం నరో యోవిషయే ప్రసక్తః.
కాలేన శోథ క్రిమి దాహపాకై ర్విశీర్ణశిశ్నో మ్రియతే సతేన,

తా. ఉపదంశరోగము జనించినతోడనే చికిత్సంజేసికొనక విషయాసక్తుఁడై యుండు మూర్ఖపురుషునియొక్క మేఢ్రము కొంతకాలమున్నను పిదప వాపు, పురుగులు, తాపము, పాకము అనువానితోడంగూడి శిథిలం బగును. దానివలన ఆయుపదంశరోగి మృతిజెందును.

లింగవర్తిలక్షణము

అంకురైరివ సంఘాతై రుపర్యుపరి సంస్థితైః,
క్రమేణ జాయతే వర్తి స్తామ్రచూడశిఖోపమా. 89
కోశస్యాభ్యంతరే సంధౌ సర్వసంధిగతాపి వా,

లింగవర్తిరితిఖ్యాతా లింగార్శ ఇతిచాపరే. 90
కుళుత్థాకృతయః కేచి త్కేచి త్పద్మదళోపమాః,
మేఢ్రసంధౌ నృణాం కేచి త్కేచి త్సర్వాశ్రయాస్స్మృతాః. 91
రుజా దాహార్తి బహుళా స్తృష్ణా తోదసమన్వితాః,
స్త్రీణాం పుంసాం చ జాయంతే హ్యుపదంశా స్సుదారుణాః. 92

తా. మేఢ్రముపై మాంసపుమొలక లేకదానిపై నొకటి జనించిన కోడిజుట్టువలె వర్తిగనై వృషణములకు లోనగాని, లేక సర్వసంధులయందుగాని జనింపుచున్నయవి. ఈరోగమును లింగవర్తియనియు, కొందఱు లింగార్శమనియు వచించెదరు. అందు కొన్ని ఉలవలతో సమానముగ, కొన్ని తామరదళముతో సమానముగ కొన్ని మేఢ్రసంధులయందుగాని, మఱికొన్ని సర్వశరీరమునందుగాని జనించి త్రిదోషజన్యంబుగ నుండుటచే మిక్కుటముగ వేదన, తాపము, కడుపీడ, దప్పి, సూదులతో బొడుచునటుల వేదన అనువానితోడం గూడియుండును. మఱియు త్రిదోషజన్యంబై దారుణముగ నుండును.సీ యుపదంశము స్త్రీపురుషుల కిరువురికి జనించుట గలదు.

ఉపదంశమునకు ప్రక్రియ

స్నిగ్ధస్విన్న శరీరస్య మేఢ్రమధ్యే సిరావ్యధః,
జలూకా పాతినంవాస్యా దూర్ధ్వాధశ్శోధనం తథా. 93
సద్యోహి హృతదోషస్య రుక్శోఫా వుపశామ్యతః,
పాకోరక్ష్యః ప్రయత్నేన శిశ్నక్షయకరోహి సః. 94

తా. సర్వాంగమున చమురుపట్టించి గాచి మేఢ్రమధ్యముననుండు సిరను వేధించుటవలనగాని, లేక జలగలవలనగాని రక్తమును స్రవింపంజేసి పిదప వమనవిరేచనంబుల కొసంగిన దోషము నివర్తించి తత్క్షణమున రుక్శోభలు హరించును. మఱియు సిరావ్యధ వలనగాని, జలగలవలనగాని గలిగినవ్రణమును ప్రయత్నపూర్వకముగ మాన్పవలయును. తల్లోపంబున మేఢ్రము నశించును.

లింగరోగచికిత్స

పక్వం విపాట్య మతిమాన్ వ్రణవ త్సముపాచరేత్. 95

తా. ఉపదంశము పక్వంబైనపిదప మేఢ్రమునందలి దుర్మాంసమును చివ్వి వ్రణము వలెనే బుద్ధిమంతుఁడగువాఁడు చికిత్సం జేయవలయును.

లింగరోగహరలేపనములు

మహాశంఖం జలైఃపిష్టం తేన లింగం ప్రలేపయేత్,

లింగరోగం నిహంత్యాశు లేపోఽయం వ్యాధినాశకః.
కుష్ఠం పూగం వచా తోయై స్సారం వా ఖాదిరోత్థితం,
జలైర్ఘృష్టం ప్రలేపోఽయం లింగరోగహరః పరమ్.
క్షాళయే త్త్రిఫలాక్వాథైః పక్వం లింగం పునఃపునః,
తచ్చూర్ణలేపమాత్రేణ చాంకురం చ జయేద్ధ్రువమ్.

తా. పెద్దశంఖము నుదకముతో జాది లింగమునందు లేపనముజేసిన లింగరో: శీఘ్రముగ నశించును. లేక చెంగల్వకోష్టు, పోకచెక్క, వస వీనినిగాని, కా: గాని నీళ్ళతో నూరి లింగముమీఁద లేపనముజేసి లింగరోగము హరించును. లేక : పక్వమైనపిదప త్రిఫలకషాయముతో లింగమును పలుమారు గడిగిన లింగముయొ: వాపు హరించును. లేక త్రిఫలముల గాల్చి మసిజేసి దానినిపట్టించిన మేఢ్రమున: అంకురములు నిశ్చయముగ హరించును.

సగంధక ఘృతైర్లేప్యం పక్వం లింగం సుఖావహం,
నింబం ఖదిర మంజిష్ఠ చూర్ణం వా లేపయేజ్జయేత్.
పటోదుంబర మశ్వత్థ చూత జంబూ త్వచం సమం,
జలైః క్వాథ్యం చ తేనైవ క్షాళయే ల్లింగపాకనుత్.

తా. గంధకమును నేతితో వండి పక్వమైన లింగముపై లేపనముజేసినను, వేపాకు, చండ్రచెక్క, మంజిష్ఠ - వీనిచూర్ణమును లేపనముజేసినను, లేక మఱ్ఱి, : రావి, మామిడి, నేరేడు అనువానిచెక్కలను సమభాగములుగ చూర్ణముజేసి నుుదః పోసి కషాయముగాచి దానిచే లింగమును గడుగుచుండినను లింగపాకము హరించును

కుమారీరససంపిష్టం జీరకం లేపయేచ్చ రుక్,
తేన దాహశ్చ పాకశ్చ శాంతిమాప్నోతి నిశ్చితమ్.

తా. కలబందరసముతో తెల్లజీలకఱ్ఱను నూరి లేపనముజేసిన లింగరోగము, : రోగమునందలి నొప్పి, మంట, పాకము నిశ్చయముగ శమించును.

పంచారవిందకఘృతము

మృణాళం పద్మబీజాని నాళం పద్మం చ కేసరం,
సర్వం సప్తపలం కుర్యా త్త్రింశత్పలం చ గోఘృతమ్.
ఘృతా చ్చతుర్గుణం క్షీరం ఘృతశేషం విపాచయేత్,
పాకాంతే చూర్ణమేషాం చ క్షిప్త్వా తదవతారయేత్.
పాయయే ల్లింగరోగఘ్నం ఘృతం పంచారవిందకం,

తా. ఆవునెయ్యి ౩౦ పలములు, ఆవుపాలు ౧౨౦ పలములు - వీనిని గలిపి నెయ్యి శేషించునటుల గాచి పాకాంతమున తామరగడ్డలు, తామరవిత్తులు, తామరతూండ్లు, దానిపువ్వులు, దానికేసరములు అనునైదుదినుసులను నేడేసిపలములు గ్రహించి చూర్ణము జేసి వైచి దించుకొని సేవింపుచుండిన లింగరోగమును హరించును.

తుత్థం [1]గైరిక కాసీసం శిలాతాళం రసాంజనమ్. 104
సౌరాష్ట్రీ సైంధవం చైలాం [2]లోధ్రకం రేణుపుష్పకం,
పిష్ట్వా క్షౌద్రేణ సంయోజ్య లేపోలింగరుజాపహః. 105
(మాధవనిదానే)

తా. మైలుతుత్థము, కావిరాయి, అన్నభేది, శిలాజిత్తు, తాళకము, రసాంజనము, తొవరిమన్ను, సైంధవలవణము, ఏలకులు, బొద్దుగచెక్క, రేణుకలు-వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముజేసి తేనెతో గలిపి లేపనముజేసిన లింగపీడ హరించును.

తిలకల్కం క్షౌద్రయుతం లేపో లింగరుజాపహః,

తా. నువ్వులకల్కములో తేనెగలిపి లేపనముజేసిన, లింగరోగము హరించును.

సర్వఉపదంశములకు వ్యాధిహరణరసము

హింగుళోత్థరసం భాగం ద్వౌభాగౌ రసకర్పూరం,
రసతుల్యం బలిం దద్యా త్ఖల్వమధ్యే తు కజ్జలీమ్. 106
దద్యాండే మృత్పుటం పంచ వాలుకాయంత్రగం పచేత్,
దినైకం తు క్రమాగ్నౌతు స్వాంగశీతం సముద్ధరేత్. 107
పూజయే ద్గురువిప్రాదీ న్వ్యథారోగం ప్రయోజయేత్,
గుంజా చతుష్టయం ఖాదే న్నాగవల్లీదళైర్యుతమ్. 108
షండోఽపి లభతే పుంస్త్వం వాజీకరణ ముత్తమమ్,
అపుత్రః పుత్ర మాప్నోతి జీవేచ్చ శరదాంశతమ్. 109
వలీపలితహృచ్చూలం వాతశ్లేష్మ నిబర్హణం,
అయంవ్యాధిహర స్సూతః పూజ్యపాదేన నిర్మితః. 110

తా. ఇంగిలీకములో దీయఁబడిన రసము ౧ భాగము, శుద్ధిచేసిన రసకర్పూరము-౨భాగములు, శుద్ధిచేసిన గంధకము ౧ భాగము-ఇటుల వీనిని ఖల్వములో నునిచి మూఁడు దినములు మర్దించి కజ్జలిచేసి దానిని కోడిగ్రుడ్డులో నునిచి దానిపై ౫ చీల మన్నులిచ్చి ఒకదినము వాలుకాయంత్రమున క్రమాగ్నులతో వండి సాంగశీతలమున

1 టంకణ, 2 సిందూరం రేణుభూషణమ్.

దీసి గురుబ్రాహ్మణుల బూజించి నాలుగుగురిగింజలయెత్తును రోగబలానుగుణ్యాముగ తమల పాకులో నూరిచి సేవించిన షండత్వము, ముదిమి, బొమ్మునొప్పి, కఫవాతము, ఉపదంశము- వీనిని హరింపంజేసి పుంసత్వమును, అపుత్రునికి సంతానంబును, ౧౦౦ సంవత్సరంబులాయువును, మిక్కుటముగ వీర్యవృద్ధిని గలుగంజేయును. ఈరసము పూజ్యపాదుని చే జెప్పంబడియెను.

సూతాదివటికములు

శుద్ధసూతం చ భల్లాతం పిప్పలీమూలపిప్పలీ,
ఆకల్లకం జాతిపత్రీ ఖురకం దేవపుష్పకమ్. 111
మర్దయే త్సమభాగేన పురాణగుడమిశ్రితం,
ఉపదంశేషు సర్వేషు ప్రమాణం రక్తికావటీ. 112

తా. శుద్ధిజేసిన రసము, జీడి, మోడి, పిప్పళ్ళు, అక్కలకఱ్ఱ, జాపత్రి, వంగభస్మము, లవంగములు - వీనిని సమభాగములుగ ఖల్వములో నూరిచి ప్రాతబెల్లము గలిపి మర్దించి గురుగింజంత మాత్రలుజేసి యందొకదానిని సేవించిన సర్వమైన ఉపదంశములు హరించును.

ఉపదంశకుఠారము

కంకుష్ఠం కుష్ఠకంచైవ తోలైకం తు పృథక్పృథక్,
తోలార్ధం తుత్థకం గ్రాహ్యం శృంగబేరరసేన తు. 113
మర్దయిత్వా వటీకార్యా బదరాస్థిమితాభిషక్,
శృంగబేరరసేనైవ సాయంప్రాతశ్చ భక్షయేత్. 114
మధురామ్లం మత్స్య దుగ్ధం కూశ్మాండం చ వివర్జయేత్,
ఉపదంశకుఠారోఽయం రసస్సర్వత్ర పూజితః. 115

తా. ముదారుసింగు ౧ తులము, చెంగల్వకోష్టు ౧ తులము - శుద్ధిజేసిన మైలుతుత్థము ౪ తులము - ఇటుల వీనినేకముజేసి అల్లపురసముతో మర్దించి రేగువిత్తంతమాత్రలు చేసి సాయంప్రాతఃకాలముల అల్లపురసానుపానముతో సేవించిన ఉపదంశము హరించును. దీనిసేవన కాలంబున మధురము, పులుసు, మత్స్యములు, పాలు, గుమ్మడుకాయ అను వానిని వర్జింపవలయును. ఈరసము సర్వత్ర పూజింపంబడును.

రసగంధకకజ్జలి

కర్షమాత్రం రసం శుద్ధం ద్వికర్షం గంధకం స్మృతం,
విధివత్కజ్జలీం కృత్వా తచ్చ గోఘృతసంయుతమ్. 116

మాషమాత్రం ప్రతిదినం దద్యాదేవ త్రిసప్తకం,
గోధూమాన్నం ఘృతం పథ్యం కారయే ల్లవణం వినా. 117
ఉపదంశాపహ శ్శ్రేష్ఠో యోగో మునిభిరీరితః,

తా. శుద్ధిచేసిన రసము ౧ కర్షము, శుద్ధిచేసిన గంధకము ౨ కర్షములు-ఈరెంటిని కాటుకవలె మర్దించి మాషమెత్తును ఆవునేతితో గలిపి ౨౧ దినము సేవించిన ఉపదంశము హరించును. దీనియందు లవణమును వర్జించి గోధూమాన్నమును, నెయ్యిని సేవింపవలయును.

బాలహరీతక్యాదియోగము

బాలపథ్యా పలైకం చ తుత్థం శాణమితం తథా. 118
నింబద్రవేణ సంమర్ద్యం దృఢం సప్తదినాని వై,
గుటికాం చణకప్రాయాం ఛాయాశుష్కాంతు కారయేత్. 119
శీతోదకానుపానేన నిత్యమేకాం ప్రదాపయేత్,
ఘస్రాణా మేకవింశత్యా ముచ్యతే తూపదంశతః. 120
శాలి గోధూమ ముద్గాశ్చ గోసర్పిః పథ్యమీరితం,

తా. కరకపిందెలు ౪ రూపాయలయెత్తు, శుద్ధిచేసిన మైలుతుత్తము ¼ రూపాయయెత్తు-ఈరెంటిని నిమ్మపండ్లరసముతో ౭ దినములు భావనజేసి మర్దించి సెనగగింజంత మాత్రలుజేసి నీడనెండించి శీతోదకముతో ౨౧ దినము సేవించిన ఉపదంశము హరించును. దీనియందు వరిబియ్యపువంటకము, గోధూమాన్నము, పెసలు, ఆవునెయ్యి అను వానిని పథ్యమునందు జేర్చికొనందగును.

పారదాదిలేపము

పారదం గంధకం తాళం దరదం చ మనశ్శిలామ్. 121
పృథక్కర్షం ద్వికర్షం చ ముద్దారం శంఖజీరకం,
విధాయ కజ్జలీం శ్లక్ష్ణాం మర్దయే త్సురసారసైః. 122
ఛాయాశుష్కం తతఃకృత్వా పునరున్మత్తజద్రవైః,
విమర్ద్యాథ వటీకార్యా హ్యుపదంశే ప్రయోజయేత్. 123
గోఘృతేన ప్రలేపోఽయం వ్రణానాం రోపణే హితః,

తా. రసము, గంధకము, తాళకము, ఇంగిలీకము, మణిశిల-ఇవి దినుసు కొక్కొక కర్షము, ముదారుసింగు, సీమరాతినార-ఇవి దినుసుకు రెండుకర్షములు-ఇటుల వీనిని ఖల్వములో నునిచి కాటుకవలె నూరి పిదప తులసియాకురసముతో మర్దించి నీడనెండించి

మరల ఉష్మెత్తాపరసముతో, మర్దించి యుండజేసి ఆవునేతితో చాది లేపనము ఉపదంశము హరించుటయేగాక వ్రణమును మాంసపూరితంబగును.

త్రిఫలాదిప్రక్షాళనము

త్రిఫలాయాః కషాయేణ భృంగరాజరసేన వా.
వ్రణప్రక్షాళనం కుర్యా దుపదంశప్రశాంతయే,

తా. త్రిఫలకషాయముతోగాని, లేక గుంటగలగర కషాయముతోగాని ఉపదంశమును గడిగిన శమించును.

శూకదోషనిదానము

అక్రమా చ్ఛేఫసో వృద్ధిం యోఽభివాంఛతి మూఢధీః.
వ్యాధయ స్తస్య జాయంతే దశచాష్టౌ చ శూకజాః,

తా. మందబుద్ధివలన క్రమవిహీనుఁడై మేఢ్రము లావుగ గావలయును నయిచ్చచే విషజంతువును (అనఁగా జలమునందుండుకప్పను) లేపనము సేయుటవలన, దుష్టయోని సంబంధమువలన, యోనిలో నెంట్రుకలుగల స్త్రీసంబంధమువలన ౧౮ విధము శూక రోగములు జనించును.

సర్షపికలక్షణము

గౌరసర్షపసంస్థానా శూకదుర్భగ్నహేతుకా.
పిటికా శ్లేష్మవాతాభ్యాం జ్ఞేయా సర్షపికా చ సా,

తా. జలమునందుండుకప్పను లేపనముసేయుటవలన, దుష్టయోనిసంబంధమున కఫవాతములు ప్రకోపించి తెల్లయావాలప్రమాణముగలపురుపు మేఢ్రమున గలుగఁజేయును. ఇదియ సర్షపిక మనంబడును.

అష్ఠీలికాలక్షణము

కఠినావిషమైర్భగ్నై ర్వాయునాష్ఠీలికా భవేత్.

తా. అప్రశస్తమైన *శూకముల లేపనము సేయుటవలన వాతము ప్రకోపించి గుండ్రముగ, కఠినముగ నుండుపురుపుల గలుగంజేయును. ఇదియ అష్ఠీలిక మనంబడును.

గ్రథితలక్షణము

శూకై ర్యత్పూరితం శశ్వ ద్గ్రథితం నామ తత్కఫాత్,

తా. ఎల్లపుడు శూకముల లేపనముసేయుటవలన కఫము ప్రకోపించి మేఢ్రము పై గంట్లు జనించును. ఇది గ్రథిత మనంబడును.

*శూకము అనఁగా జలమునం దుండు కప్ప.

కుంభికాలక్షణము

కుంభికా రక్తపిత్తోత్థా జాంబవాస్థినిభాశుభా. 128

తా. శూకలేపనమువలన రక్తపిత్తము ప్రకోపించి నేరేడువిత్తులవంటి నల్లని కురుపుల గలుగంజేయును. ఇదియ కుంభిక మనంబడును.

అలజీలక్షణము

తుల్యజాం త్వలజీం. విద్యా ద్యథా ప్రోక్తాం విచక్షణైః,

తా. శూకలేపనమువలన ప్రమేహపిటికానిదానమున జెప్పంబడిన అలజీలక్షణ తుల్యంబై యుండు కురుపులు జనించిన అలజి యనంబడును.

మృదితలక్షణము

మృదితం పీడితం యత్తు సంరబ్ధం వాతకోపతః. 129

తా. శూకలేపనానంతరము మేఢ్రమును బిసుకుటవలనగాని, లేక అదుముట వలనగాని, వాతము ప్రకోపించి మేఢ్రమునవాపు గలుగంజేసి మృదిత మనంబడును.

సంమూఢపిటికాలక్షణము

పాణిభ్యాం భృశసంమూఢే సంమూఢ పిటికా భవేత్,

తా. లేపనానంతరము రెండుచేతులతో మేఢ్రమును మిక్కుటముగ బిసుకుట వలన నోరులేకుండు పిటికలు జనించును. ఇదియ మూఢపిటిక యనంబడును.

అవమంథలక్షణము

దీర్ఘాబహ్వ్యశ్చ పిటికా దీర్యంతే మధ్యతస్తుయాః. 130

సోఽవమంథః కఫా సృగ్భ్యాం వేదనా రోమహర్షకృత్,

తా. శూకలేపనమువలన కఫరక్తము ప్రకోపించి పొడవుగ, మిక్కుటముగ, మధ్యమధ్య పగిలినవిగ నుండు కురుపుల మేఢ్రముపై గలుగంజేయును. దానిసంబంధము వలన, వేదన, రోమాంచము గలుగును. ఇదియ అపమంథ మనంబడును.

పుష్కరికాలక్షణము

పిత్తశోణితసంభూతా పిటికా పిటికాచితా. 131

పద్మకర్ణకసంస్థానా జ్ఞేయా పుష్కరికాచసా,

తా. శూకదోషజనితపిత్తరక్తమువలన కురుపులు జనించి పండి చుట్టు సన్ననీ కురుపులతో వ్యాప్తంబై ఒకటిగ జేరుటవలన కమలముయొక్క కర్ణికమువలె గనుపించును. ఇదియ పుష్కరిక యనంబడును.

స్పర్శహానిలక్షణము

స్పర్శహానిం తు జనయే చ్ఛోణితం శూకదూషితమ్. 132

తా. శూకలేపనమువలన రక్తము దుష్టంబై చర్మమున స్పర్శజ్ఞానము లేకుండు నటులంజేయును. ఇదియ స్పర్శహాని యనంబడును.

ఉత్తమాలక్షణము

ముద్గమాషోద్గమారక్తా రక్తపిత్తోద్భవాశ్రయాః,
వ్యాధిరేషో త్తమానామ శూకా జీర్ణనిమిత్తజః. 133

తా. శూకములను పలుమారు లేపనముసేయుటవలన రక్తపిత్తము కుపితంబై పెసలు, ఉద్దులు అనువాని ప్రమాణముగలవై యెఱ్ఱగ నుండుకురుపుల మేఢ్రమున గలుగం జేయును. ఇదియ ఉత్తమ మనంబడును.

శతపోనకలక్షణము

ఛిద్రైరణుముఖై ర్లింగం చితంయస్య సమంతతః,
వాతశోణితజో వ్యాధి ర్విజ్ఞేయ శ్శతపోనకః. 134

తా. శూకదోషజనితవాతరక్తమువలన లింగముపై ననేక సూక్ష్మముఖములుగల ఛిద్రములు గలిగిన శతపోనక మనంబడును.

త్వక్పాకలక్షణము

వాతపిత్తకృతో యస్తు త్వక్పాకో జ్వర దాహవాన్,

తా. శూకదోషజనిత వాతపిత్తమువలన మేఢ్రముయొక్క చర్మము పండి జ్వర దాహములు గలిగిన త్వక్పాక మనంబడును.

శోణితార్బుదలక్షణము

కృష్ణైస్ఫోటై స్సరక్తాభిః పిటికాభి ర్నిపీడితమ్. 135

యస్యవాస్తు రుజాచోగ్రా జ్ఞేయం తచ్ఛోణితార్బుదం,

తా. శూకదోషమువలన మేఢ్రముపై నల్లగ, లేక ఎఱ్ఱగనుండుకురుపులు జనించి వ్రణస్థానమున మిక్కుటముగ పోట్లుగలిగిన శోణితార్బుద మనంబడును.

మాంసార్బుదలక్షణము

మాంసదోషేణ జానీయా దర్బుదం మాంససంభవమ్. 136

తా. శూకదోషముచే మాంసము దుష్టంబగుటవలన మాంసార్బుదము జనించును.

మాంసపాకలక్షణము

శీర్యంతే యస్యమాంసాని యస్యసర్వాశ్చ వేదనాః,
విద్యాత్తం మాంసపాకం తు సర్వదోషకృతం భిషక్. 137

తా. శూకదోషమువలన మేఢ్రమునందలి మాంసమ్ము కుళ్ళి ఊడిపడి పలువిధ పీడల గలుఁగఁజేయుచుండిన మాంసపాక మనంబడును. ఇది త్రిదోషమువలన జనించును.

విద్రధిలక్షణము

విద్రధిం సన్నిపాతేన యథోక్త మభినిర్దిశేత్,

తా. శూకదోషమువలన జనించి విద్రధిరోగనిదానమున జెప్పఁబడిన సన్నిపాత విద్రధిలక్షణతుల్యంబై యుండునది విద్రధి యనంబడును.

తిలకాలకలక్షణము

కృష్ణాని చిత్రాణ్యథవా శూకాని సవిషాణి తు. 138
పాతితాని పచంత్యాశు మేఢ్రం నిరవశేషతః,
కాలాని భూత్వా మాంసాని శీర్యంతే యస్యదేహినః. 139
సన్నిపాతసముత్థాంస్తు తాన్విద్యాత్తిలకాలకాన్,

తా. నల్లగ లేక చిత్రవిచిత్రమైన ఛాయగలవిగనుండు విషశూకముల లేపనము సేయుటవలన తత్క్షణమున మేఢ్రంబంతయు పండి అందలిసర్వమాంసము తిలలవలె నల్లనై రాలిన తిలకాలక మనంబడును. ఇది త్రిదోషమువలన జనించును.

అసాధ్యశూకదోషలక్షణము

తత్ర మాంసార్బుదం యచ్చ మాంసపాకశ్చ యస్స్మృతః. 140
విద్రధిశ్చ న సిధ్యంతి యేచ స్యుస్తిలకాలకాః,

తా. శూకదోషములలో మాంసార్బుదము, మాంసపాకము, విద్రధి, తిలకాలకము అనునవి అసాధ్యంబులు.

శూకదోషచికిత్స

హితం చ సర్పిషః పానం పథ్యంచాపి విరేచనమ్. 141
హితశ్శోణితమోక్షశ్చ శూకరోగేషు దేహినాం,

తా. శూకరోగమున ఘృతపానము, విరేచనము, రక్తమోక్షణము హితకరంబులు.

సార్షపచికిత్స

ఉల్లిఖ్య సార్షపి తిలపత్రేణాథ ప్రలేపయేత్. 142

తిందుక త్రిఫలా లోధ్రై ర్గోమూత్రపరిపేషితైః,

తా. సార్షపము శూకదోషమున నువ్వులయాకుతో *లేఖనక్రియం జేసి తుమికి త్రిఫలములు, లొద్దుగచెక్క అనువానిని గోమూత్రముతో నూరి లేపనము సేయ వలయును.

అష్ఠీలికాచికిత్స

అష్ఠీలాయాం హృతే రక్తే శ్లేష్మగ్రంథిక్రియాం చరేత్. 143

తా. అష్ఠీలికమను శూకరోగమున రక్తస్రావము జేయించి శ్లేష్మగ్రంథివలెనే చికిత్సింపవలయును.

గ్రథితచికిత్స

స్వేదయే ద్గ్రథితం యచ్చ నాడీ స్వేదేన బుద్ధిమాన్,
సుఖోష్ణై రుపనాహైశ్చ వ్రణోక్తై రుపనాహయేత్. 144

తా. గ్రథితమనుశూకదోషమున బుద్ధిమంతుఁడగు వైద్యుఁడు గొట్టముతో శాకమునిచ్చి చెమటను దీయుటయేగాక వ్రణమునకై జెప్పంబడియుండు కట్లను సుఖోష్ణముగ దీనియందును గట్టవలయును.

కుంభికాచికిత్స

కుంభికాయాం హరేద్రక్తం పక్వాయాం శోధితే వ్రణే,
తిందుక త్రిఫలా లోధ్రైర్లేపస్తైలం చ రోపణమ్. 145

తా. కుంభికమను శూకదోషమున రక్తమును దీయవలయును. అది పండినయెడల వ్రణశోధనక్రియం జేసి పిదప తుమికి, త్రిఫలములు, లొద్దుగుచెక్క అనువానిలేపనము, మఱియు నాద్రవ్యములతో సిద్ధముజేయఁబడిన తైలలేపనమును జేసిన వ్రణము మానును.

అలజికాచికిత్స

అలజ్యాం హృతరక్తాయాం పూర్వఏవ క్రియా క్రమః,

తా. అలజి యను శూకదోషమున పైఁజెప్పఁబడిన ప్రకారము రక్తమును దీసి కుంభికమువలెనే చికిత్సింపవలయును.

అవమంథచికిత్స

క్రియేయ మవమంథేపి రక్తం శోధ్యం యథోభయోః. 146

---

* లేఖనక్రియ యన రుద్దుట.

తా. అవమంథమను శూకరోగమున పూర్వోక్తకుంభిక అలజీవలెనే రక్తస్రావమును జేయింపవలయును.

పుష్కరీమూఢపిటికాచికిత్స

క్రమః పిత్తవిసర్పోక్తః పుష్కరీ మూఢయో ర్హితః,

తా. పుష్కరికము, మూఢపిటికము అను నీరెండు శూకదోషములయందును పిత్తవిసర్పమునకై జెప్పంబడిన చికిత్సం జేయవలయును.

ఉత్తమాశూకరోగచికిత్స

ఉత్తమాఖ్యాం తు పిటికాం సంస్వేద్య బహుశో ఘృతైః. 147
కల్కచూర్ణైః కషాయైశ్చ క్షౌద్రయుక్తై రుపాచరేత్,

తా. ఉత్తమాఖ్యమను శూకరోగమున విశేషముగ నొత్తడమునిచ్చి పిదప ఘృత కల్క చూర్ణకషాయములలో మద్యమునుజేర్చి దానితో నుపచరించవలయును.

శతపోనకచికిత్స

రసక్రియా విధాతవ్యా లిఖితే శతపోనకే. 148
పృథక్పర్ణ్యాదిభి స్సిద్ధం తైలం దేయ మనంతరం,

తా. శతపోనకమను శూకరోగమున తొలుత లేఖనక్రియంజేసి పిదప పారదక్రియను జేయుటయేగాక శాలిపర్ణి మొదలగువానియుక్తముగ సిద్ధము జేయఁబడిన తైలము నొసంగవలయును.

త్వక్పాక, స్పర్శహాని, మృదితములకు చికిత్స

త్వక్పాకే స్పర్శహానౌ చ సేచయే న్మృదితే పునః. 149
బలాతైలేన కోష్ణేన మధురై శ్చోపనాహయేత్,

తా. త్వక్పాకము, స్పర్శహాని, మృదితము అను శూకరోగములయందు మందోష్ణముగల బలాతైలమువలన సేచనక్రియంజేసి వానిపై మధురౌషధముల నునిచి కట్టుగట్టవలయును.

తిలకాలకచికిత్స

తిలకాలం సముల్లిఖ్య క్షురేణ లఘుపాణినా. 150
భిషజా ధాత్రికర్తవ్య స్సద్యోవ్రణవినిర్మితః,

తా. తిలకాలకమను శూకరోగమును మంగలకత్తితో లఘువుగ గీచి సద్యోవ్రణ చికిత్సం జేయవలయును. (ఇటులనే మాంసార్బుదము, మాంసపాకము, విద్రధి అను వానిని సగా చికిత్సింపందగును.)

ఉపదంశములయందు పథ్యము

ఛర్దిర్విరేకో ధ్వజమధ్యనాడీ వేధోజలూకా పరిపాతనం చ,
సేకః ప్రలేపో యవశాలయశ్చ ధన్వామిషం ముద్గరసో ఘృతాని.
కటిల్లకం శిగ్రుఫలం పటోలం శాలిం చ శాకం నవమూలకం చ,
తిక్తంకషాయం మధుకూపవారితైలం చ హాన్యా దుపదంశరోగమ్.

తా. వమనవిరేచనముల జేయించుట, లింగమధ్యమున నుండు సిరను వేధించుట, జలగల నంటించుట, సేచన లేపనములంజేయుట, యవధాన్యము, అరణ్యాసంబంధమైన మాంసము, పెసరకట్టు, నెయ్యి, కాకరకాయ, మునక్కాయ, పొట్లకాయ, వరియన్నము, * శాకము, లేతముల్లంగి, చేదు, వగరు, తీపిగలరసములు, బావినీళ్ళు, నూనె-ఇవి యుపదంశరోగమున పథ్యకరంబు లగుటచే ఉపదంశరోగమును హరింపజేయును.

ఉపదంశాదులయం దపథ్యము

దివానిద్రా మూత్రవేగం గుర్వన్నం మైథునం గుడం,
వ్యాయామ మమ్లం తక్రం చ వర్జయే దుపదంశవాన్. 153

తా. పగలునిద్రించుట, మూత్రవేగము నడ్డగించుట, జడాన్నమును సేవించుట, మైథునముసేయుట, బెల్లమును భుజించుట, వ్యాయామముసేయుట, పులుసు, మజ్జిగ అనువానిని సేవించుట-ఇవి యుపదంశరోగమునం దపథ్యకరంబు లగుటచే వానిని వర్జింపవలయును.

అండవృద్ధినిదానము

క్రుద్ధోనూర్ధ్వగతి ర్వాయు శ్శోథశూలకర శ్చరన్,
ముష్కౌ వంక్షణతః ప్రాప్య ఫలకోశాభివాహినీః. 154
ప్రపీడ్య ధమనీర్వృద్ధిం కరోతి ఫలకోశయోః,

తా. అన్నపానాది వైషమ్యమువలన అధోముఖముగ సంచరించువాతము దుష్టంబై వృషణములయందు వ్యాపించి వాపును, శూలను గలుగంజేయుచు గజ్జలమూలముగ వృషణకోశములయందు వ్యాపించెడి నాడుల దుష్టంబులుగ జేసి వృషణములయందలి విత్తులలో నొకటినైనను, లేక రెంటినైనను, వృద్ధిజేయుచున్నయది.

---

*శాక మన—బచ్చలిమొదలగు ఆకుకూరలు, అరటిమొదలగు వానిపువ్వులు, వెదురుగొమ్ము మొదలగునవి, ములక, లవంగము మొదలగువానిపట్టలు, గుమ్మడు మొదలగువానికాయలు, కంద మొదలగువానిగడ్డలు, పులిచింత మొదలగువానిచిగుళ్ళు, కందులు మొదలగువానిపప్పు, హస్తిశాకము మొదలగువానికాడలు అనునవి.

అండవృద్ధిభేదములు

దోషాస్రమేదో మూత్రాంత్రై స్సవృద్ధి స్సప్తధా గదః. 155
మూత్రాంత్రజావప్యనిలా ద్ధేతుభేదస్తు కేవలం,

తా. అండవృద్ధి వాతజము, పిత్తజము, శ్లేష్మజము, రక్తజము, మేదోజము, మూత్రజము, ఆంత్రజము, (అనఁగా నరములు దిగబడుట) అని యేడువిధంబులు. అందు మూత్రజము, ఆంత్రజము అన నీ రెండువృద్ధులు వాతమువలన జనించును. ఐనను కారణముమాత్రము వేరుగ నుండును.

వాతాద్యండవృద్ధిలక్షణము

వాతపూర్ణదృతిస్పర్శో రూక్షో వాతా దహేతురుక్. 156
పక్వోదుంబరసంకాశః పిత్తాద్దాహోష్మ పాకవాన్,
కఫాచ్ఛీతో గురుస్స్నిగ్ధః కండూమాన్ కఠినోఽల్పరుక్. 157
కృష్ణస్ఫోటావృతః పిత్తావృద్ధిలింగశ్చ రక్తజః,
కఫవన్మేదసోవృద్ధి ర్మృదుస్తాలఫలోపమః. 158

తా. వాయువువలన పూరింపఁబడినతిత్తిని దాఁకిన యెట్టిస్పర్శగలుగునో, అట్టి స్పర్శతో దుల్యంబై రూక్షు, నిష్కారణముగ నొప్పి గలదై యుండునది వాతజవృద్ధియని యు, మేడిపండుతో సమానంబై తాపము, ఉష్ణము, పాకము అనువానితోఁ గూడి యుండునది పిత్తజవృద్ధి యనియు, చల్లగ, జడముగ, నునుపుగ, దురదగ, కాఠిన్యముగ, అల్పవేదనగలదిగ నుండునది శ్లేష్మజవృద్ధియనియు, నల్లనికురుపులతో వ్యాప్తంబై పిత్త వృద్ధిలక్షణయుక్తంబై యుండునది రక్తజవృద్ధియనియు, కఫలక్షణయుక్తంబై మృదువుగ, పండిన తాళఫలమువలె నల్లనిఛాయగలదిగ, గుండ్రముగ నుండునది మేదోజవృద్ధి యనియు తెలియవలయును.

మూత్రవృద్ధిలక్షణము

మూత్రధారణశీలస్య మూత్రజస్సతు గచ్ఛతః,
అంభోభిః పూర్ణదృతివ త్క్షోభం యాతి సరుఙ్మృదుః. 159
మూత్రకృచ్ఛ్రమథస్యాచ్చ చలయస్ఫలకోశయోః,

తా. మూత్రము నడ్డగించెడి యభ్యాసముగలవానియొక్క అండము నడుచు చుండునపుడు రక్తముతో నిండింపఁబడిన తోలుతిత్తివలె క్షోభ, ఒకింతనొప్పి, చేతితో దాఁకిన మృదుత్వముగలదై మూత్రము సాధారణముగ వెడలక అండతిత్తులయందు పూరితంబై ఇటునటు చలించుచుండిన మూత్రవృద్ధి యని తెలియవలయును.

ఆంత్రవృద్ధిలక్షణము

వాతకోపిభిరాహారై శ్శీతతోయావగాహనైః. 160
ధారణేరణభారాధ్వ విషమాంగ ప్రవర్తనైః,
క్షోభణైః క్షుభితోఽన్యైశ్చ క్షుద్రాంత్రావయవం యదా. 161
పవనో విగుణీకృత్య స్వనివేశాదధో నయేత్,
కుర్యా ద్వంక్షణసంధిస్థో గ్రంథ్యాభం శ్వయథుం తదా. 162

తా. వాతమును బ్రకోపింపంజేసెడి యాహారముల సేవించుట, శీతోదకముల గ్రుంకుట, ఉపస్థిత మలమూత్రాదివేగము నడ్డగించుట, మలమూత్రాదులయొక్క అప్రాప్త వేగమును ప్రేరణసేయుట, కడుభారమును మోయుట, బహుదూరము నడచుట, వక్రముగ నడుచుట మొదలగుకార్యములసేయుట, ఇతరులచే జేయంబడు బలవద్విగ్రహాదుల వలన క్షోభంజెందుట-ఈకారణములవలన వాతము బ్రకోపించి సన్ననిప్రేగులయొక్క నొకభాగము నాశ్రయించి వానిసంకోచమునుగాని, లేక స్వస్థానముననుండి క్రిందికి దిగునపుడు గజ్జలసందులయందు గంటువలె వాపునుగాని గలుగంజేయుచున్నది.

ఉపేక్షిత అండవృద్ధిపరిణామము

ఉపేక్షమాణస్యచ ముష్కవృద్ధి మాధ్మానరుక్స్తంభవతీంసవాయుః,
ప్రపీడితోఽంతస్స్వనవాన్ప్రయాతి ప్రధ్మాపయన్నేతిపునశ్చముక్తః.

తా. వాపు, పోట్లు, ఈడుపుగల యండవృద్ధియందు చికిత్సంజేయక నుపేక్షించుటవలన అండముచుబిసికిన యందలివాతము కోకో యను శబ్దమును జేయుచుపైకేగును. దానినివిడిచిన మరల నా వాయువు దిగి యండమునందు వాపును గలుగంజేయును.

అసాధ్యాండవృద్ధిలక్షణము

క్షుద్రాంత్రావయవాన్లేషా న్ముష్కయో ర్వాతసంచయాత్,
ఆంత్రవృద్ధిరసాధ్యోఽయం వాతవృద్ధిసమాకృతిః. 164

తా. సన్ననినరములయొక్క సంబంధమువలన, అండమునందు వాతముజేరుటవలన, వాతవృద్ధిలక్షణయుక్తంబై జనించునట్టి ఆంత్రవృద్ధిఅసాధ్యము. (ఈయండవృద్ధినే కొందరు కురంటమనియు, ఆంత్రవృద్ధియనియు వచించెదరు. మఱియు గ్రంథాంతరములయందు అండవృద్ధినిదానంబున వర్ధ్మనిదానంబును చెప్పంబడియున్నయది. ఎట్లనిన ("శ్లో. అత్యభిష్యంది గుర్వాను సేవనా న్నిచయంగతః, కరోతి గ్రంథివచ్ఛోఫందోషో వంక్షణసంధిషు, జ్వరశూలాంగదాహార్తిం తం వర్ధ్మమితి నిర్దిశేత్." అనఁగా అత్యంత

స్రోతస్సావి, జడము, ఆముము గలయన్నముచు సేవించుటవలన వృద్ధిచెందినదోషము గజ్జలయొక్క సంధులయందు గంటువలె వాపును గలుగంజేయుచున్నయది. దాని వలన జ్వరము, పోట్లు, శరీరమున జిలజిల అనునవి గలుగును. ఈరోగమును వర్ధ్మమని వచించెదరు.)

దార్వ్యాదిచూర్ణము

చూర్ణం దార్వ్యాశ్చ హరిద్రాయా గవాంమూత్రేచ నిష్కకం,
పిబే చ్చిరోత్థితాం హంతి చాంత్రవృద్ధిం న సంశయః. 165

తా. మ్రానిపసపు, పసపు - వీనిని చూర్ణముజేసి నిష్కప్రమాణమును గోమూత్రములో గలిపి త్రాగిన చిరకాలముగనుండు ఆంత్రవృద్ధి హరించును.

వృద్ధినాశనరసము

రసగంధౌ సమౌ తాభ్యాం ద్విగుణం హేమమాక్షికం,
పథ్యారసేన త్రిదినం రుబుతైలేన వాసరమ్. 166
మర్దితం సిద్ధిమాయాతిం రసేంద్రో వృద్ధినాశనః,

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిచేసినగంధకము-ఇవి దినుసునకొక్కొకభాగము, శుద్ధిజేసిన స్వర్ణమాక్షికము ౨ భాగములు-ఇటుల వీనిని ఖల్వములో నునిచి కరక్కాయకషాయముతో 3 దినములు, ఆముదముతో నొకదినము మర్దించి సిద్ధముజేసి దానిని సేవించిన అండవృద్ధి నశించును.

అజాజ్యాదిలేపనము

అజాజీ హపుషా కుష్ఠం గోమయం బదరాన్వితమ్. 167
కాంజికేన తు సంపిష్టం కుర్యా ద్వర్ధ్మప్రలేపనం,

తా. జీలకఱ్ఱ, సోపు, చెంగల్వకోష్టు, ఆవుపేడ, రేగు-వీనిని కలితో నూరి లేపనముజేసిన అండవృద్ధి, ముష్కరోగము, ఆంత్రవృద్ధి హరించును.

లాక్షాదిలేపము

లాక్షా కరంజబీజంచ శుంఠీ దారు సగైరికమ్. 168
కుందరంచ సమం కృత్వా చూర్ణయే న్మతిమాన్ భిషక్,
కాంజికేన తు సంపేష్యా ముష్కశ్వాయథునాశనః. 169

తా. లక్క, కానుగవిత్తులు, శొంఠి, దేవదారు, కావిరాయి - ఇవి సమభాగములు-వీనికి సమము కుందురుగడ్డిచూర్ణము గలిపి కలితో మర్దించి కించిదుష్ణముజేసి లేపనముజేసిన అండవృద్ధి నశించును.

అసాధ్యాంత్రవృద్ధిలక్షణము

వృద్ధి స్సప్తవిధా జ్ఞేయా ఫలకోశవిదూషణాత్,
ఆంత్రజాధ్మాతవస్తిస్స్యాచ్ఛ్వాసశూలానసిధ్యతి. (మాధవనిదానే

తా. అపానవాతము ప్రకోపించిన సప్తవృద్ధుల గలుగంజేయును. అపానవాతమ అండములయందు వ్యాపించి దోషయుక్తంబుగజేసి వస్తియందు ప్రేగుల నుబ్బించినః లేక శ్వాస, శూల అనువానిని గలుగంజేసినను ఆంత్రవృద్ధిరోగము అసాధ్యము.

లశునాదిక మేరండతైలం వృద్ధివినాశనం,
స్రావయేన్మూత్రజాం వృద్ధి మాంత్రవృద్ధిం దహేద్భిషక్. 17
(మాధవనిదానే

తా. లశునాద్యేరండతైలము సర్వవృద్ధుల హరింపంజేయును. మూత్రవృద్ధియం శలాకతోడంబొడిచి నీరును స్రవింపంజేయవలయును. ఆంత్రవృద్ధియందు రక్షవేం వలయును.

పిత్తే రక్తం స్రావయేచ్చ జలూకాభి ర్విశేషతః, (శారీ

తా. పిత్తమువలనజనించిన ఆంత్రవృద్ధియందు జలగలచేత రక్తమును బైలుపు వలయును. (పాదములయందు శూలజనించి పాదములయొక్క వెనుకటిపార్శ్వము భుజమునందు వ్యాపించి యందుండి వృషణములం జొచ్చి ఆవృషణనరముల ఎఱ్ఱలవ జుట్టికొనునటులంజేసి వానినుబ్బించిన పాదవృద్ధి యనంబడును. శిరమునం దొకపార్శ్వ మున శూల జనించి భుజములమూలముగ వృషణములందు జొచ్చి ఒకబీజమును ప్రక వాటుగ నొరగదీసిన పార్శ్వవృద్ధి యనంబడును. ఒకవృషణం బుబ్బి శూలించిన ఒరణ మనంబడును.)

సప్తవృద్ధిచికిత్సలు

సప్తవృద్ధిషు కర్తవ్యం కరంజార్క పునర్నవైః. 17
పురందరలతాభిర్వా లేపనం శోభనాశనం,

తా. క్రానుగాకు, జిల్లేడాకు, గలిజేరాకు అనువానినిగాని, లేక పాపరవేరు గాని నూరి సప్తవృద్ధులయందు లేపనముజేసిన వాపు హరించును.

మూలై రేరండనిర్గుండీ నాసారేయశృతం జలమ్. 17
సైంధవైరండతైలాఢ్యం సప్తవృద్ధిషు పాయయేత్,

తా. చిట్టాముదపువేరు, వావిలివేరు, మేలుగోరింటవేరు - వీనిని సమభాగముల

దంచి కషాయము గాచి అందు సైంధవలవణము, ఆముదము కలపి త్రాగిన సప్తవృద్ధులు హరించును.

సరామఠం కుబేరాక్షీ కుళుత్థ లశునై ర్వృతమ్. 174
సలిలం ఘృతసంయుక్తం సప్తవృద్ధిషు పాయయేత్,
ఇంద్రవల్లీ ప్రసారిణ్యోః క్వాథస్సాన్య త్సప్తవృద్ధిజిత్. 175
మహిషాక్షస్య చూర్ణంతు శర్కరామధుసంయుతం,
పిబే ద్గుళూచీక్వాథేన సప్తవృద్ధ్యుపశాంతయే. (మతాంతరే)

తా. ఇంగువ, గచ్చపలుకులు, ఉలవలు, వెల్లుల్లి-వీనిలో నుదకముపోసి కషాయము గాచి అందు నెయ్యి గలిపి త్రాగినను, లేక పాపరవేరు గోంతెమగోరువేరు-వీనినికషాయముగాచి త్రాగినను, లేక తిప్పతీఁగెకషాయముతో శుద్ధిజేసిన మహిసాక్షి గుగ్గిలచూర్ణమును, పంచదారను, తేనెను గలిపి త్రాగినను సప్తవృద్ధులు హరించును.

మోరటమూలకషాయవిమిశ్రంహింగుమహౌషధసైంధవకృష్ణాః,
చూర్ణమిదం ప్రపిబేచ్ఛ దినాదౌ సప్తవృద్ధి మపహంతిచ సద్యః.
సువర్చకంసైంధవహింగుజీరకైః కరంజయుగ్మశ్రవణాహ్వభేషజైః,
కటుత్రికైశ్చూర్ణయుతంపయః పిబేత్తరోతిముష్కంకరిముష్కసన్నిభమ్.

తా. చాగవేరు కషాయములో ఇంగువ,శొంఠి, సైంధవలవణము, పిప్పళ్ళు అను వానిచూర్ణముగలిపి ప్రాతఃకాలమున త్రాగిన తత్క్షణమున సప్తవృద్ధులు హరించును. సౌవర్చలవణము, సైంధవలవణము, ఇంగువ, జీలకఱ్ఱ, క్రానుగచెక్క, సెమలిచెక్క, బోడతరము, శొంఠి, త్రికటుకములు-వీనిని సమభాగములుగ చూర్ణముజేసి పాలలో గలిపి త్రాగిన వృషణములు ఏనుగువృషణములవలె చిన్నవిగ నగును.

జటిలాముండిశిగ్రూచ చించాపత్రరసాఢకే,
తైలం ప్రస్థం పచే ల్లేపా త్సప్తవృద్ధిమపోహతి. 179

తా. ఆఢకప్రమాణము చింతాకురసముతో నొకప్రస్థము నూనె గలిపి తైలము శేషించునటుల గాచి అందు వస బోడతరము, మునగచెక్క అనువానిచూర్ణమును గలిపి దించికొని ఆరుమాసములు లేపనముసేయుచుండిన సప్తవృద్ధులు హరించును. (సప్తవృద్ధుల యందు బెండాకును, పుట్టమన్నును నూరి దానితో నాలుగుగడియలు నొత్తడము నిచ్చి కట్టుగట్టవలయును. ఇటుల నాలుగుమాసములు చేసిన కోడిగుడ్డముట్టువలె స్రవించెడి సప్త వృద్ధులు హరించును.)

గీ. వెలయ నీచేతరాసియు వేళ్ళరసము
మిరియమునుగూర్చి వేగమ మెసఁగ నొకటి
చెలఁగి దుశ్చేరుగంధంబు సేవతూడి
యాకు కబళాన బుడ్డలు నడఁగిపోవు.

కర్షైకం తిలతైలం తు పలైకం చార్ద్రికద్రవం,
యఃపిబే త్ప్రాతరుత్థాయ తస్యాంత్రవృద్ధిహృద్భవేత్. 18
(మాధవనిదానే

తా. కర్షప్రమాణము నూనెలో ఒకపలము అల్లపురసము గలిపి ప్రాతఃకాలము త్రాగిన ఆంత్రవృద్ధి హరించును.

గోమూత్ర మేరండతైలం ఛాగమాంసరసస్తథా,
త్రిఫలా క్వాథ తుల్యాంశం తైలశేషం విపాచయేత్. 18
తత్తైలంతు పిబే త్కర్ష మాంత్రవృద్ధిప్రశాంతయే,

తా. గోమూత్రము, మేకమాంసరసము, త్రిఫలములు-వీనిని సమభాగములు కషాయముగాచి దీనికి సమముగ నాముదము గలిపి చిక్కఁగ గాచి కర్షమెత్తును సేవించి ఆంత్రవృద్ధి హరించును.

ఆంత్రవృద్ధౌ మహావృద్ధౌ శస్యతేచ పునర్నవా. (శారీరే) 18

తా. ఆంత్రవృద్ధి, మహావృద్ధులయందు గలిజేరాకు నుడికించి ఆరునెలలు క… గట్టుట ప్రశస్తంబు. (లేక ఆంత్రవృద్ధియందు చక్రాకారముగ రక్ష వేయవలయును. మూ… వృద్ధియందు దానిం జించి కాల్చవలయును. ఆసనవృషణములమధ్యమున నడ్డముగ రక్ష… సిన బుడ్డ హరించును. మఱియు బీజముయొక్కనరము ఎట్టువలె జుట్టుకొని దిరుగుచుండి దానియందును రక్ష వేయవలయును.

ఆంత్రవృద్ధిహరం పానం మాయూరై స్తిత్తిరిద్రవైః,
వాతాంత్రే కౌక్కుటం పాచ్యం తద్రసం పానభోజనే. 18
యోజయే దాంత్రవృద్ధ్యార్తో శమమాప్నోతి నాన్యథా,
(మాధవనిదానే

తా. నెమలి, తిత్తిరిపక్షి అనువానిరసములం త్రాగిన ఆంత్రవృద్ధి హరించును మఱియు కోడిరసమును పానభోజనములయం దుపయోగించుకొనిన వాతాంత్రవృ… శమించును.

షణ్మాసం సేవయే న్నిత్యం సప్తవృద్ధిహారం పరమ్. 18

తా. పైఁజెప్పఁబడిన యౌషధముల నారుమాసములు ప్రత్యహము సేవించుచు కబళనులం గట్టుచుండిన సప్తవృద్ధులు హరించును.

ఆంత్రవృద్ధియందు పథ్యము

సంశోధనం వస్తికసృగ్విమోక్ష స్స్వేదః ప్రలేపోఽరుణశాలయశ్చ,
ఏరండతైలం సురభీజలంచ ధన్వామిషం శిగ్రుఫలం పటోలమ్. 185
పునర్నవాగోక్షురకాగ్నిమంథ తాంబూలపథ్యారసనారసోనం,
వాంతి స్తథాగ్ర్యంజనకంమధూని కౌంభంఘృతంత ప్తజలంచతక్రమ్.
అర్ధాకృతిర్వంక్షణయోశ్చదాహోవ్యత్యాసతోబాహుసిరావ్యధశ్చ,
యథామయంశస్త్రవిధిశ్చవర్గో దుర్వ్యర్త్మవృద్ధ్యామయినాంసుఖాయ.

తా. విరేచనముజేయించుట, వస్తికర్మంజేయుట, రక్తముదీయుట, చెమటనుదీయుట, లేపము, ఎఱ్ఱబియ్యము, ఆవుదము, గోమూత్రము, నిర్జలప్రదేశమునందలి జంతుమాంసము, మునగకాయ, పొట్లకాయ, గలిజేరు, పల్లేరు, కూరనెల్లి, తాంబూలము, కరక్కాయ, సన్నరాస్నము, వెల్లుల్లి అనువానిని సేవించుట, వమనముసేయించుట, ఎఱ్ఱ ఉల్లిగడ్డ, తేనె, కుండలోనినెయ్యి, ఉష్ణోదకము, మజ్జిగ అనువానిని సేవించుట-అండసంధులయం దర్ధచంద్రాకారముగ గొల్లువేయుట, కుడితట్టు వృద్ధిజెందియుండిన ఎడమచేతియొక్కసిరను వేధించుట,ఎడమతట్టయిన కుడిపార్శ్వము చేతియొక్కసిరను వేధించుట, శస్త్రముజేయుట-ఇవి వర్మ, అండవృద్ధి అనువానియందు హితకరంబులు.

ఆంత్రవృద్ధియం దపథ్యము

అనూపమాంసానిదధీనిమాషాః పిష్టాన్నదుష్టాన్నముపోదికాంచ,
గురూణిశుక్రోత్థితవేగరోధ స్సుర్వ్యర్త్మవృద్ధ్యామయినామమిత్రమ్.

తా. జలముగలప్రదేశమునందుండు జంతుమాంసము, పెరుగు, ఉద్దులు, పిష్టాన్నము, దుష్టమైన యన్నము, బచ్చలికూర, గురుకరపదార్థములు అనువానిని సేవించుట, శుక్రవేగము నడ్డగించుట-ఇవి వర్మ, అండవృద్ధి అనువానియందపహితకరంబులు.

వేగాహతిః పృష్ఠయానం వ్యాయామం మైథునం తథా,
అత్యాశనమథాధ్వాన ముపవాసం పరిత్యజేత్. (మతాంతరే)

తా. మలమూత్రవేగము నడ్డగించుట, గుఱ్ఱము మొదలగువాని నెక్కి సంచరించుట, శ్రమనుజెందుట, మైథునముసేయుట, మిక్కుటముగ భుజించుట, మార్గమునడుచుట, ఉపవాసముసేయుట-వీనిని అండవృద్ధిగలవారు వర్జింపవలయును.

చతుర్దశ ప్రకరణమ్.

పంచదశ ప్రకరణము.

శ్లో. సర్వజ్ఞం జగదాధారం శూలహస్తం నగేశ్వరం,
ముక్తిప్రదాయకం దేవం నీలకంఠ మహం భజే. 1

తా. సర్వజ్ఞుఁడు, జగత్తున కాధారభూతుఁడు, శూలహస్తుఁడు, కైలాసపర్వతమునకధిపతి, ముక్తిప్రదాత, స్వయంప్రకాశభూతుఁడు నగునీలకంఠుని నేను భజించెదను.

శ్రీనీలకంఠవంశాబ్ధిచంద్రమా బసవాహ్వయః,
వక్ష్యామి వృషరాజీయ మహం వైద్యశిఖామణిమ్. 2

తా. నీలకంఠవంశమనెడి క్షీరసముద్రమునకు చంద్రుఁడై బసవరాజని పేర్కొనంబడిన నేను వైద్యగ్రంథములలో కడుశ్రేష్ఠంబైన బసవరాజీయమను నీగ్రంథముయొక్క పంచదశ ప్రకరణమును వచించుచున్నాఁడను.

వంధ్యానిదానము

అష్టదోషా స్త్రియః పుంసాం నవమీ శుక్లహీనతా,
రక్తపిత్తమరుచ్ఛ్లేష్మ సన్నిపాతాభిచారకృత్. 3
దేవగ్రహకృతాదోషా రేతోహీన స్తతఃపుమాన్, (నిత్యనాథీయే)

తా. స్త్రీపురుషులకు రక్తదోషము, పైత్యదోషము, వాతదోషము, శ్లేష్మదోషము, సన్నిపాతదోషము, అభిచారదోషము, దేవద్రోహదోషము, గ్రహకోపదోషము అను నీయెనిమిదిదోషంబులు సహజంబుగ జనించును. ఐనను పురుషులకు మాత్రము తొమ్మిదవదియగు శుక్లహీనతదోషం బొకటి యధికంబుగ జనించును.

వంధ్యావిభాగము

మృతవంధ్యా జన్మవంధ్యా కాకవంధ్యాతు మోచికా. 4
గర్భస్రావీతి గీయంతే దోషై రేతైర్యుతః స్త్రియః,

తా. మృతవంధ్య, జన్మవంధ్య, కాకవంధ్య, కదళీవంధ్య అన వంధ్యలు నాలుగువిధంబులు. (అందు సంతానముగలిగి మృతిజెందిన మృత్యవంధ్యయనియు, సంతానమే గలుగకుండిన జన్మవంధ్యయనియు, రెండుసంతానములంబడసి గొడ్రాలైనస్త్రీ కాకవంధ్యయనియు, ఒకసంతానముం బడసి గొడ్రాలైనస్త్రీ కదళీవంధ్యయనియు జెప్పంబడును) మఱియు పూర్వోక్తదోషములవలన స్త్రీకి గర్భస్రావమును గలుగును.

ఏతద్దోషాంశ్చ విజ్ఞాయ తతఃకర్మ సమాచరేత్ 5

తా. పైవాతాదిదోషముల నెఱింగి చికిత్స చేయవలయును.

వాతదుష్టార్తవలక్షణము

అతిస్వచ్ఛతరం రక్తం తన్వాదంభోజసన్నిభమ్,
కటిశూలం భవేద్యస్యా యోనిశూలంచ సజ్వరమ్. 6
మారుతస్య వికారోఽయ మౌషధం తత్ర కథ్యతే,

తా. ఋతుకాలమున వెడలెడు రక్తము నిర్మలమై ఎఱ్ఱతామరపువ్వువంటి వర్ణము గలదైయుండుట, రొంటిశూల, యోనిశూల, జ్వరము గలుగుట-ఈలక్షణములతో గూడి యుండునది వాతజదోషమని తెలియవలయును. దానికి నౌషధమును వచించెదను.

వాతార్తవమునకు త్రివృదాదియోగము

త్రివృదేరండచూతానాం మూలం క్షీరేణ పాయయేత్. 7
పంచాహం సప్తరాత్రంవా యావత్స్రవతి శోణితమ్,

తా. శుద్ధిజేసిన తెగడ, ఆముదపువేరు, మామిడివేరు - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి ప్రత్యహము ౪ మాడలయెత్తును ఆవుపాలలో గలిపి ౫ దినములుగాని, లేక ౭ దినములుగాని, లేక, స్రవించెడురక్తము నిలుచువఱకుగాని సేవించుచుండిన యోని శుద్ధం బగును.

వాతదుష్టార్తవచికిత్స

వాతాద్యోనౌ విశుద్ధాయాం లక్ష్మణా క్షీరసంయుతా. ౮
నస్యపానేచ దాతవ్యా తేన సా లభతే సుతమ్,
పురుషం దక్షిణే ఘ్రాణే వామే కన్యాం మనోహరాం. 9
యస్య వాతాహతం పుష్పం ఫలం తస్యా న విద్యతే,

తా. పైయౌషధసేవనవలన యోనిగతవాతదోషము శుద్ధంబైనపిదప లక్ష్మణ పంజిసమూలమును చూర్ణముజేసి నస్యమును ౪ మాడలయెత్తును ఆవుపాలలో గలిపి పానమును జేయించవలయును. కుడిముక్కునందు నస్యముజేయించిన పురుషశిశువును, ఎడమముక్కునందు నస్యముజేయించిన సౌందర్యవతియైన స్త్రీశిశువును గనును. వాతదోషమువలన పుష్పము హతమైనస్త్రీకి సంతానము గలుగ నేరదు.

శ్లేష్మదోషలక్షణము

ఏవంశ్లేష్మణి వాతేన తస్య రూపం నిగద్యతే. 10
పిచ్ఛిలం బహుళం రక్తం నాభిశూలం తు దారుణమ్,

తా. పైఁజెప్పఁబడిన వాతదోషలక్షణంబులే శ్లేష్మదోషమునందును కలిగిఁ డును. ఐనను శ్లేష్మదోషమున ఋతుకాలరక్తము బంకగ, అధికముగ, బొడ్డులో ద మైన శూలయుక్తముగ స్రవించుచుండును.

శ్లేష్మదోషమునకు అర్కమూలాదియోగము

అర్కమూలం ప్రియంగుశ్చ కుంకుమం నాగకేసరమ్.
బలాచాతిబలా ఛాగీ క్షీరం పీత్వా దినత్రయం,
విశుద్ధాయాం తథా యోనౌ దద్యాన్మూత్రే మహౌషధమ్.

తా. జిల్లేడువేరుపట్ట, ప్రేంకణపుపువ్వు, కుంకుమపువ్వు, నాగకేసరవ ముత్తవపులగము, పెద్దముత్తవపులగము - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి మేక లో గలిపి 3 దినములు త్రాగిన యోని శుద్ధంబగును. పిదప శొంఠిని గోమూత్రమ నూరి సేవింపవలయును.

లక్ష్మణాం గోపయోయుక్తాం నస్యే పానే ప్రదాపయేత్,
తేన స్త్రీ లభతే పుత్రం లక్షణాఢ్యం సుపండితమ్.

తా. లక్ష్మణపంజి సమూలమును చూర్ణముజేసి నాలుగుమాడలయెత్తును ఆ లలో గలిపి త్రాగుటయేగాక ఈచూర్ణమునే ఆవుపాలతో నస్యముజేసిన గొడ్రా లక్షణవంతుఁడు, సుపండితుఁడగు కొమరునిం గనును.

పిత్తదోషలక్షణము

పక్వజంబూఫలాకారం కృష్ణం స్రవతి శోణితం,
కటిశూలేన సంతాపో హ్యేతత్పిత్తస్య లక్షణమ్.

తా. ఋతుకాలంబున రక్తము నేరేడువలె నల్లగ స్రవించుట, నడుము నొచ్చు శరీరము మండుట - ఈలక్షణములుగలది పైత్యరక్తదోష మని తెలియవలయును.

పిత్తదోషమునకు ఉత్పలాదియోగము

ఉత్పలం తగరం కుష్ఠం యష్టిమధుక చందనం,
అజాక్షీరేణ సంపేష్య దాపయే త్పంచవాసరమ్.

తా. నల్లకలువగడ్డ, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, యష్టిమధుకము, శ్రీ ధము - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి మేకపాలలోగలిపి ౫ దినములుగాని, రక్తస్రావము నిలుచువఱకుగాని, త్రాగుటయేగాక నస్యముగా చేసిన పైత్యరక్తదోష హరించును.

సన్నిపాతదోషలక్షణము

సన్నిపాతహతే పుష్పే కృష్ణ ముష్ణంచ శోణితం,
కుక్షౌ నాభ్యుదరే శూలం నిద్రాతీవ్రాంగభంగతా. 16

తా. పుష్పనుచెడి రక్తమునలుపుగ, ఉష్ణముగ స్రవించుట, కుక్షి, నాభి, ఉదరము అనువానియందు శూల గలుగుట, నిదుర గలుగుట, శరీరము మిక్కుటముగ నొచ్చుట - ఈలక్షణములుగలది సన్నిపాతరక్తదోష మని తెలియవలయును. (ఇది యసాధ్యము.)

సన్నిపాతదోషమునకు ఉత్పలాదియోగము

ఉత్పలం తగరం కుష్ఠం యష్టిచూతం చ రాక్షసీం,
చందనం ఛాగదుగ్ధేన దాపయే త్పంచవాసరమ్. 17

తా. నల్లకలువగడ్డలు, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, యష్టిమధుకము, మామిడిపేరు, బలురక్కసిగడ్డ, శ్రీగంధము - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి నాలుగు మాడలయెత్తును మేకపాలలోగలిపి ౫ దినములు త్రాగిన యోని శుద్ధంబగును. (పిదప తెల్లజిల్లేడువేరు, తెల్లగంటెనవేరు, గొల్లజిడ్డువేరు, గోడ్డుకాకరదుంపలు - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి ఆవుపాలలోగలిపి త్రాగుటయేగాక నస్యము సగా జేయవలయును. ఋతుకాలంబున స్త్రీసంగమంబొనర్చిన రోగములుహరించి సంతానముగలుగును. మఱియు పైజెప్పఁబడిన వంధ్యారోగములయందు ఉత్తరాభిముఖుఁడై చంద్రగసికెను ద్రవ్వ 'ఓం సర్వార్థసాధిన్యైస్వాహా'' అనుమంత్రమును జపించుచు చంద్రవేరును పెరికి దానిని ''ఓం కుమారజనన్యైస్వాహా'' అనుమంత్రముతోనభిమంత్రించి త్రాగింపవలయునని గ్రంథాంతరమున జెప్పంబడియున్నయది. వంధ్యారోగములయం దౌషధము నొసంగునపుడు ''ఓం కుమారజనన్యైస్వాహా'' అనుమంత్రమును నభిమంత్రింపవలయును.

స్త్రీపురుషనపుంసకోత్పత్తికారణము

రక్తాధిక్యే భవేత్ స్త్రీ చ శుక్లాధిక్యే భవే త్పుమాన్,
తత్సమత్వేతు షండశ్చ ప్రంసో రేతః క్షయేబలా. 18
గర్భం గృహ్ణాతి నో వస్త్రా శుక్లవృద్ధౌ మపహౌషధమ్,

తా. స్త్రీకి రక్తాధిక్యమువలన ఆఁడుశిశువును, శుక్లాధిక్యమువలన మొగశిశువును, శుక్లశోణిత సమత్వంబున నపుంసకుండును జనించును. శుక్లహీనతగల పురుషునివలన స్త్రీకి గర్భము నిలువకుండును. కావున శుక్లహీనతగలపురుషునికి వీర్యవృద్ధికరౌషధముల నొసంగందగును.

శుక్రవృద్ధికి ధాత్రీఫలాదియోగము

ధాత్రీఫలోద్భవం చూర్ణం రసేచేక్షోస్స్వభావితమ్. 19
శర్కరా మధుసంయుక్తం గోక్షీరం వై పిబేన్నరః,
శుక్లం ప్రవర్ధతే తేన పుంసాం ప్రక్షీణతేజసామ్. 20

తా. ఉసిరికపప్పును చూర్ణముజేసి చెఱుకురసముతో ౨౧ మార్లు భావనచేసి నీడ నెండించి దానికి సమముగ పంచదార, తేనె గలిపి సేవించి వెంబడిగ ఆవుపాలను త్రాగవలయును. ఇటులె ౨ మండలములుజేసిన రేతోదోషము హరించుటయేగాక శుక్ర వృద్ధిగలిగి సంతానమును గలుగును.

పిబేత్కల్యాణఘృతకం వంధ్యాచ లభతే సుతం, (నిత్యనాథీయే)

తా. గొడ్రాలు కల్యాణఘృతమును సేవించిన సంతానము గలుగును.

కల్యాణఘృతము

విశాలా త్రిఫలా కాంత దేవదార్వేలవాలుకమ్ 21
స్థిరానంతా హరిద్రే ద్వే శారిబేద్వే ప్రియంగుకా,
నీలోత్పలైలా మంజిష్ఠా దంతి దాడిమ కేసరమ్. 22
విడంగం పృశ్నిపర్ణీచ కుష్ఠం చందనపత్రకం,
తాలీసపత్రం బృహతీ మాలత్యాః కుసుమం సమమ్. 23
అష్టావింశతిభిః కల్కై సితా మక్షిసమన్వితం,
చతుర్గుణం జలం దత్వా ఘృతం ప్రస్థం విపాచయేత్. 24
అపస్మారే జ్వరే కాసే శోషే మందానలే క్షయే,
వాతరక్తే ప్రతిశ్యాయే తృతీయక చతుర్థకే. 25
మూత్రకృచ్ఛ్రేషు సర్వేషు విసర్పే దాహకేషు చ,
కండూపాండ్వామయోన్మాద విష మేహజ్వరేషుచ. 26
భూతావేశేపి చింతాయాం తద్గదే కామచేతసాం'
శస్త్రం స్త్రీణాంచ వంధ్యానాం ధన్య మాయుర్బలప్రదమ్. 27
అలక్ష్మీ పాపరక్షోఘ్నం సర్వగ్రహనివారణం,
కల్యాణఘృత మేతద్ధి శ్రేష్ఠం త్రిభువనేపిచ. 28

తా. పెద్దపాపర, త్రిఫలములు, మామిడివిత్తులు, దేవదారు, కూతురుబుడమ, ముయ్యాకుపొన్న, దురదగొండి, పసపు, మ్రానిపసపు; సుగంధిపాల, నల్లసుగంధిపాల, పేంకణము, నల్లకలువగడ్డలు, ఏలకులు, మంజిష్ఠి, దంతివేరు, దాడిమచిగుళ్ళు, వాయు

విడంగములు, కోలషాన్న, చెంగల్వకోష్టు, శ్రీగంధము, లవంగపత్రిక, తాళిశపత్రి, పెద్దములక, చిన్నములక, జాజిపువ్వులు-అను నీ ౨౮ ద్రవ్యములను సమభాగములుగనూరి కల్కముజేసి నాలుగింతలునీళ్ళు, ఘృతము ౧ ప్రస్థము గలిపి ఘృతావశేషముగ గాచి పంచదార, తేనె గలిపి సేవించిన అపస్మారము, జ్వరము, కాసము, శోష, అగ్నిమాంద్యము, క్షయము, వాతరక్తము, పీనస, త్ర్యాహిక, చాతుర్థికజ్వరములు, సర్వమూత్రకృఛ్రములు, విసర్పి, తాపము, దురద, పాండురోగము, ఉన్మాదము, ౨౦ మేహములు, జ్వరములు, భూతావేశము, చింత, స్వరభంగము, కామమువలన గలిగినరోగము - వీనిని హరింపంజేయును. దీనిసేవనవలన ఆయుర్వృద్ధి, బలము గలుగుటయేగాక అభాగ్యము, పాపము, బ్రహ్మరక్షస్సు, సర్వగ్రహములు సగా దొలంగును. మఱియు వంధ్యాస్త్రీ గర్భమును ధరించును. ఈకల్యాణఘృతము త్రిలోకములయందు కడుశ్రేష్ఠంబు. (ఈ కల్యాణఘృతసేవనవలన గర్భిణిస్త్రీయొక్క సంతానము జీవించును. వెణుతురువేళ్ళరసములో నూనెగలిపి తైలపక్వముగ గాచి దానిని సేవించినను, లేక వెణుతురువేళ్ళరసములో ఆవునెయ్యి గలిపి ఘృతపక్వముగ గాచి ఏడవమాసమున సేవించినను, ఘృతవంధ్యాత్వము హరించును. వెణుతురువేళ్ళచెక్క, కానుగవేళ్ళు, పెద్దమానిచక్క, చేతలాసి అనువానిరసములో నూనెగలిపి కాచి సేవించిన మృతవంధ్యాస్త్రీసంతానము జీవించును.)

కాకవంధ్యకు విష్ణుక్రాంతయోగము

పూర్వం పుత్రవతీ యా సాక్వచిద్వంధ్యా భవేద్యది,
కాకవంధ్యాతు సా జ్ఞేయా చికిత్సా తస్య కథ్యతే. 29
విష్ణుక్రాంతాం సమూలాంతు పిష్ట్వా క్షీరైశ్చ మాహిషైః,
మహిషీ నవనీతేన ఋతుకాలేతు భక్షయేత్, 30
ఏవం సప్తదినం కుర్యాద్వత్సయుక్తాచ పూర్వవత్,
గర్భంచ లభతే నారీ కాకవంధ్యా శుభప్రదమ్. 31

తా. తొలుత బుత్రవతియై కొంతకాలమునకు బిదప గొడ్రాలైన స్త్రీ కాకవంధ్య యనంబడును. దానికి చికిత్స వచించెదను. విష్ణుక్రాంతసమూలమును నీడ నెండించి చూర్ణముజేసి బఱ్ఱెపాలతో భావనజేసి బఱ్ఱెవెన్నతో ౭ దినములు ఋతుకాలమునందు కాకవంధ్య సేవించిన శుభప్రదమగు సంతానము గల్గును. మఱియు పలుమారులు గర్భమును ధరించుచుండును.

వంధ్యలకు మహాద్రాక్షాదిచూర్ణము

ద్రాక్షా దాడిమ ఖర్జూర చాతుర్జాత కటుత్రయం,
తవక్షీరీ నారికేళం చందనం మకధుం శివమ్. 32
ప్రియాలు మజ్జా హ్రీబేర ముశీరం జాతిపత్రకం,
విదారీ గోక్షురం మోచా కపికచ్ఛుభవం తథా. 33
జాతీఫలంచ తక్కోలం రుక్మాషాస్తిలవంశజం,
యవమజ్జా లోధ్రపుష్పం ముస్తా నాగబలా శణా 34
ద్విజీరకే హ్యజామోదం మిశ్రా తాళీసపత్రకం,
సైంధవం ధాన్యకం భార్జ్గి శృంగీ భృంగీ పునర్నవా. 35
అరుష్కరామ్రబీజంచ సమ్యఙ్మారితమభ్రకం,
ఏతత్సర్వం సమం కృత్వా ద్విగుణాం శర్కరాం క్షిపేత్. 36
అస్యచూర్ణస్య కర్షాంశం ఘృతక్షీరయుతం పిబేత్,
దినపూర్వే తథా పశ్చాద్ధృతుకాలే విశేషతః. 37
క్షయంచ రక్తపిత్తంచ పాదదాహ మసృగ్ధరం,
వినిహంతి ప్రమేహంచ సోమరోగంచ శర్కరామ్. 38
మూత్రాఘాతం మూత్రకృచ్ఛ్రం వాతకుండలికాం తథా,
వాంత్యరోచక మత్యుగ్రం శ్వాస కాస జ్వర భ్రమమ్. 39
పీనసంచ ప్రతిశ్యాయం ప్లీహానం చోదరామయం,
ఆమ్లపిత్తాంగదాహంచ ధాతునాశం జరామయమ్. 40
సర్వం దుర్నామరోగంచ తథా పాండుక కామిలం,
హృద్రోగంచ శిరశ్శూల మానాహ మతిదారుణమ్. 41
కండూతిం శీతపిత్తంచ విబంధా న్ద్వివిధానపి,
సంసేవ్యం భేషజంచైవ వృద్ధోపి జనయేత్సుతమ్. 42
పుత్రం సర్వగుణోపేతం శతాయుష మనామయం,
మృతగర్భాచ యా నారీ యాచ గర్భావసారిణీ. 43
సాపి సూతే సుతం తద్వ న్నారాయణపరాయణం,
వంధ్యాపి లభతే పుత్రం వృద్ధోపి తరుణాయతే. 44
తురంగమివ సంధృష్టో మాతంగబలవిక్రమః,
సదా భేషజ్య సేవీ యో భవేన్మారుతివిక్రమః. 45

మహాద్రాక్షాదిచూర్ణోఽయం సర్వరోగనికృంతనః, (ఆయుర్వేదే)

తా. ద్రాక్షపండు,- దాడింబపండు, ఖర్జూరపండు, చాతుర్జాతకములు; త్రికటుకములు, అడవిబత్తాయిపాలు, కొబ్బరి, శ్రీగంధము, యష్టిమధుకము, ఉసిరికపప్పు సారపప్పు, కురువేరు, వట్టివేళ్లు, జాపత్రి, నేలగుమ్ముడుగడ్డ, పల్లేరు, అరటిగడ్డ, దూలగొండివిత్తులు, జాజికాయ, తక్కోలపుట్లు, చెంగల్వకోష్టు, మినుములు, నువ్వులు, వెదురుబియ్యము, యవలబియ్యము, లొద్దుగపువ్వు, తుంగముస్తెలు, జీబిలికవేళ్ళు, జనపవిత్తులు, నల్లజీలకఱ్ఱ, జీలకఱ్ఱ, అజామోదము, మెంతులు, తాళిశపత్రి, సైంధవలవణము, కొతిమెర్లు, గంటుభారంగి, కర్కాటకశృంగి, గుంటగలగర, గలిజేరువేళ్ళు, జీడిపలుకులు, మామిడిపలుకులు, తళుకులేకుండు అభ్రకసిందూరము - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికి రెండింతలు పంచదార గలిపి కర్షమెత్తును ఆవునేతితోగాని, ఆవుపాలతోగాని, ఋతుకాలము మొదలుకొని నాలుగు మాసములు ప్రాతస్సాయంకాలమున సేవించి క్షయము, రక్తపిత్తము, పాదదాహము, అసృగ్దరము, ప్రమేహము, సోమరోగము, మూత్రశర్కర, మూత్రాఘాతము, మూత్రకృఛ్రము, వాతకుండలి, అత్యుగ్రమైనశాంతి, అరుచి, శ్వాసకాసలు, జ్వరము, భ్రమ, పీనస, పడిశము, ప్లీహము, ఉదరరోగము, ఆమ్లపిత్తము, అంగదాహము, రసాదిధాతునాశనము, ముదిమి, సర్వార్శస్సులు, పాండువు, కామిల, ఱొమ్మునొప్పి, తలనొప్పి, కడుదారుణమైన కడుపుబ్బరము, దురద, శీతపిత్తము, మలమూత్రబద్ధము - వీనిని హరింపంజేయును. దీనిసేవనవలన వృద్ధుండున్ సహా పుత్రోత్పత్తిని గలుగంజేయందగిన వీర్యవృద్ధిగలవాండగును. మఱియు మృతగర్భముగలస్త్రీ, గర్భస్రావముగలస్త్రీ సర్వగుణయుక్తుండై రోగవిహీనుండై నారాయణభక్తిగలవాండై నూరువత్సరంబులు జీవింపందగినపుత్రునింగనును. మఱియు దీనిసేవనవలన గొడ్రాలుసగా పుత్రునింగనును. మఱియు వృద్ధులుసగా యౌవనముగలవారై గుఱ్ఱముతో సమానమైనగర్వము, ఏనుగుతో సమానమైనబలము, పరాక్రమము గలవారలయ్యెదరు. దీనిని సదా సేవించుచుండువాండు హనుమంతునితో సమానమైన బలముగలవాండగును. ఈద్రాక్షాదిచూర్ణము సర్వరోగముల హరింపంజేయును.

వంధ్యా కర్కోటకీ మూల చూర్ణం గోపయసా తథా. 46
ఋతుస్నాతా ప్రియం పీతా గర్భపాతం నివారయేత్,

తా. నాలుగుమాడలయెత్తు గొడ్డుకాకరచూర్ణమును ఆవుపాలలో గలిపి ఋతుకాలమునందు సేవించిన గర్భపాతము హరించును.

వంధ్యలకు మంజిష్ఠాదిఘృతము

మంజిష్ఠామధుకోత్పలం ద్విబృహతీకాంత్యశ్వగంధామృతా
తిక్తాగ్రాహిక హింగు గ్రంథితగరం రుక్కాంచనీ పద్మకమ్,
సిద్ధం భాస్కరకాక్షులోచనవృషా శుక్లామృతే పాచతాః
శార్ఙ్గిష్టా స్వరసేషు గర్భజననం వంధ్యా ప్రసూతే సుతం,

తా. మంజిష్ఠ, యష్టిమధుకము, నల్లకలువ, చిన్నములక, పెద్దములక, రేణుకలు, పెన్నేరుగడ్డ, తిప్పతీఁగె, చేతిపొట్లు, వెలగ, ఇంగువ, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, పసపు, తామరతూండ్లు, జిల్లేడు, గచ్చపలుకులు, నారికేళము, అడ్డసరము, నేలగుమ్ముడు, కాకిదొండ - వీనిలో సమభాగములుగ రసముదీసి నేతిలోవైచి ఘృతపక్వముగ కాచి సేవించిన వంధ్యత్వము, మృతవంధ్యత్వము హరించి పుత్రునిం గనును.

తిలాదియోగము

తిలాశ్చ శర్కరాః పద్మకందేన మధునాన్వితాః,
భక్షితా ధారయత్యేవ పతంతం గర్భ మంగనా. (నిత్యనాథీయే)

తా. ఎళ్లుపువ్వులు, పంచదార, తామరగడ్డలు - వీనిని సమభాగములుగ చూర్ణము జేసి జుంటితేనెలో గలిపి సేవించిన గర్భస్రావముగల స్త్రీ గర్భము ధరించును.

గర్భపాతమునకు లజ్జాలుయోగము

లజ్జాలు ధాతకీపుష్ప ముత్పలం మధు లోధ్రకం,
ఋతుస్నాతస్త్రియా పీతం గర్భపాతం నివారయేత్. 49

తా. ముడుఁగుదామర, ఆరెపువ్వు, నల్లకలువగడ్డలు, యష్టిమధుకము, లొద్దుగ చెక్క - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి ఆవుపాలలోగలిపి ఋతుస్నానముజేసిన నాలవదినమున సేవించిన గర్భస్రావము గలుగకుండును.

సమభాగసితాయుక్తం శాలితండులచూర్ణకం,
ఉదుంబరశిఫా క్వాథం పీతం గర్భ స్సరక్షితః. (మతాంతరే) 50

తా. పంచదార, రాజనబియ్యపుపిండి - వీనిని సమభాగములుగ గూర్చి మేడిచెట్టు యొక్క యూడలకషాయముతో సేవించిన గర్భస్రావముగల స్త్రీకి గర్భము స్థిరముగ నిలుచును. (యష్టిమధుకము, తామరగడ్డలు, పంచదార - వీనిని సమభాగములుగ గూర్చి మర్దించి ఉదకములో గలిపి త్రాగిన గర్భస్రావము గలుగకుండుటయేగాక మంటలు శమించి చల్లగ నుండును.)

—● ఉత్పలాదియోగము ●—

ఉత్పలోత్పల శాలూర శ్యామా లోధ్రక చందనం,
తండులోదకపీతం చ గర్భస్రావం నివారయేత్. 51

తా. నల్లకలువగడ్డలు, కలువగడ్డలు, సుగంధిపాల, లొద్దుగచెక్క, శ్రీగంధము-వీనిని సమభాగములుగ చూర్ణముజేసి బియ్యపుకడుగులో గలిపి సేవించిన గర్భస్రావము గలుగక గర్భము స్థిరముగ నిలుచును.

—● ఆమ్రమూలయోగము ●—

ఆమ్రికామూల మాహృత్య పిష్ట్వా క్షీరేణ పాయయేత్,
నారీణాం నష్టపుష్పాణాం తథా రక్తం ప్రవర్తయేత్. (మతాంతరే)

తా. మామిడివేరుచెక్కను ఆవుపాలతో నూరి త్రాగిన రజోనష్టముల స్త్రీలకు రజస్సు వెలువెడలును.

—● గర్భస్థక్రిమినాశకరయోగము ●—

పత్రం నిధాయజఠరే పరిబంధనేనపాతాళమూలజనితం నిశిసప్తవారం,
శూలానిసూక్ష్మబహుళక్రిమయఃపతంతిస్త్రీణామపత్యకరబీజహరశ్చకీటః.
(మాధవకల్పే)

తా. దూసరితీఁగెయాకులను కడుపుపై నునిచి రాత్రులయం దేడుదినములు గట్టిన యోనిశూల హరించుటయేగాక కడుపులో మిక్కుటముగ గర్భనాశనకరముగ నుండు సూక్ష్మమైన యనేకపురుగులు, పుత్రోత్పత్తికి కారణభూతమైనబీజమును పానముజేసెడి పురుగులు ఊడిపడును. (పల్లేరువేరు, మఱ్ఱిచెక్క, రావిచెక్క, మేడిచెక్క, యష్టిమధుకము-వీనిని సమభాగములుగ చూర్ణముజేసి అందు శర్కర, పాలు గలిపి త్రాగిన స్త్రీల ఋతుశూల, రక్తశూల హరించి గర్భము నిలుచును.)

—● అభయాదియోగము ●—

అభయా దీప్యకం హింగు కృష్ణజీరక సైంధవం,
యవశూరార్కమూలాని వర్షాభూ వ్యోషమష్టకమ్. 54
లశునం చ సమాంశేన ఛాగక్షీరేణ పేషయేత్,
తత్క్షీరం పాయయే ద్వంధ్యా మృతుకాలేచ సేవయేత్. 55
రక్తశూలం యోనిశూలం పిత్తశూలం తథైవ చ,
మక్కల్లశూలకంచైవ సర్వశూలహరం పరమ్. (సిద్ధవిద్యాభూః) 56

తా. కరక్కాయలు, ఓమము, ఇంగువ, నల్లజీలకఱ్ఱ, సైంధవలవణము, యవక్షారము, జిల్లేడువేరుచెక్క, గలిజేరువేరు, త్రికటుకములు, గచ్చపలుకులు, వెల్లుల్లిపాయలు- వీనిని సమభాగములుగ దంచి చూర్ణముజేసి మేకపాలతో నేడుమార్లు మర్దించి భావన జేసి నీడ నెండించి నాలుగుమాడలయెత్తును మేకపాలతో ఋతుకాలము మొదలు నాలుగుమాసములు గొడ్రాలు సేవించిన యోనిశూల, పిత్తశూల, మక్కల్లశూల మొదలగు సర్వశూలలు హరించును.

శంఖద్రావ మితిఖ్యాత మృతుకాలే తు సేవయేత్,
రక్తశూలం యోనిశూలం సర్వశూలం నిబర్హయేత్. 57

తా. ప్రసిద్ధమైన శంఖద్రావకము ఋతుకాలము మొదలుకొని సేవింపుచుండిన రక్తశూల, యోనిశూల, సర్వశూలలు హరించును. (మఱియు సర్వశూలలు హరించుటకై గుదికాలులోపల చీలమండకు మూడువ్రేళ్ళప్రదేశమున రక్ష (గొల్లు) వేయవలయును. మఱియు వంధ్యారోగనిదానమున పురుషునికి జనించు రేతోహీనదోషము హరించి వీర్యవృద్ధిగలుగుటకై జెప్పంబడిన చికిత్సలనే గర్భస్రావముగల స్త్రీలకును జేయందగును.)

గీ. మెట్టదాసరి తాఁబేటిమీఁద దీప
ముంచఁ దలవెళ్ళ నదియును ద్రుంచి మసియుఁ
జేసివెన్నయుఁ జేరిచి పూసెనేని
కాంతలకు యోనిదుర్మాంసగణము లడఁగు.

శ్లో. అకస్మాత్ప్రథమే మాసే గర్భే భవతి వేదనా,
గోక్షీరే పేషయే త్తుల్యం పద్మకోశీర చందనమ్. 58
పలమాత్రం పిబేన్నారీ త్వాద్యగర్భస్థిరో భవేత్, (సిద్ధరసార్ణవే)

తా. అకస్మాత్తుగ ప్రథమమాసమున గర్భవేదనగలిగిన బైలుదామర, వట్టివేరు, శ్రీగంధము-వీనిని సమభాగములుగ నావుపాలతోనూరి ఒకపలమెత్తును సేవించిన ప్రథమ మాసమున గర్భిణిస్త్రీకి గలిగిన గర్భవేదన హరించి గర్భము స్థిరముగ నిలుచును.

రెండవమాసగర్భచికిత్స

నీలోత్పలమృణాళంచ శశి కర్కటశృంగికమ్. 59
మాసే ద్వితీయే గోక్షీరైః పీత్వా శామ్యతి వేదనా,

తా. నల్లకలువగడ్డ, తామరతూండ్లు, బొల్లిపూసవిత్తులు, కర్కాటకశృంగి-వీనిని సమభాగములుగ నావుపాలతోనూరి ఒకపలమెత్తుగ సేవించిన రెండవమాసమున గర్భిణీ స్త్రీకి గలిగిన గర్భవేదన హరించి గర్భము స్థిరముగ నుండును.

మూఁడవమాసగర్భచికిత్స

శ్రీఖండం తగరం కుష్ఠం మృణాళం పద్మకేసరమ్. 60
పిబే చ్ఛీతోదకైః పిష్టం తృతీయే వేదనావతీ,

తా. శ్రీగంధము, గ్రంధితగరము, చెంగల్వకోష్టు, తామరతూండ్లు, తామర అగరలు-వీనిని సమభాగములుగ శీతోదకముతోనూరి ఒకపలమెత్తుగ త్రాగిన మూఁడవమాసమున గర్భిణి స్త్రీకి గలిగిన గర్భవేదన హరించును.

నాలవమాసగర్భచికిత్స

నీలోత్పలమృణాళాని గోక్షురం సకశేరుకమ్. 61
చతుర్థమాసే గోక్షీరైః పిబే చ్ఛామ్యతి వేదనా,

తా. నల్లకలువగడ్డలు, తామరతూండ్లు, పల్లేరు, నెమ్మటములు- వీనిని ఆవుపాలతో నూరి పావుసేరెత్తుగ త్రాగిన నాలవమాసమున గర్భిణిస్త్రీకి గలిగిన గర్భవేదన హరించును.

ఐదవమాసగర్భచికిత్స

పునర్నవాథ కాకోళీ తగరం నీలముత్పలమ్. 62
గోక్షీరైః పంచమే మాసే గర్భక్లేశహరం పిబేత్,

తా. గలిజేరు, కాకోళి, గ్రంథితగరము, నల్లకలువదుంపలు-వీనిని సమభాగములుగ నావుపాలతోనూరి త్రాగిన నైదవమాసమున గర్భిణిస్త్రీకి గలిగిన గర్భవేదన హరించును.

ఆరవమాసగర్భచికిత్స

సితా కపిత్థ మంజిష్ఠ శీతతోయేన పేషయేత్. 63
షష్ఠే మాసే గవాంక్షీరైః పిబే చ్ఛామ్యతి వేదనా,

తా. పంచదార వెలగపంటిబేసము, మంజిష్ఠ-దీనిని శీతోదకముతోగాని, లేక నావుపాలతోగాని నూరి త్రాగిన ఆరవమాసమున గర్భిణిస్త్రీకి గలిగిన గర్భవేదన హరించును.

ఏడవమాసగర్భచికిత్స

కల్హారం పౌష్కరం మూలం తోయైర్వా నీలముత్పలమ్. 64

పీత్వాతు సప్తమేమాసే పిష్ట్వా క్షీరైః ప్రశామ్యతి,

తా. కచోరములు, పుష్కరమూలము, నల్లకలువగడ్డలు-వీనిని నుదకముతోగాని, ఆవుపాలతోగాని నూరి త్రాగిన నేడవమాసమున గర్భిణిస్త్రీకి గలిగిన గర్భవేదన హరించును.

ఎనిమిదవమాసగర్భచికిత్స

యష్టి పద్మాక్షకం ముస్తా కశేరు గజపిప్పలీ. 65
నీలోత్పలం గవాంక్షీరైః పిబే న్మాసాష్టకే సతీ,

తా. యష్టిమధుకము, బయలుదామర, గచ్చపలుకులు-తుంగముస్తెలు, సెమ్మటములు, గజపిప్పళ్ళు, నల్లకలువగడ్డలు-వీని నావుపాలతో నూరి త్రాగిన నెనిమిదవమాసమున గర్భిణిస్త్రీకి గలిగిన గర్భవేదన హరించును.

తొమ్మిదవమాసగర్భచికిత్స

విశాలాబీజ మంకోలం మధునా సహ లేపయేత్. 66
వేదనా నవమేమాసే శమమాప్నోతి నిశ్చయం,
నవమే మధుకానంతా శారిబాః పయసా పిబేత్. 67

తా. పాపరవిత్తులు, ఊడుగవిత్తులు-వీనిని తేనెతోనూరి కడుపుపై బూసిన తొమ్మిదవమాసమున గర్భిణిస్త్రీకి గలిగిన గర్భవేదన నిశ్చయముగ హరించును. మఱియు యష్టిమధుకము, దురదగొండి, సుగంధిపాల-వీనిని పాలతోనూరి త్రాగవలయును.

పదియవమాసగర్భచికిత్స

పిష్టాతు శర్కరాం ద్రాక్షాం సక్షౌద్రం నీలముత్పలం,
పాయయే ద్దశమేమాసి గవాంక్షీరైః ప్రశాంతయే. 68

తా. పంచదార, ద్రాక్షపండ్లు, నల్లకలువగడ్డలు-వీనిని పాలతోనూరి తేనెలోగలిపి సేవించిన పదియవమాసమున గర్భిణిస్త్రీకి గలిగిన గర్భవేదన హరించును.

గర్భశూలహరచికిత్సలు

పద్మకందస్రుతం వారి సక్షీరం పాయయే ద్వధూమ్,
గర్భస్రావహరం శ్రేష్ఠం శర్కరామిశ్రితం నిశామ్. 69
బలాశుంఠ్యోశ్చ నిక్వాథం గర్భిణీ సర్పిషా సహ,
తైలేనవా సమం పీత్వా గర్భశూలా త్ప్రముచ్యతే. 70

తా. తామరదుంపలదంచి రసముదీసి అందు పాలు, పంచదార, పసపు గలిపి స్త్రీ

సేవించిన గర్భస్రావము హరించును. మఱియు ముత్తవపులగమును, శొంఠిని నూరి యుడికించి నేతితోగాని, లేక నూనెతోగాని సేవించిన గర్భశూల హరించును.

బలా నాగర చిత్రాణాం క్వాథం పాఠాగ్నిమంథయోః,
పీత్వా విముచ్యతే సాజ్యం గర్భిణీగర్భశూలతః (మాధవనిదానే)

తా. ముత్తవపులగము, శొంఠి, చిత్రమూలము, శిరుబొద్ది, కూరనెల్లి-వీనిని కషాయముగాచి అందు నెయ్యి గలిపి త్రాగిన గర్భిణిస్త్రీయొక్క శూలలు హరించును.

శుంఠీ బిల్వ బలా క్వాథం భ్రష్టసైంధవసంయుతమ్,
సరామఠం పిబేత్సర్పి ర్గర్భిణీశూలనాశమ్. (మాధవనిదానే) 72

తా. శొంఠి, మారేడువేరు, ముత్తవపులగము-వీనిని సమభాగములుగ దంచి కషాయముగాచి అందు వేల్చిన సైంధవలవణము, ఇంగువ, నెయ్యి గలిపి సేవించిన గర్భిణీస్త్రీశూలలు మానును.

ఆర్ద్రిక క్వథితం సిద్ధం సక్షీరాజ్య గుడం పిబేత్,
పిప్పలీచూర్ణసంయుక్తం గర్భిణీశూలనాశనమ్. (అన్యశాస్త్రే) 73

తా. అల్లపుకషాయములో పాలు, నెయ్యి, బెల్లము, పిప్పలిచూర్ణము గలిపి సేవించిన గర్భిణీశూలలు హరించును.

అహిపత్యచూర్ణము

ధాత్రీవిడంగంత్రిసుగంధముస్తా వ్యోషంచపథ్యాత్రివృతంత్రిభాగమ్,
చూర్ణంసమంశర్కరమానమేత దుష్ణోదకేనైవ పిబేన్నిహంతి. 74
శూలాగ్నిమాంద్యంగుదజాంకురాణి కుష్ఠప్రమేహక్రిమిగర్భశూలమ్,
వాతంచపైత్తంచకఫంచపాండు హృద్రోగమాశుత్వహిపత్యచూర్ణమ్.

తా. ఉసిరికపప్పు, వాయువిడంగములు, ఏలకులు, లవంగపుచెక్క, ఆకుపత్రిక, తుంగముస్తెలు, త్రికటుకములు-కరక్కాయలు, వీనిచూర్ణము దినుసుకొక్కొకభాగము, తెగడచూర్ణము 3 భాగములు-ఈరెంటికి సమముగ పంచదారగలిపి యుష్ణోదకముతో సేవించిన విరేచనమై శూల, అగ్నిమాంద్యము, మూలరోగము, కుష్టువు, ప్రమేహము, క్రిములు, గర్భశూల, వాత, పిత్త, కఫ, పాండువులు, హృద్రోగము వీనిని హరింపజేయును.

యోనిశూలచికిత్స

యోనౌ క్రిమౌచ సంజాతే తేన శూలం భవేద్యదా,

తన్నామ క్రిమిశూలంచ కర్తవ్యం భిషగుత్తమైః. 76
నింబద్రావై స్సుసంపిష్టం నింబైరండస్యబీజకమ్,
యోనిశూలహరక్షిప్తం గోళకంయోనిమధ్యగమ్. (ఆయుర్వేదే)

తా. యోనియందు క్రిములుజనించి దానివలన శూలగలిగిన క్రిమిశూల యనం బడును. దీని నివారణార్థంబై వైద్యుఁడు చికిత్సంజేయవలయును. ఎట్లనిన—వేపవిత్తులు, ఆముదపుపప్పు-వీనిని వేపాకురసముతో నూరి ముద్దజేసి యోనియందు ధరింపంజేయువల యుననుట.

సోమరాజీ దేవదారు నిశా నింబా స్సమాంశకాః,
తచ్చ పిష్ట్వా ప్రలేపోఽయంయోనిశూలహరఃపరః (అశ్వినీకల్పే)

తా. భావంచివిత్తులు, దేవదారు, మంచిపసపు, వేపాకు-వీనిని సమభాగములుగ నూరి యోనియందు లేపనముజేసిన యోనిశూల హరించును.

లశునం గృహధూమంచ విశాలంచ విళంగకం
కంటకారీ ఫలరసైః పిష్ట్వా యోనిం ప్రలేపయేత్. 7[illegible]
క్రిమిశూలహరం ఖ్యాతం సప్తరాత్రమసంశయం

తా. వెల్లుల్లిపాయలు, కరుధూపము, పాపర, వాయువిడంగములు-వీనిని సమ భాగములుగ ఖల్వములో నునిచి నేలములకపండ్లరసముతో నూరి యోనియం దేడుది ములు లేపనముజేసిన యోనియందలి క్రిమిశూల నిస్సంశయముగ హరించును.

యోనిదుర్మాంసనిదానతచ్చికిత్స

గుహ్యేవాయురథమన్మథస్థలం సంపిశేద్భవతి దుష్టమాంసకం
తత్రవాతహరఛాదనేనవా ఛాదయేదితరభేషజేన కిమ్.

తా. అపానవాతము యోనిగతంబైన యోనియందు దుర్మాంసము జనించు దానియందు నెయ్యిచరిమి వాతహరమైన యాకులుబెట్టి కట్టుగట్టినను, (లేక కాలు బ్రహ్మమేడికాయలద్రొక్కి యుడికించి కట్టుగట్టినను) యోనిదుర్మాంసము హరించును.

యస్యావాతాహతం పుష్పం వ్రణదుర్గంధ పీడితమ్,
తత్రదోష స్సువిజ్ఞేయ స్తతః కర్మ సమాచరేత్.

తా. ఏస్త్రీకి వాతదోషమువలన పుష్పముచెడి, యోనియందు వ్రణముపుట్టి [illegible] ధము గలిగియుండెడినో, ఆట్టిస్త్రీయొక్క-దోషమును బాగుగ నెఱింగి చికిత్సింపవలయ

జాతీ నింబ పటోలపత్ర కటుకా దార్వీ నిశా శారిబా
మంజిష్ఠాభయ తుత్థ సిక్థ మధుకై ర్నక్తాహ్వబీజై స్సమైః,
సర్పిస్సిద్ధమనేన సూక్ష్మవదనే యోనౌ సదా స్రావిణీ
దుర్గంధశ్చ రుజా వ్రణానిచ గదా శ్శుద్ధ్యంతి లేపేనచ. 82
నిత్యం ప్రక్షాళితం కుర్యా ద్యోనిదుర్గంధనాశనమ్,

తా. జాపత్రి, మంచివేపకొనలు, చేతిపొట్లాకు, చేతిబీరపలుకులు, మ్రానిపసపు, పసపు, గూడపాల, మంజిష్ఠ, కరక్కాయలు, మైలుతుత్తము, మైనము, యష్టిమధుకము, క్రానుగవిత్తులు-వీనిని సమభాగములుగగూర్చి నేతినివండి యోనియందుబూసిన యోనిసంకుచితదోషము, సదా యోనియందు స్రావము, యోనిదుర్గంధము, యోనిశూల, యోనివ్రణము శుద్ధమై మానును. కావున ప్రతిదినమును కడిగి లేపనము జేయవలయును. (యోగరాజగుగ్గులమును సేవింపవలయును.)

గుదభ్రంశచికిత్స

గుదభ్రంశం ఘృతాభ క్తం వాతఘ్నై రుపనాహయేత్. 83

తా. వాతదోషము గుదగతంబైన గుదభ్రంశము గలుగును. దానియందు నెయ్యి చరిమి లోనికి ద్రోసి వాతహరమైన యోకులం గట్టవలయును. (లేక బ్రహ్మమేడికాయలగాని, అంతరదామరనుగాని, కాలుపడి త్రొక్కి యుడికించి కట్టుగట్టవలయును. ఈ యుపచారములచే గుదభ్రంశము హరించును.

పుష్పావరోధనిదానము

వాతోల్బణాచ్చ యోనిస్థం పుష్పస్థానచలం భవేత్,
పుష్ప రోధనమిత్యుక్తం తన్నామ మునిపుంగవైః. 84

తా. వాతము ప్రకోపించి యోనిగతంబై పుష్పస్థానమును తొలగించి నొప్పిగి గలుగంజేసిన పుష్పావరోధనమని మునులు వచించెదరు.

లాంగలీకందచూర్ణంచ మూలం వాహ్యపమార్గజమ్,
ఇంద్రవారుణికామూలం యోనిస్థం పుష్పరోధనుత్. 85
(సిద్ధసంగ్రహే)

తా. చెన్నచర్లగడ్డ, ఉత్తరేణువేరు, పాపరవేరు-వీనిలో దేనినేని నూరి ముద్ద జేసి యోనియం దునిచికొనిన పుష్పావరోధము నివృత్తించును.

తిలమూలకషాయేణ బ్రహ్మదండీయమూలకమ్,

యష్టి త్రికటుకం చూర్ణం క్వాథయుక్తంచ పాయయేత్. 86
పుష్పరోధే రక్తగుల్మే స్త్రీణాం పథ్యం ప్రశస్యతే, (మాధవనిదానే)

తా. బ్రహ్మదండివేళ్ళను నువ్వులవేళ్ళకషాయముతో నూరి పుష్పావరోధనము నందు లేపనము చేయుటయేగాక నువ్వులవేళ్ళకషాయములో యష్టిమధుకము, త్రికటుకములు అనువానిచూర్ణమునుగలిపి సేవించిన పుష్పావరోధము, రక్తగుల్మము నివృత్తించును.

తిలక్వాథే గుడం వ్యోషం తిలభార్గియుతేఽపివా. 87
పాతేరక్తస్రవే గుల్మే నష్టపుష్పే చ పాయయేత్, (అశ్వినీకల్పే)

తా. నువ్వులకషాయములో బెల్లము, శొంఠి, పిప్పలి, మిరియాలు అనువానినిగాని, లేక నువ్వులు, గంటుభారంగి అనువానిలో బెల్లమును, త్రికటుకచూర్ణమునుగాని గలిపి సేవించిన గర్భపాతము, రక్తస్రావము, గుల్మము, పుష్పావరోధనము నివృత్తించును.

చణకానాం రసంచైవ శృతం క్షీరఘృతేనవా. 88
శర్కరా మధుసంయుక్తం రక్తదోషహరం పిబేత్,

తా. సెనగకట్టుతో పాలు, నెయ్యి గలిపి కాచి పంచదారగాని, తేనెగాని కలిపి సేవించిన రక్తదోషము (పుష్పావరోధము) హరించును.

షణ్మాసం సేవయేన్నిత్యం పుష్పరోధో నివర్తతే. 89

తా. పుష్పావరోధము నివర్తించుటకై ఆరుమాసములవఱకు పూర్వోక్తౌషధముల సేవింపవలయును.

గర్భిణీజ్వరచికిత్స

వయస్థా శారిబా పాఠా తోయతోయద నాగరైః,
శృతం శీతం పిబేద్వారి గర్భిణీజ్వరనాశనమ్.

తా. కరక్కాయలు, గూడపాల, శిరుబొద్ది, కురువేరు, తుంగముస్తెలు, శొంఠి- వీనిని సమముగ దంచి కషాయముగాచి చల్లార్చి త్రాగిన గర్భిణీస్త్రీజ్వరము హరించును.

గర్భిణ్యాతిసారచికిత్స

దురాలభా బలాపాఠా నాగరాంబుద సంశృతమ్,
గర్భిణీం పాయయేత్తోయమతిసారేషుసర్వదా. (మాధవనిదానే)

తా. దురదగొండి, ముత్తవపులగము, శిరుబొద్దివేరు, తుంగముస్తెలు, శొంఠి-వీనిని కషాయముగాచి త్రాగిన గర్భిణిస్త్రీ అతిసారము హరించును.

గర్భిణీశోఫచికిత్స

పునర్నవార్ద్రకక్వాథం సక్షీర మనిశం పిబేత్,
శోభోదావర్త గుల్మార్శ శ్శాంత్యర్థం గర్భిణీ నిశి. 92

తా. గలిజేరువేరు, అల్లము-వీనిని కషాయముగాచి అందు పాలుగలిపి రాత్రులయందు త్రాగిన గర్భిణిస్త్రీ శోఫ, ఉదావర్తము, గుల్మము, అర్శస్సు హరించును.

వర్షాభూమూల నిర్యాసం సఘృతం గుడసంయుతం,
గర్భిణీం పాయయే దేతచ్ఛోభోదావర్తనాశనమ్. 93

తా. గలిజేరువేరును కషాయముగాచి నెయ్యి, బెల్లము కలిపి త్రాగిన గర్భిణీస్త్రీ శోఫలు, ఉదావర్తము హరించును.

గర్భిణీకాసరోగచికిత్స

చూర్ణం వై మరిచానాంతు సితా క్షౌద్ర ఘృతై స్సహా,
లిహ్యా త్కాసహరం సత్యం గర్భిణీనాం ప్రశస్యతే. (మాధవకల్పే)

తా. మిరియపుచూర్ణము, పంచదార-వీనిని తేనెలోగాని, నేతిలోగాని గలిపి సేవించిన గర్భిణీస్త్రీ దగ్గు హరించును.

గర్భిణీశ్వాసచికిత్స

స్వరసం మాతులుంగస్య పిప్పలీ మరిచాన్వితం,
గర్భిణీం పాయయే ద్యుక్త్యా శ్వాసహృద్రోగ కాసహృత్. 95
(ఆయుర్వేదే)

తా. మాదీఫలరసముతో పిప్పలిచూర్ణము, మిరియపుచూర్ణము గలిపి సేవించిన గర్భిణీస్త్రీ శ్వాసము, హృద్రోగము, కాసము హరించును.

శృంగీ భార్గీవచా వ్యోషా గిరిమృత్కటుకాభయాః,
గర్భిణీశ్వాసకాసస్య పిబేత్సఘృతమాక్షికాః. (ఆయుర్వేదే)

తా. కర్కాటకశృంగి, గంటుభారంగి, వస, త్రికటుకములు, కావిరాయి, కటుకరోహిణి, కరక్కాయలు-వీనిని సమభాగములుగ నూరి కల్కముజేసి అందు నెయ్యిగాని, లేక తేనెగాని కలిపి సేవించిన గర్భిణీస్త్రీ కాసశ్వాసలు హరించును.

గర్భిణీరక్తపిత్తచికిత్స

ద్రాక్షా స్థిరా బలా ధాత్రీ వాసా మధుక వాలుకం,
క్వాథః క్షీర యవాగూర్వా గర్భిణ్యా రక్తపిత్తజిత్. 97

తా. ద్రాక్షపండు, ముయ్యాకుపొన్న, ముత్తవపులగము, ఉసిరికపప్పు, అడ్డసరపు టీసెలు, యష్టిమధుకము, కూతురుబుడమ-వీనిని కషాయముగాచి గాని, లేక ఆద్రవ్యముల దంచి పాలుపోసి యవాగుగాచిగాని సేవించిన గర్భిణీస్త్రీ రక్తపిత్తము హరించును.

గర్భిణీనాసారక్తచికిత్స

ఉదుంబరఫలక్వాథం ఘృతైః పక్వం సితాయుతం,
ఏలా మరిచ సేవ్యైశ్చ తోయతోయదనాగరైః. 98
శృతమేతత్పిబేద్వారి గర్భిణీనాసరక్తజిత్,

తా. మేడిపండుకషాయముతో నెయ్యి, పంచదార గలిపి పక్వముజేసిగాని, లేక ఏలకులు, మిరియాలు, వట్టివేరు, కురువేరు, తుంగముస్తెలు, శొంఠి - వీనిని కషాయము గాచిగాని సేవించిన గర్భిణీస్త్రీలకు ముక్కునగారెడిరక్తము హరించును.

గర్భిణీఛర్ది చికిత్స

బిల్వ లాజాంబుసేవ్యైశ్చ పిబేచ్ఛర్దిషు గర్భిణీ. 99

తా. మారేడువేరు, పేలాలు, కురువేరు, వట్టివేరు - వీనికల్కములు త్రాగిన గర్భిణీస్త్రీవాంతులు హరించును.

మధుకోశీరసిద్ధంవా ద్రాక్షా మధుకసాధితం,
పీతం సశర్కరం స్త్రీణాం ఛర్దిం దాహరుజాం జయేత్. 100
(సిద్ధరసార్ణవే)

తా. యష్టిమధుకము, వట్టివేరు అనువాని కషాయములోగాని, లేక ద్రాక్షపండ్లు, యష్టిమధుకము అనువాని కషాయములోగాని పంచదారగలిపి సేవించిన గర్భిణిస్త్రీవాంతులు, దాహము హరించును.

గర్భిణీఅగ్నిమాంద్యచికిత్స

అజామోదాశ్వగంధాభ్యాం జీరకం పిప్పలీద్వయం,
సక్షౌద్రం సగుడం లేహ్యం గర్భిణ్యా వహ్నిదీపనమ్. 101
(మాధవనిదానే)

తా. ఓమము, పెన్నేరుగడ్డ, జీలకఱ్ఱ, పిప్పలి, మోడి - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి తేనె, బెల్లము గలిపి లేహ్యపక్వముగ వండి సేవించిన గర్భిణీస్త్రీలయొక్క-

అగ్నిమాంద్యము హరించును. (స్త్రీకి ప్రసవించినపిదప అగ్నిమాంద్యము తఱచుగ జనించును. తన్నివారణార్థంబును, గ్రహణ్యతిసారములు జనించిన తన్నివారణార్థంబును ఆమ్ల పైత్యమునకై జెప్పంబడిన మహాసంజీవనరసమునుగాని, లేక ప్రాణేశ్వరరసమునుగాని సేవింపవలయును. దీనిచే బాలింతరోగములు హరించును.)

గర్భిణీవాతచికిత్స

బిల్వాగ్నిమంథపక్వంవా పాటలీ నాగరేణవా,
సిద్ధం క్షీరం రసోవాపి గర్భిణీవాతరోగనుత్. 102
(సింధూరమణిదర్పణే)

తా. మారేడువేరు, కూరనెల్లి అనువానివేని, లేక కలిగొట్టు, శొంఠి అనువాని నేని పాలయుక్తముగ కాచిగాని, లేక కల్కముజేసిగాని సేవించిన గర్భిణిస్త్రీవాతరోగము హరించును.

అథవా దశమూలాంబు విశ్వోషణసమాయుతం,
దేవదారు బలా రాస్నా శుంఠ్యైరండక సాధితమ్. 103
సలిలం తైలసంమిశ్ర మనిలార్తా సదాపిబేత్,

తా. మారేడు, కూరనెల్లి, గుమ్ముడు, తక్కలి, కలిగొట్టు, దుందిలము, కోల పొన్న, నక్కపొన్న, పెద్దములక, నేలములక - అను నీదశమూల కషాయములో శొంఠి, పిప్పలిచూర్ణము గలిపి సేవించిన గర్భిణీస్త్రీ వాతనొప్పులు హరించును. లేక దేవదారు, ముత్తవపులగము, దుంపరాస్నము, శొంఠి, ఆముదపువేరు-వీనిని కషాయము గాచి యందాముదపుబొట్లు గలిపి త్రాగిన గర్భిణీస్త్రీ వాతనొప్పులు హరించును.(ఇక ప్రసవానంతరముగలుగు వాతములకు చికిత్స వచించెదను.)

సూతికావాతమునకు బడబానలరసము.

శుద్ధసూతస్య భాగస్యా త్తామ్రచూర్ణంచ తత్సమమ్. 104
ద్విభాగం గంధకంచైవ త్రిభాగంచ కటుత్రయం,
వహ్నితత్పరభాగైకం కుష్ఠం భాగసమన్వితమ్. 105
జ్వాలాముఖీరసై ర్మర్ద్యం బదరాస్థి ప్రమాణకం,
బడబానలకః ప్రోక్తః ప్రసూతీవాతనాశనః. (రసరత్నాకరే) 106

తా. శుద్ధిచేసినరసము ౧ భాగము, తామ్రభస్మము ౧ భాగము, శుద్ధిజేసిన గంధకము 3 భాగములు, శొంఠి, పిప్పలి, మిరియాలు, చిత్రమూలము, చెంగల్వకోష్టు ఇవి దినుసుకొక్కొకభాగము.-ఇటుల వీనినెల్ల ఖల్వములోనునిచి జ్వాలాముఖీరసముతో ౪ ఝామములు మర్దించి రేగువిత్తంత వటికముజేసి యందొకదానిని ఆవునెయ్యి, మిరియపుచూర్ణము అనువానితోగాని, లేక మినుపకట్టు, వెల్లుల్లిరసము అనువానితో సూతిబా

బొట్టు వైచి ఈయను పానముతోడ గాని, లేక నీరుగొలిమిడాకురసము, మిరియపుచూర్ణము అనుపానితోగాని సేవించిన ప్రసూతివాతము హరించును. (లేక ప్రసూతివాతమున వాత విధ్వంసనీరసమునైనను సేవింపందగును.)

గర్భిణీస్త్రీలకు పథ్యము.

ముద్గ గోధూమ షష్టికశాలి జాంగలజారసాః,
బిల్వ కూశ్మాండ పత్తూర పటోలం బాలమూలకమ్. 107
కారవేల్లక వార్తాక జీవంతీ తండులీయకం,
ద్రాక్షా దాడిమ ఖర్జూరం క్షీరం తక్రం ఘృతాన్వితమ్. 108
లఘుపథ్యంచయద్ద్రవ్యంగర్భిణ్యాహితముచ్యతే (మాధవనిదానే)

తా. పెసలు, గోధుమలు, ౬౦ దినములకు ఫలించెడివడ్లు, జాంగలమాంసరసము, మారేడుకాయ, ముదురుగుమ్మడుకాయ, పొన్నగంటికూర, పొట్లకాయ, లేతముల్లంగి గడ్డలు, కాకరకాయ, వంకాయ, మనుబాలకూర, చిఱ్ఱికూర, ద్రాక్షపండు, దాడింబ పండు, ఖర్జూరపండు, ఆవుపాలు, చల్ల, నెయ్యి, లఘుకరద్రవ్యములు, మఱియు పథ్య కరద్రవ్యములు-ఇవి గర్భిణిస్త్రీలకు పథ్యకరంబులు.

గర్భిణీస్త్రీలకు అపథ్యము.

అతివ్యాయామ నిద్రాచ భారస్య వహనం పరమ్. 109
అథ జాగరణం స్వప్నః కఠినే కుక్కుటాసనం,
శోక క్రోధ భయం వేగం పీడా వమన రేచనే. 110
ఉపవాసశ్చ తీక్ష్ణోష్ణం గురువిష్టంభిభోజనం,
రక్తం నిశ్వాసనం శ్వభ్రే శయనం మద్యమాహిషమ్. 111
ఉత్తానశయనం యచ్చ గర్భిణీతు త్యజేత్సదా,

తా. మిక్కుటముగ సంచారము సేయుట, పగలు నిద్రించుట, కడుభారమును మోయుట, జాగరణసేయుట, కఠినాసనమున నిద్రించుట, గొంతుగూర్చుండుట, ఏడ్చుట, కోపమును జెందుట, భయపడుట, మలమూత్రవేగము నడ్డగించుట, పీడంజెందుట, వమనవిరేచనములకు సేవించుట, ఉపవాసము సేయుట, ఎండలో దిరుగుట, నిప్పుసెగ యం దుండుట, గురుకరద్రవ్యములను, మలబద్ధకరద్రవ్యములను సేవించుట, రక్తమును దీయుట, నిట్టూర్పువాతమును విడుచుట, పల్లములో గూర్చుండుట (నేలపై బరుండుట), కల్లును, బఱ్ఱెపెరుగును ద్రాగుట, వెల్లకిల బరుండుట-ఇవి గర్భిణీస్త్రీల కపథ్యకరంబు లగుటచే వానిని వర్జింపవలయును.

పంచదశ ప్రకరణమ్.

షోడశప్రకరణము.

అసృగ్ధరరోగనిదానలక్షణచికిత్సాదయః

శ్లో. శంభుం పినాకినం బాలచంద్రభూషం కృపార్ణవమ్,
సర్వపాపహరం నిత్యం నీలకంఠ మహం భజే. 1

తా. సుఖస్వరూపుఁడు, పినాక మనుధనుస్సు ధరించినవాఁడు, చంద్రశేఖరుఁడు, కరుణాపరిపూర్ణుఁడు, సర్వపాతకముల బోకడచువాఁడు, ఆద్యంతరహితుఁడు నగు నీలకంఠుని నేను భజించెదను.

శ్రీనీలకంఠవంశాబ్ధిచంద్రమా బసవాహ్వయః,
వక్ష్యామి వృషరాజీయ మహం వైద్యశిఖామణిమ్. 2

తా. నీలకంఠవంశ మనెడి క్షీరసముద్రమునకు చంద్రుఁడై బసవరాజని పేర్కొనంబడిన నేను వైద్యగ్రంథములలో కడుశ్రేష్ఠంబైన బసవరాజీయ మను నీగ్రంథము యొక్క షోడశప్రకరణమును వచించుచున్నాఁడను.

అసృగ్ధరనిదానము.

శాకోపవాసా దతిమైథునాచ్చ విదాహిభి శ్చాప్రమతీవదుష్టమ్,
ప్రవర్తతే యోనిషునాదశాలిహ్యసృగ్ధరంతంప్రబలంహివిద్యాత్
(ఆయుర్వేదే)

తా. మిక్కుటముగ కూరల భుజించుట, ఉపవాసము సేయుట, అతిమైథునము సేయించికొనుట, దాహకరద్రవ్యముల సేవించుట-ఈ కారణములవలన రక్తము మిక్కుటముగ జెడి శబ్దముతోఁగూడి యోనిమూలముగ స్రవించును. ఇదియ అసృగ్ధర మనంబడును. (అసృగ్ధర మన కుసుమరోగము.)

వాతాద్యసృగ్ధరలక్షణము.

వాతాత్సశూలం సంజాతం సఫేనం కింశుకం భవేత్,
పిత్తాచ్చ రక్తం కృష్ణంవా రక్త ముష్ణం ధృతజ్వరమ్. 4
పాండువర్ణం కఫాద్రక్తం పిచ్ఛిలం బహుళం స్థిరం,
త్ర్యజే స్మూర్చాభజ్వరయుతం త్రితయం సాన్నిపాతకమ్. 5
(ఆయుర్వేదే)

తా. శూలగలుగుట, రక్తము నురుగుతోగూడి మోదుగపువ్వువర్ణముగ వెడలుట-ఈలక్షణములుగలది వాతాసృగ్ధరమనియు, రక్తము ఎఱ్ఱగ, లేక నల్లగ వెడలుట, ఉష్ణముగ, రూక్షముగ నుండుట-ఈలక్షణములుగలది పిత్తాసృగ్ధర మనియు, రక్తము పాండుర వర్ణమై జిగటగ, విస్తారముగ, గట్టిగ వెడలిన శ్లేష్మాసృగ్ధర మనియు, వాత, పిత్త, శ్లేష్మాసృగ్ధరలక్షణములం గలది సన్నిపాతాసృగ్ధర మనియు తెలియవలయును. ఈసన్నిపాతాసృగ్ధరం బసాధ్యము. ఈనాల్గువిధములైన అసృగ్ధరములలో దేనియందేని మూర్ఛ జ్వరము గలిగియుండిన అసాధ్యంబు.

వాతాత్సశూలం రుధిరం పిత్తే నీలం జ్వరాన్వితమ్,
కఫాత్పిచ్ఛం త్రిలింగంతు త్యజేత్సర్వం జ్వరాన్వితమ్. 6
అపథ్య వర్త్మగం స్త్రీణాం రక్తపిత్త మసృగ్ధరమ్,
శాల్యన్నం పయసః పానం శీతం శస్తం విరేచనమ్. 7

(మాధవనిదానే)

తా. యోని శూలించి రక్తము వెడలిన, వాతాసృగ్ధర మనియు, నీలముగ, ఉష్ణముగ వెడలిన పిత్తాసృగ్ధర మనియు, బంకగవెడలిన శ్లేష్మాసృగ్ధర మనియు, వాత, పిత్త, శ్లేష్మాసృగ్ధరలక్షణంబులం గలది సన్నిపాతాసృగ్ధర మనియు తెలియవలయును. ఈసన్నిపాతాసృగ్ధరం బసాధ్యము. కుసుమరోగములయం దపథ్యము సేయుటవలన రక్తపిత్తాసృగ్ధరము జనించును. (మఱియు జ్వరముగాని, లేక క్షయముగాని, లేక శ్వాసముగాని, లేక క్షయోపద్రవంబులుగాని గలకుసుమరోగిని వర్జింపవలయును.) కుసుమరోగమున శాల్యన్నమును, పాలను సేవించుట పథ్యకరంబు. మఱియు కుసుమరోగమున చల్లని విరేచనమున కొసంగవలయును.

అపథ్యదోషితస్త్రీణాంవై రక్తపిత్తమసృగ్ధరం,
తదేవ ప్రదరం ప్రోక్తం క్రియాకార్యాస్రపైత్తకే. (నిత్యనాథీయే)

తా. అసృగ్ధరరోగములలో స్త్రీలు అపథ్యంబులుజేసిన రక్తపైత్తాసృగ్ధరము జనించును ఇదియ ప్రదరరోగ మనంబడును. ఇది హరించుటకై రక్తపిత్తచికిత్సం జేయవలయును.

అసృగ్ధరచికిత్స

ససితం శైలనిర్యాసం పీతం తండులవారిణా,
అసృగ్ధరం నిహంత్యాశు సుపర్ణ ఇవ పన్నగాన్. 9

తా. మాడయెత్తు శుద్ధిజేసినశిలాజిత్తు, పంచదార - ఈరెంటిని బియ్యపుకడుగుతో నూరి త్రాగిన "గరుత్మంతునిచే సర్పములు హతంబు లగుచందంబున" కుసుమరోగములు హతంబులగు. (లేక నేతిబీరాకురసముతో రాయపురిపంచదార, జీలకఱ్ఱచూర్ణము గలిపి త్రాగిన కుసుమరోగములు హరించును.)

పద్మకేసరసంసృష్టం నవనీతం సలోధ్రికం,
సితా సనాథం జయతి మహావేగ మసృగ్ధరమ్. 10

తా. తామరయగరులు, లొద్దుగచెక్క—వీనిని నూరి ఆవువెన్న, పంచదార గలిపి సేవించిన ప్రబలమైన కుసుమరోగములు హరించును.

గీ. ఆరెచెక్కలయూటయు నందుఁ బంచ
దారయును నూనెఁ జేరిచి త్రాగ నొకటి
జాతిఫలములఁ దగ నావునేత వండి
కడఁగి సేవింపఁ గుసుమరోగములు మాను.

సీ. శ్రీకరంబుగ గొల్లజిడ్డియాకురసంబు బత్తెపెర్గున ననుపాన మొప్ప
నరుదొండపులి నేరు నాకురసంబును బత్తెపెర్గున ననుపాన మొప్పఁ
జేకొని దుచ్ఛేరునాకురసంబును బత్తెపెర్గున ననుపాన మొప్ప
రక్తమండలపాకు రససంయుతముచేసి బత్తెపెర్గున ననుపాన మొప్ప
గీ. రమణతోఁ బొట్లబెండాకురసముపెరుగు
సరవిగా రావిచెక్కరసంబు పెరుగు
పథ్యముగ నారగింపంగ భవ్యముఁగను
గామినీజాలకుసుమరోగములు మాను.

సీ. వెండియు కొమ్మనపిండివేళ్ళరసంబు దగఁ బంచదారతోఁ ద్రాగవలయు
నరయఁగఁ జిన్నంగియాకురసంబును దగఁబంచదారతోఁ ద్రాగవలయు
సన్నపావలిమున్గజొన్నలకడుగును దగఁబంచదారతోఁ ద్రాగవలయు
వెలగయాకురసంబు వెసజీలకఱ్ఱయుఁదగఁబంచదారతోఁ ద్రాగవలయు
గీ. మేలుగా రేఁగుకంతులు మేకపాలు
చౌటపరిఘాకురసమును ఛాగదుగ్ధ
పానములు సేయునప్పుడు పథ్యమున్నఁ
గామినీజాలకుసుమరోగములు మాను,

ప్రదరాంతకరసము

శుద్ధసూతం తథా గంధం శుద్ధ వంగక రూప్యకం,
ఖర్పరంచ వరాటంచ శాణతోలం పృథక్పృథక్. 11
తృతీయతోలకం గ్రాహ్యం లోహచూర్ణం దదేత్సుధీః,
కన్యానీరేణ సంమర్ద్య దినమేకం భిషగ్వరః. 12
అసాధ్యప్రదరం హంతి భక్షణా న్నాత్రసంశయః, (చరకే)

తా. శుద్ధిజేసినరసము, శుద్ధిజేసినగంధకము, తగరభస్మము, రజతభస్మము, శుద్ధిజేసిన కఫరి, గవ్వలభస్మము - ఇవి దినుసొకటింటికి శాణప్రమాణము, లోహభస్మము తులములో మూడవభాగము - ఇటుల వీనినెల్ల నేకముజేసి ఖల్వములో నునిచి కలబంద రసముతో నొకదినము మర్దించి మాత్రలుజేసి సేవించిన అసాధ్యప్రదరము నిస్సంశయముగ హరించును.

కుసుమములకు బాలసూర్యోదయము

సూతం త్రైగుణ్యగంధం పరిమితమమృతం భానుతీక్ష్ణంచనేత్రం
ఆరూఢం తచ్చతుర్థం గగనశరయుతం మారిచం సర్వతుల్యం,
ఏతం దద్యాన్నిహంతి జ్వరవనదహనం శ్వాసకాసంచ ఛర్దిం
పాండుప్లీహప్రమేహంక్షయగుదజరుజంలింగదోషంచ పుంసామ్. 13
నారీణాంయోనిదోషం బహువిధప్రదరాంమూత్రకృఛ్రంచసర్వం,
నామ్నాయం బాలసూర్యోదయ కుసుమహరఖ్యాపితోఽయం మునీంద్రైః. (చరకే) 14

తా. శుద్ధిజేసినరసము ౧ భాగము, శుద్ధిజేసినగంధకము 3 భాగములు, శుద్ధిజేసినవసనాభి 3 భాగములు, తామ్రభస్మము, ఉక్కుభస్మము - ఇవి దినుసుకు ౨ భాగములు, ఇంగువ ౪ భాగము, అభ్రకభస్మము ౫ భాగములు, మిరియాలు ౧౬౪ భాగములు - ఇటుల వీనినెల్ల ఖల్వములో నునిచి చూర్ణముజేసి ఐదుచిన్నములయెత్తును (ఆవునేతితోగాని, లేక జాజికాయచూర్ణముతోగాని, లేక మేడిచెక్కరసముతోగాని, లేక ఆరెచెక్కరసముతోగాని, లేక తత్తద్రోగానుగుణ్యానుపాన విశేషములతోగాని) సేవించిన జ్వరము, శ్వాసకాసములు, వాంతి, పాండువు, ప్లీహములు, ప్రమేహము, క్షయము, మూలవ్యాధి, ఉపదంశాదిలింగరోగములు, యోనిదోషము, ప్రదరము మొదలగు కుసుమరోగములు, సర్వమూత్రకృచ్ఛ్రములు - వీనినిన్ హరింపజేయును.

(మఱియు నీబాలసూర్యోదయమును తామరయగరులు, ఆవువెన్న, పంచదార అనువాని యనుపానముతోడ సేవించిన కుసుమరోగము హరించును.

చంద్రకళారసము

ప్రత్యేకం [1]కర్షమాత్రం స్యా త్సూతం [2]తామ్రం తథాభ్రకం,
ద్విగుణం గంధకం చైవ కృత్వా కజ్జలికాం శుభామ్. 15
ముస్తా దాడిమదూర్వోత్థైః కేతకీ స్తనజద్రవైః,
సహదేవ్యాః కుమార్యాశ్చ పర్పటస్యాపి వారిణా. 16
రామశీతలికాతోయై శ్శతావర్యారసేన చ,
భావయిత్వా ప్రయత్నేన దివసే దివసే పృథక్. 17
తిక్తా గుడూచికా సత్వం పర్పటోశీర మాగధీ,
శ్రీగంధం శారిబాచైషాం సమాంశం సూక్ష్మచూర్ణితమ్. 18
ద్రాక్షాదికకషాయేణ సప్తధా పరిభావయేత్,
తతో ధాన్యాశ్రయం కృత్వా వట్యః కార్యాశ్చణోపమాః. 19
అయం చంద్రకళానామ్నా రసేంద్రః పరికీర్తితః,
సర్వపిత్తగదధ్వంసీ వాతపిత్తగదాపహః. 20
అంతర్బాహ్యే మహాదాహ విధ్వంసన మహాఘనః,
గ్రీష్మకాలే శరత్కాలే విశేషేణ ప్రశస్యతే. 21
కురుతే నాగ్నిమాంద్యం చ మహాతాపజ్వరం హరేత్,
భ్రమం మూర్ఛాం హరత్యాశు స్త్రీణాం రక్తం మహాస్రుతిమ్. 22
ఊర్ధ్వాధో రక్తపిత్తం చ రక్తవాంతిం విశేషతః,
మూత్రకృచ్ఛ్రాణి సర్వాణి నాశయే న్నాత్ర సంశయః. 23

(ఆయుర్వేదే)

తా. శుద్ధిజేసిన రసము, తామ్రభస్మము, లేక కాంతభస్మము, అభ్రకభస్మము-ఇవి దినుసును కర్షప్రమాణము, శుద్ధిజేసిన ఆమ్లశిలగంధకము ౨ కర్షములు- ఇటుల వానినెల్ల ఖల్వములో నునిచి కాటుకవలె మర్దించి పిదప భద్రముస్తెలు, దాడిమపండు, గరికెవేళ్ళు, మొగలిచన్ను, సహదేవి, కలబంద, పర్పాటకము, తామరతూండ్లు, అడవిసదాప, పిల్లి పీచర అనువానిరసములలో ప్రతిదానిచే నొక్కొకదినము భావనజేసి దానికి సమముగ చేదితిబీర, తిప్పసత్తు, పర్పాటకము, వట్టివేరు, పిప్పళ్ళు, శ్రీగంధము, సుగంధపాలవేరు అను

---

1 తోలమాదాయ సూతం. 2 కాంతం.

వానిని సమభాగములుగ సూక్ష్మముగ చూర్ణముజేసి గలిపి పిదప ద్రాక్షపండు, ఖర్జూర పండు, పంచదార, ఇప్పపువ్వు, తేనె, తవక్షీరి, యష్టిమధుకము అనువానికషాయముతో నేడుదినములు భావనజేసి సెనగగింజలంత మాత్రలుజేసి ౧౫ దినములు ధాన్యరాశియం దునిచి ద్రాక్షపండు, తేనె అనువానియనుపానముతోడ సేవించిన సర్వపిత్తరోగములు, వాతపిత్తరోగము, లోన మిక్కుటముగ తాపము, వెలుపటితాపము, అగ్నిమాంద్యము, కడుతాపజ్వరము, భ్రమ, మూర్ఛ, అధికమైన స్రావముగల కుసుమరోగములు, ఊర్ధ్వా ధోగతరక్తపిత్తములు, రక్తపువాంతి, సర్వమూత్రకృచ్ఛ్రములు-వీనిని నిస్సంశయముగ హరింపం జేయును. మఱియు నీరసము గ్రీష్మ శరత్కాలములయందు సేవించుట కడు ప్రశస్తంబు. లేక ఈరసమును జాజికాయ, నెయ్యి- వీనిని నేతితో వండి యీయనుపాన ముతోడగాని, లేక ఖర్జూరపండు. తేనె అనువానితోగాని, లేక గుమ్మడుపండు, తేనె అనువానితోగాని సేవించిన కుసుమరోగములు, అస్థిస్రావము, రక్తపిత్తము, హరించును. లేక కరక్కాయచూర్ణము, అభ్రకభస్మము, పంచదార, సిందూరము-వీనిని సేవించినను, లేక పూర్వోక్త బాలసూర్యోదయరసమునకు మహాచంద్రకళారసము ననుపానముగ జేసి సేవించినను, అసృగ్ధరము, అస్థిస్రావము-వీనిని హరింపంజేయును. మామిడిచెక్కరసములో ౭ నూనెబొట్లు, ౪ సున్నపుబొట్లు గలిపి త్రాగిన యెట్టికుసుమరోగమైనను హరించును.

సిందూరాదివటికములు

సిందూరం గోస్తనీ క్షౌద్రం భక్ష్యతే మాసపంచకం,
అసృగ్ధరాస్థిప్రదరం శామ్యతేనాత్ర సంశయః.(సిందూరమణిదర్పణే)

తా. దీపద్రాక్షపండు, చందిరము (అనఁగా సిందూరము) వీనిని తేనెతో మర్దించి మాత్రలుజేసి ౫ మాసములు సేవించిన కుసుమరోగము, అస్థిస్రావము-వీనిని నిస్సంశయ ముగ హరింపంజేయును.

పాఠాదిఘృతము

పాఠాగైరికమోచదాడిమ మహానింబప్రియంగ్వంబుదైః
ద్రాక్షోదుంబరచందనాగరువిషాలోధ్రాంబుజంబ్వస్థిభిః,
హృష్టైస్త్రెస్సలీమృణాలకదలీకందాన్వితైస్సాధయేత్
సక్షీరం తు జపారసే ఘృతమిదం స్త్రీణాం మహాశోణితమ్. 25

(మాధవనిదానే)

తా. శిరుబొద్ది, కావిరాయి, బూరుగబంక, దాడింబపండు, పెద్దవేపచెక్క, ప్రేంకణము, కురువేరు, ద్రాక్షపండు, ఫేడిచెక్క, శ్రీగంధము, అగరు, అతివస, లొద్దుగు

చెక్క, పట్టివేరు, నేరేడుపలుకులు, బోడతరపాకు, నేలతాటిగడ్డలు, తామరతూండ్లు, అరటిదుంపలు-వీనిని సమభాగములుగ చూర్ణముజేసి వానికి నాలుగింతలు దాసానిపువ్వులు కలిపి వీని కన్నిటికి రెండింతలు ఆవుపాలు, ఆవునెయ్యి కలిపి పక్వముగ వండి నాలుగు మాడలయెత్తును సేవించిన కుసుమరోగములు హరించును.

జంబ్వాదిఘృతము

ఆదాయ శుష్కం జంబూనా మాఢకం సాధుకుట్టితం,
వల్కలస్య ద్రోణజలే పక్త్వా పాదావశేషితే. 26
దధిమస్తు గుడంచైవ ఘృతం పాతాళగారుడం,
ప్రస్థంప్రస్థం ప్రదాతవ్యం కల్కం కుడవ మావపేత్. 27
బిల్వం స మధుకం లోధ్ర మోచం పద్మం సకేసరం,
ద్రాక్షా కుటజబీజాని ధాతకీ కుసుమం తథా. 23
ఖర్జూరం నాగపుష్పంచ సమంగా దాడిమీఫలం,
పాఠా ముస్తాజమోదం చ చూత జంబూఫలం తథా. 29
కశేరుక కపిత్థం చ కారభిః పృశ్నిపర్ణికా,
ఏతైః పక్త్వా శ్శుభే భాండే ప్రయోజ్యం భిషగుత్తమైః. 30
రక్తపిత్తమతీసారం సరక్తంచాప్యసృగ్ధరం,
యోనిదోషాస్థిస్రావం రక్తార్శశ్చవినాశయేత్. (పూజ్యపాదీయే)

తా. ఆఢకప్రమాణ మెండిన నేరేడుపట్టను జిదియగొట్టి ద్రోణప్రమాణము నీళ్లు పోసి నాలవభాగముగ కషాయము గాచి అందు పెరుగుమీఁదిమీగడ, బెల్లము, ఆవు నెయ్యి, దూసరతీఁగెరసము అనువానిని దినుసు కొక్కొకప్రస్థము చొప్పున కలిపి పిదప నందు మారేడువరుగు, ఇప్పపువ్వు, లొద్దుగచెక్క, బూరుగుబంక, తామరయగరులు, ద్రాక్షపండు, కొడిసెపాలవిత్తులు, ఆరెపువ్వులు, ఖర్జూరపండు, సంపంగిపూలు, మంజిష్ఠ, దాడింబపండు, శిరుబొద్ది, తుంగముస్తెలు, అజామోదము, మామిడివరుగు, నేరేడుపలుకులు, నెమ్మటములు, వెలగపండు, ఇలిందవేరు, సక్కతోకపొన్న అనువాని కల్కమును దినుసుకు కుడవప్రమాణముచొప్పున కలిపి పక్వముగ వండి సేవించిన రక్తపిత్తము, రక్తాతిసారము, అసృగ్ధరము, యోనిదోషము, అస్థిస్రావము, రక్తార్శస్సు హరించును.

కుసుమరోగచికిత్స

జంబూదుంబరవల్కలం ఖదిరజాసారం ప్రసూనం తథా
నారికేళభవం చ కృష్ణకదళికందం తథా తండులం,

లాక్షాచూర్ణవిమిశ్రితం మధుయుతం రాత్రిస్థితం పాయయేత్,
గర్భాసృక్ప్రదరాస్రపిత్తసికతా మేహైర్భృశం పీడితాన్. 32
(మాధవనిదానే)

తా. నేరేడుచెక్క, మేడిచెక్క, చంద్రకొనలు, నారికడపుపువ్వు, నల్లయరటిగడ్డ, బియ్యము, లక్క- వీనిని సమభాగములుగ చూర్ణముచేసి తేనెలో గలిపి యొకరాత్రి యునిచి సేవించిన గర్భిణీస్త్రీయొక్క రక్తస్రావము, ప్రదరము (అనఁగా చీరవ్యాధులు), రక్తపిత్తము, సికతామేహము హరించును.

అస్థిస్రావలక్షణము

సీ. వసుధ విష్ణుక్రాంతరసము లవంగంబు జీలకఱ్ఱయు వండి సేవ నొకటి
మేడిచెక్కలపూటతోడ లవంగంబు నేలకి గూరిచి క్రోల నొకటి
వెస పైడిప్రత్తాకు రసజాతిఫలలవంగంబు లేలకి జీలకఱ్ఱ నొకటి
యేడుతాడులకల్లునేడు సేరులనూనె బెల్లంబుమిరియంబునెల్ల మూఁడు
గీ. సేరులును గూర్చి వేడ్కగ సేవ నొకటి
అరయ నేయౌషధంబైన ననుభవించి
పథ్యములు సేయ మానును దథ్యముగను
గౌటిలంబైన కుసుమరోగంబులెల్ల.
గీ. తమిదపిండిని జెన్నునఁ దడిపి కొన్ని
కుడుములుగ వండి యవియును గోవునేత
రాయపురికంచదారయు రమణతోడఁ
బానములు సేయఁ గుసుమరోగములు మాను.
ఉ. చిక్కనిజీడిగింజ లొక సేరును నోమపుపొట్టు సేరునుం
జక్కెర పాతకొబ్బెరయుఁ జయ్యన రెండును రెండుపావులుం
ద్రాక్ష కలంగపత్రమును దోరపుచిక్కుడుపత్రతోయముం
మక్కువ నేతితో గొనఁగ మానును గొంతలయెఱ్ఱజీరలున్.

అస్థిస్రావలక్షణము

శుభ్రం రక్తంవాథవా శారవర్ణ మచ్ఛం విస్రం యోనిజం స్రావమాహుః,
అస్థిస్రావం త్వస్థిమజ్జాపకర్షమాంత్రే ప్లీహస్యాచ్చోషశూలప్రదం చ. 33
(మాధవనిదానే)

తా. రక్తము తెల్లగగాని, లేక * శారవర్ణముగగాని, లేక తేటగగాని, గలదై

* శారవర్ణ మన—ఎచ్చగుపచ్చనిరంగు గల నీలవర్ణము.

దుర్గంధముగ యోనిమార్గముగ వెడలిన అస్థిస్రావ మనంబడును. ఇది యస్థులయందలి మజ్జ నాకర్షించి ప్రేగులయందు శోషను, శూలను గలుగం జేయును.

అస్థిస్రావనిదానము

భవే ద్రసావిదాహేన యథా తద్వర్ణమార్తవం,
తదస్థిస్రావ మాఖ్యాత మతికార్శ్య ప్రదర్శనమ్. 34

తా. స్త్రీకి రసవిదాహమువలన రక్తము రసవర్ణముగ వైలువెడలిన అస్థిస్రావ మనం బడును. దీనియం దధికముగ శరీరము గృశించును. (మఱియు అస్థిస్రావరోగమున జ్వరముగాని, లేక క్షయోపద్రవములుగాని, లేక శ్వాసముగాని, లేక మహోపద్రవంబులుగాని గలిగియుండిన యసాధ్యం బనియు, లేకుండిన సాధ్యం బనియు తెలియవలయును. మఱియు సాధ్యంబుగా నుండు అస్థిస్రావరోగము నివర్తించుటకై నాలుగుమాసములు పూర్ణచంద్రోదయమును సేవింపవలయును.)

శతావరీఘృతము

పచేద్ఘృతస్య ద్విప్రస్థం శతావర్యారసాఢకే,
ఆఢకం మహిషక్షీరం ప్రస్థం గోక్షురకం తథా. 35
ప్రస్థం చ మాషయూషస్య దత్వా కల్కీకృతైః ఘటే,
శారిబా మధుకం ద్రాక్షా చందనోశీరవత్సకైః 36
ముస్తయాచ మృణాళేన కాకోల్యాదిగణేన చ,
పరూష పద్మకింజల్క సమంగోత్పలకర్షకైః 37
సిద్ధేపూతే క్షిపే త్ప్రస్థం సితాయా మాక్షికస్య వా,
ఏతత్సమ్యక్ప్రయుంజీత ప్రదరేఽస్థిం వినిస్రుతౌ. 38
అంతర్దాహే రక్తపిత్తే క్షీణే రేతసి పైత్తకే,
మూత్రకృఛ్రక్షయోన్మాదే తృష్ణాయాం బృంహణం పరమ్. 39

తా. ఆవునెయ్యి ౨ ప్రస్థములు, పిల్లిపీచరవేళ్ళరసము ౨ ఆఢకములు, బఱ్ఱె పాలు ఆఢకము, పల్లేరురసము ౧ ప్రస్థము, మినుపకట్టు ౧ ప్రస్థము - ఇటుల వీని నెల్ల గట్టి బానలోఁ బోసి అందు గూడపాల, యష్టిమధుకము, ద్రాక్షపండు, శ్రీగంధము, వట్టివేరు, కొడిసెపాల, తుంగముస్తెలు, తామరతూండ్లు, కాకోల్యాదిగణములోఁ జెప్పఁబడిన ద్రవ్యములు, ఖర్జూరపండు, తామరకేసరములు, మంజిష్ఠ, నల్లకలువదుంపలు అను వానికల్కమును దినుసు కొక్కొకకర్షముచొప్పున గలిపి పక్వముగ గాచి వడియగట్టి అందు పంచదారగాని, తేనెగాని యొక ప్రస్థమును గలిపి సేవించిన ప్రదరము, అస్థిస్రావము, అంత

ర్దాహము, రక్తపిత్తము, క్షీణరేతోదోషము, పిత్తరోగము, మూత్రకృఛ్రము, క్షయము, ఉన్మాదము, దప్పి - వీనిని హరింపజేయుటయేగాక శరీరపుష్టిని సగా గలుగంజేయును.

ముసల్యాదికషాయము

ముసలీఖదిరామలకీ త్రికంటక జంబూత్వగ్వరీక్వాథః,
అస్థిస్రావం ప్రదరం ప్రవాహికాస్రపిత్తమాశునాశయతిద్రువమ్.
(ఆయుర్వేదే)

తా. నేలతాటిగడ్డలు, చంద్రచెక్క, ఉసిరికెపప్పు, పల్లేరు, నేరేడుచెక్క, పిల్లిపీచరవేరు - వీనిని సమభాగములుంగ దంచి కషాయము గాచి త్రాగిన అస్థిస్రావము, ప్రదరము, ప్రవాహిక, రక్తపిత్తము శీఘ్రముగ హరించును.

బలాదికషాయము

బలా ఛిన్నరుహా ధాత్రీ వల్కలం చారిమేదకం,
క్వాథోఽసృగ్ధరపిత్తాసృగస్థిస్రావనిషూదనః. (మతాంతరే) 41

తా. ముత్తపపులగము, తిప్పతీగె, ఉసిరికెపప్పు, తెల్లతుమ్మకొనలు - వీనిని కషాయముగాచి త్రాగిన ప్రదరము, రక్తపిత్తము, అస్థిస్రావము (తెల్లచీరరోగము) వీనిని హరింపంజేయును. (లేక ఆరెదొండవేరుగంధములో కొతిమెర్లు, పిప్పలి అనువాని చూర్ణము గాని, లేక యోగరాజగుగ్గులమునుగాని గలిపి సేవించిన అస్థిస్రావము హరించును.)

ఉ. తంగేడువేరుచెక్కయు నుదారత నల్లనిప్రత్తియాకులున్
సంగతి నుత్తరేణుపురసంబును నొక్కొకద్రవ్యమందునన్
వంగవిభూతి శర్కరయు పథ్యమరీచము గూర్చి సేవచే
తం గడువేగ మాను వసుధాస్థలి కాంతలచీరరోగముల్.

సీ. గొడ్డుకాకరచెట్టుగడ్డరసంబును జల్లయు వంగభస్మంబు నొకటి
కువలయంబును దుష్పికొమ్ముగంధంబును జల్లయువంగభస్మంబునొకటి
వెలసినతంగేడువిత్తులచూర్ణంబు చల్లయు వంగభస్మంబు నొకటి
మీఱిన యాదొండవేరును గొతిమెర్లు చల్లయు వంగభస్మంబు నొకటి

గీ. చెలఁగి యీయౌషధంబును సేవఁజేసి
పథ్యముగ నున్న మానును బరగ వేగ
వ్యాధులెల్లను ధరణి నవశ్యముగను
తేలువిష మెక్కి మంత్రాన దిగినయట్లు.

గీ. తాటిరేకులచూర్ణంబు తగినపంచ
దార మిరియంబు గూర్చియుఁ ద్రాగినపుడె
మీననేత్రలకడుపులలోన నున్న
పలువిధంబులఁ దెల్లజీరలు దొలంగు.

కుసుమరోగమునందు పథ్యము

ముద్గ గోధూమ షాష్టికశాలి జాంగలజారసాః,
పక్వకూష్మాండ పత్తూర పటోలం తండులీయకమ్. 42
ద్రాక్షా దాడిమ ఖర్జూరం ధాత్రీఫలఘృతం మధు,
ప్రదరే రక్తపిత్తేచ పథ్యవర్గ ముదాహృతమ్. (మాధవనిదానే) 43

తా. పెసరకట్టు, గోధుమలు, ౬౦ దినములకు పండినవడ్లు, జాంగలమాంసరసము, ముదురుగుమ్మడికాయ, పొన్నగంటికూర (కొయ్యతోటకూర), పొట్లకాయ, చిర్రికూర, ద్రాక్షపండు, దాడింబపండు, ఖర్జూరపండు, ఉసిరికెపండు, నెయ్యి, తేనె - ఇవి కుసుమ రక్తపిత్తరోగములయందు పథ్యకరంబులు.

పయసా ముద్గయూషేన భోజనంస్యాదసృగ్ధరే,
ఉదుంబరశలాటూని దుగ్ధం మధు పిబేత్తథా. 44
అసృగ్ధరవినాశాయ తథాసృక్పిత్తశాంతయే, (అన్యశాస్త్రే)

తా. పాలయుక్తముగ గాచఁబడిన పెసరకట్టు, ముదిరిన *మేడికాయలు, ఆవుపాలు, తేనె - ఇవి అసృగ్ధర పిత్తరోగములయందు హితకరంబులు.

కుసుమరోగమునం దపథ్యము.

కట్వమ్ల లవణ క్షార మత్స్య మద్య విదాహినః. 45
మాషా నిష్పావ తిలజ కుళుత్థం లశునం దధి,
ప్రదరే రక్తపిత్తేచా ప్యపథ్యమితి కథ్యతే. 46

తా. కారము, పులుసు, ఉప్పు, క్షారములు, మత్స్యములు, కల్లు, విదాహకర ద్రవ్యములు, మినుములు, అనుములు (చిక్కుడుకాయ), నువ్వులు, ఉలవలు, వెల్లుల్లిపాయ, పెరుగు - ఇవి ప్రదర, రక్తపిత్త, అస్థిస్రావరోగములయం దపథ్యకరంబులు.

యోనివ్యాపత్తినిదానము

వింశతి ర్వ్యాపదో యోనే ర్నిర్దిష్టా రోగసంగ్రహే,
మిథ్యాచారేణతాస్త్రీణాం ప్రదుష్టేనార్తవేన చ. 47

* ఇదే అత్తికాయ.

జాయంతేబీజదోషాచ్చదైవాచ్చశృణుతాః పృథక్, (ఆయుర్వేదే)

తా. యోనిదోషములు ౨౦ విధంబులని రోగసంగ్రహమునందు జెప్పంబడియున్నయది. ఇవి మిథ్యాహారవిహారములవలన, దుష్టరక్తమువలన, బీజదోషమువలన, దైవయోగమువలన స్త్రీలకు జనించును. వానిలక్షణంబులఁ బ్రత్యేకంబుగ వచించెదను.

సాఫేనిలముదావృత్తా రజః కృచ్ఛ్రేణ ముంచతి. 48
వంధ్యాం దుష్టార్తవాం విద్యా ద్విప్లుతాం నిత్యవేదనం,
పరిప్లుతాయాం భవతి గ్రామ్యధర్మేణరుగ్భృశమ్. 49
వాతలా కర్కశా స్తబ్ధా శూల నిస్తోదపీడితా,
చతసృష్వపిచాద్యాసు భవం త్యనిలవేదనాః. 50

తా. యోనివలన నార్తవము నుఱుగుతోఁగూడి కడుకష్టమువలన వెడలిన ఉదావర్త మనంబడును. ఆర్తవము దుష్టంబగుటవలన వంధ్య యనంబడును. ఎల్లప్పుడు వేదనగలిగియుండిన విప్లుత మనంబడును. మైథునమువలన కడుపీడ గలిగిన పరిప్లుత మనంబడును. - కాఠిన్యము, శూల గలిగియుండిన వాత మనంబడును. మఱియు పైఁజెప్పఁబడిన ఉదావర్త, వంధ్య, విప్లుత, పరిప్లుతములను నాలుగు యోనిరోగములయందు వాతవేదన గలిగియుండును.

సదాహం క్షీయతే రక్తం యస్యాస్సా లోహితక్షయా,
సవాతముద్వమేద్బీజం వామినీ రజసాన్వితమ్. 51
ప్రస్రంసినీ స్రంసతే తు క్షోభితా దుఃప్రజాయినీ,
స్థితం స్థితం హంతి గర్భం పుత్రఘ్నీ రక్తసంక్షయాత్. 52
అత్యర్థం పిత్తలాయోని ర్దాహపాకజ్వరాన్వితా,
చతసృష్వపిచాద్యాసు పిత్తలింగోచ్ఛ్రయో భవేత్. 53

తా. యోనివలన వేడిగ, అధికముగ రక్తమువెడలిన లోహితక్షయ మనంబడును. రజోయుక్తశుక్రము వాతయుక్తముగ స్రవించిన వామిని యనంబడును. యోనిస్థానమువలన నార్తవము భ్రష్టంబైన ప్రస్రంసిని యనంబడును. దీనియందు మర్దనవలన సగా బాగుగా స్రావము గలుగకుండును. దానంజేసి దుఃఖప్రసవమునకు కారణం బగును. యోనియందు రక్తక్షయమువలన గర్భము నిలువకుండిన పుత్రఘ్ని యనంబడును. యోని కడు దాహయుక్తమై పండి జ్వరయుక్తముగనుండిన పిత్తళ యనంబడును. పైఁజెప్పఁబడిన రక్తక్షయ, వామిని, స్రంసిని, పుత్రఘ్ని అనునాలుగు యోనిరోగములయందు పిత్తలక్షణంబులే యధికముగ గలిగియుండును.

అత్యానందాతసంతోషం గ్రామ్యధర్మేణ గచ్ఛతి,
కర్ణిన్యాం కర్ణికా యోనౌ శ్లేష్మాసృగ్భ్యాం ప్రజాయతే. 54

మైథునాచరణాత్పూర్వం పురుషా దతిరిచ్యతే,
బహుశ శ్చాతిచరణా తయోర్బీజం న విందతి. 55
శ్లేష్మలా పిచ్ఛిలాయోనిః కండూయుక్తాతిశీతలా,
చతసృష్వపిచాద్యాసు శ్లేష్మలింగోచ్ఛ్రియో భవేత్. 56

తా. దృఢమైథునమువలనసగా సుఖమును జెందకుండెడియోని అత్యానంద మనంబడును. యోనియందు కఫరక్తమువలన కమలముయొక్క మిద్దెవలె మాంసకందము గలిగిన కర్ణిక యనంబడును. పురుషునికి సురతమువలన సుఖము గలుగుటకుముందే ద్రవించి విరామమును జెందెడియోని చరణ మనంబడును. పలుమారు రతికేళిం దేలినను ద్రవింపక పురుషునికిబిదప ద్రవించెడియోని అతిచరణ మనంబడును. (చరణ అతిచరణదోషములుగల యోనియందు గర్భధారణము గలుగకుండును. జిడ్డుగ, కండూయుక్తముగ, కడుచల్లగ నుండుయోని శ్లేష్మల మనంబడును. పూర్వోక్త అత్యానంద, కర్ణిక, చరణ, అతిచరణములను నాలుగు యోనిరోగములయందు కఫలక్షణములే యధికముగ గలిగియుండును.)

అనార్తవా స్తనీ షండీ ఖరస్పర్శా తు మైథునే,
అతికాయగృహీతాయా స్తరుణ్యా స్త్వండినీ భవేత్. 57
వివృతాతిమహాయోని స్సూచీవక్త్రాతిసంవృతా,
సర్వలింగసముత్థానా సర్వదోషప్రకోపజా. 58
చతసృష్వపి చాద్యాసు సర్వలింగనిదర్శనం,
పంచాసాధ్యాభవంతిహ యోనయ స్సర్వదోషజాః. 59

తా. ఋతువు, స్తనములు లేక మైథునకాలమున గరగరగనుండు భగముగల స్త్రీ షండిని యనంబడును. యౌవనముగలస్త్రీకి స్థూలమైన లింగసంబంధమువలన యోనియండమువలె బైలువెడలిన అండిని యనంబడును. యోనిముఖము కడువివృతంబై యుండిన మహాయోని యనంబడును. కడుసంకుచితమైన ద్వారముగలయోని సూచీవక్త్ర మనంబడును. సర్వదోషములయొక్క ప్రకోపమువలన సర్వలక్షణంబులుంగలయోని సాన్నిపాతిక మనంబడును. మఱియు పూర్వోక్త షండిని, అండిని, మహాయోని, సూచీవక్త్రము అను నాలుగును యోనిరోగములలో సర్వదోషలక్షణంబులు గలిగియుండుటవలన నా నాలుగును, త్రిదోషమువలన జనించిన నైదవది యగు సాన్నిపాతికయోనిరోగంబును అసాధ్యంబులు.

కదంబాదికషాయము

కదంబమూలవల్కం చ ఖదిరాంగార మిశ్రితం,

మాసం నారీపిబేత్క్వాథం యోనిశూల నిపీడితా. (మాధవనిదానే)

తా. మొగులుకడిమివేరుపట్ట, చంద్ర, గుంటగలగర-వీనిని కషాయము గాచి యొకమాసము స్త్రీ త్రాగిన యోనిశూల హరించును.

రాస్నాశ్వగంధా వాసాభి శ్శృతం వా శూలనుత్పయః,
వాసోపకుంచికా జాజీ వచా రాస్నా చ చిత్రకమ్. 61
యవానీ సైంధవం క్షారం పిష్ట్వాయుక్తం ఘృతేన తు,
మర్మయోనిజశూలఘ్నం పేయముష్ణోదికాదిభిః. (మాధవనిదానే)

తా. సన్నరాస్నము, పెన్నేరుగడ్డ, అడ్డసరము-వీనిని పాలలో వైచి గాచి త్రాగినను, లేక అడ్డసరము, నల్లజీలకఱ్ఱ, జాజికాయ, వస, సన్నరాస్నము, చిత్రమూలము, ఓమము, సైంధవలవణము-వీని నుష్ణోదకముతో నూరి యందు నెయ్యి గలిపి త్రాగినను, మర్మస్థానములయందలి శూల, యోనిశూల హరించును.

పేటికామూల లేపాచ్చ యోనిర్భిన్నా ప్రశామ్యతి. 63

తా. పేటికామూలమును నూరి లేపనముజేసిన యోనిపగుళ్ళు మానును.

ఫలఘృతము

మంజిష్ఠా మధుకం కుష్ఠం త్రిఫలా శర్కరా బలా,
మేదా పయస్యా కాకోలీ మూలంచై వాశ్వగంధజమ్. 64
అజమోదా హరిద్రే ద్వే తథా కటుకరోహిణీ,
ఉత్పలం కుముదం ద్రాక్షా కాకోలౌ చందనద్వయమ్. 65
ఏతేషాం కార్షికై ర్భాగై ర్ఘృతప్రస్థం విపాచయేత్,
శతావరీరసం క్షీరం ఘృతాద్దేయం చతుర్గుణమ్. 66
సర్పిరేతన్నరః పీత్వా స్త్రీషు నిత్యం వృషాయతే,
పుత్రాన్సంజనయే న్నారీ మేధాఢ్యా న్ప్రియదర్శనాన్. 67
యాచైవాస్థిరగర్భాస్యా ద్యాచవా జనయే న్మృతం,
స్వల్పాయుషం వా జనయే ద్యాచకన్యాం ప్రసూయతే. 68
యోనిదోషే రజోదోషే పరిస్రావే చ శస్యతే,
ప్రజావర్ధన మాయుష్యం సర్వగ్రహనివారణమ్. 69
నామ్నా ఫలఘృతం హ్యేత దశ్విభ్యాం నిర్మితం పురా, (అశ్వినే)

తా. మంజిష్ఠ, అతిమధురము, చెంగల్వకోష్టు, త్రిఫలములు, పంచదార, ముత్తవపులగము, మేద, పిన్నపాల, తేలుమణివేరు, పెన్నేరుగడ్డ, అజామోదము, పసపు,

ఘ్రానిపసపు, కటుకరోహిణి, నల్లకలువగడ్డలు, తెల్లకలువగడ్డలు, ద్రాక్షపండు, కాకోళి, క్షీరకాకోళి, చందనము, రక్తచందనము-వీనిలో ప్రతిదానిని కర్షప్రమాణము గ్రహించి కల్కముజేసి ప్రస్థప్రమాణము నేతిలో గలిపి నేతికి నాలుగింతలు పిల్లిపీచరవేళ్ళరసము, పాలు గలిపి ఘృతము శేషించునటుల గాచి పురుషుఁడు సేవించిన వీర్యవృద్ధిగలవాఁడై ప్రతిదినము స్త్రీతో సంభోగముసేయును. మఱియు దీనిని గర్భస్రావము, మృతప్రసవము గలస్త్రీ, అల్పాయువుగల సంతానమును పుట్టించెడిస్త్రీ, కన్యకల ప్రసవించెడి స్త్రీ సేవించిన మేధ, సౌందర్యముగల పుత్రులం గనును. ఈఘృతము యోనిరోగము, రజోదోషము (పరిస్రావదోషము, సర్వగ్రహదోషములు)-వీనిని హరింపంజేసి సంతానవృద్ధిని, ఆయువును గలుగంజేయును. ఈఫలఘృతము అశ్వినీదేవతలవలన నిర్మింపంబడియెడిది.

సిద్ధార్థకాదిఘృతము

సిద్ధార్థకం వచా బ్రాహ్మీ శంఖపుష్పీ పునర్నవా. 70
పయస్యా త్రిఫలా కుష్ఠం తథా కటుకరోహిణీ,
శారిబా ద్వయయష్ట్యాహ్వ చోరకం సుమనోలతా. 71
వృషాపుష్పం సమంజిష్ఠా దేవదారు ర్మహౌషధం,
పిప్పల్యౌ భృంగరాజంచ నిశా శ్యామా సువర్చలా. 72
దశమూల మపామార్గ మశ్వగంధా శతావరీ,
జలద్రోణే పచే దేతా న్భాగై ర్ద్విపలకై రిమాన్. 73
తత్కషాయం పరిస్రావ్య ఘృతస్యార్ధాఢకే పచేత్,
పాచితం తద్ఘృతం యుక్త్వా గాయత్ర్యాచాభిమంత్రితమ్. 74
ద్విమాసగర్భిణీ నారీ షణ్మాసాదుపయోజయేత్,
సర్వజ్ఞం జనయే త్పుత్రం సర్వామయవివర్జితమ్. 75
అస్యప్రభావాత్కుక్షిస్థ స్ఫుటవాగ్వ్యాహరత్యపి,
యోనిదుష్టాశ్చ యానార్యో రేతో దుష్టాశ్చ యేనరాః. 76
వంధ్యాపి లభతేగర్భం శూరంపండితమానినం, (మాధవనిదానే)

తా. తెల్లావాలు, వస, మండూకబ్రహ్మి, శంఖపుష్పి, గలిజేరు, పిన్నపాల, త్రిఫలములు, చెంగల్వకోష్టు, కటుకరోహిణి, * గూడపాల, నల్లగూడపాల, అతిమధురము, చోరకము, జాజితీగె, అడ్డసరపుపువ్వులు, మంజిష్ఠ, దేవదారు, శొంఠి, పిప్పలి, గజపిప్పలి, గుంటగలగర, పసపు, నల్లతెగడ, సౌవర్చలవణము, దశమూలములు, ఉత్తరేణు, పెన్నేరు

* ఇదే సుగంధిపాల.

గడ్డ, పిల్లిపీచర-వీనిని దినుసుకు రెండుపలములచొప్పున దంచి ద్రోణప్రమాణ ముదకము పోసి కషాయము గాచి వడియగట్టి ఆఢకప్రమాణము నెయ్యిగలిపి ఘృతము శేషించునటులగాచి గాయత్రీమంత్రముతో నభిమంత్రించి గర్భముధరించిన రెండుమాసములుమొదలు లారవ మాసమువఱకు సేవించిన సర్వరోగవివర్జితురాలై సర్వజ్ఞుఁడైన పుత్రుని గనును. ఈఘృతముయొక్క ప్రభావమువలన గర్భమందలి శిశువుకు స్ఫుటమైనవాక్కు గలుగును. మఱియు నిది స్త్రీయొక్కయోనిరోగమును, పురుషునియొక్క శుక్రదోషమును హరింపం జేయును. మఱియు గొడ్రాలైనస్త్రీ గర్భముధరించి పండితుఁడగు కొమరుని గనును.

వచాద్యవలేహము

వచోపకుంచికా జాజీ కృష్ణావృషభ సైంధవమ్. 77
అజమోదా యవక్షార చిత్రకం శర్కరాన్వితం,
పిష్ట్వా ప్రసన్నయాలోడ్య ఖాదే త్తద్ఘృతభర్జితమ్. 78
యోనిపార్శ్వార్తిహృద్రోగ గుల్మార్శో వినివృత్తయే,

తా. వస, నల్లజీలకఱ్ఱ, జీలకఱ్ఱ, పిప్పళ్ళు, అడ్డసరము, సైంధవలవణము, అజామోదము, యవక్షారము, చిత్రమూలము, అనువానిచూర్ణమును నేతిలోవేయించిశర్కర గలిపి ప్రసన్నమను పేరుగల మద్యముయొక్క యనుపానముతోడ సేవించిన యోనిపార్శ్వభాగమునందలి శూల, హృద్రోగము, గుల్మము, అర్శస్సు-వీనిని హరింపంజేయును.

యోనికందనిదానము

దివా స్వప్నా దతిక్రోధా ద్వ్యాయామా దతిమైథునాత్. 79
క్షతాచ్చ నఖదంతాద్యై ర్వాతాద్యాః కుపితామలాః,
పూయశోణితసంకాశం లకుచాకృతిసన్నిభమ్. 80
ఉత్పద్యతేయదా యోనౌ నామ్నాకందస్సయోనిజః.(మాధవనిదానే)

తా. పగలు నిద్రించుట, కడుక్రోధమును, శ్రమను జెందుట, అతిమైథునమునందు బ్రవర్తించుట, నఖదంతాదులవలన యోనియందు గాయము దగులుట-ఈకారణములవలన యోనియందు వాతాదిదోషములు ప్రకోపించి చీము, రక్తము అనువానితో దుల్యమైనవర్ణము, నిమ్మపండుయొక్క ప్రమాణముగలదై గుండ్రముగనుండు మాంసపు యుంటలను గలుగంచేసిన నది యోనికంద మనంబడును.

వాతయోనికందలక్షణము

రూక్షం వివర్ణం స్ఫుటితం వాతకందం వినిర్దిశేత్. 81

తా. రూక్ష, వివర్ణముగలిగి పగిలియుండిన వాతయోనికందమని తెలియవలయును.

యోనికందచికిత్స

గైరికామ్రాస్థి జఠర రిజన్యం జినకట్ఫలాః,
పూరయే ద్యోనిమే తేషాం చూర్ణైః క్షౌద్రసమాన్వితైః. 82

త్రిఫలాయాః కషాయేణ సక్షౌద్రేణ చ సేచయేత్,
ప్రమదా యోనికందేన వ్యాధినా పరిముచ్యతే. 83

తా. కావిరాయి, మామిడిపప్పు, పసపు, సురమజాయి, కాయఫలము-వీనిని చూర్ణముజేసి తేనెలోఁగలిపి యోనియందు ధారణముజేసినను, లేక త్రిఫలకషాయముఁగో తేనె గలిపి సేచనముజేసినను యోనికందము హరించును.

ఆఖుతైలము

ఆఖోర్మాంసం సపది బహుశో సూక్ష్మఖండీకృతం త
త్తైలేపాచ్యం ద్రవతి నియతం యావదేతేన సమ్యక్,
తత్తైలాక్తం వసనమనిశం యోనిభాగే దధానా
సత్యం వ్రీడా జనక మబలా యోనికందం నిహంతి. 84

తా. ఎలుకమాంసముయొక్క సన్ననితునకల నూనెలోవైచి ద్రవించి తైలముతో గలియునవఱకుగాచి దానిలో వస్త్రము దడిపి యోనియందు ధరించిన లజ్జాకారక యోని కందము హరించును.

పిత్తజయోనికందలక్షణము

దాహరాగజ్వరయుతం విద్యా త్పిత్తాత్మకం తు తం,

తా. దాహయుక్తముగ, ఎఱ్ఱగ, తాపయుక్తముగ నుండిన పైత్తకయోనికందమని దెలియవలయును.

కఫజయోనికందలక్షణము

నీలపుష్పప్రతీకాశం కండూమంతం కఫాత్మకమ్. 85

తా. నీలపుష్పవర్ణముగ కండూయుక్తముగ నుండిన కఫజయోనికంద మని తెలి యవలయును.

సన్నిపాతజయోనికందలక్షణము

శర్వలింగసమాయుక్తం సన్నిపాతాత్మకం వదేత్,

తా. పూర్వోక్త వాత, పిత్త, కఫలక్షణయుక్తంబుగ నుండిన సన్నిపాతకయోని కంద మని తెలియవలయును.

గుడూచ్యాదివర్తి

గుడూచీ త్రిఫలా దంతి క్వాథేన పరిపేషితైః. 86
పిప్పలీ మరిచై ర్మాషై శ్శతాహ్వా కుష్ఠ సైంధవైః,
వర్తిస్తుల్యా ప్రదేశిన్యా ధార్యా యోనివిశోధినీ. 87

తా. తిప్పతీఁగె, త్రిఫలములు, దంతివేరు-వీనికషాయముతో పిప్పళ్ళు, మిరియాలు, ఉద్దులు, పిల్లిపీచర, చెంగల్వకోష్టు, సైంధవలవణము అనువానిని నూరి వస్త్రమునకు బట్టించి జుట్టున వ్రేలులావంత వర్తిజేసి యోనియందు ధరించిన యోనిరోగము హరించి యోని స్వచ్ఛముగ నగును.

పిష్టజంబూకలేపము

పిష్టజంబూక సంపిష్టం పక్వం తింతిండిసంయుతం,
లేపమాత్రేణ నారీణాం యోనికందహరం పరమ్. 88

తా. పిష్టజంబూకమును (పీతలోధ్రమును) దంచి చూర్ణముజేసి చింతపండులో గలిపి పక్వముగ వండి యోనిపైఁబూసిన యోనికందము హరించును.

గర్భపాతనిదానము

భయాభిఘాత తీక్ష్ణోష్ణపానాశన నిషేవణాత్,
గర్భః పతతి రక్తస్య సశూలం దర్శనం భవేత్. (ఆయుర్వేదే) 89

తా. భయము, అభిఘాతము-వీనిం జెందుట, తీక్ష్ణము, ఉష్ణముగలయన్నోదకముల సేవించుట-ఈకారణములవలన శూలయుక్తముగ గర్భస్రావము, రజోదర్శనము గలుగును.

గర్భస్రావపాతనకాలము

ఆచతుర్థా త్తతోమాసా త్ప్రస్రవే ద్గర్భవిద్రవః,
తతస్థిరశరీరస్య పాతః పంచమషష్ఠయోః. 90

తా. నాలుగుమాసములవఱకు గర్భము ద్రవముగ నుండును. ఇది స్రవించిన స్రావ మనంబడును. ఐదవ, లేక ఆరవమాసమున గర్భము కఠినంబుగనుండును. ఇది పడిన గర్భపాత మనంబడును.

గర్భస్రావకారణము

గర్భోఽభిఘాత విషమాసనపీడనాద్యైః
పక్వంద్రుమాదివ ఫలం పతతి క్షణేన. 91

తా. అభిఘాతము, విషమముగ గూర్చుండుట, పీడ మొదలగుకారణములవలన "పక్వమైన ఫల మొకింత యభిఘాతమువలన వృక్షముననుండి పడుచందంబున, గర్భము స్వస్థానమునందుండి తత్క్షణమున పతనం బగును."

గర్భపాతోపద్రవములు

ప్రస్రంసమానే గర్భేస్యా ద్దాహ శ్శూలశ్చ పార్శ్వయోః,
పృష్ఠరుక్ప్రదరానాహౌ మూత్రసంగశ్చ జాయతే. 92

తా. గర్భస్రావకాలంబున దాహము, పార్శ్వ, పృష్ఠములయందు శూల, ప్రదరము, ఆనాహము, మూత్రప్రతిబంధము అను నుపద్రవంబులు గలుగును.

స్థానాంతరగతగర్భోపద్రవము

స్థానాత్స్థానాంతరే తస్మి న్ప్రయాత్యపి చ జాయతే,
ఆమపక్వాశయాదౌ తు క్షోభపూర్వావ్యుపద్రవాః. 93

తా. గర్భము స్వస్థానముననుండి చలించి యితరస్థానగతంబైన ఆమ, పక్వాశయములయందు క్షోభపూర్వకమైన యుపద్రవములు గలుగును.

ప్రతిమాసగర్భౌషధములు

మధుకం శిగ్రుబీజం చ పయస్యాసురదారు చ,
అశ్మంతకః కృష్ణతిలా స్తామ్రవల్లీ శతావరీ. 94
వృక్షాదనీ పయస్యా చ లతాచోత్పల శారిబా,
అనంతా శారిబా రాస్నా పద్మా మధుకమేవ చ. 95
బృహతీద్వయకాశ్మర్యః క్షీరిశృంగా స్త్వచో ఘృతమ్,
పృశ్నిపర్ణీ బలా శిగ్రు శ్వదంష్ట్రా మధుపర్ణికా. 96
శృంగాటకం బిసం ద్రాక్షా కసేరు మధుకం సితా,
సప్తైతా న్పయసా యోగా న్నర్ధశ్లోకసమాపనాత్. 97
క్రమాత్స ప్తసు మాసేషు గర్భే స్రవతి యోజయేత్,
వాక్యమ్. ఏతా ఓషధయః కర్షమితాశ్శీతతోయేన సంపిష్య పలమితేన దుగ్ధే నాలోడితాః పాతవ్యాః. 98

తా. ప్రథమమాసమున గర్భపాతము గలిగిన అతిమధురము, మునగవిత్తులు, క్షీరకాకోళి, దేవదారు అనుపానిని, రెండవమాసమున అశ్మంతకము, నల్లనువ్వులు, మంజిష్ఠ, పిల్లిపీచర అనుపానిని, మూడవమాసమున బదనిక, క్షీరకాకోళి, నల్లకలువ, సుగంధిపాల అనుపానిని, నాలవమాసమున దురదగొండి, సుగంధిపాల, సన్నరాస్నము, ముణుగుదామర, అతిమధురము అనుపానిని, ఐదవమాసమున చిన్నములక, పెద్దములక, నేలగుమ్ముడు, శృంగాటకశృంగి, దాల్చిని, నెయ్యి అనుపానిని, ఆరవమాసమున కోలపొన్న, ముత్తవపులగము, మునగ, పల్లేరు, గుమ్ముడు అనుపానిని, ఏడవమాసమున పరికెగడ్డ, తామరతూండ్లు,

ద్రాక్షపండ్లు, కచోరములు, అతిమధురము, శర్కర అనువానిని, ప్రతిమాసమున కొక కర్షప్రమాణము చొప్పున నెచ్చించి శీతోదకముతో నూరి పలమెత్తు పాలలో గలిపి త్రాగిన గర్భపాతము గలుగకుండును.

గర్భపాతమునకు లజ్జాళుకాదికషాయము

లజ్జాళు ర్ధాతకీపుష్ప ముత్పలం మధులోధ్రకం,
జలస్థయాస్త్రియాపీతం గర్భపాతం నివారయేత్. (మాధవనిదానే)

తా. అంతరదామర, ఆరెపువ్వు, నల్లకలువ, అతిమధురము, లొద్దుగ-వీని కషాయముగాచి స్త్రీని నీళ్ళలో గూర్చుండబెట్టి పానముచేయించిన గర్భపాతము హరించును.

గర్భపాతమునకు శర్కరాదియోగము.

శర్కరాబిసతిలంసమాంశకం మాక్షికేనసహాభక్ష్యతేయదా,
నాస్తి గర్భపతజోద్భవం భయం పాపభీతిరివ తీర్థసేవయా. 100

తా. శర్కర, తామరతూండ్లు, నువ్వులు-వీనిని సమభాగములుగ నూరి తేనెయనుపానముతోడ భక్షించిన తీర్థసేవన జేయువారలకు పాపభీతి లేకుండుచందంబున గర్భపాతభీతి గలుగకుండును.

గర్భచలనమున హ్రీబేరాదికషాయము

హ్రీబేరాతివిషా ముస్తా మోచశక్త్రైశ్శృతంజలం,
దద్యాద్గర్భే ప్రచలితే ప్రదరే కుక్షిరుజ్యపి. 101

తా. వట్టివేరు, అతివస, తుంగముస్తెలు, బూరుగబంక, కొడిసెపాలవిత్తులు-వీనిః కషాయము గాచి త్రాగిన గర్భచలనము, ప్రదరము, శూల హరించును.

మూఢగర్భలక్షణము

మూఢః కరోతి పవనః ఖలు మూఢగర్భం
శూలం చ యోనిజఠరాదిషు మూత్రసంగమ్. 10

తా. కుంఠితగతిగలవాతము యోని, కడుపు అనువానియందు శూలను, మూత్ర ప్రతిబంధమును గలుగంజేయుటవలన గర్భము బైలువెడలకుండును. ఇదియ మూఢగర మనంబడును.

మూఢగర్భగతి, తద్భేదములు

భుగ్నోఽనిలేన విగుణేన తతస్సగర్భ
స్సంఖ్యామతీత్య బహుధా సముపైతి యోనిం,
ద్వారం నిరుధ్య శిరసా జఠరేణ కశ్చి
... 1

ఏకేన కశ్చిదపరస్తు భుజద్వయేన
తిర్యగ్గతో భవతి కశ్చి దవాఙ్ముఖోఽన్యః,
పార్శ్వాపవృత్తగతిరేతి తథైవ కశ్చి
దిత్యష్టధా గతిరియం హి పరా చతుర్ధా. 104
సంకీలకః ప్రతిఖురః పరిఘోఽథ బీజ
స్తేషూర్ధ్వబాహుచరణై శ్శిరసాచ యోనిం,
సందీచయో భవతి కీలకవత్సకీలో
దృశ్యైః ఖురైః ప్రతిఖురస్సహికాయసంగీ. 105
గచ్ఛేద్భుజద్వయశిరా స్సచ బీజకాఖ్యో
యోనౌ స్థిత స్సపరిఘః పరిఘేన తుల్యః. (ఆయుర్వేదే) 106

తా. విగుణవాతమువలన గర్భము విపరీతమై అడ్డమై అనేకవిధములుగ యోని ద్వారముల ,జెందును. అది ముఖ్యముగ నెనిమిదివిధంబులు. ఎట్లనిన—గర్భము యోనిముఖ మును మస్తకమువలననడ్డగించుట, ఉదరముచే నడ్డగించుట, శరీరము పొర్లుటచే సంకు చిత దేహముగలదై యడ్డగించుట, ఒకభుజముతోగాని, లేక రెండుభుజములతో గాని యడ్డగించుట, అడ్డమైన ముఖముగలదై యడ్డగించుట, అధోముఖమై యడ్డగించుట, పార్శ్వభంగమువలన మళ్ళినగతిగలదై యడ్డగించుట-ఈప్రకారముగ యోనిముఖము నకు గర్భమువలన ఎనిమిదివిధములైన గతులు గలుగును. (రెండవప్రకారముగ గతిగల గర్భమును వచించెదను.) గర్భమునకు సంకీలకము, ప్రతిఖురము, పరిఘము, బీజము అను నాలుగువిధములైన గతులు గలుగును. అందు గర్భము హస్తపాదముల పొడవుగ నునిచి కొని శిరమును ముందుగ జేసికొని యోనిముఖమును జెంది గూటమువలె ద్వారమునం దుండిన సంకీలకమనియు, హస్తపాదములు గొరిసెలవలె బైట గనుపించుచు తక్కిన శరీరము లోననే దగులుకొనియుండిన ప్రతిఖురమనియు, రెండుభుజములు, తల ముందుగ గలదై దగులుకొనియుండిన బీజకమనియు, గడియవలె యోనిముఖమునం దడ్డపడి యుండిన పరిఘమనియు తెలియవలయును.

అసాధ్యమూఢగర్భలక్షణము

అపవిద్ధశిరాయా తు శీతాంగీ నిరపత్రపా,
నీలోద్ధితసిరాహంతి సాగర్భం సచ తాం తథాః. 107

తా. మెడవిరిగినటుల నిలువకుండుట, శరీరము చల్లగనుండుట, ప్రజ్ఞలేకుండుట, ప్రక్కలయందు పచ్చనివర్ణము లేక నీలవర్ణముగల సిరలు వ్యాపించియుండుట - ఇట్టి

లక్షణములు గల గర్భిణిగాని, లేక దానియొక్క గర్భముగాని మృతిచెందు నని తెలియ వలయును.

గర్భమృతలక్షణము

గర్భాస్పందనమావీనాం ప్రణాశశ్శ్యావపాండుతా,
భవేదుచ్ఛ్వాసపూతిత్వం శూనతాంతర్మృతే నిశౌ. 108

తా. గర్భము చలింప కుండుట, ప్రసవవేదన నిలుచుట, ఒడలు కపిలవర్ణముగ గాని, లేక తెల్లవర్ణముగ గాని యుండుట, శ్వాసోచ్ఛ్వాసములయందు దుర్గంధము వేయుట, కడుపుబ్బుట-ఈలక్షణములవలన లోన గర్భము మృతి చెందిన దని తెలియవలయును.

గర్భమరణహేతువు

మానసాగం తు భిర్మా తు రుపతాపైః ప్రపీడితః,
గర్భో వ్యాపద్యతే కుక్షౌ వ్యాధిభిశ్చ ప్రపీడితః. 109

తా. మాతయొక్క మానసిక, ఆగంతుకదుఃఖములవలన గాని, లేక వ్యాధివలన గాని, గర్భపీడగలిగి గర్భము గర్భాశయమున మృతి జెందును.

అసాధ్యగర్భిణీలక్షణము

యోనిసంవరణం సంగః కుక్షౌ మక్కల్లఏవచ,
హన్యు స్త్రియం మూఢగర్భే యథోక్తాశ్చాప్యుపద్రవాః. 110

తా. వాయువుయొక్క సంబంధమువలన యోని సంకోచంబగుట, ప్రక్కల యందు గర్భము దగులుకొనియుండుట, మక్కల్లశూల, ఆక్షేపకము, కాసము, శ్వాసాద్యుపద్రవములు గలుగుట-ఈలక్షణములు గల గర్భిణి మృతిచెందునని తెలియవలయును.

వికృతాకృతిగర్భలక్షణము

ఋతుస్నాతా తు యానారీ స్వప్నే మైథునమాచరేత్,
ఆర్తవం వాయురాదాయ కుక్షౌ గర్భం కరోతి హి. 111
మాసిమాసి వివర్ధేత గర్భిణ్యా గర్భలక్షణం,
కలలం జాయతే తస్యా వర్జితం పైతృకైర్గుణైః. 112
సర్పవృశ్చిక కూశ్మాండ వికృతాకృతయశ్చయే,
గర్భాస్త్వేతే త్రయశ్చైవ జ్ఞేయాః పాపకృతో భృశమ్. 113

తా. ఋతుస్నానము జేసినదినమున మైథునము జేయఁబడినటుల స్వప్నముగాం చెడిస్త్రీయొక్క వాతము రక్తమును గ్రహించి ప్రక్కలయందు గర్భమువలె పిండాకృతిగం జేసి ప్రతిమాసమున వృద్ధింజెందింపుచు సర్వగర్భలక్షణయుక్తంబుగ సేయును. ఐనను దాని

యందు పితృగుణసంబంధంబు లగు అస్థులు, వెంట్రుకలు మొదలగునవి లేకుండుటం జేసి సర్పము, తేలు, గుమ్మడుకాయ మొదలగువానిలో నేదైన నొకదానియొక్క యాకారముగలదిగ నగును. ఈమూఁడాకృతులు గలగర్భము పాపకృతం బని దెలియందగును.

యోనిసంవరణలక్షణము

వాతలాన్యన్నపానాని గ్రామ్యధర్మం ప్రజాగరం,
అత్యర్థం సేవమానాయా గర్భిణ్యా యోనిమార్గజః. 114
మాతరిశ్వా ప్రకుపితో యోనిద్వారస్య సంవృతిం,
కురుతే రుద్ధమార్గత్వా పునరంతర్గతోఽనిలః. 115
నిరుణద్ధ్యాశయద్వారం పీడయ న్గర్భసంస్థితిం,
నిరుద్ధవదనోచ్ఛ్వాసో గర్భశ్చాశు విపద్యతే. 116
ఉచ్ఛ్వాస రుద్ధ హృదయాం నాశయత్యథ గర్భిణీం,
యోనిసంవరణం నామ వ్యాధిమేతం ప్రచక్షతే. 117
అంతకప్రతిమం ఘోరం నారభేత్తు చికిత్సితుం, (మాధవనిదానే)

తా. వాతకర అన్నపానములు, మైథునము, జాగరణము అనువానిని మిక్కుటముగ గర్భిణి సేవించుటవలన యోనిమార్గమునందు వాతము ప్రకోపించి యోనిముఖమును సంకుచితముగ జేసి దానివలన లోనం బ్రవేశించి గర్భాశయముఖము నడ్డగించి పీడను గలుగంజేయును. దానివలన గర్భముయొక్క నోరును ముక్కు నడ్డగింపంబడి శ్వాసోచ్ఛ్వాసములు వెడలక గర్భముచేని, లేక గర్భిణియొక్క శ్వాసోచ్ఛ్వాసములు బంధింపఁబడుటవలన గర్భిణిచేని నశింపంజేయును. ఈరోగమును యోనిసంవరణ మని వచించెదరు. ఇది యమునితో తుల్యంబగుటచే చికిత్సానర్హంబు.

వాతసంకుచితగర్భలక్షణము

వాతేన గర్భసంకోచా త్ప్రసూతిసమయేపి వా. 118
గర్భం నజనయే న్నారీ తస్యాశ్శృణు చికిత్సితం,
కుట్టయే న్ముసలేనైషా కృత్వా ధాన్య ములూఖలే. 119
విషమంచాసనం యానం సేవేత ప్రసవార్థినీ,

తా. ప్రసవకాలమున వాతమువలన గర్భము సంకోచమును జెంది ప్రసవముగాకుండిన రోటిలో ధాన్యముచేసి రోకలితో చాలాకాలమువఱకు దంచునటులం జేయవలయును. మఱియు విషమమైనయానసమును సేవించునటులం జేయవలయును.

కృష్ణాదిలేపము

కృష్ణా వచాచాపి జలేన పిష్ట్వా సైరండతైలాఖలునాభిలేపాత్

సుఖప్రసూతిం కురుతేఽంగనానాం నిపీడితానాం బహుభిః ప్రమాదైః.

తా. పిప్పళ్ళు, వస వీని నుదకముతో నూరి అం దాముదము గలిపి బొడ్డుపై లేపనము జేసిన కడుప్రమాదమువలన మిక్కుటముగ పీడజెందుచుండు స్త్రీ సుఖముగ ప్రసవించును.

మాతులుంగాదిలేపము

మాతులుంగస్యమూలఞ్చ తు మధుకం సంయుతం తథా,
ఘృతేన సహితం పీత్వా సుఖం నారీ ప్రసూయతే. 121

తా. మాదీఫలపువేరు, అతిమధురము అనువానిచూర్ణమును నేతిలో గలిపి త్రాగిన స్త్రీసుఖముగ బ్రసవించును.

ఇక్షుమూలబంధము

ఇక్షోరుత్తరమూలం నిజతనుమానేన తంతునా బధ్వా,
కటివిషయే గర్భవతీ సుఖేన సూతే విలంబతేనాపి. 122

తా. చెఱకుయొక్క ఉత్తరపుతట్టువేరును తనంత పొడవుగలనూలుతో బంధించి నడుమునందుగట్టుకొనిన ఆలస్యములేక స్త్రీ సుఖముగ బ్రసవించును.

సుఖప్రసవము

తాళస్యచోత్తరం మూలం స్వప్రమాణేన తంతునా,
బధ్వా కట్యాం తు నియతం సుఖం నారీ ప్రసూయతే. 123

తా. తాటిచెట్టుయొక్క ఉత్తరపుతట్టువేరును తనంతపొడవుగల నూలుతో బంధించి నడుమునందు గట్టికొనిన స్త్రీసుఖముగ బ్రసవించును.

అపామార్గబంధము

ప్రత్యక్పుష్ప్యాః పారిభద్రస్యయద్వా
మూలంయద్వా కాకజంఘా సముత్థం,
కట్యాం బద్ధం యోషితాం సత్ప్రసూతిం
యోగే యుక్త్వా సంహృతం సాధుకుర్యాత్. 124

తా. తెల్లయుత్తరేణువేరు, వేపవేరు, వెలుమసంధివేరు అనువానిలో దేనినైగాని శుభవారనక్షత్రయోగములయందు దెచ్చి నడుమునందు గట్టికొనిన స్త్రీ సుఖముగ బ్రసవించును.

గర్భోద్ధరణవిధి

హస్తేన సర్పిషాక్తేన యోనేరంతర్గతేన సా,
మృతేతు గర్భే గర్భిణ్యా యోనౌ శస్త్రం ప్రవేశయేత్. 125

శస్త్రశాస్త్రార్థనిపుణా లఘుహస్తాభయోజ్ఝితాః, (ఆయుర్వేదే)

తా. గర్భమున శిశువు మృతిజెందిన శస్త్రశాస్త్రార్థనిపుణుఁడు, హస్తలాఘవము ఁడు నగువైద్యుఁడు హస్తమునకు నెయ్యినిబూసికొని భయవిహీనుఁడై శస్త్రమును యందు బ్రవేశింపఁ జేసి మృతగర్భమును ఛేదింపవలయును.

సచేతనం తు శస్త్రేణ న కథంచన దారయేత్. 126
సదార్యమాణో జననీ మాత్మానంచాపి మారయేత్,
నోపేక్షేత మృతం గర్భం ముహూర్తమపి పండితః. 127
సచాశు జననీం హంతి ప్రభూతాన్నం యథా పశుం,

తా. గర్భస్థశిశువు జీవించియుండిన సాహసాదులచే ఛేదింపఁజనదు. అటుజేసిన వు, గర్భిణీస్త్రీ నశించెదరు. మఱియు మృతగర్భమును బుద్ధిమంతుఁ డగువైద్యుఁడు కాలంబైన నుపేక్షింపఁ జనదు. ఏలనిన, మిక్కుటముగ పశువుచే భుజింపఁబడిన న్నము జీర్ణముగాక దానిం జంపుచందంబున శిశువు గర్భిణిని జంపును.

మృతగర్భచ్ఛేదనవిధి

యద్యదంగం హి గర్భస్య యోనౌ సజ్జతి తద్భిషక్. 128
సమ్యగ్వినిర్హరేచ్ఛిత్వా రక్షేన్నారీం ప్రయత్నతః,

తా. యోనిద్వారమున దగులుకొనియుండు మృతశిశువుయొక్క అంగముల జాగ ఁడై ఛేదించి వెలిపరచి స్త్రీని రక్షింపవలయును.

సూతికారోగనిదానము

అంగమర్దో జ్వరః కంపః పిపాసా గురుగాత్రతా. 129
శోథ శ్శూలాతిసారౌ చ సూతికారోగలక్షణం,
మిథ్యోపచారా త్సంక్లేశాద్విషమాజీర్ణభోజనాత్. 130
సూతికాయాశ్చ యేరోగా జాయంతే దారుణాస్తుతే,
వాయుః ప్రకుపితః కుర్యా త్సంరుధ్య రుధిరం చ్యుతమ్. 131
సూత్యాస్తు హృచ్ఛిరో వస్తి శూలం మక్కల్లసంజ్ఞకం,
జ్వరాతిసార శోథాశ్చ శూలానాహ బలక్షయాః. 132
తంద్రారుచి ప్రసేకాద్యాః కఫవాతామయోద్భవాః,
కృచ్ఛ్రసాధ్యాహి తే రోగాః క్షీణమాంసబలాగ్నితః. 133
తే సర్వే సూతికానామ్నా రోగాస్తే చాప్యుపద్రవాః,

తా. ఒడలునొప్పి, జ్వరము, వణకు, దప్పి, శరీరమున జిరువు, వాపు, శూల, విరేచనములు- ఈలక్షణములు గలిగిన సూతికా (బాలింత)రోగ మని తెలియవలయును. మఱియు బాలింత యగు స్త్రీకి అన్యథోపచారములం జేయించుటవలనగాని, క్లేశమువలనగాని, లేక దుష్టాన్నపానములవలనగాని, విషమాశనము, అజీర్ణభోజనము మొదలగు వాని సేవనవలనగాని కడుభయంకరమైన సూతికారోగము జనించును. మఱియు నీసూతికారోగంబున వాతము ప్రకోపించి స్వస్థానమువలన విడువఁబడినరక్తము నడ్డగించి బాలింతయొక్క హృదయము, మస్తకము, పొత్తికడుపు అనువానియందు శూలను గలుగంజేయును. ఈశూల మక్కల్లక మనుపేరం బరగును. మఱియు జ్వరము, విరేచనములు, వాపు, శూల, కడుపుబ్బరము, అశక్తత, కఫవాతరోగములవలన గలిగిన తంద్ర అన్నద్వేషము, నోటిలోనీ రూరుట-ఇట్టివికారంబులు గలిగిన కఫవాతమువలన సూతికారోగ మని తెలియవలయును. అందు మాంసము, బలము, అగ్ని క్షీణించియుండిన కష్టసాధ్యంబులు. ఇవియన్నియు సూతికారోగములనియు, సూతికోపద్రవము లనియు తెలియందగును.

సూతికారోగసామాన్యచికిత్స

సూతికారోగశాంత్యర్థం కుర్యా ద్వాతహరీం క్రియామ్. 134

తా. సూతికారోగము శమించుటకై వాతనాశకరచికిత్సం జేయవలయును.

అమృతాదికషాయము

అమృతానాగరసహచర భద్రోత్కటపంచమూలకంజలదః,
శృతశీతం మధుయుక్తం శమయత్యచిరేణ సూతికాతంకమ్. 135

తా. తిప్పతీగె, శొంఠి, ములుగోరింట, వావిలి, లవంగపట్ట, పంచమూలములు, తుంగముస్తెలు—వీనిని కషాయము గాచి చల్లార్చి యొకింత తేనె గలిపి త్రాగిన తత్క్షణమున సూతికారోగము హరించును.

దేవదార్వాదికషాయము

దేవదారు వచా కుష్ఠం పిప్పలీ విశ్వభేషజం,
కట్ఫలం ముస్త భూనింబ తిక్తా ధాన్యహరీతకీ. 136
గజకృష్ణా చ దుస్స్పర్శా గోక్షురం ధన్వయాసకం,
బృహత్యతివిషా ఛిన్నా కర్కటం కృష్ణజీరకమ్. 137
సమభాగాన్వితై రేతై స్సింధురామఠసంయుతైః,
క్వాథ మష్టావశేషం తు ప్రసూతాం పాయయేత్ స్త్రియమ్. 138
శూల కాస జ్వర శ్వాస మూర్ఛా కంప శిరోర్తిభిః,
యుక్తం ప్రలాప తృడ్దాహ తంద్రాతీసార వాంతిభిః. 139

నిహంతిసూతికారోగం వాతపిత్తకఫాన్వితం, (సిందూరమణిదర్పణే)

తా. దేవదారు, వస, చెంగల్వకోష్టు, పిప్పళ్ళు, శొంఠి, గుమ్ముడుతేకు, తుంగముస్తెలు, నేలవేము, కటుకరోహిణి, ధనియాలు, కరక్కాయ, గజపిప్పలి, రేగటిదూల, పల్లేరు, దురదగొండి, నేలములక, అతివస, తిప్పతీగె, కర్కాటకశృంగి, నల్లజీలకఱ్ఱ-వీనిని సమభాగములుగ దంచి అష్టావశేషముగ కషాయము గాచి అందు సైంధవలవణము, నేతిలో పొంగించఁబడిన ఇంగువ గలిపి బాలింత త్రాగిన శూల, కాసము, జ్వరము, శ్వాసము, మూర్ఛ, వణకు, తలనొప్పి, వదరుట, దప్పి, దాహము, తంద్ర, అతిసారము, వాంతులు అనువానితోఁ గూడియుండు సూతికారోగమును, త్రిదోషజనిత సూతికారోగమును హరింపంజేయును.

వజ్రకాంజికము

పిప్పలీ పిప్పలీమూలం చవ్యం శుంఠీ యవానికా. 140
జీరకేద్వే హరిద్రే చ బిడా సౌవర్చలం తథా,
ఏతై రేవౌషధైః పిష్టై రారనాళం విపాచయేత్. 141

ఆమవాతహరం వృష్యం కఫఘ్నం వహ్నిదీపనం,
వజ్రకం కాంజికం నామ స్త్రీణా మగ్నివివర్ధనమ్. 142
సూతికారోగశమనం శూలఘ్నం క్షీరవర్ధనం,

తా. పిప్పలి, మోడి, చవ్యము, శొంఠి, ఓమము, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, పసపు, మ్రానిపసపు, బిడాలవణము, సౌవర్చలవణము-వీనిని దంచి సమముగ గలిపి కాచి స్త్రీ త్రాగిన ఆమవాతము, కఫము, బాలింతరోగము, శూల-వీనిని హరింపంజేయుటయేగాక వీర్యవృద్ధిని, అగ్నిదీపనమును, స్తనములయందు పాలయొక్క వృద్ధిని గలుగఁజేయును.

గర్భవిలాసరసము

రస గంధక తుత్థం చ త్ర్యహం జంబీర మర్దితమ్. 143
త్రిర్భావితం త్రికటునా దేయం గుంజా చతుష్టయం,
గర్భిణ్యా శ్శూలవిష్టంబ జ్వరాజీర్ణేషు కేవలమ్. (ఆయుర్వేదే)

తా. రసము, గంధకము, మైలుతుత్థము-వీనిని శుద్ధిజేసి సమభాగములుగ ఖల్వములో నునిచి నిమ్మపండ్లరసముతో మూడుదినములు మర్దించి పిదప త్రికటుకకషాయముతో మూడుభావనలుచేసి నాలుగుగురిగింజలయెత్తును సేవించిన గర్భిణీశూల విష్టంభము, జ్వరము, అజీర్ణము హరించును.

గర్భచింతామణిరసము

జాతీఫలం టంకణం చ వ్యోషం దైత్యేంద్ర రక్తకం,

తచ్చూర్ణం సమభాగేన మర్దితం ప్రహరద్వయమ్ 145
జంబీరరసయోగేన వటీం కుర్యా ద్విచక్షణః,
గుంజాద్వయం ప్రమాణేన కృత్వా వైద్యః ప్రయత్నతః. 146
ఆర్ద్రికస్య రసేనైవ భక్షయే దుష్ణవారిణా,
నిహంతి సూతికారోగం భాస్కర స్తిమిరం యథా. 147

తా. జాజికాయ, వెలిగారము, త్రికటుకములు, బలురక్కసి, కొడిసె, కుంకుమపువ్వు-వీనిచూర్ణమును సమభాగములుగ ఖల్వములో నునిచి రెండుర్ఝాములు నిమ్మపండ్లరసముతో మర్దించి రెండుగురిగింజలంత మాత్రలు జేసి అల్లపురసముతోగాని, లేక ఉష్ణోదకానుపానముతోగాని సేవించిన సూర్యుఁ డుదయించుటచే నంధకారము దొలంగు భంగి సూతికారోగము దొలంగును.

రసం తాళం తథా లోహం ప్రత్యేకం కర్షమాత్రకం,
కర్షత్రయం తథాచాభ్రం కర్పూరం వంగ తామ్రకం. 148
జాతీఫలం తథా వ్యోషం గోక్షురం చ శతావరీ,
బలాతిబలయో ర్మూలం ప్రత్యేకం తోలకం శుభమ్. 149
వారిణా వటికాకార్యా ద్విగుంజఫలమానతః,
సన్నిపాతం నిహంత్యాశు స్త్రీణాంచైవ విశేషతః. 150
గర్భిణ్యాజ్వరదాహం చ ప్రదరం సూతికామయం, (మతాంతరే)

తా. శుద్ధిజేసిన రసము, శుద్ధిచేసిన తాళకము, లోహభస్మము-ఇవి దినుసుకు కర్షప్రమాణము, అభ్రకభస్మము 3 కర్షములు, కర్పూరము, వంగభస్మము, తామ్రభస్మము, జాజికాయ, త్రికటుకములు, పల్లేరు, చల్లపిల్లిగడ్డలు, ముత్తవపులగపువేరు, పెద్దముత్తవపులగపువేరు-ఇవి దినుసుకు తులప్రమాణము-ఇటుల వీనినెల్ల ఖల్వములో నునిచి ఉష్ణోదకముతో మర్దించి రెండుగురిగింజలంత మాత్రలుజేసి సేవించిన విశేషముగ స్త్రీలయొక్క సన్నిపాతము, గర్భిణిస్త్రీ జ్వరదాహములు, ప్రదరము, సూతికారోగము హరించును.

బృహద్గర్భచింతామణిరసము

సూతం గంధం తథా స్వర్ణం లోహం రజత మాక్షికమ్. 151
హరితాళం వంగభస్మా ప్యభ్రకం సమభాగకం,
భావనాఖలు దాతవ్యా రసై రేషాం పృథక్పృథక్. 152
బ్రాహ్మీ వాసా భృంగరాజ పర్పటం దశమూలకం,
సప్తధా భావయే ద్వైద్యో గుంజామానం వటీంచరేత్. 153

గర్భచింతామణిరయంపూర్వవత్కథితాగుణాః, (మాధవనిదానే)

తా. శుద్ధిజేసిన రసము, శుద్ధిజేసిన గంధకము, స్వర్ణభస్మము, లోహభస్మము, రజతభస్మము, స్వర్ణమాక్షికము, శుద్ధిచేసినతాళకము, తగరభస్మము, అభ్రకభస్మము - వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి మండూకబ్రహ్మి, అడ్డరసము, గుంటగలగర, పర్పాటకము, దశమూలములు అనువానిరసములలో ప్రతిదానిచే నేడేసిమార్లు భావనజేసి గురిగింజలంత మాత్రలుజేసి సేవించిన పూర్వోక్తగర్భచింతామణిరసములో జెప్పంబడిన రోగముల హరింపంజేయును.

గర్భవినోదరసము

త్రిభాగం త్రికటుం దేయం చతుర్భాగం చ హింగుళమ్. 154
జాతీకోశం లవంగం చ ప్రత్యేకం చ త్రికర్షకం,
సువర్ణమాక్షికం చైవ పలార్ధం ప్రక్షిపే ద్బుధః. 155
జలేన మర్దయిత్వాథ చణమాత్రా వటీకృతా,
నిహంతి గర్భిణీరోగం భాస్కరస్తిమిరం యథా. 156

తా. త్రికటుకములు ౩ భాగములు, శుద్ధిజేసిన ఇంగిలీకము ౪ భాగములు, జాజిమొగ్గలు, లవంగములు ఇవి దినుసుకు ౩ కర్షములు, శుద్ధిజేసిన స్వర్ణమాక్షికము ½ పలము - ఇటుల వీనినెల్ల ఖల్వములోనునిచి ఉష్ణోదకముతో మర్దించి సెనగగింజలంత మాత్రలుజేసి సేవిరించిన సూర్యుఁ డుదయించుటచే నంధకారము దొలంగుభంగి, గర్భిణిరోగము హరించును.

బృహత్సూతివినోదరసము

శుంఠ్యాభాగో భవేదేకో ద్వౌ భాగౌ మరిచస్య చ,
పిప్పల్యాశ్చ త్రిభాగంస్యా దర్ధభాగం చ రోమకమ్. 157
జాతికోశస్య భాగౌ ద్వౌ ద్వౌ భాగౌ తుత్థకస్య చ,
సింధువారజలేనైవ మర్దయే దేకయామతః. 158
మధునా సహ భోక్తవ్యం సూతికాతంకనాశనమ్. (నిత్యనాథీయే)

తా. శొంఠి ౧ భాగము, మిరియాలు ౨ భాగములు, పిప్పలి ౩ భాగములు, పాదరలవణము ½ భాగము, జాజిమొగ్గలు ౨ భాగములు, శుద్ధిజేసిన మైలుతుత్థము ౨ భాగములు - ఇటుల వీనిని ఖల్వములో నునిచి వావిలాకురసముతో నొకఝాము మర్దించి మాత్రలుజేసి తేనెతో సేవించిన సూతికారోగము హరించును.

సూతికారిరసము

రస గంధక కృష్ణాభ్రం తదర్ధం మృతతామ్రకమ్. 159
చూర్ణితం మర్దయే ద్యత్నా ద్భేకపర్ణీరసేన చ,

ఛాయాశుష్కా వటీకార్యా ద్విగుంజా ఫలమానతః. 160
క్షీరత్రికటునాయుక్తా సూతికాతంకనాశినీ,
జ్వరం తృష్ణారుచీ శోథం హంత్యసాధ్యం న సంశయః. 161

తా. శుద్ధిజేసిన రసము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన కృష్ణాభ్రకము-ఇవి నుసు కొక్కొకభాగము, తామ్రభస్మము 4 భాగము-ఇటుల వీనిని చూర్ణముజేసి ఖల్వములో నునిచి మండూకపర్ణిరసముతో మర్దించి గురిగింజలంత మాత్రలుజేసి నీడ నెండించి యందొకదానిని త్రికటుకములపాలతో నూరి యీయనుపానముతోడ సేవించిన అసాధ్యమైన సూతికారోగము, జ్వరము, దప్పి, అరుచి, శోఫ - వీనిని నిశ్చయముగ హరింపజేయును.

సూతికాహరరసము

లవంగం రస గంధౌ చ యవక్షారం తథాభ్రకం,
లోహం తామ్రం సోమకం చ పలమానం సమాహరేత్. 162
జాతీఫలం కేసరాఖ్యం వరాంగైలేయ ముస్తకం,
ధాతకీంద్రయవా పాఠా శృంగీ బిల్వం చ వాలకమ్. 163
కర్షప్రమాణం సంచూర్ణ్య సర్వమేకత్ర కారయేత్,
బదరాస్థ్యా ప్రమాణేన వటికాం కారయేత్సుధీః. 164
గంధాలికాపత్రరసై రనుపానం ప్రదాపయేత్,
సర్వాతిసారశమనం సర్వశూలనివారణమ్. 165
సూతికా శోఫ పాండుఘ్నం సర్వజ్వరనివారణం, (ఆయుర్వేదే)

తా. లవంగములు, శుద్ధిజేసిన రసము, శుద్ధిజేసిన గంధకము, యవక్షారము, అభ్రకభస్మము, తామ్రభస్మము, గుమ్మడు - ఇవి దినుసు కొక్కొకపలము, జాజికాయ, జాదీఫలము, లవంగపుచెక్క, నాతురుబుడమ, తుంగముస్తెలు, ఆరెపువ్వు, కొడిసెపాల, కుబొద్ది, కర్కాటకశృంగి, మారేడువేరు, కురువేరు - ఇవి దినుసుకు కర్షప్రమాణము - ఇటుల వీనినెల్ల నేకముజేసి యుష్ణోదకముతో నూరి రేగుగింజంత మాత్రలుజేసి తృణకుంకుమరసముతో సేవించిన సర్వాతిసారములు, సమస్తశూలలు, బాలింతరోగము, వాపు, పాండువు, సర్వజ్వరములు - వీనిని హరింపంజేయును.

స్తనరోగనిదానము

సక్షీరౌవాప్యదుగ్ధౌ వా దోషః ప్రాప్య స్తనౌ స్త్రియః. 166
ప్రదూష్య మాంసరుధిరే స్తనరోగాయ కల్పతే,
పంచానామపి తేషాం హి రక్తజం విద్రధిం వినా. 167

లక్షణాని సమానాని బాహ్యావిద్రధిలక్షణైః, (మాధవనిదానే)

తా. వాతాదిదోషంబులు దుష్టంబులై గర్భిణికిగాని, లేక ప్రసవించిన స్త్రీకిగాని, ములయందు జేరి వానియందలి మాంసరక్తముల జెఱచి వాత, పిత్త, కఫ, సన్నిపాత తుకభేదములవలన నైదువిధములైన స్తనరోగముల గలుగంజేయును. ఇవి రక్త ధిలక్షణహీనంబులై తక్కినవి బాహ్యావిద్రధిలక్షణయుక్తంబులై యుండును.

స్తనరోగచికిత్స

లేపో విశాలమూలేన హంతి పీడాం స్తనోత్థితామ్. 168

తా. పాపరవేరును గంధముదీసిగాని, (లేక అడవిప్రత్తిగింజలనేని, లేక సొరకాయ ›నేని, గోధుమగంజితో నూరిగాని) లేపనముజేసిన స్తనసంబంధమైనపీడ హరించును.

వాతాదిదుష్టదుగ్ధలక్షణము

కషాయం సలిలప్లావి స్తన్యమారుతదూషితం,
కట్వమ్లం లవణం పీత రాజమత్పిత్తసంజ్ఞితమ్. 169
కఫదుష్టం ఘనం తోయే నిమజ్జతి సుపిచ్ఛిలం,
ద్విలింగం ద్వంద్వజం విద్యాత్సర్వలింగం త్రిదోషజమ్. 170

తా. ఒగరుగ, నీళ్ళలోవేసిన తేలునదిగ నుండుపాలు వాతదుష్టమనియు, కార, పుల్లగ, ఉప్పగ, పైన పచ్చనిరేఖలుగలదిగ నుండుపాలు పిత్తదుష్టమనియు, ౕ, నీళ్ళలోవేసిన మునుఁగునదిగ, బంకగనుండుపాలు కఫదుష్టమనియు, రెండుదోష ణములం గలపాలు ద్వంద్వదుష్టమనియు, మూఁడుదోషలక్షణములంగలది త్రిదోష మనియుం తెలియవలయును.

వాతరోగస్తన్యచికిత్స

జాతే వాతాత్మకే స్తన్యే దశమూలం త్ర్యహం పిబేత్,
వాతవ్యాధిహరం సర్పిః పీత్వా మృదువిరేచయేత్. 171

తా. వాతదోషమువలన స్తన్యము దుష్టంబైయుండిన మూడుదినములు దశ ల కషాయమును పానము జేయించుటయేగాక వాతహరఘృతపానమువలన లఘువిరే చనంబులు చేయించవలయును.

శుద్ధదుగ్ధలక్షణము

అదుష్టం చాంబునిక్షిప్త మేకీభవతి పాండురం,
మధురం చావివర్ణం చ తత్ప్రసన్నం వినిర్దిశేత్. 172

తా. పాలను ఉదకములోవేసిన నీళ్ళతో గలసి తెల్లగ, మధురరసముగలదిగ నై ము జెందకుండిన శుద్ధమైన దని తెలియవలయును.

కఫదుష్టస్తన్యచికిత్స

కఫే దుష్టే ఘృతం పేయం యష్టీసైంధవసంయుతం,
రామపుష్పైః స్తనౌ లింపే చ్ఛిశోశ్చ దశనచ్ఛదౌ. 173
సుఖమేవం వమేద్బాలః కఫకోపశ్చ శామ్యతి,

తా. కఫమువలన స్తన్యము దుష్టంబైన అతిమధురచూర్ణమును, సైంధవలవణ చూర్ణమును నేతితో గలిపి త్రాగించుటయేగాక అశోకపుష్పమును నూరి స్తనములయందును, శిశువుయొక్క పెదవియందును, లేపనముజేసిన శిశువునకు సుఖముగ వమనంబై కఫప్రకోపము శమించును.

పిత్తస్తన్యదుష్టచికిత్స

పిత్తే దుష్టే మృతా భీరు పటోలం నింబ చందనమ్. 174
ధాత్రీం కుమారం చ పిబే త్క్వాథయిత్వా సశర్కరం,

తా. పిత్తమువలన స్తన్యము దుష్టంబైన తిప్పతీగె, పిల్లిపీచర, చేదుపొట్ల, వేప, చందనము అనువానిని కషాయము గాచి అందు శర్కరగలిపి స్త్రీ, శిశువు లిరువురికి పానము జేయింపవలయును.

స్తన్యజననవిధి

భూమికూశ్మాండమూలస్య క్షీరపిష్టస్య యో రసః 175
పిబే త్సశర్కరం తస్యాః క్షీరం బహువివర్ధతే,

తా. నేలగుమ్ముడుగడ్డను పాలతో నూరి దానిరసమును పిండికొని అందు శర్కర గలిపి త్రాగిన పాలు వృద్ధిజెందును.

శతావరీపానము

శతావరీ క్షీరపిష్టా పీతా స్తన్యవివర్ధినీ. 176
కవోష్ణం కణయా పీతం క్షీరం క్షీరవివర్ధనం,

తా. పిల్లిపీచరవేళ్ళను పాలతో నూరి త్రాగినను, లేక మందోష్ణముగనుండు పాలతో పిప్పలిచూర్ణము గలిపి త్రాగినను పాలు వృద్ధిజెందును.

సోమరోగనిదానము

శోకాచ్ఛ్రమాద్వైవనితాతిసంగా ద్గరేణచాపఃక్షుభితాః స్రవంతి,
దేహస్థితావస్తిముఖంప్రపన్నాహ్యైరుత్కరానిర్గతగంధవర్ణాః. 177
శీతాశ్శితాస్తేనముఖోష్ఠతాలు శోషశ్శిరశ్శూలమశక్తతా చ.
జిహ్వావిలేపోవివిధైశ్చభక్ష్యైరతృప్తితామూర్ఛనజృంభతృష్ణా. 178
భవే ద్దేహా క్షమాదేహీ నిశ్చేష్టః కష్టఆమయః,

సోమరోగమితి ప్రాహుః దేహసారక్షయంనృణామ్.(సిద్ధవిద్యాభూః)

తా. శోకము, శ్రమ, అతిమైథునము, విషదోషము అనువానివలన శరీరమంతట వ్యాపించియుండునుదకము క్షోభంజెంది స్రవించి వస్తిగతంబై వేదనతోగూడి గంధవర్ణహితంబై నిర్మలమై చల్లగ మూత్రద్వారమువలన బైలువెడలును. అందు ముఖము, పెదవి, దవడలు ఎండుట, తలలో సూదులతో బొడుచునటుల నొచ్చుట, సత్వము లేకుండుట, నాలుక బంకగనుండుట, పలువిధభక్ష్యముల సేవించినను తృప్తిలేకుండుట, మూర్ఛ, ఆవలింతలు; దప్పి గలుగుట, శరీరమున నోర్పులేకుండుట, చేష్టావిహీనుఁడగుట అనునీలక్షణంబులు గలుగును. ఇదియె సోమరోగ మనంబడును. ఇది కష్టసాధ్యము. దీనియందు శరీరమునందలి బలము క్షయించును.

సోమరోగ చికిత్స

ధాత్రీఫలస్య స్వరసేన రంభాఫలం మధూకం ససితం పిబేద్వా,
పీతంమధూకం మధుకం విదారిమాషంచదుగ్ధైస్సహసోమరోగీ.

(భేషజకల్పే)

తా. ఉసిరికపండురసములో అరటిపండు, ఇప్పపువ్వు, పంచదార గలిపి త్రాగినను, లేక ఇప్పపువ్వు, యష్టిమధుకము, నేలగుమ్మడు అనువానియొక్క మాషప్రమాణ చూర్ణమును పాలలో గలిపి త్రాగినను సోమరోగము హరించును.

ఉశీరం వాలుకా పత్రం కుష్ఠం ధాత్రీ చ మోసలీ,
ఏలా చ రేణుకా ద్రాక్షా కుంకుమం నాగకేసరమ్. 181
పద్మకేసరకందం చ కర్పూరం చందనద్వయం,
వ్యోషా మధూకం లాజాశ్చ హ్యశ్వగంధా శతావరీ. 182
గోక్షురం కర్కటాఖ్యం చ జాతీ తక్కోలమేవ చ,
ఏతాని సమభాగాని ద్విగుణా మృతశర్కరా. 183
మధ్వాజ్యసితయాయుక్తం భక్షయే త్ప్రాతరుత్థితః,
క్షయం చ రక్తపిత్తం చ పాదదాహ మసృగ్ధరమ్. 184
మూత్రాఘాతం మూత్రదోషం కృచ్ఛ్రం వై వాతకుండలీం,
వినిహన్యా త్ప్రమేహంచ సోమరోగం హలీమకమ్. 185
సర్వాంగదాహశమనం రక్తస్రావామయేషు చ, (సిద్ధరసార్ణవే)

తా. వట్టివేరు, కురువేరు, ఆకుపత్రిక, చెంగల్వకోష్టు, ఉసిరికవరుగు, నేలతాటిగడ్డలు, ఏలకులు, రేణుకలు, ద్రాక్ష, కుంకుమపువ్వు, నాగకేసరములు, తామరకేసరములు, తామరగడ్డలు, కర్పూరము, చందనము, రక్తచందనము, త్రికటుకములు, ఇప్పపువ్వు, పేలాలు, పెన్నేరుగడ్డ, పిల్లిపీచర, పల్లేరు, కర్కాటకశృంగి, జాజిమొగ్గలు,

తక్కోలపుట్లు - వీనిని సమభాగములుగ గ్రహించి రెండింతలు తిప్పసత్తు గలిపి తేనె, నెయ్యి, పంచదార అనువాని యనుపానముతోడ ప్రాతఃకాలమున సేవించిన క్షయము, రక్తపిత్తము, కాళ్ళమండుట, అసృగ్ధరము, మూత్రాఘాతము, మూత్రదోషము, మూత్ర కృఛ్రము, వాతకుండలి, ప్రమేహము, సోమరోగము, హలీమకము, సర్వాంగ తాపము, రక్తస్రావరోగములు - వీనిని హరింపజేయును.

గర్భిణీరోగములయందు పథ్యము

శాలయష్షష్టికా ముద్గ గోధూమా లాజసక్తవః. 186
నవనీతం ఘృతం క్షీరం రసాస్స్వమధుశర్కరాః,
పనసం కాదళం ధాత్రీ ద్రాక్షామ్లం స్వాదుశీతలమ్. 187
కస్తూరీ చందనం మాలా కర్పూరం మధు లేపనం,
చంద్రికాస్నాన మభ్యంగో మృదుశయ్యా హిమానిలాః. 188
సంతర్పణం ప్రియాశ్లేషో విహారాశ్చ మనోరమాః,
ప్రియంకరంచాన్నపానంగర్భిణీనాంహితంసదా. (మాధవనిదానే)189

తా. ౬౦ దినములకు ఫలించెడి వడ్లబియ్యము, పెసలు, గోధుమలు, పేలపిండి, వెన్న, నెయ్యి, పాలు, తేనె, పంచదార అనువానితో గూడియుండురసములు, పనస పండు, అరటిపండు, ఉసిరికపండు, పుల్లద్రాక్షపండు, తీపిగలపదార్థములు, శీతకరపదా ర్థములు, కస్తూరి, చందనము, పుష్పమాల, కర్పూరము, తేనె, లేపనము, వెన్నెల, స్నానము, అభ్యంజనము, మృదువుగ నుండుపడక, చల్లనిగాలి, తృప్తికరమైన యన్నము, ప్రియాలింగనము, మనోహరమైనవిహారము, ప్రియమైనయన్నపానములు - ఇవి గర్భిణీ రోగములయం దెల్లపుడు హితకరంబులు.

గర్భిణీరోగములయం దపథ్యము

స్వేదనం వమనం క్షారం కదన్నం విషమాశనం,
అపథ్యమిద ముద్దిష్టం గర్భిణీనాం మహర్షిభిః. 190
సూతికాఖ్యేషు రోగేషు వాతశ్లేష్మోద్భవేషు చ,
తత్ర రోగానుకల్పేన పథ్యాపథ్యాని నిర్దిశేత్. 191

తా. వేడిగా నొత్తడము నిచ్చుట, వాంతి, క్షారము, కుత్సితాన్నము, విషమాశ నము - ఇవి గర్భిణీస్త్రీల కపథ్యకరంబులు. మఱియు సూతికారోగము, వాతకఫాత్మక రోగము అనువానియందు యుక్తానుసారముగ పథ్యము నొసంగవలయును.

షోడశ ప్రకరణమ్.

సప్తదశ ప్రకరణము.

నేత్రరోగనిదానలక్షణచికిత్సాదయః

శ్లో. వీరభద్రం విరూపాక్షం నారసింహమదాంతకం,
అహిభూషం శుభాకారం భజేఽహం వీరశేఖరమ్. 1

తాత్పర్యము. విషమదృష్టిగలవాఁడు, నృసింహునిమదము నణఁచినవాఁడు, సర్పములే భూషణముగఁగలవాఁడు, మంగళకరమైన యాకారముగలవాఁడు, శూరాగ్రగణ్యుఁడు నగు వీరభద్రుని నేను భజించెదను.

శ్రీనీలకంఠవంశాబ్ధిచంద్రమా బసవాహ్వయః,
వక్ష్యామి వృషరాజీయ మహం వైద్యశిఖామణిమ్. 2

తా. నీలకంఠవంశ మనెడి క్షీరసముద్రమునకు చంద్రుఁడై బసవరాజని పేర్కొనంబడిన నేను వైద్యగ్రంథములలో కడుశ్రేష్ఠంబైన బసవరాజీయ మను నీగ్రంథముయొక్క సప్తదశప్రకరణమును వచింపుచున్నాఁడను.

నేత్రరోగసంఖ్య

కృష్ణే పంచనవైవసంధిషు దశ త్రీణ్యత్ర శుక్లేఽఖిలే,
జాతాష్షోడశవర్త్మజాః ఖలు చతుర్వింశా స్తథా వింశతిః,
సప్తాతంతుయుతా శ్చతుర్నవతి రిత్యక్ష్ణోరశేషామయాః
యో వేత్తివ్యపహర్తు మేషవిదుషామగ్రేసమర్థో భవేత్. (సిద్ధరసార్ణవే)

తా. నేత్రములయందు జనించురోగములు ౯౪ విధంబులు. అందు కంటినల్లగ్రుడ్డునందు ౫, సంధులయందు ౯, తెల్లగ్రుడ్డునందు ౧౩, నేత్రములయందంతట ౧౬, కంటిఱెప్పలయందు ౨౪, నేత్రనాడులయందు ౨౭, అన ౯౪ విధంబులు. వీనిభేదముల నెఱింగి చికిత్సించువాఁడే వైద్యులలో శ్రేష్ఠుండును.

అభిష్యందభేదము

వాతపిత్తకఫాద్రక్తా దభిష్యంద శ్చతుర్విధః,
తత్ర తానుచితైః పత్రైర్బధ్నీయా త్త్రిదినం భిషక్. (సిద్ధసార్ణవే)

తా. * అభిష్యందము వాత, పిత్త, శ్లేష్మ, రక్తభేదములవలన నాలుగువిధంబులు. (అందు వాతాభిష్యందమున నేత్రము లెఱ్ఱనై నీరు గారుచు పోట్లతో గూడియుండును. పిత్తాభిష్యందమున కన్నులెఱ్ఱనై కడుమంటలతోడం గూడి మెరమెరలాడుచుండును. శ్లేష్మాభిష్యందమున కండ్లు పుసిగట్టి దురదతో గూడియుండును. రక్తాభిష్యందమున కండ్లలో

---

* అభిష్యంద మన - నేత్రముల నీరు గార్చుట.

దుర్మాంసము పెరిగియుండును.) వానియందు దోలుత క్రానుగాకును గట్టి పిదప ఉష్మే కును, తమలపాకును మూడుదినములు గట్టిన నేత్రాభిష్యందము హరించును.

నేత్రరోగనిదానము

ఉష్ణాభితప్తస్యజలప్రవేశా దూరేక్షణాత్స్వప్నవిపర్యయాచ్చ,
స్వేదేత్రజోధూమనిషేవణాచ్చఛర్దేర్విఘాతాద్వమనాతియోగా
ద్రవాన్నపానాతినిషేవణాచ్చ విణ్మూత్రవాతక్రమనిగ్రహాచ్చ,
ప్రసక్తసంరోదనశోకకోపా చ్ఛిరోభిఘాతాదతిమద్యపానాత్.
తథాఋతూనాంచవిపర్యయేణక్లేశాభిఘాతాదతిమైథునాచ్చ,
బాష్పగ్రహాత్సూక్ష్మనిరీక్షణాచ్చ నేత్రేవికారాన్జనయంతిదోషాః.
(ఆయుర్వే

తా. ఎండలో నొడలిని గాచికొనినపిదప శీతోదకములో బ్రవేశించుట (అనఁగా శరీరము చలివలన వ్యాప్తంబై శరీరమునందలి యుష్ణమూర్ధ్వగతంబై నేత్ర యందలి తేజస్సును పరాభవపఱచి నేత్రరోగమును గలుగంజేయుననుట) దూర నుండు పదార్థములం జూచుట, స్వప్నవిపర్యయము (అనఁగా పగలు నిద్రించుట, రా యందు జాగరణముసేయుట), కండ్లయం దావిరి దగులుట, లేక చెమటపట్టి కంటిలో జీర్ణంబగుట, కంటిలో దుమ్ముపడి యందు నిలిచియుండుట, పొగదగులుట, వాంతి వే నడ్డగించుట, అధికముగ వమనంబులగుట, ద్రవముగనుండు నన్నపానాదుల మిక ముగ సేవించుట, మల, మూత్ర, అపానవాతవేగము నడ్డగించుట, ఎల్లపుడు కన్ విడుచుట, దుఃఖించుట, కోపముజెందుట, తలపై నభిఘాతమును జెందుట, మిక ముగ మద్యపానముసేయుట, శీతకాలమున ఉష్ణము, ఉష్ణకాలమున శీతలము గలు క్లేశము (అనఁగా మనోదుఃఖమునుగాని, లేక కామాదిదుఃఖములనుగాని) జెందుట, ఘాతము (అనఁగా పీడనుగాని, లేక దుఃఖమునుగాని) జెందుట, మిక్కుటముగ మై మునేయుట, కంటినీరుయొక్క వేగము నడ్డగించుట, సూక్ష్మపదార్థములం జూచుట - కారణములవలన వాతాదిదోషములు ప్రకోపించి నేత్రరోగములను గలుగంజేయుం యవి. మఱియు (సుశ్రుతే. శ్లో. "సిరానుసారిభిర్దోషైః ద్విగుణైరూర్ధ్వమాశ్రి జాయంతే నేత్రభాగేషురోగాః పరమదారుణాః." అనఁగాఁ బ్రకోపించిన వాతా షములు కంటినీరలయందు వ్యాపించి వాత, పిత్త, కఫ, రక్త, సన్నిపాత, ఆగంతుకభే లవలన ౭౬ విధంబులుగ భయంకరమైన నేత్రరోగముల గలుగంజేయుననుట సుశ్ర చార్యునియొక్క మతము.)

అభిష్యందరోగములు

వాతాత్పిత్తాత్కఫా ద్రక్తా దభిష్యంద శ్చతుర్విధః,

ప్రాయేణ జాయతే ఘోర స్సర్వనేత్రామయాకరః. 8

తా. అభిష్యందోరోగము వాత, పిత్త, కఫ, రక్త భేదములవలన నాలుగువిధంబులు. వానివేదనను సహించుట గడునశక్యము. ఇవి అధిమంథాది సర్వనేత్రరోగములకు నుత్పత్తిస్థానంబు. (ఇఁక సర్వనేత్రములయందు జనించు రోగముల వచించెదను)

వాతాభిష్యందలక్షణము

నిస్తోదన స్తంభనరోమహర్ష పారుష్యశిరోభితాపాః,
విశుష్కభావ శ్శిశిరాశ్రుతాచ వాతాభిపన్నే నయనే భవంతి.

తా. సూదులతో బొడుచునటుల పీడగలుగుట, నేత్రములు జడముగనుండుట, శరీరమున రోమాంచముగలుగుట, కంటిరెప్ప లోరసికొనుట, కఠినముగ నుండుట, శిరము వేఁడిగనుండుట, నేత్రము లెండియుండుట, నేత్రములయందు చల్లనినీరుగారుట-ఈలక్షణములుగలది వాతాభిష్యందమని తెలియవలయును.

పిత్తాభిష్యందలక్షణము

దాహః ప్రపాకౌశిశిరాభినందో ధూమాయనంబాష్పసముచ్ఛ్రియశ్చ
ఉష్ణాశ్రుతాపీతకనేత్రతాచ పిత్తాభిపన్నేనయనేభవంతి 10

తా. మిక్కుటముగ మండుట, నేత్రములచుట్టు కురుపులు జనించుట, నేత్రములయందు శీతపదార్థమును పూయుటయం దిచ్ఛగలుగుట, నేత్రముల పొగవెడలుట, నేత్రములయం దెల్లపు డొకింతవేఁడిగ నీరుస్రవించుట, నేత్రములు పచ్చగనుండుట - ఈలక్షణములుగలది పిత్తాభిష్యందమని తెలియవలయును.

కఫజాభిష్యందలక్షణము

ఉష్ణాభినందోగురుతాక్షిశోథః కండూపదేహావతిశీతతాచ,
స్రావోబహుఃపిచ్ఛిలఏవచాపి కఫాభిపన్నేనయనేభవంతి. 11

తా. కండ్లకావిరి నివ్వవలయుననెడియిచ్ఛ, జడత్వము, నేత్రములయందు వాపు, దురదగలుగుట, నేత్రములు బంకగ చల్లగ నుండుట, మిక్కుటముగ బంకగనుండు నీరుగారుట-ఈలక్షణములుగలది కఫాభిష్యందమని తెలియవలయును.

రక్తాభిష్యందలక్షణము

తామ్రాశ్రుతాలోహితనేత్ర తాచ రాజ్యస్సమంతాదతిలోహితాశ్చ
పిత్తస్యలింగానిచయానితాని రక్తాభిపన్నేనయనే భవంతి. 12

తా. కంటిలో నెఱ్ఱనినీరు గారుట, నేత్రము లెఱ్ఱగనుండుట, కంటిచుట్టు యెఱ్ఱగనుండురేఖలు వ్యాపించియుండుట, పిత్తాభిష్యందలక్షణయుక్తంబుగ నుండుట - ఈలక్షణములు గలది రక్తాభిష్యందమని తెలియవలయును.

వృద్ధైరేతై రభిష్యందై ర్నరాణామక్రియావతాం,
తావంతస్త్వధిమంథాస్స్యుర్నయనే తీవ్రవేదనాః. (గ్రంథాంతరే)

తా. అభిష్యందరోగమున ఉపచారము సేయంబడకుండుటచే వృద్ధిఁజెంది ౪ విధములైన * అధిమంథరోగముల గలుఁగంజేయును. దానిసంబంధమువలన నేత్రముల యందు తీవ్రవేదన గలుగును. అధిమంథసామాన్యలక్షణము.

ఉత్పాట్యత ఇవాత్యర్థం నేత్రం నిర్మథ్యతే తథా,
శిరసోఽర్ధంచ తం విద్యా దధిమంథం స్వలక్షణైః. 14

తా. శిరముయొక్క అర్ధభాగము పగలగొట్టినటుల నొచ్చుట, కండ్లలో నిసుక పోసినటుల గడువేదనగలుగుట, రోగప్రభావమువలన నర్ధతలయందు వేదనగలుగుట - ఈలక్షణములుగలది అధిమంథమని తెలియవలయును. మఱియు దీనియందు వాతాభిష్యందలక్షణములే గలిగియుండును.

దోషభేదమువలన కాలావధి

హన్యాద్దృష్టిం శ్లైష్మికస్సప్తరాత్రాదోఽధీమంథోరక్తజఃపంచరాత్రాత్
షడ్రాత్రాద్వావాతికోవైనిహన్యా న్మిథ్యాచారాత్పైత్తికస్సద్యఏవ.

తా. శ్లైష్మిక అధిమంథము 3 దినములకు, రక్తజ అధిమంథము ౫ దినములకు వాతిక అధిమంథము ౬దినములకు, పైత్తిక అధిమంథము మిథ్యోపచారములవలన తత్కాలమున(అనఁగా మూడుదినములలో) కండ్లదృష్టిని నశింపంజేయును.(కావున లంఘన, ప్రలేపాదిక్రియార్థంబై అంజననిషేధార్థంబై వ్యాధిస్వభావమునుబట్టి కాలావధి జెప్పంబడియెను.

ఆమనేత్రలక్షణము

ఉదీర్ణవేదనం నేత్రం రాగోద్రేకసమన్వితం,
ఘర్షనిస్తోద శూలాశ్రు యుక్తమామాన్వితం విదుః. 1

తా. నేత్రములు మిక్కుటముగ వేదనాయుక్తంబులై కడునెఱ్ఱనై యిసుకపోసినట్లుల గరగరలాడుచు సూదులతో బొడుచునటుల వేదనగలవై చురుకుతోఁగూడ నీరుగార్చుచుండిన ఆమయుక్తనేత్రములని తెలియవలయును. (ఈలక్షణము అంజనాది నిషేధముకొఱకై, లఘ్వన్నము నిచ్చుటకై జెప్పంబడియెను.)

నిరామలక్షణము

మందవేదనతా కండూ స్సంరంభాశ్రు ప్రశాంతతా,
ప్రసన్నవర్ణతాచాక్ష్ణోస్సంపక్వం దోషమాదిశేత్. 1

* అధిమంథ మన కండ్లు కలకబారి పోట్లు గలుగుట.

తా॥ వేదన, దురద తగ్గి వాపుతీసి నేత్రములు నిర్మలముగనుండిన దోషము పక్వమైనదని తెలియవలయును.

శోఫయుక్తఅక్షిపాతలక్షణము

కండూపదేహాశ్రుయుతః పక్వోదుంబరసన్నిభః,
సంరంభీ పచ్యతే యస్తు నేత్రపాక స్సశోఫజః. 18
శోథహీనాని లింగాని నేత్రపాకే త్వశోథజే,

తా॥ నేత్రములయందు వాపు జనించి పండుటవలన పండిన మేడిపండుతో సమానంబై దురదగలిగి జిగటగ నీరు గారిన శోఫజన్యనేత్రపాకమని తెలియవలయును. మఱియు వాపులేక నేత్రపాకముకలిగి తక్కినలక్షణములతో గూడియుండిన త్రిదోషజనితఅధిమంథమని తెలియవలయును.

వాతాధిమంథలక్షణము

ఉపేక్షణాదక్షియదాధిమంథో వాతాత్మకస్సాదయతిప్రసహ్య,
రుజాభిరుగ్రాభిరసాధ్యఏష హతాధిమంథఃఖలునేత్రరోగః. 19

తా॥ వాతజ అధిమంథమునకు జికిత్సంజేయక నుపేక్షించుటవలన నేత్రములు శోషించి దానివలన సూదులతో బొడుచునటుల వేదన, తాపము మొదలగు కడుపీడలు గలుగును. ఇదియ హతాధిమంథ మనంబడును. ఈనేత్రరోగం బసాధ్యము.

వాతపర్యయలక్షణము

వారంవారంచ పర్యేతి భ్రువౌ నేత్రేచ మారుతః,
రుజశ్చ వివిధాస్తీవ్రా స్సజ్ఞేయో వాతపర్యయః. 20

తా॥ వాతము క్రమముగ పలుమారు కనుబొమలయందు జేరియుండి నేత్రములయందు పలుమారు వ్యాపించి పలువిధములైన తీవ్రపీడల గలుగంజేసిన వాతపర్యయ మనంబడును.

శుష్కాక్షిపాకలక్షణము

యత్కూణితం దారుణరూక్షవర్త్మ సందహ్యతేచావిలదర్శనంచ,
సుదారుణంయత్ప్రతిబోధనేచ శుష్కాక్షిపాకోపహతంతదక్షి.

తా॥ నేత్రములు మూతపడి ఱెప్పలు కఠినంబులై రూక్షముతోగూడినవై మంటలు హెచ్చుట, నేత్రములు లోనికేగుట, తెరచుట కశక్యంబగుట-ఈలక్షణములు గలది శుష్కాక్షిపాకమని తెలియవలయును. ఇది రక్తదోషమువలన గలుగును.

అన్యతోవాతలక్షణము

యస్యావటూకర్ణశిరోహనుస్థో మన్యాగతోవాప్యనిలోఽన్యతోవా,

కుర్యాద్రుజంవై భ్రువిలోచనేచ తమన్యతో వాతముదాహరంతి. 2

తా. ముచ్చిలిగుంట, చెవులు, శిరము. *కటుమర్లు, పెడతల, పెద్దనరము అనువా యందేని, ఇతరస్థలములయందేని యుండువాతము కనుబొమలమధ్యమునగాని, నే నేత్రములయందుగాని తోద, భేదాదిపీడల గలుగంజేయును. ఈరోగమును అన్యత వాతమని వచించెదరు.

అమ్లాధ్యుషితలక్షణము

శ్యావం లోహితపర్యంతం సర్వంచాక్షి ప్రపచ్యతే,
సదాహ శోథం సస్రావ మమ్లాధ్యుషితమమ్లతః.

తా. మధ్యమున నొకింత నీలవర్ణముగ, చుట్టు ప్రక్కల యెఱ్ఱగనుండినదై స నేత్రము పండుట (పండుట అనఁగా పసపుఛాయగల కురుపులు లేచుట), ఒకింత తాపః వాపు గలుగుట, నీరుగారుట-ఈలక్షణములుగలది అమ్లాధ్యుషితమని తెలియవలయు ఇది పులుసుగల భోజనాదుల మిక్కుటముగ సేవించుటవలన జనించును.

సిరోత్పాతలక్షణము

అవేదనా వాపి సవేదనావా యస్యాక్షిరాజ్యోహిభవంతితామ్రా
ముహుర్విరజ్యంతిచయాస్సతాదృ గ్వ్యాధిస్సిరోత్పాతఇతిప్రదిష్టః

తా. నేత్రమునందుండుసిరలు వేదనారహితంబులైగాని, లేక వేదనాయు బులైగాని, యెఱ్ఱనై పలుమారు అధికాధికముగ యెఱ్ఱగ నగుచుండిన సిరోత్పాత తెలియవలయును. (ఇది రక్తదోషమువలన జనించును.)

సిరాహర్షలక్షణము

మోహాత్సిరోత్పాతఉపేక్షితస్తు జాయేతరోగస్తు సిరాప్రహర్షః,
తామ్రాస్రమచ్ఛం స్రవతిప్రగాఢం తథానశక్నోత్యభివీక్షితుంచ

తా. అవివేకమువలన సిరోత్పాతరోగమునకు జికిత్సంజేయక ఉపేక్షించు సిరాప్రహర్షమనురోగము జనించును. దీనియందు నేత్రములయం దెఱ్ఱగ, స్వచ్ఛః నీరును గార్చుచుండుటవలన నేత్రములు తెరచి చక్కగ చూచుట కశక్యంబుగ నుండ (ఇటుల నేత్రమునందంతట జనించును. ౧౬ విధంబులగు రోగలక్షణంబులు జె బడియెను.)

నల్లగ్రుడ్డునందు జనించురోగములు

సవ్రణశుక్రలక్షణము

నిమగ్నరూపంతుభవేద్ధికృష్ణే సూచ్యేవవిద్ధం ప్రతిభాతియద్వై

---

* కటుమర్లు అనఁగా—కంటిక్రిందమొదలుకొని చెక్కిళ్ళపార్శ్వభాగము.

స్రావం స్రవేదుష్ణమతీవయచ్చ తత్సవ్రణం శుక్రముదాహరంతి

తా. (నేత్రములయొక్క నల్లగ్రుడ్డునందు జనించురోగము సవ్రణశుక్ల మనం బడును.) నేత్రములయొక్క నల్లగ్రుడ్డునందు పువ్వుజనించి లోన మునింగినట్లుగ, మధ్య భాగమున సూదితో బెజ్జము వేయఁబడినట్టుగ నుండినదై అత్యుష్ణముగ, మిక్కుటముగ నీరును గార్చుచుండిన సవ్రణశుక్ల మనంబడును. (దీనిలో పీడగలిగియుండును. క్షతమున పీడగలుగుట సహజంబే యైనను నేత్రములవంటి సుకుమారస్థలంబున గలిగెడి విశేషపీడను సహించుట కశక్యంబని భోజాదికులు వచించెదరు. ఈ వ్రణశుక్లం బసాధ్యము. ఐన నవ స్థాభేదమువలన ఒకానొకపుడు సాధ్యంబగును. అవస్థాభేదం బెద్ది యనిన.

అవస్థాభేదసాధ్యశుక్రవివరణము

దుష్టేస్సమీపేనభ వేత్తుయత్తు వచావగాఢం వచసంస్రవేద్ధి,
అవేదనంవా నచయుగ్మశుక్రం తత్సిద్ధిమాయాతి కదాచిదేవ. 27

తా. పువ్వు దృష్టికి సమీపమున గలుగక, లేక లోతుగ వ్యాపించక, లేక కడు స్రావము పోట్లులేకయుండెడి శుక్ర మొకానొకప్పుడు సాధ్యంబగును. మఱియు రెండు శుక్రములు జనించిన యసాధ్యంబు.

అవ్రణశుక్రలక్షణము

స్యంధాత్మకంకృష్ణగతం సచోషం శంఖేందుకుందప్రతిభావభాసం,
వైహాయసాభ్రప్రతనుప్రకాశ మథావ్రణంసాధ్యతమంవదంతి.

తా. అభిష్యందమువలన జనించి కంటియొక్క నల్లగ్రుడ్డునందు చోషముతోఁ గూడి శంఖము, చంద్రుఁడు, మొల్లపువ్వు అనువానివలెనే తెల్లనై ఆకాశమునందుండు మేఘమువలె సూక్ష్మప్రకాశముగలదై వ్రణరహితంబై యుండుశుక్రము సుఖసాధ్యమని వచించెదరు.

అవ్రణశుక్రకృఛ్రసాధ్యత్వము

గంభీరజాతంబహుళంచశుక్రం చిరోత్థితంవాపివదంతికృఛ్రమ్. 29

తా. కంటినల్లగ్రుడ్డునందు రెండుపొరలకులోన జనించి విశాలంబై బహుకాలము నకు ముందు జనించియుండు శుక్రము కష్టసాధ్యంబు.

అవ్రణశుక్రాసాధ్యత్వము

విచ్ఛిన్నమధ్యంపిశితావృతంవా చలంసిరాసూక్ష్మమదృష్టికృచ్చ,
ద్విత్వగ్గతం లోహితమంతతశ్చ చిరోత్థితంచాపి వివర్జనీయమ్. 30

తా. శుక్రయొక్క మధ్యమునందుండు మాంసముకరిగి దానివలన ఛిద్రము (అనఁగా మధ్యమునందు పల్లము) గలదిగాని, లేక శుక్రమునకుచుట్టూ మాంసము

పెరిగి చలనముగలదిగాని నుండినదై సిరలవలన వ్యాప్తంబగుటవలన సూక్ష్మమై దృష్టిని నశింపఁజేయుచు రెండవపటమునందు వ్యాపించి చుట్టుప్రక్కలెఱ్ఱనై జనించి చిరకాలం బైయుండు శుక్రము అసాధ్యంబు. అట్లగుటచే దానిని వర్జింపవలయును.

ప్రకారాంతర అవ్రణశుక్రాసాధ్యత్వము

ఉష్ణాశ్రుపాతఃపిటికాచనేత్రే యస్మిన్భవేన్ముద్గనిభంచశుక్రం,
తదప్యసాధ్యం ప్రవదంతి కేచి దన్యచ్చయత్తిత్తిరిపక్షతుల్యమ్.

తా. నేత్రములయొక్క రెండవపటలమునందు శుక్రము వ్యాపించుటవలన కడువేడిమిగ అశ్రువులు స్రవించుటయేగాక సన్నని గుల్లలవలన వ్యాప్తంబై పెసరపప్పుతో సమానంబైన శుక్రముగలిగిన యసాధ్యము. మఱియు నాశుక్రము తిత్తిరిపక్షియొక్క ఱెక్కవర్ణముతో సమానముగనుండిన అసాధ్యమని కొందఱు వచించెదరు.

అక్షిపాకాత్యయలక్షణము

శ్వేతస్సమాక్రామతిసర్వతోహి దోషేణయస్యాసితమండలంతు,
తమక్షిపాకాత్యయమక్షిపాకం సర్వాత్మకంవర్జయితవ్యమాహుః.

తా. కంటియొక్కనల్లగ్రుడ్డునందు దోషసంబంధమువలన గ్రుడ్డునందంతటశుక్రము వ్యాపించిన సన్నిపాతజ అక్షిపాకాత్యయ మనంబడును. ఇది అసాధ్యంబగుటచే వైద్యుఁడు వర్జింపవలయును.

అజాకాజాతలక్షణము

అజాపురీషప్రతిమోరుజావాన్ సలోహితోలోహితపిచ్ఛిలాశ్రుః,
విగృహ్యకృష్ణంప్రచయోభ్యుపైతి తచ్చాజకాజాతమితివ్యవస్యేత్.

తా. నల్లగ్రుడ్డుయొక్క మూఁడవపొరయందు నాశ్రయించియుండెడి మేదస్సు ఉంటగనై నల్లగుడ్డును పగులఁగొట్టి యెండిన గొఱ్ఱెపెంటికవలె నున్నతమై నొప్పిగలదై యొకింత నెఱ్ఱనై ఎఱ్ఱగ, ఛిక్కగ, నీరును గార్చుచుండిన అజకాజాత మనంబడును (ఇటుల కంటినల్లగ్రుడ్డునందు జనించు నేత్రరోగములు జెప్పంబడియె.)

దృష్టిగతతిమిరరోగములు

ప్రథమపటలస్థదోషలక్షణము

ప్రథమేపటలే యస్య దోషాదృష్ట్యాం వ్యవస్థితః,
అవ్యక్తానిచ రూపాణి కదాచిదథ పశ్యతి. 3

తా. నేత్రముయొక్క మొదటిపటమున (అనఁగా అంతటికి లోపల, వాతా దోషములు వ్యాపించి గృష్టికి పైన నుండును. దానివలన నొకానొకపుడు ఘటపటా పదార్థములు స్పష్టములుగ గనుపించును.

ద్వితీయపటలస్థదోషలక్షణము

దృష్టి ర్భృశం విహ్వలతి ద్వితీయం పటలం గతే,
మక్షికా మశకా న్కేశా న్జాలకానిచ పశ్యతి. 35
మండలాని పతాకాంశ్చ మరీచిం కుండలానిచ.
పరిప్లవాంశ్చ వివిధా న్వర్షమభ్రం తమాంసిచ. 36
దూరస్థానిచ రూపాణి మన్యతేచ సమీపతః,
సమీపస్థాని దూరేచ దృష్టే ర్గోచరవిభ్రమాత్. 37
యత్నవానపిచాత్యర్థం సూచీపాశం న పశ్యతి,

తా. రెండవపటలమున దోషము వ్యాపించుటవలన దృష్టికి పదార్థము బాగుగ గనుపించకుండును. ఇట్లులనే నేత్రములకెదుట ఈగలు, దోమలు, వెంట్రుకలు, వలలు, మండలము, పతాకము, కిరణము, కుండలము, నానాప్రకారముగ కప్పలుమొదలగు నవి దుముకుచుండుటలు, వర్షము, మబ్బు, అంధకారము, ఇవి లేకుండునపుడు దృష్టికగుపడుట, దృష్టిభ్రాంతివలన దూరమునందు పదార్థములు సమీపముగ సమీపముగనుండు పదార్థములు దూరముగనున్నట్టుల దోచుట, కడుప్రయత్నము జేసినను సూదిముఖము గనుపించకుండుట-అనులక్షణంబులు గలుగును.

తృతీయపటలస్థ తిమిరలక్షణము

ఊర్ధ్వం పశ్యతి నాధస్తా త్తృతీయం పటలం గతే. 38
మహాంత్యపి చ రూపాణి ఛాదితానీవచాంబరైః,
కర్ణనాసాక్షిహీనాని వికృతానిచ పశ్యతి. 39
యథాదోషంచ రజ్యేత దృష్టిర్దోషే బలీయసి,
అధఃస్థేతు సమీపస్థం దూరస్థం చోపరిస్థితే 40
పార్శ్వస్థితే పునర్దోషే పార్శ్వస్థం నైవ పశ్యతి,
సమంతతస్థితే దోషే సంకులానీవ పశ్యతి. 41
దృష్టిమధ్యస్థితే దోషే మహద్ధ్రస్వంచ పశ్యతి,
ద్విధాస్థితే ద్విధా పశ్యే ద్బహుధా వా నవస్థితే. 42
దోషే దృష్టిస్థితే తిర్య గేకంవై మన్యతే ద్విధా,

తా. మూడవపటలమున దోషము వ్యాపించుటవలన పొడవుగనుండు పదార్థములు కనుపించుట, క్రిందనుండుపదార్థములు గనుపించకుండుట, పెద్దవిగనుండుపదార్థములు వస్త్రములో గప్పంబడినట్టుల గనుపించుట, మనుజులు ముక్కు, చెవులు, కండ్లు లేనివారుగ, వికారరూపము గలవారుగ గనుపించుట, రక్తమాంసమేదాదికసహాయ్య

మువలనగాని వాతాదిదోషములు బలిష్ఠంబులగుచుండ దృష్టికి వాతాదిదోషములవలె, ఎఱుపు, పసపు, తెలుపు వర్ణములు గలుగుట, దోష మధోభాగమునందుండుటవలన సమీపముననుండు పదార్థములు బాగుగ గనుపించకుండుట, పైభాగమునం దుండుటవలన దూరమునగనుండు పదార్థములు బాగుగ గనుపించకుండుట, ప్రక్కలయందుండుటవలన ప్రక్కలయందుండుపదార్థములు బాగుగ గనుపించకుండుట, దోషంబంతట వ్యాపించి యుండుటవలన పదార్థము లొకదానితో నొకటి జేరియుండునటుల గనుపించుట, దృష్టిమధ్యమునందుండుటవలన స్థూలపదార్థములు చిన్నవిగ గనుపించుట, రెండుస్థలలయందు దోషము నిలిచియుండుటవలన రెండురెండుపదార్థములుగ గనుపించుట, దోషమచంచలముగ నుండుటవలన నొకపదార్థం బనేకరూపములు గలదిగ గనుపించుట, దృష్టిగతదోషము అడ్డముగ నుండిన ఒకపదార్థము రెండుగ గనుపించుట-అను నీలక్షణములు గలుగును.

చతుర్థపటలస్థతిమిరలక్షణము

తిమిరాఖ్య స్సవై రోగశ్చతుర్థపటలంగతః. 43
రుణద్ధి సర్వతో దృష్టిం లింగనాశమతఃపరం,
అస్మిన్నపి తమోభూతే నాతిరూఢే మహాగదే. 44
చంద్రాదిత్యౌ సనక్షత్రా వంతరిక్షేచ విద్యుతః
నిర్మలానిచ తేజాంసి భ్రాజిష్ణూనిచ పశ్యతి. 45

తా. వాతాదిదోషములు నాలవపటలమును జెందుటచే తిమిర మనుపేరం బరంగుచు దృష్టి నంతట నడ్డగించును. ఇదియ *లింగనాశన మనంబడును. ఇది వృద్ధింజెందకుండు కాలమున ఆకాశమున చంద్ర, సూర్య, నక్షత్రములు, మెఱపులు, నిర్మలముగ దీప్తతేజములుగలవిగ గనుపించును.

ప్రకారాంతరలింగనాశస్వరూపము

సఏవలింగనాశస్తు నీలికా కాచ సంజ్ఞితః,

తా. తృతీయపటలమున జెందియుండు కాచబిందువు నుపేక్షించుటవలన యది నాలవపటలమును జెందిన లింగనాశనమనియు, నీలికయనియు జెప్పంబడును. ఇది అసాధ్యము.

తత్ర వా తేన రూపాణి భ్రమంతీవ హి పశ్యతి. 46
ఆవిలా న్యరుణాభాని వ్యావిద్ధానీవ మానవః,
పిత్తే సాదిత్య ఖద్యోత శక్రచాప తటిద్గణాన్. 47

---

*ఇంద్రియశక్తిని నశింపజేయుటచే లింగనాశన మనంబడును.

నృత్యతశ్చైవ శిఖిన స్సర్వాం నీలంచ పశ్యతి,
కఫేవ పశ్యే ద్రూపాణి స్నిగ్ధానిచ సితానిచ. 48
సలిలప్లావితానీవ పరిజాడ్యాని మానవః,
పశ్యే ద్రక్తేన రక్తాని తమాంసి వివిధానిచ. 49
ససితా న్యథ కృష్ణాని పీతా న్యపిచ మానవః,
సన్నిపాతేన చిత్రాణి విప్లుతానిచ పశ్యతి. 50
బహుధావ ద్విధావాపి సర్వాణ్యేవ సమంతతః,
హీనాంగాన్యధికాంగాని జ్యోతింష్యపిచ పశ్యతి, 51

తా. పైఁజెప్పఁబడిన సర్వపటలములయందు వ్యాపించియుండు వాతదోషము వలన రూపము దిరుగునట్టుగ, కల్మషముగ, ఎఱ్ఱగ, వంకరగ గనుపించును. పిత్తదోషము వలన సూర్యుఁడు, మిణుగురుపురుగు, ఇంద్రధనస్సు, మెఱుపు అనువానిని, నృత్యముసలు పునట్టి నెమళ్ళను, సర్వవస్తువులను నీలముగ గాంచును. కఫదోషమువలన స్నిగ్ధముగ, తెల్లగ, నీటిలో ముంచి తీసినట్టుగ, మందముగ గనుపించును. రక్తదోషమువలన ఎఱ్ఱగ, ఒకింత తెల్లగ, నల్లగ, పసపుగ గనుపించును. సన్నిపాతదోషమువలన పలువిధవర్ణములుగ, విపరీతముగ (అనఁగా ఒకవస్తువు రెండుగగాని, లేక అనేకరూపములుగగాని) గనుపించును. మఱియు జ్యోతిస్సులు హీనమైన అంగములుగలవిగగాని, లేక అధికాంగములుగలవిగగాని, నానాప్రకారములుగగాని గనుపించును.

పరిమ్లాయికలక్షణము

పిత్తం కుర్యా త్పరిమ్లాయి మూర్ఛితం రక్తతేజసా,
పీతాదిశ స్తథోద్యోతా న్రవించాపి సపశ్యతి. 52
వికీర్యమాణా న్ఖద్యోతైర్వృక్షాం స్తేజోఽభిరేవచ,

తా. పిత్తమురక్తబలముతో మిశ్రమమై పరిమ్లాయి యను తిమిరరోగమును గలుగంజేయుచున్నయది. దానిసంబంధమువలన దిక్కులు, ఎండ, సూర్యుఁడు,పసపువర్ణముగ, మఱియు వృక్షములు మిణుగురుపురుగులు, తేజస్సు అనువానితో వ్యాప్తంబైనవిగ గనుపించును.

రాగభేదమువలన లింగనాశవివరము

వక్ష్యామి షడ్విధం రాగై ర్లింగనాశ మతఃపరమ్. 53
రాగోఽరుణోమారుతజః ప్రదిష్టోమ్లాయీచనీలశ్చతథైవపిత్తాత్
కఫాత్సితశ్శోణితజస్సరక్త స్సమ స్తదోష ప్రభవోవిచిత్రః. 54

తా. వర్ణభేదసంఖ్యవలన లింగనాశన మనురోగము ఆరువిధంబులగును. అందు వాతజలింగనాశనం బెఱ్ఱగనుండును. పిత్తజలింగనాశనము పచ్చగ, నీలముగనుండును. కఫజ

లింగనాశనము తెల్లగనుండును. రక్తజలింగనాశనం బెఱ్ఱగనుండును. సర్వదోషజలింగనాశనములు పలువిధవర్ణములు గలవిగ నుండును.

పరిమ్లాయిరోగవిశేషలక్షణము

అరుణం మండలం దృష్ట్యాం స్థూలకాచారుణప్రభం,
పరిమ్లాయినిరోగేస్యాత్ మ్లాయి నీలంచ మండలమ్. 55
దోషక్షయాత్కదాచిత్స్యాత్స్వయం తత్ర ప్రదర్శనం,

తా. పరిమ్లాయిరోగమునందు దృష్టికిపైన లావుగ, గాజువలె నెఱ్ఱగ నుండుమండలము జనించి పచ్చగ, నీలముగ నుండును. దానియందు దోషము తగ్గినయెడల ఒకానొకప్పుడు నేత్రములుతనంతట తానేగనుపించును. (ఇచట దోషశబ్దమునకు కొందఱుజన్మాంతరకర్మమునియు వచించెదరు.)

దృష్టిమండలగతరోగలక్షణము

అరుణం మండలం వాతాచ్చంచలం పరుషం తథా. 56
పిత్తాన్మండలమానీలం కాంస్యాభం పీతమేవచ,
శ్లేష్మణా బహుళం స్నిగ్ధం శంఖ కుందేందు పాండురమ్. 57
చలత్పద్మపలాశస్థ శ్శుక్లో బిందురివాంభసః,
మృద్యమానేచ నయనే మండలం తద్విసర్పతి 58
ప్రవాళపద్మపత్రాభం మండలం శోణితాత్మకం,
దృష్టిరాగో భవేచ్చిత్రో లింగనాశే త్రిదోషజే. 59
యథాస్వం దోషలింగాని సర్వేష్వేవ భవంతి హి,

తా. వాతమువలన దృష్టిమండలము ఎఱ్ఱగ, చంచలముగ గరగరగనుండును. పిత్తమువలన ఒకింతనీలముగ, కాంస్యమువంటి వర్ణముగలదిగ, లేక పసపువర్ణముగలదిగ నుండును. కఫమువలన విస్తారముగ, జిగటగ, శంఖము, మొల్లపువ్వు, చంద్రుఁడు అనువానివలె తెల్లగ నుండును. మఱియు కన్నులనలచిన తామరాకుపై కదలుచుండు తెల్లని నీటిబిందువులవలె ఇటునటు నీరు కదలుచుండును. రక్తమువలన దృష్టిమండలము పగడమువలెగాని, లేక ఎఱ్ఱతామరపువ్వువలె నెఱ్ఱగగానియుండును. త్రిదోషజలింగనాశనమున విచిత్రచ్ఛాయగల మండలములుగలుగును. మఱియు సర్వలింగనాశనరోగమునందాయా రోగదోష లక్షణంబులు గలుగును.

దృష్టిరోగసంఖ్య.

షడ్లింగనాశాష్షడిమేచరోగా దృష్ట్యాశ్రయాష్షట్చప దేవచస్యుః. 60

తా. పూర్వోక్తమైన ౬ విధములైనలింగనాశనంబులును, ఉత్తరోత్ర జెప్పంబడు ౬ విధములైన పిత్తవిదగ్ధదృష్ట్యాదిరోగంబులును జేరి ౧౨ విధములైన దృష్టిరోగంబులుగ నగును.

పిత్తవిదగ్ధదృష్టిలక్షణము.

పిత్తేన దుష్టేన గతేన వృద్ధిం పీతాభవే ద్యస్య నరస్యదృష్టిః,
పీతానిరూపాణిచతేనపశ్యే త్సవై నరః పిత్తవిదగ్ధదృష్టిః. 61

తా. పిత్తము దుష్టంబగుటవలన వృద్ధిజెంది దృష్టియందు పసపువర్ణమును గలుగం జేయును. దానిసంబంధమువలన సర్వపదార్థములు పచ్చగ గనుపించును. ఇదియ పిత్తవిదగ్ధ దృష్టి యనబడును.

దివాంధ్యలక్షణము.

ప్రాప్తేతృతీయంపటలంచదోషే దివానపశ్యేన్నిశివీక్షతే సః,
రాత్రౌసశీతానుగృహీతదృష్టిః పిత్తాల్పభావాదపితానిపశ్యేత్. 62

తా. మూడవపటలమునందు పిత్తదోషము వ్యాపించుటవలన పగటియందు నేత్రములు గనుపించకుండును. రాత్రియందు చల్లగనుండుటచే పిత్తము కొరవడును. దానివలన రాత్రులయందు నేత్రములు గనుపించును. ఇదియ దివాంధ్య మనంబడును.

కఫవిదగ్ధదృష్టిలక్షణము.

తథానరశ్శ్లేష్మవిదగ్ధదృష్టి స్తాన్యేవశుక్లానిహిమన్యతేతు,

తా. అటులనే కఫవిదగ్ధదృష్టిగలవానికి సర్వపదార్థములును తెల్లగ గనుపించును.

*నక్తాంధ్యలక్షణము.

త్రిషుస్థితోయఃపటలేషుదోషో నక్తాంధ్యమాపాదయతిప్రసహ్య.
దివాససూర్యానుగృహీతదృష్టిఃపశ్యేత్తురూపాణికఫాల్పభావాత్,

తా. కఫముమూడవపటలమును జెందుటవలన నక్తాంధ్యము జనించును. అందు సూర్యునితాపమువలన పగటియందు కఫము కొరవడుటచే పగటియందు నేత్రములు గనుపించును.

ధూమదర్శిలక్షణము.

శోకజ్వరాయాసశిరోభితాపై రభ్యాహతాయస్యనరస్యదృష్టిః.
ధూమ్రాం స్తథాపశ్యతిసర్వభావా న్సధూమదర్శీతినరఃప్రదిష్టః,

తా. శోకము, జ్వరము, ఆయాసము, మస్తకతాపము అనువానివలన పిత్తము ప్రకోపించి దృష్టియందు వికారమును గలుగంజేయుటవలన సర్వపదార్థములు పొగచే నావరింపఁబడినటుల గనుపించును. ఈరోగము శోకవిదగ్ధదృష్టి యని జెప్పంబడును.

---

* నక్తాంధ్య మన — రేచీకటి.

(అందు సర్వవస్తువులు పగటియందుమాత్రము పొగగప్పినటుల గనుపించును. రాత్రియందు పిత్తము కొరపడుటవలన నిర్మలములుగ గనుపించును.)

ప్రాస్వదృష్టిలక్షణము.

యో హ్రస్వజాడ్యో దివసేషుకృచ్ఛ్రా ద్ధ్రస్వాని రూపాణిచ తేనపశ్యేత్.

తా. దోషము దృష్టిమధ్యగతంబగుటవలన పగటియందు లావుగనుండు పదార్థములు సన్నగగనుపించిన హ్రస్వదృష్టి యనంబడును.(ఈరోగము పిత్తమువలన జనించును.)

నకులాంధ్యలక్షణము.

విద్యోతతేయస్యనరస్యదృష్టి ర్దోషాభిపన్నా నకులస్యయద్వత్,
చిత్రాణిరూపాణిదివాసపశ్యే త్సవై వికారో నకులాంధ్యసంజ్ఞః.

తా. దృష్టిదోషముచే వ్యాప్తంబై ముంగిసదృష్టితో సమానంబై పగటియందు పలువిధరూపములుగ నగుపడుచుండిన నకులాంధ్య మనంబడును.

గంభీరదృష్టలక్షణము.

దృష్టిర్విరూపాశ్వసనోపసృష్టా సంకోచమభ్యంతరతశ్చయాతి,
రుజావగాఢంచ త మక్షిరోగం గంభీరికేతి ప్రవదంతి తద్జ్ఞాః. 67

తా. దృష్టి వాతమువలన వికృతంబై లోన సంకోచముగలదై పోట్లతో గూడియుండిన గంభీరదృష్టి యనబడును.

ఆగంతుకలింగనాశనము.

బాహ్యౌపునర్ద్వావిహసంప్రదిష్టౌ నిమిత్తతశ్చాప్యనిమిత్తతశ్చ,
నిమిత్తతస్తత్ర శిరోఽభితాపో జ్ఞేయస్త్వభిష్యందనిదర్శనస్సః. 68

తా. అభిఘాతలింగనాశనము రెండువిధంబులు. అందొకటి యేదోయొకకారణంబునను, రెండవది నిష్కారణంబునను జనించును. అందు విషవృక్షపుష్పముపైనుండివచ్చిన గాలియొక్క స్పర్శవలన తల తపించి యుష్ణము కండ్లకు దిగి కండ్లు కానరాకుండం జేయునది శిరోభితాప మనంబడును. ఇది నిమిత్తజన్యము. దీనియందు రక్తాభిష్యంద లక్షణములే గలుగును.

అనిమిత్తజలింగనాశలక్షణము.

సురర్షి గంధర్వమహోరగాణాం సందర్శనేనాపిచభాస్కరస్య,
హన్యేతదృష్టిర్మనుజస్యయస్య సలింగనాశ స్త్వనిమిత్తసంజ్ఞః. 69
తత్రాక్షివిస్పష్టమివావభాతి వైడూర్యవర్ణావిమలాచదృష్టిః,

తా. దేవ, ఋషి, గంధర్వ, మహాసర్ప, సూర్యాదుల నరిమిజూచుటవలన దృష్టి నష్టంబైన అనిమిత్తజలింగనాశనమని పరగి నేత్రములు స్వచ్ఛముగ, దృష్టి శ్యామలవర్ణముగ నుండును. (ఇటులు దృష్టిగత తిమిరరోగలక్షణంబులు జెప్పంబడియెను.)

కంటితెల్లగ్రుడ్డునందు జనించురోగములు.

* అర్మరోగభేదములు

ప్రస్తార్యర్మతను స్తీర్ణం శ్యావం రక్తనిభం సితే,
సశ్వేతం మృదుశుక్లార్మ శుక్లే తద్వర్ధతే చిరాత్. 70
పద్మాభం మృదురక్తార్మ యన్మాంసం చీయతే సితే,
పృథుమృద్వధిమాంసార్మ బహుళంచ యకృన్నిభమ్. 71
స్థిరం ప్రస్తారిమాంసాఢ్యం శుష్కంస్నాయ్వర్మపంచమం,

తా. అర్మరోగం బైదువిధంబులు. అందు కంటియొక్క తెల్లనిభాగముపై పెటగ, విస్తీర్ణముగ నల్లగ ఎఱ్ఱగనుండుమాంసము జనించిన ప్రస్తారికమనియు, తెల్లగ, మృదువుగనుండుమాంసము జనించిన కాలక్రమమున వృద్ధిం జెందిన శుక్లార్మమనియు, తామరవలె నెఱ్ఱగ, మృదువుగనుండుమాంసము జనించిన రక్తార్మమనియు, విస్తీర్ణముగ, మృదువుగ, యకృత్తువలె స్థూలముగ, నల్లగ గనుపించిన అధిమాంసార్మమనియు కఠినంబై ప్రసరించునదియై స్రావరహితంబై యుండుమాంసము జనించిన స్నాయ్వర్మమనియు చెప్పంబడును.

శుక్తిరోగలక్షణము

శ్యావాస్స్యుః పిశితనిభాస్తు బిందవోయే
శుక్త్యాభా స్సితనియతా స్సశుక్తిసంజ్ఞః. 72

తా. కంటియొక్క తెల్లగ్రుడ్డుపైనల్లగ, మాంసతుల్యముగ ముత్యపుచిప్పవర్ణతుల్యముగ, బిందువులుజనించిన శుక్తి యనఁబడును.

అర్జునలక్షణము.

ఏకోయశ్శశరుధిరోపమశ్చ బిందుశ్శుక్లస్థోభవతితదర్జునంవదంతి.

తా. కంటియొక్క తెల్లనిభాగమున రక్తమువలె నొకబిందువు జనించిన అర్జునమనంబడును.

పిష్టకలక్షణము.

శ్లేష్మమారుతకోపేన శుక్లేమాంసం సమున్నతం,
పిష్టవ త్పిష్టకం విద్ధి మలాక్తాదర్శసన్నిభమ్. 74

తా. కఫవాతముల ప్రకోపమువలన నేత్రములయొక్క తెల్లనిగ్రుడ్డునందు పిండివలె తెల్లగనుండు మాంసము జనించిన పిష్టక మనంబడును. ఇది మలయుక్తమైన యద్దమువలె కనుపించును.

---

* అర్మ మన దుర్మాంసము.

సిరాజాలలక్షణము.

జాలాభః కఠినశిరో మహాంత్సరక్తస్సంతానస్మృత ఇహజాలసంజ్ఞిత స్తు,

తా. కంటియొక్క తెల్లనిగ్రుడ్డునందు కఠినముగ, గొప్పగ, ఎఱ్ఱగనుండు [1]సిరలు వ్యాపించి వలతో సమానంబై యుండిన సిరాజాల మనంబడును.

సిరాజపిటికలక్షణము.

శుక్లస్థా స్సితపిటికా స్సిరావృతాయా
స్తాబ్రూయా దసితసమీపజా స్సిరాజాః. 75

తా. కంటియొక్క తెల్లనిగ్రుడ్డుపైనుండు నల్లనిభాగమునకు సమీపమున సిరలు వ్యాపించి తెల్లనై సన్ననిపుళుపులు గలుగంజేసిన సిరాజపిటిక యనంబడును.

బలాసలక్షణము.

కాంస్యాభో మృదురథ వారిబిందుకల్పో
విజ్ఞేయో నయనసితే బలాసపంజ్ఞః,

తా. కంటియొక్క తెల్లనిభాగమున కంచుతోసమానమైన కాంతిగలదిగ, కఠినముగ, లేక నీటిబిందువుతో తుల్యముగనుండు గ్రంథి జనించి యొకింతయుబ్బి గుండ్రముగనుండిన బలాసమనంబడును. (ఇటుల కంటి తెల్లగ్రుడ్డునందు జనించురోగములు జెప్పంబడియెను.)

పూయాలసలక్షణము

పక్వ శ్శోథ స్సంధిజో యస్సతోద
స్స్రవే త్పూయం పూతిపూయాలసాఖ్యః. 76

తా. నేత్రసంధియందు వాపు జనించి పండి సూదులతో పొడుచునటుల వేదనతోడంగూడి దుర్గంధముగ చీమును గార్చుచుండిన పూయాలస మనంబడును.

ఉపనాహలక్షణము.

గ్రంథిర్నాల్పో దృష్టిసంధావపాకీ కండుప్రాయో నీరుజస్తూపనాహః.

తా. నేత్రసంధియందు లావుగ. ఒకింతపక్వముగలదిగ, కడుదురదతో గూడినదిగ, వేదనారహితముగ నుండు గ్రంథి జనించిన ఉపనాహ మనంబడును.

నేత్రనాడీలక్షణము.

గత్వా సంధీ నశ్రుమార్గేణ దోషాః
కుర్యు స్స్రావా లక్షణై స్సైస్స్వ రుపేతాన్,

---

1 సిర యన భోలునరము.

తం హి స్రావం నేత్రనాడీతి చైకే
తస్యాలింగం కీర్తయిష్యే చతుర్ధా. 78

తా. వాతాదిదోషములు * అశ్రువులయొక్క మార్గమువలన సంధులయందు ప్రవేశించి తమతమలక్షణములతోడఁగూడి స్రావము గలుగఁజేసిన నేత్రనాడి యని కొందఱు వచించెదరు. అది నాలుగువిధంబులు. ఎట్లనిన:—

పాకస్సంధౌ సంస్రవేద్యస్తుపూయం పూయాస్రావోసౌగదస్సర్వజస్తు,
శ్వేతంసాంద్రంపిచ్ఛిలంసంస్రవేద్ధి శ్లేష్మస్రావోసావికారోమతస్తు. 79
రక్తాస్రావశ్శోణితాద్యోవికార స్స్రవేదుష్ణంతత్రరక్తంప్రభూతం,
హారిద్రాభంపీతముష్ణంజలంవా పిత్తాస్రావస్సంస్రవేత్సంధిమధ్యాత్. 80

తా. నేత్రసంధియందు వాపు జనించి పండి చీమునుగార్చుచు సన్నిపాతాత్మకయుక్తంబైయుండిన పూయస్రావ మనంబడును. మఱియు తెల్లగ, గట్టిగ, బంకగ చీమును గార్చుచుండిన శ్లేష్మస్రావి యనంబడును. రక్తప్రకోపమువలన విశేషముగ, ఊష్మముగ నేత్రమువలన రక్తస్రావముగలది రక్తజస్రావ మనంబడును. నేత్రసంధుల యందు పసపుచాయగ, లేక పచ్చగ, ఉష్ణముగ నీరు గార్చుచుండునది పిత్తజస్రావ మనంబడును.

పర్వణి అలజీలక్షణములు.

తామ్రాతన్వీదాహపాకోపపన్నా జ్ఞేయావైద్యైఃపర్వణీవృత్తశోథా,
జాతాసంధౌశుక్లకృష్ణేఽలజీస్యా త్తస్మిన్నేవఖ్యాపితాపూర్వలింగైః.

తా. కంటియొక్క తెల్లనిసంధిపైగాని, లేక నల్లనిసంధిపైగాని, ఎఱ్ఱగ, చిన్నవిగ, గుండ్రముగనుండు పిటికలు జనించి తాపయుక్తమై పండిన పర్వణియనియు, ఆస్థానంబుననే పూర్వోక్తమగుప్రమేహపిటికాలక్షణయుక్తంబై పెద్దవిగనుండుపిటికలు జనించిన అంజి యనియు జెప్పంబడును.

క్రిమిగ్రంధిలక్షణములు.

క్రిమిగ్రంథిర్వర్త్మనఃపక్ష్మణశ్చ కండూంకుర్యుఃక్రిమయస్సంధిజాతాః,
నానారూపావర్త్మశుక్లాంతసంధౌ చరంత్యంతర్నయనందూషయంతః

తా. కంటిఱెప్పలయందును, ఱెప్పవెంట్రుకల సంధులయందును, పలువిధములైన క్రిములు, దురదజనించిన గ్రంధి యనంబడును. మఱియు నది కంటియొక్క తెల్ల భాగమునందలి సంధులయందు వ్యాపించి కంటియొక్క లోభాగమును జెరచి లోన దిరుగుచుండిన క్రిమిగ్రంధి యనంబడును.

* అశ్రువులన—కంటినీరు.

వర్త్మరోగము, ఉత్సంగపిటికాలక్షణము.

అభ్యంతరముఖీ తామ్రా బాహ్యతో వర్త్మతశ్చయా,
సోత్సంగోత్సంగపిటికా సర్వజా స్థూలకండురా. 83

తా. కంటియొక్కలోభాగమున ముఖముగల కురుపుజనించి ఎఱ్ఱనై, కఠినంబై, దురదతోకూడినదై, కంటిరెప్పలయొక్క బైటిమధ్యభాగమున నుబ్బియుండిన ఉత్సంగ పిటిక యనంబడును. ఇది త్రిదోషమువలన జనించును.

కుంభికాలక్షణము.

వర్త్మాంతే పిటికాధ్మాంతా భిద్యంతేచ స్రవంతిచ,
కుంభీకబీజసదృశాః కుంభికా స్సన్నిపాతజాః.

తా. కంటియొక్క యొకపార్శ్వమున దాడిమవిత్తువలెనుండు కురుపు జనించి యదిమిన నుబ్బుచు పగిలి మసివలె స్రావమును గలుగంజేయుచుండిన కుంభిక యనంబడును. ఇది త్రిదోషమువలన జనించును.

పోథకీలక్షణము

స్రావిణ్యః కండురాగుర్వ్యో రక్తసర్షపసన్నిభాః,
రుజావంత్యశ్చ పిటికాః పోథక్యఇతి కీర్తితాః. 85

తా. రెప్పలయొక్క లోభాగములో ఎఱ్ఱావాలప్రమాణముగల కురుపులు జనించిన రక్తమునుగార్చుచు దురదతోగూడి జడత్వము, కడునొప్పిగలవైయుండిన పోథకి యనంబడును.

వర్త్మశర్కరాలక్షణము

పిటికాయాః ఖరా స్థూలా సూక్ష్మాభి రభిసంవృతా,
వర్త్మస్థా శర్కరానామ సరోగో వర్త్మదూషకః. 86

తా. కంటియందు కఠినముగ, లావుగ నుండు కురుపుజనించి చుట్టుసన్నని కురుపులవలన వ్యాప్తంబైయుండిన వర్త్మశర్కర యనంబడును. ఇది కంటిరెప్పలం జెరచును.

అర్శోవర్త్మలక్షణము.

ఉర్వారుబీజప్రతిమాః పిటికా మందవేదనాః,
శ్లక్ష్ణాః ఖరాశ్చ వర్త్మస్థా స్తదర్శోవర్త్మ కీర్త్యతే. 87

తా. కంటిరెప్పలయందు దోసవిత్తులతో సమానంబులుగ, అల్పవేదన, నునుపు, కాఠిన్యము కలవిగనుండు కురుపులు జనించిన అర్శోవర్త్మ మనంబడును.

శుష్కార్శోలక్షణము.

దీర్ఘాంకురః ఖరస్తబ్ధో దారుణోఽభ్యంతరోద్భవః,

వ్యాధిరేషోఽతివిఖ్యాత శ్శుష్కార్శోనామ నామతః. 88

తా. కంటిలోపల పొడవుగ, గరగరగ, కఠినముగ, దుఃఖకరముగ నుండు మాంసపుమొలక జనించిన శుష్కార్శ మనంబడును. ఇది త్రిదోషమువలన జనించును.

అంజనలక్షణము

దాహ తోదవతీ తామ్రా పిటికావర్త్మసంభవా,
మృద్వీ మంద రుజా సూక్ష్మా జ్ఞేయా సాంజననామికా. 89

తా. దాహము, పోట్లు అనువానితోడంగూడి ఎఱ్ఱగ, మృదువుగ, చిన్నదిగ, ఒకింతవేదన గలదిగనుండు కురుపు రెప్పలయందు జనించిన అంజన మనంబడును. ఇది త్రిదోషమువలన జనించును.

బహుళవర్త్మలక్షణము

వర్త్మోపచీయతే యస్య పిటికాభి స్సమంతతః,
సవర్ణాభి స్థిరాభిశ్చ విద్యా ద్బహుళవర్త్మతత్. 90

తా. రెప్పలయొక్క సర్వప్రదేశము చర్మముతో సమానముగ, కఠినముగ నుండు కురుపులవలన వ్యాప్తంబై యుబ్బియుండిన బహుళవర్త్మ మనంబడును. ఇది త్రిదోషము వలన జనించును.

వర్త్మబంధలక్షణము

కండూమతాల్పతోదేన వర్త్మశోథేన యో నరః,
నసమం ఛాదయేదక్షి యత్రాసో వర్త్మబంధకః. 91

తా. రెప్పలు వాచి దురద, ఒకింతవేదన అనువానితోడం గూడియుండుట వలన మూయుట కనుకూలించకుండిన వర్త్మబంధ మనంబడును. ఇది త్రిదోషమువలన జనించును.

క్లిష్టవర్త్మలక్షణము

మృద్వల్పవేదనం తామ్రం యద్వర్త్మసమమేవ చ,
అకస్మాచ్చ భవేద్రక్తం క్లిష్టవర్త్మేతి తద్విదుః. 92

తా. నేత్రములయొక్క క్రిందిరెప్పలు, పైరెప్పలు, ఏకకాలంబున మృదువులై అల్పవేదనగలవై ఎఱ్ఱనై యకస్మాత్తుగ గడుసెఱ్ఱగనైన క్లిష్టవర్త్మ మనంబడును. ఇది కఫరక్తమువలన జనించును.

వర్త్మకర్దమలక్షణము

క్లిష్టం పునః పిత్తయుతం శోణితం విదహేద్యదా,
తదాక్లిన్నత్వ మాపన్న ముచ్యతే వర్త్మకర్దమః. 93

తా. పూర్వోక్తక్లిష్టవర్త్మమునందు మరల పిత్తయుక్తరక్తం బెప్పుడుడిగెనో అపు డది బురదవలె నగును. ఇదియ వర్త్మకర్దమ మనంబడును. ఇది పిత్తాధికసన్నిపాతము వలన జనించును.

శ్యావవర్త్మలక్షణము

వర్త్మయద్బాహ్యతోఽంతశ్చ శ్యావం శూనం స వేదనం,
తదాహు శ్శ్యావవర్త్మేతి వర్త్మరోగవిశారదాః. 94

తా. రెప్పలయొక్క పైభాగము, లోభాగము నల్లనై వాచి పోట్లతో గూడి యుండిన శ్యావవర్త్మ మనంబడును. ఇది వాతాధికత్రిదోషమువలన జనించును.

ప్రక్లిన్నవర్త్మలక్షణము

అరుజం బాహ్యత శ్శూనం వర్త్మయస్య నరస్య హి,
ప్రక్లిన్నవర్త్మ తద్విద్యాత్ క్లిన్నమత్యర్థమంతతః. 95

తా. రెప్ప యొకింతవేదన వెలపట వాపుగలదై రెప్పకొలుకులకు సమీపమున మిక్కుటముగ చితచితలాడుచుండిన ప్రక్లిన్నవర్త్మ మనంబడును. ఇది కఫాధిక్యమువలన జనించును.

అక్లిన్నవర్త్మలక్షణము

యస్య ధౌతాన్యధౌతాని సంబధ్యంతే పునఃపునః,
వర్త్మాన్యపరిపక్వాని విద్యాదక్లిన్నవర్త్మతత్. 96

తా. కంటిరెప్పలం గడిగినను లేక గడుగకున్నను, బంకవలె పలుమారు కరచుకొని లోభాగము పండక చీముతోగూడకనుండిన అక్లిన్నవర్త్మ మనంబడును.

వాతహతవర్త్మలక్షణము.

విముక్తసంధి నిశ్చేష్టం వర్త్మయస్య నమీల్యతే,
ఏతద్వాతహతం వర్త్మ జానీయా దక్షిచింతకః. 97

తా. రెప్పసంధులు వీడుటవలన, కన్నులు దెరచుటకు, మూయుట కశక్యంబై చిన్నవియై రెప్పలు మూతపడకుండిన వాతహతవర్త్మ మనంబడును.

అర్బుదలక్షణము

వర్త్మాంతరస్థం విషమం గ్రంథిభూత మవేదనం,
ఆచక్ష తేఽర్బుదమితి సరక్త మవిలంబితమ్. 98

తా. రెప్పలయొక్క లోభాగము మందవేదనగలదై ఒకింత యెఱ్ఱనై శీఘ్రముగ వృద్ధిజెందునదియై విషమమై దానియందు గ్రంథిజనించిన అర్బుద మనంబడును. ఇది త్రిదోషమువలన జనించును.

నిమేషలక్షణము

నిమేషిణీ స్సిరా వాయుః ప్రవిష్టో వర్త్మసంశ్రయః,
ప్రచాలయతి వర్త్మాని నిమేషంనామ తం విదుః. 99

తా. ఱెప్ప నాశ్రయించియుండు వాయువు నిమేషోన్మేషముల జేయునట్టి సిరలయందుజేరి ఱెప్పల గదలింపుచుండిన నిమేష మనంబడును.

శోణితార్శోలక్షణము.

వర్త్మస్థో యో వివర్ధేత లోహితో మృదురంకురః,
తద్రక్తజం శోణితార్శ ఛిన్నం ఛిన్నం ప్రవర్ధతే. 100

తా. రక్తసంబంధమువలన ఱెప్పలయొక్క లోభాగమున యెఱ్ఱగ, మృదువుగనుండు మొలకలు జనించిన శోణితార్శ మనంబడును. దీనిని పలుమారు గోసినను మరల మరలబె రుగుచుండును.

లగణలక్షణము.

అపాకీ కఠిన స్థూలో గ్రంథిర్వర్త్మ భవో రుజః,
సకండూః పిచ్ఛిలః కోల సంస్థానో లగణస్తు సః. 101

తా. ఱెప్పలయందు రేగుకాయవలె కఠినముగ, స్థూలముగ, కండూయుక్తముగ జిగటగ నుండు గ్రంథి జనించిన లగణ మనంబడును. ఇది కఫాధిక్యమువలన జనించును. దీనియందు పోట్లు, పాకము (పండుట) లేకుండును.

బిసవర్త్మలక్షణము.

త్రయోదోషా బహి శ్శోథం కుర్యు చ్ఛిద్రాణి వర్త్మనోః,
ప్రస్రవత్యంతరుదకం బిసవ ద్బిసవర్త్మ తత్. 102

తా. దోషత్రయ ప్రకోపమువలన ఱెప్పల పైభాగము వాచి ఛిద్రములతోగూడి తామరతూండ్లవలె లోన నీరును గార్చుచుండిన బిసవర్త్మ మనంబడును.

కుంచనలక్షణము.

వాతాద్యావర్త్మసంకోచం జనయంతి యదా మలాః,
తదా ద్రష్టుం న శక్నోతి కుంచనంనామ తద్విదుః. 103

తా. ప్రకోపించినవాతాదిదోషములు ఱెప్పలను చిన్నవిగజేసిన నేత్రములనుదెరచి మూచుట కశక్యంబగును. ఈరోగము కుంచనమనియు, లేక కృఛ్రోన్మీలనమనియు జెప్పంబడును.

పక్ష్మకోపలక్షణము.

ప్రచాలితాని వాతేన పక్ష్మాణ్యక్షి విశంతి హి,

ఘృష్యంత్యతీ ముహు స్తాని సంరంభం జనయంతిచ. 104
అసితే సితభాగేన మూలకోశా త్పతంత్యపి,
పక్ష్మకోప స్సవిజ్ఞేయో వ్యాధిః పరమదారుణః. 105

తా. వాతముచే కంటిరెప్పలు చలింపఁజేయఁబడుటవలన వెంట్రుకలు కంటిలో ప్రవేశించి పలుమారు తెల్లగ్రుడ్డునందుగాని, నల్లగ్రుడ్డునందుగాని యొరసికొనుటచే వాపుగలిగి వెంట్రుకలు మూలమునుండి వదలును. ఇదియ పక్ష్మకోప మనియు, అథవా ఉప పక్ష్మమనియు జెప్పంబడును. ఇది కడుభయంకరమైనది.

పక్ష్మశాతలక్షణము

వర్త్మపక్ష్మాశయగతం పిత్తం రోమాణి శాతయేత్,
కండూం దాహంచ కురుతే పక్ష్మశాతం తమాదిశేత్. 106

తా. రెప్పలు, రెప్ప వెంట్రుకలు - వీనిమూలమునందుండుపిత్తము ప్రకోపించుట వలన వెంట్రుకలూడి రెప్పలయందు దురదను, దాహమును గలుగజేసిన పక్ష్మశాత మనఁబడును.

త్రికటుకాద్యంజనము.

కటుత్రయంచాపిఫలత్రయంచ జ్యోతిష్మతీవేల్లకరంజబీజం,
ప్రపౌండరీకంమధుకంచతామ్రం సింధూద్భవంపైపటికంచశంఖమ్.
రసాంజనంగైరికచందనేద్వే ద్రాక్షానిశాశాబరలోధ్రకంచ,
తుత్థంచపీతాహ్వాయరోహిణీచ పేష్యంకరంజస్వరసేనసర్వమ్. 108
తుత్థాదిరేకోద్విగుణోరసాదిః ప్రపౌండరీకాదిగణంత్రిభాగం,
శేషంచతుర్భాగమిదంనిహన్యా ద్వర్తిస్సునేత్రస్సకలాంశ్చరోగాన్.
కాచంచపుష్పంపటలంవ్రణంచ దుర్మాంసకండూపిటకంకురూనం,
దాహంచరాగంచనిశాంధతాంచ తథాధిమంథంవినిహంతిశీఘ్రమ్.
(ఆయుర్వేదే)

తా. త్రికటుకములు, కరకతాండ్రయుసిరికలు, వెక్కుడువిత్తులు, వాయు విడంగములు, కానుగవిత్తులు - ఇవి దినుసుకు నాలుగేసిభాగములు, ప్రపౌండరీకము, అతిమధురము, తామ్రభస్మము, సైంధవలవణము, పటిక, శంఖము - ఇవి దినుసుకు 3 భాగములు, రసాంజనము, కావిరాయి, శ్రీగంధము, రక్తచందనము, ద్రాక్షపండ్లు, పసుపు, తెల్లలొద్దుగ, లొద్దుగ - ఇవి దినుసుకు రెండేసిభాగములు, మైలుతుత్తము, మ్రానిపసపు, కటుకరోహిణి - ఇవి దినుసుకొక్కొకభాగము, ఇటులవానినెల్ల ఖల్వములో నుసిచి కానుగచెక్కరసముతో మర్దించి కణికలుజేసి ఉదకముతో జాది కన్నునబెట్టిన కాచము, పువ్వులు, పటలములు, వ్రణములు, దుర్మాంసము, దురదలు,

పొక్కులు, కూనలు, కంటియందు మంట, కంటిరెప్పలు, రేజీకటి, అధిమంథము మొదలగు సర్వనేత్రరోగములను తీవ్రముగ హరింపజేయును.

కతకాద్యంజనము

కతకస్యఫలం శంఖ సైంధవం త్ర్యూషణం సితా,
ఫేనో రసాంజనం క్షౌద్రం విడంగాని మనశ్శిలా. 111
కుక్కుటాండకపాలంచ ఖల్వమధ్యే వినిక్షిపేత్,
సర్వమేతత్సమం కృత్వా నారీక్షీరేణ పేషయేత్. 112
తిమిరం పటలం కాచ మర్మశుక్రం వ్యపోహతి,
కండూ క్లేదార్బుదం హంతి మలం బాహ్యం జయేత్తతః. 113
(మాధవనిదానే)

తా. చిల్లగింజ, శంఖము, సైంధవలవణము, త్రికటుకములు, పంచదార, సముద్రపునురుగు, రసాంజనము, తేనె, వాయువిడంగములు, మణిశిల, కోడిగ్రుడ్డుపెంకులు-వీనిని సమభాగములుగ ఖల్వములోనునిచి చనుబాలతో మర్దించి కణికలుజేసి నిమ్మపండ్ల రసముతో వాడి కన్నులబెట్టిన (వర్త్మరోగము, కండ్లదృష్టిని పోగొట్టెడిరోగము) తిమిరము, * పటలము, కాచము, అశ్మరోగము, కంటిపువ్వులు, దురద, నీరుగారుట, నేత్రార్బుదము, కండ్లపుసి హరించును.

గరుడాంజనము

తృటిచ మరిచ తుత్థం సైంధవం వారిఫేనం
పటిక దరద శంఖం చందనం కుష్ఠ లాక్షా,
రజని నరకపాలం కుక్కుటాండం కుసట్యా
కతకశశిసురాహ్వాతార్క్ష్యశైలం సరాళమ్. 114
అజపయసిచ వర్షామీనదృగ్భృంగినీలి
సలిలజ విజయాభి ర్ఘర్షితం సప్తవారం,
తిమిర పటల కాచం ధూమదృక్చాంధకారం
కుకున కుసుమ క్లేదం సిందురం నేత్రపాకమ్. 115
గరుడసదృశదృష్టిం నిర్మలత్వం ప్రభావం
మనుజహితకరార్థం భాషితం పూజ్యపాదైః. (పూజ్యపాదీయే)

తా. ఏలకులు, మిరియాలు, శుద్ధిజేసినమైలుతుత్థము, సైంధవలవణము, సముద్రపునురుగు, పటిక, ఇంగిలీకము, శంఖము, శ్రీగంధము, చెంగల్వకోష్టు, లక్కబియ్యము,

* పటల మన కంటిపొర.

పసపు, మనుజునితలపుఱ్ఱె, కోడిగ్రుడ్డుపెంకులు, మణిశిల, చిల్లగింజలు, పచ్చకర్పూరము, దేవదారు, రసాంజనము, గుగ్గిలము-వీనిని సమభాగములుగ ఖల్వములోనునిచి మేకపాలు, గలిజేరు, పొన్నగంటి, గుంటగలగర, నీలి, తెల్లకలువ, తక్కాలి, అనువానిరసములలో ప్రతిదానిచే నొక్కొకమారు మర్దించి కణికలుజేసి ఉదకముతో చాది కన్నులబెట్టిన తిమిరము, పొరలు, కాచము, పొగగప్పినకన్నులు, గనుపించనికన్నులు, కూనలు, కంటిపువ్వులు, కంటిపుసి, కంటియెఱుపు, నేత్రపాకము హరించి గరుడునితో సమానమైనదృష్టి, నైర్మల్యము గలుగును. ఇది లోకహితార్థమై పూజ్యపాదునిచే జెప్పంబడియెను.

నయనామృతము

కర్పూర మంజనం తుత్థం యష్ట్యా పీతక రోహిణి,
వరాటం సైంధవం వ్యోషం ఫేనం మధుక చందనమ్. 117
శంఖంచ తత్సమం పిష్ట్వా మాతులుంగరసేనతు,
మధుసర్పిర్యుతంచైవ వ్యంజనం నయనామృతమ్. (ఆయుర్వేదే)

తా. పచ్చకర్పూరము, శుద్ధిజేసిన సౌవీరాంజనము, శుద్ధిజేసిన మైలుతుత్థము, రసాంజనము, మ్రానిపసపు, కటుకరోహిణి, గవ్వలు, సైంధవలవణము, త్రికటుకములు, సముద్రపునురుగు, యష్టిమధుకము, శ్రీగంధము, శంఖము-వీన్నిని సమభాగములుగ ఖల్వములో నునిచి మాదీఫలరసముతో మర్దించి కణికలుజేసి తేనెతోగాని, లేక నేతితోగాని, చాది కన్నులబెట్టిన సర్వనేత్రరోగములు హరించును.

గరుడాంజనము

కతక సైంధవతుత్థకటుత్రయం పటికశంఖవరాటరసాంజనం,
కునటితామ్రమయోహిమరోహిణీ జలధిఫేనవచాన్వకరోటికా.
ఉరగపారదటంకణమంజనం త్రిఫలయామధురోచనకంయుతం,
కరజవల్కరసేనసుపేషితం గరుడదృష్టిసముంకురుతే ద్రుతమ్. 120
(రసరత్నాకరే)

తా. చిల్లగింజలు, సైంధవలవణము, శుద్ధిజేసినమైలుతుత్థము, త్రికటుకములు, పటిక, శంఖము, గవ్వలు, రసాంజనము, రక్తమణిశిల, తామ్రభస్మము, ఇనుపభస్మము, పచ్చకర్పూరము, కటుకరోహిణి, సముద్రపునురుగు, వస, మనుజునితలపుఱ్ఱె, సీసభస్మము, రసభస్మము, వెలిగారము, సౌవీరాంజనము, కరకతాండ్రయుసిరికలు, యష్టిమధుకము, గోరోజనము-వీనిని సమభాగములుగ ఖల్వములోనునిచి క్రానుగచెక్కరసముతో బాగుగ మర్దించి కణికలుచేసి నీళ్ళతోచాది కన్నులబెట్టిన గరుత్మంతునితో సమానమైన దృష్టి గలుగును.

నేత్రరోగమునకు రసక్రియ

పారదో విద్రుమం నాగ కాసీసంచ రసాంజనం,
సైంధవం త్ర్యూషణం తామ్రం తుత్థం గైరిక లోధ్రకమ్. 121
పుత్రజీవీ శిలా ముస్తా గిరికర్ణ్యభయా సమం,
చించా సౌవీరకం శుద్ధంనింబపత్ర ద్రవైస్త్సితమ్. 122
పిష్ట్వాతామ్రత లేప్యార్ద్రైః వర్తికాచార్మ శుక్లజిత్, (మాధవనిదానే)

తా. రసభస్మము, పగడము, సీసభస్మము, కాసీసము, రసాంజనము, సైంధవలవణము, త్రికటుకములు, తామ్రభస్మము, శుద్ధిజేసినమైలుతుత్థము, కావిరాయి, లొద్దుగచెక్క, పుత్రజీవివిత్తులు, శుద్ధిజేసినమణిశిల, తుంగముస్తెలు, తెల్లగంటెనవిత్తులు, కరక్కాయ, చింతగింజలు, శుద్ధిజేసిన సౌవీరాంజనము-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి వేపాకురసముతో మర్దించి ముద్దజేసి తామ్రపాత్రలో నునిచి తేనెపోసి రాగిగిన్నెతో మర్దించి కణికలుజేసి తేనెతోచాది కన్నులబెట్టిన అర్మము, కంటిపువ్వులు, హరించును.

నేత్రాంజనము

కణా సౌవీర కర్పూర నాగ పారద తీక్ష్ణకమ్. 123
విషంచ లోహపాత్రేతు నంద్యావర్తరసై ర్దినం,
మర్దయే ల్లోహముష్ట్యాథ పటికం చూర్ణితం క్షిపేత్. 124
మర్దితం మర్దయేద్భూయోవర్తిశ్శుక్లామ్లపిత్తజిత్, (ఆయుర్వేదే)

తా. పిప్పళ్ళు, సౌవీరాంజనము, కర్పూరము, సీసభస్మము, రసభస్మము, ఇనుపభస్మము, శుద్ధిజేసినవసనాభి-వీనిని సమభాగములుగ ఇనుపపాత్రములోనునిచి నంద్యావర్తపురసముతో నొకదినము ఇనుపగుండుతో మర్దించి పటికచూర్ణము గలిపి, మరల మర్దించి కణికలుజేసి రుండించి కన్నులబెట్టిన కంటిపువ్వులు, ఆమ్లపిత్తము హరించును.

తామ్రాద్యంజనము

మృతతామ్రం సధాన్యాభ్రం శిఖితుత్థంచ ఖర్పరీ. 125
దశనిష్కం పృథక్చూర్ణ్ణ షేక్త్రత్యాచ ఖర్పరే,
క్షిప్త్వా మందాగ్నినా పాచ్యం తద్గర్భే శుద్ధగంధకమ్. 126
దత్వాల్పమల్పం భూయోపి రుద్ధ్వా ధూమం ప్రయత్నతః,
చూర్ణితం జాయతే శుద్ధం త్రింశత్కర్షంతు గంధకమ్. 127
సముత్తార్య క్షిపే త్తోయే ప్రస్థమాత్రేతు మర్దయేత్,

తజ్జలంచాన్యభాండస్థం కృత్వాథః కిట్టివర్జితమ్. 128
తజ్జలంచాతపే శోష్యం ఘనీభూతే వినిశ్రయేత్,
శిఖితుత్థం శిలాచూర్ణం కర్షాంశం వస్త్రగాలితమ్. 129
మధ్వాజ్యస్తన్యతో ఖ్యాతం సర్వనేత్రరుజాపహం,
(మాధవనిదానే)

తా. తామ్రభస్మము, ధాన్యాభ్రకము, మైలుతుత్థము, శుద్ధిజేసినకఫరి-వీనిని దినుసుకు ౧౦ నిష్కములయెత్తుచొప్పున చూర్ణముగావించి నేకముజేసి మూకుడులో నునిచి పొయిమీఁదబెట్టి అందు శుద్ధిజేయఁబడి చూర్ణముచేయఁబడిన ౩౦ కర్షముల గంధకమును పలుమారు కొంచెకొంచెముగ వేయుచు దానిపొగ బైలువెడలకుండునటుల పైమూకుడుమూతిని మఱియొకమూకుడుచే మూయుచు గంధకబంతయు జీర్ణంబగువఱకు పాకముచేసిన శుద్ధంబగును. పిదప దానిని సాంగశీతలమున దీసి ఒక ప్రస్థమునీళ్ళలో కలిపి మర్దించి నీళ్ళకదుగుననుండు మష్టును వర్జించి మఱియొక కుండలోపోసి గట్టియగువఱకు ఎండ నెండించి అందు కర్షప్రమాణము శుద్ధిజేసిన మైలుతుత్థమును, శుద్ధిజేసినశిలాజిత్తును చూర్ణముగావించి వస్త్రగాలితముజేసి గలిపి కణికలుజేసి తేనెతోగాని, లేక నేతితోగాని, లేక చనుపాలతోగాని చాది కన్నులబెట్టిన సర్వనేత్రరోగములు హరించును.

రసాంజనాద్యంజనము

శుక్లార్మజే విషంకృష్ణా యుక్తం గోమూత్రభావితమ్. 130
సాముద్రఫేనం పటికం కురువింద రసాంజనం,
కూర్మపృష్ఠంచ తుల్యాంశం సర్వాంశంచ మనశ్శిలా. 131
శిలాయాద్విగుణం వ్యోషం వ్యోషా ద్ద్విగుణసైంధవం,
లోహచూర్ణం విషంచైవ ప్రత్యేకం సైంధవాంశకమ్. 132
పిష్ట్వా క్షౌద్రయుతం చాజ్యం పిల్లశుక్లార్మకం జయేత్, (చరకే)

తా. అతివస, పిప్పళ్ళు-ఈరెంటిని గోమూత్రముతో భావనజేసి చాది కన్నుల బెట్టిన కంటిపువ్వులు, నీరుగారుట హరించును. మఱియు సముద్రపునురుగు, పటిక, ఇంగిలీకము, రసాంజనము, తాఁబేటివీఁపుపుట్టె ఇవి సమభాగములుగ వీనికిసమము శుద్ధిజేసిన రక్తమణిశిల, రక్తమణిశిలకు రెండింతలు త్రికటుకములు, దానికి రెండింతలు సైంధవలవణము, సైంధవలవణమునకు సమము లోహభస్మము, లోహభస్మమునకు సమము అతివస-ఇటుల వీనినెల్ల నేకముజేసి తేనెతోగాని, లేక నేతితోగాని, నూరి కణికలుజేసి కన్నుల బెట్టిన కంటిపుసి, కంటిపువ్వులు, అర్మరోగము-వీనిని హరింపంజేయును.

సైంధవాద్యంజనము

సైంధవం సూతకం నాగం ధాత్రీచూర్ణం రసాంజనమ్. 133
కణాఘృతం సితాక్షౌద్రం నాగవల్లీదళద్రవైః,
కాంస్యపాత్రే తామ్రముష్ట్యా దినమేకం విమర్దయేత్. 134
వర్తింకృత్వాంజనేహంతి సర్వనేత్రగదామయాన్, (పూఢవనిదానే)

తా. సైంధవలవణము, రసభస్మము, సీసభస్మము, ఉసిరికపప్పుచూర్ణము, రసాంము, పిప్పళ్ళు-వీనిని సమభాగములుగ కంచుపాత్రలో నునిచి నెయ్యి, పంచదార, చకము, తేనె, తమలపాకురసము అనువానితో నొకదినము రాగిగుండుతో మర్దించి కలుజేసి కన్నుల బెట్టిన కంటిపుసి, పువ్వు, ఎఱుపు, దురద మొదలగు సర్వనేత్రగములు హరించును.

తారకాద్యవటికములు

తారం తామ్రం రసం [1]తుత్థం ఖర్పరీ పీతరోహిణీ. 135
రసాంజనం కాంస్యశంఖం హంసపాద్యాద్రవైర్దినం,
వర్తింకృత్వాంజనాద్ధంతి సమస్తంనేత్రజామయమ్. (సిద్ధవిద్యాభూః)

తా. వెండిభస్మము, తామ్రభస్మము, రసభస్మము, శుద్ధిజేసిన మైలుతుత్థము, ద్ధిజేసినకఫరి, మ్రానిపసపు, కటుకరోహిణి, రసాంజనము, కంచుభస్మము, ంఖము - వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి హంసపాదియాకురసముతో కదినము మర్దించి కణికలుజేసి నీళ్ళలో జాది కన్నులజెట్టిన సర్వనేత్రరోగములు ంరించును.

గజకేసరి

మనశ్శిలా హతంనాగం నాగాద్విగుణ [2]తుత్థకం,
కించిత్కర్పూరకం మర్ద్యం ద్రోణపుష్పరసైర్దినమ్. 137
వర్తిరేషా హ్యభిష్యంది నాశాయ గజకేసరీ, (చరకే)

తా. శుద్ధిజేసిన మణిశిల, సీసభస్మము, సీసభస్మమునకు రెండింతలు శుద్ధిజేసిన మైలుతుత్థము, ఒకింత పచ్చకర్పూరము-వీనిని ఖల్వములో నునిచి తుమ్మిపూలరసముతో నొకదినము మర్దించి కణికలుజేసి కన్నులజెట్టిన అభిష్యందము హరించును.

చంద్రకాంజనములు

తుత్థం తామ్ర మయోరజో మధు వచాక్షీరం వరం సైంధవం
శంఖ వ్యోష విళంగ సూతకతకం దార్వీచ న్యగ్రోధకమ్,

---

1 సీసం కర్పూరం ఖర్పరం తథా. 2 రూప్యకమ్.

ధాత్రీ తాళ కరంజ మంజనయుతం చామ్లైశ్చ లుంగద్రవైః
పుష్పం నేత్రపికారకాశ్చ హారతీ చంద్రస్యవాక్చంద్రకమ్. 138

(చంద్రభాష్యే)

తా. శుద్ధిజేసిన మైలుతుత్థము, తామ్రభస్మము, ఇనుపభస్మము, యష్టిమధుకము, వస, పాలతుత్థము, లవంగములు, సైంధవలవణము, శంఖము, త్రికటుకములు, వాయువిడంగములు, రసభస్మము, చిల్లగింజలు, మ్రానిపసపు, మఱ్ఱియూడలు, ఉసిరికపప్పు, శుద్ధిజేసిన తాళకము, క్రానుగవిత్తులు, నీలాంజనము - వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి నిమ్మపండ్లరసముతోను, మాదీఫలరసముతోను మర్దించి కణికలుజేసి నీళ్ళతోఁ జాది కన్నులబెట్టిన పువ్వులు, సర్వనేత్రరోగములు హరించునని చంద్రుఁడు వచించెను.

పటికం లోధ్ర రసాంజనం చ తగరం తుత్థం తథానాగకం
రసకం సైంధవ నక్తమాల మధుకం వ్యోషం విడంగం సమం,
పథ్యా భృంగక మాతులుంగకరసైః రక్తే చ నేత్రే క్షిపేత్
పటలం పుష్పక కాచకండుహారతీ చంద్రస్యవాక్చంద్రకమ్. 139

(చంద్రభాష్యే)

తా. పటిక, లొద్దుగచెక్క, రసాంజనము, తగరభస్మము, శుద్ధిజేసిన మైలుతుత్థము, సీసభస్మము, శుద్ధిజేసిన కపరి, సైంధవలవణము, క్రానుగవిత్తులు, యష్టిమధుకము, త్రికటుకములు, వాయువిడంగములు, కరక్కాయ - వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి గుంటగలగరరసము, మాదీఫలరసము అనువానితో మర్దించి కణికలుజేసి కన్నులబెట్టిన కంటిరెప్పలు, పొరలు, పువ్వులు, కాచము, దురద-వీనిని హరింపంజేయునని చంద్రుఁడు వచించెను.

కతక మణిశిలాహ్వా ధాత్రి కాక్షీరతుత్థం
దరద మధుక లోధ్రం తాళకాఖ్యం సవీరం,
త్రికటుకద్వికరంజం దారు దార్వీ సవేల్లం
పటిక కుముద శంఖం తామ్రనాగాభ్రకాంతమ్. 140

కునటిమణిశిలా వై తాళకం తృష్ణకం చ
జలధిలవణఫేనం గైరికాఖ్యం చ సర్వం,
సరసపటక విశ్వా భృంగకం చార్ద్రకంచా
ప్యమృత మధు ఘృతైస్సా్య త్కల్పితం నేత్రవర్తిః. 141
పటల తిమిర పుష్పం కండుకం లోహితం చ

శ్వయథు జలనిబర్హాం చంద్రవాక్చంద్రకం చ. (చంద్రభాష్యే) 142

తా. చిల్లగింజ, శుద్ధిజేసిన మణిశిల, ఉసిరికపప్పు, శుద్ధిజేసిన పాలతుత్థము, శుద్ధిజేసిన ఇంగిలీకము, యష్టిమధుకము, లొద్దుగచెక్క, శుద్ధిజేసిన తాళకము, శుద్ధిజేసిన సౌవీరము, త్రికటుకములు, క్రానుగచెక్క, నెమలిచెక్క, దేవదారు, మ్రానిపసపు, మిరియాలు, పటిక, తెల్లకలువ, శంఖము, తామ్రభస్మము, నాగభస్మము, అభ్రకభస్మము, కాంతభస్మము, శుద్ధిజేసిన రక్తమణిశిల, శుద్ధిజేసిన తాళకము, పిప్పళ్ళు, ఉప్పు, సముద్రపునురుగు, కావిరాయి-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి మట్టియూడలు, శొంఠి, గుంటగలగర, అల్లము అనువాని రసములతో మర్దించి కణికలుజేసి ఆవువెన్నతోగాని, తేనెతోగాని, నేతితోగాని చాది కన్నులబెట్టిన కంటిపొరలు, తిమిరములు, కంటిపువ్వులు, దురద, ఎఱుపు, కంటివాపు, నీరుగారుట-వీనిని హరింపజేయునని చంద్రుఁడు వచించెను.

నయనామృతము

మయూరతుత్థం సింధూత్థం తుత్థం ఫేనం రసాంజనం,
టంకణం మరిచం తుల్యాం జంబీర రసపేషితమ్. 143
త్రిరాత్రం తామ్రపాత్రస్థం కాచార్మపటలాపహం,
కండూ వ్రణహరం నామ్నా నయనామృతముత్తమమ్. (ఆయుర్వేదే)

తా. శుద్ధిజేసిన మైలుతుత్థము, సైంధవలవణము, శుద్ధిజేసిన పాలతుత్థము, సముద్రపునురుగు, రసాంజనము, వెలిగారము, మిరియాలు-వీనిని సమభాగములుగ తామ్రపుపాత్రలో నునిచి నిమ్మపండ్లరసముతో 3 దినములు మర్దించి కన్నుల బెట్టిన కాచము, అర్మము, పొరలు, దురద, వ్రణము హరించును.

ఖర్పర్యాద్యంజనము

ఖర్పరి తుత్థ రసాంజన ఫేనం శంఖ శిలా సపునర్నవత్రిఫలా,
నింబరసేన విమర్ద్య చ వటికాః కాచ తిమిరపటలాని చ పుష్పమ్. 145
(మాధవనిదానే)

తా. శుద్ధిజేసిన కపరి, శుద్ధిజేసిన మైలుతుత్థము, రసాంజనము, సముద్రపునురుగు, శంఖము, శుద్ధిజేసిన మణిశిల, తెల్లగలిజేరు, త్రిఫలములు-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి నిమ్మపండ్లరసముతో బాగుగ నూరి కణికలుజేసి నీళ్ళతోఁ జాది కన్నులబెట్టిన కాచము, తిమిరము, పొరగప్పినకండ్లు, కంటిపువ్వు హరించును.

తిలపుష్పాంజనము

మరీచం ఖర్పరీచైవ తిలపుష్పం తథైవ చ,
ఏకైకం ద్విగుణం ప్రోక్తం జంబనీరేణ పేషయేత్. 146

నాశయేత్తిమిరం కండూం పటలా న్యర్బుదానిచ,
అతిరక్తాని మాంసాని హ్యేకరాత్రేణ నాశయేత్. (బాహటే) 147

తా. మిరియాలు ౨ భాగములు, శుద్ధిజేసినకపరి ౪ భాగములు, నువ్వులపువ్వు ౮ భాగములు-ఇటుల వీనినెల్ల ఖల్వములో నునిచి నిమ్మపండ్లరసముతో మర్దించి కణికలు జేసి కన్నులబెట్టిన [1]తిమిరములు, దురద, కంటిపొరలు, అర్బుదము, కంటి ఎఱుపు, దుర్మాంసము ఒకదినములో హరించును.

మరిచాంజనము

మరిచామలకం కరంజబీజం క్రమవృద్ధ్యుత్తరభృంగతోయవర్తిః,
తిమిరంపటలంనిహంతికాచం సుకృతంకర్మ యథాకృతం భవేత్తత్. 148
(ఆయుర్వేదే)

తా. మిరియాలు ౧ భాగము, ఉసిరికవరుగు ౨ భాగములు, క్రానుగవిత్తులు ౩ భాగములు-ఇటుల వీనిని ఖల్వములో నునిచి గుంటగలగరాకురసముతో నూరి కణికలు జేసి నేత్రములయం దంజనము వేసిన కానరానికన్నులు, పొరలు, కాచము, జన్మాంతర సుకృతకర్మవలన హరించును.

చంద్రప్రభాంజనము

ఫేనంచముండంకతకస్యబీజం నారంకపాలంసహకుక్కుటాండం,
మనశ్శిలా మాగధసంప్రయుక్త మాజన్మజాతం కుసుమం నిహంతి.
(సిద్ధవిద్యాభూః)

తా. సముద్రపునురుగు, ఇనుపభస్మము, చిల్లగింజ, నరునికపాలము, కోడిగ్రుడ్ల పెంకులు, శుద్ధిజేసిన మణిశిల-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి జీలకఱ్ఱ కషాయముతో నూరి కణికలుజేసి కన్నులబెట్టిన జనించినది మొదలుకొని యుండుకంటిపువ్వులు హరించును.

చంద్రోదయవర్తి.

[2]హరిద్రా నింబపత్రాణి పిప్పలీ మరిచానిచ,
[3]విభీతక కరంజాని శంఖ నాభి ర్మనశ్శిలా. 150
[4]ఏతాని సమభాగాని హ్యజామూత్రేణ పేషయేత్,
[5]నాశయే త్తిమిరం కండూం పటలా న్యర్బుదానిచ. 151

---

1 తిమిర మన కండ్లు గానరాకుండుట. 2 హరీతకీ వచాకుష్ఠం. 3 విభీతకస్య మజ్జాచ. 4 సర్వమే తత్సమం కృత్వా. 5 వాగికండూంచ తిమిర మర్బుదం పటలానిచ, అతిరక్తాని మాంసాని పుష్పం వర్త్మనిహంతిచ.

అపి త్రివార్షికం శుక్రం మాసేనైకేన నాశయేత్,
అధికానిచ మాంసాని రాత్ర్యంధత్వం తథైవచ. 152
వర్తిశ్చంద్రోదయానామ నృణాం దృష్టివిశోధినీ, (ఆయుర్వేదే)

తా. పసపు, వేపచిగురు, పిప్పళ్ళు, మిరియాలు, తాని కాయలలోనిపలుకులు, త్రానుగవిత్తులు, శంఖము, శుద్ధిజేసిననాభి, శుద్ధిజేసినమణిశిల-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి మేకపంచితముతో నూరి కణికలుజేసి నీళ్ళతోజాది కన్నులబెట్టిన కండ్లు కానరాకుండుట, దురద, పొరలు, అర్బుదము, మూడువత్సరములుగ నుండుకంటిపువ్వులు, దుర్మాంసములు, రేజీకటి-వీని నొకమాసములో హరింపజేయును.

నేత్రరోగములకు దార్వ్యాద్యంజనము

దార్వ్యంచ పటలం కాచం పిల్లం రక్తం తథార్జునమ్. 153
స్రావార్మ నక్తరోగాణి కండూ క్లేదం వ్యపోహతి,
యూథికా ఘర్షణాం శూలం వర్మరోగం వినాశయేత్. 154
నాశయేచ్ఛుక్లరోగాంశ్చ విజానీయా ద్విశేషతః, (శారీరే)

తా. రసాంజనము కన్నులబెట్టిన కంటిపొరలు, కాచము, కంటిపుసి, ఎఱుపు, అర్జునము, నీరుగారుట, అర్మరోగము, రేజీకటి, దురద కండ్లంటుకొనుట-వీనిని హరింపంజేయును. మఱియు అడవిమొల్లగంధమును కన్నులబెట్టిన కంటినొప్పి, వర్మరోగము, పువ్వులు-వీనిని హరింపంజేయును.

గిరికర్ణికాద్యంజనము

సితగిరికర్ణిమూలం బీజం పుష్పాణి పేషయేద్వర్తిమ్. 155
శఖం నిశాభయం శుంఠీ గతమపి చక్షుర్నివర్తయేత్, (అన్యశాస్త్రే)

తా. తెల్లగంటెనవేరు, దానివిత్తులు, పువ్వులు, శంఖము, పసపు, కరక్కాయ, శొంఠి - వీనిని సమభాగములుగ గ్రహించి గంటెనవేరురసముతో మర్దించి కన్నుల బెట్టిన పోయినకన్నులుకూడ మరల వచ్చును.

కుమారికావర్తి

అశీతి స్తిలపుష్పాణి మరిచానిచ షోడశ. 156
పంచాశ జ్జాతిపుష్పాణి షష్టిః పిప్పలితండులాః,
*ఇయం చంద్రప్రభానామ వర్తి స్తిమిరనాశినీ. (మతాంతరే)

తా. నువ్వులపువ్వులు ౮౦, మిరియాలు ౧౬, జాజిపువ్వులు ౫౦, పిప్పలి బియ్యము ౬౦-ఇటుల వీనినెల్ల నూరి కణికలుజేసి కన్నులబెట్టిన తిమిరములు హరించును.

* ఏషాకుమారికావర్తి ర్గతం చక్షు ర్నివర్తయేత్, పోయినకండ్లుకూడా మరల వచ్చును.

శిలాద్యంజనము

శిలా మాగధి కర్పూరం పురాణం తింత్రిణీఫలం,
కరంజం సూరసూత్రేణ దివానక్షత్ర దర్శనమ్. (సూరసూత్రే) 158

తా. శుద్ధిజేసినమణిశిల, పిప్పళ్ళు, పచ్చకర్పూరము, ప్రాతచింతపండు, కానుగ విత్తులు-వీని నుదకముతో నూరి కన్నులబెట్టిన పగటియందు నక్షత్రములు గనుపించును.

నారికేళాంజనము

దార్వీవరా మధుక మంభసి నారికేళే
పక్త్వాష్టభాగ పరిశిష్టరసం పునస్తత్,
సాంద్రం విపాచ్య శశి సైంధవమాక్షికాఢ్యం
*హంత్యర్మ కాచ తిమిరార్బుద వర్త్మరోగాన్. (భేషజకల్పే) 159

తా. మ్రానిపసపు, కరక తాండ్ర యుసిరికలు, యష్టిమధుకము-వీనిని దినుసొకటింటికి కొక్కొకపలముచొప్పున నలగగొట్టి కుంచెడు నారికెడపుకాయ నీటిలోఁ వైచి ఎనిమిదవభాగము శేషించునటుల కషాయము గాచి మఱియొకకుండలోఁబోసి సన్నపుసెగను సోలెడు శేషించునటుల గాచి చల్లార్చి యందు నాలుగు మాడలయెత్తు పచ్చకర్పూరము, మాడయెత్తు సైంధవలవణము, ఏడుచిన్నములయెత్తు తేనె గలిపి కన్నుల బెట్టిన అర్మము, కాచము, తిమిరము, అర్బుదము, వర్త్మరోగము (నీరుగారుట)-వీనిని మారింపఁ జేయును.

నేత్రరోగములకు మహానారికేళాంజనము

మధుకవరా దార్వీణాం పృథక్పలానాం నారికేళసలిలస్య,
ప్రస్థే విపచే దేతత్తుల్యాంశం తత్పునః పచేత్పాత్రే. 160
తుత్థం శశి ఫేన గైరిక సింధూత్థ రసాంజనాని మరిచంచ,
పృథక్పృథ క్పాదనిష్కం క్షిపే దాలోడ్య మాక్షిక విప్లుతమ్.
అంజన మఖిలేనేత్రే షడధికనవతిం నిహంత్యాశు, (ఆయుర్వేదే)

తా. యష్టిమధుకము, కరక తాండ్ర యుసిరికలు, మ్రానిపసపు-వీనిని దినుసొక్కొకపలముచొప్పున దంచి ౧ ప్రస్థపు నారికడపుకాయ నీటిలోఁ వైచి ఎనిమిదవ భాగము మిగులునటుల కషాయము గాచి మరియొకకుండలోఁబోసి సన్నపుసెగను మరల గాచి ౫ పలములుగ దించికొని చల్లార్చి పిదప యందు శుద్ధిచేసిన మైలుతుత్థము, పచ్చ కర్పూరము, సముద్రపునురుగు, కావిరాయి, సైంధవలవణము, రసాంజనము, మిరియాలు

* యుంజాద్వ్రణార్తి తిమిరార్తిషు పిత్తజేషు—పిత్తమువలనగలిగిన నేత్రవ్రణము, తిమిరము.

అనువాని చూర్ణమును దినుసుకు కాలునిష్కముచొప్పున గలిపి తేనె ఒకటిన్నర తులము పోసి కన్నులబెట్టిన ౯౬ నేత్రరోగములు హరించును.

శంఖాదివటికములు

శంఖస్యభాగా శ్చత్వార స్తదర్థం చ మనశ్శిలా. 162
మనశ్శిలార్థం మరిచం మరీచార్థం చ * సైంధవం,
అజాక్షీరేణ సంమర్ద్య ఘుటికాం కారయే ద్బుధః. 163
నిశాంధ్యం తిమిరం కాచం పుష్పాణి పటలాని చ,
అతిమాంసాని రక్తాని సప్తరాత్రేణ నాశయేత్. 164
వారిణా తిమిరం హంతి హ్యర్బుదం హంతి మస్తునా,
పిచ్చటం మధునా హంతి స్త్రీక్షీరేణ తథార్జునమ్. (ఆయుర్వేదే)

తా. శంఖము ౮ భాగములు, శుద్ధిజేసిన రక్తమణిశిల ౨ భాగములు, మిరియాలు ౧ భాగము, సైంధవలవణము ½ భాగము-ఇటుల వీనినెల్ల నేకముజేసి మేకపాలతో మర్దించి కణికలుజేసి కన్నులబెట్టిన రేజీకటి, కండ్లు గానరాకుండుట, కాచము, కంటి పూలు, పొరలు, దుర్మాంసములు, కంటి యెఱుపులు ఏడుదినములలో హరించును. నీళ్ళతో జాదివేసిన తిమిరము హరించును. పెరుగుమీఁది నీళ్ళతో జాదివేసిన అర్బుదము హరించును. తేనెతో జాదివేసిన పిచ్చటమను నేత్రరోగము, చనుబాలతో జాదివేసిన అర్జునము హరించును.

పుష్పాంజనము

మంజిష్ఠా మధుకోత్పలం దధి కణా త్వక్చవ్య గోరోచనం
మాంసీ చందన శంఖకం గిరిమృదా తుత్థం సపుష్పాంజనం,
సర్వంచైవ సమాన మంజనమిదం యోజ్యం సదా చక్షుషాం
కండూం క్లేదమలం చ శోణిత రుజం పిల్లం చ శుక్లాపహమ్. 166

తా. మంజిష్ఠ, అతిమధురము, కలువపువ్వు, పెరుగు, పిప్పలి, లవంగపట్ట, చవ్యము, గోరోచనము, జటామాంసి, చందనము, శంఖము, కావిరాయి, శుద్ధిజేసిన మైలుతుత్థము, పుష్పాంజనము - వీనిని సమభాగములుగ నూరి నేత్రములయందు సదా అంజనమువేయుచుండిన దురద, నీరుగారుట, కంటిపుసి, ఎఱుపు, కంటినొప్పి, పిల్లము, శుక్రము హరించును.

గోదంతాద్యంజనము

గోదంతం కుక్కుటాండం మకరజదశనం శంఖచూర్ణం వరాటం
సారంగోద్భూతదంతా జలధిమలయుతం తామ్రచూర్ణం సతుత్థమ్.

---

* పిప్పలీ.

కర్పూరం రాస్నకం వై పటిక మణిమధూచ్ఛిష్ట మందాగ్నిఘృష్టే
పుష్పంచార్శార్జునం తత్తిమిర పటలకం కాచకం హంతి నేత్రే. 167

తా. ఆవుయొక్క దంతము, కోడిగ్రుడ్డు పెంకులు, మొసలిదంతము, శంఖచూర్ణము, గవ్వలచూర్ణము, జింకపండ్లు, సముద్రపునురుగు, తామ్రచూర్ణము, శుద్ధిజేసిన మైలుతుత్థము, పచ్చకర్పూరము, సన్నరాస్నము, చంద్రకాంతమణి, జుంటితేనెము - వీనిని పాత్రలో నిడి మందాగ్నిపై నునిచి బాగుగ మర్దించి పిదప నిమ్మపండ్లపులుసుతో మర్దించి కణికలుజేసి నేత్రములయం దంజనమువేసిన కంటిపువ్వులు, అర్శము, అర్జునము, తిమిరము, కంటిపొరలు, కాచము వీనిని హరింపంజేయును.

ధాత్ర్యంజనము

ధాత్రీ పథ్యా విభీతానాం ఫలమజ్జా విచూర్ణితం,
వారిణాపూరితంచక్షుస్తిమిరంహంతినిర్భరమ్. (మాధవనిదానే) 168

తా. ఉసిరికపప్పు, కరక్కాయ, తానికాయ - వీనిపప్పును చూర్ణముజేసి నిమ్మపండ్లరసముతో మర్దించి కణికలుజేసి నేత్రములయం దంజనమువేసిన కండ్లలో నీరుగారుట, తిమిరము హరించును.

ఉత్పలాద్యంజనము

ఉత్పలం సైంధవం రక్తచందనం త్రిఫలా తథా,
నిశాంధ్యం తిమిరం హంతి పటలం చక్షురంజనమ్. 169

తా. కలువపువ్వులు, సైంధవలవణము, రక్తచందనము, త్రిఫలములు - వీనిని నిమ్మపండ్లరసముతో మర్దించి అంజనమువేసిన రేజీకటి, తిమిరము, కంటిపొరలు హరించును.

అర్ధచంద్రోదయము

కర్పూరం పటికం శంఖం చందనం మధు శారిబా,
మంజిష్ఠా రజనీ ద్వేచ కతకం గైరికం సమమ్. 170
సర్వైస్సమం చ తుత్థం చ జంబీరరసమర్దితం,
రాత్ర్యాంధ్యం తిమిరం కండూం పటలం కాచమేవచ. 171
వర్త్మాంతే జాయతే పుష్పం మాసేనైకేన శామ్యతి,
అర్ధచంద్రోదయో నామ్నా సర్వనేత్ర రుజాపహః. 172

తా. పచ్చకర్పూరము, పటిక, శంఖము, చందనము, యష్టిమధుకము, సుగంధపాల, మంజిష్ఠ, పసపు, మ్రానిపసపు, చిల్లగింజ, కావిరాయి-ఇవి సమభాగములు, వీనిన్నిటికి సమము శుద్ధిజేసిన మైలుతుత్థము - ఇటుల వీనిని ఖల్వములో నునిచి నిమ్మపండ్లరసముతో మర్దించి అంజనమువేసిన రేజీకటి, తిమిరము, దురద, పొరలు, కాచము,

కంటిరెప్పకొనయందు జనించురోగము, పువ్వులు మొదలగు సర్వనేత్రరోగములు ఒకమాసములో హరించును. (శుద్ధిచేసిన మైలుతుత్థము మూడేగానులయెత్తు, శుద్ధిచేసిన కపరి ౧ తులము, శుద్ధిచేసినపటిక ౧ తులము, పదిజీడిగింజలమసి - ఇటుల వీనినెల్ల నిమ్మపండ్లరసముతో మర్దించి రాగితట్టలో నునిచి ఆవువెన్న గలిపి రాగిముంతతో మరల మర్దించి ౨౩ దినములు కరాటమున నునిచి పిదప దానివెదీసి మరల మర్దించి మరల కరాటమున 33 దినము లునిచి కన్నులబెట్టిన నేత్రరోగములు, మాదకండ్లు, దూలమాదలు, తిమిరమాదలు, పుసిమాదలు, నీరుగారుట, దురద, కామిల, పసరుకామిల, రేజీకటి, పటలములు, శిరోవాతములు, కపాలశూలలు, కన్నులదురుట, పక్షాఘాతము, శిరోవాతము, దుర్మాంసము, కంటియెఱుపు, నిల్లువుకండ్లు, పిల్లములు, అభిష్యందము హరించును.

కాయకండ్లకు చికిత్స

సీ. వెనురేకు తాళకంబును రక్తమణిశిల పసపును మిరియంబు పటిక శంఖ
గంధకసారంబు సైంధవలవణంబు సమభాగములుగూర్చి జంబుఫలము
సారంబుతో నూరి సరవిగా మర్దించి కణికలుచేసియుఁ గన్నుఁగవల
గంధంబుదీసియుఘటియింపఁగాఁగాయకన్నులుదుర్మాంసగతులుపొరలు

గీ. గప్ప నవియును నెఱుఁగనికన్నుఁగవలు
నిశి విరిసి నీరు గారెడినేత్రములును
గంటిపువ్వులు మానుఁ బ్రఖ్యాతముగను
బ్రజలకెల్లను నానందప్రచురముగను.

సీ. ఘనతామ్రభస్మంబు గరకకాయలుజీడిగింజలమసియును మంజులముగ
వెన్నతోఁగూరిచి వెస రాగిముంతపై దగ మర్దనముచేసిధరణియందు
నక్షిరోగులకండ్ల నమరంగవైచిన కామిళ్ళు మాదలు కండ్లదూల
మాదలు తిమిరంపుమాదలుపుసిమాదదుర్మాంసరేచిక్కుదురదకండ్లు

గీ. నేత్రవాతంబు లెఱుపులు నేత్రశూల
పక్షవాత శిరోవాత పసరుకామి
లలు కపాలంపుశూల లత్యలఘుకున్ని
గండమాలలు మరి నూతిపుం డ్లడంగు.

నేత్రరోగములకు నృపవల్లభతైలము

ఏరండమూలం తగరం శతాహ్వా జీవంతిరాస్నాసహాసైంధవంచ,
భృంగం విడంగం మధుయష్టికంచ విశ్వౌషధంకృష్ణతిలస్యతైలమ్.

అజాపయస్తైలవిమిశ్రితంచ చతుర్గుణం భృంగరసంచ యుక్తమ్,
షడ్బిందవోనాసికయోర్విధేయా శ్శీఘ్రం నిహన్యుశ్శిరసోవికారాన్.
చ్యుతాంశ్చకేశాన్ పలితాంశ్చదంతాన్ దుర్గంధమూలాంశ్చవ్యపా
కరోతి, సుపర్ణదృష్టిప్రతిమంచచక్షు శ్శిరో ర్తినాశంచకరోతిసమ్యక్.
(మాధవనిదానే)

తా. ఆముదపువేరు, గ్రంథితగరము, సదాప, మనుబాల, దుంపరాష్ట్రము, సైంధవలవణము, గుంటగలగర, వాయువిడంగములు, యష్టిమధుకము, శొంఠి - వీనిని సమభాగములుగ చూర్ణముచేసి యందు నల్లనువ్వులనూనె, మేకపాలు, శిలాజిత్తు, నూనెకు నాలుగింతలు గుంటగలగరాకురసము గలిపి చిక్కగ తైలము ౬ బిందువులను నస్యము జేయించిన శిరోరోగమును శీఘ్రముగ నశింపజేయును. మఱియు రాలిపోయినవెంట్రుకలు మరల మొలచును. నెరిసినవెంట్రుకలు నల్లగనగును. దంతమూలముల యందలి దుర్గంధము హరించును. నేత్రరోగములు మాని గరుత్మంతునితో సమానమైన దృష్టిగలుగును. తలనొప్పి హరించును.

యష్ట్యాదితైలము

యష్టీకుష్ఠ మధూ కచోరక వరా గోపీ విదారీ బలా
మోచాంభోరుహకంద కేసర నతం శీతాంబు పాండూత్పలైః,
శ్రీఖండేనయుతై శ్శృతం తిలభవం ధాత్రీ గుళూచీ జయా
భాగైర్దుగ్ధసమం శిరోనయనజా న్నస్యాత్సమస్తాన్ గదాన్. 176

తా. యష్టిమధుకము, చెంగల్వకోష్టు, ఇప్పపువ్వులు, కచోరములు, పిల్లిపీచర, గూడపాల, నేలగుమ్ముడుగడ్డ, ముత్తవపులగము, పెద్దముత్తవపులగము బూరుగబంక, తామరగడ్డలు, తామరగరుబు, గ్రంథితగరము, కురువేరు, తెల్లకలువగడ్డ, శ్రీగంధము, ఉసిరికపప్పు, తిప్పతీగె, కరక్కాయలు - వీనిని సమభాగములుగ దంచి కషాయము గాచి దానికి సమముగ మేకపాలు, నూనె గలిపి చిక్కగగాచి నస్యము చేయించిన సర్వశిరోరోగములు, కంటినొప్పి, సర్వనేత్రరోగములు హరించును. (తిప్పతీగాకు, గుంటగలగరాకు, దొండాకు, తులసియాకు, నేలతులసియాకు, పొన్నగంటాకు అనువానియొక్కరసము దినుసుకొక్కొకభాగము, నెయ్యి ౬ వ భాగము గలిపి చిక్కగ కాచి నస్యముజేయించిన నేత్రరోగములు హరించును.

నేత్రరోగములయందు పథ్యము

శాలితండుల గోధూమ ముద్గ సైంధవ గోఘృతమ్,

గోపయశ్చ సితా క్షౌద్రం పథ్యం నేత్రగదే స్మృతమ్. 177

తా. వరిబియ్యము, గోధుమలు, పెసలు, సైంధవలవణము, ఆవునెయ్యి, ఆవు పాలు, పంచదార, తేనె ఇవి నేత్రరోగములయందు పథ్యకరంబులు.

నేత్రరోగములయం దపథ్యము

సర్వశాక మథ క్షుష్యం చక్షుష్యం శాకపంచకమ్,
జీవంతీవాస్తు మత్స్యాక్షీ మేఘనాదః పునర్నవా. 178
అచక్షుష్యం భవేచ్ఛాక మచక్షుష్యం సురా దధి,
కథావై హింగు లవణం పిణ్యాకం పిష్టమాషకమ్. 179
స్నానవ్యాయామతానీయం తాంబూలం క్రోధఆతపః,
తేజోనిరీక్షణం జ్వాలా మక్షిరోగీ వివర్జయేత్. 180

తా. మనుబాల, చక్రవర్తికూర, పొన్నగంటికూర, చిక్కీకూర, గలిజేరు అను పైదుతప్ప తక్కినయాకుకూరలు, సర్వమైన యాకుకూరలు, కల్లు, పెరుగు, ఇంగువ, ఉప్పు, తెలికపిండి, పిండివంటకములు, స్నానము, సంచారము, ఉదకపానము, తాంబూలము, కోపము, ఎండ, తేజస్సునుజూచుట, అగ్నిజ్వాల - వీనిని నేత్రరోగము గలవారు వర్జింపవలయును.

సప్తదశ ప్రకరణమ్.

అష్టాదశ ప్రకరణము

స్థౌల్యరోగనిదానలక్షణచికిత్సాదయః.

శ్లో. భూతేశం సర్వభూతేశం నాయకం సర్వనాయకమ్,
దేవం దేవ మహాదేవం శంభుమూర్తి మహం భజే. 1

తా. భూతప్రేతపిశాచాదులకు ప్రభువు, పృథివ్యాది పంచభూతములకు ప్రభువు, నాయకుఁడు, సర్వప్రపంచమునకు నాయకుఁడు, సర్వదేవతలకు దేవుఁడు, మహాదేవుఁడు నగుపరమేశ్వరుని నేను భజించెదను.

శ్రీనీలకంఠవంశాబ్ధిచంద్రమా బసవాహ్వయః,
వక్ష్యామి వృషరాజీయ మహం వైద్యశిఖామణిమ్. 2

తా. నీలకంఠవంశమనెడి క్షీరసముద్రమునకు చంద్రుఁడై బసవరాజని పేర్కొనంబడిన నేను వైద్యగ్రంథములలో కడుశ్రేష్ఠంబైన బసవరాజీయ మను నీగ్రంథము యొక్క అష్టాదశప్రకరణమును వచించుచున్నాఁడను.

స్థౌల్యరోగనిదానము

అవ్యాయామ దివాస్వప్న శ్లేష్మాహారనిషేవణాత్,
*సస్నేహై ర్మధురై ర్మాంసై ర్మేదో వర్ధతి నాన్యథా. 3
మేదసావృతమార్గత్వా త్పుష్యం త్యన్యేన ధాతవః,
మేదస్తు చీయతే యస్మా దశక్త స్సర్వకర్మసు. (మాధవనిదానే) 4

తా. సంచారము సేయకుండుట, పగలు నిద్రించుట, కఫకరపదార్థములసేవించుట, స్నేహయుక్తపదార్థములగాని, లేక జిగటగలపదార్థములగాని, లేక మధురకరసములగాని సేవించుట, మిక్కుటముగ మాంసమును భుజించుట — ఈకారణములవలన మేదోరోగము జనించును. మఱియు, మేదస్సుచే మార్గము అడ్డగింపఁబడుటవలన ఇతరధాతువులు వృద్ధిఁజెందకుండును. దానంజేసి స్థౌల్యరోగముగలవాఁడు సర్వకర్మలయందు అశక్తుఁడగును. (రసవాహినీసిరోమార్గములయందు మేదస్సు వ్యాపించి అస్థిమొదలగువానికి శుక్రమునకు పోషణను గలుగంజేయకుండుటవలన మేదస్సు అధికాధికముగ వృద్ధిఁజెందును.)

---

* మధురోఽన్నరసః ప్రాయ స్స్నేహాన్మేదో వివర్ధతే.

స్థౌల్యరోగలక్షణము

స్థూలత్వం తుందవృద్ధిశ్చ క్షుద్రశ్వాసః క్రమాద్భవేత్,
అతిస్వేదోఽల్పదౌర్గంధ్య మల్పప్రాణోఽల్పమైథునః. 5
ఆహారః పచ్యతే శీఘ్రం పునఃకాంక్షతి భోజనమ్,
వికారాంశ్చాశ్నుతే ఘోరాన్ కాంశ్చి త్కాలవ్యతిక్రమాత్. 6
అతిస్థౌల్యే తృషా మోహా జ్వరం వాథ భగందరమ్,
వ్రణం కృచ్ఛ్రం మేహకుష్ఠం కాసం శ్వాసం కరోతిచ. 7
తత్ర మేదోఽనిలశ్లేష్మ నాశనం సర్వమిష్యతే,
శ్యామా యవకుళుత్థాన్నం ముద్గానైన్న స్సముపాచరేత్. 8
మధూదకై స్సురాపానై ర్లఘురూక్షోష్ణభోజనైః,
కటుతిక్తకషాయాతిచింతా వ్యాయామ జాగరైః. 9
లంఘనై రుపవాసై ర్వా స్థౌల్యరోగముపాచరేత్,

తా. శరీరము బలిసి కడుపు పెరిగి క్షుద్రశ్వాసము గలుగుట, మిక్కుటముగ చెమటబట్టుట, శరీర మొకింత కంపువేయుట, బలము తగ్గుట, మైథునశక్తి లేకుండుట, కొంతకాలము గడచినపిదప భయంకరములగు కొన్నివాతాదివికారములు గలుగుట, అతిస్థౌల్యము గలుగుట, దప్పి, మోహము, జ్వరము, భగందరము, వ్రణములు, మూత్రకృచ్ఛ్రము, మేహము, కుష్ఠువు, దగ్గు, ఉబ్బసము గలుగుట, మేదోరోగమువలన మేదస్సు, వాతశ్లేష్మములు మొదలగునవియన్నియు నశించుట—ఈలక్షణంబులు స్థౌల్యరోగమున గలుగునని తెలియవలయును. దీనిని చామలవంటకము, యవలు, ఉలవయన్నము, పెసరపులగము, పానకము, సురాపానము, లఘువై రూక్షకరమై యుష్ణముగ నుండు వంటకము, కారము, ఒగరు, చేదుగలద్రవ్యములు, మిక్కుటముగ జింతించుట, వ్యాయామము, జాగరణము, లంఘణము, లేక ఉపవాసము అనువానివలన నుపచరింప వలయును.

మేదోవృద్ధిలక్షణము

క్షుద్రశ్వాస తృషా మోహ స్వప్న క్రథనసాధనైః. 10
యుక్తః క్షుత్స్వేదదౌర్గంధ్యై రల్పప్రాణోఽల్పమైథునః,

తా. మేదస్సు వృద్ధిం జెందుచుండ క్షుద్రశ్వాసము, దప్పి, మోహము, నిద్ర, అకస్మాత్తుగ శ్వాసమునకు ప్రతిబంధము, లేక నిద్రించునపుడు బలముగ గురకలు విడుచుట, శరీరమున బడలిక, తుమ్ములు, చెమట, దౌర్గంధ్యము, అల్పశక్తి, అల్పమైథునము అనునవి గలుగును.

మేదస్తు సర్వభూతానా ముదరే హ్యస్థిషు స్థితమ్. 11
అతఏవోదరే వృద్ధిః ప్రాయో మేదస్వినో భవేత్,

తా. మేదస్సు విశేషముగ సర్వప్రాణులయొక్క యుదరమధ్యమునందును, అస్థులయందు నుండును. దానివలన మేదస్సుగలపురుషునికి విశేషముగ నుదరము వృద్ధిం జెందును.

స్థూలలక్షణము

మేదో మాంసాతివృద్ధత్వా చ్చలస్ఫిగుదర స్తనః. 12
అయథోపచయోత్సాహో నరోఽతిస్థూల ఉచ్యతే,

తా. మేదస్సు మాంసము మిక్కుటముగ వృద్ధింజెందుటవలన నరునియొక్క స్ఫిక్కు, ఉదరము, స్తనములు నడుచునపుడు దిగబడి కదలుట, మునుపటివలె శరీరవృద్ధి, ఉత్సాహము లేకుండుట-ఈలక్షణములుగలిగిన స్థూలరోగమని తెలియవలయును.

మేదరోగాసాధ్యత్వము

మేదస్యతీవ సంవృద్ధే సహసైవానిలాదయః. 13
వికారాన్ దారుణాన్ కృత్వా నాశయంత్యాశు జీవితమ్,

తా. మేదస్సు మిక్కుటముగ వృద్ధింజెందుటవలన వాతాదిదోషములు దుష్టంబులై యకస్మాత్తుగా భయంకరవికారముల (అనఁగా ప్రమేహ, పిటికా, జ్వర, భగందర, విద్రధివాతరోగముల) గలుగంజేసి తీవ్రముగ ప్రాణముల హరింపజేయును.

చవ్యాదిచూర్ణము

సచవ్య జీరక వ్యోష హింగు సౌవర్చలానలాః. 14
మధునా సక్తవః పీతా మేదోఘ్నా వహ్నిదీపనాః, (మాధవనిదానే)

తా. చవ్యము, జీలకఱ్ఱ, త్రికటుకములు, ఇంగువ, సౌవర్చలవణము, చిత్రమూలము-వీనిని చూర్ణముజేసి తేనెతో సేవించిన స్థౌల్యము, అగ్నిమాంద్యము హరించును.

త్రికటుకాదిచూర్ణము

త్ర్యూషణం కటుకం శిగ్రు బృహతీ కంటకారికా. 15
శాలిపర్ణీ పృశ్నిపర్ణీ వారాహీచ సువర్చలమ్,
ద్విసిశాతివిషా హింగు యవానీ జీరకద్వయమ్. 16
విళంగం హపుషా ధాన్యా సర్వం మేదోత్థితం జయేత్,

తా. త్రికటుకములు, కటుకరోహిణి, కారుమునగ, చిన్నములక, పెద్దములక కోలపొన్న, నక్కతోకపొన్న, నేలతాటిగడ్డలు, సౌవర్చలవణము, పసపు, మ్రానిపసపు-అతివస, ఇంగువ, కొడిసెపాల, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, వాయువిడంగములు, బోడతరము,

కొలిమెర్లు-వీనిని సమభాగములుగ దంచి చూర్ణముచేసి (దీనికి సమముగ లోహభస్మమును గలిపి నాలుగుమాడలయెత్తును తేనెతో) సేవించిన స్థౌల్యరోగము హరించును.

గుళూచ్యాదిచూర్ణము

గుళూచీ మభయాం ముస్తా క్షౌద్రైః కర్షం లిహేదను. 17

(అన్యశాస్త్రే)

తా. తిప్పతీఁగె, కరక్కాయలు, తుంగముస్తెలు-వీనిని సమభాగములుగ చూర్ణముజేసి (దీనికి సమముగ లోహభస్మమును గలిపి) కర్షమెత్తును తేనెతో సేవించిన స్థౌల్యరోగము హరించును.

తామ్రభస్మయోగము

మృతతామ్రం కణా క్షౌద్రం మాషమాత్రం నియోజయేత్,

(మతాంతరే)

తా. తామ్రభస్మము, పిప్పళ్ళు-వీనిని నూరి తేనెతో మాషమెత్తును సేవించిన స్థౌల్యరోగము హరించును.

జయంత్యాదిచూర్ణము

వత్సామలకచూర్ణేన జయంతీవా జయాభయా. 18

భక్షయేన్నాశయేత్ స్థౌల్యం మద మేదోత్థితాన్ గదాన్,

తా. కోడిసెపాల, ఉసిరికపప్పు, తక్కలి వీనినిగాని, లేక తక్కలి, కరక్కాయ అనువానినిగాని సమభాగములుగ దంచి చూర్ణముజేసి (ఉదకముతో) సేవించిన స్థౌల్యరోగము హరించును.

గుగ్గుల్వాదిచూర్ణము

గుగ్గులు త్రిఫలా త్ర్యూషం వహ్ని ముస్తా విడంగకమ్. 19

తుల్యాంశం భక్షయేత్కర్షం మేదశ్లేష్మ మదాత్యనుత్, (బాహటే)

తా. శుద్ధిచేసిన మహిసాక్షిగుగ్గిలము, త్రిఫలములు, త్రికటుకములు, చిత్రమూలము, తుంగముస్తెలు, వాయువిడంగములు - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి కర్షమెత్తును (తేనెతో) సేవించిన మేదస్సు, శ్లేష్మరోగము, మదాత్యయము హరించును.

గంధకకల్పము

గంధకం మధుతైలంచ కర్షమాత్రం లిహేత్సదా. 20

మేదో వాత కఫం హంతి మాసమాత్రే న సంశయః,(గ్రంథాంతరే)

తా. శుద్ధిజేసినగంధకమును ఇప్పనూనెతో మర్దించి కర్షమెత్తును సేవించిన నొక మాసములో స్థౌల్యరోగము, వాతకఫరోగములు నిశ్చయముగ హరించును.

స్థూలాంతకరసము

వంధ్యా కర్కోటకీకంద ద్రవైర్మర్ద్యం దినత్రయమ్. 21
తాళకంచ మృతంతామ్రం ద్విగుంజం మధునా లిహేత్,
పిబే త్క్షారోదకంచాను స్థౌల్యరోగం వినాశయేత్. 22
(పూజ్యపాదీయే)

తా. శుద్ధిచేసిన తాళకము, తామ్రభస్మము - వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి గొడ్డుకాకరగడ్డరసముతో మూడుదినములు మర్దించి రెండుగురిగింజలయెత్తు మాత్రలుజేసి యందొకదానిని తేనెతో భక్షించి వెంబడిగ ఉప్పునీరును త్రాగిన స్థౌల్యరోగము హరించును.

స్థౌల్యరోగహరోపాయములు

శ్రమ చింతా వ్యవాయాధ్వ క్షౌద్ర జాగరణం స్త్రియః,
హంత్యవశ్యమతిస్థౌల్యం యవశ్యామాకభోజనమ్. 23

తా. శ్రమ, చింత, మైథునము, మార్గగమనము, తేనె, జాగరణము, స్త్రీ, యవలు, శ్యామపంటకము అనువానిసేవనవలన స్థూలరోగము హరించును.

బడబాగ్నిరసము

శుద్ధసూతం మృతంతామ్రం తాళం బోళ సమంసమమ్,
అర్కక్షీరై ర్దినం మర్ద్యం క్షౌద్రే స్లేహ్యం ద్విగుంజకమ్. 24
బడబాగ్నిరసోనామ స్థౌల్యబృందం నియచ్ఛతి,
పలం క్షౌద్రపలం తోయ మనుపానం పిబేత్సదా. 25

తా. రసభస్మము, తామ్రభస్మము, శుద్ధిచేసినతాళకము, రక్తబోళము వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి జిల్లేడుపాలతో నొకదినము మర్దించి రెండుగురిగింజలయెత్తు మాత్రలుజేసి తేనెతో సేవించి వెంబడిగ నొక *పలప్రమాణ ముదకములో పలప్రమాణము తేనెగలిపి త్రాగిన స్థౌల్యరోగము హరించును.

రసభస్మయోగము

రసభస్మ వల్లమాత్రం లీఢ్వా మధునా పిబేదనుక్షౌద్రమ్,
కోష్ణాంబునా సమేతం తత్స్థౌల్యం మేదకృతం జయతి. 26

తా. వల్లప్రమాణ రసభస్మమును తేనెలోకలిపి సేవించి వెంబడిగ సుఖోష్ణముగ నుండు నుదకములో తేనెగలిపి త్రాగిన స్థూలరోగము హరించును.

* పల మన - నాలుగురూపాయలయెత్తు.

త్రిమూర్తిరసము

సూతం గంధ మయోభస్మ సమం సంయోజ్య భావయేత్,
నిర్గుండీపత్రతోయేన ముసలీకంద వారిణా. 27
తత స్సిద్ధ మముం మాషమాత్రం రసమనుత్తమం,
లోధ్ర క్షౌద్రేణ చాశ్నీయాచ్చూర్ణం మాషోన్మితం హితమ్. 28
త్రికటు త్రిఫలా పంచలవణా వల్గుజంచ తత్,
మేద శోథాగ్ని మాంద్యామ వాతశ్లేష్మగద ప్రణుత్. (ఆయుర్వేదే)

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిచేసినగంధకము, లోహభస్మము-వీనిని సమభాగములుగ ఖల్వములోనునిచి వావిలియాకు, నేలతాటిగడ్డలు అనువానిరసములో ప్రతిదానిచే భావనచేసి మాషమెత్తును, మాషమెత్తు లొద్దుగచూర్ణము, తేనె అనువానియనుపానముతోడ సేవించి పిదప త్రికటుకములు, మోడి, చవ్యము, చిత్రమూలము, త్రిఫలములు, పంచలవణములు, భావంచివిత్తులు అనువానిచూర్ణమును భక్షించిన మేదస్సు, వాపు, అగ్నిమాంద్యము, ఆమవాతము, కఫరోగము-వీనిని హరింపజేయును.

మేదోరోగమునందు పథ్యము

చింతా శ్రమం జాగరణం వ్యవాయం ప్రోద్వర్తనంలంఘనమాతపశ్చ,
హస్త్యశ్వయానం భ్రమణం విరేకః ప్రచ్ఛర్దనం చాప్యథతర్పణంచ. 30
పురాతనావైణవకోరదూష శ్యామాకనీవారప్రియంగుచూర్ణాః,
యవాఃకులుత్థాశ్చణకామసూరా ముద్గాస్తువర్య స్తుమధూనిలాజాః. 31
కటూనితిక్తానికషాయకాని తక్రంసురాపింగళమత్స్యఏవ,
దగ్ధానిదార్తాకఫలానిచాపి ఫలత్రయంగుగ్గులుపాలసంచ. 32
కటుత్రయంసర్షపతైలమేలా క్షారాణిసర్వాణ్యపిచాక్షతైలమ్,
పత్రోత్థశాకాగరుదీపనాని ప్రతప్తనీరాణిశిలాజతూని. 33
ఏతానిసర్వాణినిషేవితాని మేదోగదంసత్వరమాక్షిపంతి, (ఆయుర్వేదే)

తా. చింత, శ్రమ, జాగరణము, స్త్రీసంగమము, నలుగుబెట్టుకొనుట, లంఘనము, ఎండ, ఏనుగు, గుఱ్ఱముమొదలగువానినెక్కి సంచరించుట, విరేచనము, వాంతి, * తర్పణక్రియ, ప్రాతవెదురుబియ్యము, ఆరికలు, చామలు అనుధాన్యము, నీవారధాన్యము, కొఱ్ఱలు, జొన్నలు, యవలు, ఉలవలు, శనగలు, చిఱుశనగలు, పెసలు, కందులు, తేనె, పేలాలు, కారము, చేదు, ఒగరు గలరసములు, మజ్జిగ, మద్యము, పింగళవర్ణముగల మత్స్యములు, కాయించినవంకాయలు, త్రిఫలములు, గుగ్గిలము

* తర్పణ మన తృప్తికర మగునౌషధములతో జికిత్సించుట.

పాయసము, త్రికటుకములు, తెల్లావనూనె, ఏలకులు, సర్వక్షారములు, గచ్చనూనె, ఆకుకూరలు, అగరులేపనములు, ఓమము, ఉష్ణోదకము, శిలాజిత్తు అనువానిసేవనవలన మేదోరోగము హరించును.

మేదోరోగమునం దపథ్యము

స్నానం రసాయనం శాలీన్ గోధూమాన్ సుఖశీలతాం,
క్షీరేక్షువికృతిం మాషాన్ స్త్రోహిత్యం స్వేదనానిచ. 34
మత్స్యం మాంసం దివానిద్రాం సుగంధా న్మధురాణిచ,
అతిమాత్రంతు పచితం త్వశేషా ద్వమనక్రియామ్. 35
స్వభావస్థా త్వమన్విచ్ఛన్ మేదస్వీ పరివర్జయేత్,

తా. స్నానము, రసాయనము, శాలిబియ్యము, గోధుమలు, సుఖము, పాలు, చెఱకువలన నుత్పత్తిజేయఁబడుపదార్థములు, ఉద్దులు, తృప్తికరభక్షణము, చెమట దీయుట, మత్స్యములు, మాంసములు, పగటినిద్ర, సుగంధపదార్థములు, మధురాన్నము, చిమిడినయన్నము, వమనము-వీనిని మేదోరోగముగలవారు వర్జింపవలయును.

కార్శ్యమునం దుపచారము

కృశానాం బృంహణం దేయం సర్వపానాన్న భేదజైః. 36
నిద్రాచైవ దివారాత్రౌ ఛాగమాంసాశనం సదా, (ఆయుర్వేదే)

తా. కార్శ్యరోగమున హితకరాన్నపానాద్యౌషధములవలన బృంహణక్రియను జేయించుటయేగాక రేయుంబగలు నిద్రించునటులం జేయవలయును. మఱియు మేక మాంసము నెల్లపుడు భుజింపంజేయవలయును.

కృశత్వమునకు పూర్ణచంద్రరసము

మృతసూతాభ్ర లోహానాం శిలాజతు విడంగకమ్. 37
తాప్యం క్షౌద్రం సమం సర్పి రేకీకృత్య విమర్దయేత్,
పూర్ణచంద్రరసోనామ మాషైకం భక్షయే త్సదా. 38
శాల్మలీపుష్పచూర్ణంతు క్షౌద్రం కర్షం లిహేదను,
దుర్బలో బలమాప్నోతి మాసైకేన యథా శశీ. 39

తా. రసభస్మము, అభ్రకభస్మము, లోహభస్మము, శుద్ధిజేసినశిలాజిత్తు, వాయువిడంగములు, శుద్ధిజేసినస్వర్ణమాక్షికము, తేనె, నెయ్యి-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి మర్దించి మాషప్రమాణమంత మాత్రలుజేసి యందొకదానిని కర్షప్రమాణము బూరుగపువ్వుచూర్ణములో తేనె కలిపి ఈయనుపానముతోడ నొకమాసమువఱకు సేవించుచుండిన శరీరదార్ఢ్యముగలిగి చంద్రునివలె వృద్ధిం బొందును.

కార్శ్యపోటకరసము

రసభస్మ ద్విధా గంధ ముభౌ మర్ద్యా గవాంజలైః,
తేన పీతవరాటాని పూరయిత్వాథ టంకణమ్. 40
అశ్వగంధి పలైకంతు గవాంక్షీరైః పిబేదను,
కార్శ్యపోటమితి ఖ్యాతం దుర్బలే బలదాయకమ్. (సిద్ధరసార్ణవే) 41

తా. రసభస్మము ౧ భాగము, గంధకము ౨ భాగములు-ఈరెంటిని ఖల్వములో నునిచి ఆవుపంచితముతో మర్దించి పచ్చనిగవ్వలలో నునిచి దానిపై వెలిగారమును నూరి మెత్తి పుటంబిడి సాంగశీతలమునదీసి యందొక గురిగింజయెత్తునుసేవించి వెంబడిగ నొక పలము పెన్నేరుగడ్డచూర్ణములో నావుపాలు కలిపి త్రాగిన కృశత్వము హరించి బలము గలుగును.

ముసలీ హయ గంధాభ్యాం మాషైకం సితయాయుతం,
భక్షయిత్వా పిబేచ్చాను క్షీరాజ్యం శర్కరాయుతమ్. 42
పుష్టిప్రదం కృశానాం తు దుర్బలత్వం నియచ్ఛతి, (మాధవదానే)

తా. నేలతాటిగడ్డ, పెన్నేరుగడ్డ, పంచదార-వీనిని సమభాగములుగ జేర్చి మాష ప్రమాణమును, పాలు, నెయ్యి, పంచదార అనుపానియనుపానముతోడ సేవించిన శరీర కృశత్వము హరించి పుష్టిగలుగును.

విష్ణుక్రాంతా మూలకంతు ఖాదేన్ముష్టిం బలం భవేత్. 43
బ్రహ్మదండ్యాశ్చ పాదాగ్రం క్షీరం పీత్వా బలప్రదం,
(సిందూరమణిదర్పణే)

తా. పిడికెడు విష్ణుక్రాంతపువేరును పావుసేరు ఆవుపాలతోనూరి సిందూరము కలిపి సేవించినను, లేక బ్రహ్మదండివేరును ఆవుపాలతోనూరి సిందూరము గలిపి సేవించినను కృశత్వము హరించి బలము గలుగును.

కృశత్వరోగముగలవారికి ఉద్వర్తనము

రసం గంధం సమం శుద్ధం విష్ణుక్రాంతాద్రవైర్దినమ్. 44
అలక్తాగస్తిజద్రావై స్త్రీస్తన్యేన విమర్దయేత్,
మథ్వాజ్యయవసంయుక్త మేతదుద్వర్తనం హితమ్. 45
కార్శ్యం జయతి షణ్మాసా ల్లేపనా న్మేదసం తథా, (రసరత్నాకరే)

తా. రసము, గంధకము-వీనిని శుద్ధిజేసి సమభాగములుగ ఖల్వములో నునిచి విష్ణుక్రాంతరసముతో నొకదినము మర్దించి పిదప లత్తుకకషాయము, అగస్తిరసము, చనుబాలు

అనువానితో మర్దించి తేనె, నెయ్యి కోడిసెపాలు కలిపి ఆరుమాసములు శరీరమునకు లేపనముసేయుచుండిన కృశత్వము, స్థౌల్యరోగము హరించును.

ఉద్వర్తనము

భూతాంకుశస్య మూలంతు కృష్ణగోమూత్ర పేషితమ్. 46
అంగేషూద్వర్తనం నిత్యం వృద్ధి పుష్టి బలం భవేత్,

తా. భూతాంకుశపువేరును నల్లావు పంచితముతోనూరి ప్రతిదినము శరీరమున లేపనముసేయుచుండిన కృశత్వము హరించి వృద్ధి, పుష్టి, బలము గలుగును.

మదాత్యయనిదానము

యే విషస్యగుణాః ప్రోక్తా స్తేఽపి మద్యే ప్రతిష్ఠితాః. 47
తేన మిథ్యోపయుక్తేన భవత్యుగ్రో మదాత్యయః,
కింతు మద్యం స్వభావేన యథైవాన్నం తథా స్మృతమ్. 48
అయుక్తియుక్తం రోగాయ యుక్తియుక్తం యథామృతం,
(ఆయుర్వేదే)

తా. విషమునకు చెప్పంబడిన పదిగుణములు మద్యమునందుండును. అట్లగుటంజేసి మద్యమును విధివిహీనముగ పానము సేయుటవలన నుగ్రమైన మదాత్యయరోగము జనించును. మఱియు మద్యము స్వభావమువల్ల నన్నముతో దుల్యంబై యుండును. ఐనను విధివిహీనముగ పానముసేయుటవలన రోగము జనించును విధిపూర్వకముగ పానముజేసిన నన్నమువలె నమృతతుల్యంబగును. ఎట్లన—“శ్లో. ప్రాణాః ప్రాణభృతా మన్నం తదయుక్త్యా నిహం త్యసూన్, విషం ప్రాణహరం తచ్చ యుక్తియుక్తం రసాయనమ్.” అనఁగా సర్వప్రాణులయొక్క ప్రాణ మన్నాశ్రయంబై యుండుటచే నన్నమే ప్రాణస్వరూపంబు. ఐనను దానిని ప్రమాణాతీతముగ భుజించిన ప్రాణముల నశింపంజేయును. మఱియు విషము సగా ప్రాణమును హరింపంజేయును. ఐనను దానిని యథాశాస్త్రముగ సేవించిన నది రసాయనతుల్యంబై శరీరధారణమును సేయుచుండుననుట. దానికి ప్రమాణంబెద్ది యనిన, “శ్లో. విధినామాత్రయాకాలే హితైరన్నైర్యథాబలమ్, ప్రహృష్టోయఃపిబేన్మద్యం తస్య స్యాదమృతం యథా, స్నిగ్ధైస్తదన్నైర్మాంసైశ్చ భక్ష్యైశ్చ సహసేవితమ్, భవే దాయుఃప్రకర్షాయ బలాయోపచయాయచ.” యథోక్తవిధిగ ప్రమాణానుగుణ్యముగ యథాకాలమునందుగాని, లేక శరీరప్రకృతికనుగుణ్యముగగాని సేవింపఁబడినయన్నము బలమును గలుగంజేయును. ఇట్లైఅంగుననే మద్యము స్నిగ్ధమై ప్రకృతి కనుగుణ్యమై యుండును. అనఁగా మాంసయుక్తముగగాని భక్ష్యయుక్తముగగాని సేవింపఁబడినమద్యమమృతతుల్యంబై సంతోషమును, ఆయుర్వృద్ధిని, బలమును, వృద్ధిని గలుగంజేయును.

కామ్యతా మనసస్తుష్టి స్తేజో విక్రమఏవచ. 49
విధివ త్సేవ్యమానేతు మద్యే సంతి హితాగుణాః,

తా. మద్యమును విధిపూర్వకముగ సేవించిన సౌందర్యము, మనస్సంతోషము, ఉత్సాహము, పరాక్రమము-వీనిని గలుగంజేయును. (ఆహారమును వర్జించి యెల్లపుడు మద్యమును పానము సేయుచుండుటవలన పలువిధవికారములు జనించి శరీరమును నశింపఁజేయును.

వాతమదాత్యయలక్షణము

హిక్కా శ్వాస శిరఃకంప పార్శ్వశూల ప్రజాగరైః. 50
విద్యా ద్బహుప్రలాపస్య వాతప్రాయం మదాత్యయం,

తా. ఎక్కిళ్ళు, శ్వాసము, తలవణుకు, పార్శ్వశూల, నిద్రాభంగము, కడుప్రలాపము అనునీలక్షణంబులుగలిగిన వాతమదాత్యయమని తెలియవలయును.

పిత్తమదాత్యయలక్షణము

తృష్ణా దాహ జ్వర స్వేద మోహాతీసార విభ్రమైః. 51
విద్యా ద్ధరితవర్ణస్య పిత్తప్రాయం మదాత్యయం,

తా. దప్పి, దాహము, జ్వరము, చెమట, మోహము, అతిసారము, భ్రమ, శరీరమున కాకుపచ్చవర్ణము అనునీలక్షణంబులుగలిగిన పిత్తమదాత్యయమని తెలియవలయును.

కఫమదాత్యయలక్షణము

ఛర్ద్యరోచక హృల్లాస తంద్రా స్తైమిత్య గౌరవైః. 52
విద్యా చ్ఛీతపరీతస్య కఫప్రాయం మదాత్యయం,

తా. వాంతి, అరుచి, జొల్లుగారుట, తంద్ర, స్తబ్ధత్వము, జడత్వము, శీతప్రాబల్యము అనునీలక్షణంబులుగలిగిన కఫమదాత్యయమని తెలియవలయును.

త్రిదోషజమదాత్యయలక్షణము

జ్ఞేయ స్త్రిదోషజశ్చాపి సర్వాలింగై ర్మదాత్యయః. 53

తా. వాత, పిత్త, శ్లేష్మ, మదాత్యయ లక్షణములంగలది త్రిదోషజమదాత్యయమని తెలియవలయును.

అసాధ్యమదాత్యయలక్షణము

హీనోత్తరౌష్ఠ మతిశీత మమందదాహం
తైలప్రభాస్య మతిపాన హతం త్యజేత్తు,

జిహ్వౌష్ఠ దంత మసితం త్వథవాపి నీలం
పీతేచ యస్య నయనే రుధిరప్రభేవా. 54

తా. పైపెదవి యొకింత న్యూనమై ప్రేలాడుచుండుట, శరీరముయొక్క వెలుపలిభాగము చల్లగ, లోభాగము తాపయుక్తముగ నుండుట, ముఖముపై నూనెపూసినటుల మినమినలాడుచుండుట-ఈలక్షణములుగల మద్యపానరోగిని నాలుక, పెదవి, దంతములు నల్లగ, లేక నీలవర్ణముగ నుండుట, నేత్రములు పచ్చగ, లేక రక్తవర్ణముగ నుండుట-ఈలక్షణములుగల మద్యపానరోగిని వైద్యుఁడు వర్జింపవలయును.

హిక్కా జ్వరౌ వమథు వేపథు పార్శ్వశూలాః,
కాస భ్రమా వపిచ పానహతం త్యజేత్తు.

తా. ఎక్కిళ్ళు, జ్వరము, వాంతి, వణుకు, పార్శ్వశూల, దగ్గు, భ్రమ మొదలగునుపద్రవములు మిక్కుటముగ మద్యపానము సేయువానికి జనించిన వానిం జంపును.

మదాత్యయరోగచికిత్స

మదాత్యయ శ్చాతిమదః తత్ర మద్యం ప్రదాపయేత్,
వ్యోషా సౌవర్చలోపేతం సక్తుభిర్వా సమాయుతమ్. 56

(మాధవనిదానే)

తా. మద్యపానమువలన గడుమదము గలిగిన మదాత్యయ మనంబడును. దాని యందు త్రికటుకములు, సౌవర్చలవణము అనువాని యుక్తముగ గాని, పేలపిండియుక్తముగ గాని మద్యమును పానము జేయించవలయును.

మదాత్యయే నింబనీరం సితాయుక్తంచ దాపయేత్. 57

తా. వేపాకురసములో పంచదారకలిపి సేవించిన మదాత్యయము హరించును.

వాతమదాత్యయమునకు సౌవర్చలాదియోగము

మద్యం సౌవర్చల వ్యోషయుక్తం కించిజ్జలాన్వితం,
జీర్ణమద్యాయ దాతవ్యం వాతపానాత్యయాపహమ్. 58

తా. మద్యము, సైంధవలవణము, త్రికటుకములు అనువాని నేకముజేసి యందొకింత యుదకముగలిపి మద్యపాన జీర్ణానంతరము త్రాగిన వాతమదాత్యయముహరించును.

సూక్తశృంగ్యాదియోగము

సూక్త సౌవర్చల శృంగీ త్ర్యూషణార్ద్రిక దీప్యకైః,
మద్యం పీత్వా జయత్యుగ్రం పవనోత్థం మదాత్యయమ్. 59

తా. కలి, సైంధవలవణము, కర్కాటకశృంగి, త్రికటుకములు, అల్లము, ఓమము

అనువానిచూర్ణమునకు సమముగ మద్యముగలిపి త్రాగిన భయంకరమైన వాతపానాత్యయమును హరింపం జేయును.

క్షుద్రామలకాదియోగము

క్షుద్రామలక ఖర్జూర పరూషక హిమం పిబేత్,
సితా విమిశ్రితం పీతం పానాత్యయవికారనుత్. 60

తా. నేలయుసిరికె, ఖర్జూరము, * ఫలాసాపండ్లు, పచ్చకర్పూరము, పంచదార అనువాని నేకముజేసి మద్యములోగలిపి త్రాగిన పిత్తపానాత్యయవికారమును హరింపం జేయును.

కఫమదాత్యయోపచారము

పానాత్యయే కఫోత్థేతు వమనాయ ప్రదాపయేత్,
యథా బలం లంఘనంచ దీపనీయౌషధానిచ. 61

తా. కఫమువలన జనించిన పానాత్యయమున వమనము, శక్త్యనుగుణ్యముగ లంఘనము, అగ్నిదీప్తికరౌషధసేవనము అనువానిని జేయింపవలయును.

సన్నిపాతమదాత్యయోపచారము

సర్వజే సర్వమేవేదం ప్రయోక్తవ్యం చికిత్సితమ్. 62

తా. త్రిదోషమువలన జనించిన మదాత్యయమున పైఁజెప్పఁబడిన సర్వచికిత్సలం జేయవలయును.

మథితం గోదధిసహితం తైలం కర్పూరసంమిశ్రం,
ఆస్వాద్య పీత మాశు క్షపయతి పానాత్యయం రోగమ్. 63

తా. ఆవుపెరుగు, నూనె-వీనినేకముజేసి బాగుగ జిలికి అందు కర్పూరము గలిపి నస్యపానములు జేయించిన పానాత్యయరోగము తత్క్షణమున హరించును.

మద్యం పీత్వా యదివా తత్క్షణమేవ లేహ్య శర్కరా సఘృతా,
మదయతి న జాతు మద్యం మనాగపి ప్రథితవీర్యమపి. 64

తా. మద్యపానానంతరము పంచదార, నెయ్యి-వీనినేకముజేసి భక్షించిన బలిష్ఠంబైన మద్యమునగా వీర్యవిహీనంబగును.

మదాత్యయమునందు పథ్యము

సంశోధనం సంయమనం స్వపనం లంఘనం భ్రమః,
సంవత్సరసముత్పన్నా శాలయ షష్టికాయవాః. 65
ముద్గాశ్చ మాష గోధూమా లావతిత్తిరికాదయః,

---

* ఇదే పేరీతపండనియు జెప్పంబడును.

వేసవారో విచిత్రాన్నం హృద్యం మద్యం పయస్సితా. 66
తండులీయం పటోలంచ మాతులుంగం పరూషకం,
ఖర్జూరం దాడిమం ద్రాక్షా నారికేళంచ గోస్తనీ. 67
సర్పిఃపురాణం కర్పూరం ప్రతీరం శిశిరోఽనిలః,
ధారాగృహం చంద్రపాదా మణయో మిత్రసంగమః. 68
క్షౌమాంబరం ప్రియాశ్లేషో గీతం వాదిత్ర ముద్ధతం,
శీతాంబుచందనంస్నానం సేవ్య మేతన్మ దాత్యయే. (మాధవనిదానే)

తా. విరేచనము, రతిబంధము, నిద్ర, లంఘనము, సంచారము, ఒకసంవత్సరము మాఁగిన ప్రాతవడ్లు, ౬౦ దినములకు ఫలించెడు యవధాన్యము, పెసలు, ఉద్దులు, గోధుమలు, లావుకపిట్టమాంసము, తిత్తిరిపక్షి మొదలగువాని మాంసములు, వేసవారము, కిచ్చిడి, ప్రియకరమైన మద్యము, పాలు, పంచదార, చిర్రికూర, పొట్లకాయ, మాదీఫలము, ఫలాసాపండ్లు, ఖర్జూరము, దానిమ్మపండ్లు, ఉసిరికపప్పు, టెంకాయ, ద్రాక్షపండ్లు, ప్రాతనెయ్యి, కర్పూరము, నదీతీరము, చల్లనిగాలి, జలమందిరము, చంద్రకిరణములు, మణిహారములు, మిత్రసమాగమము, పట్టువస్త్రములు, ప్రియాలింగనము, సంగీతము, వాద్యములు, శీతోదకము, చందనము, స్నానము అనునవి మదాత్యయరోగమున హితకరంబులు.

మదాత్యయమునం దపథ్యము

స్వేదోఽంజనం ధూమపానం నావనం దంతఘర్షణం,
తాంబూలంచాప్యపథ్యంస్యా న్మదాత్యయవికారిణామ్. 70

తా. చెమటదీయుట, అంజనము, ధూమపానము, నస్యము, దంతధావనము, తాంబూలను అనునవి మదాత్యయమునం దపథ్యకరంబులు.

నాసారోగనిదానము

ఆనహ్యతే యస్యవిశుష్యతేచ ప్రక్లిద్యతే ధూప్యతిచైవనాసా,
నవేత్తి యోగంధరసాంశ్చజంతు ర్జుష్టంవ్యవస్యేత్సతుపీనసేన. 71
తం చానిలశ్లేష్మభవం వికారం బ్రూయాత్ప్రతిశ్యాయసమానలింగమ్.
(ఆయుర్వేదే)

తా. ముక్కుడచికొనుట, ఎండుట, ముక్కులో నీరుగారుట, పొగవెడలునటుల సంతాపముగలుగుట, గంధరసము తెలియకుండుట-ఈలక్షణములుగలది పీనస మని తెలియవలయును. ఈవాతశ్లేష్మజవికారము ప్రతిశ్యాయతుల్యలక్షణయుక్తంబై యుండును.

నాసారోగచికిత్స

సర్వేషు పీనసేష్వాదౌ నివాతాగారగో భవేత్,
శిరసోఽభ్యంజనైః స్వేదైర్నస్యైర్మందోష్ణభోజనైః. 72
వమనైర్ఘృతపానైశ్చ యథాదోష ముపాచరేత్,

తా. సర్వపీనసరోగములయందు తొలుత వాతవిహీనస్థలము, మస్తకాభ్యంజనము, స్వేదకర్మ, నస్యము, మందోష్ణభోజనము, వమనము, ఘృతపానము అనువానిచే దోషానుగుణ్యముగ నుపచరింపవలయును.

సర్వపీనసములకు చికిత్స

సర్వేషు సర్వకాలం పీనసరోగేషు జాతమాత్రేషు,
మరిచం గుడేన దధ్నా భుంజీత నాసుఖం లభతే. 73

తా. సర్వపీనములయందు పెరుగులో మిరియాలపొడి, బెల్లము కలిపి యెల్లపుడు సేవించుచుండిన సర్వపీనసములు హరించి సుఖము గలుగును.

గుడాదియోగము

గుడ మరిచవిమిశ్రం పీత మాశు ప్రకామం
హరతి దధి నరాణాం పీనసం దుర్నివారం,
యదితు సఘృత మన్నం శ్లక్ష్ణ గోధూమచూర్ణైః
కృత ముపహరతేఽసౌ తత్కుతోఽస్యావకాశః. 74

తా. బెల్లము, మిరియాలచూర్ణము-వీని నొకటిగ చేర్చి పెరుగులోకలిపి త్రాగిన దుర్నివారమైన పీనసమును శీఘ్రముగ హరింపఁజేయును. మఱియు నేతితోఁగూడియుండు గోధుమచూర్ణాన్నమును భుజించిన పీనసము హరించును.

వల్లగోధూమయోగము

వేల్లగోధూమ భోజీచ నిద్రాకాలేచ శీతలం,
జలం పిబతి యో రోగి పీనసాన్ముచ్యతే నరః. 75

తా. మిరియాలపొడిని, గోధుమాన్నమును భక్షించి శయనించునపుడు శీతోదకమును త్రాగిన పీనసము హరించును.

పూతినస్యలక్షణము

దోషైర్విదగ్ధైర్గళతాలుమూలే సంమూర్ఛితో యస్యసమీరణస్తు,
నిరేతిపూతిర్ముఖనాసికాభ్యాం తంపూతినస్యం ప్రవదంతి రోగమ్.

తా. గొంతు, లోదౌడ అనువానిమధ్యమున దుష్టమైనపిత్తరక్తాది దోషములతో

వాతము మిశ్రమమై నోరు, ముక్కు అనువానియందు దుర్గంధముగతో బైలువెడలిన పూతినస్య మనంబడును.

వ్యాఘ్రీతైలము

వ్యాఘ్రీ దంతి వచా శిగ్రు సురసా వ్యోష సైంధవైః,
సిద్ధం తైలం నసి క్షిప్తం పూతినాసా గదాపహమ్. 77

తా. నేలములక, దంతివేరు, వస, మునగ, సన్నరాస్నము, త్రికటుకములు, సైంధవలవణము అనువానికల్కములోగాని, లేక కషాయములోగాని తైలము కలిపి పక్వముజేసి నస్యముజేయించిన పూతినాసరోగము హరించును.

శిగ్రుతైలము

శిగ్రు సింహీ నికుంభానాం బీజై స్సవ్యోష సైంధవైః,
బిల్వపత్ర రసే సిద్ధం తైలం స్యాత్పూతినస్యనుత్. 78

తా. మునగవిత్తులు, నేలములకవిత్తులు, నాగదంతివిత్తులు, త్రికటుకములు, సైంధవలవణము, మారేడాకులరసము-వీనిలో తైలముపోసి పాకముచేసి నస్యముచేయించిన పూతినాసారోగము హరించును.

నాసాపాకలక్షణము

ఘ్రాణాశ్రితంపిత్తమరూంషికుర్యా ద్యస్మిన్వికారేబలవాంశ్చపాకః,
తన్నాసికాపాకమితివ్యవస్యే ద్విక్లేదకోథావథవాపియత్ర. 79

తా. నాసికము నాశ్రయించియుండు, పిత్తము దుష్టంబగుటవలన నాసికములో వ్రణము జనించి లోనపండి చీముచే తడిసి దుర్గంధముగ స్రావము కలిగిన నాసాపాకమనంబడును.

సర్జకాదిఘృతము

సర్జార్జునోదుంబరవత్సకానాం త్వచాకషాయైః పరిధావనేన,
కషాయకల్కైరపిచేభిరేవ సిద్ధం ఘృతం ఘ్రాణవిపాకనాశి. 80

తా. సర్జగసము, మద్ది, అత్తి, కొడిసె అనువానిపట్టలను కషాయముకాచి దానిచే నాసావ్రణమును గడుగుటయేగాక పైద్రవ్యములయొక్క పట్టలకషాయములోగాని, లేక కల్కములోగాని ఘృతము గలిపి పాకముజేసి త్రాగిన నాసాపాకము హరించును.

వ్యోషాదివటికములు

వ్యోషా చిత్రక తాలీస తిత్తిడీ చామ్ల వేతసం,
సచవ్యా జాజి తుల్యాంశ మేలా త్వక్పత్ర పాదికమ్ 81
వ్యోషాదికమిదం చూర్ణం పురాణగుడమిశ్రితం,

పీనస శ్వాస కాసఘ్నం రుచిస్వరకరంపరమ్. 82

తా. త్రికటుకములు, చిత్రమూలము, తాళీశపత్రి, చింత, పుల్లప్రబ్బలి, చవ్యము, జీలకఱ్ఱ-ఇవి దినుసుకొక్కొకభాగము, ఏలకులు, లవంగపట్ట, లవంగపత్రి-ఇవి దినుసుకు కాలుభాగము-ఇటుల వీనిసెల్ల చూర్ణముజేసి ప్రాతబెల్లములో గలిపి యుంటలు చేసి భక్షించిన పడిసెము, ఉబ్బసము, దగ్గు-వీనిని హరింపంజేసి నోటికి రుచిని గలుగం జేయును.

పాఠాదితైలము

పాఠాద్విరజనీ మూర్వా పిప్పలీ జాతిపల్లవైః,
ఏభిశ్చ తైలం సంసిద్ధం నస్యతః పీనసాపహమ్ 83

తా. అగరుశొంఠి, లేక విషబొద్ది, పసపు, మ్రానిపసపు, చాగవేరు, పిప్పలి-వీని కషాయములో జాజియాకురసమును, తైలమును గలిపి చిక్కగ గాచి నస్యముజేయించిన పీనసము హరించును.

పూయరక్తలక్షణము

దోషైర్విదగ్ధైరథవాపిజంతో ర్లలాటదేశేఽభిహతస్యతైస్తైః,
నాసాస్రవేత్పూయమసృగ్విమిశ్రం తంపూయరక్తం ప్రవదంతిరోగమ్.

తా. వాతాదిదోషములు దుష్టంబులగుటచేగాని, లేక నుదిటియందు దెబ్బతగులుటచేగాని ముక్కునందు చీము, రక్తము స్రవించిన పూయరక్త మనంబడును.

పూయరక్తచికిత్స

పూయాస్రే రక్తపిత్తఘ్నాః కషాయా నావనానిచ,
పాకదాహాదిరోగేషు శీతలే పాదికా క్రియాః. 85

తా. చీము, రక్తము స్రవించెడి నాసారోగమున రక్తపిత్తహరకషాయములు నస్యములు మొదలగువానితో జికిత్సింపవలయును. మఱియు దానియందు పాకదాహాదులు గలిగియుండిన శీతకరలేపనము, సేకము మొదలగువానితో జికిత్సింపవలయును.

షడ్బిందుఘృతము

భృంగం లవంగం మధుకంచ కోష్ఠం సనాగరం గోఘృతమిశ్రితంచ,
షడ్బిందునాసాస్థిగతంచ పీనసం శిరోగతం రోగశతం నిహంతి. 86

తా. గుంటగలగర, లవంగములు, యష్టిమధుకము, చెంగల్వకోష్టు, శొంఠి అనువాని కషాయములో నావునెయ్యికలిపి పక్వముజేసి యందారుబిందువులను నస్యముచేయించిన నాసాస్థిగతపీనసము, శిరోరోగము మొదలగు సర్వరోగములు హరించును.

క్షవథులక్షణము

ఘ్రాణాశ్రితే మర్మణిసంప్రదుష్టో యస్యానిలో నాసికయానిరేతి
కఫానుయాతో బహుశోఽతిశబ్దం తంరోగమాహుః క్షవథుంవిధి

తా. నాసికము నాశ్రయించియుండు శృంగాటకమను మర్మస్థానము
వాతము దుష్టంబై కఫముతో గలసి గొప్పశబ్దమును సేయుచు నాసికమువలన బైట
లిన [1]క్షవథు వనంబడును.

శుంఠ్యాదిఘృతము

శుంఠీ కుష్ఠ కణా బిల్వ ద్రాక్షా కల్క కషాయవత్,
తైలం పక్వ మథాజ్యంవా నస్యా త్క్షవథునాశనమ్.

తా. శొంఠి, చెంగల్వకోష్టు, పిప్పళ్ళు, మారేడు, ద్రాక్ష అనువాని కల్కమ
గాని, లేక కషాయములోగాని నూనె, లేక నెయ్యి గలిపి పక్వముజేసి నస్యముచేయు
క్షవథు నశించును.

ఆగంతుకక్షవథులక్షణము

తీక్ష్ణోపయోగాదతిజిఘ్రతోవాభావాన్కటూనర్కనిరీక్షణాద్వా
సూత్రాదిభిర్వాతరుణాస్థిమర్మణ్యుద్ఘాటితేఽన్యఃక్షవథుర్నిరేతి.

తా. ఆవాలుమొదలగు తీక్ష్ణపదార్థముల సేవించుటచేత నేని లేక [2]కారముగల
ర్థముల పీల్చుటచేతనేని, లేక సూర్యునిజూచుటచేతనేని, లేక నాసికములో వత్తినుం
టచేతనేని తరుణాస్థిమర్మము (అనఁగా ఫణామర్మము) చలితంబై ఆగంతుకక్షవథును
గంజేయును. మఱియు ఆగంతుక, దోషజక్షవథులు రెండును సమానంబులు.

భ్రంశథులక్షణము

ప్రభ్రశ్యతే నాసికయాహియస్య సాంద్రోవిదగ్ధో లవణఃకఫశ్చ,
ప్రాక్సంచితో మూర్ధనిసూర్యతప్తే తం భ్రంశథుంవ్యాధిముదాహరం

తా. పూర్వము శిరమునందు సంచితంబై యుండుకఫము సూర్యతాపమున
ద్రవించి గట్టిగ, రక్తాధికపీతవర్ణముగ, ఉప్పగ, నాసికారంధ్రమువలన నధికముగ వెడ
భ్రంశథు వనంబడును.

దీప్తనాసాలక్షణము

ఘ్రాణేభృశందాహసమన్వితేతు వినిస్సరేద్ధూమఇవేహవాయుః,
నాసాప్రదీప్తేవచయస్యజంతో ర్వ్యాధింతుతందీప్తముదాహరంతి

1 క్షవథువన తుమ్ము. 2 కారమన శొంఠి, వస, పిప్పలి మొదలుగునవి.

తా. నాసికము కడుతాపయుక్తమై యుండ వాతము పొగవలె బైలువెడలుచు నాసికమునకు ప్రదీప్తిని కలుగంజేయుచుండిన దీప్తనాసారోగ మనంబడును.

దీప్తనాసాచికిత్స

నస్యంహితంనింబరసాంజనాభ్యాం దీప్తేశిరస్స్వేదనమత్రశస్తం,
నస్యైక్ష్వేతక్షీరజలావసేకా శంసంతిభుంజీతచముద్గయూషైః. 92

తా. వేపరసము, రసాంజనము అనువానియొక్క నస్యమును, కుంభీశాకములవలన నొకింత స్వేదమును, నస్యానంతరము పాలను, నీరును జేర్చి సేచనమును జేయించుటయే గాక పెసరకట్టును పథ్యమునం దొసంగిన దీప్తనాసారోగమును హరింపంజేయును.

ప్రతీనాహలక్షణము

ఉచ్ఛ్వాసమార్గంతు కఫ స్సవాతో
రుంధ్యాత్ప్రతీనాహ ముదాహరేత్తమ్. 93

తా. వాతసహితకఫము ఉచ్ఛ్వాసమార్గము నడ్డగించుటవలన నాసికారంధ్రముల శ్వాసము బాగుగ బ్రవర్తింపకుండిన ప్రతినాహ మనంబడును.

ప్రతీనాహచికిత్స

నాసావనాహే కర్తవ్యం పానం గవ్యస్య సర్పిషః,

తా. ఆవునెయ్యిని పానముజేయించిన ప్రతీనాహము హరించును.

నాసాస్రావలక్షణము

ఘ్రాణాద్ఘనః పీకసిత స్తనుర్వా దోషస్స్రవేత్స్రావముదాహరేత్తమ్.

తా. నాసికమువలన గట్టిగ, పసుపువర్ణముగ, లేక తెల్లగ, లేటగ కఫము స్రవించిన నాసాస్రావ మనంబడును.

నాసాస్రావచికిత్స

నాసాస్రావే ఘ్రాణయో శ్చూర్ణయుక్తం
నాడ్యాదేయం చావపీడాశ్చ పథ్యాః,
తీక్ష్ణా ధూమా దేవదార్వగ్నికాభ్యాం
మాంసంచాజం పథ్యమత్రాదిశంతి. 95

తా. నాసాస్రావమునందు కరక్కాయచూర్ణమును గొట్టముతో ప్రయోగించుట, * అవపీడనము, దేవదారు, చిత్రమూలము మొదలగువానియొక్క తీక్ష్ణకరధూమ

* అవపీడన మన శొంఠి, మిరియాలు, వస మొదలగు తీక్ష్ణకరౌషధముల నూరి కల్కము జేసి నాసికములో పిండుట.

ములు - వీనిచే నుపహరింపవలయును. మఱియు దీనియందు మేకమాంసమును భుజించుట పథ్యకరంబు.

నాసాపరిశోషలక్షణము

ఘ్రాణాశ్రితే స్రోతసిమారుతేన గాఢం ప్రదీప్తే పరిశోషితేచ,
కృచ్ఛ్రాచ్ఛ్వసేదూర్ధ్వమథశ్చజంతు ర్యస్మిన్సనాసాపరిశోషఉక్తః.

తా. వాతమువలన నాసికాద్వారములు మిక్కుటముగ తపించి యెండుటచే నరుఁడు కడుకష్టముమీఁద క్రింద, పైన శ్వాసమునువిడిచిన నాసాపరిశోష మనంబడును.

నాసాపరిశోషచికిత్స

నాసాశోషే క్షీరపానం ససితంచ ప్రశస్యతే. 97

తా. నాసాశోషమున పాలలో పంచదారకలిపి పానముసేయుట ప్రశస్తంబు.

అపక్వపీనసలక్షణము

శిరోగురుత్వ మరుచి ర్నాసాస్రావ స్తనుస్స్వరః,
క్షామః ష్ఠీవే త్తథాభీక్ష్ణ మామపీనసలక్షణమ్. 98

తా. శిరము జడముగ నుండుట, అరుచి గలుగుట, నాసికములో నుండి తేటనీరు గారుట, స్వరము హీనం బగుట, పలుమారు నాసికములయందుండి చీమిడి నాకర్షించి యుమియుట ఈలక్షణములు గలది ఆపక్వపీనస మని తెలియవలయును.

పక్వపీనసలక్షణము

ఆమలింగాన్వితశ్లేష్మా ఘనస్స్వేషు నిమజ్జతి,
స్వరవర్ణవిశుద్ధిశ్చ పరిపక్వస్య లక్షణమ్. 99

తా. పూర్వోక్తఅపక్వలక్షణయుక్తంబై యుండుకఫము ఘనీభవించి నాసికము మొదలగువానిస్రోతస్సులయందు నిలుచుట, స్వరవర్ణములు స్పష్టములుగనుండుట - ఈలక్షణములు గలిగిన పీనసము పక్వంబైన దని తెలియవలయును.

ప్రతిశ్యాయోత్పత్తి

సంధారణాజీర్ణరజోఽతిభాషా క్రోధర్తువైషమ్యశిరోఽభితాపైః,
ప్రజాగరస్వప్ననవాంబుశీతా వశ్యాయకై ర్మైథునబాష్పసేకైః.
సంస్త్యానదోషేశిరసిప్రవృద్ధో వాయుఃప్రతిశ్యాయముదీరయేత్తు,

తా. మలమూత్రాదివేగముల నడ్డగించుట, జీర్ణము గాకుండుట, ముక్కులోదుమ్ము ప్రవేశించుట, మిక్కుటముగ మాటలాడుట, కోపముసేయుట, ఋతువుమారుట, ఎండ వలన శిరము తపించుట, జాగరణము సేయుట, పగలు నిద్రించుట, క్రొత్త నీరు త్రాగుట,

శీతపదార్థములను, మంచును సేవించుట, మిక్కుటముగ మైథునముసేయుట, నేత్రములయందు నీరుకారుట - ఈకారణములవలన మూలాధారమైనకఫము శిరమున ఘనీభావమును జెందుటచే వాతము ప్రకోపించి పడిశమును గలుగంజేయును. ఈకారణములవలన తత్క్షణమున పడిశము గలుగును.

ప్రతిశ్యాయోత్పత్తికారణము

చయంగతాషూర్ధనిమారుతాదయఃపృథక్సమస్తాశ్చతథైవశోణితం,
ప్రకుప్యమానావివిధైఃప్రకోపనైస్తతః ప్రతిశ్యాయకరాభవంతి.

తా. శిరమున ప్రత్యేకముగ వాతాదిదోషములు, సర్వదోషములు, రక్తము సంచితంబులై బలవద్విగ్రహదివాస్వప్నాదికారణములవలన ప్రకోపించి ప్రతిశ్యాయమును గలుగంజేయును.

ప్రతిశ్యాయపూర్వరూపములు

క్షవప్రవృత్తి శ్శిరసోఽతిపూర్ణతా
స్తంభోఽగమర్దః పరిహృష్టరోమతా,
ఉపద్రవాశ్చాప్యపరే పృథగ్విధా
నృణాం ప్రతిశ్యాయ పురస్సరాస్మృతాః. 102

తా. తుమ్ములువచ్చుట, తల బరువుగ నుండుట, శరీరము స్తంభించుట, శరీరము నొచ్చుట, గగుర్పొడుచుట, పలువిధరోగములు (అనఁగా ఘ్రాణధూమాయనాదికములు) గలుగుట-ఇవియ ప్రతిశ్యాయమునకు పూర్వరూపములు.

ప్రతిశ్యాయచికిత్స

ప్రతిశ్యాయేషు సర్వేషు గృహం వాతవివర్జితం,
వస్త్రేణ గురుణోష్ణేన శిరసా వేష్టనం హితమ్. 103

తా. సర్వప్రతిశ్యాయములయందు వాతవిహీనస్థలమునం దుండుట, దళముగ ఉష్ణముగ నుండు వస్త్రముల శిరమునకు జుట్టుట హితకరంబు.

బాలమూలకయూషము

బాలమూలకయూషశ్చ కుళుత్థోత్థశ్చ పూజితః,
స్వేద ఉష్ణం హిమం భోజ్యం పాచనాయ ప్రశస్యతే. 104

తా. ప్రతిశ్యాయమునందు లేతముల్లంగి, ఉలవలు అనుపానీయయూషము, స్వేదకర్మ, ఉష్ణకరభోజనము, శీతోదకము అనుపాని సేవనవలన ప్రతిశ్యాయము పక్వంబగును.

పిప్పల్యాదినస్యము

తతః పక్వం కఫం జ్ఞాత్వా హరే చ్ఛీర్షవిరేచనైః,
పిప్పల్యశ్శిగ్రుబీజాని విడంగం మరిచానిచ. 105
అవపీడః ప్రశస్తోఽయం ప్రతిశ్యాయనివారణః,

తా. కఫము, పక్వమైనపిదప మస్తకరేచనము చేయించి దానిని దీసివేయవలయును. మఱియు పిప్పళ్లు, మునగవిత్తులు, వాయువిడంగములు, మిరియాలు-వీనిని నస్యము జేయింపవలయును. ఇవి ప్రతిశ్యాయమును హరింపజేయుటయందు ప్రశస్తంబులు.

వాతప్రతిశ్యాయలక్షణము

ఆనద్ధాపిహితానాసా తనుస్రావప్రసేకినీ.
గళతాల్వోష్ఠశోషశ్చ నిస్తోద శ్శంఖయోరపి,
భవేత్స్వరోపఘాతశ్చ ప్రతిశ్యాయేఽనిలాత్మజే.

తా. ముక్కుకట్టంబడినటు లుండుట, అడచికొనియుండుట, లేటగ నీరు గారుట, గొంతు, లోదౌడ, పెదవి యెండుట, కణతలలో పొడుచునటు లుండుట, గొంతులో ఘుర్ఘురశబ్దముగలుగుట - ఈలక్షణములుగలది వాతప్రతిశ్యాయ మని తెలియవలయును.

వాతజప్రతిశ్యాయచికిత్స

వాతికేతు ప్రతిశ్యాయే పిబే త్సర్పి ర్యథాక్రమం,
పంచభి ర్లవణై స్సిద్ధం ప్రథమేన గణేనచ. 108

తా. పంచలవణయుక్తముగగాని, లేక పంచమూలయుక్తముగ గాని సిద్ధము జేయఁబడిన ఘృతమును పానముజేసిన వాతజప్రతిశ్యాయము హరించును.

పిత్తప్రతిశ్యాయలక్షణము

ఉష్ణ స్సపీతక స్స్రావో ఘ్రాణా త్స్రవతి పైత్తికే,
కృశోఽతిపాండు స్సంతప్తో భవే దుష్ణాభిపీడితః.
సధూమమగ్నిం సహసా వమతీ వచ నాసయా,

తా. నాసికమునుండి వేఁడిగ, పసపువర్ణముగ స్రావము గలుగుట, దానిసంబంధమువలన శరీరముకృశించి కడుతెల్లగనుండుట, దాహముగలుగుట, ఉష్ణమును సహింపలేకుండుట, నాసికమువలన పొగతోడ నగ్ని వెడలునటులుండుట - ఈలక్షణములుగలది పైత్తికప్రతిశ్యాయ మని తెలియవలయును.

చికిత్స

హితం పిత్తప్రతిశ్యాయే పాచనార్థం ఘృతం పయః. 110

శృంగబేరేణ పయసా శృంగబేర మథాపివా,

తా. పిత్తజప్రతిశ్యాయమునందు పాచనార్థమై నెయ్యి, పాలు, అల్లపురసము అనువాని నేకముజేసిగాని, లేక పాలలో అల్లపురసము కలిపిగాని పానము చేయించుట హితకరంబు.

కఫజప్రతిశ్యాయలక్షణము

ఘ్రాణాత్కఫః కఫకృతే శ్వేతశ్శీతస్స్రవేద్బహుః. 111
శుక్లావభాస శ్శూనాక్షో భవే ద్గురుశిరాననః,
కంఠ తాల్వోష్ఠ శిరసాం కండూభి రభిపీడితః. 112

తా. నాసికమువలన చీమిడి తెల్లగ, శీతలముగ, మిక్కుటముగ పలుమారుకారుట, శరీరము తెల్లగనగుట, కండ్లుబ్బుట, తలబరువుగనుండుట, గొంతు, లోదౌడ, పెదవి, శిరము అనువానియందు దురదగలుగుట - ఈలక్షణములు గలదికఫజప్రతిశ్యాయ మని తెలియ వలయును.

చికిత్స

కఫజే సర్పిషా స్నిగ్ధం తిల మాష విపక్వయా,
యవాగ్వాపాయయిత్వాతు శ్లేష్మఘ్నం క్రమమాచరేత్, 113

తా. కఫజనాసారోగమున తొలుత ఘృతమువలన స్నిగ్ధముగజేసి పిదప నువ్వులు, ఉద్దులు అనువానియుక్తముగ సిద్ధముజేయఁబడిన యవాగును పానముజేయించి కఫహరౌషధముల నొసంగవలయును.

ధూమపానవర్తి

దార్వీంగుద నికుంభైశ్చ కిణిహ్వ్యా సరళేనచ,
వర్తయోఽత్ర కృతా యోజ్యా ధూమపానే యథావిధి. 114

తా. మ్రానిపసపు, గారెపట్ట, దంతి, ఉత్తరేణు, సర్జరసము-నీని నుదకముతో నూరి వస్త్రమునకు బట్టించి వర్తిజేసి యథావిధిగ ధూమపానము సేయవలయును.

సన్నిపాతనాసారోగలక్షణము

భూత్వా భూత్వా ప్రతిశ్యాయో యస్యాకస్మా న్నివర్తతే,
సంపక్వోవా ప్యపక్వోవా సతు సర్వభవస్స్మృతః. 115

తా. పడిసెము పలుమారు జనించి పండిగాని, లేక పండక నకస్మాత్తుగగాని నివర్తించిన త్రిదోషజప్రతిశ్యాయ మనంబడును.

దుష్టప్రతిశ్యాయలక్షణము

ప్రక్లిద్యతే పునర్నాసా పునశ్చ పరిశుష్యతి,

పునరానహ్యతేచాపి పునర్వివ్రియతే తథా. 116
నిశ్వాసో వాతిదుర్గంధో నరో గంధం న వేత్తిచ,
ఏవం దుష్టప్రతిశ్యాయం జానీయా త్కృచ్ఛ్రసాధనమ్. 117

తా. నాసికము పలుమారు తడిసిన ట్లుండుట, మరల నెండుట, మరల నాసిక మడఁచికొనుట, మరల నాసికము దెరఁచికొనుట, దుర్గంధముగ నిశ్వాసము బైలువెడలుట, వాసన తెలియకుండుట-ఈలక్షణములు గలది దుష్టప్రతిశ్యాయ మనంబడును. ఇది కష్ట సాధ్యము. (ఈప్రతిశ్యాయ మైదింటిలో నవస్థాభేదము గలదిగ నుండుటం జేసి ఆరవదిగ గణనము చేయందగదు.)

చిత్రకహరీతకీరసాయనము

చత్వార్యత్రి శతాని చిత్రక జటాయు క్పంచమూలామృతా
ధాత్రీణా ముదకర్మణే త్రిభిరపాం ద్రోణైశ్చ సంక్వాథయేత్,
పాదస్థే క్వథనే గుడస్యచ శతం పథ్యాఢకేనాన్వితం
పక్తవ్యం శృతశీత లేచ మధునః ప్రస్థార్ధమాత్రం క్షిపేత్. 118
వ్యోషస్య త్రిసుగంధికస్యచ పలా న్యత్రైవ షట్ప్రక్షిపేత్
క్షారస్యార్ధపలం రసాయనమిదం సంసేవ్యతే సర్వదా,
శోష శ్వాస మలావకాశ వమథు శ్లేష్మ ప్రతిశ్యాయిభిః
క్షీణోరఃక్షత హిక్కికా కఫశిరోరోగ ప్రనష్టాగ్నిభిః. 119

తా. చిత్రమూలము, పంచమూలములు, తిప్పతీఁగె, ఉసిరికపరుగు-వీనిని ౪౦౦ పలములు గ్రహించి 3 ద్రోణముల నుదకములో వైచి చతుర్థాంశముగ కషాయము కాచి దించికొని అందు ౧౦౦ పలముల బెల్లము, ఆఢకప్రమాణము కరక్కాయలు వైచి పాకముచేసి చల్లారినపిదప ½ ప్రస్థము తేనె, ౬ పలములు త్రికటుకములు, త్రిసుగంధములు, ½ పలము యవక్షారము గలిపి సదా సేవించుచుండిన శోష, శ్వాసము, మలబద్ధము, వాంతి, దగ్గు, పడిసెము, కృశత్వము, ఉరఃక్షతము, ఎక్కిళ్లు, కఫజశిరోరోగము, మందాగ్ని-వీనిని హరింపంజేయును.

హింగ్వాదితైలము

హింగు వ్యోష విడంగ కట్ఫలవచా రుక్తీక్ష్ణగంధైర్యుతైః
లాక్షా శ్వేతపునర్నవాబ్దకుటజైః పుష్పోద్భవై స్సారభైః,
ఇత్యేభిః కటుతైల మేతదనలే మందే సమూత్రం శృతం
పీతం నాసికయా యథావిధి భవే న్నాసామయేభ్యో హితమ్.

తా. ఇంగువ, శొంఠి, మిరియాలు, పిప్పళ్ళు, వాయువిడంగములు, కాయఫలము

(గుమ్మడుటేకు), వస, చెంగల్వకోష్టు, నల్లమునగ, లక్క, తెల్లగలిజేరు, తుంగముస్తెలు, కొడిసెవిత్తులు, లవంగములు అనువానికషాయములోగాని, లేక కల్కములోగాని తెల్లావ నూనె, గోమూత్రము కలిపి మందాగ్నితో పాకముజేసి యథావిధిగ నస్యము జేయించిన నాసారోగము హరించును.

పీనససామాన్యచికిత్స

రక్తపిత్తంచ శోథశ్చ తథార్శాంస్యర్బుదానిచ,
నాసికాయాంస్యుఃరేతేషాం స్వంస్వం కుర్యాచ్చికిత్సితమ్. 121

తా. రక్తపిత్తము, వాపు, అర్శస్సు, అర్బుదము అనురోగములు నాసికమున జనించిన ఆయారోగోక్తచికిత్సం జేయవలయును.

గృహధూమ కణా దారు క్షార నక్తాహ్వ సైంధవైః,
సిద్ధం శిఖరిబీజైశ్చ తైలం నాసార్శసాం హితమ్. 122

తా. కరుధూపము, పిప్పళ్ళు, దేవదారు, యవక్షారము, నఖము, సైంధవలవణము, ఉత్తరేణివిత్తులు- వీనితో తైలమును పక్వముగ జేసి నాసికములో వైచిన నాసార్శస్సు హరించును.

కరవీరాదితైలము

రక్తస్య కరవీరస్య పుష్పం జాతేశ్చ మల్లికా,
తిలతైలం సమంత్వేతైః పక్వం నాసార్శసాం హితమ్. 123

తా. ఎఱ్ఱగన్నేరుపువ్వులు, జాజిపువ్వులు, మల్లెపువ్వులు-వీనితో సమముగ తిలతైలమును పక్వముజేసి నాసికములో వైచిన నాసార్శస్సు హరించును.

నాసాశోషోపచారము

నాసాశోషే క్షీరసర్పిః ప్రధానం తైలం సిద్ధంచాణుతైలేననస్యే,
సర్పిఃపానంభోజనంజాంగలైశ్చస్వేహాస్వేదైస్స్నిహికశ్చాత్రధూమః.

తా. నాసాశోషమున పాలు, నెయ్యి, నూనె అనువానితో ముఖ్యముగ నుపచరింపవలయును. మఱియు అణుతైలముయొక్క నస్యము, ఘృతపానము, జాంగలమాంసయుక్తభోజనము, స్నేహయుక్తద్రవ్యములచే చెమటను వెడలింపంజేయుట, స్నేహయుక్తధూమము హితకరంబులు.

రక్తప్రతిశ్యాయలక్షణము

రక్తజేతు ప్రతిశ్యాయే రక్తస్రావః ప్రవర్తతే,
తామ్రాక్షశ్చ భవే జ్జంతు రురోఘాత ప్రపీడితః. 125
దుర్గంధోచ్ఛ్వాసవదనో గంధానపి నవేత్తి సః,

తా. ముక్కులోనుండి రక్తము స్రవించుట, నేత్రము లెఱ్ఱగనగుట, ఉరఃక్షత పీడతో సమానమైన పీడగలుగుట, ఉచ్ఛ్వాసము, నోరు అనువానియందు కంపువేయుట, వాసన తెలియకుండుట-ఈలక్షణములుగలది రక్తజప్రతిశ్యాయ మనంబడును.

చికిత్స

రక్తపిత్తోద్భవే పేయం సర్పిర్మధుకరైశ్శృతమ్. 126

తా. రక్తపిత్తమువలన గలిగిన ప్రతిశ్యాయమును తుమ్మెదలకషాయము గాచి అందు నెయ్యి గలిపి పాకముజేసి దానిని త్రాగవలయును.

ధాత్రీలేపము

సర్పిషాభృష్టయా ధాత్ర్యా శిరసోలేపతః క్షణాత్,
నాసాయాంసంప్రవృత్తంచ రుధిరంచ వినశ్యతి. 127

తా. నేతితో ఉసిరికవరుగునునూరి శిరమున లేపనముచేసిన నాసికారక్తము తత్క్షణమున హరించును.

ప్రతిశ్యాయసామాన్యచికిత్స

విడంగం సైంధవం హింగు గుగ్గులు స్సమనశ్శిలః,
ప్రతిశ్యాయే వచాయుక్తం సక్తుధూమం పిబేన్నరః. 128
ఏతచ్చ చూర్ణ మాఘ్రాతం ప్రతిశ్యాయం వినాశయేత్,

తా. వస, పేలపిండి అనువానియొక్కధూమమును ప్రాశనముజేసి పిదప వాయువిడంగములు, సైంధవలవణము, ఇంగువ, గుగ్గిలము, మణిశిల అనువానిచూర్ణమును మూటగట్టి వాసనచూచుచుండిన ప్రతిశ్యాయము హరించును.

సక్తుధూమము

ఘృతతైలసమాయుక్తం సక్తుధూమం పిబేన్నరః 129
సధూమస్యా త్ప్రతిశ్యాయ కాస హిక్కా హరః పరః,

తా. నెయ్యి, నూనె-వీనిలో పేలపిండిని కలిపి దానిధూమమును పానముజేసిన పడిసెము, దగ్గు, ఎక్కిళ్ళు హరించును.

ధూమచూర్ణము

ప్రతిశ్యాయే పిబేద్ధూమం సర్వం గవ్యసమాయుతమ్. 130
చాతుర్జాతకచూర్ణంవా ఘ్రేయంవా కృష్ణజీరకం,

తా. అన్నిపడిసెములయందు ఆవునేతిలో యుక్తమైన ద్రవ్యముల గలిపి ధూమపానము చేయవలయును. మఱియు చాతుర్జాతకములగాని, లేక నల్లజీలకఱ్ఱనుగాని చూర్ణముచేసి బట్టలో గట్టి వాసనజూడవలయును.

నవసాగరయోగము

ప్రతిశ్యాయేషు సశిరః పీడేషు నవసాగరమ్. 131
సమానం కాలికాచూర్ణం సూక్ష్మచంచూర్ణితం ద్వయమ్,
గుంజామాత్రంతు తచ్చూర్ణం నస్యప్రథమనం చరేత్. 132
నశ్యంత్యనేన యత్నేన ప్రతిశ్యాయశిరోరుజః,

తా. శిరమున శూలయుక్తముగ ప్రతిశ్యాయముగలిగిన నవాసాగరము, సున్నము-వీనిని సమభాగములుగ జేర్చి ఖల్వములో నునిచి నూరి గురిగింజయెత్తు నాసికము *ప్రథమనస్యముజేసిన పడిసెము, మస్తకశూల-వీనిని హరింపంజేయును.

ప్రతిశ్యాయహరనస్యము

వచాయా శ్చూర్ణ మాఘ్రాయ వాససా పోటలీకృతమ్. 133
కారవీం స్త్రబద్ధాం వా ప్రతిశ్యాయ మపోహతి,

తా. వసనుగాని, లేక ఓమముగాని, చూర్ణముజేసి బట్టలో గట్టి వాసనను బీల్చిన పడిసెము, హరించును.

శఠ్యాదిచూర్ణము

శఠీ సామలకీ వ్యోషచూర్ణం సర్పి ర్గుడాన్వితమ్. 134
హరేద్ఘోరం ప్రతిశ్యాయం పార్శ్వ హృద్వస్తి శూలనుత్,

తా. కిచ్చిలిగడ్డ, ఉసిరికపరుగు, త్రికటుకములు-వీనిని చూర్ణముజేసి, నెయ్యి, బెల్లము-వీటిలోగలిపి భక్షించిన కడుభయంకరమైన పడిసెము, పార్శ్వము, ఱొమ్ము, వస్తి అనువానియందలిశూల హరించును.

అసాధ్యప్రతిశ్యాయలక్షణము

సర్వఏవ ప్రతిశ్యాయా నరస్యాప్రతికారిణః. 135
దుష్టతాం యాంతి కాలేన తదానాధ్యా భవంతిచ,
మూర్ఛంతి క్రిమయశ్చాత్ర శ్వేతాస్స్నిగ్ధా స్తథా నవః. 136
క్రిమిజో య శ్శిరోరోగ స్తుల్యం తేనాస్యలక్షణం,

తా. సర్వప్రతిశ్యాయముల నుపేక్షించుటవలన కాలాంతరమున దుష్టంబులై, అసాధ్యంబులై, తెల్లగ, నున్నగ, సన్నముగ నుండుక్రిములు నాసికములో జనించును. దానియందు క్రిమిజ శిరోరోగలక్షణంబులు గలుగును.

---

* ప్రథమనస్యమన ఆరంగుళములపొడవు, అగ్రమున రెండురంధ్రములు గల గొట్టమును సరళముగ జేయించి అందు చూర్ణమును వైచి నాసికమునం దునిచి ముఖవాతముతో నూదుట.

ప్రతిశ్యాయోపేక్షజవికారములు

బాధిర్యమాంధ్యమఘ్రాత్వం ఘోరాంశ్చనయనామయాన్. 137
శోథాగ్నిసాదకాసాదీ న్వృద్ధాకుర్వంతి పీనసాః,

తా. సర్వపీనసములు వృద్ధిచెందిన చెవుడు, మందదృష్టి, వాసన తెలియకుండుట, భయంకరమైన నేత్రరోగము, వాపు, అగ్నిమాంద్యము, దగ్గు మొదలగునవి గలుగును.

క్రిమినాసాచికిత్స

క్రిమిఘ్నా యేక్రమాః ప్రోక్తా స్తా న్యైవ క్రిమిషుయోజయేత్.
ధావనాని క్రిమిఘ్నాని భేషజానిచ బుద్ధిమాన్,

తా. క్రిమిరోగోక్తఔషధములవలనను, క్రిమినాశకరౌషధములవలనను, క్రిమిజనాసారోగమును గడుగుటయేగాక క్రిమినాశకరౌషధముల సేవనను జేయించవలయును.

క్రిమిహరచికిత్స

రక్తామ్రస్వరస శ్శుద్ధ స్తక్రేణ సహ నస్యతః. 139
తస్య పర్ణాణి పిష్ట్వాచ బధ్నియా న్నాసికాముఖే,
పతంతి కీటకా స్సద్యో యోగోఽయం త్రిదినే హితః. 140
పీనసా న్ముచ్యతే రోగీ శతశోఽనుమితం త్విదం,

తా. ఎఱ్ఱగోగుకూర స్వరసము పడియగట్టి మజ్జిగలో కలిపి నస్యము జేయించుటయేగాక ఎఱ్ఱగోగాకును నూరి నాసికాముఖమున నునిచి కట్టుగట్టవలయును. ఇటుల మూడు దినములు జేసిన తత్‌క్షణమున పురుగులు, పడిసెము హరించును. ఇవి యనుభవసిద్ధంబులు.

నాసారోగములయందు పథ్యము

స్వేద స్స్నేహ శ్శిరోఽభ్యంగః పురాణాయవశాలయః, 141
కుళుత్థ ముద్గయో ర్యూషో గ్రామ్య జాంగలజారసాః,
వార్తాకం కుళకం శిగ్రు కర్కోటం బాలమూలకమ్. 142
లశునం దధి తప్తాంబు వారుణీచ కటుత్రయం,
కట్వామ్ల లవణం స్నిగ్ధ ముష్ణంచ లఘుభోజనమ్. 143
నాసారోగే పీనసాదౌ సేవ్యమేతద్యథామలం, (మాధవనిదానే)

తా. స్వేదము, స్నేహము, మస్తకాభ్యంజనము, పాతయవలు, బియ్యము, ఉలవలు, పెసలు అనువానియూషము, గ్రామ్యమాంస రసము, జాంగలమాంస రసము, వంకాయ, చేతిపొట్ల, మునగకాయ, మారేడుకాయలు, లేతముల్లంగి, వెల్లుల్లి, పెరుగు,

ఉష్ణోదకము, మద్యము త్రికటుకములు, కారము, పులుసు, ఉప్పు, జిగటగలపదార్థములు, ఉష్ణము, లఘుకరభోజనము - ఈమొదలగువానిని నాసారోగమునందు దోషానుగుణ్యముగ పథ్యమునందు గ్రహింపదగును.

నాసారోగములయందపథ్యము

స్నానం క్రోధం శకృన్మూత్ర వాతవేగాన్ శుచం ద్రవమ్. 144
భూమిశయ్యాంచ యత్నేన నాసారోగీ పరిత్యజేత్,

తా. స్నానము, క్రోధము, మల, మూత్ర, వాతవేగముల నడ్డగించుట, శోకము, ద్రవపదార్థములు, భూమిపై బరుండుట - వీనిని నాసారోగంబులు గలవారు ప్రయత్నపూర్వకముగ వర్జింపవలయును.

పీనసరోగనిదానము

పూయం స్రవతి దుర్గంధం నాసాయా మతితాపకృత్. 145
తత్రౌషధం ప్రదాతవ్యం శ్వేతజీర సితాద్రవైః,
ఘృతాక్తం కుంకుమం ఘృష్టం నస్యే త్పీనసరోగనుత్. (శారీరే)

తా. ముక్కున కడుతాపముగలిగి దుర్గంధముగ చీముకారిన తెల్లజీలకఱ్ఱ, పంచదార - వీని నుదకముతో నూరిగాని, లేక కుంకుమపువ్వును నేతితో నూరిగాని, నస్యముజేయించిన మురికిపీనసములు హరించును. (దుందిలపుచెక్క, అనుములు-వీనిని వండి భక్షించిన మురికిపీనసములు, నాసికావ్రణములు హరించును)

పీనసరోగభేదములు

రక్తం పీతం తథా శ్వేతం నీలం హారిద్ర మిశ్రితం,
పూయం స్రవతి దుర్గంధం పీనసాఖ్యంచ సప్తకమ్. 147

తా. రక్తవర్ణము, పీతవర్ణము, శ్వేతవర్ణము, నీలవర్ణము, పసుపువర్ణము, మిశ్రవర్ణము, పూయవర్ణము అని పీనసములు ౭ విధములు. ఇవి దుర్గంధములుగ స్రవించును.

పీనసహరనస్యములు

ఉష్ణోదకేనవా నస్యం పిప్పలీ నాగరం నిశా,
దేవదారుపలార్ద్రేణ గుంజైకం శీతవారిణా. 148
సప్తాహే పీనసం హంతి నాసారోగంచ నాశయేత్. (అశ్వినీకల్పే)

తా. పిప్పళ్లు, శొంఠి, పసుపు-వీని నుష్ణోదకముతో నూరి నస్యముజేయించిన పీనసములు హరించును, మఱియు దేవదారుపండు, అల్లము - వీనిని శీతోదకముతో నూరి గురిగింజ ప్రమాణము ౭ దినములు నస్యముజేయించిన పీనసము, నాసారోగము హరించును. (మఱియు పాపరపండును నస్యముజేయించిన పీనసము హరించును.)

ద్రాక్షాదిస్నేహము

ద్రాక్షా శుంఠీ విడంగాని పిప్పలీ కుష్ఠ చూర్ణితమ్. 149
తతో దశగుణై స్తోయైః క్వాథయే త్పాదశేషితం,
ఘృతం చూర్ణసమం క్షిప్త్వా ప్యాజంవా తిలతైలకమ్. 150
స్నేహావశేషం తత్పాచ్యం నస్యే న్నాసామయం జయేత్,
(మాధవనిదానే)

తా. ద్రాక్షపండ్లు, శొంఠి, వాయువిడంగములు, పిప్పళ్లు, చెంగల్వకోష్టు - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి దానికి పదింతలు ఉదకముపోసి నాలవభాగముగ కషాయముగాచి అందుపై చూర్ణమునకు సమముగ మేకనెయ్యినిగాని, నువ్వులనూనెనుగాని గలిపి స్నేహావశేషముగగాచి నస్యముజేయించిన నాసారోగము హరించును.

జీవంత్యాదికషాయము

ద్వాత్రింశత్పలదుగ్ధంతు పాచయే త్సమవారిణా. 151
జీవంతి దశకం చూర్ణం తస్మి న్దశపలం క్షిపేత్,
క్వాథశేషం హరేత్పాదం నస్యేత్పీనసనాశనమ్. (మాధవనిదానే)

తా. మనుబాల, దశమూలములు - వీనిని దినుసుకు పలముచొప్పున దంచి చూర్ణముజేసి పాలు 32 పలములుగలిపి నాలవభాగముగ కషాయముకాచి నస్యముజేయించిన పీనసములు హరించును.

అశ్వగంధాదితైలేన నస్యే న్నాసారుజం హరేత్.
సైరేయకాదితైలేన శిరోలేపాచ్ఛ తం జయేత్. (సిద్ధరసార్ణవే)

తా. అశ్వగంధాదితైలమునుగాని, లేక సైరేయకాదితైలమునుగాని, నస్యము, అభ్యంజనము జేయించిన పీనసము హరించును.

కణాదినస్యము

కణా సైంధవకం పిష్ట్వా హ్యుష్ణనీరేణ నస్యతః,
నాసా శ్రవణవాతంచ కంఠవాతంచనాశయేత్. (పూజ్యపాదీయే)

తా. పిప్పలి, సైంధవలవణము-వీని నుష్ణోదకముతో నూరి నస్యము జేయించిన పీనసము, చెవినొప్పి, కంఠవాతము హరించును.

కృష్ణజీరం వస్త్రబద్ధమాఘ్రాతం పీనసప్రణుత్,
ఆఘ్రాయ రజనీధూమం సద్యశ్శ్లేష్మహరం భవేత్. 155
అర్కమూలకృతం నస్యం కామిలాం దుస్సహాం హరేత్,

తా. నల్లజీలకఱ్ఱను బట్టలో మూటగట్టి వాసన చూచిన పీనసము హరించును.

మఱియు పసపు పొగ నాఘ్రాణించిన దగ్గు తత్ క్షణమున హరించును. జిల్లేడు వేరును నస్యము జేయించిన ప్రబలమైన కామిల హరించును.

నిర్గుండీరసమాత్రేతు తైలప్రస్థం విపాచయేత్. 156
త్రిఫలా త్ర్యూషణంచైవ జీరకద్వయ సైంధవం,
పునర్నవాయా మూలంచ మాయూరం బీజమేవచ. 157
కల్కీకృత్య ప్రదాతవ్య మజాక్షీరంచ దాపయేత్,
నస్య మేతత్ప్రయోక్తవ్యం నాసారోగవినాశనమ్. (సిద్ధవిద్యాభూః)

తా. వావిలియాకురసము ౧ ప్రస్థము, నూనె ౧ ప్రస్థము - వీనిలో త్రిఫలములు, త్రికటుకములు, తెల్లజీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, సైంధవలవణము, తెల్లగలిజేరు వేరు, నెమలివిత్తులు అనువాని కల్కమును, ౨ శేర్లు మేకపాలను గలిపి తైలపక్వముగ కాచి నస్యముచేయించిన నాసారోగము హరించును.

నస్యములు

క. అల నాగరసపుగడ్డయు, దిలసారము గూర్చి వండి తెలివిగ ధర రో
గులకు న్మరి నస్యంబులు, సలుపంగను మురికిపీనసంబులు మానున్.

గీ. మోద మలరంగ విను మునిమోరగడ్డ
త్రొక్కి యదియును దైలంబుతోడ వండి
నవయుచున్నట్టి ధరణిమానవుల కెల్ల
నస్యములుచేయ మురికిపీనసలు మాను.

విడంగాదిచూర్ణము

విడంగ త్ర్యూషణం హింగు గుగ్గులుంచ మనశ్శిలాం,
అభయాచూర్ణమాఘ్రాయ ప్రతిశ్యాయాత్ప్రముచ్యతే (ఆయుర్వేదే)

తా. వాయువిడంగములు, త్రికటుకములు, గుగ్గిలము, మణిశిల, కరక్కాయ - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి ఆఘ్రాణించిన పీనసము హరించును.

ఉష్ణోదకై ర్గుడం శుంఠీ చూర్ణంవా సైంధవం కణాః,
ఉష్ణోదకే ఘృతం నస్యే ఘ్రాణేచే త్పీనసం హరేత్. 160

తా. బెల్లము, శొంఠి అనువానినిగాని, లేక సైంధవలవణము, పిప్పలి అనువానినిగాని, ఉష్ణోదకముతోనూరి నస్యముజేయించినను, లేక ఉష్ణోదకములో నెయ్యి గలిపి నస్యముజేయించినను పీనసము హరించును. (గుంటగలగర, దొండ, వావిలి, అల్లము, అడ్డసరము, పసపు, ఉస్తికాయ, దుంపరాష్ట్రము, మిరియాలు, శొంఠి అను

వాని కల్కములో నూనె గలిపి తైలపక్వముగ కాచి నస్యముజేయించిన పీనసములు హరించును.)

మ. గలిజేరు స్సులిదొండ వావిలియు లోకఖ్యాతిగా నున్నయా
నలముక్కడ్డరసంబు నూనె పసపు న్నాదద్యంబు వుచ్చిత్తయు
న్వాలయ న్నిందుల రాస్నము న్నిరియము న్విశ్వంబులు న్నిండి యిం
పలరం దైలము వండి నస్యములు చేయం బీనసల్మానవే.

నాసికార్శోలక్షణము

నాసికారంధ్రయశ్చైవ హ్యాజ స్తనవదుద్భవేత్,
తన్నామ మునిభిః ప్రోక్తం నాసికార్శ ఇతి ధ్రువమ్. (ఆయుర్వేదే)

తా. నాసికారంధ్రములయందు మేకచండ్లవలె జనించిన నాసికార్శస్సని మునులు వచించెదరు.

నాసికార్శనివర్తనోపాయము

నాసారంధ్రేఽంగులీ స్థాప్య నాసికార్శశ్చ పీడితం,
వక్త్రే ప్రవిష్టం యుక్త్యా వై పాతయే ద్వ్యాధివేదిభిః. 162

తా. నాసికారంధ్రములలో వ్రేళ్ళను బ్రవేశింపంజేసి యదిమిన కొననాలిక వద్దగాని, లేక అంగిటియందుగాని నాసికార్శస్సు దిగును. దానిని వ్రేళ్ళతోబట్టికొని యుక్తిచే త్రెంపివేయవలయును.

అశ్వగంథాదితైలేన నస్యే న్నాసార్శసో హరం,
అహింసపత్రం లశునం మరీచంచ తథా స్మృతమ్, 163

తా. అశ్వగంథాదితైలమును నస్యముజేయించినను, లేక ఆరెదొండతైలములో వెల్లుల్లిపాయలు, మిరియాలు గలిపి మర్దించి ౧౧ మార్లు నస్యము జేయించినను నాసికార్శస్సు (ముక్కున చీముగారుట) హరించును.

పీనసరోగములయందు పథ్యము

లఘ్వన్నం స్నిగ్ధలవణ ముష్ణభోజన మార్ద్రకం,
పక్షిమాంసం గుడం క్షీరం చణకా స్త్రికటోత్కటమ్, 164
బాలమూలక జోయూష కుళుత్థస్యచ పూజితం,

తా. లఘుకరాన్నము, సముద్రలవణము, వేడివంటకము, అల్లము, పిట్టమాంసము, బెల్లము, పాలు, శనగలు, త్రికటుకములు, లేతముల్లంగి యుక్తముగ గాచంబడినయూషము, ఉలవకట్టు, ఛకారమువలన పెసరకట్టు - ఇవి పీనసములయందు పథ్య

కరంబులు. (మఱియు ఒత్తడమునిచ్చుట, పొగ నాఘ్రాణించుట పీనసములయందు ప్రశస్తంబు.)

శిరోరోగభేదములు

శిరోరోగాశ్చ జాయంతే వాతపిత్తకఫైస్త్రిభిః. 165
సన్నిపాతేన రక్తేన క్షయేణ కృమిభి స్తథా,
సూర్యావర్తానంతవాతార్ధావభేదకశంఖకైః. 166

తా. వాత, పిత్త, కఫ, సన్నిపాత, రక్త, క్షయ, క్రిమి, సూర్యావర్త, అనంతవాత, అర్ధావభేదక, శంఖములన ౧౧ విధములైన శిరోరోగంబులు జనించును. వానిలక్షణంబు లెవ్వియనిన—

వాతజశిరోరోగలక్షణము

యస్యానిమిత్తం శిరసోరుజశ్చ భవంతి తీవ్రానిశిచాతిమాత్రం,
బంధోపతాపైః ప్రశమశ్చ యత్ర శిరోఽభితాపస్ససమీరణేన.

తా. కారణములేకయే యకస్మాత్తుగ తలనొచ్చుట, రాత్రులయందు మిక్కుటముగనొచ్చుట, కట్టువలనగాని, లేక ఆవిరిపట్టుటవలనగాని, తలనొప్పి శమించుట - ఈ లక్షణములుగలది వాతశిరోరోగమని తెలియవలయును.

యస్యోష్ణమంగారచితంతథైవ భవేచ్ఛిరోదహ్యతివాక్షినాసా,
శీతేనరాత్రౌచభవేచ్ఛమశ్చ శిరోఽభితాపస్సతు పిత్తకోపాత్.

తా. మస్తకముపై నిప్పుజల్లినటుల తపించుట, నేత్రములు నాసికము అనువానియం దావిరివెడలుట, శీతకరపదార్థములవలనగాని, లేక రాత్రులయందుగాని శమించుట- ఈలక్షణములుగలది పిత్తప్రకోపమువలన గలిగిన శిరశ్శూలయని తెలియవలయును.

కఫజశిరోరోగలక్షణము

శిరోభవేద్యస్యకఫోపదిగ్ధం గురుప్రతిస్తబ్ధమథోహిమంచ,
శూనాక్షికూటంవదనంచయస్య శిరోఽభితాపస్సకఫప్రకోపాత్.

తా. శిరము కఫమువలన పూయఁబడినటులుండుట, బరువుగనుండుట, బంధింపఁబడినటులుండుట, చల్లగనుండుట, కంటిఱెప్పలు, ముఖము ఉబ్బుట - ఈలక్షణములు గలది శ్లేష్మజశిరశ్శూలయని తెలియవలయును.

సన్నిపాతశిరోరోగలక్షణము

శిరోఽభితాపే త్రితయప్రవృత్తే సర్వాణిలింగాని సముద్భవంతి,

తా. వాత, పిత్త, కఫశిరోరోగలక్షణంబులన్నియు గలది సన్నిపాతజశిరోరోగమని తెలియవలయును.

రక్తజ శిరోరోగలక్షణము

రక్తాత్మకః పిత్తసమానలింగ స్స్పర్శాసహత్వం శిరసోభవేచ్చ.

తా. పిత్తజ శిరోరోగలక్షణయుక్తంబై శిరమున స్పర్శసహనము లేకుండునేని రక్తజ శిరోరోగమని తెలియవలయును.

క్షయజ శిరోరోగలక్షణము

అసృగ్వసాశ్లేష్మసమీరణానాం శిరోగతానామిహసంక్షయేణ,
క్షవప్రవృత్తిశ్శిరసోఽభితాపః కష్టోభవే దుగ్రరుజోఽతిమాత్రమ్.
సంస్వేదనచ్ఛర్దనధూమనస్యై రసృగ్విమోక్షైశ్చవివృద్ధిమేతి,

తా. శిరమునందలి రక్తము, వస, కఫము, వాయువు క్షయించుటవలన కష్టకరమైన కడుభయంకరమైన మస్తకశూల జనించి మిక్కుటముగ తుమ్ములు వచ్చుట, శిరము తపించుట, స్వేదనక్రియ, వాంతి, ధూమపానము, నస్యము, రక్తస్రావము అను వానివలన వృద్ధిం జెందుట-ఈలక్షణములుగలది క్షయజ శిరోరోగమని తెలియవలయును.

కృమిజ శిరోరోగలక్షణము

నిస్తుద్యతేయస్యశిరోఽతిమాత్రం సంభక్ష్యమాణంస్ఫురతీవచాంతః
ఘ్రాణాచ్చగచ్ఛేద్రుధిరంసపూయంశిరోఽభితాపఃకృమిభిస్సఘోరః,

తా. శిరమున సూదులతో పొడుచునటుల మిక్కుటముగ పీడగలుగుట, శిరమునందలి మెదడు పురుగులవలన భక్షింపఁబడునటులుండుట, శిరములో మిక్కుటముగ చలించునటులుండుట, ముక్కువలన చీముతోడ రక్తముస్రవించుట, ముక్కులోనుండి క్రిములొకానొకప్పుడు వెడలుట - ఈలక్షణములుగలది క్రిమిజ శిరోరోగమని తెలియవలయును. భయంకరమైన ఈరోగము ప్రాణముల హరింపంజేయును.

సూర్యావర్తలక్షణము

సూర్యోదయంయాప్రతిమందమంద మక్షిభ్రువంరుక్సముపైతిగాఢా,
వివర్ధతేచాంశుమతాసహైవ సూర్యా ప్రవృత్తౌ వినివర్తతేచ,
శీతేనశాంతింలభతేకదాచి దుష్ణేనజంతుస్సుఖమాప్నుయాద్వా. 174
సర్వాత్మకంకష్టతమంవికారం సూర్యాపవర్తం త ముదాహరంతి,

తా. సూర్యోదయము మొదలు నేత్రములు, కనుబొమలు, మెల్లమెల్లగనొచ్చుటకు ప్రారంభించి సూర్యుఁడు వృద్ధిజెందునటులనే శూలయు వృద్ధిజెంది అస్తంగతుండగు సూర్యునిచందంబున కొంచకొంచమున శూలతగ్గుచు సూర్యాస్తమయకాలమునకు నిశ్శేషంబగుట, ఒకానొకప్పుడు శీతోపచారమువలనగాని, లేక ఉష్ణోపచారమువలనగాని సుఖముగలుగుట, సన్నిపాతవికారముగనుండుట-ఈలక్షణములుగలది సూర్యావర్తమని తెలియవలయును. ఇది కష్టసాధ్యము.

అనంతవాతలక్షణము

దోషాస్తుదుష్టాస్త్రయఏవమన్యాం సంపీడ్యగాఢంసరుజాంసుతీవ్రాం.
కుర్వంతిసాక్షిభ్రువిశంఖదేశే స్థితింకరోత్యాశువిశేషతస్తు,
గండస్యపార్శ్వేచకరోతి కంపం హనుగ్రహంలోచనజాంశ్చరోగాన్
అనంతవాతం త ముదాహరంతి దోషత్రయోత్థం శిరసోవికారం,

తా. వాత, పిత్త, కఫములు దుష్టంబులై మెడయొక్క వెనకటిసిర నాశ్రయించి బలముగ నీడ్చుచు నేత్రములు, కనుబొమలు, కణతలు అనువానింజెంది కడుతీవ్రమైనపీడను గలుగంజేయుట, దానిసంబంధమువలన చెంపలయొక్క పార్శ్వములు మిక్కుటముగ వణుకుట, చెక్కిళ్ళు కొట్టికొనుట, నేత్రరోగము గలుగుట. ఈలక్షణములు గలది అనంతవాతమని తెలియవలయును. ఇది త్రిదోషమువలన జనించును.

అర్ధావభేదలక్షణము

రూక్షాశనాత్యధ్యశన ప్రాగ్వాతావశ్య మైథునైః,
వేగసంధారణాయాస వ్యాయామైః కుపితోఽనిలః. 177
కేవల స్సకఫోవార్ధం గృహీత్వా శిరసో బలీ,
మన్యాభ్రూ శంఖ కర్ణాక్షి లలాటేఽర్ధేతి వేదనామ్. 178
శస్త్రారణినిభాం కుర్యా త్తీవ్రాంసోఽర్ధావభేదకః,
నయనం వాజవా శ్రోత్ర మభివృద్ధో వినాశయేత్. 179

తా. రూక్షాన్నమును సేవించుట, అజీర్ణముగ నుండునపుడు భుజించుట, తూర్పుగాలి, మంచు, మైథునము వీనిని సేవించుట, మలమూత్రవేగము నడ్డగించుట, శ్రమ, వ్యాయామము-ఇవి మొదలగువానివలన వాతముగాని, లేక వాతకఫముగాని ప్రకోపించి అర్ధశిరము నాశ్రయించి పెడతల, పెద్దనరము, కనుబొమ, కణత, చెవి, నేత్రము, లలాటము అనువానియొక్క నొకపార్శ్వమునందు వ్యాపించి బలిష్ఠమై శస్త్రముతో బొడుచునట్లుగాని, లేక నగ్నిదీసెడికఱ్ఱచే మథించునట్లుగాని తీవ్రవేదనను గలుగంజేసిన అర్ధావభేదక మనంబడును. ఇది మిక్కుటముగ వృద్ధింజెందిన ఆభాగముయొక్క నేత్రమునుగాని, లేక చెవినిగాని నశింపంజేయును.

శంఖలక్షణము

పిత్త రక్తానిలా దుష్టా శంఖదేశే విమూర్ఛితాః,
తీవ్రరుగ్దాహ రాగంహి శోథం కుర్వంతి దారుణమ్. 180
సశిరో విషవద్వేగీ నిరుంధ్యాశు గళం తథా,
త్రిరాత్రాజ్జీవితం హంతి శంఖకోనామ నామతః. 181

త్ర్యహాజ్జీవతి భైషజ్యం ప్రత్యాఖ్యాయాస్య కారయేత్,

తా. పిత్తము, రక్తము, వాతము అనునవి దుష్టంబులై (కఫముతో గలసి మిక్కుటముగ వృద్ధింజెంది) కణతలయందు వ్యాపించి మిక్కుటముగ పోట్లను, మంటను, ఎఱుపువర్ణమై భయంకరమైన వాపును గలుగంజేయును. ఈవాపు విషవేగముగలదై మస్తకమువలన గొంతువఱకు వ్యాపించి శీఘ్రముగ గొంతునుబట్టికొని మూడుదినములలో మనుజుని జంపును. అదియ శంఖక మనంబడును. రోగి మూడుదినములకు పిదప జీవించియుండిన సాధ్యమని యెఱింగి బుద్ధిమంతుఁడగువైద్యుఁడు చికిత్సంజేయవలయును.

వాతజశిరోరోగచికిత్స

శిరోఽభిఘాతేఽనిలజే వాతవ్యాధివిధిం చరేత్. 182
ఘృతేనాక్తంశిరోరాత్రౌపిబేద్యూషంపయోనువా, (మాధవనిదానే)

తా. వాతజశిరోభిఘాతమునందు వాతరోగికి జికిత్సంజేయవలయును. మఱియు రాత్రియందు శిరమున నెయ్యిపట్టించి యూషమునుగాని, లేక పాలనుగాని పానము జేయింపవలయును.

ఏరండాదిలేపనము

ఏరండచక్రమర్దోత్థబీజం పిష్ట్వారనాళకైః. 183
లలాటే లేపనాద్ధంతి వాతకోపశిరోరుజం,

తా. ఆముదపువిత్తులు, తగిరిశవిత్తులు-వీనిని పుల్లనికలితోనూరి నుదుటియందు లేపనముజేసిన వాతజశిరోరోగము హరించును.

వాతజాతశిరోరోగే స్నేహస్వేదవిమర్దనమ్. 184
పానాహారోపనాహాచ్చ కుర్యాద్వాతామయాపహాః,

తా. వాతజశిరోరోగమున వాతనాశకరస్నేహమువలన స్వేదము, మర్దనము, పానము, ఆహారము, కట్టుగట్టుట మొదలగునుపచారముల సేయవలయును.

కుష్ఠాదిలేపనము

కుష్ఠమేరండమూలంచ నాగరం తక్రపేషితమ్. 185
కటూష్ణంచ శిరఃపీడాం మాత్రాలేపనతో హరేత్,

తా. చెంగల్వకోష్టు, ఆముదపువేరు, శొంఠి - వీనిని మజ్జిగతోనూరి యుడికించి కొంచముష్ణముగ, దళముగ లేపనముజేసిన వాతజశిరశ్శూల హరించును.

కుష్ఠమేరండమూలంచ లేపః కాంజికపేషితః. 186
శిరోర్తిం వాతజాం హన్యాత్పుష్పంవా ముచుకుందజం,

తా. చెంగల్వకోష్టు, ఆముదపువేరును అనువానినిగాని, లేక ముచుకుందపూలను గాని కలితోనూరి లేపనముజేసిన వాతజశిరశ్శూలహరించును.

వాతజశిరోరోగహరవస్తికర్మ

వేశిరోవ్యాపితచ్చర్మ షోడశాంగుళముచ్ఛ్రితమ్. 187
తేనవేష్ట్య శిరోధస్తా న్మాషకల్కేన లేపయేత్,
నిశ్చలస్యోపవిష్టస్య తైలైః కోష్ణైః ప్రపూరయేత్. 188

ధారయేదారుజశ్శాంతే ర్యామం యామార్ధమేవవా,
శిరోవస్తి ర్హరత్యేష శిరోరోగంచ వాతజమ్. 189
హనుమన్యాక్షికర్ణానా మర్దితం మూర్ధకంపనం,
వినాభోజనమేవైష శిరోవస్తి ప్రయుజ్యతే. 190
పంచాహం షడహంవాపి సప్తాహంచైవ మాచరేత్,

తా. శిరోరోగమున శిరమునకుతగిన ౧౬ అంగుళములపొడవు, వెడల్పుగల తోలును తలయందు టొప్పివలెజుట్టి దానిచుట్టు ఉద్దిపిండిని లేపనముజేసి రోగినికూర్చుండబెట్టి నూనెను కాచి హితోష్ణముగ నుండునపు డందుపోసి తలనొప్పి శమించువఱకు గాని, ఒకఝాముగాని, లేక అర్ధఝాముగాని ధరింపంజేయుటయు శిరోవస్తి యనంబడును. ఈశిరోవస్తిని ౫ దినములేని, లేక ౬ దినములేని, లేక ౭ దినములేసిజేసిన వాతమువలనగలిగిన శిరోరోగము, చెక్కిళ్ళు, పెడతల, పెద్దనరములు, నేత్రములు, చెవులు అనువానియందు గలుగురోగములు, అర్దితవాతము, తలవణుకు-వీనిని హరింపంజేయును. ఈశిరోవస్తిని భోజనాత్పూర్వమే జేయించవలయును.

పిత్తజశిరోరోగచికిత్స

పిత్తాత్మకే శిరోరోగే స్నిగ్ధం సమ్యగ్విరేచనమ్. 191
మృద్వీకాత్రిఫలేక్షూణాం రసైః క్షీరై ర్ఘృతైరపి,

తా. పిత్తజశిరోరోగమున ద్రాక్షపండ్లు, త్రిఫలములు, చెఱుకు అనువానిరసములచేతను, పాలు, నెయ్యి అనువానిచేతను బాగుగ విరేచనము జేయించవలయును.

కుముదాదిబంధనము

కుముదోత్పలపద్మానాం శీతానాం చందనాంబుభిః. 192
స్పర్శాస్సుఖాశ్శుపవనా స్సేవ్యాదాహార్తిశాంతయే,

తా. తెల్లకలువ, నల్లకలువ, కమలము అనువానిపై చందనోదకమును చల్లి మస్తకమునందు కట్టుగట్టి సుఖకరమైనగాలిని యనుభవింపజేసిన దాహము, పోటు శమించును.

కఫజ శిరోరోగ చికిత్స

శ్లైష్మికే చందనై రూక్షై ర్లేపస్వేదాదికారయేత్. 193

తా. కఫజ శిరోరోగమున చందనము, రూక్షకరద్రవ్యములు అనువానిలేపనమును, స్వేదాదిక్రియలు చేయవలయును.

హరేణ్వాదిలేపనము

హరేణు నతశైలేయ ముస్తైలాగరు దారుభిః,
మాంసీ రాస్నోరుబూకైశ్చ కోష్ణో లేపః కఫార్తినుత్. 194

తా. రేణుకలు, గ్రంథితగరము, శిలాజిత్తు, తుంగముస్తెలు, ఏలకులు, కృష్ణాగరు, దేవదారు, జటామాంసి, సన్నరాస్నము, ఆముదపువేరు-వీనిని నూరి యుడికించి హితోష్ణముగ లేపనము చేసిన కఫజశిరోరోగము హరించును.

ప్రపున్నాటాదిలేపనము

శుంఠీ కుష్ఠ ప్రపున్నాట దేవకాష్ఠై స్సమాహిషైః,
మూత్రపిష్టై స్సుఖోష్ణైశ్చ లేపశ్శ్లేష్మశిరోర్తినుత్. 195

తా. శొంఠి, చెంగల్వకోష్టు, తగిరిసెవిత్తులు, దేవదారు, మహిసాక్షిగుగ్గిలము - వీనిని అవుపంచితముతో నూరి యుడికించి సుఖోష్ణముగ లేపనము జేసిన కఫమువలన జనించిన మస్తకశూలాను హరింపంజేయును.

సాన్నిపాతికశిరోరోగ చికిత్స

సన్నిపాతసముత్థేఽత్ర ఘృతం తైలంచ వస్తయః,
ధూమనస్య శిరోరేకో లేపస్స్వేదాద్యమాచరేత్. 196

తా. సన్నిపాతశిరోరోగమున నెయ్యి, నూనె అనువానితో శిరోవస్తి చేయించుటయేగాక నాసికమున ధూమపానమును జేయించవలయును. మఱియు మస్తకరేచనము, స్వేదము, లేపనము మొదలగుక్రియలను చేయించవలయును.

స్వేదనం ఘృతగోధూమై ర్నిర్గుండ్యాః క్వథితేనవా,
సన్నిపాతోద్భవాం హంతి పీడాం హి హితపాచనైః. 197

తా. సన్నిపాతశిరోరోగమున ఘృతగోధుమలనుగాని, లేక వావిలిసిగాని, కషాయముకాచి దానివలన స్వేదనకర్మను జేయించుటయేగాక హితకరమైన పాచనమునకు సహా యొసంగిన సన్నిపాతశిరోరోగము శమించును.

రక్తజశిరోరోగ చికిత్స

రక్తజే పిత్తవత్సర్వం భోజనా లేప సేచనం,

శీతోష్ణయోశ్చ విన్యాసో విశేషా ద్రక్తమోక్షణమ్. 198

తా. సర్వపిత్తనాశకరభోజనము, లేపనము, సేచనము, శీతోష్ణపదార్థముల శిరమున ధరించుట, విశేషముగ రక్తస్రావమును జేయించుట - ఈ మొదలగువానిని రక్తజ శిరోరోగమున జేయవలయును.

కృష్ణాదిలేపను

కృష్ణాంబు శుంఠీ మధుక శతాహ్వోత్పలవాలకైః,
జలపిష్టై శ్శిరోలేప స్సద్యశ్శూలనివారణః 199

తా. పిప్పలి, వట్టివేరు, శొంఠి, అతిమధురము, పిల్లిపీచర, నల్లకలువ, కురువేరు - వీని నుదకముతో నూరి మస్తకమున లేపనముజేసిన తత్క్షణమున శూల హరించును.

నాగరాదినస్యము

నాగరకల్కవిమిశ్రం క్షీరం నస్యేన యోజితం పుంసా,
నానాదోషోద్భూతాం శిరోరుజం హంతి తీవ్రాంచ. 200
శిరోర్తిం నాశయత్యాశు పుష్పంవా ముచుకుందజం,

తా. శొంఠికల్కములో పాలు గలిపి నస్యముజేయించిన పలువిధదోషములవలన గలిగిన తీవ్రమైన మస్తకశూల శీఘ్రముగ హరించును.

దాడింబాదియోగములు

శిరశ్శూలే తు సంజాతే నాసారక్తం ప్రవేద్యది. 201
దాడిమీపుష్ప దూర్వోత్థ రసం కర్పూర మాక్షికం,
క్షుమం దుగ్ధం శిరోమర్దం నస్యే పానే సితా వయః. 202

తా. దాడింబపువ్వు, గరికె అనువానిరసమునుగాని, లేక కర్పూరము, తేనె, పాలు అనువానినిగాని, శిరోమర్దనము, నస్యము, పానముజేయించిన మస్తకశూలవలన గలిగిన రక్తస్రావము హరించును. మఱియు పానముసేయునెడల దానియందు పంచదార, పాలు కలుపవలయును.

ఉదుంబరఫలయోగము

ఉదుంబరఫలం పక్వం ఘృతపక్వం సితాయుతం,
ఏలా మరీచ సంయుక్తం భుక్తం స్యాద్రక్తశాంతయే. 203
కంటకారీఫలరసం లిప్త్వా హంతి శిరోరుజం,

తా. పండిన అత్తిపండులో నెయ్యి, పంచదార కలిపి పాకముజేసి ఏలకులు, మిరియాలు గలిపి భక్షించిన నాసికారక్తస్రావము హరించును. మఱియు ములకపండ్లలో రసముదీసి శిరమున లేపనము చేసిన మస్తకశూల హరించును.

నింబాదిగుగ్గులము

నింబత్వ క్త్రిఫలా వాసా చూర్ణం కటుపటోలికా. 204
తోయై శ్చతుర్గుణే క్వాథే పాదాంశం వస్త్రగాలితం,
ఆదాయ గుగ్గులుం తుల్యం క్షిప్త్వా తస్మి న్పునఃపచేత్. 205
పిండితం భక్షయే త్కర్షం స్నిగ్ధముష్ణం చ భోజయేత్,
వాతశ్లేష్మోత్థితాం పీడాం దుస్సహాంచ శిరోరుజమ్. 206

తా. వేపపట్ట, త్రిఫలములు, అడ్డసరము, చేతిపొట్ల - వీనిని సమభాగములుగ దంచి నాలుగింత లుదకముబోసి చతుర్థాంశముగ కషాయముగాచి వడియగట్టి దానికి సమముగ శుద్ధిజేసిన గుగ్గిలముగలిపి గట్టియగువఱకు మరల గాచి ప్రతిదినమొకకర్షమెత్తును సేవించుచుండిన వాతకఫములవలనగలిగిన దారుణమైన మస్తకశూలను హరింపంజేయును. దీనియందు స్నిగ్ధముగ, ఉష్ణముగనుండు భోజనమును భుజింపంజేయవలయును.

శిగ్రుపత్రాదిలేపము

శిగ్రుపత్రరసై ర్మర్ద్యం మరీచం మూర్ధశూలజిత్. 207

తా. మునగాకురసముతో మిరియములను నూరి లేపనముజేసిన మస్తకశూలహరించును.

పిప్పల్యాదినస్యము

పిప్పలీ సైంధవం పాచ్యం తైలే నాజ్యేన నస్యతః,
శిరశ్శూలం నిహంత్యాశు తమస్సూర్యోదయో యథా. 208

తా. పిప్పళ్లు, సైంధవలవణము-వీనిచూర్ణమును నూనెలోగాని, లేక నేతిలోగాని గలిపి పాకముజేసి నస్యముజేయించిన సూర్యోదయమువలన నంధకారము హరించుభంగి మస్తకశూల శీఘ్రముగ హరించును.

కృమిజశిరోరోగచికిత్స

కృమిజే తు శిరోరోగే వ్యోష నక్తాహ్వ శిగ్రుజైః,
అజామూత్రేణ సంపిష్టై ర్నస్యం క్రిమిహరం పరమ్. 209

తా. త్రికటుకములు, కానుగపట్ట, మునగపట్ట-వీనిని మేకపంచితముతో నూరి నస్యముజేయించిన క్రిమిజశిరోరోగము హరించును. ఇది క్రిముల నశింపంజేయుటయందు కడుశ్రేష్ఠంబైనదిగ నున్నయది.

విడంగాది తైలము

విడంగం సర్జికా దంతీ హింగు గోమూత్రసంయుతం,

విపక్వం సార్షపం తైలం కృమిఘ్నం నస్యతః స్మృతమ్. 210

తా. వాయువిడంగములు, సర్జక్షారము, దంతివేరు, ఇంగువ-వీని నావుపంచితము
తో నూరి కల్కముజేసి అందు తెల్లావనూనెగలిపి కాచి నస్యముచేయించిన క్రిమిజ శిరో
రోగము హరించును.

సూర్యావర్తచికిత్స

సూర్యావర్త ప్రశమనం పాయయే త్సగుడం హవిః,
తిలదుగ్ధప్రలేపేన సూర్యావర్తం జయేత్ర్యహాత్. 211

తా. నెయ్యిలో బెల్లముగలిపి త్రాగినను, లేక నువ్వులను పాలతోనూరి లేపనము
సినను మూడుదినములలో సూర్యావర్తము హరించును.

సూర్యావర్తశిరోరోగచికిత్స

సూర్యావర్తే సిరా వేధో నావనం క్షీరసర్పిషోః,
హితః క్షీర ఘృతాభ్యాస స్తాభ్యామేవ విరేచనమ్. 212

తా. సూర్యావర్తమను శిరోరోగమున సిరను వేధించుటయేగాక పాలు, నెయ్యి
నువానియొక్క నస్యమును పానము చేయించవలయును. మఱియు వానిచేతనే విరేచన
ంను చేయించవలయును.

సూర్యావర్తరసము

మృతసూతాభ్రకం తీక్ష్ణం ముండం తామ్రం మృతం సమం,
స్నుహీక్షీరే దినం మర్ద్యం పిండితం మాషమాత్రకమ్. 213
మధునా మర్దితం భక్షే ల్లోహపాత్రే దినేదినే,
సప్తాహా త్సూర్యవర్తాదీ౯ శిరోరోగా న్నివారయేత్. 214
సూర్యోదయరసానామ్నా సర్వమూర్ధగదాపహః,

తా. రసభస్మము, అభ్రకభస్మము, లోహభస్మము, ఇనుపభస్మము, తామ్రభస్మ
ం-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి బొంతజముడుపాలతో నొకదినము, తేనె
తో నొకదినము మర్దించి మాషప్రమాణము మాత్రలుచేసి లోహపాత్రలో నునిచి ప్రతి
దినము సేవించుచుండిన నేడుదినములలో సూర్యావర్తము మొదలగు సర్వశిరోరోగములు,
ర్ధతలనొప్పి వీనిని హరింపంజేయును.

మహాలక్ష్మీవినాశనీరసము

లోహ మభ్రం విషం ముస్తం త్రిఫలా త్రికటుం తథా. 215
ధుత్తూరం వృద్ధదారుం చ బీజమింద్రాశనస్య చ,
గోక్షురకద్వయం చైవ పిప్పలీమూలమేవ చ. 216

ఏతేషాం సమతాచూర్ణం రసైర్ధత్తూరకస్య చ,
నిష్పిష్య వటికా కార్యా బదరాస్థిప్రమాణతః. 217
అనుపానం ప్రయోక్తవ్యం శుంఠీచూర్ణం ద్విమాషకం,
ఆర్ద్రికస్య రసం చైవ తోలకద్వయమేవచ 218
మహాలక్ష్మీవినాశోఽయం సన్నిపాతనివారకః,

తా. లోహభస్మము, అభ్రికభస్మము, అతివస, తుంగముస్తెలు, త్రిఫలములు, త్రికటుకములు, ఉమ్మెత్తవిత్తులు, బొద్దివిత్తులు, ఇంద్రాశనము, పల్లేరు, ఏనుగపల్లేరు, మోడి - వీనిని సమభాగములుగ ఖల్వములోనునిచి ఉమ్మెత్తరసముతో మర్దించి రేగుగింజంతమాత్రలుచేసి యందొకదానిని రెండుమాషములయెత్తు శొంఠిచూర్ణానుపానముతోగాని, లేక రెండుతులములయెత్తు అల్లపురసముతోగాని సేవించిన సన్నిపాతాత్మక మస్తకశూల హరించును.

దశమూలాదినస్యము

దశమూలీకషాయంతు సర్పిస్సైంధవసంయుతమ్. 219
నస్య మర్ధావభేదఘ్నం సూర్యావర్తం శిరోర్తినుత్,

తా. దశమూలములకషాయములో నెయ్యి, సైంధవలవణముగలిపి నస్యముచేయించిన అర్ధతలనొప్పి, సూర్యావర్తము, మస్తకశూల వీనిని హరింపంచేయును.

శారిబాదిలేపము

శారిబోత్పలకుష్ఠాని మధుకం చామ్లపేషితమ్. 220
సర్పిస్తైలయుతో లేపః సూర్యావర్తార్ధభేదయోః,

తా. సుగంధిపాలవేరు, నల్లకలువగడ్డలు, చెంగల్వకోష్టు, అతిమధురము - వీనిని ఆమ్లద్రవ్యములతో నూరి అందు నెయ్యి, నూనె గలిపి లేపనము చేసిన సూర్యావర్తము, అర్ధతలనొప్పి హరించును.

భృంగరాజాదినస్యము

భృంగరాజరసశ్ఛాగక్షీరతుల్యోర్కతాపితః. 221
సూర్యావర్తం నిహంత్యాశు నస్యేనైవ ప్రయోగరాట్,

తా. గుంటగలగరరసమునకు సమముగ మేకపాలుగలిపి సూర్యపుటంబిడి నస్యము చేయించిన సూర్యావర్తము శీఘ్రముగ హరించును.

అనంతవాతశిరోరోగచికిత్స

అనంతవాతే కర్తవ్య స్సూర్యావర్తహితోవిధిః. 222
సిరావేధశ్చ కర్తవ్యోఽనంతవాతప్రశాంతయే,

తా. అనంతవాతమున సూర్యావర్త నివారణార్థమై జెప్పంబడియుండు చికిత్స లను, సిరావేధనమును జేసిన అనంతవాతము శమించును.

శుంఠ్యాదినస్యము

శుంఠ్యానస్య మజాక్షీరే కృతం తద్ధి శిరోర్తినుత్. 223

తా. శొంఠిని మేకపాలతో జాది నస్యము జేయించిన తలనొప్పి హరించును.

కుంకుమఘృతము

కుంకుమం ఘృతసంయుక్తం నస్యే దర్ధశిరో వ్యథాం,
నాశయే త్తత్క్షణా దేవహిత మేతచ్ఛిరోరుజి. 224

తా. కుంకుమపువ్వును నేతితోనూరి నస్యము జేయించిన తత్‌క్షణమున అర్ధతల నొప్పిని హరింపజేయును. ఇది తలనొప్పియందు కడుహితకరంబు.

గాంధార్యాదినస్యము

గాంధారీచ జటామాంసి ఘృతేన సహ పాచయేత్,
తదాజ్యం నస్యమాత్రేణ నిహంత్యర్ధశిరోరుజమ్ 225

తా. గంజావి జటామాంసి అనువానికల్కములో నెయ్యిగలిపి కాచి నస్యము జేయించిన తక్షణమున అర్ధతలనొప్పి హరించును.

తువర్యాదినస్యము

అర్ధావభేదే తువరీదలోద్భవం రసంసుదూర్వారసమిశ్రితంచ,
నస్యేనయుక్త్యాపురుషస్తుబుద్ధిమాన్ శిరోరుజంనాశయతిస్మతత్క్షణమ్.

తా. కందియాకులు, గరిక అనువానిరసములను నస్యము జేయించిన తత్‌క్షణమున అర్ధతలనొప్పి హరించును.

విడంగాదినస్యము

విడంగాని తిలాన్ కృష్ణాన్ సమాన్ పిష్ట్వా విలేపయేత్,
నస్యంచాథాచరే త్తస్మా దర్ధభేదం వ్యపోహతి. 227

తా. వాయువిడంగములు, నల్లనువ్వులు-వీనిని సమభాగములుగ నూరి లేపన, నస్యములు జేయించిన అర్ధతలనొప్పి హరించును.

గిరకర్ణ్యాదినస్యము

గిరికర్ణీఫలం మూలం సజలం నస్యమాచరేత్,
మూలంవా బంధయే త్కర్ణే నిహంత్యర్ధశిరోరుజమ్. 228

తా. తెల్లగంటెనవిత్తులనుగాని, లేక దానివేరునుగాని ఉదకముతోనూరి నస్యము జేయించినను, లేక దానివేరును చెవిలోగట్టినను అర్ధతలనొప్పి హరించును.

మరీచాదిలేపము

మరీచం భృంగజైర్ద్రావై ర్మరిచం శాలితండులైః,
అర్ధశీతవ్యథాం హంతి లేపోవా శుంఠివారిణా. 229

తా. మిరియాలనుగాని, లేక మిరియాలు, బియ్యము అనువానినిగాని గుంటగలగ రాకు రసముతోనూరి లేపనముజేసినను, లేక శొంఠిని ఉదకముతోనూరి లేపనముజేసినను అర్ధతలనొప్పి హరించును.

శారిబాదిలేపనము

శారిబా కుష్ఠ మధుక వచా కృష్ణోత్పలైస్తథా,
లేప స్సకాంజిక స్స్నేహ స్సూర్యావర్తార్ధభేదయోః. 230

తా. సుగంధిపాలవేరు, చెంగల్వకోష్టు, అతిమధురము, వస, పిప్పలి, నల్లకలువ వీనిని కలితోగాని, నేతితోగాని నూరి లేపనముజేసిన సూర్యావర్తము, అర్ధతలనొప్పి హరించును.

దుగ్ధమర్దనాదినస్యము

సితోపలయుతం ఘృష్టం మదనం గోపయోఽన్వితం,
నస్యతోఽనుదితే సూర్యే నిహంత్యే వార్ధభేదకమ్. 231

తా. ఖండశర్కర, మ్రంగకాయ-దీనిని చూర్ణముజేసి ఆవుపాలతో గాచి సూర్యావర్తమను తలనొప్పి దగులుటకు ముందు నస్యముజేయించిన సూర్యావర్తము, అర్ధతలనొప్పి హరించును.

శశాదియోగము

శశముండరసం పీత్వా మరిచైరపచూర్ణితం,
భోజనాదౌతు సప్తాహా త్సూర్యావర్తార్ధభేదకౌ.
హంతి సర్వాత్మకౌ శీఘ్రదుఃఖదౌ భృశదారుణౌ,

తా. బాలింతబోళము, బోడతరము అనువానిరసములో మిరియపుచూర్ణము గలిపి ఏడుదినములు భోజనాత్పూర్వము త్రాగిన కడుపీడతోగూడి భయంకరముగనుండు అర్ధావభేదకము, సన్నిపాతకసూర్యావర్తము వీనిని హరింపజేయును.

దార్వ్యాదిలేపము

దార్వీ హారిద్రా మంజిష్ఠా సనింబోశీర పద్మకమ్. 233
ఏతత్ప్రలేపనం కుర్యా చ్ఛంఖకస్య ప్రశాంతయే,

తా. మ్రానిపసుపు, పసపు, మంజిష్టి, వేపవేరు, వట్టివేరు, పద్మకాష్టము-వీనిని నూరి లేపనముజేసిన శంకము హరించును.

బలాదిలేపము

బలా నీలోత్పలం దుర్వా తిలాఃకృష్ణాః పునర్నవా. 234
శంఖకేఽనంతవాతేచ లేపస్సర్వశ్శిరోర్తిను త్,

తా. ముత్తవపులగము, నల్లకలువ, గరిక, నల్లనువ్వులు, తెల్లగలిజేరు-వీనిని నూరి లేపనము జేసిన శంఖకము, అనంతవాతము, సర్వమస్తకరోగము-వీనిని హరింపం జేయును.

కరంజాదిచూర్ణ విరేచనము

కరంజ శిగ్రుబీజాని పత్రకం సర్షపత్వచః 235
సర్వేషాం శీర్షరోగాణా మేతచ్ఛీర్ష విరేచనం,

తా. క్రానుగవిత్తులు, మునగవిత్తులు, లవంగపత్రి, తెల్లావాలు, లవంగపట్ట-వీని చూర్ణముతో శిరోవిరేచనము జేయించుట సర్వశిరోరోగములయందు ప్రశస్తము.

గుడాదినస్యము

నావనం సగుడం విశ్వం పిప్పలీ సైంధవాంబునా. 236
భుజస్తంభాదిరోగేషు సర్వమూర్ధగదేషుచ,

తా. బెల్లము, అల్లపురసము, పిప్పలి, సైంధవలవణము-వీనినుదకముతో నూరి నస్యము జేయించిన భుజస్తంభాదికరోగములు, సర్వశిరోరోగములు-వీనిని హరింపం జేయును.

శర్కరాదినస్యము

సశర్కరంకుంకుమమాజ్యభృష్టం నస్యంవిధేయంపవనాసృగుత్థే. 237
భ్రూశంఖకర్ణాక్షి శిరోఽర్ధశూలే దినాభివృద్ధిప్రభవేచరోగే,

తా. నేతితో వేయించఁబడిన కుంకుమపువ్వులు పంచదారలోగలిపి నస్యముచేయించిన వాతరక్తములవలన కనుబొమలు, కణతలు, చెవి, నేత్రములు అనువానియందు గలుగుశూల, అర్ధశిలనొప్పి, ప్రొద్దెక్కినట్టెల్ల వృద్ధిజెందెడి శూల హరించును.

క్షీరాదినస్యము

గుడ నాగరకల్కస్య నస్యం మస్తకశూలనుత్. 238
నాగరకల్కవిమిశ్రం క్షీరం నస్యేన యోజితం నృణాం,
నానాదోషోద్భూతాం శిరోరుజం హంతి తీవ్రతరామ్. 239

తా. బెల్లము, శొంఠి అనువానికల్కమును నస్యము చేయించిన తలనొప్పిని హరింపం జేయును. మఱియు శొంఠికల్కములో పాలుగలిపి నస్యము చేయించిన పలువిధదోషములవలన గలిగిన దారుణమైన తలనొప్పిని హరింపంజేయును.

నీలోత్పలాదితైలము

నీలోత్పల కణా యష్టి చందనం పుండరీకకం,
ప్రతినిష్క చతుష్కంస్యా త్తైలం షోడశకం పలమ్. 240

చతుష్షష్టిపలం ధాత్రీఫలానాం రసమాహరేత్,
పచే త్తైలావశేషంతు నస్యే నాభ్యంజనేన వా.
యోజ్యం హంతి శిరస్తోదం పలితంచ వినాశయేత్,

తా. నల్లకలువ, పిప్పలి, అతిమధురము, చందనము, తెల్లతామరపువ్వు-ఇవి దిను ఒకటింటికి ౮ నిష్కములు, నువ్వులనూనె ౧౬ పలములు, ఉసిరికకాయలరసము ౬౪ క ములు- ఇటుల వీనినెల్ల నేకముజేసి తైలపక్వముగా బి నస్యము, అభ్యంజనము జేయిం చి మస్తకశూల, పలితము వీనిని హరింపంజేయును.

శిరోరోగమునందు పథ్యము

స్వేదోనస్యం ధూమపానం విరేకో లేపస్సేకోలంఘనంశీర్షవస్తిః,
రక్తోన్ముక్తిర్వహ్నికర్మోపనాహో జీర్ణంసర్పిశ్శాలయష్షష్టికాశ్చ. 24
యూషోదుగ్ధంధన్వమాంసంపటోలంశిగ్రుర్ద్రాక్షావాస్తుకంకారవేల్లం
ఆమ్రాధాత్రీ దాడిమంమాతులుంగంతైలం తక్రంకాజికంనారికేళమ్
పథ్యాకుష్ఠంభృంగరాజఃకుమారీ ముస్తోశీరంచంద్రికాగంధసారాః,
కర్పూరంచఖ్యాతిమానేషవర్గస్సేవ్యోయమత్రైశ్శిరోరోగయుక్తైస్సవ్

తా. ఆవిరిమొదలగువానిచే చమటదీయుట, నస్యము, ధూమపానము, విరే నము, లేపనము, సేచనము, లంఘనము, శిరోవస్తి, రక్తస్రావము, రక్షవేయుట, కట్టు గట్టుట, ప్రాతనెయ్యి, అరువదిదినములకు ఫలించినబియ్యము, యూషము, పాలు, అడ మృగమాంసము, పొట్లకాయ, మునక్కాయ, ద్రాక్షపండ్లు, చక్రవర్తికూర, కాక కాయ, మామిడికాయ, ఉసిరికకాయ, దాడింబకాయ, మాదీఫలము, నూనె, మజ్జిగ కలి, టెంకాయ, కరక్కాయ, చెంగల్వకోష్టు, గుంటగలగర, కలబంద, తుంగముస్తెల వట్టివేరు, వెన్నెల, చందనము, కర్పూరము-ఇవి శిరోరోగమున పథ్యకరంబులు.

శిరోరోగమునం దపథ్యము

క్షవం జృంభాం మూత్ర బాష్పం నిద్రా విడ్వేగ మంజనం,
దుగ్ధం నీరం విరుద్ధాన్నం విరుద్ధజలమజ్జనమ్. 24
దంతకాష్ఠం దివానిద్రాం శిరోరోగీ పరిత్యజేత్.

తా. తుమ్ములు, ఆవలింతలు, మూత్రము, కంటినీరు, నిద్ర, మలవేగము, వీనినడ గించుట, అంజనము, పాలు, ఉదకము, విరుద్ధాన్నము, దుష్టమైనయుదకములో స్నా ముజేయుట, దంతకాష్ఠము, పగటినిద్ర-ఇవి శిరోరోగమున అపథ్యకరంబులగుటచే వానిని వర్జింపవలయును.

అష్టాదశప్రకరణమ్.

ఏకోనవింశ ప్రకరణము

గుల్మరోగనిదానలక్షణచికిత్సాదయః

శ్లో. కందర్పనాగపంచాస్యం గజదైత్యవినాశనం,
మహాతాండవశాలీనం లింగమూర్తి మహం భజే. 1

తా. మన్మథజయశీలుండు, గజాసురసంహారకుండు, నటనప్రియుండు, లింగస్వరూపుండు నగు పరమేశ్వరుని నేను భజించెదను.

శ్రీనీలకంఠవంశాబ్ధిచంద్రమా బసవాహ్వయః,
వక్ష్యామి వృషరాజీయ మహం వైద్యశిఖామణిమ్. 2

తా. నీలకంఠవంశమనెడి క్షీరసముద్రమునకు చంద్రుండై బసవరాజని పేర్కొనంబడిన నేను వైద్యగ్రంథములలో కడుశ్రేష్ఠంబైన బసవరాజీయ మను నీగ్రంథముయొక్క ఏకోనవింశప్రకరణమును వచించుచున్నాఁడను.

గుల్మరోగనిదానము

దుష్టావాతాదయోఽత్యర్థం మిథ్యాహారవిహారతః,
కుర్వంతి పంచధాగుల్మం కోష్ఠాంతర్గ్రంథిరూపిణమ్. (ఆయుర్వేదే)

తా. మిథ్యాహారవిహారమువలన వాత, పిత్త, శ్లేష్మములు మిక్కుటముగ ప్రకోపించి కోష్ఠమధ్యమున గ్రంథిరూపమైన అయిదువిధములైన గుల్మముల గలుగం జేయును.

గుల్మరోగభేదములు

తేషాం పంచవిధం స్థానం పార్శ్వహృన్నాభివస్తయః,
సశోణితైః పృథగ్ద్వంద్వ సంఘాతైః కేచిదష్టధా. 4

తా. ఇరుపార్శ్వములు, హృదయము, నాభి, పొత్తికడుపు అనునవి యైదును గుల్మమునకు స్థానంబులు. మఱియు రక్తగుల్మము, వాతగుల్మము, పిత్తగుల్మము, శ్లేష్మగుల్మము, వాతపిత్తగుల్మము, వాతశ్లేష్మగుల్మము, పిత్తశ్లేష్మగుల్మము, సన్నిపాతగుల్మము అను గుల్మము లెనిమిది విధంబులని కొందఱు వచించెదరు.

గుల్మరోగసామాన్యరూపములు

అరుచిః కృచ్ఛ్ర *విణ్మూత్ర మగ్నిమాంద్యాంత్రకూజనం,
ఆనాహశ్చోర్ధ్వవాతత్వం సర్వగుల్మేషు లక్షయేత్. 5

*విణ్మూత్రం వా తేనాంత్రవికూజనమ్=వాతప్రకోపమువలన ప్రేగు లఱచుట.

తా. అరుచిగలుగుట, మలమూత్రములు కడుకష్టముమీఁద వెడలుట, అగ్నిమాంద్యము గలుగుట, వాతమువలన ప్రేగు లఱచుట, కడుపుబ్బుట, వాతమూర్ధ్వముఖంబగుట- ఈలక్షణములు సర్వగుల్మములయందు సాధారణంబుగ నుండును.

వాతగుల్మలక్షణము

యస్థానసంస్థానరుజావికల్పం విడ్వాతసంగంగళవక్త్రశోషం,
శ్యావారుణత్వం శిశిరజ్వరం చ హృత్కుక్షిపార్శ్వాంసశిరోరుజం చ. 6
కరోతిజీర్ణేత్యధికంప్రకోపం భుక్తేమృదుత్వం సముపైతియశ్చ,
వాతాత్సగుల్మోనచతత్రరూక్షం కషాయతిక్తం కటుశందిశేన్న. 7

తా. ఒకానొకపుడు నాభి, వస్తిపార్శ్వములు అనువానియందు వ్యాపించుట, ఒకానొకప్పుడు సూక్ష్మముగ, లావుగ, గుండ్రముగ, లేక పొడవుగ నుండుట, ఒకానొకప్పుడు మృదువుగ, మఱియొకప్పుడు కఠినముగ, పలువిధవేదనలు గలదిగ నుండుట, మలవాతముల నడ్డగించుట, కంఠము, నోరు ఎండుట, శరీరము నీలవర్ణయుక్తముగగాని, లేక ఎఱ్ఱగగాని యుండుట, శీతజ్వరము గలుగుట, హృదయము, కడుపు, పార్శ్వములు, భుజశిరస్సులు అనువానియందు శూల గలుగుట, అన్నము జీర్ణంబైన పిదప మిక్కుటముగ బ్రకోపించుట, భోజనానంతరము మృదువగుట - ఈలక్షణములు గలది వాతగుల్మమని తెలియవలయును. దీనియందు రూక్షము, వగరు, చేదు, కారము గలపదార్థముల సేవింపఁజేసినను సుఖము గలుగకుండును.

పైత్తగుల్మలక్షణము

జ్వరస్తృష్ణాంగతాపశ్చాప్యన్నేజీర్ణేఽతిశూలతా,
స్ఫుర్యాసహోభ్రమస్వేదః పైత్తగుల్మస్యలక్షణమ్. (ఆయుర్వేదే) 8

తా. జ్వరము, దప్పిగలుగుట, అవయవములు మండుట, అన్నము జీర్ణంబగునపుడు కడుపు మిక్కుటముగ శూలించుట, తాఁకిన నోర్వకుండుట, భ్రమ, చెమట గలుగుట-ఈలక్షణములుగలది పైత్తగుల్మమని తెలియవలయును.

శ్లేష్మగుల్మలక్షణము

శీతజ్వరశ్చ హృల్లాసః కాసో హృద్వేగ గౌరవం,
ఉన్నతం కఠినంతూక్తం కఫగుల్మస్య లక్షణమ్. 9

తా. శీతజ్వరము, ఓకరింతలు, దగ్గుగలుగుట, ఆఁకలిమందగుట, శరీరము జడముగ నుండుట, గుల్మము పొడవుగ, కఠినముగ నుండుట - ఈలక్షణములుగలది శ్లేష్మగుల్మమని తెలియవలయును.

ద్వంద్వ, సన్నిపాతగుల్మలక్షణము

మిశ్రితే ద్వంద్వజం గుల్మం సర్వలింగం త్రిదోషజం,

వాతపిత్తాధికే గుల్మే దాతవ్య శ్శిఖిబాడబః. (అశ్వినికల్పే) 10

తా. వాతపిత్త, వాతశ్లేష్మ, పిత్తశ్లేష్మలక్షణంబులుంగలది ద్వంద్వగుల్మమనియు, వాత, పిత్త, శ్లేష్మలక్షణంబులుంగలది త్రిదోషగుల్మమనియు తెలియవలయును. వీని యందు శిఖిబాడబరసము నొసంగవలయును. (పూర్వోక్తపంచగుల్మములలో ద్వంద్వ త్రిదోషగుల్మము లసాధ్యంబులు. ఏకదోషజనితగుల్మములు సాధ్యంబులు.)

రక్తగుల్మలక్షణము

ఆమగర్భస్రవేచ్చాథ యానారీ ముంచతి క్వచిత్,
వాయుః ప్రగృహ్య తద్రక్తం రక్తగుల్మం కరోతి చ. 11
పుంసాం చ రక్తఘాతేన రక్తపిత్తాధికే క్వచిత్,
పిత్తగుల్మం యథాచిహ్నం తథైవస్యాద్రుజాధికమ్. 12
సశూలం గర్భవత్పిండం గర్భవల్లక్షణం భవేత్,
చికిత్సేద్దశమేమాసే పుంసాంచేత్తత్క్షణే భవేత్. 13
గతప్రసవకాలాయై నార్యాగుల్మశ్చ సంభవేత్,
స్నిగ్ధస్విన్నశరీరాయై దద్యాత్స్నేహవిరేచనమ్. (ఆయుర్వేదే) 14

తా. స్త్రీ యపక్వగర్భము స్రవించినపుడుగాని, లేక ఒకానొకప్పుడు గర్భస్రావము జేయించికొనినపుడుగాని, అపథ్యము, సేయుటవలన వాతము ప్రకోపించి రక్తమునుజేర్చి రక్తగుల్మమును గలుగంజేయును. మఱియు పురుషులకు రక్తఘాతము వలనగాని, లేక ఒకానొకప్పుడు రక్తపిత్తాధిక్యమువలనగాని, రక్తగుల్మము జనించి పిత్తగుల్మలక్షణయుక్తంబై యుండును. ఐనను దానియందు వేదనమాత్రం బధికంబై శూల, గర్భపిండాకారము, గర్భలక్షణములు గలిగియుండును. రక్తగుల్మము స్త్రీకి జనించిన పది మాసములు గడచినపిదప జికిత్సం జేయవలయును. పురుషునికైన తత్క్షణమున జికిత్సం జేయవలయును. మఱియు బ్రసవించిన స్త్రీలకు హితకరభోజనములు సేయుటచే తఱచుగ రక్తగుల్మము జనించును. తన్నివారణార్థంబై శరీరమునకు చమురుబట్టించి చెమటం దీయుటయేగాక స్నేహముచే విరేచనమును జేయింపవలయును.

నవప్రసూతాహితభోజనాయా యాచామగర్భంవిసృజేదృతౌ వా,
వాయుర్హితస్యాః పరిగృహ్యరక్తం కరోతిగుల్మంసరుజంసదాహమ్.
పైత్తస్యలింగేనసమానలింగం విశేషణంచాప్యపరంనిబోధ,
యస్స్పందతేపిండతఏవనాంగై శ్చిరాత్సశూలస్సముగర్భలింగః. 16
సరౌధిరః స్త్రీభవఏవగుల్మో మాసేవ్యతీతేదశమేచికిత్స్యః,
(మతాంతరే)

తా. నవీనముగ బ్రసవించిన స్త్రీ యపథ్యకర భోజనముల సేయుటవలన గాని, అపక్వ గర్భవాతమువలనగాని, ఋతుకాలమున నపథ్యకరభోజనము సేవించుటవలనగాని, వాతము ప్రకోపించి ఋతుకాలరక్తమును గ్రహించి దాహపీడల గలుగంజేయుచు పూర్వోక్తపిత్తగుల్మలక్షణయుక్తంబై రక్తగుల్మమును గలుగంజేయును. ఐనను దీనియందు మఱియొక విశేషముగలదు. అదెద్దియనిన - ఈరక్తగుల్మము అవయవయుక్తంబై చలింప శూలతోఁగూడి గర్భలక్షణయుక్తంబై (అనఁగా ఋతు వుడుగుట, నోటిలో నీళ్ళూరుట, స్తన్యముయొక్క యగ్రభాగము నల్లగనగుట - ఈమొదలగు రోగస్వభావలక్షణయుక్తంబై దీర్ఘకాలమువఱకు గుండ్రముగనే చలింపుచుండును. ఈరక్తగుల్మము స్త్రీలచే జనించును. దీనియందు పదియవమాసము గడచినపిదప జికిత్సంజేయవలయును. (మఱియు దీనినే కొందరు గర్భమనియు, మఱికొందరు రక్తగుల్మమనియు వచించెదరు. ఈసంశయము పదిమాసములు గడచుటకుముందు నివర్తిగాకుండుటచే నదివఱకు చికిత్సచేయంజనదు. మఱియు ౯ లేక ౧౦ యవమాసము సాధారణముగ బ్రసూతికాలంబులు. ఐన నిది రక్తగుల్మమునందు భేదంబగును. కావున "శ్లో. యస్స్పందతే పిండిత ఏవనాంగైః" ఇత్యాది విశేషలక్షణములు గనుపించుటవలన సంశయము నివర్తియగును. మఱియు గర్భ మెల్లపుడు ప్రత్యేక అవయవములవలన శూలను గలుగంజేయక చలింపుచుండును. రక్తగుల్మము తద్వ్యతిరిక్తంబుగ నుండును. జ్వరము జీర్ణంబైనపిదప క్షీరపానవిరేచనములు హితకరంబులగు చందంబున పదిమాసములు గడచినపిదప సుఖసాధ్యంబగుటచే తదనంతరము జికిత్సింపవలయునని జెప్పంబడియెను. మఱియు గ్రంథాంతరములయందు "శ్లో. రక్తగుల్మే పురాణత్వం సుఖసాధ్యస్య లక్షణమ్" అనఁగా రక్తగుల్మమునకు పదిమాసములు గడచిన పిదపనే పురాణత్వము సంభవించిన సుఖసాధ్యంబగునని జెప్పంబడియున్నది.)

ఋతుకాలేపివాగర్భే సృతేరాదాహశూలవత్,
రక్తగుల్మం ప్రజాయేత గర్భలింగాభిసూచకః. 17
నార్యాలోహితగుల్మంస్యాత్సూతికాలేగతేభిషక్,
చికిత్సేత యథాశాస్త్రం శమయే న్నాత్రసంశయః. (గ్రంథాంతరే)

తా. స్త్రీలకు ఋతుకాలమునందుగాని, గర్భస్రావము గలిగినపుడుగాని, దాహశూలయుక్తముగ రక్తగుల్మము జనించును. దానియందు గర్భలక్షణములే గలిగియుండును. స్త్రీకిజనించిన రక్తగుల్మమునందు ప్రసవకాలము గడచినపిదప శాస్త్రోక్తముగ చికిత్సంజేసిన నిస్సంశయముగ శమించును.

అసాధ్యరక్తగుల్మలక్షణము

కూర్మోన్నతం సిరారుద్ధం గుల్మం బహుగదాలయం,
వివర్జయే ద్భిషగ్దూరా త్ప్రాణ్యంప్రీ నాభిశోభితా. 19

తా. రక్తగుల్మము తాఁబేలువలె సున్నతమై నరములతో వ్యాప్తంబై జ్వరాద్యుపద్రవములతోగూడి చేతులు, కాళ్ళు, బొడ్డు వాచియుండిన నాస్త్రీని వైద్యుఁడు చికిత్సయందు వర్జింపవలయును.

రక్తగుల్మచికిత్స

అతిప్రవృద్ధమస్రంతు భిన్నే గుల్మే నివారయేత్,
ప్రయత్నతోభిషక్తూర్ణ మసృగ్దరచికిత్సయా. 20

తా. రక్తగుల్మము పగిలిన రక్తం బధికముగ స్రవించుచున్న దానియందు వైద్యుఁడు శీఘ్రముగ ప్రదరచికిత్సం జేయవలయును.

అసాధ్యగుల్మలక్షణము

సంచితః క్రమశో గుల్మో మహావాస్తుపరిగ్రహః,
కృతమూలస్సిరానద్ధో యదాకూర్మ ఇవోన్నతః. 21
దౌర్బల్యారుచిహృల్లాస కాసచ్ఛర్ద్యరతి జ్వరైః,
తృష్ణా తంద్రా ప్రతిశ్యాయై ర్యుజ్యతే నససిధ్యతి. (మాధవనిదానే)

తా. గుల్మము క్రమక్రమముగ వృద్ధింజెంది యుదరము నంతంతట వ్యాపించి ధాతుగత మూలముగలదై సిరలవలన వ్యాప్తంబై తాఁబేటివీఁపువలె పొడవై దౌర్బల్యము, అన్నద్వేషము, హృల్లాసము, దగ్గు, వాంతి, అసంతోషము, జ్వరము, దప్పి, తంద్ర, పడిసెము మొదలగులక్షణములుగలదై యుండిన నసాధ్యంబని తెలియవలయును.

గృహీత్వా సజ్వరం శ్వాస ఛర్ద్యతీసారపీడితం,
హృన్నాభి [1]హస్తపాదేషు శోథః క్షపతిగుల్మినమ్. 23
శ్వాసశ్శూలం పిపాసాన్నవిద్వేషో గ్రంథిమూఢతా,
జాయతే దుర్బలత్వంచ గుల్మినాం మరణాయ వై. (ఆయుర్వేదే)

తా. వమన, విరేచనములవలన పీడితుఁడగు గుల్మరోగికి హృదయము, నాభి, హస్తములు, పాదములు అనువానియందు వాపును, జ్వరమును గలిగిన మృతిజెందునని తెలియవలయును. మఱియు ఉబ్బసము, శూల, దప్పి, అన్నద్వేషము గలుగుట, [2]గుల్మ

1 వస్తి. 2 అంతర్విద్రధి, గుల్మము అనువానియొక్క స్థానము, ఆకృతిసమానంబులుగ నుండుటవలన నెవ్విధభేదంబును గనుపించకుండును. ఐనను గుల్మము ముష్టిప్రమాణము గలదిగ, విద్రధి గుల్మమునకన్న పెద్దదిగ నుండునని సుశ్రుతమునందు జెప్పఁబడియున్నయది. గుల్మము నిరాశ్రయంబై యుండుటవలన పాకవిహీనంబగును. విద్రధి మాంసరక్తముల నాశ్రయించి యుండుటవలన పాకమును జెందును.

మురియొక్కఉంట యకస్మాత్తుగ గనుపించకుండుట, శక్తి నశించుట - ఈలక్షణములుగల గుల్మరోగికి మరణం బాసన్నమైనదని తెలియవలయును.

రక్తగుల్మచికిత్స

అఫేనం హింగుసంయుక్తం రక్తగుల్మ వినాశనమ్. (మాధవనిదానే)

తా. నల్లమందు, ఇంగువ-వీనిని సమభాగములుగ నూరి మాషమెత్తును ఆవు వెన్నతో మూడుమండలములు సేవించిన రక్తగుల్మము హరించును.

రక్తగుల్మమునకు పారదాదివటికములు

పారదం శిఖితుత్థం చ నేపాళం గంధకం సమం,
ఆరగ్వధఫలం కృష్ణాం వజ్రక్షీరేణ పేషయేత్. 26
[1]మాషమాత్రాం వటీం ఖాదేంత్ స్త్రీణాం గుల్మోదరప్రణుత్,
[2]బింబీఫలరసంచాను పథ్యం దధ్యోదనం హితమ్. 27
రక్తోదరం హరేత్త్యైవ కఠినం లేపనేన తు,
రుధిరేతు ప్రవృత్తేఽపి రక్తపిత్తహరీక్రియా. 28
కార్యావాతరుజార్తానాం సర్వవాతహరీక్రియా, (పూజ్యపాదీయే)

తా. శుద్ధిజేసిన రసము, శుద్ధిజేసిన మైలుతుత్థము, శుద్ధిజేసిన నేపాళములు, శుద్ధిజేసిన గంధకము, రేలగుజ్జు, పిప్పళ్ళు-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి బొంతజెముడుపాలతో నొకదినము మర్దించి మాషమెత్తును (ఉసిరికపండ్లరసముతోగాని) లేక దొండపండు రసముతోగాని, (లేక చింతాకరసముతోగాని) మూడుమండలములు సేవించిన రక్తగుల్మము హరించును. పథ్యము పెరుగువంటకమును భుజింపవలయును. ఈవటికల సేవనవలననే రక్తగుల్మము హరించును. అటుగాక ఱాయివలె కఠినంబుగనుండినను లేపనమును సేయవలయును. అది పగిలి రక్తము స్రవించుచుండిన రక్తపిత్తప్రకరణమున జెప్పంబడిన రక్తపిత్త చికిత్సలం జేయవలయును. వాతగుల్మమునందు వాతప్రకరణమున జెప్పంబడిన సర్వవాతహరక్రియలం జేయవలయును.

లశునాదికషాయము

లశునం కింశుకం బిల్వం క్వాథయిత్వా స హింగుకమ్. 29
ప్రాతఃకాలే నిషేవేత రక్తగుల్మహరం పరం,

తా. వెల్లుల్లిపాయలు, మోదుగచెక్క, మారేడువరుగు అనువానికషాయములో ఇంగువ కలిపి ప్రాతఃకాలమున సేవించిన రక్తగుల్మము హరించును.

---

1 ధాత్రీఫలరసైః ఖాదేత్ స్త్రీణాం రక్తోదరం హరేత్. 2 చించాదళరసంచానుపథ్యం దధ్యోదనం హితమ్.

కణాదికషాయము

కణాశతాహ్వాద్వికరంజదారు భార్గీకుళుత్థంసతిలైస్సుపక్వం,
తథారసోనాయుతసిద్ధమంభ స్సహింగుకల్కం హరతరక్తగుల్మమ్. 30
(రసరత్నాకరే)

తా. పిప్పళ్ళు, సదాప, క్రానుగచెక్క, సెమలిచెక్క, సరళదేవదారు, గంటు
ంగి, ఉలవలు, నువ్వులు, వెల్లుల్లిపాయలు-వీనిని సమభాగములుగ కషాయముగాంచి
వకల్కము గలిపి నాలుగుమాసములు త్రాగిన రక్తగుల్మము హరించును.

తిలాదికషాయము

తిలక్వాథో గుడ ఘృత వ్యోష భార్గీరజోఽన్వితః,
పీతో రక్తభవేగుల్మే నష్టేపుష్పే చ యోషితః. (మాధవనిదానే) 31

తా. నువ్వులకషాయములో బెల్లము, నెయ్యి గలిపి త్రికటుకములు, గంటుభా
పసపు అనువానిచూర్ణమును నాలుగుమాడలయెత్తు గలిపి నాలుగుమాసములు
చిన రక్తగుల్మమును, నష్టరజస్సును హరింపంజేయును.

రక్తగుల్మమునకు కరంజలవణము

కరంజస్యత్వచంక్షుణ్ణాం ద్వితులాపరిసమ్మితాం,
ద్విద్రోణే కాంజికే పక్త్వా తస్మి న్నష్టావశేషితే. 32
లవణస్య చతుఃప్రస్థం ద్విప్రస్థం లశునస్యచ,
ప్రత్యేక మాఢకం దద్యా దజాక్షీరస్య మస్తునః. 33
దద్యా త్పృథగ్ద్వికుడవం తైలస్య చ ఘృతస్య చ,
సమ్యక్పాకేతు సకలే చూర్ణా న్యేతాని దాపయేత్. 34
సచిత్రకం త్రికటుక మజామోదా పునర్నవా,
హింగు సౌవర్చలం చవ్యం యవక్షారం బిడం తథా. 35
ముష్కకారుష్కకక్షారం తింత్రిణీ బ్రహ్మవృక్షయోః,
బ్రాహ్మీసోమారగ్వధానాం స్నుహీక్షారం తథైవ చ. 36
జీరకద్వయసంయుక్తం చూర్ణ మేషాం పలద్వయం,
కరంజలవణంనామ స్నిగ్ధభాండస్థితంచ తత్. 37
గుల్మాష్ఠీల ప్లీహ శూల రక్తగుల్మం వినాశయేత్, (ఆయుర్వేదే)

తా. ౨౦౦ పలములు క్రానుగచెక్కను దంచి ౨ ద్రోణములప్రమాణము కలి
అష్టావశేషముగ కషాయము గాచి వడియగట్టి అందు ఉప్పు ౪ ప్రస్థములు, వెల్లుల్లి

౩ ప్రస్థములు, మేకపాలు ౧ ఆఢకము, పెరుగుమీఁదిమీగడ ౧ ఆఢకము, నూనె ౧ కుడవము, నెయ్యి ౧ కుడవము గలిపి బాగుగ పాకముజేసి చిత్రమూలము, త్రికటుకములు, ఓమము, గలిజేరువేరు, ఇంగువ, సౌవర్చలవణము, చవ్యము, యవక్షారము, బిడాలవణము, మొక్కము, నల్లజీడి, చింత, మోదుగచెక్క, మండూకబ్రహ్మి, పుల్లతీఁగె లేక బొల్లిపూస, రేల, జెముడు అనువాని క్షారములు, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ అనువానిని దినుసుకు రెండుపలములచొప్పున గలిపి నేతితో మాఁగిన కుండయందు దునిచి సేవించిన గుల్మము, అష్ఠీలము, ప్లీహము, శూల, రక్తగుల్మము-వీనిని హరింపఁజేయును. (మఱియు ౫ చిన్నములయెత్తు ఇంగువను ఆవువెన్నలో గలిపి సాయంప్రాతఃకాలముల సేవించిన రక్తగుల్మములు హరింపఁజేయును.)

వాతగుల్మశూలలకు శంఖద్రావకము

పలైకం పంచలవణా భాగం తుత్థం చ ఖర్పరీమ్. 38
స్ఫటికీ కుడవార్ధం చ తదర్ధం నవసాగరం,
కాసీసం టంకణం సర్జ యవక్షారం పలార్ధకమ్. 39
సర్వమేకత్ర సంయోజ్యం డమరుయంత్రస్యమధ్యగే,
చుల్ల్యాం ప్రరోహయేత్తత్తు జ్వాలయేత్ఖదిరేంధనైః. 40
ద్రావితం తత్సమాదాయ తేజోరూపం జలప్రభం,
ద్రావయేదఖిలాన్ ధాతూన్ వరాటాంశ్చ నసంశయః. 41
శంఖద్రావఇతిఖ్యాతో గుల్మోదరహరఃపరః,
భక్షితం కురుతేచైవ కాయపుష్టిం నిరోగతామ్. 42
వాతానాం సర్వశూలం చ పంచగుల్మం నిహంతి చ, (ఆయుర్వేదే)

తా. పంచలవణములు దినుసు కొక్కొకపలముచొప్పున ౫ పలములు, శుద్ధిచేసిన మైలుతుత్థము ౫ పలములు, శుద్ధిజేసిన కపరి ౫ పలములు, పటిక ౪ కుడవము, నవాసాగరము పాతికకుడవము, అన్నభేది, పేల్చినవెలిగారము, సర్జక్షారము, యవక్షారము-ఇవి దినుసుకు ౪ పలము-ఇటుల వీనినెల్ల చూర్ణముగావించి నేకము జేసి యొకకుండలో వైచి దానికంఠమునకు దగినసారాయిబట్టిని దగిలించి పొగపోకుండునటుల వానిసందుకు చీలమన్ను లేపనముజేసి యెండించి సారాయిబట్టి పైభాగమున మఱియొకకుండను బోర్లించి సందులేకుండునటుల చీలమన్ను లేపనముజేసి యెండించుటచే డమరుకయంత్రమని పరఁగెడుదానిని పొయిమీఁద నునిచి చంద్రకట్టెతో నరజాముపఱకు పాకముసేయుచు పైకుండపై తడివస్త్రమును వేసి యుదకమును బోయుచుండిన పైసారాయిబట్టియొక్క నొకతుండముగుండ బోయుచుండు యుదకమును మఱియొకతుండముగుండా దేజోరూపమై యుదకస్వరూపముగనుండు శంఖద్రావకమును స్రవించును. దానిని గాజుకుప్పెలోగాని, లేక గాజుగిన్నెలోగాని గ్రహించి ప్రతిదినము యాగాణియెత్తును ఓమపుపొట్టులో గలిపి

దంతములకు తగలక అంగ్గటిలో వేసుకొని మ్రింగిన రక్తగుల్మము, ఉదరములు, వాతరోగములు, సర్వశూలలు, పంచగుల్మములు మొదలగు సర్వరోగముల హరింపజేయుటయే గాక శరీరపుష్టిని, నిరోగత్వమును గలుగంజేయును. మఱియు నీద్రావకములో సువర్ణాది సర్వధాతువుల, గవ్వలవైచిన నిస్సంశయముగ ద్రవించును. (ఈశంఖద్రావకమును మూడుమండలములు సేవించిన దేయౌషధమువలన నివర్తింపక బాధింపుచుండు అసాధ్య శూలలు, గుల్మములు హరించును. మఱియు దీనినే తుని, ప్రతితునివాతములయందును సేవింపందగును. దీనిసేవనవలన కడుపులో మంట గలిగిన పెరుగన్నమును మూడుకబళములు భుజింపవలయును.)

శిఖిబాడబరసము

మారితం సూత తామ్రాభ్రం గంధకం మాక్షికం సమమ్. 43
మర్దయే చ్చిత్రకద్రావై ర్యవక్షారయుతం దినం,
త్రిగుంజం భక్షయే న్నిత్యం నాగవల్లీదళేనవా. 44
వాతగుల్మహరః ఖ్యాతో రసోఽయం శిఖిబాడబః,
హింగు సౌవర్చలం త్ర్యూషం సింధు దాడిమ దీప్యకైః. 45
పుష్కరాజాజిధాన్యాకై రమ్లవేతసచిత్రకైః,
అశ్వగంధా వచాచైవ నిర్గుండీ సకచోరకైః. 46
ప్రతిమాత్రైః కర్షమాత్రైః ప్రస్థంప్రస్థం ఘృతం దధి,
పాచ్యం ఘృతావశేషం చ ప్రలార్ధ మనుశీలయేత్. 47
వాతగుల్మం తథా శూల మానాహం చ వినాశయేత్,
(నిత్యనాథీయే)

తా. రసభస్మము, తామ్రభస్మము, అభ్రకభస్మము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన స్వర్ణమాక్షికము, యవక్షారము-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి చిత్రమూలరసములో నొకదినము మర్దించి మూడుగురిగింజలంతమాత్రలు జేసి యందొకదానిని తమలపాకుతోడ ప్రతిదినము సేవింపుచుండిన వాతగుల్మము, లేక ఇంగువ సౌవర్చలవణము, త్రికటుకములు, సైంధవలవణము, దాడింబబెరడు, ఓమము, పుష్కరమూలము, జీలకఱ్ఱ, కొతిమెర్లు, పుల్లప్రబ్బలి, చిత్రమూలము, పెన్నేరుగడ్డ, వస, వావిలి, కచోరములు అనువానిని దినుసుకు కర్షప్రమాణముచొప్పున చూర్ణముజేసి నెయ్యి ౧ ప్రస్థము, పెరుగు ౧ ప్రస్థము బోసి ఘృతము శేషించునటుల గాచి అర్ధపలప్రమాణముగల యీ ఘృతానుపానముతోడ సేవింపుచుండిన వాతగుల్మమును శూలలను, కడుపుబ్బరమును హరింపజేయును.

గుల్మశూలలకు శంఖద్రావకము

సైంధవం చ యవక్షారం పటకీ సురసారకమ్. 48
కాసీసం నవసారం చ సమభాగం తు కారయేత్,
మర్దయే ద్ఘటికామాత్రం పాచ్యం పాతనయంత్రకే. 49
శంఖద్రావరసోనామ సర్వవ్యాధివినాశకృత్,
పంచకాసాఀ తథా శ్వాసాఀ క్షయరోగం సుదారుణమ్. 50
మన్యాస్తంభం కంఠరోగం గుల్మ శూల జ్వరాపహం,
అగ్నిం చ కురుతే దీప్తం తేజోవృద్ధి బలప్రదమ్. (సిద్ధరసార్ణవే)51

తా. సైంధవలవణము, యవక్షారము, పటిక, సూరాకారము, శుద్ధిజేసిన అన్నభేది, నవాసాగరము-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి యొకగడియ మర్దించి పాతనాయంత్రమునం దునిచి వండిన శంఖద్రావకము సిద్ధంబగును. దీనిని ఓమపు పొట్టుతో అరతులముచొప్పున ప్రతిపూట సేవించుచుండిన సర్వశూలలు, (వాతగుల్మము, రక్తగుల్మశూలలు, ఋతుశూల, సప్తశూలలు) పంచకాసములు, శ్వాసములు, భయంకరమైన క్షయరోగము, మన్యాస్తంభము, కంఠరోగము, గుల్మశూల, జ్వరము-వీనిని హరింపం జేయును. మఱియు దీనిసేవనవలన అగ్నిదీపనము, తేజోవృద్ధి, బలము గలుగును.

పైత్తగుల్మమునకు దండామరరసము

శుద్ధసూతం సమంగంధం సూతాంశం మృతతామ్రకం,
పంచాంగం శాకవృక్షస్య ద్రవై ర్మర్ద్యం దినత్రయమ్. 52
సర్పాక్ష్యాశ్చ ద్రవైశ్చాహ్ని రుధ్వా లఘుపుటే పచేత్,
పంచధా భూధరేవాథ చూర్ణం నేపాళతుల్యకమ్. 53
*ద్విగుంజం భక్షయేచ్చాజ్యైః పిత్తగుల్మప్రశాంతయే,
ద్రాక్షా హరీతకీ క్వాథ మనుపానం ప్రకల్పయేత్. 54
రసో దండామరోనామ పిత్తగుల్మం నియచ్ఛతి, (మాధవనిదానే)

తా. శుద్ధిజేసిన రసము, శుద్ధిచేసిన గంధకము, తామ్రభస్మము-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి గుమ్ముడుటేకుచెక్క, దానికాయలు, పువ్వులు, ఆకులు, వేరు అనువాని రసములతో మూడుదినములు మర్దించి పిదప సర్పాక్షిరసముతో నొకదినము మర్దించి భూధరయంత్రమునందునిచి లఘుపుటం బిడవలయును. ఇటుల ఐదుమార్లుమర్దించి ఐదుమార్లు లఘుపుటంబిడి చూర్ణముజేసి దానికి సమముగ శుద్ధిజేసిన నేపాళపువిత్తుల గలిపి మర్దించి రెండు, లేక మూడుగురిగింజలయెత్తును నేతితో గాని, లేక ద్రాక్షపండు,

* త్రిగుంజం.

కరక్కాయ అనువానికషాయముతో గాని, ఆరుమాసములవఱకు సేవించుచుండిన పిత్త గుల్మము నిశ్చయముగా హరించును.

శ్లేష్మగుల్మమునకు విద్యాధరరసము

గంధకం [1]తాళకం తాప్యం [2]మృతతామ్రం మనశ్శిలామ్. 55
శుద్ధసూతం చ తుల్యాంశం మర్దయే ద్భావయేద్దినం,
పిప్పల్యాస్తు కషాయేణ వజ్రీక్షీరేణ భావయేత్. 56
నిష్కార్ధం భక్షయే త్క్షౌద్రై ర్గుల్మం ప్లీహం వినాశయేత్,
రసో విద్యాధరో నామ గోమూత్రం చ పిబేదను. 57

తా. శుద్ధిజేసిన గంధకము, శుద్ధిచేసిన తాళకము, శుద్ధిచేసిన సువర్ణమాక్షికము, లేక తగరపుభస్మము, తామ్రభస్మము లేక అభ్రకభస్మము, శుద్ధిచేసిన మణిశిల, శుద్ధిజేసిన రసము-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి పిప్పలికషాయముతో నొక దినము మర్దించి భావనచేసి పిదప బొంతజెముడుపాలతో ౭ దినములు భావనచేసి అరనిష్క ప్రమాణమంత వటికములుచేసి యందొకదానిని తేనెతో సేవించి వెంబడిగ గోమూత్రమును ద్రాగిన గుల్మము, ప్లీహరోగము హరించును.

కాంచనమోహనరసము

మృతంసూతం మృతంతామ్రం కాంచనాబ్యా మర్దయేద్రసైః,
అర్కవజ్రీరసేనైవ దినాంతే వటకీకృతమ్. 58
గుంజైకం గుడసంయుక్తం తథా గంధ సువర్చలం,
నిష్కైకం గుల్మశాంత్యర్థం రసః కాంచనమోహనః. 59
విశాలా కటుకా ముస్తం కుష్ఠ మింద్రయవం సమం,
చూర్ణయే ద్దేవదారుం చ కర్షైకం మధునా లిహేత్, 60
గుల్మోదరజ్వరం తాప మనుపానం నిహంత్యలం, (సిద్ధరసార్ణవే)

తా. రసభస్మము, తామ్రభస్మము వీనిని ఉమ్మెత్తాకు, జిల్లేడు, బొంతజెముడు అనువానిరసములతో నొకదినము మర్దించి నిష్కప్రమాణము బెల్లము, శుద్ధిజేసినగంధకము, సౌవర్చలవణము గలిపి మరల మర్దించి గురిగింజంత మాత్రలుచేసి యందొకదానిని పాసర, త్రికటుకములు, తుంగముస్తెలు, చెంగల్వకోష్టు, కొడిసెపాల, దేవదారు అనువాని చూర్ణములో కర్షప్రమాణమును తేనెలో గలిపి యీయనుపానముతోడ సేవించిన గుల్మములు, ఉదరములు, జ్వరము, తాపము-వీనిని హరింపంజేయును.

1 తాళత్రపుసం. 3 మృతాభ్రించ.

తూని, ప్రతితూనులలక్షణము

పక్వాశయాత్తు క్రమజస్సమీరో వృద్ధో గుదోపస్థమతీవతుద్యాత్,
తూనీభవేత్సాపరివృత్యగచ్ఛన్నపవయాతి ప్రతితూనికేతి. (ఆయుర్వేదే)

తా. విరుద్ధాహారవిహారములవలన వాతము ప్రకోపించి క్రమముగ పక్వమూత్రాశయములం జెంది గుదోపస్థలయందు సూదులతో బొడుచునటుల కడువేదనను గలుగం జేసిన తుని యనంబడును. ఈతునియే గుహ్యోపస్థములయందు ప్రకోపించి * ప్రతిలోమముగ సంచరింపుచు పక్వాశయను జెందిన ప్రతితూని యనంబడును.

అష్ఠీలా, ప్రత్యష్ఠీలానిదానము

అష్ఠీలానాహ లింగా తు గ్రంథీరూర్ధ్వసమన్వితః,
తిర్యక్తథాకృతిస్సైవ ప్రత్యష్ఠీలా శిరోపమా. (ఆయుర్వేదే)

తా. సంచరింపుచుగాని, లేక సంచరింపక కఠినంబుగగాని నుండు గ్రంథినాభికి క్రిందిభాగమున పొడవుగజనించి అనాహలక్షణయుక్తంబై యుండిన అష్ఠీలమనంబడును. ఇదియే జఠరమున నడ్డముగ జనించి తాయివలె కఠినంబై వేదనతోగూడి వాత, మలమూత్రముల నడ్డగింపుచుండిన ప్రత్యష్ఠీల మనంబడును.

. ఇమావాతస్య గుల్మోక్తవిధినా సముపాచరేత్. 63

తా. పూర్వోక్తతుని, ప్రతితుని, అష్ఠీల, ప్రత్యష్ఠీలవాతములయందు గుల్మచికిత్సలం జేయుటయేగాక శంఖద్రావకముయొక్క సేవనను సహా జేయింపవలయును.

వాతికపరిణామశూలలక్షణము

ఆధ్మానాటోపవిణ్మూత్ర విబంధారతివేపనైః,
స్నిగ్ధోష్ణోపశమప్రాయం వాతికం తద్వదేద్బుధః. (ఆయుర్వేదే)

తా. కడుపుబ్బరము, కడుపులో గుడగుడశబ్దము, మలమూత్ర ప్రతిబంధము, అస్వస్థత, కంపము గలిగి స్నిగ్ధోష్ణపదార్థసేవనవలన తరుచుగ శాంతి జెందునది వాతిక పరిణామశూలయని తెలియవలయును.

పైత్తికపరిణామశూలలక్షణము

తృష్ణా దాహారతి స్వేద కట్వమ్ల లవణోత్తరం,
శూలం శీతశమప్రాయం పైత్తికం లక్షయేద్బుధః. 65

తా. దప్పి, దాహము, అస్వాస్థ్యము, చెమటగలుగుట, కారము, పులుసు, ఉప్పు గలపదార్థములయం దిచ్ఛగలుగుట, శీతకరపదార్థములవలన శాంతిజెందుట-ఈలక్షణములు గలది పిత్తజపరిణామశూలయని తెలియవలయును.

---

* ప్రతిలోమమనగ క్రిందినుంచి పైకేగుట.

శ్లేష్మపరిణామశూలలక్షణము

ఛర్ది హృల్లాస సంమోహం స్వల్పరుగ్దీర్ఘ సంతతి,
కటుతిక్తోపశాంతం చ తచ్చ జ్ఞేయం కఫాత్మకమ్. 66

తా. ఓకర, హృల్లాసము, ఇంద్రియమోహము మిక్కుటముగ గలుగుట, ఒకింత వేదనగలుగుట, శూల దీర్ఘకాలమువఱకుండుట, కారము చేదుగలపదార్థములవలన శాంతి జెందుట - ఈలక్షణములుగలది కఫజశూల యని తెలియవలయును.

శూలనిదానము

యానాభిఘాతా చ్ఛోకాచ్చాప్యతిభాషణ మైథునాత్,
రూక్షాన్న శుష్కశాకాశ్చ కషాయ తిక్తసేవనాత్. 67
తేనవాయుర్భవేత్క్రుద్ధః కురుతే శూల మష్టధా, (మాధవనిదానే)

తా. గుఱ్ఱము మొదలగువాని నెక్కి సంచరించుట, అభిఘాతమును జెందుట, దుఃఖించుట, మిక్కుటముగ మాటలాడుట, మిక్కుటముగ స్త్రీసంభోగముసేయుట రూక్షగలయన్నమును, ఎండినకూరలను, కారము, చేదుగలవస్తువులను మిక్కుటముగ సేవించుట - ఈ కారణములవలన వాతము ప్రకోపించి యెనిమిదివిధములైనశూలల గలుగం జేయును.

వాతశూలలక్షణము

హృత్పార్శ్వ పృష్ఠత్రిగ్వస్తౌ ముహు స్తోదో ముహు శ్శమః. 68
వర్షాశీతాగమే తీవ్రం క్రుద్ధం భవతి మారుతాత్,
అభ్యంగమర్దనస్వేదై స్స్నిగ్ధోష్ణైరోభజనై శ్శమేత్. 69

తా. ఱొమ్ము, పార్శ్వములు; వీఁపు, ముడ్డిపూస, వస్తి అనువానియందు బలుమారు శూలించి పలుమారు శమించుట, వర్షశీతకాలములయందు శూల మిక్కుటముగ ప్రకోపించుట - ఈలక్షణములుగలది వాతజశూలయని తెలియవలయును. ఇది అభ్యంజనము, శరీరమర్దనము, స్వేదము, స్నిగ్ధోష్ణభోజనము అనువానివలన శమించును.

పైత్తశూలలక్షణము

తృష్ణార్ఛా స్వేద రుక్ఛోషా నాభి వస్తిషు వేదనా,
మధ్యాహ్నే చార్ధరాత్రే చ శూలం పైత్తాధికం భవేత్. 70
స్వాదుశీతలమిష్టాన్నై శ్శమ శ్శీతాగమే భవేత్, (ఆయుర్వేదే)

తా. దప్పి, మూర్ఛ, చెమట, పీడ, శోష గలుగుట, నాభి, పొత్తికడుపు అనువానియందు శూలించుట, మధ్యాహ్నకాలము, అర్ధరాత్రి. చకారమువలన అన్నము జీర్ణమయ్యెడికాలము, శరత్కాలము-వీనియందు మిక్కుటముగ శూలగలుగుట-ఈలక్షణ

ములుగలది పిత్తజశూల యని దెలియవలయును. ఇది రుచికరమై శీతకరమైన పదార్థసేవన వలన, మృష్టాన్నసేవనవలన, మఱియు శీతకాలమునందు శమించును.

శ్లేష్మజశూలలక్షణము

శ్వాసశ్చ కాస హృల్లాసౌ శూలం సూర్యోదయే ఘనమ్. 71
వసంతే శిశిరే భుక్తే దూష్యతే కఫజం విదు, (చరకే)

తా. ఉబ్బసము, దగ్గు, ఓకరింతలు గలుగుట, సూర్యోదయకాలమున మిక్కుటముగ శూలించుట, వసంత, శిశిరఋతువులయందును, భోజనానంతరమును మిక్కుటముగ ప్రకోపించుట- ఈలక్షణములుగలది శ్లేష్మజశూల యని తెలియవలయును.

ద్వంద్వ, త్రిదోషశూలలక్షణము

మిశ్రితం ద్వంద్వజం జ్ఞేయం కష్టసాధ్యం క్వచిద్భవేత్. 72
త్రిభిశ్చ లక్షణైర్యుక్త మసాధ్యం సాన్నిపాతికం,

తా. రెండేసిదోషలక్షణములం గలది ద్వంద్వశూలయనియు, మూడుదోషలక్షణములంగలది సన్నిపాతశూలయనియు తెలియవలయును. (మఱియు "ఏకదోషోత్థితస్సాధ్యః"ఇత్యాది గ్రంథాంతరవచనమువలన ఏకదోషమువలన జనించినశూల సాధ్యంబులు.) రెండుదోషములవలన గలిగినశూల కష్టసాధ్యంబులు. సన్నిపాతమువలన జనించినశూల అసాధ్యంబులు.

శూలోత్పత్తిస్థానములు

వాతాత్మకం వస్తిగతం వదంతి పిత్తాత్మకం చాపివదంతి నాభ్యాం,
హృత్పార్శ్వకుక్షౌ కఫసన్నివిష్టం సర్వేషు దేశేషు చ సన్నిపాతాత్.
(గ్రంథాంతరే)

తా. పొత్తికడుపునందు వాతజశూలయు, నాభియందు పిత్తజశూలయు, ఱొమ్ము పార్శ్వములు, కుక్షి అనువానియందు శ్లేష్మజశూలయు, పూర్వోక్తసర్వప్రదేశములయందు సన్నిపాతశూలయు జనించును.

ఆమశూలలక్షణము

కఫశూలే యథాచిహ్నం తథాటోపస్య వర్ధనం,
ఆనాహశ్చ ప్రసేకశ్చ హ్యామశూలస్య లక్షణమ్. (నిత్యనాథీయే)

తా. శ్లేష్మశూలలక్షణయుక్తంబైయుండుట, మిక్కుటముగ కడుపులో గుడగుడ శబ్దము, కడుపుబ్బరము (చకారమువలన వాంతి, ఓకరింతలు, జడత్వము, నిశ్చలత్వము) గలుగుట, నోటియందు జొల్లుగారుట-ఈలక్షణములుగలది ఆమశూలయని దెలియవలయును.

పరిణామశూలలక్షణము

భుక్తే జీర్యతి యచ్ఛూలం తదేవ పరిణామజం,
వాతపిత్తకఫాధిక్యం విజ్ఞేయం పూర్వలక్షణైః. (పూజ్యపాదీయే)

తా. భుజించినయన్నము జీర్ణంబగునపుడు గలిగెడిశూల పరిణామశూల యనం బడును. దీనియందలి వాత, పిత్త, శ్లేష్మాధిక్యములను పూర్వోక్తవాతాది శూలలయొక్క లక్షణములవలన దెలియవలయును.

మృత్యుశూలలక్షణము

వాతజం శ్రవణే రక్తం నేత్రాబ్జే చ హారిద్రతా,
భ్రమో మూర్ఛా హ్యనిద్రత్వ మతిమూత్రం చ మృత్యుకే. 76
(ఆయుర్వేదే)

తా. శరీరమున నొప్పి మొదలగువాతోపద్రవములు గలుగుట, చెవిలో నెత్తురు గారుట, కన్నులు పచ్చనగుట, తబ్బిబ్బులాడుట, మూర్ఛగలుగుట, నిదురబట్టకుండుట, మూత్రం బధికముగ వెడలుట-ఈలక్షణములుగలది మృత్యుశూలయని తెలియవలయును. (ఇవియ ఎనిమిదివిధములైనశూలలు)

పక్తిశూలలక్షణము

వేదనాతితృషా మూర్ఛా హ్యానాహో గౌరవారుచీ,
కాసశ్వాసౌచ హిక్కా చ *పక్తిశూలస్యలక్షణమ్. (మతాంతరే)

తా. శరీరమున వేదనగలుగుట, కడుదప్పి మూర్ఛ, కడుపుబ్బరము, జడత్వము, అరుచి, కాసశ్వాసములు, ఎక్కిళ్లుగలుగుట, ఈలక్షణములు గలది పక్తిశూల యని తెలియవలయును.

శూలోత్పత్తిస్థానములు

వాతాశ్రయేవాతజశూలజన్మ నాభౌచపిత్తప్రభవంసవాహం,
వక్షస్థలేస్యాత్కఫజస్య జన్మశూలస్య చిహ్నం ప్రవదంతి వైద్యాః.
(రసరత్నాకరే)

తా. వాతశూల వాతస్థానము నాశ్రయించి జనించును. పిత్తశూల బొడ్డునాశ్రయించి తాపముతో గూడియుండును. శ్లేష్మశూల ఱొమ్ము నాశ్రయించి జనించును.

ద్వంద్వశూలోత్పత్తిస్థానములు

వస్తౌ హృత్పార్శ్వ పృష్ఠేషు సశూలః కఫవాతికః,
కుక్షౌ హృన్నాభిపార్శ్వేషు సశూలః కఫపైత్తికః. 79
దాహ జ్వరకరో ఘోరో విజ్ఞేయో వాతపైత్తికః,

---

* శూలస్యోపద్రవాః స్మృతాః

తా. వస్తి, బొడ్డు, పార్శ్వములు, వీఁపు అనువానియందు శ్లేష్మవాతద్వంద్వములవలన శూల జనించును. కుక్షి, హృదయము, నాభి, పార్శ్వము అనువానియందు శ్లేష్మపిత్తద్వంద్వమువలన శూల జనించును. వస్తి, నాభి అనువానియందు దాహ, జ్వరయుక్తంబై భయంకరమైన శూల వాతపిత్తమువలన జనించును.

—— శూలసాధ్యాసాధ్యములు ——

ఏకదోషోత్థితస్సాధ్యః కృచ్ఛ్రసాధ్యో ద్విదోషజః. 80
సర్వదోషోత్థితో ఘోర స్త్వసాధ్యో భూర్యుపద్రవః,
సర్వేష్వేతేషుశూలేషు హ్యామజంచాతిదారుణమ్. (భేషజకల్పే)

తా. ఏకదోషమువలన జనించినశూల సాధ్యంబులు. ద్వంద్వదోషమువలన జనించిన శూల కష్టసాధ్యంబులు. త్రిదోషమువలన జనించిన భయంకరమైన "శ్లో. వేదనాతితృషామూర్ఛాహ్వానాహోగౌరవారుచీ, కాసశ్శ్వాసశ్చహిక్కాచ శూలస్యోపద్రవాస్స్మృతాః." అనఁగా వేదన, కడుదప్పి, మూర్ఛ, కడుఁపుబ్బరము, జడత్వము, అరుచి, శ్వాస కాసములు, ఎక్కిళ్ళు అన పలువిధములైన యుపద్రవములతోఁగూడియుండు శూలలు అసాధ్యంబులు. మఱియు సర్వశూలలలో ఆమశూల కడు నసాధ్యంబులు.

—— వాతశూలలకు ఉదయభాస్కరరసము ——

భస్మసూతం మృతంచాభ్రం శిలా గంధక తాళకం,
హింగుకం కుష్ఠ ముస్తం చ తుల్యం చూర్ణం విభావయేత్. 82
స్నుహ్యర్కత్రస్య నిర్గుండీ [1]మహారాష్ట్రీద్రవైః పృథక్,
ప్రతిద్రావైర్దినం భావ్యం శుష్కం తద్గోళకీకృతమ్. 83
వస్త్రే బధ్వా మృదా లేప్యం శుష్కంకృత్వా పుటే పచేత్,
[2]చతుర్యామార్ధమాత్రేషు తమాదాయ విచూర్ణయేత్. 84
[3]గుంజాష్టఘృతశుంఠిభ్యాం లేహ్యశ్చోదయభాస్కరః,
వాతశూలప్రశాంత్యర్థం తిలక్షారం [4]సకుష్ఠకమ్. 85
మధునా లేహయేచ్చానుమూలం వా కాకతుండజం,
పంచకోలాభయాక్వాథం పిప్పలీ చూర్ణసంయుతమ్. 86
పటుఃకటుర్వారుశూలేషు మందాగ్నౌ చ విశేషతః,
సదేయస్స్వష్టలవణో గుల్మే చ మలబంధనే. 87
తైలయుక్తశ్చ సర్వేషు వాతశూలం చ నశ్యతి, (ఆయుర్వేదే)

---

1 మహారాష్ట్రా. 2 చతుర్థాబస్తమాత్రేణ. 3 ద్వేగుంజే. 4 సకర్షకమ్.

తా. రసభస్మము, అభ్రకభస్మము, శుద్ధిచేసిన శిలాజీత్తు, శుద్ధిచేసిన గంధకము, శుద్ధిచేసిన తాళకము, ఇంగువ, కంకుష్ఠము, తుంగముస్తెలు-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి చూర్ణముచేసి బొంతజెముడుపాలు, ఉమ్మెత్త, వావిలి, పెద్దములక అనువానిరసములలో ప్రతిదానిచే నొక్కొకదినము భావనజేసి ఎండించి ముద్దచేసి దాసిపై బట్టజుట్టి మన్నుపూసి యెండించి మూకుళ్ళలో నునిచి చీలమన్ను లేపనముజేసి పాకమైనను జేయవలయును. లేక కుప్పెలో నునిచి ౪౸ ఝాముపఱకు పుటమైనను వేయవలయును. ఇటుల జేసినపిదప దానినిదీసి చూర్ణముజేసి ౨ గురిగింజలయెత్తును నెయ్యి, శొంఠి అనువాని యనుపానముతోగాని, కర్షప్రమాణము నువ్వులక్షారము, చెంగల్వకోష్టు-వీనిని తేనెలో గలిపి యీయనుపానముతోగాని, లేక ఎఱ్ఱగురిజవేరు చూర్ణానుపానముతోగాని, లేక పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శొంఠి, కరక్కాయ అనువానికషాయములో పిప్పలిచూర్ణము గలిపిగాని సేవించిన వాతశూల హరించును. మఱియు పైయౌషధమును సైంధవలవణానుపానముతో సేవించిన నడుము, తొడ అనువానియందలి శూల, అగ్నిమాంద్యము వీనిని విశేషముగ హరింపజేయును. మఱియు దీని నువ్వులో గలిపి సేవించిన వాతగుల్మము, మలబద్ధము వీనిని హరింపజేయును. నూనెతో సేవించిన సర్వాంగ వాతశూలల హరింపజేయును. (మఱియు దీనినే తుని, ప్రతితుని, అష్ఠీల, ప్రత్యష్ఠీల అనురోగములయందును సేవింపందగును.)

శూలదావానలరసము

చించాక్షార శ్శుద్ధశంఖచూర్ణం లవణపంచకమ్. 88
క్షారః పంచాగ్నిసంభూతః పృథగర్ధపలాన్వితః,
మరీచం మాగధీ శుంఠీ హింగుచ ద్విపలం తథా. 89
పారదం గంధకం తామ్రం విషంచార్ధపలం పృథక్,
సర్వం జంబీరనీరేణ మర్ద్యం తద్దివసత్రయమ్. 90
కోలప్రమాణాం వటికాం పంచగవ్యఘృతాన్వితం,
లేహయే చ్ఛూలశాంత్యర్థం ఘృతాన్నం భోజనం తథా. 91
లశునక్వథితం దేయం దధ్యాజ్యం గవ్యమేవవా,
పథ్యం నిత్యం ప్రయుంజీత సర్వశూలనిబర్హణమ్. 92
హృచ్ఛూలం పార్శ్వశూలంచా జీర్ణశూలం చ గుల్మజం,
అనాహ ప్లీహ ముదర మశ్మరీ శర్కరాపహః. 93
క్షయంచైవ న సందేహో సేవయే ద్వ్యాధిహారకః,
శూలదావానలో నామ్నా పూజ్యపాదేన భాషితః. 94

(మాధవనిదానే)

తా. చింతక్షారము, శుద్ధిజేసిన శంఖభస్మము, పంచలవణములు, పంచాగ్నులక్షారము- ఇవి దినుసుకు ౪ పలము, త్రికటుకములు, ఇంగువ-ఇవి దినుసుకు ౨ పలములు, శుద్ధిజేసిన రసము, శుద్ధిజేసిన గంధకము, తామ్రభస్మము, శుద్ధిజేసిన నాభి-ఇవి దినుసుకు ౪ పలము-ఇటుల వీనినెల్ల ఖల్వములో నునిచి నిమ్మపండ్లరసముతో మూడుదినములు మర్దించి రేగుపండంత మాత్రలుజేసి *పంచగవ్యముతోగాని, ఘృతముతోగాని సేవించిన సర్వశూలలు, ఆమ్లశూల, పార్శ్వశూల, అజీర్ణశూల, గుల్మములు, కడుపుబ్బరము, ప్లీహరోగము, ఉదరములు, శర్కరాశ్మరి, క్షయము-వీనిని నిస్సంశయముగ హరింపజేయును. పథ్యము ప్రతిదినము సేలివంటకమును, వెల్లుల్లిపాయలకషాయమును, మేకపెరుగునుగాని లేక ఆవు పెరుగునుగాని సేవింపవలయును.

శూలకుఠారరసము

టంకణం పారదం గంధం త్రిఫలా వ్యోష తాళకం,
విషం తామ్రం చ నేపాళం భృంగస్వరసమర్దితమ్. 95
ద్విగుంజమాత్రా వటికా మరిచే నార్ద్రికేణ వా,
సర్వశూలకుఠారోఽయం విష్ణుచక్రమివాసురాన్. (శారీగే.

తా. వెలిగారము, శుద్ధిచేసిన రసము, శుద్ధిచేసిన గంధకము, త్రిఫలములు, త్రికటుకములు, శుద్ధిజేసిన తాళకము, శుద్ధిజేసిన నాభి, తామ్రభస్మము, శుద్ధిజేసిన నేపాళములు- వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి గుంటగలగరాకురసముతో మర్దించి రెండుగుం గింజలంత మాత్రలుజేసి యందొకదానిని మిరియపుచూర్ణముతోగాని, లేక అల్లపురసముతోగాని సేవించిన "విష్ణుచక్ర మసురుల నాశనము జేయుభంగి" సర్వశూలల హరింపజేయును.

పైత్తశూలలకు ముస్తాదిమండూరము

మండూరం చూర్ణితం కృత్వా ముస్తా బదరమూలకం,
కణా శుంఠీ యవక్షారం పంచానాం సమచూర్ణకమ్. 9
చూర్ణతుల్యం చ మండూరం గోమూత్రాష్టగుణం భవేత్,
తత్తుల్యంచ గవాంక్షీరం పచే న్మృద్వగ్నినా శనైః. 9
పిండితం కోలమాత్రం తు భక్షయే చ్ఛూలనుద్భవేత్,
ప్రాతర్మధ్యాహ్న రాత్రౌ చ భక్షయే ద్వటికాత్రయమ్. 9
మాంసం పిష్టం చ గుర్వన్నం మాషాదీంశ్చ వివర్జయేత్,
(రసరత్నాకరే

* పంచగవ్య మన గోమయము, గోమూత్రము, పాలు, పెరుగు, నెయ్యి.

తా. తుంగముస్తెలు, రేగువేరు, పిప్పలి, శొంఠి, యవక్షారము - వీనిని సమభాగములుగ చూర్ణముచేసి దానికిసమముగ మండూరచూర్ణమును గలిపి ఎనిమిదింతలు గోమూత్రము, గోమూత్రమునకు సమముగ ఆవుపాలుపోసి మృద్వగ్నితో మెల్లగ వండి రేగుగింజలంతమాత్రలు చేసి ప్రాతఃకాలమున, మధ్యాహ్నకాలమున, రాత్రికాలమున మూడు మాత్రలు సేవింపుచుండిన శూలలు హరించును. సర్వశూలలయందు మాంసము, పిండివంటకములు, జడాన్నము, మినుములు మొదలగువాని వర్జింపవలయును.

కుబేరాక్షాదిచూర్ణము

ధనదనయనమజ్జా టంకణై ర్హింగు సింధూ
రుచక మరిచ శుంఠీ దీప్య పథ్యా కణానాం,
క్రమశఇతిచ వృద్ధం చూర్ణ ముష్ణాంబునాచ
జనయతి జఠరాగ్నిం సర్వశూలం నిహంతి. (సిందూరమణిదర్పణే)

తా. గచ్చపలుకులు, వెలిగారము, ఇంగువ, సైంధవలవణము, మాదీఫలము, మిరియాలు, శొంఠి, ఓమము, కరక్కాయ, పిప్పళ్ళు - వీనిని క్రమముగ హెచ్చించి చూర్ణము చేసి నాలుగుమాడలయెత్తును ఉష్ణోదకముతో సేవించిన సర్వశూలల హరింపం జేయుటయే గాక అగ్నిదీపనమును సహా గలుగం జేయును.

గోమూత్రమండూరము

గోమూత్రసిద్ధం మండూరం త్రిఫలాచూర్ణసంయుతం,
విలిహ్యా న్మధుసర్పిర్భ్యాం శూలం హంతి త్రిదోషజమ్. 101

తా గోమూత్రయుక్తముగ గాచి సిద్ధముజేయఁబడిన మండూరమునకు సమముగ త్రిఫలచూర్ణమునుగలిపి తేనెతోగాని, లేక నేతితోగాని సేవించిన త్రిదోషజశూల హరించును.

శ్లేష్మశూలలకు శూలసింహవటికములు

విషాకర్షం వచాకర్షం త్రికటు త్రిఫలాచ షట్,
భార్గీ ముస్తా విడంగానాం ప్రతికర్షం చ *చూర్ణయేత్. 102
గుడేన సర్వతుల్యేన గుటికా చణమాత్రకా,
శూల సింహప్రయోగోఽయం కఫశూలహరం భవేత్. 103
(ఆయుర్వేదే)

తా. అతివస, వస, త్రికటుకములు, త్రిఫలములు, గంటుభారంగి, తుంగముస్తెలు, వాయువిడంగములు, చిత్రమూలము - వీనిని దినుసు కొక్కొక కర్షముచొప్పున దంచి

* చిత్రకమ్.

చూర్ణముజేసి దానికి సమముగ బెల్లము గలిపి మర్దించి శెనగలంతమాత్రలుజేసి సేవించిన శ్లేష్మముల హరించును.

ఆమశూలలకు షణ్ముఖరసము

[1]శుద్ధసూతం సమంగంధం సూతాంశం మృతతామ్రకం,
సౌవర్చలం చ సూతాంశం జంబీరై ర్దినసప్తకమ్. 104
మర్దయే దాతపే తీవ్రే రుద్ధ్వా లఘుపుటత్రయం,
దత్త్వాదాయ తు తచ్చూర్ణే సూతాంశం త్రికటుం క్షిపేత్. 105
షణ్ముఖోఽయం రసోనామ [2]త్రిగుంజ మామశూలజిత్,
ఏరండతైలం షడ్భాగం లశునస్య దశాష్టకమ్. 106
ఏకంహింగూ త్రిసింధూత్థం సర్వమేకత్ర మర్దయేత్,
త్రినిష్కం భక్షయే చ్చాను చామశూలప్రశాంతయే. 107
(మాధవనిదానే)

తా. శుద్ధిజేసిన రసము, శుద్ధిజేసిన గంధకము, తామ్రభస్మము, సౌవర్చలవణము వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి నిమ్మపండ్లరసముతో ౭ దినములు మర్దించి తీక్ష్ణమైన ఎండ నెండించి ప్రమిదెలలో నునిచి 3 లఘుపుటంబు లిడి చూర్ణముజేసి రసమునకు సమముగ త్రికటుకచూర్ణముగలిపి మూడుగురిగింజలయెత్తును భక్షించి వెంబడిగ ౧౮ భాగములు వెల్లుల్లిపాయలు, ౧ భాగము ఇంగువ, 3 భాగములు సైంధవలవణము - వీనిని మర్దించి మూడునిష్కములయెత్తు నుంటజేసి ౬ భాగము లాముదములో గలిపి త్రాగిన ఆమశూల హరించును.

పరిణామశూలలకు త్రివృతాదియోగము

త్రివృత్కణాభయాచూర్ణం సగుడం చోష్ణవారిణా,
జయే ద్దినముఖే సేవ్యం శూలం చ పరిణామజమ్. 108

తా. తెగడ, పిప్పళ్ళు, కరకపప్పు వీనిని చూర్ణముజేసి ప్రాతబెల్లము గలిపి యుష్ణోదకముతో నుదయమున సేవించిన పరిణామశూల హరించును.

సర్వశూలలకు సర్వేశ్వరవటికములు

విశ్వ మేరండతైలేన హింగు సౌవర్చలాన్వితం,
మృతసూతకసంయుక్తం భక్షితం సర్వశూలహా. 109
పక్తిశూలం తథైవాన్న ద్రవశూలం చ సర్వశః, (మాధవనిదానే)

తా. శొంఠి, ఇంగువ, సౌవర్చలవణము, రసభస్మము - వీనిని సమభాగములుగ

1 సూతంగంధం సమంశుద్ధం. 2 త్రిగుంజం సర్వశూలజిత్.

ఖల్వములో నునిచి ఆముదముతో మర్దించి వల్లప్రమాణమంత మాత్రలుజేసి ఒకమండలము సేవించిన పక్తిశూల, అన్నద్రవశూల మొదలగు సర్వశూలల హరింపజేయును.

మృత్యుశూలకు క్షారయోగము

వంధ్యా లాంగలికామూలం శంఖం చ ద్విగుణం తయోః. 110
త్రయాణాం భావయేచ్చూర్ణం త్ర్యహం జంబీరజద్రవైః,
రుద్ధ్వా గజపుటే పాచ్యం తత్క్షారం మరిచైర్ఘృతైః. 111
కర్షమాత్రం పిబేచ్ఛూలా త్తత్క్షణా న్ముక్తి మాప్నుయాత్,
(మాధవనిదానే)

తా. గొడ్డుకాకరగడ్డ, చన్నచర్లగడ్డ-ఇవి సమభాగములు, శంఖచూర్ణము ౨ భాగములు-ఇటుల వానిని ఖల్వములో నునిచి నిమ్మపండ్లరసముతో ౩ దినములు భావనజేసి మూకుటిలో నునిచి చీలమన్ను లేపనముజేసి గజపుటం బిడిన యది క్షారంబగును. దానిలో కర్షప్రమాణమును మిరియపుచూర్ణము, నెయ్యి అనువానియనుపానముతోడ సేవించిన మృత్యుశూల తక్షణమున హరించును.

సర్వశూలలకు వైశ్వానరవటికములు

సైంధవం నాగరం ముస్తా నవభాగం పృథక్పృథక్. 112
ప్రత్యేకం లశునం హింగు కుబేరాక్షి త్రయంత్రయం,
ఏకాంశం భస్మసూతం చ తైలేనైరండజేన చ. 113
క్వాథితం సర్వశూలఘ్నం ప్లీహాఘ్నో వైశ్వానరో భవేత్,

తా. సైంధవలవణము, శొంఠి, తుంగముస్తెలు-ఇవి దినుసుకు ౯ భాగములు, వెల్లుల్లి, ఇంగువ, గచ్చపలుకులు-ఇవి దినుసుకు మూడుభాగములు, రసభస్మము ౧ భాగము-ఇటుల వీనినెల్ల ఖల్వములో నునిచి చూర్ణముజేసి ఆముదములో గలిపి వండి మాత్రలుజేసి శక్త్యనుగుణ్యముగ సేవించిన (గుల్మము) సర్వశూలలు, ప్లీహము వీనిని హరింపజేయును.

శూలాదులకు గజకేసరీరసము

శుద్ధసూతం ద్విధాగంధం యామైకం మర్దయే ద్దృఢమ్. 114
ద్వయోస్తుల్యం శుద్ధతామ్రం సంపుటే తన్నిరోధయేత్,
ఊర్ధ్వాధో లవణం దత్వా మృద్భాండే ధారయే ద్భిషక్. 115
తతో గజపుటే పక్త్వా స్వాంగశీతం సముద్ధరేత్,
సంపుటం చూర్ణయే త్సూక్ష్మం పర్ణఖండే ద్విగుంజకమ్. 116
భక్షయే త్సర్వశూలార్తో హింగు శుంఠీ సజీరకం,

వచా మరిచజం చూర్ణం కర్ష ముష్ణజలైః పిబేత్. 117
అసాధ్యం నాశయేచ్ఛూలం రసోఽయం గజకేసరీ, (సిద్ధరసార్ణవే)

తా. శుద్ధిజేసినరసము ౧ భాగము. శుద్ధిజేసిన గంధకము ౨ భాగములు-ఇటుల వీనిని ఖల్వములో నునిచి యొకఝాము బాగుగ మర్దించి దీనిని మూడుభాగములు శుద్ధిజేయఁబడిన తామ్రపుడబ్బిలో నునిచి దానిపైమూసి యొకకుండయడుగున సగమువఱకు నుప్పుపోసి దానిమధ్యమున పైతామ్రపుడబ్బినునిచి మరల దానిపై యుప్పుపోసి మూతిని మూసి చీలమన్ను లేపనముజేసి గజపుటంబిడి సాంగశీతలమునదీసి డబ్బితోడ సూక్ష్మముగ చూర్ణముజేసి రెండుగురిగింజలయెత్తును తమలపాకులో నునిచి భక్షించి వెంబడిగ ఇంగువ, శొంఠి, జీలకఱ్ఱ, వస, మిరియాలు అనువానిచూర్ణములో కర్షప్రమాణమును ఉష్ణోదకములో గలిపి త్రాగిన సర్వశూలలు, అసాధ్యమైనశూలలు వీనిని హరింపంజేయును.

శూలారిరసము

రస గంధం సమం కృత్వా తామ్రం తుల్యం నియోజయేత్. 118
మరీచం నాగరం హింగు వచాజాజ్యగ్నిమూలకం,
మార్కవస్వరసేనైవ దినం సూక్ష్మం విమర్దయేత్. 119
బదరాస్థిప్రమాణేన వటికాః కారయే ద్భిషక్,
శూలం గుల్మ ముదావర్తం వాతరోగం నిహంతి చ. 120
రసశ్శూలారిరిత్యేష వహ్నిమాంద్యనిషూదనః,

తా. శుద్ధిచేసిన రసము, శుద్ధిచేసిన గంధకము, తామ్రభస్మము, మిరియాలు, శొంఠి, ఇంగువ, వస, జాజికాయలు, చిత్రమూలము-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి గుంటగలగరాకురసములో నొకదినము బాగుగ మర్దించి రేగుపండంతమాత్రలుచేసి ఆరు మాసములు సేవింపుచుండిన సర్వశూలలు, గుల్మములు, ఉదావర్తము, వాతరోగములు, అగ్నిమాంద్యము వీనిని హరింపంజేయును.

శూలాంతకరసము

మృణాల చందనం యష్టి గుళూచీ వాలుకం తథా. 121
ఏతత్సర్వం సమంచూర్ణం చూర్ణాంశం శర్కరాం క్షిపేత్,
సిందూరం వల్లమాత్రేణ తండులోదకపానతః. 122
పైత్తశూల విదాహశ్చ సర్వశూలం ప్రశామ్యతి, (నిత్యనాథీయే)

తా. తామరతూండ్లు, శ్రీగంధము, యష్టిమధుకము, తిప్పతీఁగె, కూతురుబుడమ వీనిని సమభాగములుగ చూర్ణముచేసి దీనికి సమముగ పంచదారగలిపి వల్లప్రమాణమును సిందూరయుక్తముగ గడుగుతో సేవించిన పైత్తశూల, తాపము, శర్వశూలలు హరించును.

ప్రక్కశూలచికిత్స

౧. ఇల్లిందయుత్తరేణుల, పల్లవరసమందు జాతిఫల జాపత్రుల్
వెల్లుల్లి భృంగి యేలకి, సుల్లభ మావాలు పక్కశూలలు మానున్.

తా. ఇల్లిందకొనలరసము నాటాకు, ఉత్తరేణుకొనలరసము నాటాకు, జాజికాయ, జాపత్రి, వెల్లుల్లి, గుంటగలగర, ఏలకులు, లవంగములు, ఆవాలు-వీనిని నూరి మూడుపూటలు త్రాగిన ప్రక్కశూల హరించును.

సర్వశూలలకు గజాంకుశము

నిష్కత్రయం శుద్ధసూతం ద్వినిష్కం శుద్ధటంకణమ్. 123
గంధకం పంచనిష్కంచా ప్యేకనిష్కంచ ముస్తకం,
చతుర్నిష్కం చ నేపాళం తత్సమం మృతతామ్రకమ్. 124
సర్వతుల్యం తిలక్షారం మృతామ్ల క్షారచిత్రకం,
తద్వత్పలాశకక్షారం షణ్ణిష్కం త్ర్యూష సైంధవమ్. 125
యవక్షారం ద్వినిష్కం చ బిడా సౌవర్చ కాచకం,
సముద్రలవణం చైవ పిప్పలీ చ త్రినిష్కకమ్. 126
చిత్రమూలరసైర్యుక్తం దినైకం చ విమర్దయేత్,
సప్తధా చణకక్షార మార్ద్రికద్రవమర్దితమ్. 127
ద్విగుంజాం వటికాం ఖాదే దార్ద్రికస్య చ వారిణా,
గుల్మాష్ఠీలా ప్లీహ శూల ప్రత్యష్ఠీలా తునీ ద్వయమ్. 128
ఉదరం సప్తవృద్ధిం చ శోభ పాండ్వామయం తథా,
సర్వరోగాన్ హరేచ్ఛీఘ్రం రసశ్శూలగజాంకుశః. (ఆయుర్వేదే)

తా. శుద్ధిచేసిన రసము 3 నిష్కములు, శుద్ధిచేసిన వెలిగారము ౨ నిష్కములు, శుద్ధిచేసిన గంధకము ౫ నిష్కములు, తుంగముస్తెలు ౧ నిష్కము, శుద్ధిచేసిన నేపాళములు ౪ నిష్కములు, తామ్రభస్మము ౪ నిష్కములు, నువ్వులక్షారము ౧౫ నిష్కములు, చింతక్షారము, చిత్రమూలక్షారము, మోదుగక్షారము-ఇవి దినుసుకు ౬ నిష్కములు, త్రికటుకములు, సైంధవలవణము, యవక్షారము-ఇవి దినుసుకు ౨ నిష్కములు, బిడాలవణము, సౌవర్చలవణము, కాచలవణము, సముద్రలవణము, పిప్పళ్లు-ఇవి దినుసుకు 3 నిష్కములు, సెనగక్షారము ౭ నిష్కములు-ఇటుల వీనినెల్ల ఖల్వములో నునిచి చిత్రమూల రసముతో నొకదినము మర్దించి పిదప అల్లపురసముతో మర్దించి రెండు గురిగింజలంత మాత్రలుచేసి యందొకదానిని అల్లపురసముతో మూడుమండలములు సేవించిన పంచ

గుల్మములు, అష్ఠీలము, ప్లీహము, అష్టశూలలు, ప్రత్యష్ఠీలము, తుని, ప్రతితుని, ఉదరము, సప్తవృద్ధులు, శోఫ, పాండువు మొదలగు సర్వరోగముల శీఘ్రముగ హరింపంజేయును. (శూల, గుల్మనివారణార్థంబై మహాదగ్నికుమారమును సేవింపవలయును. పైఁజెప్పఁబడిన యౌషధములవలన శూలగుల్మములు నివర్తింపకుండిన ఇకఁ జెప్పంబడు శంఖద్రావకమును సేవింపవలయును.

శంఖద్రావకము

త్రిక్షారం పంచలవణం పటికీ సురకారకం,
కాసీసం నవసారం చ తిలచించాపమార్గకమ్. 130
ఏతాని సమభాగాని ఘటీమాత్రం విమర్దయేత్,
పాచయే న్మద్యయంత్రేణ మృదువహ్నా తథా భిషక్. 131
శంఖద్రావరసో నామ సర్వశూల వినాశకృత్,
పంచకాసా౯ పంచగుల్మా౯ క్షయకాసా౯ వినాశయేత్. 132
మన్యాస్తంభం కంఠరోగం హృద్రోగం సర్వశూలజిత్,
అగ్నిం చ కురుతే దీప్తం తేజోవర్ణబలప్రదః. (ఆయుర్వేదే

తా. సర్జక్షారము, యవక్షారము, టంకణక్షారము, పంచలవణములు (అనగా సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, కాంచలవణము, మంచిలవణము) పటిక, సురాకారము, కాసీసము, నవాసారము, నువ్వులక్షారము, చింతక్షారము, ఉత్తరేణుక్షారము-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి యొకఝాము మర్దించి కుండలో బోసి దళముగ చీలమన్నుబూసి మునుపటివలెనే సారాయిబట్టిని తగిలించి మృద్వగ్నితో వండిన శంఖద్రావకము సిద్ధంబగును. దానిలో నరతులమును ఓమపుపొట్టులో గలిపి దంతములకు తగులక అంగిటిలో వేసుకొని (ఆరుమాసములవఱకు) మ్రింగుచుండిన పంచకాసములు, పంచగుల్మములు, క్షయకాసము, మన్యాస్తంభము, కంఠరోగము, హృద్రోగము, సర్వశూలలు-వీనిని హరింపంజేసి అగ్నిదీపనము, తేజస్సు, వర్ణము, బలము అను వానిని సహా గలుగంజేయును.

మహాశంఖద్రావకము

రంభా చించాగ్నిభూపీలు కేతక్యపి తథైవ చ,
సాల కాలం చ భూధాత్రీ శిగ్రుమూల హరిప్రియమ్. 1[illegible]
శరపుంఖీ చ నీలీ చ తిలకాష్ఠం చ బర్బరా,
అజ్ఞునవ్వాయ దారూచా వ్యర్క శల్యపునర్నవమ్. 1[illegible]
నిర్దిష్టా వింశతిః క్షారా శ్శంఖద్రావం సుపాచయేత్,
క్షారాశ్చ వింశతిః ప్రోక్తా లవణానాం చ పంచకమ్. 1[illegible]

పటకీ నవసారంచ క్షారద్వయ త్రిటంకణం,
తుత్థత్రయం శిలా తాళం గంధకం సజ్జకారకమ్. 137
పాషాణంచ తు కాసీసం మూత్రవర్గం తథైవచ,
భూక్షారం గృహధూమాఖ్యం సర్వం సంస్థాప్యయే త్సమమ్. 138
ఆమ్లవర్గై స్తథా మాసం భావయేచ్చ ముహుర్ముహుః,
తేజోయంత్రే విధానేన పాకసిద్ధిం విచక్షణః. 139
మూత్రవర్గంచ తోయాభం వరాటీ శంఖకం ద్రవేత్,
పారదేన చ సంయుక్తం వాతరోగే చ యోజయేత్. 140
గుల్మద్వాదశకం హంతి హ్యుదరాణి తథైవచ,
శీతజ్వరం పురాణం చ శోభం సర్వాంగమారుతమ్. 141
ప్రమేహాన్ వింశతిం హంతి మూత్రకృచ్ఛ్రం తథైవచ,
గజవాజినరాణాంచ పశుపక్షిమృగేషు చ. 142
సర్వరోగహరం చైత త్కాశ్యపేన చ భాషితం,
శంఖద్రావమిదం నామ్నా సర్వరోగేషు శస్యతే. (మాధవనిదానే)

తా. అరటిపట్ట, చింతచెక్క, చిత్రమూలము, ముచ్చతుమికి, మొగిలి, ఏపిచెక్క, కలిగొట్టు, నేలయుసిరిక, మునగవేరు, కణిపిచెక్క, ములువెంపలి, నీలి, నువ్వులదంటు, వాయింట, ఏరుమద్ది, నల్లమద్ది, దేవదారు, జిల్లేడు, ఉత్తరేణు, గలిజేరు అనువాని క్షారములు, పంచలవణములు, పటిక, నవాసారము, యవక్షారము, సర్జక్షారము, వెలిగారము, సురాకారము, గురిజాకారము, శుద్ధిజేసినమైలుతుత్థము, శుద్ధిజేసిన పాలతుత్థము, శుద్ధిజేసిన కఫరితుత్థము, శుద్ధిజేసిన రక్తమణిశిల, శుద్ధిజేసిన తాళకము, శుద్ధిజేసిన గంధకము, సబ్బు, పాషాణము, అన్నభేది,*మూత్రవర్గులో చెప్పఁబడిన ౭ విధమూత్రములు, చౌటిక్షారము, కరుధూపము-వీనినెల్ల సమభాగములు గ్రహించి ఆమ్లవర్గముతో నొకమాసమువఱకు పలుమారు భావనజేసి తేజోయంత్రమునం దునిచి వండిన మూత్రవర్గతుల్యంబై నీరువలె నుండు శంఖద్రావక మొదుసును. అందు గవ్వల, శంఖములవేసిన ద్రవించును. ఆశంఖద్రావకములో శుద్ధిజేసినరసమునుగలిపి సేవించిన వాతరోగములును, ఓమపుపొట్టుగలిపి సేవించిన ౧౨ విధములయిన గుల్మములును, పన్నెండుఉదరములును, శీతజ్వరములును, పురాణజ్వరశోఫలును, సర్వాంగవాతములును, వింశతిమేహములును, మూత్రకృఛ్రములును హరించును. ఇది ఏనుఁగులకు, గుఱ్ఱములకు, నరులకు, పశువులకు, పక్షులకు, మృగములకు గలుగు సర్వరోగముల హరింపంజేయు నని కశ్యపమహర్షి

* ఆవు, అశ్వము, మేక, ఏనుగు, గాడిదె, ఒంటె, నరుఁడు వీనిమూత్రములు.

వచించెను. (తెల్లనిచవుడును ఉప్పుగవండి అందొకతులములో అరతులము సురాకారము, పావుసేరు ఉదకము గలిపి త్రాగిన ఉమిసేవాంతులు, గుల్మశూలలు హరించును. ఈశంఖ ద్రావకము సర్వరోగములయందు కడు ప్రశస్తంబు.

గుల్మాదులయందు పథ్యము

కుళత్థ వాస్తు బృహతీ సపటోల పునర్నవం,
పక్వకూశ్మాండ కతక మిసి హింగు సజీరకమ్. 142
గవ్యం తక్రం పృశ్నికాళి ముండీ నారంగ బిల్వకం,
ప్లీహాష్ఠీలోదరానాహ గుల్మ విద్రధిమిత్రకమ్. (మాధవనిదానే)

తా. ఉలవకట్టు, (తోటకూర) చక్రవర్తికూర, పెద్దములక, చిన్నములక, పొట్ల కాయ, గలిజేరుకూర, ముదురుగుమ్ముడుకాయ, ఇండుపుకాయ, సదాపకూర, ఇంగువ, జీలకఱ్ఱ, ఆవుచల్ల, కోలపొన్న, బోడతరము, నారదబ్బకాయ, మారేడుపండు-ఇవి ప్లీహము, అష్ఠీలము, తుని, ప్రతితుని, ఉదరము, ఆనాహము, గుల్మశూల, విద్రధి అను వానియందు పథ్యకరంబులు.

గుల్మాదులయం దపథ్యము

నింబ ధాన్యాక నిష్పావశాలుకం పిష్టకైః కృతం,
సిత పిండాల పిణ్యాకం మాంసం నూతనసంభవమ్. 146
అలాబూ దధి చామ్లాని కఠినాని గురూణి చ,
ప్లీహాష్ఠీలోదరానాహ గుల్మవిద్రధిశత్రవః. 147

తా. వేపపండు, కొతిమెర్లు, అనుములు, తామర మొదలైనవానిగడ్డలు పిండి వంటకము, తెల్లనిచారకంద, తెలకపిండి, నవీనమాంసము, అనుగపుకాయ, పెఱుగు, పులుసు, కఠినద్రవ్యములు - ఇవి ప్లీహము, అష్ఠీలము (ప్రత్యష్ఠీలము), ఉదరము, ఆనాహము, గుల్మశూల, విద్రధి అనువానియం దపథ్యకరంబులు.

ఏ కో న విం శ ప్ర క ర ణ మ్.

వింశ ప్రకరణము

ఉన్మాదరోగనిదానలక్షణచికిత్సాదయః

శ్లో. భైరవం భైరవాకారం వీరం వీరేశ్వరం ప్రభుం,
రుద్రం రుద్రగణాధీశం వీరభద్ర మహాం భజే. 1

తా. భైరవుఁడనే పేరుగలవాఁడు, భయంకరస్వరూపుఁడు శూరుఁడు, వీరేశ్వరుఁడు, జగత్ప్రభువు, రుద్రుఁడు, రుద్రగణాధిపతి అగు వీరభద్రుని నేను భజించెదను.

శ్రీనీలకంఠవంశాబ్ధిచంద్రమా బసవాహ్వయః,
వక్ష్యామి వృషరాజీయ మహాం వైద్యశిఖామణిమ్. 2

తా. నీలకంఠవంశమనెడి క్షీరసముద్రమునకు చంద్రుఁడై బసవరాజని పేర్కొనంబడిన నేను వైద్యగ్రంథములలో కడుశ్రేష్ఠంబైన బసవరాజీయమను నీగ్రంథము యొక్క వింశప్రకరణమును వచింపుచున్నాఁడను.

అథాన్యత్సంప్రవక్ష్యామి సంక్షిప్తం సూక్తముత్తమం,
ఆయుర్వేదోపదేశేఽస్మి న్నున్మాదం తు నిగద్యతే. (ఆయుర్వేదే)

తా. ఆయుర్వేదమున జెప్పంబడినప్రకారము ఉన్మాదనిదానము సంక్షిప్తంబుగ వచియించెదను.

ఉన్మాదనిదానము

మదయంత్యుద్గతాదోషా యస్మాదున్మార్గమాశ్రితః,
మానసోఽయమతోవ్యాధి రున్మాదఇతి కథ్యతే. 4

తా. దోషములు వృద్ధింజెంది స్వమార్గమును విడనాడి అన్యమార్గముల (అనఁగా మనోవహాదమనుల) నాశ్రయించుటవలన మనస్సునందు భ్రమజనించి ఉన్మాద మనంబడు ఈరోగము మానసికదోషమువలన జనించును.

ఉన్మాదభేదంబులు

ఏకైకశ స్సర్వశశ్చ దోషైరత్యర్థమూర్ఛితైః,
మానసేన చ దుఃఖేన స పంచవిధ ఉచ్యతే. 5

విషాద్భవతి షష్ఠశ్చ యథాస్వం తత్ర భేషజం,
సచాప్రవృద్ధస్తరుణో మదసంజ్ఞాం బిభర్తి చ. 6

తా. వాత, పిత్త, శ్లేష్మములు ప్రత్యేకములుగ ప్రకోపించుటవలనగాని, లేక సన్నిపాతదోషమువలనగాని, లేక మానసికదుఃఖమువలనగాని, ఉన్మాదం బైదు విధంబు లగును,

మఱియు విషసంబంధమువలన ఆరవదియగు ఉన్మాదము జనించును. దీనియందు తగుమైన చికిత్సలం జేయవలయును. ఇవి యధికముగ వృద్ధింజెందక తరుణంబులైన మదమని వచించెదరు.

ఉన్మాదకారణము

చోరై ర్నరేంద్రపురుషైః కరిభి స్తథాన్యైః
విధ్వంసితస్య ధననాశకులక్షయైర్వా,
గాఢం క్షతి ర్మనసిజప్రహితోఽధికంవా
జాయేతచోత్కటతరో మనసో వికారః. 7

తా. చోరులు, రాజకీయపురుషులు, ఏనుగులు, పులి మొదలగు దుష్టజంతువులు అనువానివలనగాని, ధననాశకులక్షయమువలనగాని, మన్మథవికారమువలనగాని, అంతఃకరణమున బలమైన ఖేదము జనించి దానివలన బలిష్ఠమైన మనోవికారము జనించును.

ఉన్మాదకారణ, తత్సంప్రాప్తి

విరుద్ధదుష్టాశుచిభోజనాని ప్రధర్షణం దేవగురుద్విజానాం,
ఉన్మాదహేతుర్భయహర్షపూర్వో మనోభిఘాతో విషమాశ్చచేష్టాః.
తైరల్పసత్వస్యమలాఃప్రదుష్టా బుద్ధేర్నివాసంహృదయంప్రదూష్య,
స్రోతాంస్యధిష్ఠాయమనోవహాని ప్రమోహాయంత్యాశునరస్యచేతః.

తా. విరుద్ధదుష్టాన్నమును (అనఁగా విషయుక్తాన్నమును), అమంగళకరాన్నమును సేవించుట, దేవ గురు బ్రాహ్మణుల తిరస్కరించుట, భయము, సంతోషము అను వాని సంబంధమువలన మనసునందు తంద్రగలుగుట, విషమచేష్ట (అనఁగా వంకరగ నడుచుట, మాటలాడుట మొదలగునవి, బలవంతునితో యుద్ధముపలాడుట) - ఇవి మొదలగు కారణములవలన నల్పసత్వగుణముగల పురుషునియొక్క వాతాదిదోషములు ప్రకోపించి వృద్ధింజెంది బుద్ధికి స్థానముగ నుండుమనస్సును జెఱచి మనోవహస్రోతస్సులంజెంది అంతఃకరణమును మోహింపంజేయును.

ఉన్మాదస్వరూపము

ధీవిభ్రమస్సత్వపరిప్లవశ్చ పర్యాకులాదృష్టిరధీరతాచ,
అబద్ధవాక్త్వంహృదయంచశూన్యంసామాన్యమున్మాదగదస్యచిహ్నమ్.

తా. భ్రమ, మనశ్చాంచల్యముగలుగుట, దృష్టిచలించుట, భయముగలుగుట అసంబద్ధముగ మాటలాడుట, హృదయము శూన్యంబగుట(అనఁగా విచారణశక్తి లేకుండుట) - ఉన్మాదమున సామాన్యలక్షణంబులని తెలియవలయును.

వాతజోన్మాదలక్షణము

రూక్షాల్పశీతాన్నవిరేకధాతుక్షయోపవాసైరనిలోఽతివృద్ధః,

చింతాదిదుష్టంహృదయంప్రదూష్యబుద్ధింస్మృతించాపినిహంతిశీఘ్రమ్.
అస్థానహాసస్మితనృత్యగీత వాగంగవిక్షేపణరోదనాని,
పారుష్యకార్శ్యారుణవర్ణతాచ జీర్ణేబలంచానిలజస్యరూపమ్. 12

తా. రూక్షము, అల్పము, శీతలముగలయన్నమును సేవించుట, విరేచనములు జేయించుట, దాతువులు క్షయించుట, ఉపవాసముసేయుట - ఈకారణములవలన వాతం బధికముగ వృద్ధిం జెంది చింతాదియుక్తంబైనమనస్సును గడుదుష్టయుక్తంబుగ జేసి బుద్ధిస్మృతుల శీఘ్రముగ నశింపం జేయుట, నిష్కారణముగ నవ్వుట, ఒకింతహాస్యము సేయుట, ప్రసక్తములేకుండునపుడు నృత్య, గీత, భాషణముల సలుపుట, శరీరము కుదిలించుట, ఏడ్చుట, కఠినముగనుండుట, శరీరము కృశించుట, శరీరకాంతి యెఱ్ఱగ నగుట, ఆహారము పరిపాకమును జెందుచుండ రోగబలమెచ్చుట - ఈలక్షణములుగలది వాతజోన్మాదమని తెలియవలయును.

పిత్తజోన్మాదలక్షణము

అజీర్ణకట్వమ్లవిదాహ్యశీతై ర్భోజ్యైశ్చితంపిత్తముదీర్ణవేగం,
ఉన్మాదమత్యుగ్రమనాత్మకస్యహృదిస్థితంపూర్వవదాశుకుర్యాత్. 13
అమర్షసంరంభవినగ్నభావా స్సంతర్జనాభిద్రవణౌష్ణ్యరోషాః,
ప్రచ్ఛాయశీతాన్నజలాభిలాషాః పీతాస్యతాపిత్తకృతస్యలింగమ్.

తా. ఉడికియుడకకుండుభోజనమును, కారము, పులుసు, విదాహము, ఉష్ణముగలభోజనమును సేయుటవలన అణగియుండు పిత్తము తీవ్రముగలేచి అజితేంద్రియపురుషునియొక్క హృదయమును జెంది పూర్వమువలెనే కడునుగ్రమైన ఉన్మాదమును తత్క్షణమున గలుగంజేయును. దానివలన నోర్పులేకుండుట, ఆర్భాటముసేయుట, దిగంబరుడుగనుండుట, పరుల భయపరచుట, పరుగెత్తుట, శరీర ముష్ణముగనుండుట, కోపమును జెందుట, నీడలో గూర్చుండుటయందు, శీతాన్నమును శీతజలముసేవించుటయం దిచ్ఛగలుగుట, ముఖము పసుపువర్ణముగనుండుట అను నీలక్షణంబులు గలుగును.

కఫజోన్మాదలక్షణము

సంపూరణైర్మందవిచేష్టితస్య సోష్మాకఫోమర్మణిసంప్రవృద్ధః,
బుద్ధింస్మృతించాప్యుపహంతిచిత్తంప్రమోహయన్సంజనయేద్వికారం
వాక్చేష్టితంమందమరోచకశ్చ నారీవివిక్తప్రియతాతినిద్రా,
ఛర్దిశ్చలాలాచబలంచభుక్తే నఖాదిశౌక్ల్యంచ కఫాదకేస్యాత్. 16

తా. తృప్తికరపదార్థముల భక్షించి శ్రమనుజెందకుండు పురుషునియొక్క పిత్తయుక్తకఫము హృదయమున మిక్కుటముగ వృద్ధిం జెంది బుద్ధి, స్మృతి, చిత్తము అను వానిని నశింపంజేయుటచే మోహింపంజేసి ఉన్మాదరూపవికారమును గలుగంజేయుటవలన

వ్యాపారము (అనఁగా మాటలు మొదలగునవి) మందమగుట, అన్నద్వేషము, స్త్రీల యందును, ఏకాంతవాసమునందును యిచ్ఛగలుగుట, కడునిద్ర, వాంతిగలుగుట, నోట జొల్లుగారుట, భోజనానంతరము రోగము ప్రకోపించుట, గోళ్ళు, చర్మము, మూత్రము, నేత్రములు మొదలగునవి తెల్లగనుండుట - ఈలక్షణములుగలది కఫజోన్మాదమని తెలియ వలయును.

సన్నిపాతోన్మాదలక్షణము

యస్సన్నిపాతప్రభవోఽతిఘోరస్సర్వైస్సమస్తైరపి హేతుభిస్స్యాత్
సర్వాణిరూపాణి బిభర్తితాదృగ్విరుద్ధభైషజ్యవిధిర్విపర్జ్యః. 17

తా. వాతాదిదోషములన్నియు తమతమకారణములచే ప్రకోపించి సర్వదోష లక్షణయుక్తంబై కడుభయంకరమైన సన్నిపాతోన్మాదమును గలుగంజేయును. కావున వాతాదిదోషములకై జెప్పంబడిన ప్రత్యేకచికిత్సలు పరస్పరవిరుద్ధంబులగుటచే దాని యందు చేయంజనదు. అయినను అనిర్దేశ్యకారణోత్పత్తిగల యీసన్నిపాతమునందు త్రిదోషహరమైన ఆమలకాదులచే జికిత్సింపవలయును.

శోకజోన్మాదలక్షణము

చోరైర్నరేంద్రపురుషైరరిభిస్తథాన్యై
ర్విత్రాసితస్య ధనబాంధవసంక్షయాద్వా,
గాఢం క్షతే మనసి చ ప్రియయారిరంసో
ర్జాయేత చోత్కటతరో మనసో వికారః. 18
చిత్రం బ్రవీతి చ మనోఽనుగతం విసంజ్ఞో
గాయత్యథో హసతి రోదితి చాతిమూఢః,

తా. దొంగలు, రాజపురుషులు, శత్రువులు, ఇతరులు వీరివలన భయమును జెం దుటవలనగాని, లేక తనకిష్టురాలగు స్త్రీతో సంభోగము సేయుటయం దిచ్ఛయించుటవల నగాని, అంతఃకరణము బలమై ఖేదమును జెందియుండ మనస్సునందు భయంకరమైన వికారము జనించి దానివలన పలువిధములుగ మాటలాడుచు మనోమర్మంబును తెలియఁ బరచుట, జ్ఞానము విపరీతంబగుట, పాడుట, నవ్వుట, ఏడ్చుట, కడుమూఢ్యమును జెందుట - ఈలక్షణములు గలది శోకజోన్మాదమని తెలియవలయును.

విషజోన్మాదలక్షణము

రక్తేక్షణో హతబలేంద్రియభాస్సుదీన
శ్శ్యావాననో విషకృతేన భవే ద్విసంజ్ఞః. 19

తా. నేత్రము లెఱ్ఱగనగుట, బలము, ఇంద్రియములు, శరీరకాంతి నశించుట, మిక్కుటముగ దీనుఁడౌట, ముఖముపై నలుపుఛాయగలుగుట, సంజ్ఞనశించుట - ఈ లక్షణములుగలది విషజోన్మాదమని తెలియవలయును.

అసాధ్యోన్మాదలక్షణము

అవాఙ్ముఖ స్తూన్ముఖో వా క్షీణమాంసబలో నరః,
జాగరూకో హ్యసందేహ ఉన్మాదేన వినశ్యతి. 20

తా. తలవంచికొనియుండుట, లేక తల పైకెత్తుకొనియుండుట, శరీరమాంసము, బలము క్షయించుట, నిదురపట్టకుండుట - ఈలక్షణములుగల యున్మాదరోగి నిశ్చయముగ మృతిఁజెందును.

భూతజోన్మాదలక్షణము

అమర్త్యవాగ్విక్రమవీర్యచేష్టో జ్ఞానాదివిజ్ఞానబలాదిభిర్యః,
ఉన్మాదకాలో నియతశ్చయస్య భూతోత్థమున్మాదముదాహరేత్తమ్.

తా. మనుజునకు వ్యతిరిక్తంబైనవాక్కు, పరాక్రమము, శక్తి, శరీరవ్యాపారము, తత్త్వజ్ఞానము, శిల్పాదికజ్ఞానము, స్మృత్యాదిజ్ఞానము మొదలగునవి యున్మాదకాలంబున నియతముగగలిగిన భూతజోన్మాదమని తెలియవలయును. (భూతశబ్దమువలన నుత్తరోత్తర జెప్పంబడు దేవతలను సహా దెలియవలయును.)

భూతోన్మాదలక్షణము

ప్రలాపో బహుధా యస్య కృతం కార్యం చ విస్మరేత్,
గర్జతీ వాదతే హంతి క్వచి త్తీక్ష్ణం చ పాపకృత్. 22
భూతోన్మాదోదితం చిహ్నం వాతోన్మాదే క్వచిత్స్మృతం,
రక్షయేచ్ఛృంఖలాబంధైః మూలేచ గాఢయేత్కచైః. 23
సర్వాంగం తప్తలోహైర్వా బోధార్థం దర్శయేద్భయం,
పుత్రదారపితామాతా తస్యాగ్రే పాతయేత్స్మృతౌ. 24
చోరరాజభయంచాస్య బోధయే ద్విస్మృతం పురః,
రసై ర్ధూపాంజనై ర్నస్యై స్స్నేహభోజ్యై రుపాచరేత్. 25
(మాధవనిదానే)

తా. పలువిధములుగ ప్రలాపించుట, చేసినపనిని మరచుట, బొబ్బలిడుట, నిష్కారణముగ వాదించుట, కొట్టుట, ఒకానొకపుడు మిక్కుటముగ పాపకృత్యముల జేయుట - ఈలక్షణములుగలది భూతోన్మాదమని తెలియవలయును. అందు కొన్నిలక్ష

ణంబులు వాతోన్మాదమునందును గలిగియుండును. ఇది నివర్తించుటకై సంకిళ్లవేయవలయును. వెంట్రుకలనీడ్చి కట్టవలయును. ఇనుము నెఱ్ఱగ కాల్చి ప్రజ్ఞగలుగుటకై సర్వాంగముల జూపించుటచే భయపరచవలయును. మఱియు ప్రజ్ఞగలుగు నిమిత్తము వానియెదుట పుత్రుఁడు, భార్య, తండ్రి, తల్లి మొదలగువారిని త్రోయవలయును. మఱియు చోరభయము, రాజభయము సదా గలుగునటులం జేయవలయును. మఱియు రసములు, ధూపములు, అంజనములు, నస్యములు స్నేహయుక్తభోజనము అనువానివలన జికిత్సింపవలయును.

అతీవ హాసముల్లాసం వికారాన్ కురుతే బలాత్,
క్షణే స్వస్థః క్షణే భూతోన్మాదస్య లక్షణమ్. 26

తా. తఱచుగా నగుట, సంతోషమును జెందుట, పలువిధవికారములజేయుట, క్షణకాలము స్వస్థంబుగనుండుట, క్షణకాలం బెఱుఁగకుండుట - ఈలక్షణములుగలది భూతోన్మాదమని తెలియవలయును. (దీనియం దుత్తరత్ర జెప్పంబడునస్యముల నేదు మార్లు జేయించుటయేగాక రాత్రులయందు మహేశ్వరధూపమును, లోనికి సూర్యోదయరససేవనను జేయించవలయును.

దేవగ్రహోన్మాదలక్షణము

సంతుష్టశ్శుచిరతిదివ్యమాల్యగంధోనిస్తంద్రస్త్వవితథసంస్కృతప్రభాషీ
తేజస్వీస్థిరనయనోవరప్రదాతా బ్రహ్మణ్యోభవతినరస్సదేవజుష్టః. 27

తా. ఎల్లపుడు సంతోషముగనుండుట, పవిత్రుఁడైయుండుట, శరీరమున దివ్యపుష్పమాలికలధరించుట, గంధలేపనములు జేసికొనుట, నిదురబట్టకుండుట, సత్యమును సంస్కృతమును మాటలాడుట, తేజస్సుగలుగుట, స్థిరదృష్టిగలుగుట, వరముల నొసంగుట బ్రాహ్మణులయందు ప్రీతిగలుగుట-ఈలక్షణములు గలది దేవగ్రహోన్మాదమని తెలియవలయును. (దేవశబ్దమువలన గణమాతృకాదికములనుగూడ నెఱుంగందగును.)

అసురగ్రహోన్మాదలక్షణము

సంస్వేదీద్విజగురుదేవదోషవక్తా జిహ్మాక్షోవిగతభయోవిమార్గదృష్టిః
సంతుష్టోనభవతిచాన్నపానజాతైర్దుష్టాత్మాభవతిసదేవశత్రుజుష్టః. 2

తా. శరీరమున జెమటగారుట, బ్రాహ్మణ, గురు, దేవతలయందు దోషము నారోపించుట, వక్రముగజూచుట, భయపడకుండుట, వేదవిరుద్ధమార్గమునందు బ్రవర్తించుట, అధికముగ నన్నపానములసేవించినను తృప్తిజెందకుండుట, దుర్బుద్ధిగలుగుట ఈలక్షణములుగలిగిన అసురగ్రహోన్మాదమని తెలియవలయును.

గంధర్వగ్రహోన్మాదలక్షణము

హృష్టాత్మాపులినవనాంతరోపసేవీ స్వాచారఃప్రియపరిగీతగంధమాల్యః,
నృత్యన్వైప్రహసతిచారుచాల్పశబ్దం గంధర్వగ్రహపరిపీడితోమనుష్యః.

తా. మనస్సంతోషముగలుగుట, ఇసుకదిన్నెలు, ఉద్యానవనములు వీనియందు సంచరించుట, అనింద్యమైన యాచారము నాచరించుట, గాన, గంధ, పుష్పములయం దిచ్ఛగలుగుట, నృత్యము సలుపుట, నవ్వుట, మధురముగ, నల్పముగ మాటలాడుట - ఈలక్షణములుగలది గంధర్వగ్రహోన్మాదమని తెలియవలయును.

యక్షగ్రహోన్మాద లక్షణము

తామ్రాక్షఃప్రియతనురక్తవస్త్రధారీ గంభీరోద్రుతగతిరల్పవాక్సహిష్ణుః,
తేజస్వీవదతిచ కిందదామికస్మై యోయక్షగ్రహపరిపీడితోమనుష్యః. 30

తా. నేత్రము లెఱ్ఱగనుండుట, సుందరమై, సూక్ష్మమై ఎఱుపురంగుగలదైయుండు వస్త్రములధరించుటయం దిచ్ఛగలుగుట, గంభీరముగ (ధీరముగ) నుండుట, శీఘ్రముగ నడుచుట, మితముగ మాటలాడుట, ఓర్పు తేజస్సు గలుగుట, ఎవని కేదియిత్తునని వచించుట-ఈలక్షణములుగలది యక్షగ్రహోన్మాద మని తెలియవలయును.

పితృగ్రహోన్మాదలక్షణము

ప్రేతానాంసదిశతిసంస్తరేషుపిండాన్ శాంతాత్మాజలమపిచాపసవ్యవస్త్రః,
మాంసేప్సుస్తిల గుడపాయసాభికామస్తద్భక్తోభవతిపితృగ్రహాభిజుష్టః.

తా. దర్భపై పితృదేవతలకు పిండము నిచ్చుట, శాంతిని జెందుట, పైవస్త్రము నపసవ్యముగధరించి తర్పణమువిడుచుట, మాంసభక్షణము, నువ్వులు, బెల్లము, పరమాన్నము అనువానియందిచ్ఛ, పితృభక్తిగలుగుట-ఈలక్షణములు గలది పితృగ్రహోన్మాద మని తెలియవలయును. (దీనియందుగాని,ఇతరభూతోన్మాదములయందుగాని రోగిగోరెడి సర్వపదార్థముల నివ్వందగును.)

సర్పగ్రహోన్మాదలక్షణము

యస్తూర్వ్యాం ప్రసరతి సర్పవత్కదాచి
త్సృక్కిణ్యౌ విలిహతి జిహ్వయా తథైవ,
క్రోధాళు ర్మధు గుడ దుగ్ధ పాయసేప్సు
ర్విజ్ఞేయో భవతి భుజంగమేన జుష్టః. 32

తా. సర్పమువలె (అనఁగా ఱొమ్ముతో) భూమిపై నొకానొకపుడుప్రాకులాడుట, వెలపటిపెదవులను సర్పమువలె నాలుకతో నాకుట, కడుకోపమును జెందుట, తేనె,

బెల్లము, పాలు, పాయసము అనువానిసేవనయం దిచ్ఛగలుగుట - ఈలక్షణములుగలిగిన సర్పగ్రహోన్మాద మని తెలియవలయును.

రాక్షసగ్రహోన్మాదలక్షణము

మాంసాసృగ్వివిధసురావికారలిప్సు ర్నిర్లజ్జోభృతమతి నిష్ఠురోఽతిశూరః,
క్రోధాళుర్విపులబలో నిశావిహారీ శౌచద్విడ్భవతిస రాక్షసైర్గృహీతః. 33

తా. మాంసము, రక్తము, పలువిధములైన మద్యములు అనువాని నిచ్ఛయించుట, లజ్జలేకుండుట, కడునిష్ఠూరముగ మాటలాడుట, కడుశౌర్యము, కోపము, కడుబలము గలుగుట, రాత్రులయందు మిక్కుటముగ సంచరించుట, శుచిత్వమునందు మిక్కిలి యసహ్యపడుట - ఈలక్షణములుగలిగిన రాక్షసగ్రహోన్మాద మని తెలియవలయును.

పిశాచజుష్టలక్షణము

* ఉద్ధస్తఃకృశపరుషశ్చిరప్రలాపీ దుర్గంధోభృశమశుచి స్తథాతిలోలః,
బహ్వాశీవిజనవనాంతరోపసేవీ వ్యాచేష్టన్భ్రమతిరుదన్పిశాచజుష్టః. 34

తా. హస్తమును పొడవుగ నెత్తుట, లేక దిగంబరుఁడుగ నుండుట, తేజస్సులేకుండుట, చిరకాలమువఱకు తఱుచుగ వదరుట, శరీరమున దుర్గంధము వెడలుట, కడు నమంగళముగ నుండుట, అన్నపానముల నిచ్ఛగించుట, అన్నపానముల మిక్కుటముగ సేవించుట, వనమునం దేకాంతముగనుండుట కిచ్ఛగించుట, విరుద్ధచేష్టలు సేయుట, రోదనముసేయుచు సంచరించుట - ఈలక్షణములుగలది పిశాచోన్మాద మని తెలియవలయును. (హింస, క్రీడ, సత్కారము అనుమూడుకారణములవలన గ్రహముసోకును. అందు హింసించుటకై పట్టెడిగ్రహము నివర్తించుట యసాధ్యము.)

దేవాదిగ్రహగ్రహణకాలము

దేవగ్రహాః పౌర్ణమాస్యా మసురా స్సంధ్యయోరపి,
గంధర్వాః ప్రాయశోఽష్టమ్యాం యక్షాశ్చ ప్రతిపద్యథ. 35
పితృగ్రహా స్తథాదర్శే పంచమ్యా మపిచోరగాః
రక్షాంసి రాత్రౌ పైశాచా శ్చతుర్దశ్యాం విశంతిహి. 36

తా. దేవగ్రహము పౌర్ణమియందును, అసురగ్రహము సంధ్యలయందును, గంధర్వగ్రహము తఱుచుగ అష్టమియందును, యక్షగ్రహము పాడ్యమియందును, పితృగ్రహము అమావాస్యయందును, సర్పగ్రహము పంచమియందును, రాక్షసగ్రహము రాత్రియందును, పిశాచగ్రహము చతుర్దశియందును మనుజులకు సోఁకును. (కావున

* ఉద్వస్త్ర.

ఆయాతిథులవలన నాయాగ్రహముల నెఱింగి తత్తదుపయుక్తశాంతి, బలి, దానముల నాయాతిథులయందు సేయుటకై జెప్పంబడియెను.)

శరీరాశ్రితగ్రహాదృష్టకారణము

దర్పణాదీ న్యథాఛాయా శీతోష్ణం ప్రాణినోయథా,
స్వమణిం భాస్కరాంశుశ్చ యథాదేహంచ దేహధృక్. 37
విశంతి నచ దృశ్యంతే గ్రహా స్తద్వచ్ఛరీరిణాం,

తా. అద్దము మొదలగువానియందు ప్రతిబింబమును, ప్రాణులయందు శీతోష్ణమును, సూర్యకాంతమణులయందు సూర్యకిరణములును, శరీరమున జీవుఁడును చేరుచందంబున ప్రాణులయొక్క శరీరమునందు గ్రహములు జేరి గనుపించకుండును.

అపస్మారసామాన్యలక్షణము

తమఃప్రవేశ స్సంరంభో దోషోద్రేకౌ హతస్మృతిః. 38
అపస్మార ఇతి జ్ఞేయో గదో ఘోర శ్చతుర్విధః,

తా. చీకటి ప్రవేశించినటుల దోఁచుట, వికారముగ నేత్రములదిప్పుచు హస్తపాదముల విదలించుట, దోష ప్రాబల్యమువలన జ్ఞానము నష్టంబగుట - ఈలక్షణములు గలది భయంకరమైన అపస్మారమని తెలియవలయును. ఇది వాత, పిత్త, శ్లేష్మ, సన్నిపాత భేదములవలన నాలుగువిధంబులు.

అపస్మారపూర్వరూపములు

హృత్కంప శ్శూన్యతా స్వేదో ధ్యానం మూర్ఛాప్రమూఢతా.
నిద్రానాశశ్చ తస్మింస్తు భవిష్యతి భవంత్యథ,

తా. హృదయమున కంపముగలుగుట, ఏమియు దోఁచకుండుట, చెమటపట్టుట, చింత, మూర్ఛ, ఇంద్రియమోహము, నిద్రాభంగముగలుగుట - ఇవియ అపస్మారమునకు పూర్వరూపంబులు.

వాతాపస్మారలక్షణము

కంపతే ప్రదశే ద్దంతా న్ఫేనోద్వామీశ్వసిత్యపి. 40
పరుషారుణకృష్ణాని పశ్యే ద్రూపాణిచానిలాత్,

తా. వణకుట, పండ్లుకొఱుకుట, నోటివలన నురుగుగారుట, శ్వాసము గలుగుట, మనుజులు కాఠిన్యము, ఎఱుపు, నలుపువర్ణములుగలవారుగ గనుపించుట-ఈలక్షణములు గలది వాతాపస్మారమని తెలియవలయును.

పిత్తాపస్మారలక్షణము

పీతఫేనాంగవక్త్రాక్షః పీతాసృగ్రూపదర్శనః. 41

సతృష్ణోష్ణానలవ్యాప్త లోకదర్శీ చ పైత్తికః,

తా. నోటిలో పసపుగ నురుగుగారుట, శరీరము, ముఖము, నేత్రములు పసపు ఛాయగలవిగనుండుట, వస్తువులు పసపు, ఎఱుపువర్ణములుగలవిగ గనుపించుట, తృష్ణోష్ణ యుక్తుండైయుండ నగ్నివలన జగత్తు వ్యాప్తంబైయుండునటులం గాంచుట-ఈలక్షణములు గలది పైత్తాపస్మారమని తెలియవలయును.

శ్లేష్మజాపస్మారలక్షణము

శుక్లఫేనాంగవక్త్రాక్షః శీతో హృష్టాంగజో గురుః. 42
పశ్యన్ శుక్లాని రూపాణి ముచ్యతే శ్లైష్మికశ్చిరాత్,

తా. నోటినురుగు, శరీరము, ముఖము, కన్నులు తెల్లగనుండుట, శరీరము చల్లగ నుండుట, గగుర్పొడుచుట, శరీరము జడముగనుండుట, సర్వపదార్థములు తెల్లగ గనుపించుట (లేక తెల్లగనుండు పురుషుఁడు తనవద్దికి పరుగులిడుచు వచ్చునటులం గాంచుట, దీర్ఘకాలముమీఁద విడుచుట-ఈలక్షణములుగలది శ్లేష్మజాపస్మారమని తెలియవలయును. శ్లేష్మజాపస్మారము దీర్ఘకాలముమీఁద విడుచుననుటవలన వాతపిత్తాపస్మారంబులు శీఘ్రముగ విడుచునని తెలియవలయును.)

సన్నిపాతాపస్మారలక్షణము

సర్వైరేతైస్సమస్తైశ్చ లింగైర్జ్ఞేయస్త్రిదోషజః. 43
అపస్మారస్సచాసాధ్యో యఃక్షీణస్యానవశ్చయః,

తా. పూర్వోక్తవాత, పిత్త, శ్లేష్మలక్షణములం గలది త్రిదోషాపస్మారమని తెలియవలయును. ఇది యసాధ్యంబులు. మఱియు క్షీణపురుషునికి జనించిన యపస్మారంబును, జీర్ణంబైనయపస్మారంబును అసాధ్యంబులు.

అసాధ్యాపస్మారలక్షణము

ప్రతిస్ఫురంతం బహుశః క్షీణం ప్రచలితభ్రువమ్. 44
నేత్రాభ్యాం చ వికుర్వాణ మపస్మారో వినాశయేత్,

తా. పలుమారు వణకుట, శరీరము కృశించియుండుట, కనుబొమల నెగరవేయుట, నేత్రముల వికారముగ ద్రిప్పుట-ఈలక్షణములుగల యపస్మారరోగి యముని గాంచునని తెలియవలయును.

పక్షాద్వా ద్వాదశాహాద్వా మాసాద్వా కుపితామలాః. 45
అపస్మారాయ కుర్వంతి వేగం కించిదథోత్తరం,

తా. దోషములు ప్రకోపించి ౧౫ దినములకుగాని, లేక ౧౨ దినములకుగాని, ఒకమాసమునకుగాని, అపస్మారమును గలుగంజేయును. (అందు వాతాపస్మారము ౧౨ దిన

ములకు, పిత్తాపస్మారము ౧౫ దినములకు, శ్లేష్మాపస్మారము ౩౦ దినములకు జనించును. "ద్వాదశాహానంతరంపక్షం" అని జెప్పదగియుండ దోలుత పక్షమును జెప్పుటవలన దీర్ఘ కాలమునకు దోషము వృద్ధిజెందుచున్నదని యూహింపం దగియున్నయది. "కించిదథో త్తరం" అనుపదమువలన దోషము తనతారతమ్యమువలన జెప్పంబడిన కాలమునకు ముందే వేగముగలదియగునని సూచింపంబడియెడిది. ఐనను వేగమును గలుగంజేసి యపస్మారముల కారంభమై యుండుదోషము సర్వకాలమునందు శరీరము నాశ్రయించియుండ వేగముసేయక పన్నెండుదినముల కాలమునందు మాత్రము వేగముసేయుటకు గారణం బెద్దియని యూహింపందగియున్నయది. ఐనను, "శ్లో. దేవేవర్షత్యపి యథా భూమౌ బీజానికానిచిత్, శరది ప్రతిరోహంతి తథావ్యాధిసముచ్ఛ్రయః." అనువచన ప్రకారము విత్తనమువలన నంకురము జనించుటకు తేజస్సు, వాయువు, పృథివి, ఉదకము అనునవి సహాయంబులై యుండ మధ్యకాలమున జనింపక కాలవిశేషమువలన జనించుచందంబున దోషములును కాలానుగుణ్యముగ బ్రకోపమును జెందును. ఈకారణంబులే చాతుర్థికాది జ్వరములయందును సంబంధించునని తెలియవలయును.)

సామాన్య చికిత్స

యచ్చోక్తపదిశ్యతే కించి దపస్మారే చికిత్సితమ్. 46
ఉన్మాదే తచ్చ కర్తవ్యం సామాన్యా ద్దోషదూష్యయోః,

తా. ఉన్మాదాపస్మారములయందు దోషదూష్యములు సమానంబులుగ నుండుట వలన నపస్మారమునకై జెప్పంబడిన సర్వచికిత్సల ఉన్మాదమునందును జేయందగును.

ఆశ్వాసయే త్సుహృద్వాక్యై ర్వాప్రియా దిష్టవినాశనమ్. 47
దర్శయే దద్భుతం కర్మ తాడయేచ్చ కశాదిభిః,

తా. ఉన్మాదముగలవాని నుత్తమమైనమాటలవలన నూరడించవలయును. మఱియు వానికి ప్రియకరముగనుండు వస్తువు నశించినదనిగాని జెప్పవలయును. లేక నద్భుతచేష్టల జూపించవలయును. కొరడాలు మొదలగువానిచే గొట్టవలయును.

కపికచ్ఛ్వాథవా తప్త లోహ తైల జలైః స్పృశేత్. 48
వక్త్రాభిధానే కూపే వా సతతం చ నివేశయేత్,
పరస్పర ప్రతిద్వంద్వై రేభిరేవ శమం నయేత్. 49
జలాగ్నిద్రుమశైలేభ్యో విషమేభ్యశ్చతం సదా,
రక్షేదున్మాదినంచైవ సద్యః ప్రాణహరం హి తత్. 50

తా. ఉన్మాదముగలవానికి దురదగొండినిగాని, లేక గాచిన యినుమునుగాని, నూనెనుగాని, లేక నీళ్ళనుగాని తాకించవలయును. లేక కాచినలోహాదులను నోటిలో పోయుదుమనుటలచేనైనను భయము జూపవలయును. పైజెప్పబడిన పరస్పరవిరుద్ధకృత్యముల

వలన నున్మాదరోగిని స్వాధీనపరచికొనవలయును. మఱియు నీళ్ళు, నిప్పు, వృక్షములు, పర్వతము, విషమస్థలము అనునవి సద్యఃప్రాణహారంబు లగుటచే వానివలన నున్మాదరోగిని సంరక్షింపవలయును.

భూతభైరవరసము

రసస్తతాలస్తశిరస్సలోహ స్స్రోతోఽంజనంసార్కమిదంహిగంధం,
పిష్ట్వాజమూత్రేణసమంసమస్తా ద్దేయోద్విభాగోఽథబలిఃపచేచ్చ. 51
లోహేక్షణం హంతిఘృతేనమాషోఽపస్మారమస్మోన్మదమానసత్వాం,
పిబేదనుత్ర్యూషణహింగుయుక్తంసర్పిర్న్రమూత్రంరుచకేనసార్ధమ్.
భూతోన్మాదేషు సర్వేషు రసోఽయం భూతభైరవః,
స్వర్ణజైః తంచభిర్బీజై ర్దేయ స్సర్పి ర్విమిశ్రితః. 53

తా. శుద్ధిచేసిన రసము, శుద్ధిచేసిన తాళకము, శుద్ధిచేసిన మణిశిల, లోహభస్మము, సురమతాయి, తామ్రభస్మము, శుద్ధిచేసిన గంధకము-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి గోమూత్రముతో మర్దించి దీనికిరెండింతలు శుద్ధిచేసినగంధకమును లోహపాత్రయం దునిచి పైయౌషధములు గలిపి వండి ఒకమాషమెత్తును నేతితోడ సేవించిన అపస్మారము, ఉన్మాదము వీనిని హరింపంజేయును. దీనిసేవనానంతరము త్రికటుకములు, ఇంగువ అనువానిచూర్ణమును ఘృతానుపానముతోడగాని, లేక సైంధవలవణమును నరమూత్రానుపానముతోడగాని, లేక ౫ ఉమ్మెత్తవిత్తులను నేతియనుపానముతోడగాని సేవింపవలయును.

యేచ స్యుర్భువి గుహ్యకాశ్చ ప్రమథా స్తేషాంసమారాధనం,
దేవబ్రాహ్మణపూజనం చ సయమే దున్మాదమాగంతుకమ్. 54

తా. దేవయోని విశేషులగు గుహ్యులు, ప్రమథగణములు, ఇంద్రాదిదేవతలు, బ్రాహ్మణులు, వీర్లను బూజించుటచే ఆగంతుకోన్మాదము శమించును.

అపస్మారగజాంకుశము

హింగు సౌవర్చలం వ్యోషాం గోమూత్రేణ పృథగ్దినం,
చూర్ణితం నిష్కమాత్రం తు సూతరాజేన సంయుతమ్. 55
అజాజ్యేన తు దేయం స్యా త్సర్వోన్మాదవినాశనం,
గదితం సప్తరాత్రేణ హ్యపస్మారగజాంకుశమ్. 56

తా. ఇంగువ, సౌవర్చలవణములు, త్రికటుకములు - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి గోమూత్రములో నొకదినము నానబెట్టి మరుదినము ఎండించి చూర్ణము చేసి నిష్కప్రమాణము రసభస్మము గలిపి మేకనేతితో ఏడుదినములు సేవించిన సర్వోన్మాదములు, అపస్మారము వీనిని హరింపంజేయును.

అపస్మారమునకు భూతభైరవరసము

మృతసూతార్కలోహం చ తాళం గంధం మనశ్శిలాం,
స్రోతోఽంజనం చ తుల్యాంశం నరమూత్రేణ మర్దయేత్. 57
తద్గోళద్విగుణం గంధం లోహపాత్రే క్షణం పచేత్,
పంచగుంజామితం ఖాదే దపస్మారహరం ఘృతైః. 58
హింగు సౌవర్చలం త్ర్యూషం నరమూత్రేణ సర్పిషా,
కర్షమాత్రం పిబేచ్చాను రసోఽయం భూతభైరవః. (ఆయుర్వేదే)

తా. రసభస్మము, తామ్రభస్మము, లోహభస్మము, శుద్ధిచేసిన తాళకము, శుద్ధిచేసిన గంధకము, శుద్ధిచేసిన మణిశిల, స్రోతోంజనము-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి నరమూత్రముతో మర్దించి ముద్దచేసి దానికి రెండింతలు శుద్ధిచేసిన గంధకమును గలిపి ఇనుపగిన్నెలో నునిచి క్షణకాలము వండి ౫ గురిగింజలయెత్తును నేతితోగాని, లేక ఇంగువ, సౌవర్చలవణము, త్రికటుకములు అనువానిని నరమూత్రముతో నూరి కర్షమెత్తును నేతితోగాని సేవించిన అపస్మారము హరించును.

అపస్మారమునకు ఇంద్రబ్రహ్మావటికములు

మృతం సూతాభ్రకం తీక్ష్ణ [1]మారం కాంస్యం మృతం సమం,
పద్మకేసరసంయుక్తం దినైకం మర్దయేద్ద్రవైః. 60
[2]స్నుహ్యగ్నివిజయైరండ వచా నిష్పావసూరణైః,
నిర్గుండ్యాశ్చ ద్రవైర్మర్ద్యం తద్గోళం పాచయే త్పునః. 61
కర్ణికా సర్షపోత్థేన తైలేన గంధసంయుతం,
యామం పక్త్వా సముద్ధృత్య చణమాత్రా వటీకృతా. 62
ఇంద్రబ్రహ్మావటీనామా భక్షయే దార్ద్రకద్రవైః,
దశమూలకషాయం చ కణాయుక్తం పిబేదను. 63
అపస్మారం నిహంత్యాశు యథా సూర్యోదయ స్తమః,
(సిద్ధరసార్ణవే)

తా. రసభస్మము, అభ్రకభస్మము, లోహభస్మము, ఇత్తడిభస్మము, కంచుభస్మము (లేక రజితభస్మము, శుద్ధిచేసిన సువర్ణమాక్షికము, శుద్ధిచేసినవసనాభి), పద్మకేసరములు-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి బొంతజెముడుపాలు, చిత్రమూలము, కరక్కాయ, ఆముదపువేరు, వస, అనుపాకు, కంద, వావిలి అనువానిరసములలో ప్రతిదానిచే నొక్కొకదినముచొప్పున మర్దించి ముద్దచేసి దానిని మరల కుసుమనూనె, ఆవ

---

1 తారతాప్యవిషం. 2 స్నుహ్యగ్నివిజయైరండపథ్యా = బొంతజెముడుపాలు, చిత్రమూలము, గంజావి, ఆముదపువేరు, కరక్కాయ.

నూనె, గంధకతైలము అనువానితో నొకరత్తుము వండి దించుకొని సెనగగింజయెత్తును అల్లపురసముతోగాని, లేక మారేడు, గుమ్ముడు, దుందిలము, తక్కిలి, కలిగొట్టు, పిన్న పొన్న, నక్కపొన్న, పెద్దములక, నేలములక, పల్లేరు అనువానిచెక్కల సమభాగములుగ దంచి కషాయముగాచి అందు పిప్పలిచూర్ణముగలిపి యీయనుపానముతోడగాని సేవించిన "సూర్యుడుదయించుటచే నంధకారము దొలంగుభంగి" అపస్మారము శీఘ్రముగ నివర్తించును.

అపస్మారములకు బ్రాహ్మీఘృతము

బ్రాహ్మీ ముండీ వచా కుష్ఠం సనీలోత్పల పిప్పలీ. 64
సైంధవంచ సమం భావ్యం బ్రాహ్మీద్రావై స్త్రిసప్తకం,
తస్మాచ్చతుర్గుణం చాజ్యం బ్రాహ్మీద్రావం ఘృతాచ్చతుః. 65
ఘృతశేషం పచేత్సర్వ మిదం బ్రాహ్మీ ఘృతం స్మృతం,
అపస్మారం హరత్యాశు సర్వరోగకులాంతకమ్. (మాధవనిదానే)

తా. బ్రహ్మదండి, బోడతరము, వస, చెంగల్వకోష్టు, నల్లకలువగడ్డ, పిప్పలి, సైంధవలవణము-వీనిని సమభాగములుగ చూర్ణముచేసి బ్రహ్మదండిరసముతో ౨౧ మార్లు భావనచేసి ముద్దచేసి దానికి నాలుగింతలు నెయ్యి, నేతికి నాలుగింతలు బ్రహ్మదండి రసము గలిపి ఘృతము శేషించునటులగాచి సేవించిన అపస్మారము (ఉన్మాదము) మొదలగు సర్వరోగముల శీఘ్రముగ హరింపంజేయును.

బ్రాహ్మీఘృతము

చతుష్షష్టిపలం బ్రాహ్మీ నిజద్రావం సమాహరేత్,
ద్వాత్రింశత్పలకం చాజ్యం త్రివృద్దంతీం కటుత్రయమ్. 67
ఆరగ్వధం శంఖపుష్పం ప్రియంగు సశిలంగకం,
ప్రతికర్షం క్షిపే చ్చూర్ణం పచే చ్చూర్ణం దృఢే ఘృతే. 68
పలమాత్రం పిబేన్నిత్యం యావత్పలచతుష్టయం,
భూతోన్మాద మపస్మారం బ్రాహ్మీఘృత మిదం హరేత్. 69
(సిద్ధరసార్ణవే)

తా. మొదుగచెక్కరసము ౬౪ పలములు, నెయ్యి ౩౨ పలములు, శుద్ధిచేసిన తెగడ, నేలదంతి, త్రికటుకములు, రేలపట్ట, కట్లవేరుపట్ట, ప్రేంకణము, వాయువిడంగములు-వీనిని దినుసుకు కర్షప్రమాణముచొప్పున చూర్ణముచేసి నేతిలోగలిపి వండిపలము మొదలు నాలుగుపలములవఱకు రోగబలానుగుణ్యముగ ప్రతిదినము పానము చేయించిన భూతోన్మాదము, అపస్మారము హరించును.

——భూతోన్మాదచికిత్సాక్రమము——

బుద్ధ్వా దోషం వయస్సాత్మ్యం దేశం కాలం బలాబలం,
చికిత్సిత మిదం కుర్యా దున్మాదే భూతదోషజే. 70

తా. భూతోన్మాదమున దోషము, వయస్సు, శరీరప్రకృతి, దేశము, కాలము, బలము, దౌర్బల్యము అనువానిని బుద్ధివలన బాగుగ నెఱింగి చికిత్సింపవలయును.

దేవర్షి పితృగంధర్వై రున్మత్తేషుచ బుద్ధిమాన్,
త్యజే న్నస్యాంజనాదీని తీక్ష్ణాణి క్రూరకర్మ చ,
సర్పిఃపానం సూర్యజపహోమ మంత్రాదిరిష్యతే. 72

తా. దేవ, పితృ, గంధర్వోన్మాదములయందు బుద్ధిమంతుఁడగువాఁడు నస్యము అంజనము మొదలగు తీక్ష్ణకరమైన క్రూరకర్మలవర్జించి ఘృతపానమువలన సూర్యజపహోమ మంత్రాదులవలన నుపచరింపవలయును.

పూజాబల్యుపహారశాంతివిషయో హోమేష్టిమంత్రక్రియా
దానం స్వస్త్యయనం వ్రతాదినియమ స్సమ్యగ్జపో మంగళం,
ప్రాయశ్చిత్తవిధాన మంజలిరథో రత్నౌషధీధారణం
భూతానా మధిపస్య విష్టపపతే ర్గౌరీపతే రర్చనమ్. 73

తా. పూజ, బలి, కానుక, శాంతి, హోమము, యాగములు, మంత్రించడము, దానము, ఆశీర్వాదము, వ్రతాదినియమములు, జపము, మంగళాచరణము,ప్రాయశ్చిత్తము, నమస్కారము, రత్నములు, ఓషధులు - వీనిని ధరించుట, భూతాధిపతియగు నీశ్వరునిపూజ-వీనిచే భూతాదిగ్రహపీడను హరింపఁజేయవలయును.

మాషైకం భక్షయే న్నిత్యం పిబే ద్బ్రాహ్మీఘృతం హ్యను,
సర్వభూతగ్రహాన్ హంతి రసమానందభైరవమ్. 74

తా. మాషప్రమాణము ఆనందభైరవరసమును బ్రాహ్మీఘృతానుపానముతోడ ప్రతిదినము సేవించుచుండిన సర్వభూతగ్రహోన్మాదములు హరించును.

——హింగ్వాదిఘృతము——

హింగు సౌవర్చలం త్ర్యూషం పంచానాం పలపంచకం,
చతుష్షష్టిజలంచాజ్యం గవాం మూత్రం చతుర్గుణమ్. 75
ఘృతశేషం పచేత్సర్వం తథా పానే ప్రయోజయేత్,
భూతోన్మాద మపస్మారం నాశయే ద్బ్రహ్మరాక్షసమ్. (బాహటే) 76

తా. ఇంగువ, సౌవర్చలవణము, త్రికటుకములు-వీనిని దినుసుకు ౫ పలముల చొప్పున దంచి చూర్ణముజేసి నెయ్యి ౬౪ పలములు, నేతికి నాలుగింతలు గోమూత్రము

గలిపి ఘృతము శేషించునటుల గాచి సేవించిన భూతోన్మాదము, అపస్మారము బ్రహ్మ రక్షస్సు-వీనిని హరింపజేయును.

భూతోన్మాదాపస్మారములకు విజయఘృతము

ఉగ్రగంధా పలం పంచ పటోలం పర్పటం తథా,
పిప్పలీ శృంగబేరంచ పంచ పంచపలం తథా. 77
బ్రాహ్మీరసశ్చ ప్రస్థార్ధం ఘృతప్రస్థే విపాచయేత్,
త్రిఫలా త్రికటూశీర లశునం పంచకోలకమ్. 78
ఏతన్నిష్కం ప్రయుంజీత యథాగ్ని బలమాత్రయా,
భూతోన్మాద మపస్మారం వాతికం పైత్తికం జ్వరమ్. 79
శ్లైష్మికం సాన్నిపాతంచ శీతకం విషమజ్వరం,
పానమాత్రేణనశ్యంతి ప్రోచ్యతేవిజయంఘృతమ్. (నిత్యనాథీయే)80

తా. ఓమపుపొట్టు, చేదిపొట్ల, పర్పాటకము, పిప్పళ్లు, అల్లము - వీనిని దినుసుకు 5 పలము చొప్పున చూర్ణము జేసి అందు మెాదుగచెక్కరసము 4 ప్రస్థము, నెయ్యి ప్రస్థము, త్రిఫలములు, త్రికటుకములు, వట్టివేరు, వెల్లుల్లిపాయలు, పంచకోలములు అనువానిచూర్ణమును దినుసుకొక్కొకనిష్కముచొప్పున గలిపి ఘృతపక్వముగ గాచి అగ్నిబలానుగుణ్యముగ సేవించిన భూతోన్మాదము, అపస్మారము, వాత, పైత్త, శ్లేష్మ, సన్నిపాత, శీత, విషమజ్వరములు హరించును.

గంధకపిష్టి

గంధకం పలమాదాయ తులసీరసమర్దితం,
త్రిదినం గోజలే పాచ్యం డోలాయంత్రే ప్రయోజయేత్, 81
తత్సమం పారదం దత్వా చార్ద్రకేణ దినత్రయం,
అష్టమాంశేన నేపాళం తత్ర విన్యస్య వారిభిః. 82
ఆర్ద్రకస్య త్ర్యహం మర్ద్యం భవే ద్గంధకపిష్టకం,
తత్పిష్టకం ప్రయుంజీత చతుర్వల్లప్రమాణకమ్. 83
సప్తవారప్రయోగేణ సోన్మాద తిమిరం జయేత్,
వాతశ్లేష్మాంతరాన్ రోగాన్ హన్యాదత్ర న సంశయః. 84

తా. ఒకపలము శుద్ధిజేసినగంధకమును ఖల్వములో నునిచి తులసియాకురసముతో 3 దినములు మర్దించి ముద్దజేసి యెండించి రెండుమడతలుగల బట్టలో మూటగట్టి గోమూత్రముతో డోలాయంత్రమున వండి పైగంధకమునకు సమముగ శుద్ధిచేసినరసమును జేర్చి ఖల్వములో నునిచి అల్లపురసముతో మూడుదినములు మర్దించి యెండించి ఔషధ

మున కెనిమిదవభాగము శుద్ధిజేసిన నేపాళము గలిపి అల్లపురసముతో 3 దినములు మర్దించి కరాటములో నునిచి పూటకు నాలుగువల్లములయెత్తును బోడతరము, బ్రహ్మ దండి అనువానిరసానుపానముతోడ నేడుదినములు సేవించిన తిమిరముతో గూడియుండు ఉన్మాదములు, వాతశ్లేష్మమువలన జనించినరోగములు నిస్సంశయముగ హరించును. (మఱియు బ్రాహ్మీఘృతానుపానముతోడగాని, లేక పంచగవ్యఘృతానుపానముతోడ గాని, లేక విజయఘృతానుపానముతోడగాని, లేక కల్యాణఘృతానుపానముతోడగాని లేక దశమూల కషాయానుపానముతోడగాని, లేక అల్లపురసానుపానముతోడగాని, లేక పిప్పలితోడగాని సేవించిన సర్వోన్మాదములు హరించును. దీనియందు శీతకరద్రవ్యములు, బఱ్ఱెనెయ్యి, బఱ్ఱెపాలు, బోడతరపుకూర అనువానిని సేవించుట కడుప్రశస్తంబు.)

అపస్మారోన్మాదములకు విజయగుళికలు

సూతంచ గంధకం లోహం విషం చిత్రక పత్రకం,
విళంగం రేణుకా ముస్తా చైలా గ్రంథిక కేసరమ్ 85
కటుత్రయంచ త్రిఫలా నేపాళం శుల్బభస్మకం,
ఏతాని సమభాగాని గుడ ద్విగుణసంయుతమ్. 86
సర్వం తద్గుటికాం కృత్వా చణకానాం ప్రమాణతః,
ఏకైకాం భక్షయే న్నిత్యం తాసాం మధ్యే విచక్షణః. 87
కాసే శ్వాసే క్షయే గుల్మే ప్రమేహే విషమజ్వరే,
తృష్ణాయాం గ్రహణీరోగే శూలపాండ్వామయేషు చ. 88
మూత్రకృచ్ఛ్రే మూఢవాతే గర్భరోగేచ దారుణే,
క్రిమిరోగేచ మందాగ్నౌ పీనసే హృద్యదరేషుచ. 89
అర్శస్సు చాతిసారేషు కుక్షిరోగే గళగ్రహే,
కండూగదే హృద్రుజాయాం హిక్కాయ మూర్ధ్వవాతకే 90
అపస్మారే తథోన్మాదే రక్తవృద్ధౌచ దారుణే,
సర్వాంగేషుచ కుష్ఠేషు నిఖిలా స్వాశ్మరీషుచ. 91
లూతాయాం సన్నిపాతేషు సర్పదష్టేచ వృశ్చికే,
హస్తపాదాదిరోగేషు సర్వేషు ఘుటికాహితా. 92
జయాఖ్యాభక్షితా యేయం బ్రహ్మణాచోదితేశ్వరే. (సిద్ధరసార్ణవే)

తా. శుద్ధిజేసినరసము, శుద్ధిజేసినగంధకము, లోహభస్మము, శుద్ధిజేసిననాభి, చిత్రమూలము, ఆకుపత్రిక, వాయువిడంగములు, రేణుకలు, తుంగముస్తెలు, ఏలకులు, గ్రంథితగరము, నాగకేసరములు, త్రికటుకములు, త్రిఫలములు, శుద్ధిజేసిన నేపాళ

ములు,తామ్రభస్మము - వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి చూర్ణముజేసి దీనికి రెండింతలు బెల్లముగలిపి నాలుగుఝాములు మర్దించి సెనగగింజలంతేసి మాత్రలుజేసి ప్రతిదినము నందొక్కొకమాత్రను సేవించిన కాసము, శ్వాసము, క్షయము, గుల్మము, ప్రమేహము, విషమజ్వరము, దప్పి, గ్రహణి, శూల, పాండువు, మూత్రకృఛ్రము, మూఢవాతము, భయంకరమైన గర్భరోగము, క్రిమిరోగము, మందాగ్ని, పీనసము, ఉదరములు, అర్శస్సు, అతిసారము, కుక్షిరోగము, గళగ్రహము, దురద, డొమ్మునొప్పి ఎక్కిళ్లు, ఊర్ధ్వవాతము, అపస్మారము, ఉన్మాదము, దారుణమైన రక్తవృద్ధిరోగము, సర్వాంగకుష్ఠము, సర్వాశ్మరులు, లూత, సన్నిపాతము, సర్ప వృశ్చిక దష్టవిషములు, హస్తపాదాదులయందలి రోగము మొదలగువానినన్నింటిని హరింపంజేయునని ఈశ్వరునికి బ్రహ్మ వచించెను.

అపస్మారోన్మాదములకు ప్రసిద్ధమైన నస్యములు

పిష్ట్వాహ్యపామార్గఫలానినస్యం గోవారిణాబుద్ధివిబోధనాయ,
ఏవంకుసుంభస్వరసేనయుక్తం తమిస్రబృందంశమయేచ్ఛశీఘ్రమ్.

(పూజ్యపాదీయే)

తా. ఉత్తరేణువిత్తులను గోమూత్రముతోగాని, లేక కుసుంబాపువ్వులస్వరసముతోగాని నస్యముజేయించిన అపస్మారము, ఉన్మాదము శీఘ్రముగ హరించును.

త్రికటుం చిత్రకంచైవ లాంగలీం చేంద్రవారుణీం,
వచా మధుకబీజాని తథా పాఠా నదీఫలమ్.
తాళకం వత్సనాభంచాప్యంకోలక్షారయుగ్మకం,
ఏవం పంచదశప్రోక్తా స్సమభాగాంశ్చ కారయేత్. 95
సూక్ష్మచూర్ణీకృతం చైవ నిర్గుండీ తింత్రిణీరసైః,
ఆర్ద్రకస్వరసైర్యుక్తం త్రివిధైశ్చ విచక్షణః.
ఏవం నస్యం ప్రదాతవ్య మర్కమూలరసేనచ,
అపస్మారం చ హృద్రోగం వాతసంకులమేవచ.
ధనుర్వాతం గ్రహంచైవాప్యున్మాదం సన్నిపాతజిత్,
పూజ్యపాదకృతోయోగః నరాణాం హితకారణాత్. 98

(పూజ్యపాదీయే)

తా. త్రికటుకములు చిత్రమూలము, చన్నచర్లగడ్డ, పాపరవేరు, వస, ఇప్పగింజలు, చిరుబొద్దివేరు, సముద్రపాడవిత్తులు, శుద్ధిచేసినతాళకము, శుద్ధిచేసిననాభి, ఊడుగకొనలు, సర్జక్షారము, యవక్షారము-ఈపదియైదుదినుసుల సమభాగములుగ చూర్ణము

నీసి ఖల్వములో నునిచి వావిలియాకురసము, చింతాకురసము, అల్లపురసము అనువాని
తోగాని, లేక జిల్లేడువేళ్ళరసముతోగాని మర్దించి తలవ్రేలునటుల వెల్లకిల మంచ
ముపై పరుండబెట్టి నాలుగుదినములు నస్యముజేయించిన అపస్మారము, బొమ్మునొప్పి,
వాతరోగము, ధనుర్వాతము, గ్రహదోషము, ఉన్మాదము, సన్నిపాతములు (కాకిసో
మాలు, కుండేటిజెగులు) మొదలగురోగముల హరింపంజేయునని పూజ్యపాదమహాముని
మానవహితార్థమై వచించెను. (మఱియు ఈనస్యములజేయించుచు లోపలికి నౌషధసేవం
జేయించుచుండిన అపస్మారములు, ఉన్మాదములు హరించును.

ఉ. తెల్లమినాలనేతను ధృతిం దలనంటి జలంబువోసియుం
జిల్లెడునున్నచిల్కలవిశీర్షములం దొలఁగించి యందులో
వేళ్ళజముంచి వేఁచియును వేగిర మార్ద్రిరసానఁ గల్పియుం
సల్లలితంబు నస్యములు సల్పిన మానును దత్తురంబులుం.

తా. ఆదిత్యవారముతో గూడియుం డమావాస్యయందుగాని, లేక ఆదిత్యవారము
నాడుగాని, జిల్లేడు మిడతలదెచ్చి వానితలదీసి వానిగర్భములో మిరియముల నునిచి
యెండించి చూర్ణముజేసి రెండు సెనగగింజలెత్తును ఖల్వములో నునిచి అల్లపురసముతో
బాగుగ నూరి యందు మూడు నూనెబొట్లు గలిపి నాలుగుమారులు నస్యము జేయించుట
యేగాక పూర్వోక్తౌషధములలో దేనియొక్కసేవననేని జేయించిన అపస్మారము, ఉన్మా
దము హరించును. మఱియు పూర్వోక్తచతుర్విధనస్యములు అపస్మారోన్మాదముల హరిం
పంజేయుటయందు ప్రసిద్ధంబులగుటచే వానిలో ప్రతిదానిచే నాలుగుమారులు నస్యము
జేయించిన అపస్మారోన్మాదములు హరించును.

క. నింబఫలఖండములలో, పంబినచూర్ణంబు నల్లపత్త్రాకురసం
బుంబోసిమఱియునొకమా, సంబుం భుజియింపమానుజాందసములువే.

క. ఇలజీలకఱ్ఱసొంటియుఁ, దులములును సమంబుఁ గూర్చి తుదిజంబఫలం
బులపులును గలిపి త్రాగినఁ, దలకునుఁ జనిపోవు మేటిదత్తూరంబుల్.

క. వెసనిమ్మ కణిపిచెక్కల, రసమును మిరియంబుగూర్చి రమణనుగ్రోలం
వసుధను నున్మాదంబుల, పసచెడి భువి మానిపోవుఁ బ్రజలకునెల్లం.

క. తెల్లగలిజేరువేరును, మొల్లంబుగ బ్రహ్మదండిమూడగుకాయ
ల్లల్లపురసమునన నస్యము, సల్లలితిముఁజేయ మానుఁ జాందసములువే.

అపస్మారములకు విజయపర్పటిరసము

సూతగంధకతామ్రాణి సమభాగాని కారయేత్,
సూతపాదేన దాతవ్యం వత్సనాభం భిషగ్వరః.

కృత్వా కజ్జలికాం తారం సూతతుల్యం వినిక్షిపేత్,
గంధకం మర్దయే త్పశ్చా త్కజ్జలీ జాయతే తథా. 100
ఘృతాభ్యక్తేతు తచ్చూర్ణం పచే దాయసభాజనే,
ఏవం ద్రవత్వ మాయాతి తతో మోచదళే క్షిపేత్. 101
పచనే నోపదేశేన కర్తవ్యః పర్పటీరసః,
రోగశాంత్యై ప్రయోక్తవ్యో హ్యష్టగుంజా ప్రమాణతః. 102
దత్తూరబీజసంయోగా న్మహోన్మాద విశోధకః,
అపస్మారం నిహంత్యాశు వ్యోష నింబదళై స్సహ. 103
పర్పటీరసగుంజాష్టౌ బ్రాహ్మీ ఘృతసమన్వితం,
ఖాదయే ద్రోగిణం వైద్యో హ్యపస్మారాపనుత్తయే. 104

తా. శుద్ధిజేసినరసము, శుద్ధిజేసినగంధకము, తామ్రభస్మము-ఇవి సమభాగములు, శుద్ధిజేసినవసనాభి రసమునకు నాలవభాగము, రజితభస్మము రసమునకు సమభాగము-ఇటుల వీనినెల్ల ఖల్వములో నునిచి కాటుకవలె మర్దించి పిదప దీనికి సమముగ శుద్ధిజేసిన గంధకమును గలిపి మరల కాటుకవలె మర్దించి యినుపపాత్రములోవైచి ఒకింత నెయ్యి గలిపి వండిన నది ద్రవించును. దాని నరిటాకులో నునిచి అప్పడమువలె నిప్పులో గాల్చి చూర్ణముజేసి యెనిమిదిగురిగింజల యెత్తును ఉమ్మెత్తవిత్తుల చూర్ణానుపానము తోడ సేవించిన గొప్పయున్మాదమును హరింపంజేయును. మఱియు త్రికటుకములు, వేప యిగుళ్ళు అనువాని యనుపానముతోడ సేవించిన అపస్మారమును శీఘ్రముగ హరింపంజేయును. మఱియు నెనిమిదిగురిగింజలయెత్తు పర్పటీరసము బ్రాహ్మీఘృతానుపానము తోడ సేవించిన అపస్మారము హరించును.

బ్రాహ్మీ శుంఠీ వచా కుష్ఠం నీలోత్పలక సైంధవం,
పిప్పలీమపి సంచూర్ణ్య బ్రాహ్మీ ద్రావేణ భావయేత్. 105
సప్తధా నవనీతేన సంక్షిప్త్వా విపచేద్ఘృతం,
నస్యే దున్మాదశాంత్యర్థ మపస్మారంచ నాశయేత్. 106

తా. బ్రహ్మదండి, శొంఠి, వస, చెంగల్వకోష్టు, నల్లకలువ, సైంధవలవణము, పిప్పళ్ళు - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి బ్రాహ్మీరసముతో నేడుమార్లు భావనజేసి వెన్నలోగలిపి ఘృతముగ గాచి నస్యముజేయించిన ఉన్మాదము, అపస్మారము హరించును.

వరాహకర్ణరక్తేన కర్కోట్యా నస్యమాచరేత్,
అథవా నరమూత్రేణ హ్యపస్మృతస్యాపి నస్యతః 107

తా. పందిచెవిరక్తముతో గొడ్డుకాకరగడ్డను నూరి నస్యముజేయించిన అపస్మారము

ఉన్మాదము హరించును. ఉమ్మెత్తవిత్తును నరమూత్రముతో నూరి నస్యము జేయించిన ఉన్మాదము, అపస్మారము హరించును.

శ్వేతాపరాజితాదినస్యము

శ్వేతాపరాజితామూలం విజయామూలమేవచ,
నరమూత్రేణ సంపిష్య నస్యం వాతనుదద్భుతమ్. 108

తా. తెల్లగంటెనవేరు, కరకవేరు-వీనిని నరమూత్రముతో నూరి నస్యముజేయించిన వాతాపస్మారము హరించును.

ఉన్మత్తకాసనాస్థీని ఘృష్ట్వా తేనేనవాకుచీం,
శ్వేతాపరాజితామూలం కర్ణేధార్యం సదాబుధైః. 109
నిర్గుండీ దండకం ఛిత్వా హ్యపస్మారో విముచ్యతే,
పర్పటీరసగుంజాష్టౌ దుత్తూరబీజపంచకమ్. 110
గోఘృతేనచ సంయోజ్య ఖాదయోన్మాదనోదనే,
సఘృతం మాషమండంచ పాయయేద్ఘృతదుగ్ధకమ్. 111
నింబతైలం సమాదాయ లింపేదాపాదమస్తకం,
గుర్వన్నం పాయసం దద్యాచ్ఛుష్కంశాకంచ వర్జయేత్. 112
యద్వా సంరక్షయేత్తం తద్యావచ్ఛాంతిం నగచ్ఛతి,
మాహేశ్వరాఖ్యధూపంచ ధూపయేత్సతతం నిశి. 113

తా. ఉమ్మెత్తవిత్తులు, వేగిసవిత్తులు, భావంచివిత్తులు, తెల్లగంటెనవేరు, వావిలికాడలు-వీనిలో దేనినైనను నూరి చెవిలో నునిచికొనిన అపస్మారము హరించును. మఱియు ఎనిమిదిగురిగింజలయెత్తు పర్పటీరసమును, 5 ఉమ్మెత్తవిత్తుల చూర్ణమును ఆవునేతిలో గలిపి ఱాయనుపానముతోడగాని, లేక నేతితో గూడియుండు మినుపకట్టుయొక్క యనుపానముతోడగాని నెయ్యి, పాలు అనువానియనుపానముతోడగాని సేవించిన ఉన్మాదము హరించును. మఱియు నున్మాదరోగికి పాదము మొదలు శిరమువఱకు వేపనూనెను లేపముజేయుటయేగాక జడాన్నమును, పాయసము నొసంగవలయును. ఎండిన కూరల నొసంగంజనదు. మఱియు నున్మాదము శమించువఱకు ఉన్మాదరోగిని కడుజాగరూకతతో గాపాడవలయును. రాత్రులయందు మహేశ్వరధూపము నొసంగవలయును.

మహేశ్వరధూపము

శ్రీవేష్ట దారు బాహ్లీకం ముస్తా కటుకకం నిశా,
సర్షపా నింబపత్రాణి చందనం త్రిఫలా వచా. 114
బృహతీ సర్పనిర్మోక కర్పాసాస్థి యవాతుషం,

గోశృంగం బస్తరోమాణి బర్హిపింఛం బిడాలవిట్. 115
ఛాగరోమ మృతంచేతి బస్తమూత్రేణ భావితం,
ఏషమాహేశ్వరో ధూప స్సర్వగ్రహణివారకః. 116

తా. సర్జరసము, దేవదారు, ఇంగువ, తుంగముస్తెలు, కటుకరోహిణి, పసపు, ఆవాలు, వేపాకు, చందనము, త్రిఫలములు, వస, నేలములక, పాముకూసము, ప్రత్తి విత్తులు, యవలపొట్టు, ఆవుకొమ్ము, గొఱ్ఱెవెంట్రుకలు, నెమలియీకెలు, పిల్లివిష్టము మేకవెంట్రుకలు, నెయ్యి-వీనినేకముజేసి గొఱ్ఱెమూత్రముతో భావనజేసి ధూపమువేసిన సర్వగ్రహములు నివర్తించును.

భూతోన్మాదములకు మంత్రము

జోరీజోరీ బ్రహ్మానుజోరీ వృపరేవిఖుపణిరేవృఖు। జాయీారే విఖు।
ఉతరేనునఖారే।తుజేశిద్దు। దేవాగురువాచి।శిద్దు।ఓంగురుప్రసాదమ్॥

తా. అనునీమంత్రముతో నిమ్మకాయల మంత్రించి తినిపించవలయును. మఱియు నీమంత్రముతో వేడినీళ్ళను, చన్నీళ్లను మంత్రించి పోయవలయును.

ఇంద్రవారుణికామూల మారనాళేన పేషితం,
అపస్మారహారం నస్యం భూతప్రేతస్య కింపునః. 117

తా. పాపరవేరును కలితో నూరి నస్యముజేయించిన అపస్మారము (ఉన్మాదము) భూతప్రేతములు నివర్తించును. మఱియు నీనస్యములను ౯ మార్లు జేయించవలయును. అపస్మారోన్మాదరోగ సాధ్యాసాధ్యంబుల నెఱింగి సాధ్యంబులగు వానినే జికిత్సింపవల యును. పూర్వోక్త ఔషధములు కష్టసాధ్యములగు నపస్మారోన్మాదములనగా హరింపం జేయును. మఱియు నపస్మారోన్మాదనివారణార్థంబై పంచగవ్యఘృతమును, కల్యాణఘృత మును సేవింపందగును.

అపస్మారోన్మాదములయందు పథ్యము

పత్తూర శాలి గోధూమ ముద్గ యూష మృతాదయః,
ధాత్రీ పటోల కూశ్మాండ తండులీయక వాస్తుకమ్. 118
కపిత్థం దాడిమం ద్రాక్షా లఘుపిత్తహరాణిచ,
ఉన్మాదే చిత్తవిభ్రంశే హ్యపస్మారే హితం విదుః. (మాధవనిదానే)

తా. పొన్నగంటికూర, లేక నెమలిజుట్టాకు, రాజనపుబియ్యము, గోధుమలు, పెసరకట్టు, నెయ్యి మొదలగునవి, ఉసిరికకాయ, పొట్లకాయ, ముదురుగుమ్ముడుకాయ, చిఱ్ఱికూర, చక్రవర్తపుకూర, వెలగపండు, దాడింబపండు, ద్రాక్షపండు, లఘుకర ద్రవ్యములు, పిత్తహరద్రవ్యములు-ఇవి ఉన్మాదము, చిత్తవిభ్రమము, అపస్మారము అను వానియందు పథ్యకరంబులు.

అపస్మారోన్మాదములయం దపథ్యము

మద్యం విరుద్ధాశన ముష్ణభోజనం నిద్రాక్షుధాతృట్క్షుతవేగధారణం,
తిక్తానితీక్ష్ణానిభిషక్సమాదిశే దున్మాదరోగోపహతోహిగర్హితమ్. 120

తా. మద్యము, విరుద్ధాన్నము, ఉష్ణకరభోజనము-వీనిని సేవించుట, నిద్ర, ఆఁకలి, దప్పి, తుమ్ములు, మలమూత్రవేగము-వీని నడ్డగించుట, చేదు, తీక్ష్ణమైనద్రవ్యముల సేవించుట-ఇవి యపస్మారోన్మాదములయం దపథ్యకరంబులు.

మరణసూచకములు

క. ఆయు రవసానకాలం, బేయనువులఁ దెలియవచ్చు నెఱిఁగింపుము గాం
గేయ యరిష్టాగ్ధమనము, లేయుపశకునములు సూచి యెఱుఁగంగఁ
దగుర్.

వ. అనినఁ గుమారుం డతనికిట్లనియె.

గీ. వామనాసాపుటమున నెవ్వానికేని
గాలి యుచ్ఛ్వాసనిశ్వాసగతిఁ జరించుఁ
బింగళానాడి నడువదు పెద్దయేని
వాఁడు మూఁడబ్దములకు నిర్యాణమొందు.

గీ. ఒండె మూఁడహోరాత్రంబు లొండెనేని
రెండహోరాత్రములు సంచరించుపేళి
నరుని కెవ్వని కొక్కవత్సరముగాని
బ్రదుకఁడంద్రు సుధర్మజీప్రాణనాథ.

క. నాసాపుటయుగమునని, శ్వాసోచ్ఛ్వాసానిలములు సరియై నడచుర్
వాసరము లెవ్వరికిఁబది,మాసత్రితయమున వాఁడుమరణముఁబొందున్.

క. ప్రాణానిల మెవ్వరికిని, ఘ్రాణపుటీయుగ్మకమునఁ బ్రవహింపకసంగ్రర్.
క్షీణమయినోరవెడలునొ, బ్రాణమతఁడు దొఱఁగువాసరత్రితయము

గీ. అదరిపా లెవ్వఁ డీక్షించు నాకసమున
హాటకపుఁగృష్ణపింగళుఁ డైనపురుషుఁ
డాతనికి వత్సరత్రయం బవధి సూపెఁ
బ్రాణధారణమున కిల్వలాసురారి.

ఉ. తుమ్మును నింద్రియంబు నిజతోయమలంబులు నొండెనొండె మూ
త్రమ్ము మలమ్ము దుమ్ము బలదార్ఢ్యము సాలక యెవ్వఁడేని నొ

క్కుమ్మడినుత్సృజించునతఁ డుండఁడు ప్రాణముతోడఁ గూడి యే
కమ్మగువత్సరమ్ము గడఁగాచినపిమ్మట వాసరార్ధమున్.

ఉ. కానఁ డరుంధతిన్ ధ్రువునిఁ గానఁడు విష్ణుపదత్రయంబునుం
గానఁడు మాతృమండలము గానఁడు గన్నులు గల్గియేని యే
మానవుఁ డమ్మనుష్యునకు మాసము లాఱు విరామ మొందఁగాఁ
గానఁగవచ్చుఁ గుంభభవ కాలునిబంధురసౌరవీథికల్.

గీ. దృఢవివేకయరుంధతీదేవి జిహ్వ
నాసికాగ్రంబు ధ్రువుఁ డిల్వలాసురారి
విష్ణుపదమది భ్రూమధ్యవీధి యనఘ
మాతృమండల మక్షిపద్మము మునీంద్ర.

సీ. అసితాదివర్ణంబు నామ్లాదిరసమును నన్యథాభావంబు నందెనేని
దంతోష్ఠకంధరాతాలుజిహ్వాగ్రంబు లొండొక్కవర్ణంబు నొందెనేని
గరజేంద్రియంబులుగనుదోయికొలుకులుధూమధూమ్రత్వంబుదోరసె
నాఖండరీయకంబగుధనుఃఖండంబు నభముపై రేయగన్పట్టెనేని [నేని

గీ. నాఱుమాసములకు మర్త్యుఁడ స్తమించు, వడిగ నేతెంచి యూసరవ
ల్లితొండ, పాదములనుండి తలదాఁకఁ బ్రాఁకెనేని, నతఁడు షాణ్మాస
ములఁ జూచు యముని మొగము.

గీ. జలకమాడినపిమ్మటఁ జరణములను, హృదయమున నీళ్ళు వేగంబ యి
గుఱఁబారు, దర్పణమునీడదోఁచు నాతామ్రకాంతి, నెవ్వనికి వాఁడు
నాఱ్నెల్ల నేగుదివికి.

వ. మఱియు ఛాయాప్రకంపంబు మతిభ్రంశంబు చంద్రద్వయసూర్య
ద్వయదర్శనంబు పగలు తారకావీక్షణంబు రాత్రి దారకానభివీక్ష
ణంబు గంధర్వనగరావలోకనంబు పిశాచనృత్తవీక్షణంబు శ్రవణ
ధ్వనిహాని స్వప్నంబునందుఁ బిశాచ ఖర వాయస భూత ప్రేత శునక
గృధ్ర గోమాయుబాధ పాంశురాశి యూపదండవల్మీకారోహణంబు
తైలాభ్యంగనముండనంబులు మరణసూచకంబులు. (కాశీఖండే)

వింశ ప్రకరణమ్.

ఏకవింశ ప్రకరణము.

భగందరరోగనిదానలక్షణచికిత్సాదయః

శ్లో॥ భూరథం మేరుకోదండం వేదాశ్వం పురనాశకం,
సర్వలోకపతిం శంభుం లింగమూర్తి మహం భజే. 1

తాత్పర్యము. భూమియే రథముగగలవాఁడు, మేరుపర్వతమే ధనస్సుగగలవాఁడు, వేదములే యశ్వములుగగలవాఁడు, త్రిపురసంహారకుఁడు, సర్వలోకములకు ప్రభువు, లింగస్వరూపుఁడు నగు ఈశ్వరుని నేను భజించెదను.

శ్రీనీలకంఠవంశాబ్ధిచంద్రమా బసవాహ్వయః,
వక్ష్యామి వృషరాజీయ మహం వైద్యశిఖామణిమ్. 2

తా. నీలకంఠవంశ మనెడి క్షీరసముద్రమునకు చంద్రుఁడై బసవరాజని పేర్కొ నంబడిన నేను వైద్యగ్రంథములలో కడుశ్రేష్ఠంబయిన బసవరాజీయ మను నీగ్రంథము యొక్క ఏకవింశప్రకరణమును వచించుచున్నాఁడను.

భగందరోత్పత్తి

క్షుధార్తస్తు న భుంజీత తృష్ణార్తో న పిబేజ్జలం,
తృష్ణార్తో జాయతే గుల్మీ క్షుధార్తస్తు భగందరీ. (నిత్యనాథీయే)

తా. ఆఁకలి గల్గినపుడు భుజింప కుండుటవలన భగందరరోగంబును, దప్పి గలిగి నపు డుదకమును పానము సేయకుండుటవలన గుల్మరోగంబును జనించును.

భంగదరస్వరూపము

గుదస్య ద్వ్యంగులే దేశే పార్శ్వతః పిటికార్తికృత్,
భిన్నో భగందరో జ్ఞేయ స్సచ పంచవిధో మతః. (మాధవనిదానే)

తా. గుదమునకు ప్రక్కన రెండంగుళముల ప్రదేశమున నొకకురుపు జనించి మిక్కుటముగ పోట్లతోఁగూడి పగిలిన భగందర మనంబడును. ఇది ఐదువిధంబులు.

భగందరపూర్వరూపములు

కటీ కపాల నిస్తోద దాహ కండూ రుజాదయః,
భవంతి పూర్వరూపాణి భవిష్యతి భగందరే. 5

తా. నడుము, తలపుఱ్ఱె వీనియందు పోట్లుగలుగుట, మంట, దురద మొదలగు నుపద్రవములు గలుగుట- ఈలక్షణములవలన భగందరము జనించు నని తెలియవలయును,

భగందరభేదములు

వాతాద్భిన్నారుణోవర్ణః పిత్తాద్రక్తో భగందరః,
కఫాచ్ఛ్వేతో ఘనస్రావః కండూకఠినతాయుతః.
శంబూకావర్తవన్నాడీ పిటికా గోస్తనాకృతిః,
బహువక్త్రస్రవేద్గాఢః క్రిమియుక్తస్త్రిదోషజః.
ఔదాసీన్యాద్యదా పక్వం రేతోమూత్రపురీషకం,
వస్రావత్స్రవతే పక్వం కష్టసాధ్యో భగందరః.
త్రిదోషోత్థోఽప్యసాధ్యశ్చ క్షతజశ్చ విశేషతః,
అథ సర్వప్రయత్నేన పాకః కార్యో భగందరే. (ఆయుర్వేదే

తా పగిలి రొఱ్ఱగ నుండిన వాతభగందరమనియు, రక్తవర్ణముగనుండిన పైత్తభగందరమనియు, తెలుపు, కడుస్రావము, దురదగలదై కఠినంబుగనుండిన శ్లేష్మభగందరమనియు, నాడి నత్తగుల్లవలె జుట్టుకొని, గోస్తనాకారమై పిటికలతో వ్యాప్తంబై యుండిన శంబూకావర్త భగందరమనియు, పెక్కురంధ్రములతో గూడి మిక్కుటము పులిసీటిని గార్చుచు క్రిమియుక్తంబైయుండిన త్రిదోషభగందరమనియు తెలియవలయును. భగందరమును చికిత్సింపక నుపేక్షించుటచే పండి, రేతో, మూత్ర, పురీషము వసవలె స్రవింపంజేయును. ఇటులపండిన భగందరము కష్టసాధ్యము. త్రిదోషజ భగందరమసాధ్యము. క్షతజ భగందరము కడు నసాధ్యము. ఐనను భగందరములను సర్వప్రయత్నములచే పండునటులం జేయవలయును.

శతపోనకభగందరలక్షణము

కషాయరూక్షైరతికోపితోఽనిలస్త్వపానదేశేపిటికాంకరోతియాం,
ఉపేక్షణాత్పాకముపైతిదారుణం రుజాచభిన్నారుణఫేనవాహినీ. 1
తత్రాగమోమూత్రపురీషరేతసాం వ్రణైరనేకైశ్శతపోనకంవదేత్,

తా. ఒగరు రూక్ష గలపదార్థసేవనవలన మిక్కుటముగ వాతము ప్రకోపించి గుదస్థానమున కురుపును గలుగంజేయును. అది యుపేక్షింపఁబడుటవలన భయకరమైన పాకముగలదై పగిలి పోటుతోడి ఎఱ్ఱనై నుఱుగుతో గూడిన చీమును స్రవింపంజేయుచు ననేకవ్రణములుగలదై వానిఛిద్రములవలన మూత్రమలశుక్లముల స్రవింపజేయుచుండిన శతపోనక మనంబడును. ఇది జల్లెడవంటిఛిద్రములు గలది యగుటంజేశతపోనకమని చెప్పంబడును.

ఉష్ట్రశిరోధరభగందరలక్షణము

ప్రకోపనైఃపిత్తమతిప్రకోపితం కరోతిరక్తాంపిటికాంగుదాశ్రితాం,
తదాశుపాకాహిమపూయవాహినీం భగందరంతూష్ట్రశిరోధరంవదేత్

తా. పిత్తకరపదార్థసేవనవలన పిత్తం బధికముగ ప్రకోపించి గుదస్థానమున ఒంటెమెడతో సమానమైన యెఱ్ఱనికురుపును గలుగంజేయును. అది తీవ్రముగ పండి వేడిగ చీమును స్రవింపంజేయును. ఇదియ ఉష్ట్రశిరోధర భగందర మనంబడును.

పరిస్రావీభగందరలక్షము

కండూయనో ఘనస్రావీ కఠినో మంద వేదనః,
శ్వేతావభాసః కఫజః పరిస్రావీ భగందరః. 12

తా. కఫజభగందరమున దురదగలుగుటవలన గట్టిగ చీము స్రవించుట, కురుపు కఠినముగనుండుట, ఒకింత పోటుగలుగుట, తెల్లగనుండుట–ఈలక్షణములుగలది పరిస్రావీభగంధరమని తెలియవలయును.

శంబూకావర్తభగందరలక్షణము

బహువర్ణరుజాస్రావాః పిటికా గోస్తనోపమాః,
శంబూకావర్తవన్నాడీ శంబూకావర్తకోమతః. 13

తా. ఆవుచండ్లవలె ననేకకురుపులుజనించి పలువిధములైనవర్ణములు, వేదన, స్రావము గలదిగనుండుట, వ్రణము నత్తగుల్లయందలి సుడితో సమానమ్ముగనుండుట.- ఈ లక్షణములుగలది శంబూకావర్తభగందరమని తెలియవలయును.

ఉన్మార్గిభగందరలక్షణము

క్షతాత్తుతిః పాయుగతా వివర్ధతే
హ్యుపేక్షణాత్స్యుః క్రిమయో విదార్యతే,
ప్రకుర్వతే మార్గ మనేకధాముఖై
ర్వ్రణై స్తదున్మార్గిభగందరం వదేత్. 14

తా. ముండ్లు మొదలగువాని యభిఘాతమువలన గుదసమీపమునందు గలిగిన గాయము నుపేక్షించుటవలన వృద్ధిజెంది గుదమువఱకు వ్యాపించి పురుగులతోగూడి పగిలి యనేకఛిద్రములుగల వ్రణములచే వ్యాప్తంబై యుండిన ఉన్మార్గిభగందర మనంబడును. (ఇదే క్షతజభగందరమనియు జెప్పంబడును.)

భగందరసాధ్యాసాధ్యలక్షణము

ఘోరా స్సాధయితుం దుఃఖా స్సర్వఏవ భగందరాః,
తేష్వసాధ్య స్త్రిదోషోత్థః క్షతజశ్చ విశేషతః. 15

తా. సర్వభగందరము లసాధ్యంబులు. వానిలో త్రిదోషజభగందరము కడు నసాధ్యము. క్షతజభగందర మన్నిటికన్న మిక్కిలి యసాధ్యము.

అసాధ్యభగందరలక్షణము

వాతమూత్రపురీషాణి క్రిమయ శ్శుక్రమేవచ,
భగందరా త్ప్రస్రవంతి నాశయంతి త మాతురమ్. 16
తథాపి తస్య కర్తవ్యా చికిత్సా జీవితావధి,

తా. భగందరమువలన వాత మూత్ర, పురీష, క్రిమి, శుక్రములు వెడలిన రో
మృతిజెందునని తెలియవలయును. ఐనను జీవించియుండువఱకు చికిత్సం జేయవలయును

రవితాండవరసము

శుద్ధసూతం ద్విధాగంధం కుమారీరసమర్దితమ్. 17
త్ర్యహాంతే గోళకం కృత్వా హాండికాంతే నిరోధయేత్,
తయోస్సమే తామ్రపాత్రే శుద్ధేచ తామ్రలేపితే. 18
తం భాండం భస్మనాపూర్య చుల్ల్యాం తీవ్రాగ్నినాపచేత్,
త్రియామాంతే సముద్ధృత్య చూర్ణయే త్స్వాంగశీతలమ్. 19
జంబీరస్య ద్రవైః పిష్ట్వా రుద్ధ్వా సప్తపుటే పచేత్,
గుంజైకం మధునాజ్యేన లిహ్యాద్ధంతి భగందరమ్. 20
ముసలీ లశునం చాను పాశ్యారనాళయుతం పిబేత్,
కర్తవ్యం మధునాహారం, దివాస్వాపంచ మైథునమ్. 21
వర్జయే చ్ఛీతమాహారం రసేఽస్మిఁ రవితాండవే, (మాధవనిదానే

తా. శుద్ధిజేసినరసము ౧ భాగము, శుద్ధిజేసినగంధకము ౨ భాగములు-వీని ఖల్వములోనునిచి కలబందరసముతో ౩ దినములు మర్దించి ముద్దజేసి పైరసగంధకములకు సమముగ శుద్ధిజేసినతామ్రమును గ్రహించి డబ్బిజేసి దానిలో నాముద్ద నునిచి దానిపై మూసి సందులకు లేపనముజేసి హాండికాయంత్రమునందునిచి దానినిండా బూడిదపోసి పొయిమీఁదనునిచి తీవ్రాగ్నిచే ౩ ఝాములువండి స్వాంగశీతలమున దీసి ఖల్వములోనునిచి చూర్ణముజేసి నిమ్మపండ్లరసముతో ౭ మార్లునూరి ౭ మార్లుపుటంబిడి యం దొకగురిగింజ యెత్తును తేనెతోగాని, నేతితోగాని, లేక నేలతాటిగడ్డలు, వెల్లుల్లిపాయలు అనువానిని కలితోనూరి యాయనుపానముతోడగాని సేవించిన భగందరము హరించును. ఈరససేవన కాలంబున మధురాహారముల జేయవలయును. పగటినిద్ర, స్త్రీసంగమము, శీతకరాహారములు అనువానిని వర్జింపవలయును.

భగందరములకు రసకర్పూరయోగము

రసకర్పూర మాజ్యేన లిహేద్ధంతి భగందరమ్. 22
ముసలీ లశునం చాను పాశ్యారనాళయుతం పిబేత్,

తా. రసకర్పూరమును నేతితో సేవించి వెంబడిగ నేలతాటిగడ్డలను, వెల్లుల్లిపాయలను కలితో నూరి త్రాగిన భగందరము హరించును. (లేక తక్కలివేరుచూర్ణము, నెల్లివేళ్ళ చూర్ణము దినుసుకు ౮ తులములు, రసకర్పూరము ౪ తులము-ఇటుల వీనిని ఖల్వములో నునిచి గూడపాలవేళ్ళరసముతో మర్దించి ౧౦ మాత్రలుజేసి ౮౦ దినములు రేపుమాపు ఆవునేతితోడ సేవించిన భగందరము, లూతవ్రణము హరించును.)

అపక్వభగందరచికిత్సాక్రమము

స్రావ్యం రక్తం వ్రణే జాతే జలూకంవా ప్రదాపయేత్. 23
లాంగలీ కృష్ణదుత్తూర విషముష్టించ లేపయేత్,
నిర్గుండ్యాశ్చ ద్రవైః పిష్ట్వా లేపయేద్వార్కమూలకమ్. 24
అపక్వో జీర్యతేగ్రంథీ రక్తమోక్షే కృతేఽపి వా,

తా. అపక్వమైన భగందరవ్రణమున సొరకాయబుఱ్ఱలు మొదలగువానిచేగాని, లేక జలగలవలనగాని, రక్తమునుదీసి చన్నచర్లగడ్డ, నల్లఉమ్మెత్త, విషముష్టి అనువానిని నూరిగాని, లేక జిల్లేడువేళ్ళను వావిలియాకురసముతో నూరిగాని లేపనము జేసిన మానును.

వాతభగందరములకు విళంగాదివటికములు

విళంగేంద్రయవం కృష్ణా స్త్రిభి ర్ద్విగుణగుగ్గులుమ్. 25
త్రిఫలాం గుగ్గులాంశాంచ ఘృతేన సహ మేళయేత్,
భక్షయే న్మధునా కర్షం మారుతోత్థభగందరే. 26

తా. వాయువిడంగములు, కొడిసెపాల, పిప్పళ్లు-వీనిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికి రెండింతలు శుద్ధిజేసిన మహిసాక్షిగుగ్గిలము, గుగ్గిలమునకు సమము కరకతాండ్రయుసిరికల చూర్ణము గలిపి నేతితో మర్దించి కర్షప్రమాణమును తేనె యను పానముతోడ సేవించిన వాతభగందరము హరించును.

పైత్తభగందరచికిత్స

పిత్తాధిక్యే ప్రదాతవ్యో రసోఽయం రవితాండవః,
వాకుచీబీజచూర్ణంచా ప్యనుస్యాదుష్ణవారిణా (ఆయుర్వేదే) 27

తా. పూర్వోక్తరవితాండవరసములో భావంచివిత్తులచూర్ణమును గలిపి ఉష్ణోదకముతో సేవించిన పైత్తజభగందరము హరించును.

శ్లేష్మభగందరచికిత్స

సంమర్ద్యాజ్యే కఫోత్థస్య దాతవ్యో రవితాండవః,
ఛాయాశుష్కం దేవదారు నిష్కార్ధం లవణం పలమ్, 28

పిష్ట్వా కోష్ణజలైః పీత్వా ప్యనుపానేన తం జయేత్,

తా. నేతితో మర్దింపఁబడిన పూర్వోక్త రవితాండవరసమును సేవించి దేవదారు చెక్కను నీడనెండించి చూర్ణముచేసి యం దర్ధనిష్కములో ఒకపలము ఉప్పుగలిపి ఉష్ణోదకానుపానముతోఁడ సేవించిన శ్లేష్మభగందరము హరించును.

జయంత్యాదిచూర్ణము

జయంతీంవా జయాం ఖాదే త్సద్యో హంతి త్రిదోషజమ్. 29

(అశ్వినికల్పే)

తా. తక్కలివేరు, కూరసెల్లిచెక్క-వీనిని దంచి చూర్ణముజేసి సేవించిన త్రిదోషజ భగందరము తత్ క్షణమున హరించును.

యష్ట్యాదిలేపనము

యష్టికాచామృతా శుంఠీ వటపత్రం పునర్నవా,
జలైః పిష్ట్వా ప్రలేపోఽయం పిత్తోత్థేతుభగందరే. 30

తా. అతిమధురము, తిప్పతీఁగె, శొంఠి, మఱ్ఱియాకు, గలిజేరు-వీనినుదకముతో నూరి లేపనముజేసిన పైత్తజ భగందరము హరించును.

శ్లేష్మభగందరమునకు కాంచన్యాదిలేపము

కాంచనీ ద్వి నిశా ముండీ మంజిష్ఠా చ శతావరీ,
గంధకం ధాతకీపుష్పం తుల్యం లవణపంచకమ్. 31
కన్యాద్రవయుతో లేపః కఫోత్థేచ భగందరే, (ఆయుర్వేదే)

తా. దేవకాంచనము, పసపు, మ్రానిపసపు, బోడతరము, మంజిష్ఠ, పిల్లిపీచర, గంధకము, ఆరెపువ్వు, పంచలవణములు-వీనిని సమభాగములుఁగ ఖల్వములో నునిచి కలబంద రసములోనూరి లేపనముజేసిన శ్లేష్మజభగందరము హరించును.

విస్యందనతైలము

సైంధవం చిత్రకం దంతీం పలాశం చేంద్రవారుణీమ్.
గోమూత్రేఽష్టగుణే పచ్యా ద్గ్రాహ్యమష్టావశేషితం,
క్వాథపాదం క్షిపేత్తైలం కృష్ణాయస రజోఘృతమ్. 33
పచే త్తైలావశేషంచ తేన లేప్యం భగందరం,
అసాధ్యం సాధయత్యాశు పక్వం క్రిమికులాన్వితమ్. 34

తా. సైంధవలవణము, చిత్రమూలము, నేలదంతి, మోదుగ, పాపర-వీనిని సమభాగములుఁగ దంచి చూర్ణముజేసి ఎనిమిదింతలు గోమూత్రము గలిపి అష్టావశేషముగ కషాయము గాచి వడియగట్టి దానికి నాలవభాగము నూనె, నూనెకు సమము

అయస్కాంతచూర్ణము, అయస్కాంత చూర్ణమునకు సమము నెయ్యిగలిపి చిక్కగ వండి లేపనముజేసిన అసాధ్యభగందరములు, పురుగులతోగూడియుండు భగందరములు శీఘ్రముగ హరించును.

విడంగాదిలేపనము

విళంగం త్రిఫలాచూర్ణం పిప్పలీ మధుతైలకం,
లేపాద్భగందరం హంతి క్రిమియుక్తం న సంశయః. (చరకే) 35

తా. వాయువిడంగములు, త్రిఫలములు, పిప్పళ్ళు-వీనిని సమభాగములుగ దంచి చూర్ణముజేసి తేనె, నూనె గలిపి లేపనముచేసిన క్రిములతోగూడియుండు భగందరములు (పులినీరును గార్చెడి భగందరములు) నిశ్చయముగ హరించును.

దార్వీకవర్తి

స్నుహ్యర్కదుగ్ధ దార్వీభి ర్వర్తిం కృత్వా ప్రయోజయేత్,
భగందరవ్రణే శాంత్యై యోజ్యా నాడీవ్రణేషు చ 36

తా. బొంతజెముడుపాలు, జిల్లేడుపాలు-వీనితో మ్రానిపసపును నూరి వస్త్రమునకు బట్టించి వర్తిజేసి భగందరనాడీవ్రణములయం దునిచిన భగందరములు, నాడీ వ్రణములు హరించును.

నిశాదివర్తి

నిశాం సైంధవ సిద్ధార్థ క్షౌద్ర గుగ్గులు సంయుతాం,
వర్తిర్భగందరే యోజ్యా తథా నాడీవ్రణేషు చ. 37

తా. పసపు, సైంధవలవణము, తెల్లావాలు, గుగ్గిలము - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి తేనెలోగలిపి బట్టనుపట్టించి వర్తిజేసి భగందరనాడీవ్రణములయం దునిచిన భగందరములు, నాడీవ్రణములు హరించును.

శ్వానాస్థిలేపనము

భూతాంకుశస్య మూలంతు ఖరరక్తేన సంయుతం,
శ్వానాస్థి లేపనాచ్చాథ శీఘ్రం హన్యా ద్భగందరమ్. 38
(సిద్ధరసార్ణవే)

తా. భూతాంకుశపువేళ్ళను చూర్ణముజేసి అందు గాడిదనెత్తురుచే గలిపి కుక్కయెముకనుజాది లేపనముజేసిన శీఘ్రముగ భగందరములు హరించును.

కాలాగ్నిరుద్రరసము

శుద్ధసూతం సమంగంధం మృతనాగం సతుత్థకం,
జీరకం సైంధవం తుల్యం తిక్తకోశాతకీద్రవైః. 39

పిష్టం తల్లేపనాద్ధంతి భక్షణాచ్చ భగందరం,
రసఃకాలాగ్నినామాయం ద్విగుంజం మృత్యుజి ద్భవేత్, 40
(సిద్ధవిద్యాభూః)

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిజేసినగంధకము, నాగభస్మము, శుద్ధిజేసినమైలుతుత్థము, జీలకఱ్ఱ, సైంధవలవణము - వీనిని సమభాగములుగ ఖల్వములోనునిచి చేదుబీరాకురసముతో మర్దించి రెండుగురిగింజలయెత్తు మాత్రలుజేసి యందొకదానిని భక్షించుటయేగాక లేపనమును జేయుచుండిన మృత్యుతుల్యముగనుండు భగందరము (సర్వభగందరవ్రణములు) హరించును.

సర్వవ్రణములకు రసరాట్టు

కస్తూరీ హిమరశ్మి కుంకుమ సితా జాతీఫలం హాటకం
చాంపేయం వృష హేమబీజ విజయాయష్టీ జయంతీ విషమ్. 41
ప్రత్యేకం వల్ల మానం ఘృతమధుసహితం లిహ్యమానం దినాంతే
కించిన్మూర్ఛాం భజంతే హరతిచ సమయే భక్షయే దిక్షుఖండాన్,
స్త్రీణాం గర్వాధికారం గమయతి సకలం వీర్యపాతం నయాతి
లింగాంతో యాతివృద్ధిం స్థిరతరవపుషాం స్తంభకృద్యోనిభగ్నమ్.
సర్వాంగం సంధివాతం బహువిధవ్రణతా గ్రంథిలూతా స్ఫుటంతి
పూయం దుర్గంధలూతా స్రవతిచ బహుళం తీవ్రదుఃఖేనయుక్తం,
దాహంమోహంచ తృష్ణాంక్షయక్రిమి కృశతాంపీనసం పాండురోగాన్
గుల్మాధ్మానంచ శూలాగ్రహణి గుద రుజం కుష్ఠరోగం నిహంతి. 43
(సిద్ధరసార్ణవే)

తా. కస్తూరి, పచ్చకర్పూరము, కుంకుమపువ్వు, పంచదార, జాజికాయ, స్వర్ణభస్మము, నాగకేసరములు, దొమ్మడోలుగడ్డ, ఉమ్మెత్తవిత్తులు, గంజాయివిత్తులు, యష్టిమధుకము, తక్కలివిత్తులు, శుద్ధిజేసిననాభి - వీనిని దినుసుకు వల్లప్రమాణముచొప్పున ఖల్వములోనునిచి (రసకర్పూర మొకభాగము గలిపి మర్దించి ౨ వీసములు రసకర్పూర ముండునటుల) మాత్రలుజేసి యందొకదానిని నేతితోగాని, లేక తేనెతోగాని, ౪ మండలములు సేవించిన సర్వాంగ సంధివాతము, బహువిధ వ్రణములు, గ్రంథులు, లూతపగిలి చీముగారుట, దుర్గంధమైన లూత, అధికముగ చీముగారుట, కడుదుఃఖము, దాహము, మోహము, దప్పి, క్షయము, క్రిములు, శరీరకృశత్వము, పీనస, పాండువు, గుల్మము, ఆధ్మానము, శూల, గ్రహణి, భగందరము, కుష్ఠువు - వీనిని హరింపంజేయును. మఱియు దీనిసేవనవలన నొకింత మూర్ఛగలిగిన దానినివారణార్థమై చెఱుకుతుంటను భక్షింపవలయును. మఱియు దీనిని సేవించెడివాఁడు దృఢశరీరిగ

నుండిన కడుపీర్య స్తంభనము గలవాఁడై స్త్రీలతోరమించి వారిగర్వమును హరింపఁ జేయుటయేగాక వృద్ధిఁజెందిన లింగముగలవాఁడై యోనిని భగ్నముసేయును. (పథ్యము- పగటియందు ఆవుచల్లతోగూడియుండు అన్నమును, రాత్రియందు క్షీరాన్నమును చప్పిడివంటకమును సేవింపవలయును.)

వ్రణాంతకరసము

దరదంచైకభాగంతు షడ్భాగంచాపి గంధకం,
సూతరాజేనచైకేన తదర్ధం మృతనాగకమ్. 44
హంసపాదిరసైర్మర్ద్యం పుటమేకంచ చూర్ణితం,
గుడాజ మరిచం మిశ్రం ప్రాతఃకాలేచ సేవయేత్. 45
వ్రణ కీటక కుష్ఠాని మండలానిచ నాశయేత్,
వ్రణరాజఇతిఖ్యాతో దుష్టవ్రణహరఃపరః. (ఆయుర్వేదే) 46

తా. శుద్ధిజేసినఇంగిలీకము ౧ భాగము, శుద్ధిజేసినగంధకము ౬ భాగములు, శుద్ధిజేసినరసము ౧ భాగము, నాగభస్మము ½ భాగము - ఇటుల వీనిని ఖల్వములో నునిచి హంసపాదియాకురసముతో మర్దించి మాత్రలుజేసి యెండించి కుప్పెలో నునిచి లఘు పుటంబిడి సాంగశీతలమునదీసి చూర్ణముజేసి పూటకు ౮ చిన్నముల యెత్తును ౪ మండలములు బెల్లము, ఆవునెయ్యి, మిరియపుచూర్ణము అనువానియనుపానముతోడ ప్రాతఃకాలమున సేవించిన వ్రణములు, క్రిములు, మండలకుష్ఠువు, దుష్టవ్రణములు హరించును. (పథ్యము - చప్పిడివంటకము, పాలన్నము-వీనిని భుజింపవలయును.)

యోగరాజగుగ్గులము

పిప్పలీ పిప్పలీమూలం చవ్య చిత్రక నాగరైః.
పాఠా విళంగేంద్రయవైః హింగు భార్ఙ్గి వచాన్వితైః. 47
సప్తపాతివిషా జాజీ జీరకై రేణుకాయుతైః,
గజకృష్ణాజమోదాచ కటుకామూర్వామిశ్రితైః. 48
సమభాగాన్వితై రేతై స్త్రిఫలా ద్విగుణాన్వితైః,
త్రిఫలాసహితై రేతై స్సమభాగంచ గుగ్గులుమ్. 49
ఏతచ్చూర్ణీకృతం శ్లక్ష్ణం మధునాచ పరిప్లుతం,
యోగరాజ ఇతిఖ్యాతో భక్షయే త్ప్రాతరుత్థితః.
అర్శాంసి వాతగుల్మంచ పాండు శోభ మరోచకం,
నాభిశూల ముదావర్తం ప్రమేహం వాతశోణితమ్. 51

కుష్ఠ క్షయ మపస్మారం హృద్రోగం గ్రహణీగదం,
మహచ్చాప్యగ్నిమాంద్యంచ శ్వాస కాస భగందరమ్. 52
సంతతాభ్యాసయోగేన వలీపలితనాశనం,
రేతోదోషం యోనిదోషం సర్వదోషం వినాశయేత్. 53

తా. పిప్పళ్ళు, మోడి, చెవ్యము, చిత్రమూలము, శొంఠి, శిరుబొద్ది, వాయువిడంగములు, కొడిసెవిత్తులు, ఇంగువ, గంటుభారంగి, వస, తెల్లావాలు, అతివస, జాజికాయ, జీలకఱ్ఱ, రేణుకలు, గజపిప్పలి, ఓమము, కటుకరోహిణి, చాగదుంపలు - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికి రెండింతలు త్రిఫలచూర్ణము, వీనికన్నిటియెత్తు శుద్ధిచేసిన మహిసాక్షిగుగ్గిలము గలిపి బాగుగ చూర్ణముచేసి తేనెపోసిత్రొక్కి తానికాయలంతమాత్రలుచేసి ౪ మండలములు ప్రాతస్సాయంకాలములయందు సేవించిన అర్శస్సు, వాతగుల్మము, పాండువు, శోఫలు, అరుచి, నాభిశూల, ఉదావర్తము, ప్రమేహములు, రక్తవాతము, కుష్టువు, క్షయము, అపస్మారము, హృద్రోగము, గ్రహణి, అగ్నిమాంద్యము, శ్వాసము, కాసము, భగందరము, ముదిమి, శుక్రదోషము, యోనిదోషము మొదలగు సర్వదోషముల హరింపంజేయును. (మఱియు దీనిని చిన్నమెత్తు సిందూరము, పావుసేరు నక్కషీటాకురసము, ౧ తులము మిరియపుచూర్ణము అనువానియను పానముతోడగాని, పావుసేరు డొమ్మడోలుగడ్డరసము, ౧ తులము మిరియపు చూర్ణము, చిన్నమెత్తు సిందూరము అనువాని యనుపానముతోడగాని ౪ మాసములు సేవించిన భగందరవ్రణములు మానును.)

వ్రణలక్షణము

ఏకదేశోత్థిత శ్శోథో వ్రణానాం పూర్వలక్షణం,
షడ్విధస్స్యా త్పృథక్సర్వరక్తాగంతునిమిత్తజః. 54
శోథాః షడేతే విజ్ఞేయాః ప్రాగుక్తై శ్శోథలక్షణైః,
విశేషః కథ్యతే తేషాం పక్వాపక్వవినిశ్చయే. (ఆయుర్వేదే)

తా. వ్రణము జనించుటకు ముందేదైన నొకచో వాపుజనించి వాత, పిత్త, శ్లేష్మ, సన్నిపాత, రక్త, ఆగంతుకభేదములవలన నాఱువిధంబులు గలదిగనై పూర్వోక్త శోఫలక్షణయుక్తంబై యుండును. అట్లగుటంజేసి వానిపక్వాపక్వాద్యవస్థల నిశ్చయించుటకు దగిన విశేషలక్షణంబుల వచియించెదను.

వ్రణపాకలక్షణము.

విషమం పచ్యతే వాతా త్పిత్తోత్థశ్చాచిరంచిరం,
కఫజః పిత్తవచ్ఛోఫో రక్తాగంతుసముద్భవః.

తా. వ్రణము వాతదోషమువలన విషమపాకము (అనఁగా కొన్నిస్థలముల పండి

పగడకుండుట) గలదిగనుండును. పిత్తదోషమువలన శీఘ్రముగ పండును. కఫదోషము వలన చిరకాలముమీఁద పండును. రక్త ఆగంతుక దోషములవలన పిత్తమువలెనే శీఘ్రముగ పండును.

అపక్వవ్రణలక్షణము

మందోష్మతాల్పశోథత్వం కాఠిన్యం త్వక్సవర్ణతా,
మందవేదనతాచైవ శోథానా మామలక్షణమ్. 57

తా. వాపునుదాఁకిన నొకింత యుష్ణంబుగనుండుట, ఒకింతవాపు జనించి కఠినంబుగనుండుట, ఛాయ వివర్ణము గాకుండుట, ఒకింతపోటుగలిగియుండుట-ఇవియన్నియు అపక్వవ్రణలక్షణంబులని తెలియవలయును.

పచ్యమానవ్రణలక్షణము

దహ్యతే దహనేనేవ క్షారేణేవచ పచ్యతే,
పిపీలికాగణేనేవ దశ్యతే ఛిద్యతే తథా. 58
భిద్యతేచైవ శస్త్రేణ దండేనేవచ తాడ్యతే,
పీడ్యతే పాణినేవాంత స్సూచీభిరివ తుద్యతే. 59
సోషాచోషో వివర్ణస్స్యా దంగుళ్యేవావపాఠ్యతే,
ఆసనే శయనే స్థానే శాంతిం వృశ్చికవిద్ధవత్. 60
నగచ్ఛే దాతతశ్శోథో భవే దాధ్మాతవస్తివత్,
జ్వరస్తృష్ణారుచిశ్చైవ పచ్యమానస్యలక్షణమ్. 61

తా. వ్రణము పక్వంబగుచుండ అగ్నితో గాల్చఁబడినటుల మండుట, క్షారము నుంచినటుల చిమచిమలాడుట, చీమలు గొరికినటుల నొచ్చుట, లేక శస్త్రముతో ఛేదింపంబడినటులగాని, చీల్చంబడినటులగాని, లేక కఱ్ఱతో గొట్టఁబడినటులగాని, లేక చేతితో బిసుకంబడినటులగాని, లేక లోపల సూదులతో బొడువంబడునటుల గాని వేదనగలదై తాపముతోగూడియుండుట, అగ్నితో వేయించఁబడినటుల పీడగలుగుట, వర్ణముమారుట, వ్రేళ్ళతో జీల్చంబడినటులుండుట, కూర్చుండునపుడు, పరుండునపుడు, నిలువంబడియుండునపుడు తేలుగుట్టినటుల వేదనగలిగి ఎల్లపుడు శమింపకుండుట, వాపుబ్బుటవలన నీడువఁబడిన వస్తివలెనై జ్వరము, దప్పి, అరుచి అనువానియుక్తంబై యుండుట-ఈలక్షణంబులు గలది పచ్యమానవ్రణమని తెలియవలయును.

పక్వవ్రణలక్షణము

వేదనోపశమ శ్శోథో లోహితోఽల్పో నచోన్నతః,
ప్రాదుర్భావో వలీనాంచ తోదః కండూ ర్ముహుర్ముహుః. 62
ఉపద్రవాణాం ప్రశమో నిమ్నతా స్ఫుటనం త్వచః,

వస్త్రావివాంబుసంచార స్స్యా చ్ఛోఫోఽంగుళిపీడితే. 63
పూయస్య పీడయత్యేక మంతమంతేచ నీడితే,
భక్తాకాంక్షా భవేచ్చైవ శోథానాం పక్వలక్షణమ్. 64

తా. వేదనశమించుట, వాపెట్టినై యొకింత ప్రసరించుట, త్రుంగుట, పొడిచినటు లుండుట, పలుమారు దురదగలుగుట, పిత్తమువలన గలిగిన దాహాద్యుపద్రవములు శమించుట, వాపునందు పల్లముపడుట, చర్మముపగులుట, వాపును వ్రేలితో నదిమినవస్త్రియందుండునీటివలె చీము యిటునటు చలించుట, అవయవముయొక్క యొకప్రదేశమునణచిన చీము లోనికేగుట, అన్నమునం దిచ్ఛగలుట- ఈలక్షణములవలన వ్రణము పక్వంబైన దని తెలియవలయును.

దోషత్రయసంబంధవ్రణపాకము.

సర్తేఽనిలాద్రుగ్న వినానపిత్తం పాకఃకఫంవాపివినానపూయః,
తస్మాద్ధిసర్వేపరిపాకకాలే పచంతి శోథాస్త్రిభిరేవదోషైః. 65

తా. వాతములేకనే పోట్లును, పిత్తములేకనే దాహంబును, కఫములేకనే చీమును గలుగనేరదు. కావున సర్వశోఫలు పరిపాకకాలంబున త్రిదోషయుక్తంబైపండును. (రక్తపాక లక్షణం బెట్లనిన—శ్లో. "కఫజేషుచ శోఫేషు గంభీరం పాకమేత్యసృక్, పక్వం స్నిగ్ధం తతస్స్పష్టం యత్రస్యాత్క్లిన్నశోఫతా, త్వక్సావర్ణ్యం రుజోఽల్పత్వం ఘనస్పర్శిత్వ మశ్మవత్, రక్తపాకమితి బ్రూయాత్తం ప్రాజ్ఞో ముక్తసంశయః." అనఁగా కఫజవ్రణములయందు రక్తము గూఢముగ పాకముచెందుట, పక్వమైన పిదప నునుపుగ నుండుట, వ్రణము స్పష్టముగ ద్రవించుట, వివర్ణము గాకుండుట, ఒకింతవేదనగలుగుట, తాఁకిన తాయివలె నుండుట-ఇవి రక్తపాకలక్షణము లని వైద్యవేత్తలు నిస్సంశయముగ వచించెదరు.)

పూయానిర్గమనపరిణామము

కక్షంసమాసాద్యయథైవవహ్ని ర్వాయ్వీరితస్సందహతి ప్రసహ్య,
తథైవపూయోప్యవినిస్సృతోహిమాంసంసిరాస్నాయుచఖాదతీహ.

తా. అగ్ని వాయుసహాయముచే పొదరిల్లును భస్మముజేయుచందంబున, చీము వెలిబడకుండుటచే వ్రణము తపించి మాంసము, సిరలు, స్నాయువులు అను వానిని భక్షించును.

వ్రణవైద్యగుణదోషము

ఆమం విదహ్యమానంచ సమ్యక్పక్వంచ లక్షయేత్,
జానీయాత్సభవే ద్వైద్య శ్శేషా స్తస్కరవృత్తయః. 67

తా. వ్రణముయొక్క యపక్వ, పచ్యమాన, పాకావస్థల బాగుగ నెఱుంగు వాఁడే వైద్యుఁడు. తక్కినవారలు తస్కరవ్యాపారులని తెలియందగును.

అనిశ్చితవ్రణవైద్యదోషము

యశ్ఛినత్త్యామమజ్ఞానా ద్యశ్చ పక్వ ముపేక్షతే,
శ్వపచావివ మంతవ్యౌ తా వనిశ్చితకారిణౌ. 68

తా. అజ్ఞానమువలన నపక్వముగనుండు వ్రణము పక్వమైనదని యెఱింగి భిన్నపఱచెడి వైద్యుఁడును, లేక పక్వమైయుండు వ్రణము నుపేక్షించెడి వైద్యుఁడును చండాలురతో సమానులని తెలియవలయును.

శారీరవ్రణభేదము

ద్విధా వ్రణః పరిజ్ఞేయ శ్శారీరాగంతుభేదతః,
దోషైరాద్య స్తయోరన్య శ్శస్త్రాదిక్షతసంభవః. 69

తా. వ్రణము శారీర, ఆగంతుకభేదములవలన రెండువిధంబులు. అందు మొదటిది యగు శారీరమను వ్రణము వాతాదిదోషములవలన జనించును. రెండవదియగు ఆగంతుక వ్రణము శస్త్రాదులగాయమువలన గలుగును.

వాతికవ్రణలక్షణము

స్తబ్ధః కఠినసంస్పర్శో మందస్రావో మహారుజః,
తుద్యతే స్ఫురతి శ్యావో వ్రణో మారుతసంభవః. 70

తా. జడముగ నుండుట, తాఁకిన కఠినముగ నుండుట, కొంచెముగ స్రావము, మిక్కుటముగ పోట్లు గలుగుట, పొడిచినటుల వేదనతో గూడియుండుట, స్ఫురించుట, నల్లగ నుండుట-ఈలక్షణములు గలది వాతవ్రణ మని తెలియవలయును.

పైత్తికవ్రణలక్షణము

తృష్ణా మోహ జ్వర క్లేద దాహ దుష్ట్యావదారణైః,
వ్రణం పిత్తకృతం విద్యా ద్గంధై స్స్రావైశ్చ పూతికైః. 71

తా. దప్పి, మోహము, జ్వరము, చెమ్మ, తాపము గలుగుట, చీల్చఁబడినటుల వేదన గలుగుట, కంపువేయుట దుర్గంధముగ స్రావము గలుగుట - ఈలక్షణములు గలది పిత్తవ్రణమని తెలియవలయును.

కఫజవ్రణలక్షణము

బహుపిచ్ఛోగురుస్స్నిగ్ధ స్తిమితో మందవేదనః,
పాండువర్ణోఽల్పసంక్లేదీ చిరపాకీ కఫోద్భవః. 72

తా. కడుజిగటగ, జడముగ, దట్టముగ, నిశ్చలముగ, మందవేదన గలదిగ, తెల్లని

వర్ణము గలదిగనుండుట, కొంచెముగ స్రావముగలుగుట, దీర్ఘకాలముమీఁద పండుట - ఈ లక్షణములుగలది శ్లేష్మజవ్రణమని తెలియవలయును.

రక్తజ, ద్వంద్వజవ్రణలక్షణము

రక్తో రక్తస్రుతీరక్తాద్ద్విత్రిజస్సర్వ స్తదన్వయైః. 73

తా. రక్తవర్ణముగలదై రక్తమును స్రవింపంజేయుచుండువ్రణము రక్తజవ్రణమనంబడును. ఏకదోష రక్తసంబంధములవలన జనించునది ద్వంద్వజవ్రణమనియుద్విదోష రక్తసంబంధములవలన జనించునది సన్నిపాతజవ్రణమనియు చెప్పంబడును.

సుఖవ్రణలక్షణము

త్వఙ్మాంసజ స్సుఖే దేశే తరుణస్యానుపద్రవః,
ధీమతోఽభినవః కాలే సుఖసాధ్య స్సుఖవ్రణః. 74

తా. చర్మము, మాంసము, మర్మరహితస్థలములు అనువానియందు జనించి జ్వరతృష్ణాద్యుపద్రవరహితంబై యౌవనము, యుక్తాయుక్తవివేకజ్ఞానము గల పురుషులకు హేమంత, శిశిరకాలములయందు జనించినదియై యుండు నూతనవ్రణము సుఖవ్రణమని తెలియందగును. ఇదిసుఖసాధ్యంబు.

కృచ్ఛ్రసాధ్యాసాధ్యలక్షణము

గుణైరన్యతమై ర్హీన స్తతః కృచ్ఛ్రో వ్రణస్స్మృతః,
సర్వైర్విహీనో విజ్ఞేయ స్సోఽసాధ్యో నిరుపక్రమః. 75

తా. పూర్వోక్త "త్వఙ్మాంసజేత్యాది" శ్లోకోక్తగుణములలో తక్కువగనుండు గుణములంగల వ్రణము కష్టసాధ్యంబనియు, సర్వగుణరహితంబైయుండువ్రణ మసాధ్యంబనియు తెలియవలయును. ఇట్టి యసాధ్యవ్రణములకు జికిత్సచేయందగదు.

దుష్టవ్రణలక్షణము

పూతిపూయాతిదుష్టాసృక్స్రావ్యుత్సంగీ చిరస్థితిః,
దుష్టవ్రణోఽతిగంధాది శ్శుద్ధలింగవిపర్యయః. 76

తా. దుర్గంధముగ చీమును, చెడినరక్తమును స్రవింపంజేయుచు దీర్ఘకాలమువఱకుపైన నుబ్బుగ, లోన బోలుగ నుండినదియై అసహ్యమైనగంధము, వికారమైనవర్ణస్రావవేదనాయుక్తంబై శుద్ధవ్రణలక్షణవిహీనంబై యుండునది దుష్టవ్రణమని తెలియవలయును.

శుద్ధవ్రణలక్షణము

జిహ్వాతలాభోఽతిమృదు శ్శ్లక్ష్ణస్స్నిగ్ధోఽల్పవేదనః,
శుచ్యవస్థో నిరాస్రావ శ్శుద్ధో వ్రణఇతి స్మృతః. 77

తా. నాలుకయొక్క పైభాగమువంటి కాంతిగలదిగ, కడుమృదువుగ, నున్నగ, స్నిగ్ధముగ నుండినదియై అల్పవేదనాయుక్తమై ఉబ్బుమొదలగునవి లేక పొక్కులతో దోషరక్తాదిస్రావరహితంబై యుండునది శుద్ధవ్రణ మని తెలియవలయును.

వ్రణరోహణలక్షణము

కపోతవర్ణప్రతిమా యస్యాంతాః క్లేదవర్జితాః,
స్థిరాశ్చపిటికావంతో రోహతీతతమాదిశేత్. 78

తా. చుట్టూ పావురపిట్టవర్ణముతో సమానంబై *క్లేదరహితంబై పగులక వ్యాప్తంబై యుండువ్రణము బాగుగ మొలుచు నని తెలియవలయును.

బాగుగ తేలినవ్రణలక్షణము

రూఢవర్త్మానమద్గ్రంథి మశూన మరుజ వ్రణం,
త్వక్సవర్ణం సమతలం సమ్యగ్రూఢం తమాదిశేత్. 79

తా. ముఖము బాగుగ నగుపడుట. కురుపుపై నుబ్బు, వాపు, పోట్లు లేకుండుట, చర్మముతో సమానవర్ణము గలదిగ నుండుట, నాలుకతోగాని అరచేతితోగాని సమానముగ నుండుట - ఈలక్షణములు గల వ్రణము బాగుగ పండి తేలినదనియు తెలియవలయును.

వ్రణకృచ్ఛ్రసాధ్యలక్షణము

కుష్ఠినాం విషజుష్టానాం శోషిణాం మధుమేహినాం,
వ్రణాః కృచ్ఛ్రేణ సిధ్యంతి యేషాంచాపి వ్రణేవ్రణాః. 80

తా. కుష్ఠువు, విషము, క్షయరోగము, మధుమేహముగల పురుషునికి జనించిన వ్రణము కష్టసాధ్యము. మఱియు వ్రణముపై మఱియొక వ్రణము జనించిన నదియును కష్టసాధ్యంబు.

సాధ్యాసాధ్యవ్రణలక్షణము

వసాం మేదోఽథమజ్జానం మస్తులుంగంచ యస్స్రవేత్,
ఆగంతుజో వ్రణస్సిధ్యే న్నసిధ్యే ద్దోషసంభవః. 81

తా. క్రొవ్వు, మేదస్సు, మజ్జ, మస్తకస్నేహము - వీనిని వెడలింపంజేసెడి వ్రణము ఆగంతుకజనితంబై యుండిన సాధ్యంబు; దోషజనితంబైయుండిన నసాధ్యంబు.

అసాధ్యవ్రణలక్షణము

మద్యాగుర్వాజ్య సుమనః పద్మ చందన చంపకైః,
సుగంధా దివ్యగంధాశ్చ ముమూర్షూణాం వ్రణాస్మృతాః. 82

*క్లేద మన చెమ్మ.

తా. మద్యము, అగురు, నెయ్యి, పుష్పము, కమలము, చందనము, సంపంగి పువ్వు, లేక చమత్కారిక పారిజాతాదిక పుష్పము అనువానియొక్క సువాసనను వెడలింపంజేయుచుండు వ్రణమువలన రోగి మృతి జెందు నని తెలియవలయును.

యేచ మర్మసు సంభూతా భవం త్యత్యర్థవేదనా,
దహ్యంతే చాంతరత్యర్థం బహిశ్శీతాశ్చ యేవ్రణాః. 83
దహ్యంతే బహిరత్యర్థం భవం త్యంతశ్చ శీతలాః,
ప్రాణ మాంస క్షయ శ్వాస కాసారోచకపీడితాః. 84
ప్రవృద్ధపూయరుధిరా వ్రణా యేషాంచ మర్మసు,
క్రియాభి స్సమ్యగారబ్ధా నసిధ్యంతిచ యేవ్రణాః. 85
వర్జయేదేవ తా న్వైద్య స్సంరక్ష న్నాత్మనో యశః, (మతాంతరే)

తా. మర్మస్థానమున జనించి కడువేదన గలుగంజేయుచుండు వ్రణంబును, లోనతాపము, వెలపట శీతలముగల వ్రణంబును, వెలపట తాపము లోన శీతలముగల వ్రణంబును, బలమాంసములు క్షయించి శ్వాసము, దగ్గు, అరోచకము అనువానితో గూడి విశేషపీడను గలుగం జేయుచుండు వ్రణంబును, మర్మస్థానమునందు జనించి చీమును, రక్తమును మిక్కుటముగ గార్చుచుండు వ్రణంబును, బాగుగ జికిత్స జేయంబడియు సాధ్యముగాకుండు వ్రణంబును యశస్సును గోరెడు వైద్యుఁడు వర్జింపవలయును.

వ్రణాపచారము

వ్రణే శ్వయథు రాయాసా త్సచ రాగశ్చ జాగరాత్. 86
తౌచ రుక్చ దివా స్వాపా త్తాశ్చ మృత్యుశ్చ మైథునాత్,

తా. ఆయాసమువలన వ్రణమునందు వాపును, జాగరణమువలన వాపును, ఎఱుపువర్ణమును, పగటియందు నిద్రించుటవలన వాపును ఎఱుపువర్ణమును పోట్లును, మైథునమువలన వాపును, ఎఱుపువర్ణమును, పోట్లును మరణమును గలుగంజేయును.

వ్రణివర్జ్యద్రవ్యములు

ఆమ్లం దధిచ శాకంచ మాంసమానూపవారిజమ్. 87
క్షీరం గురూణిచాన్నాని వ్రణీతు పరివర్జయేత్,

(మాధవనిదానే)

తా. పులుసు, పెరుగు, ఆకుకూరలు, జలజంతుమాంసము, జీలకఱ్ఱ, గురుకరాన్నములు - వీనిని వ్రణరోగముగలవారు వర్జింపవలయును.

వాతవ్రణమునకు మాతులుంగాది లేపనము

మాతులుంగాగ్నిమంథౌచ సురదారుమహౌషధమ్. 88

అహింస్రాచైవ రాస్నాచ ప్రలేపో వాతశోఫహా,

తా. మాదీఫలము, కూరసెల్లి, దేవదారు, శొంఠి, నారంజి, సన్నరాస్నము - వీనిని నూరి వ్రణమునందు లేపనముజేసినను, లేక వర్తిజేసి ఎక్కించినను, వాతవ్రణము మానును.

గంభీరవ్రణమునకు అభయాదిలేపము

అభయా త్రివృతా దంతీ లాంగలీ మధు సైంధవః. 89
సుషవీపత్ర ధత్తూర కర్ణమోట కుబేరకాః,
పృథగేతే ప్రలేపేన గంభీరవ్రణశోషణాః. 90

తా. కరక్కాయ, తెగడ, నేలదంతి, చెన్నచర్లగడ్డ, తేనె, సైంధవలవణము, కాకరాకు, ఉమ్మెత్తాకు, కర్ణమోట; గగ్గెరాకు - వీనిలో దేనినేని నూరి లేపనము జేసిన గంభీరవ్రణము శోషించును.

మనశ్శిలాదిలేపనము

మనశ్శిలా సమంజిష్ఠా సలాక్షా రజనీద్వయం,
ప్రలేప స్సఘృత క్షౌద్ర స్త్వగ్విశుద్ధికరస్స్మృతః. 91

తా. మణిశిల, మంజిష్ఠ, లక్క, పసపు, మ్రానిపసపు - వీనిచూర్ణమును నెయ్యి, తేనె అనుపానిలో గలిపి లేపనము జేసిన చర్మము శుద్ధంబగును.

వ్రణక్రిములకు కరంజాదిలేపము

కరంజారిష్టనిర్గుండీ రసోహన్యా ద్వ్రణక్రిమీన్,

తా. క్రానుగ, వేప, వావిలి - వీనిరసముల లేపనముచేసిన వ్రణము, క్రిములు హరించును.

పటోలాదికషాయము

పటోలీ నింబపత్రాణాం క్వాథ స్సంక్షాళనే హితః. 92
తతస్సంరోపణే శస్త స్తిలానాం మధుకాస్వితః,

తా. చేదుపొట్ల, వేపాకు-వీనికషాయముతో వ్రణముల గడుగుట ప్రశస్తము. మఱియు నువ్వులకల్కములో తేనె గలిపి లేపనముజేసిన వ్రణములు కుదురుగట్టి మానును.

చిరబిల్వాదిలేపనము

చిరబిల్వ స్తథాదంతీ చిత్రకో హయమారకః,
కపోత కంక గృధ్రాణాం మలలేపేనదారణమ్. 93

తా. క్రానుగ, చిత్రమూలము, దంతి, గన్నేరు అనువానివేళ్ళనుగాని, లేక,

పావురపిట్ట, రాపులుగు, గద్ద అనువానిమలమును గాని లేపనము జేసిన వ్రణము పగులును.

దంతీమూలాది లేపము

దంతీమూలక చిత్రత్వక్స్నుహ్యర్కపయసా గుడః,
భల్లాతకాస్థికాసీస సైంధవైర్దారణస్మృతః. 94

తా. దంతివేరు. చిత్రమూలపుపట్ట, బొంతజముడుపాలు, జిల్లేడుపాలు, బెల్లము, జీడివిత్తులు, అన్నభేది, సైంధవలవణము - వీనిని నూరి లేపనము జేసిన వ్రణము పగులును.

యవాది లేపము

యవ గోధూమ చూర్ణంచ సక్షారం దారణం పృథక్,
హరిద్రా భస్మ చూర్ణాభ్యాం ప్రలేపో దారణః పరః. 95
అజవిట్క్షారమృజ్యంచ ప్రలేపో వ్రణదారణః,

తా. యవలు, గోధుమలు - వీనిపిండిలో క్షారముగలిపి లేపనము జేసినను, లేక పసపు మసిలో సున్నముగలిపిగాని, లేక మేకపెంటికలబూడిదె క్షారములో సాంబర లవణమును జేర్చిగాని, లేపనము జేసినను వ్రణము పగులును. ఇది కడుశ్రేష్ఠంబు.

ప్రక్షాళనము

తతః ప్రక్షాళనే క్వాథః పటోలీ నింబపత్రజః. 96
అవిశుద్ధే విశుద్ధే తు న్యగ్రోధాదిత్వగుద్భవః,
పంచమూలీ ద్వయం వాతే న్యగ్రోధాదిశ్చ పైత్తికే. 97
ఆరగ్వథాదికో యజ్వః కఫజే సర్వకర్మసు,

తా. వ్రణమును చేతిపొట్ల, వేపాకు అనువానికషాయముతోడను, శుద్ధ అశుద్ధవ్రణములను మఱ్ఱి మొదలగువాని పట్టలకషాయముతోడను, వాతవ్రణమును దశమూల కషాయముతోడను, పిత్తవ్రణమును మఱ్ఱి మొదలగువానిపట్టల కషాయముతోడను, కఫవ్రణమును రేల మొదలగువాని కషాయముతోడను గడుగవలయును.

శోధనరోపణవిధి

తిల సైంధవ యష్ట్యాహ్వా నింబపత్ర నిశాయుతైః. 98
త్రివృన్మధుయుతైః పిష్టైః ప్రలేపో వ్రణశోధనః,
తిలకల్కస్సలవణో ద్వేహరిద్రే త్రివృద్ఘృతమ్. 99
మధుకం నింబపత్రాణి లేపస్స్యా ద్వ్రణశోధనః,

తా. నువ్వులు, సైంధవలవణము, అతిమధురము, వేపాకు, పసపు, మ్రానిపసపు,
డ - వీనిని చూర్ణముజేసి తేనెతో మర్దించి లేపనముజేసిన వ్రణము శుద్ధంబగును.
రియు నువ్వులకల్కములో, ఉప్పు, పసపు, మ్రానిపసపు, తెగడ, అతిమధురము,
పాకు అనువానిచూర్ణమును నేతిని గలిపి లేపనముజేసిన వ్రణము శుద్ధంబగును.

దుష్టవ్రణలేపనము

నింబకోలకపత్రాణి లేపస్స్యాద్వ్రణశోధనః. 100
నింబపత్ర తిలైః కల్కో మధునా కృతశోధనః,
నింబపత్రం తిలా దంతీ త్రివృత్సైంధవమాక్షికమ్. 101
దుష్టవ్రణప్రశమనో లేప శ్శోధనకేసరీ,

తా. వేపాకు, రేగాకు అనువానినిగాని, నువ్వులకల్కములో వేపాకుచూర్ణ
ను, తేనెను గలిపిగాని, లేక వేపాకు, నువ్వులు, దంతివేరు, తెగడ, సైంధవలవణము
వానిని తేనెలో గలిపిగాని లేపనముచేసిన దుష్టవ్రణము శమించును.

నింబాదిశోధనము

నింబపత్ర మధుభ్యాంతు యుక్త స్సంశోధన స్స్మృతః. 102
ఏకంవా శారిబామూలం సర్వవ్రణవిశోధనం,

తా. వేపాకు, తేనె - వీనిని నూరి లేపనముచేసినను, లేక సుగంధిపాలవేరును
రి లేపనము చేసినను సర్వవ్రణములు శుద్ధంబు లగును.

పారదాదిమలహరఘృతము.

రసగంధకయో శ్చూర్ణం తత్సమం మర్దశంఖకమ్. 103
సర్వతుల్యంతు కంపిల్లం కించి త్తుత్థసమన్వితం,
సర్వం సంమేళయే ద్దత్వా ఘృతం సర్వచతుర్గుణమ్. 104
పిచుప్లుతం ప్రదాతవ్యం దుష్టవ్రణనిషూదనం,
నాడీవ్రణహరంచైవ సర్వవ్రణనిషూదనమ్. 105
యేవ్రణా సప్రశామ్యంతి భేషజానాం శతేనచ,
అనేనతే ప్రశామ్యంతి సర్పిషా స్వల్పకాలతః. (ఆయుర్వేదే) 106

తా. రసము, గంధకము-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి కాటుకవలె
రి దానికి సమముగ ముదారుసింగును గలిపి మర్దించి వీనికన్నిటికి సమముగ కంపిల్లము,
కింత మైలుతుత్థముగలిపి బాగుగనూరి దానికి నాలుగింతలునెయ్యిగలిపి దానిలో ప్రత్తిని
డిపి వ్రణముపై నునిచిన దుష్టవ్రణము శుద్ధంబగుటయేగాక నాడీవ్రణములు, సర్వ
వ్రణములను నశింపజేయును. మఱియు ననేకౌషధములవలనసగా శాంతిచెందకుండునట్టి
వ్రణం బీఘృతమువలన స్వల్పకాలములో శాంతిచెందును.

రసాదిఘృతము

రస గన్ధక సిందూర రాళ కంపిల్ల ముర్ధకం,
తుత్థం ఖాదిరకం చూర్ణం సర్వం ఘృతచతుర్గుణమ్. 107
యుక్త్వా సంమేళ్య పిచునా వ్రణేదేయం విజానతా,
సర్వవ్రణప్రశమనం ఘృతమేతన్నసంశయః. 108

తా. రసము, గంధకము, సిందూరము, సర్జరసము, కంపిల్లము (గుగ్గిలము,) ముదారసింగు, మైలుతుత్థము, కాచు-వీనిని సమభాగములుగ చూర్ణముచేసి దానికి నాలుగింతలు నెయ్యి గలిపి దానిలో ప్రత్తినద్ది వ్రణముపై వైచిన సర్వవ్రణములు నిశ్చయముగ హరించును.

హస్తిదంతలేపనము

హస్తిదంతం జలే ఘృష్టం బిందుమాత్రప్రలేపనం,
అత్యంతకఠినేచాపి శోఫే పాచనభేదనమ్. 109

తా. ఏనుగుదంతము నుదకముతో నూరి యందొకబిందువును వ్రణముయొక్క-ముఖముపై నునిచిన కడుకఠినముగ నుండువ్రణము పండి పగులును.

విడంగాదిగుగ్గులువటికములు

విడంగ త్రిఫలా వ్యోష చూర్ణం గుగ్గులునాసమం,
సర్పిషా వటికాః కుర్యాత్ ఖాదే ద్వాహితభోజనః. 110
దుష్టవ్రణాపచీ మేహ కుష్ఠ నాడీ విశోధనః,

తా. వాయువిడంగములు, త్రిఫలములు, త్రికటుకములు - ఇవి సమభాగములు, వీసికన్నిటికి సమము శుద్ధిచేసిన గుగ్గిలము ఇటుల వీనినెల్ల నేకముచేసి ఖల్వములో నునిచి నేతితో మర్దించి యుంటలుచేసి పథ్యముగనుండి సేవింపుచుండిన దుష్టవ్రణము, అపచి, మేహము, కుష్టువు, నాడీవ్రణము-వీనిని హరింపజేయును.

అమృతాదిగుగ్గులము

అమృతా పటోలమూల త్రికటు త్రిఫలా క్రిమిఘ్నానాం,
కృత్వా సమభాగచూర్ణం తత్తుల్యో గుగ్గులుర్యోజ్యః. 111
ప్రతివాసరమేకైకాం ఖాదేదధాతుపరిమాణాం,
జేతుం వ్రణవాతాస్రం గుల్మోదర పాండు శోథాదీన్. 112

తా. తిప్పతీగె, చేతిపొట్లవేరు, త్రికటుకములు, త్రిఫలములు, వాయువిడంగములు-వీనిని సమభాగములుగ చూర్ణముజేసి దానికిసమముగ శుద్ధిచేసిన గుగ్గిలమును గలిపి మర్దించి అక్షుప్రమాణము మాత్రలుచేసి యందొకదానిని ప్రతిదినము సేవించుచుండిన వ్రణము, వాతరక్తము, గుల్మము, ఉదరము, పాండువు, వాపు హరించును.

జాత్యాదిఘృతము

జాతీపత్ర పటోల నింబ కటుకా దార్వీ నిశా శారిబా
మంజిష్ఠాభయ తుత్థ సిక్థ మధుకై ర్నక్తాహ్వబీజై స్సమైః,
సర్పి స్సిద్ధ మనేన సూక్ష్మవదనా మర్మాశ్రితా స్రావిణో
గంభీరా స్సరుజో వ్రణాస్సగతికాశ్శుద్ధ్యంతి రోహంతిచ. 113

తా. జాపత్రి, చేతిపొట్ల, వేప, కటుకరోహిణి, మ్రానిపసపు, పసపు, సుగంధి పాలవేరు, మంజిష్ఠ, కరక్కాయ, మైలుతుత్థము, మైనము, అతిమధురము, క్రానుగ విత్తులు-వీనిని సమభాగములుగ దంచి కషాయము గాచి దానిలో నెయ్యి గలిపి చిక్కగ వండి లేపనముచేసిన మర్మస్థానముపై జనించి యనేకసూక్ష్మముఖములవలన స్రావము జేయించుచు లోన నొప్పిగలదై లోననే చలించునదియైయుండు వ్రణమును శుద్ధపఱచుటయేగాక మానునటులసగా జేయుచున్నది.

సర్జకాదిఘృతము

సర్జకాచ యవక్షారః కంపిలంచ హరేణుకా,
టంకణం శ్వేతఖదిరం తుత్థచూర్ణంచ గోఘృతైః. 114
సర్వం సమాంశం సంచూర్ణ్య మర్దయేత్ప్రహరం దృఢం,
సర్జకాద్యమిదం సర్పి స్సర్వవ్రణహరం పరమ్. 115

తా. సర్జక్షారము, యవక్షారము, కంపిల్లము, రేణుకవిత్తులు, వెలిగారము, తెల్ల కాచు, మైలుతుత్థము-వీనినెల్ల సమభాగములుగ చూర్ణముజేసి ఖల్వములో నునిచి ఆవు నేతితో నొకఝాము బాగుగ మర్దించి లేపనముజేసిన సర్వవ్రణముల హరింపంజేయును. (మఱియు నది క్రిములు, దురద-వీనిని నశింపంజేసి చర్మమునకు మంచివర్ణమును సగా గలుగంజేయును.)

లశునాదిలేపము

లశునేనాథవా దద్యా ల్లేపనం క్రిమినాశనమ్. 116

తా. తెల్లగడ్డను నూరి లేపనముజేసిన క్రిములు నశించును.

నింబపత్రాదిధూపము

నింబపత్ర వచా హింగు సర్పి ర్లవణ సైంధవైః,
ధూపనం కృమి రక్షోఘ్నం వ్రణ కండూ రుజాపహమ్. 117

తా. వేపాకు, వస, ఇంగువ, నెయ్యి, ఉప్పు, సైంధవలవణము-వీనిని చూర్ణము జేసి వ్రణములయందు ధూపమువేసిన క్రిములు, రక్షస్సు, వ్రణము, దురద, పీడ హరించును.

వ్రణలేపనములు

సప్తదళదుగ్ధకల్క శ్శమయతి దుష్టవ్రణం ప్రలేపేన,
మధుయుక్తా శరపుంఖా సర్వవ్రణరోపణః కథితా. 118
పంచవల్కలచూర్ణైర్వా శుక్తిచూర్ణ సమాయుతైః,
ధాతకీ లోధ్రచూర్ణైర్వా లేపో రోపణకఃపరః. 119

తా. ఆకుజెముడుపట్టను పాలతోనూరి లేపనముజేసిన దుష్టవ్రణము శమించును. లేక తెల్లవెంపలిచూర్ణమును తేనెలో గలిపి లేపనముజేసిన సర్వవ్రణములు మాంస పూరితంబులగు. మఱియు పంచవల్కలచూర్ణమునుగాని, కప్పచిప్పసున్నము, ఆరెపువ్వు, లొద్దుగ వీనిచూర్ణమునుగాని లేపనము జేసిన వ్రణములు మాని మాంసపూరితంబులగును.

అయోరజాదిలేపము

అయోరజ స్సకాసీసం త్రిఫలా కుసుమానిచ,
ప్రలేపః కురుతే దార్ఙ్య నద్యఏవ నవత్వచి. 120

తా. ఇనుపపొడి, అన్నభేది, త్రిఫలములు, లవంగములు, మ్రానిపసపు - వీనిని నూరి వ్రణముయొక్కనూతనచర్మముపై లేపనము సేయుట హితకరంబు.

ఆగంతుక వ్రణనిదానము

నానాధారాముఖై శ్శస్త్రై ర్నానాస్థానని పాతితైః,
భవంతి నానాకృతయో వ్రణా స్తాంస్తా న్నిబోధమే. 121
(ఆయుర్వేదే)

తా. పలువిధములైన పదునుముఖములుగల యాయుధములచే శరీరముయొక్క పలువిధస్థానములయందు తగులుదెబ్బలవలన జనించునట్టి పలువిధములైన నాకృతులుగల వ్రణముల వచించెదను.

ఆగంతుకవ్రణభేదములు

ఛిన్నం భిన్నం తథావిద్ధం క్షతంపిచ్ఛితమేవచ,
ఘృష్టమాహు స్తథాషష్ఠం తేషాం వక్ష్యామి లక్షణమ్. 122

తా. ఛిన్నము, భిన్నము, విద్ధము, క్షతము, పిచ్ఛితము, ఘృష్టము అని వ్రణము లాఱువిధంబులు. వానిలక్షణముల వచించెదను.

ఛిన్నలక్షణము

తిర్యక్ఛిన్నమృజుర్వాపి యోవ్రణస్స్వాయతో భవేత్,
గాత్రస్యపాతనం తద్ధి ఛిన్న మిత్యభిధీయతే. 123

తా. శరీరమున నాయుధప్రహారముచే అడ్డముగ, వక్రముగ లేక పొడవుగనైన వ్రణము ఛిన్న మనంబడును.

భిన్నలక్షణము

శక్తికుంతేషు ఖడ్గాగ్ర విషాణై రాశయోహతః,
యత్కించి త్స్రవతే తద్ధి భిన్నలక్షణముచ్యతే. 124

తా. శక్తి (బల్లెము), కుంతము, బాణము, కత్తియొక్క కొన, విషాణము (దంతము కొమ్ము) అనునాయుధములచే కోష్ఠమునందు పొడువంబడుటవలన నొకింతరక్తము స్రవించిన భిన్న మనంబడును.

కోష్ఠలక్షణము

స్థానాన్యామాగ్నిపక్వానాం మూత్రస్య రుధిరస్యచ,
హృద్దుండుకః పుప్ఫుసశ్చ కోష్ఠ ఇత్యభిధీయతే. 125

తా. ఆమ, అగ్ని, పక్వ, మూత్ర *రక్తాశయములు, ఱొమ్ము, మలాశయము, పుప్ఫుసము అనునీస్థలంబులు కోష్ఠ మనంబడును.

కోష్ఠభేదలక్షణము

తస్మిన్ భిన్నే రక్తపూర్ణే జ్వరో దాహశ్చ జాయతే,
మూత్రమార్గ గుదాస్యేభ్యో రక్తం ఘ్రాణాచ్చ గచ్ఛతి. 126
మూర్ఛా శ్వాసతృషాధ్మాన మభక్తచ్ఛంద ఏవచ,
విణ్మూత్రవాతసంగశ్చ స్వేదాస్రావోఽక్షిరక్తతా. 127
లోహగంధిత్వ మాస్యస్య గాత్ర దౌర్గంధ్యమేవచ,
హృచ్ఛూలం పార్శ్వయోశ్చాపి విశేషం చాత్ర మే శృణు. 128

తా. కోష్ఠము భిన్నమై రక్తముచే నిండియుండ జ్వరము, దాహము, మూత్ర మార్గ, గుద, ముఖ, నాసికములవలన రక్తస్రావము, మూర్ఛ, శ్వాసము, దప్పి, కడుపుబ్బరము, అన్నద్వేషము, మల, మూత్ర, వాతప్రతిబంధము, మిక్కుటముగచెమట, నేత్రములయందు ఎఱ్ఱపువర్ణము, నోటియందు దినుపవాసన, శరీరదౌర్గంధ్యము, హృదయము, పక్కలు అనువానియందు శూల అను లక్షణంబులు గలుగును. ఐనను దీనికన్న విశేషముగ గలుగునట్టి లక్షణంబుల వచించెదను.

ఆమాశయస్థితరక్తలక్షణము

ఆమాశయస్థే రుధిరే రుధిరం ఛర్దయత్యపి,
ఆధ్మాన మతిమాత్రంచ శూలంచ భృశదారుణమ్. 129

---

* రక్తాశయ మన-యకృత్ ప్లీహములు.

తా. ఆమాశయమునందు రక్తముజేరియుండ రక్తవమనము, మిక్కుటముగ కడు పుబ్బరము, కడుభయంకరమయిన శూల గలుగును.

పక్వాశయస్థ రక్తలక్షణము

పక్వాశయగతేచాపి రుజా గౌరవ మేవచ,
అధఃకాయే విశేషేణ శీతతాచ భవేదిహ. 130

తా. పక్వాశయమునందు రక్తముజేరియుండ, శూల, జడత్వము, నడుము యొక్క క్రిందిభాగమునందు విశేషముగ శీతలము గలుగును.

విద్ధలక్షణము

సూక్ష్మాస్య శల్యాభిహతం యదంగం త్వాశయం వినా,
ఉత్తుండితం నిర్గతంవా తద్విద్ధమితి నిర్దిశేత్. 131

తా. సూక్ష్మమైనముఖముగలశల్యముచే ఆమాశయముగాక తక్కినయంగముల యందు పొడువఁబడుటవలన బైలువెడలిన శల్యముగలదిగగాని, ముఖముగలదిగగాని యుండిన విద్ధ మనంబడును.

క్షతవ్రణలక్షణము

నాతిచ్ఛిన్నం నాతిభిన్న ముభయోర్లక్షణాన్వితం,
విషమం వ్రణమంగేషు తత్క్షతం త్వభినిర్దిశేత్. 132

తా. అంగము అతిభిన్నముగాక అతిఛిన్నముగాక యుండుటచే ఛిన్నభిన్నలక్షణ యుక్తంబై మిట్టపల్లముగలదై యుండిన క్షతజవ్రణ మనంబడును.

పిచ్ఛితవ్రణలక్షణము

ప్రహారపీడనాభ్యాంతు యదంగం పృథుతాంగతం,
సాసితత్పిచ్ఛితం విన్యా న్మజ్జా రక్తపరిప్లుతమ్. 133

తా. దెబ్బలవలనగాని, బండిమొదలైనవానిచే నలుగుటవలనగాని, అంగము విస్తరించి యెముకలతోగూడి మజ్జారక్తములయొక్క చేరిమిచే వ్రణభావముగలదై యుండిన పిచ్ఛిత మనంబడును.

ఘృష్టలక్షణము

ఘర్షణా దభిఘాతాద్వా యదంగం విగతత్వచం,
ఉషాస్రావాన్వితం తద్ధి ఘృష్ట మిత్యభినిర్దిశేత్. 134

తా. ఒరసికొనుటవలనగాని, లేక అభిఘాతమువలనగాని శరీరముయొక్కపైచర్మము వీడి మంటతోగూడి రక్తము స్రవించుచుండిన ఘృష్ట మనంబడును.

శల్యవ్రణలక్షణము

శ్యావంసశోథంపిటికాన్వితంచ ముహుర్ముహుశ్శోణితవాహినంచ,
మదూద్గతంబుద్బుదతుల్యమాంసం వ్రణంసశల్యంసరుజంవదంతి. 135

తా. వ్రణము నీలవర్ణము, వాపుగలకురుపులతో వ్యాప్తంబై పలుమారు రక్తమును స్రవింపఁజేయుచు మృదువుగ నుండినదై నీటిబుగ్గవలె పైకి లేచినటువంటి మాంసముగలదై వేదనతో గూడియుండిన శల్యవ్రణ మనంబడును.

కోష్ఠభేదలక్షణము

త్వచోతీత్యసిరాదీని భిత్వావా పరిహృత్యవా,
కోష్ఠేప్రతిష్ఠితం శల్యం కుర్యా దుక్తా నుపద్రవాన్. 136

తా. శల్య మేదుచర్మములకు లోభాగమున బ్రవేశించి నరములు, మాంసము, చేలునరములు, ఎముకలు-వీనిని భిన్నముజేసిగాని, లేకభిన్నముసేయకగాని కోష్ఠమును జెందిన కోష్ఠభేదమని తెలియవలయును. దానియందు పైఁజెప్పఁబడినశల్యవ్రణోపద్రవంబులు గలుగును.

అసాధ్యకోష్ఠభేదలక్షణము

తత్రాంతర్లోహితం పాండు శీతపాదకరాననం,
శీతోచ్ఛ్వాసం రక్తనేత్ర మానద్ధం పరివర్జయేత్. 137

తా. ఎవనికి రక్తములోన సంచితంబై పాండువర్ణముగ, కాళ్లు చేతులు చల్లగ నుండునో, శ్వాసము చల్లగ వెడలునో, నేత్రము లెఱ్ఱనైయుండునో, కడుపుబ్బరము గలిగియుండునో అట్టివారు యమాలయంబున కేగుదు రని తెలియవలయును.

మర్మక్షతసామాన్యలక్షణము

భ్రమః ప్రలాపః పతనం ప్రమోహః విచేష్టనంగ్లానిరథోష్ణతాచ,
ప్రస్తాంగతామూర్ఛసమూర్ధ్వవాత స్తీవ్రారుజో వాతకృతాశ్చతాస్తాః
మాంసోదకాభంరుధిరంచగచ్ఛే త్సర్వేంద్రియార్థోపరమ స్తథైవ,
దశార్ధసంఖ్యేష్వథవిక్షతేషు సామాన్యతోమర్మసులింగముక్తమ్.

తా. భ్రమ, తబ్బిబ్బుమాటలు, భూమిపైఁబడుట, ఇంద్రియమనోమోహాము గలుగుట, కాళ్లుచేతులు విదిలించుట, బడలిక, ఉష్ణముగలుగుట, అంగసంధులూడినటుల వేదనగలుగుట, మూర్ఛ, ఎగయూపిరి, వాతజన్యతీవ్రపీడగలుగుట, రక్తము మాంసము కడిగిననీళ్లవలె స్రవించుట, సర్వేంద్రియవ్యాపారము నశించుట-ఈలక్షణములు సామాన్యముగ ఉత్తరత్రజెప్పంబడు మర్మములైన మాంస, సిర, స్నాయు, అస్థి సంధుల యొక్క క్షతములవలన గలుగును.

మర్మరహితసిరావిద్ధలక్షణము

సురేంద్రగోపప్రతిమం ప్రభూతం రక్తంస్రవేత్తత్క్షయజశ్చవాయుః,
కరోతి రోగాన్వివిధాన్యథోక్తాన్ సిరాసువిద్ధాస్వథవాక్షతాసు.

తా. సిరను బొడుచుటవలనగాని, లేక దానియందు గాయము తగులుటవలనగాని ఇంద్రగోప పురుగువర్ణమువలె నెఱ్ఱనైన రక్తము మిక్కుటముగ స్రవించిన మర్మరహిత సిరాసిద్ధ మని తెలియవలయును. (మఱియు ఆరక్తక్షయమువలన వాతము ప్రకోపించి పలువిధములైన ఆక్షేపకాదిరోగముల గలుగంజేయును.)

స్నాయువిద్ధలక్షణము

కౌబ్జ్యంశరీరావయవావసాదః క్రియాస్వశక్తి స్తుములా రుజశ్చ,
చిరాద్వ్రణోరోహతియస్యచాపితంస్నాయువిద్ధంపురుషంవ్యవస్యేత్.

తా. కుబ్జత్వము, శరీరమునందు బడలిక, పనిచేయుట కశక్తత, కడువేదనగలిగి కాయము దీర్ఘకాలముమీఁద మాంసపూరితంబైన స్నాయువిద్ధ మని తెలియవలయును.

సంధివిద్ధలక్షణము

శోథాభివృద్ధిస్తుములారుజశ్చ బలక్షయఃపర్వసుభేదశోథా,
క్షతేషుసంధిష్వచలాచలేషు స్యాత్స్వకర్మోపరమశ్చలింగమ్. 142

తా. చలనముగాని, లేక అచలనముగాని గలసంధులయందు గాయము దగులుట వలన వాపుగలిగి వృద్ధిజెందుట, మిక్కుటముగ వేదనగలుగుట, సత్వము కొరవడుట, సంధులయందు భేదింపఁబడినటులనే పీడగలుగుట, వాచుట, ఏపనిని జేయుటకు దోఁచ కుండుట-ఈలక్షణములవలన సంధియందు గాయముదగిలినదని తెలియవలయును.

అస్థివిద్ధలక్షణము

ఘోరారుజోయస్యనిశాదినేషు సర్వాస్వవస్థాసుచనైతిశాంతిం,
భిషగ్విపశ్చిద్విదితార్థసూత్ర స్తమస్థివిద్ధంపురుషం వ్యవస్యేత్. 143

తా. రేయింబగలు భయంకరమైన పీడగలిగి జాగ్రదాది సర్వావస్థలయందు శాంతిజెందకుండిన వైద్యశాస్త్రవేత్తయగువాఁడు అస్థులయందు గాయముదగిలినదని తెలియవలయును.

సిరాదిమర్మవిద్ధలక్షణము

యథాస్వమేతానివిభావయేచ్చ లింగానిమర్మస్వభితాడితేషు,

తా. సిరాదిమర్మస్థానములయం దభిఘాతముగలిగిన పూర్వోక్తభ్రమప్రలాపే త్యాదిలక్షణములవలన తెలిసికొనవలయును. మఱియు చకారమువలన ఈలక్షణంబులును, సామాన్యలక్షణంబులును గలుగు నని తెలియందగును.

మాంసమర్మవిద్ధలక్షణము

పాండుర్వివర్ణ స్స్పర్శితం నవేత్తి యోమాంసమర్మస్వభితాడితస్స్యాత్.

తా. పాండురవర్ణము, వైవర్ణ్యము, స్పర్శజ్ఞాన శూన్యతగలవాఁడై యుండిన మాంసమర్మమునందు గాయముగలిగిన దని తెలియవలయును.

సర్వవ్రణోపద్రవములు

విసర్పః పక్షఘాతశ్చ సిరాస్తంభోపతానకః,
మోహోన్మాదవ్రణ రుజా జ్వర స్తృష్ణా హనుగ్రహః. 145
కాస శ్ఛర్ది రతీసారో హిక్కా శ్వాస స్సవేపథుః,
షోడశోపద్రవాః ప్రోక్తా వ్రణానాం వ్రణచింతకైః. 146

తా. విసర్పము, పక్షఘాతము, సిరాస్తంభనము, అపతానకము, మోహము, ఉన్మాదము, వ్రణమునందు పీడ, జ్వరము, దప్పి, * హనుగ్రహము, దగ్గు, వాంతి, అతిసారము, ఎక్కిళ్లు, శ్వాసము, వణఁకు అను పదునారు ఉపద్రవంబులు వ్రణములయందు గలుగునని వ్రణవేత్తలగువారు వచించెదరు.

ఆగంతుకవ్రణచికిత్స

యష్టీమధుకయుక్తేన కించిదుష్ణేన సర్పిషా,
మత్వాగంతువ్రణం వైద్యో ఘృతక్షౌద్రసమన్వితమ్. 147
శక్త్యాక్రియా ప్రయోక్తవ్యా పిత్తరక్తోష్మణా నిశి,

తా. ఆగంతుకవ్రణమునందు అతిమధురచూర్ణమును నేతిలోఁ గలిపి యొకింత యుష్ణముజేసి లేపనము జేయవలయును. మఱియు శక్త్యనుగుణ్యముగ నొకింత పిత్తకర, రక్తశోధనకర, ఉష్ణకరపదార్థములను నెయ్యి, తేనె, అనువానియుక్తముగ జేసి రాత్రులయం దుపచరింపవలయును.

ఆగంతుకవ్రణసామాన్యచికిత్స

బుధ్వాగంతువ్రణం వైద్యో ఘృత క్షౌద్ర సమన్వితామ్. 148
శీతాంక్రియాం చరేదాశు రక్తపిత్తోష్మనాశినీం,

తా. వైద్యుఁడు ఆగంతుకవ్రణలక్షణమును బాగుగ నెఱింగి రక్త, పిత్త, ఉష్ణనాశకర, శీతకరక్రియలను నెయ్యి తేనె అనువానియుక్తముగ జేయవలయును.

శుద్ధే సద్యోవ్రణే కుర్యా దూర్ధ్వం చాధశ్చ శోధనమ్. 149
లంఘనం చ బలం జ్ఞాత్వా భోజనంచాస్రమోక్షణం,

---

* హనుగ్రహ మన కటిమర్లు కట్టికొనుట.

తా. ప్రకోపించియుండు ఆగంతుకవ్రణములయందు వమన, విరేచన, లంఘన, భోజన, రక్తమోక్షణముల వ్రణబలానుగుణ్యముగ జేయించవలయును.

గౌరాదిఘృతము

గౌరా హరిద్రా మంజిష్ఠా మాంసీ మధుకమేవచ. 150
ప్రపౌండరీకం హ్రీబేరం నతం ముస్తం సచందనం,
జాతీ నింబ పటోలంచ కరంజం కటురోహిణీ. 151
మధూచ్ఛిష్టం మధూకంచ మహామేదా తథైవచ,
పంచవల్కలతోయేన ఘృతప్రస్థం విపాచయేత్. 152
ఏతద్గౌరాదికం సర్పి స్సర్వవ్రణవిశోధనం,
ఆగంతుకాశ్చ సహజా స్సుచిరోత్థాశ్చ యే వ్రణాః. 153
నాడీవ్రణశ్చ విషమో నశ్యం తేవ నసంశయః,

తా. గోరోచనము, పసపు, మంజిష్ఠ, జటామాంసి, అతిమధురము, ప్రపౌండరీకము, కురువేరు, గ్రంథితగరము, తుంగముస్తెలు, చందనము, జాజి, వేప, చేలిపొట్ల, క్రానుగవిత్తులు, కటుకరోహిణి, మైనము, ఇప్ప, మహామేద, పంచవల్కములు-వీనిని దంచి కషాయముగాచి అందొకప్రస్థము నెయ్యిగలిపి ఘృతపక్వముగ గాచి లేపనముజేసిన సర్వ వ్రణములు, ఆగంతుకవ్రణములు, సహజవ్రణములు, దీర్ఘకాలముగనుండువ్రణములు, నాడీవ్రణములు, దుష్టవ్రణములు-వీనిని నిస్సంశయముగ హరింపజేయును.

జాత్యాదితైలము

జాతీ నింబ పటోలానాం నక్తమాలస్య పల్లవాః. 154
సిక్థకం మధుకం కుష్ఠం ద్వే నిశే కటురోహిణీ,
మంజిష్ఠా పద్మకం లోధ్ర మభయా నీలముత్పలమ్. 155
తుత్థకం శారిబాబీజం నక్తమాలస్యచ క్షిపేత్,
ఏతాని సమభాగాని పిష్ట్వా తైలం విపాచయేత్. 156
విషవ్రణసముత్థేషు స్ఫోటకేషుచ కచ్ఛుషు,
కండూ విసర్పరోగేషు కీటదష్టేషు సర్వథా. 157
సద్యశ్శస్త్రప్రహారేషు దగ్ధవిద్ధక్షతేషుచ,
నఖదంతక్షతే దేహే దుష్టమాంసావఘర్షణే. 158
భక్షణార్థమిదం తైలం హితం శోధనరోపణం,

తా. జాజియాకు, వేపాకు, చేలిపొట్లాకు, క్రానుగాకు, మైనము, అతిమధురము, చెంగల్వకోష్టు, పసపు, మ్రానిపసపు, కటుకరోహిణి, మంజిష్ఠ, పద్మకాష్ఠము, లొద్దుగ, కరక్కాయ, నల్లకలువగడ్డలు, మైలుతుత్థము, సుగంధిపాలవేరు, కానుగవిత్తులు-వీనిని సమభాగములుగ గ్రహించి నూరి కల్కముజేసి అందు తైలముగలిపి చిక్కగగాచి సేవించిన విషమవ్రణము, సర్వస్ఫోటకములు, గజ్జి, దురద, విసర్పము, పురుగుకాటు, శస్త్రప్రహారమువలన తత్కాలమునగలిగిన గాయము, కాలుటవలన గలిగిన గాయము, పొడుచుటవలన గలిగినగాయము, నఖదంతమువలన గలిగినగాయము, శరీరమునందలి దుష్టమాంసమును భేదించుటవలన గలిగిన గాయము, ఒరిపిడివలన గలిగిన గాయము పరిశుద్ధమై మాంసపూరితంబయి మానును.

దూర్వాదితైలము

దూర్వాస్వరస సంసిద్ధం తైలం కంపిల్లకేనవా. 159
దార్వీత్వచశ్చ కల్కేన ప్రధానం వ్రణరోపణం,

తా. గరికరసములోగాని, కంపిల్లరసములోగాని, లేక మ్రానిపసపుపట్టకల్కములోగాని, తైలముగలిపి చిక్కగగాచి లేపనముజేసిన వ్రణము మాని మాంసపూరితంబగును. ఇది శ్రేష్ఠంబయినది.

ఆమాశయభేదోపచారము

ఆమాశయస్థే రుధిరే వమనం పథ్య ముచ్యతే. 160
పక్వాశయాస్థే దేయంచ విరేచన మసంశయం,

తా. గాయము తగులుటవలన ఆమాశయమునందు రక్తముజేరియుండిన వమనమును, పక్వాశయమునందు రక్తముజేరియుండిన నిస్సంశయముగ విరేచనమును జేయించవలయును.

విపరీతకమల్లతైలము

సిందూర కుష్ఠ విష హింగు రసోన చిత్ర
బాణాంఘ్రి లాంగలిక కల్కవిపక్వతైలం,
ప్రాసాదమంత్ర హుతహుంకృతతుత్థఫేనః
క్లిన్నవ్రణ ప్రశమనో విపరీతమల్లః. 161
ఖడ్గాభిఘాత గురుగండ మహోపదంశ
నాడీవ్రణవ్రణ విచర్చిక కుష్ఠ పామాః,
ఏతాన్నిహంతి విపరీతకమల్లనామ
తైలం యథేష్టశయనాసనభోజనస్య. 162

తా. సిందూరము, చెంగల్వకోష్టు, నాభి, ఇంగువ, వెల్లుల్లిపాయలు, చిత్రమూ

లము, తెల్లవెంపలి, చెన్నచర్లగడ్డ, హారిదళము, మైలుతుత్థము, ఏలాలు, నల్లమందు-వీనిలో తైలముగలిపి కాచి వ్రణములయందు లేపనముజేసిన స్రావముగలవ్రణముల శమింపంజేయును. మఱియు విపరీతమల్లకమను నీతైలలేపనమువలన కత్తిగాయము, పెద్ద గంటులు, భయంకరమైన ఉపదంశము, నాడీవ్రణములు, వ్రణము, విచర్చిక, కుష్ఠువు, గజ్జి హరించును. దీనియందు పథ్యనియమములు లేవు.

సప్తవింశతిగుగ్గులము

త్రికటు త్రిఫలా ముస్తా విడంగామృత చిత్రకం,
పటోలం పిప్పలీమూలం హపుషా సురదారుచ. 163

తుంబురుం పుష్కరం చవ్య విశాలా రజనీద్వయం,
బిడం సౌవర్చల క్షారం సైంధవం గజపిప్పలీ. 164

యావంత్యేతాని సర్వాణి తావ ద్విగుణగుగ్గులుః,
కోలప్రమాణాం వటికాం భక్షయే న్మధునాసహ. 165

కాసం శ్వాసం తథా శోఫ మర్శాంసిచ భగందరం,
హృచ్ఛూలం పార్శ్వశూలంచ కుక్షి వస్తి గుదే రుజమ్. 166

అశ్మరీం మూత్రకృచ్ఛ్రంచ హ్యాంత్రవృద్ధిం తథా క్రిమీన్,
చిరజ్వరోపసృష్టానాం క్షతోపహత చేతసామ్. 167

ఆనాహంచ తథోన్మాదం సర్వకుష్ఠోదరాణిచ,
నాడీదుష్టవ్రణా న్సర్వాన్ ప్రమేహాన్ శ్లీపదం తథా. 168

ధన్వంతరికృతో హ్యేష స్సర్వరోగనిషూదనః,
సప్తవింశతికో నామ గుగ్గులుః ప్రథితో మహాన్. 169

తా. త్రికటుకములు, త్రిఫలములు, తుంగముస్తెలు, వాయువిడంగములు, శుద్ధిజేసిననాభి, చిత్రమూలము, చేదిపొట్ల, మోడి, బోడతరము, దేవదారు, ధనియాలు, పుష్కరమూలము, చవ్యము, వెట్టిపుచ్చ, పసపు, మ్రానిపసపు, బిడాలవణము, సౌవర్చలవణము, సర్జక్షారము, యవక్షారము, సైంధవలవణము, ఏనుగుపిప్పలి-వీనిని సమభాగములుగ చూర్ణముజేసి దానికి రెండింతలు శుద్ధిజేసిన గుగ్గిలమునుగలిపి, మర్దించి రేగుగింజంత మాత్రలుజేసి తేనెతో సేవించిన దగ్గు, ఉబ్బసము, వాపు, మూలవ్యాధి, భగందరము, గొమ్మునొప్పి, పార్శ్వశూల, లోకడుపు పొత్తికడుపు గుదము అనువానియందలిశూల, అశ్మరి, మూత్రకృఛ్రము, ఆంత్రవృద్ధి, క్రిములు, పురాణజ్వరము, గాయము, కడుపుబ్బరము, ఉన్మాదము, సర్వకుష్ఠువులు, సర్వోదరములు, దుష్టనాడీవ్రణములు, ప్రమేహము, శ్లీపదము వీనిని హరింపంజేయును. ఇది సర్వరోగవినాశనార్థంబై ధన్వంతరిచే జెప్పంబడియెను. ఇది కడు శ్రేష్ఠంబయినది.

——◉ * నాడీవ్రణ నిదానము ◉——

యశ్శోథ మామ మతిపక్వ ముపేక్షతేఽజ్ఞో
యోవావ్రణం ప్రచురపూయ మసాధువృత్తః,
అభ్యంతరం ప్రవిశతి ప్రవిదార్య తస్య
స్థానాని పూర్వవిహితాని తతస్సపూయః. 170
తస్యాతిమాత్రగమనాద్గతిరిష్యతేతు
నాడీవయద్వహతి తేనమతాతునాడీ. 171

తా. మూర్ఖమనుజుఁడు పండినవాపు నపక్వ మని యెఱింగి యుపేక్షించుటవలన గాని, లేక చీము నిండియుండు వ్రణము నుపేక్షించుటవలనగాని దానియందు చీము పూర్వోక్త త్వఙ్మాంసాదికస్థానములం జెంది భేదించి మిక్కుటముగ లోని కేగుటవలన ఏక మార్గముగలదై దానివలన చీము నాడివలె గారుచుండిన నాడీవ్రణ మనంబడును.

——◉ నాడీవ్రణభేదములు ◉——

దోషైస్త్రిభిర్భవతిసాపృథగేకశశ్చసంమూర్ఛితైరపిచశల్యనిమిత్తతోన్యా,

తా. నాడీవ్రణము వాత, పిత్త, శ్లేష్మ, సన్నిపాత, శల్యజములన నైదు విధంబులు.

——◉ వాతనాడీవ్రణలక్షణము ◉——

తత్రానిలాత్పరుషసూక్ష్మముఖీసశూలా ఫేనానువిద్ధమధికంస్రవతిక్షపాసు.

తా. ముఖము రూక్షముగ, సన్నగనుండుట, శూలగలుగుట, రాత్రులయందు నుఱుగుతోఁగూడినస్రావము మిక్కుటముగ గలుగుట-ఈలక్షణములు గలది వాతనాడీ వ్రణమని తెలియవలయును.

——◉ పిత్తనాడీవ్రణలక్షణము ◉——

పిత్తాత్తుతృడ్జ్వరకరీపరిదాహయుక్తాపీతంస్రవత్యధికముష్ణమహస్సుచాపి,

తా. దప్పి, జ్వరము, దాహముగలుగుట, చీము పసుపువర్ణము, ఉష్ణముగలదై పగటియందధికముగ స్రవించుట-ఈలక్షణములుగలది పిత్తనాడీవ్రణమని తెలియవలయును.

——◉ కఫజనాడీవ్రణలక్షణము ◉——

జ్ఞేయా కఫా ద్బహుఘనార్జున పిచ్ఛిలాస్రా,
స్తబ్ధా సకండురరుజా రజనీప్రవృద్ధా. 173

తా. చీము గట్టిగ, తెల్లగ, బంకగ వెడలుట, జడముగనుండుట, దురద, పీడ

* నాడీవ్రణ మన నారికురుపు.

గలుగుట, రాత్రులయం దధికముగ చీముస్రవించుట - ఈలక్షణములుగలది శ్లేష్మజ నాడీవ్రణమని తెలియవలయును.

శల్యజనాడీవ్రణలక్షణము

నష్టంకథంచిదనుమార్గముదీరితేషు స్థానేషుశల్యమచిరేణగతింకరోతి,
సాఫేనిలంమథితముష్ణమసృగ్విమిశ్రం స్రావంకరోతిసహసాసరుజంచ
నిత్యమ్. 174

తా. కంటకాదిశల్యములు చర్మముమొదలగువానియందు ప్రవేశించి యగుపడక నియమములైన వేగక్షయాదికారణరహితంబులై సూక్ష్మమార్గముగలవై శల్యజవ్రణమును గలుగంజేయును. దానియందు స్రావము నురుగుగ, వేడిగ, రక్తయుక్తముగ వెడలుటయే గాక మథింపఁబడినటుల పోట్లును గలిగియుండును.

సన్నిపాతజనాడీవ్రణలక్షణము

దాహ జ్వర శ్వసన మూర్ఛన వక్త్రశోషా
యస్యాం భవంతి విహితానిచ లక్షణాని,
తామాదిశే త్పవనపిత్తకఫప్రకోపా
ద్ఘోరా మసుక్షయకరీమివ కాళరాత్రిమ్. 175

తా. దాహము, జ్వరము, శ్వాసము, మూర్ఛ, నోరెండుట అనులక్షణంబులును, పూర్వోక్తవాత, పిత్త, కఫప్రకోపమువలన గలిగెడి లక్షణంబులును గూడియుండిన సన్నిపాతజనాడీవ్రణమని తెలియవలయును. ఇది భయంకరమై ప్రాణముల హరింపంజేయుట యందు కాళరాత్రితో సమానంబైయుండును.

నాడీవ్రణసాధ్యాసాధ్యలక్షణము

నాడీత్రిదోషప్రభవానసిధ్యే చ్ఛేషాశ్చతస్రఃఖలు యత్నసాధ్యాః.

తా. సన్నిపాతజనాడీవ్రణం బసాధ్యము. తక్కినవి నాలుగును యత్నమువలన సాధ్యంబులగును.

నాడీవ్రణసామాన్యచికిత్స

నాడీనాం గతి మన్విక్ష్య శస్త్రేణోత్పాట్య కర్మవిత్,
సర్వవ్రణక్రమం కుర్యా చ్ఛోధనారోపణాదికమ్. 177
కృశ దుర్బల భీరూణాం నాడీమర్మాశ్రితాతుయా,
క్షారమాత్రేణ సంఛిద్యా న్నశస్త్రేణ కదాచన. 178

తా. బుద్ధిమంతుఁడగు వైద్యుఁడు నాడిగతినెఱింగి శస్త్రముచే దానింజీల్చి సర్వవ్రణములయందు జేయునటులనే శోధన, రోపణాదికక్రియలం జేయవలయును. మఱియు కృశత్వము, సత్వహాని, భయముగలవారలకు జనించిన నాడీవ్రణమును, మర్మ

స్థలములయందు జనించిన నాడీవ్రణమును, క్షారమువలన ఛేదనము జేయవలయునేగాని శస్త్రమువలన నెప్పుడును ఛేదనము జేయం జనదు.

వాతనాడీవ్రణచికిత్సాక్రమము

నాడీం వాతకృతాం సాధు పాటితాం లేఖయే ద్భిషక్,
ప్రత్యక్పుష్పీఫలయుతై స్తిలైః పిష్టైః ప్రలేపయేత్. 179

తా. వాతనాడీవ్రణమును శస్త్రముతో జీల్చి లేఖనక్రియంజేసి దానిపై తెల్లయుత్తరేణువిత్తులను, నువ్వులను నూరి లేపనము జేయవలయును.

పిత్తజనాడీవ్రణశూలకు తిలాదిలేపము

పైత్తికం తిల మంజిష్ఠా నాగదంతీ నిశాహ్వయైః,

తా. పిత్తజనాడీవ్రణమునందు నువ్వులు, మంజిష్ఠ, నాగదంతి, పసపు - వీనిని నూరి లేపనము సేయవలయును.

కఫజనాడీవ్రణమునకు తిలాదిలేపము

శ్లైష్మికం తిల యష్ట్యాహ్వానికుంభారిష్ట సైంధవైః. 180

తా. కఫజనాడీవ్రణమునందు నువ్వులు, అతిమధురము, నాగదంతి, వేప సైంధవలవణము - వీనిని నూరి లేపనము సేయవలయును.

శల్యనాడీవ్రణమునకు తిలాదిలేపము

శల్యజాం తిల మంజిష్ఠా మధ్వాజ్యైః ర్లేపయే న్మహుః,

తా. శల్యనాడీవ్రణమునందు నువ్వులు, మంజిష్ఠ వీనిని తేనె, నేతితో నూరిపలుమారు లేపనము సేయవలయును.

నాడీవ్రణచికిత్స

ఆదౌ భగ్నం విధిత్వాతు సేచయే చ్ఛీతవారిణా. 181
పంకేనా లేపనం కార్యం బంధనంచ కుశాన్వితం,
ఆలేపనార్థం మంజిష్ఠా మధుకం చామ్లపేషితమ్. 182
శతధౌత ఘృతోన్మిశ్రం శాలిపిష్టంచ లేపనం,
నాడీనాం గతిమన్వీక్ష్య శస్త్రేణోత్పాట్య కర్మవిత్. 183

తా. అభిఘాతాదికములవలన యెముకలు విఱిగిన దానిపై తొలుత శీతోదకమును పోసి తదనంతరము శస్త్రాదికములతో సిరలకపాయము గలుగకుండునటుల శరీరమున గ్రుచ్చికొనియుండు శల్యములయుక్తితో దీసి దానిపై ఎఱ్ఱమన్నును బూసి దర్భల నునిచి

కట్టుగట్టి పిదప మంజిష్ఠను, అతిమధురమును నిమ్మపండ్లరసముతో నూరి లేపనము జేసి పిదప నూరుమార్లు కడుగఁబడిన నేతిలో బియ్యపు పిండిని గలిపి లేపనము జేయవలయును.

జాత్యాదివర్తి

జాత్యర్క శమ్యాకకరంజదంతీ సింధూత్థసౌవర్చలయావశూకైః,
వర్తిఃకృతాహంత్యచిరేణనాడీంస్నుక్షీరపిష్టాపహసైంధవేన. 184

తా. జాజి, జిల్లేడు, రేల, క్రానుగ, దంతివేరు, సైంధవలవణము, సౌవర్చలవణము, యవక్షారము - వీని నుదకముతో నూరి వస్త్రమునకు బట్టించి వర్తిజేసిగాని, లేక జెముడు పాలతో సైంధవలవణమునునూరివర్తిజేసిగాని వ్రణమునం దునిచిన నాడీవ్రణము శీఘ్రముగ హరించును.

నిర్గుండీతైలము

సమూలపత్రాం నిర్గుండీం పీడయిత్వా రసేనతు,
తేన సిద్ధం సమం తైలం నాడీదుష్టవ్రణాపహమ్. 185

తా. వావిలిసమూలమును దంచి రసముదీసి దానికి సమముగ నూనె గలిపి తైలపక్వముగకాచి లేపనముచేసిన దుష్టనాడీవ్రణము హరించును.

నరాస్థితైలము

నరాస్థితైలలేపేన స్ఫుటిత శ్శుష్యతి వ్రణః,

తా. మనుజునియొక్క యెముకలనూనెను లేపనముజేసిన వ్రణము పగిలి యెండును.

విడంగాదిగుగ్గులు

విడంగ త్రిఫలా వ్యోష చూర్ణం గుగ్గులునాసమమ్. 186
సర్పిషా వటికాం కుర్యాత్ఖాదేద్వాహితభోజనః,
దుష్టవ్రణాపచీ మేహ కుష్ఠ నాడీ విశోధనః. 187

తా. వాయువిడంగములు, త్రిఫలములు, త్రికటుకములు-వీనిని చూర్ణముజేసి దీనికిసమముగ శుద్ధిజేసిన గుగ్గిలమునుగలిపి నేతితో మర్దించి యుంటలుచేసి సేవించిన దుష్టవ్రణము, అపచి, మేహము, కుష్ఠము, నాడీవ్రణము హరించును. దీనియందు చప్పిడి పథ్యము నాచరింపవలయును.

ఆరగ్వధాదివర్తి

ఆరగ్వధ నిశా కోల చూర్ణాజ్య క్షౌద్రసంయుతా,
సూత్రవర్తిర్వ్రణేయోజ్యా శోధనీగతినాశినీ. 188

తా. రేల, పసపు, రేగుకాయ వీనిని చూర్ణముచేసి నెయ్యి, తేనె గలిపి దానిలో నూలుతో పేడినవర్తిని తడిపి వ్రణములో నునిచిన వ్రణశుద్ధంబై దానిగతి హరించును,

గుగ్గుల్వాది లేపము

గుగ్గులు స్త్రిఫలా వ్యోషై స్సమాంశై శ్చాజ్యయోజితః,
నాడీదుష్టవ్రణంచాపి జయేదపి భగందరమ్. 189

తా. శుద్ధిజేసిన మహిసాక్షిగుగ్గిలము, త్రిఫలములు, త్రికటుకములు-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి నేతితో నూరి లేపనము జేసిన దుష్టనాడీవ్రణమును, భగందరమును హరింపంజేయును.

సర్వవ్రణములయందు పథ్యము

యవషష్టిక గోధూమ పురాణాసితశాలయః,
మసూర తువరీ ముద్గయూషశ్చ మధు శర్కరః. 190
విలేపీ లాజమండశ్చ జాంగలా మృగపక్షిణః,
ఘృతం తైలం పటోలంచ వేత్రాగ్రం బాలమూలకమ్. 191
వార్తాకం కారవేల్లంచ కర్కోటీ తండులీయకం,
ఏతత్పథ్యం నరైస్సేవ్యం యథావస్థయథామలమ్. 192
వ్రణశోధే వ్రణే సద్యోవ్రణే నాడీవ్రణేషుచ,

తా. యవలు, ౬౦ దినములకు ఫలించినవడ్లబియ్యము, గోధుమలు, నల్లనిప్రాతబియ్యము, చిఱుసెనగలు, కందులు, పెసలు అనువాని యూషము, తేనె, పంచదార, విలేపి, పేలాలయొక్కమండము, జాంగలదేశములోని పశుపక్షిమాంసము, నెయ్యి, నూనె, పొట్లకాయ, వెదురుమొలక, లేతముల్లంగి, వంకాయ, కాకరకాయ, ఆకాకరకాయ, చిఱ్ఱికూర-ఇవి వ్రణశోధనము, వ్రణము, సద్యోవ్రణము, నాడీవ్రణము అనువానియందు పథ్యకరంబులు. అట్లగుటంజేసి వాని నాయారోగావస్థాభేదముల, దోషభేదముల నెఱింగి యథాయోగ్యముగ పథ్యమునం దునిచికొవలయును.

వ్రణములయం దపథ్యము

రూక్షామ్లశీతంలవణంవ్యవాయ మాయాసముచ్చైఃపరిభాషణంచ,
స్త్రియాసమాలోకనమహ్నినిద్రాం ప్రజాగరంచంక్రమణంనితాంతమ్.
శోకంవిరుద్ధాశనమంబుపానం తాంబూలశాకానిచపత్రవంతి,
అజాంగలంమాంసమసాత్మ్యమన్నంవివర్జయేత్తంసతతంప్రయత్నాత్.

తా. రూక్షము, పులుసు, శీతలము, ఉప్పుగలరసములు, మైథునము, శ్రమ, బిగ్గరగ మాటలాడుట, స్త్రీలంజూచుట, పగటినిద్ర, రాత్రులయందు జాగరణము, కడుసంచారము, శోకము, విరుద్ధాశనము, ఉదకపానము, విడెము, ఆకుకూరలు, జలచర

జంతుమాంసము, శరీరప్రకృతి కనుగుణముగానియన్నము-ఇవియన్నియు వ్రణములయందపథ్యకరంబులగుటచే వానిని ప్రయత్నపూర్వకముగ వర్జింపవలయును.

అగ్నిదగ్ధవ్రణనిదానము

వాక్యమ్. తత్ర స్నిగ్ధం రూక్షం వాశ్రిత్య ద్రవ్య మగ్నిర్దహతి,అగ్నిసంతప్తోహి స్నేహ సూక్ష్మమార్గానుసారిత్వాత్, త్వగాదీ ననుప్రవిశ్యాశు దహతి, తస్మాత్స్నేహ దగ్ధేఽధికారుజో భవంతి,తత్రప్లుష్టం దుర్దగ్ధం సమ్యగ్దగ్ధ మతిదగ్ధంచేతి చతుర్విధం భవత్యగ్నిదగ్ధమ్. 195

తా. అగ్నిస్నిగ్ధ, రూక్షద్రవ్యాశ్రితంబై దహనముసేయును. మఱియుఅగ్నిచే తపింపఁబడినతైలము సూక్ష్మమార్గములవలన (అనఁగా రోమకూపములవలన) త్వఙ్మాంసాది సప్తధాతువులయందు ప్రవేశించి శీఘ్రముగ దహింపఁజేయును. కావున స్నేహదగ్ధమున అధికమైన వేదనలుగలుగును. ఆయగ్నిదగ్ధముప్లుష్టము, దుర్దగ్ధము, సమ్యగ్దగ్ధము, అతిదగ్ధము అని నాలుగు విధంబులు.

విశేషజ్ఞానము

వాక్యమ్. తత్ర వివర్ణమాత్ర ప్లుష్యతే తత్ప్లుష్టమ్, యత్రోత్తిష్ఠంతి స్ఫోటా స్తీవ్రదాహవేదనా శ్చిరాచ్చోపశామ్యంతి తద్దుర్దగ్ధమ్, సమ్యగ్దగ్ధ మవగాఢం తాళఫలవర్ణం సుస్థితం పూర్వలక్షణయుక్తం, అతిదగ్ధంతు త్వఙ్మాంసావలంబన గాత్రవిశ్లేషణ సిరా స్నాయు సంధ్యస్థి వ్యాపాదేనాతిమాత్ర వేదనా జ్వరదాహపిపాసామూర్ఛా శ్వాసోపద్రవాభవంతి, ఇతిప్లుష్టాదిభేదేన వహ్నిదగ్ధశ్చతుర్విధో వ్రణో భవతి. 196

తా. అందు చర్మము వివర్ణంబగుచఁఉకు కాలిన ప్లుష్టమనియు, కాలినదానిపై బొబ్బలుగలిగి తీవ్రదాహవేదనాయుక్తంబై దీర్ఘకాలముమీఁద శాంతిఁజెందిన దుర్దగ్ధమనియు, లోతైన మూలముగలదై తాటిపండుతో తుల్యమైనవర్ణముగలదై బొబ్బలతో వ్యాప్తంబై కడుదాహవేదనాయుక్తంబై యుండిన సమ్యగ్దగ్ధమనియు, చర్మమాంసముల దహింపఁజేయుటచే వాని నూడునటులఁజేసి సిరలు, స్నాయువులు, సంధులు, అస్థులు అనువానిఁజెఱచి కడువేదనను, జ్వరమును, మంటను, దప్పిని, మూర్ఛను, శ్వాసమును గలుగఁజేసిన అతిదగ్ధమనియు తెలియవలయును. ఈభేదములవలన అగ్నిదగ్ధవ్రణము నాలుగువిధంబులు.

అగ్నిదగ్ధవ్రణచికిత్స

ప్లుష్టస్యాగ్ని ప్రశమనే కార్యముష్ణం తథౌషధం,

శీతాముష్ణాం చ దుర్దగ్ధే క్రియాం కుర్యా త్తతఃపునః. 197
ఘృతాలేపనసేకాంస్తు శీతాన్యేవాస్య కారయేత్,
అతిదగ్ధే విశీర్ణాని మాంసాన్యుద్ధృత్య శీతలామ్. 198
క్రియాం కుర్యాచ్చ తాం కాలే శాలితండులకండనైః,
తిందుక్యాశ్చ కషాయైర్వా ఘృతమిశ్రైః ప్రలేపయేత్. 199
సమ్యగ్దగ్ధేతుగాక్షీరి ప్లక్షచందన గైరికైః,
సామంతైః సర్పిషాయుక్తై రాలేపం కారయేద్భిషక్. 200

తా. ప్లుష్టాగ్నిశమనార్థంబై ఉష్ణకరౌషధముల లేపనముసేయవలయును. దుర్దగ్ధమున శీతకరక్రియలనుగాని, లేక ఉష్ణకరక్రియలనుగాని జేసి తదనంతరము ఘృతాదుల యొక్క లేపనము, సేచనము మొదలగు శీతకరక్రియలను జేయవలయును. అతిదగ్ధమున శిథిలంబై వ్రేలుచుండు మాంసమును ఛేదించి శీతకరక్రియలను, వరిబియ్యపుపిండిని నల్లతుమికపట్టకషాయముతోడంజేర్చి నేతినిగలిపి లేపనమును జేయవలయును. సమ్యగ్దగ్ధమున వెదురుప్పు, మఱ్ఱి, చందనము, కావిరాయి, తిప్పతీగె అనువానికల్కములో నెయ్యిగలిపి కాచి లేపనము సేయవలయును.

పథ్యాదిలేపము

పథ్యా కర్దమ జీరక మధు సిక్థక సర్జ మిశ్రితో లేపః,
గవ్యం ఘృత మపహరతిచ పావకజనితం వ్రణం సద్యః. 201

తా. కరక్కాయ, బురద, జీలకఱ్ఱ, అతిమధురము, మైనము, గుగ్గిలము - వీనిని నూరిగాని, లేక ఆవునేతినిగాని లేపనము జేసిన అగ్నిదగ్ధవ్రణము శమించును.

సుధాదిలేపము

సుధాం పురాతనీం దధ్నో వారిణా పరివేషితాం,
లేపనం తైలదగ్ధస్య విస్ఫోటవ్యాధినాశనమ్. 202

తా. ప్రాతసున్నమును పెరుగుమీఁది తేటనీటితో నూరి లేపనము జేసిన వేడి నూనెవలన గలిగిన బొబ్బలు మానును.

దగ్ధయవచూర్ణము

దగ్ధయవభస్మచూర్ణం తిలతైలాక్తం ప్రలేపనాదచిరాత్,
హరతి శిఖిదాహదగ్ధం భూయోఽభ్యంగాద్వ్రణంచాశు. 203

తా. యవలనుగాల్చి మసిజేసి నువ్వులనూనెలోఁగలిపి పలుమారు లేపనము జేసిన అగ్నిదగ్ధవ్రణము శీఘ్రముగ మానును.

చందనాది తైలము

చందనం వటశృంగాశ్చ మంజిష్ఠా మధుకం తథా,
ప్రపౌండరీకం దూర్వాచ పతంగం ధాతకీ తథా. 204
ఏతైస్తైలం విపక్తవ్యం గోక్షీరేణ సమాయుతం,
అగ్నిదగ్ధే వ్రణేశ్రేష్ఠం తత్క్షణాద్రోపణం పరమ్. 205

తా. చందనము, మఱ్ఱియూడకొనలు, మంజిష్ఠ, అతిమధురము, ప్రపౌండరీకము, గరిక, రసకర్పూరము, ఆరెపువ్వు అనువానికల్కములో ఆవుపాలు, నూనె కలిపి చిక్కగ తైలముకాచి లేపనముజేసిన అగ్నిదగ్ధవ్రణము తత్క్షణమున మాంసపూరితంబై మానును.

పటోలాది తైలము

సిద్ధం కషాయ కల్కాభ్యాం పటోల్యాః కటుతైలకం,
దగ్ధవ్రణరుజా స్రావ దాహ విస్ఫోటనాశనమ్. 206

తా. చేదుపొట్లకషాయములోగాని, లేక దానికల్కములోగాని తెల్లావనూనెను గలిపి చిక్కగకాచి లేపనముజేసిన అగ్నిదగ్ధవ్రణమునందలిపీడ, స్రావము, మంటలు, బొబ్బలు వీనిని హరింపంజేయును.

మధూచ్ఛిష్టాది తైలము

మధూచ్ఛిష్టం సమధుకం లోధ్రం సర్జరసం తథా,
మూర్వా చందన మంజిష్ఠం పిష్ట్వా సర్పిర్విపాచయేత్. 207
సర్వేషా మగ్నిదగ్ధానాం వ్రణరోపణముత్తమం,

తా. మైనము, అతిమధురము, లొద్దుగ, గుగ్గిలము, గరిక, చందనము, మంజిష్ఠ అనువానికల్కములో నెయ్యిగలిపి చిక్కగకాచి లేపనముజేసిన అగ్నిదగ్ధవ్రణములన్నియు మాంసపూరితంబులై మానును.

లూతవ్రణలక్షణము

భ్రమ శ్వాస జ్వరం దాహం మూర్ఛా ఘూర్ణం సకంపనమ్. 208
శూలం దృష్టి ర్మహారౌద్రం లూతాః కుర్వంతి దేహినాం,

(మాధవనిదానే)

తా. భ్రమ, ఉబ్బసము, జ్వరము, దాహము, మూర్ఛగలుగుట, ఒడలుదిరుగుట, శరీరమువణకుట, శూల, కడుభయంకరమైన దృష్టిగలుగుట-ఈలక్షణములుగలది లూతవ్రణమని తెలియవలయును. (దీనియందు వాత, పైత్త, శ్లేష్మ, త్రిదోషభేదంబులుగలిగియుండును.)

త్రిదోషజలూతలక్షణము

భ్రువోర్మధ్యే గళే హస్తే స్తనే కంఠేచ మూర్ధని 209
హృది పృష్ఠే మర్మణిచ లూతస్స్యాత్తు త్రిదోషజః,
అసాధ్యా కష్టసాధ్యావా జ్ఞాత్వా వైద్యఉపాచరేత్. 210

తా. కనుబొమలయొక్క మధ్యప్రదేశము, గళము, హస్తములు, స్తనములు, కంఠము, శిరము, హృదయము, వీపు అను మర్మస్థలములయందు వ్రణములు జనించిన త్రిదోషలూతయని దెలియవలయును. వీనియొక్క అసాధ్య, కష్టసాధ్యముల నెఱింగి వైద్యుఁడు చికిత్సింపవలయును.

అసాధ్యలూతలక్షణము

పక్వజంబూఫలాకారం తథారక్తం ప్రవేద్యది,
దంతోష్ఠం శ్యామలం యస్య లూతదోషీ న జీవతి. 211
తథాపి తస్య కర్తవ్యా చికిత్సా జీవితావధి,

తా. నేరేడుపండువర్ణముగలదై రక్తమును గార్చుచు దంతములు, పెదవి నల్లనై యుండిన అట్టిలూతరోగి మృతిచెందునని తెలియవలయును. ఐనను జీవించి యుండు వఱకు చికిత్సంజేయవలయును.

వాతలూతచికిత్స

ఉత్పలం చందనం కుష్ఠం జీవంతీం శుంఠి పాటలామ్. 212
మదనం బిల్వ నిర్గుండీ దమనం బ్రహ్మదండికాం,
నఖంచ తగరంచైవ వేతసం వరుణం తథా. 213
జలే పిష్ట్వా ప్రలేపోఽయంవాతలూతనివారణం, (మాధవనిదానే)

తా. నల్లకలువ, శ్రీగంధము, చెంగల్వకోష్టు, మనుబాల, శొంఠి, కలిగొట్టు, మ్రంగవేరు, మారేడు, వావిలి, దవనము, బ్రహ్మదండి, నఖము, గ్రంథితగరము, ప్రబ్బలి, ఉలిమిడి - వీనిని సమభాగములుంగ నుదకముతో నూరి లేపనముజేసిన వాతలూతవ్రణము హరించును.

వాతలూతకు లాంగల్యాదిలేపము

లాంగలీ భానుమూలంచ గ్రహధూమాజమూత్రకమ్. 214
దుత్తూరస్యఫలే క్షిప్త్వా లేపోలూతవినాశకృత్,

తా. చన్నచర్లగడ్డ, జిల్లేడువేరు, కరుధూపము - వీనిని మేకపంచితముతోనూరి ఉమ్మెత్తకాయలోనునిచి పుటంబిడి నూరి లేపనముజేసిన వాతలూతవ్రణము మానును.

పైత్తలూతచందనాదిలేపము

చందనం చోత్పలం ముస్తాం లాంగలీం శుంఠి రేణుకామ్. 215
వాలుకం మధుయష్టీంచ కుసుంభవల్కలాన్వితం,
తుల్యం పిష్ట్వా జలైర్లేపః పిత్తలూతప్రశాంతయే. (ఆయుర్వేదే)

తా॥ చందనము, నల్లకలువదుంపలు, తుంగముస్తెలు, చన్నచర్లగడ్డ, శొంఠి, రేణుకలు, కూతురుబుడమ, యష్టిమధుకము, కుసుంబపట్ట-వీనిని సమభాగములుగ నుదకముతో నూరి లేపనముజేసిన పైత్తలూతవ్రణము మానును.

శ్లేష్మలూతకు శ్లేష్మాటకాదిలేపము

శ్లేష్మాట శారిబా ముస్తా వరుణం నాగపుష్పికాం,
వహ్నిం పాటల పారావత్సపలం వంశత్వచం సమమ్. 217
జలైః పిష్ట్వా ప్రలేపోఽయం కఫలూతప్రశాంతయే, (చరకే)

తా॥ విరిగిచెక్క, సుగంధపాల, తుంగముస్తెలు, ఉలిమిడి, నాగసంపంగి, చిత్రమూలము, కలిగొట్టు, చిరుబొద్ది - వీనిని సమభాగములుగ చూర్ణముజేసి దీనికి సముగ వెదురుపీచుగలిపి ఉష్ణోదకముతోనూరి లేపనముజేసిన శ్లేష్మలూతవ్రణముమానును.

త్రిదోషజలూతకు మదనాదిలేపము

మలం కౌక్కుట పారావం హింగూ మదన తాళకమ్. 218
వంశత్వ గ్గిరకర్ణించ రేణుకంచ మనశ్శిలాం,
జలే పిష్ట్వా ప్రలేపోఽయం లూతం హంతి త్రిదోషజమ్. 219

తా॥ కోడివిష్ఠము, పావురపిట్టవిష్ఠము, ఇంగువ, మంగవేరు, హరిదళము, వెదురుపీచు, తెల్లగంటెన, రేణుకలు, మణిశిల - వీనిని సమభాగములుగ నుష్ణోదకముతోనూరి లేపనముజేసిన త్రిదోషలూతవ్రణము మానును.

జ్యోతిష్మతీలేపము

జ్యోతిష్మతీంచ కర్కోటీపల్లవం పేషయే జ్జలైః,
లేపోలూతా న్నిహంత్యాశు సప్తరాత్రై ర్నసంశయః. 220

తా॥ వెక్కుడుతీగె, డావరడంగిచిగుళ్ళు, లేక చేతిబీరచిగుళ్లు - వీని నుష్ణోదకముతోనూరి ౭ దినములు లేపనముజేసిన త్రిదోషలూతవ్రణము నిస్సంశయముగ శీఘ్రముగ మానును.

సర్పాక్షీలేపము

నరమూత్రేణ సర్పాక్షీం పిష్ట్వా లేపంతు కారయేత్,
అసాధ్యాం సాధయేల్లూతాం త్రిదోషోత్థా వినిర్దిశేత్. 221

తా. సర్పాక్షీమూలమును నరమూత్రముతోనూరి లేపనముజేసిన అసాధ్యమైన త్రిదోషలూతవ్రణము మానును.

గోజిహ్వాదిలేపము

గోజిహ్వాపల్లవాః పాఠా మూలం తోయేన పేషయేత్,
లేపేన నాశయేల్లూత మసాధ్యాం విషజిహ్వాలామ్. 222

తా. బరివెంకచిగుళ్లు, శిరుబొద్దివేరు వీని నుష్ణోదకముతోనూరి లేపనముజేసిన అసాధ్యమైన త్రిదోషలూతవ్రణము, విషజిహ్వక మానును.

(జాజికాయ, జాపత్రి, పిప్పలి, మోడి, లవంగములు, కాచు, ఓమము, ఖురాసానిఓమము-వీనిని సమభాగములుగ ఖల్వములోనునిచి ఒకతులము రసకర్పూరము గలిపి ఉష్ణోదకముతో మర్దించి రెండువీసములయెత్తు రసకర్పూరము తూగునటులమాత్రలుజేసి రెండుమండలములు ప్రాతస్సాయంకాలముల నొక్కొక్కమాత్రచొప్పున ఆవునేతితో సేవించిన సర్వలూతవ్రణములు, భగందరము, గండమాల, మేహవ్రణములు మొదలగు సర్వవ్రణములు హరించును. ఈయౌషధ సేవనకాలంబున చప్పిడివంటకమును భుజింపవలయును. మఱియు భగందరవ్రణనివారణార్థంబై చెప్పంబడియుండు రవితాండవరసమును, కాలాగ్నిరుద్రరసమును, రసకర్పూరమును లూతవ్రణములయందును ప్రయోగింపందగును.)

(ఓం నమో భగవతే రుద్రాయ-ఓం సురామహద్విషమదనివహ హుంసురసుర అప్పహే నేలిక ప్రచసూదహానూపచమాను రహణాంస్వాహా. అనుమంత్రముతో లూతవ్రణములను మంత్రింపవలయును. మఱియు సర్వౌషధముల నొసంగునపుడామంత్రమునే పఠింపవలయును.)

భుజపత్రబంధము

కుంకుమం చందనం క్షీరైః పిష్ట్వా మంత్రమిదం లిఖేత్,
భూర్జపత్రేచ తద్ధార్యం గళేవా బాహుమూలకే. 223
లూతాః హంతి న సందేహో బంధయేచ్ఛ్వేతసూత్రకైః,
(మాధవనిదానే)

తా. కుంకుమ, శ్రీగంధము-వీనిని పాలతోనూరి భుజపత్రపాపపై పైఁజెప్పఁబడినమంత్రమునువ్రాసి దానిని మడిచి తెల్లదారమున బంధించి మెడయందుగాని, లేక సందిటియందుగాని గట్టికొనిన సర్వలూతవ్రణములు నిస్సంశయముగ హరించును.

*చల్దిచికిత్స

క. మురదారుసింగు వెన్నయు, సరవిగ మర్దించి వేడ్కఁ జయ్యన ధరణి
న్నరులకుఁబ్రామినయప్పుడె,సురుచిరముగమానుమురికిసొన్నరులెల్లన్.
క. ఆదొండవేరు గంధము, పాదుగ నావాలముద్ద భక్షణసేయన్
వేదేశునికృపచేతను, నాదము లేనట్టికప్పునాగుగమానున్.

మర్కటీరోగోత్పత్తి

దేవేషు ధావమానేషు హ్యంధకాసురసంయుగే. 224
రుద్రకోపానలోత్పన్నా మర్కట్యో వేదనోత్కటాః,
(నిత్యనాథీయే)

తా. తొల్లి దేవతలు అంధకాసురునితో యుద్ధముజేసినపుడు పరాజితులైనందున రుద్రకోపాగ్నివలన అత్యుత్పాతమైన వేదనగల మర్కటీరోగములు జనించెను. అవెవ్వి యనిన.—

మర్కటీరోగభేదములు

జిహ్వికా పద్మినీ నందా వాసినీ మోహినీ తథా. 225
దాహినీ కాళరాత్రీచ క్షోభిణీ చాష్టసంఖ్యయా,

తా. జిహ్వక, పద్మిని, నంద, వాసిని, మోహిని, దాహిని, కాళరాత్రి, క్షోభిణి అని మర్కటీరోగములు ౮ విధంబులు.

జిహ్వికామర్కటీలక్షణము, తచ్చికిత్స

సిద్ధార్థసదృశాకార జిహ్వికానామ మర్కటీ. 226
తృణధాన్య నిశా దార్వి పిష్ట్వా తండులవారిణా,
తథా తస్య ప్రదాతవ్యో లేపోఽయం విషనాశనః. 227
మంత్రేణ శంభుదేవస్య దినేపోహతి తద్విషం,

తా. తెల్లావాలవలె తెల్లనిపొక్కులు జనించిన జిహ్వకయను పేరంబరఁగుమర్కటి యనంబడును. దానియందు దూసరిబియ్యము, పసపు, మ్రానిపసపు అనువానిని సమ భాగములుగ పసిగడుగుతోనూరి "ఓం హ్రాం హ్రీం ఫట్ స్వాహా" అను శంభుదేవమం త్రముతో నభిమంత్రించి లేపనముజేసిన జిహ్వకయను మర్కటీరోగముయొక్క విష మొకదినములో మానును.

పద్మినీమర్కటీలక్షణము

రక్తదర్దురసంకాశం గాత్రం యస్య ప్రదుష్యతే. 228

* చల్ది యన మురికిసొన్నారి.

పద్మినీమర్కటీనామ దాహః కండూ ర్విదాహితా,

తా. శరీరమున నెఱ్ఱనిద్రవవలె జనించి శరీరమునంతయు జేఱిచి తాపము, దురద, మంటలు గలిగియుండిన పద్మినీమర్కటి యనంబడును.

పద్మినీమర్కటికి పునర్నవాది లేపము

పునర్నవోద్భవంమూలం సప్తపర్ణీం సమంతథా. 229
గోమూత్రా ధారనాళేన పిష్ట్వా లేపో విషాపహః,

తా. తెల్లగలిజేరువేరు, ఏడాకులయరటివేరు-వీనిని సమభాగములుగదంచి ఆవు పంచితముతోను, కలితోను నూరి "ఓం ముంచముంచ ఇతిస్వాహా" అనుమంత్రముతో నభిమంత్రించి లేపనముజేసిన పద్మినియను మర్కటీరోగము హరించును.

నందామర్కటీలక్షణము

ఆగ్నేయస్ఫోటకాకారం యద్గాత్రం సాతు నందికా. 230
శూల దాహ జ్వరం కంపంయాతిగాత్రం సవేదనం, (మాధవనిదానే)

తా. శరీరమున నగ్నిదగ్ధముతో సమానమైన బొబ్బలు లేచుట, శూల, తాపము జ్వరము, శరీరకంపముగలుగుట, శరీరమునొచ్చుట - ఈలక్షణము గలది నందయను మర్కటీరోగమని తెలియవలయును.

నందామర్కటికి పద్మపత్రాదిలేపము

పద్మపత్రోశీరకంచ శ్వేతచందన ముత్పలమ్. 231
శీతతోయేన పిష్ట్వాను లేపో మంత్రం సుఖావహం,

తా. తామరాకు, వట్టివేరు, శ్రీగంధము, కలువగడ్డ-వీనిలో దేనినేని శీతోదకముతో నూరి "ఓంస్వాహా, భూర్భువస్వాహా, హాంస్వాహా" అనుమంత్రముతో నభిమంత్రించి లేపనముజేసిన నందయను మర్కటీరోగము హరించును.

వాసినీమర్కటీస్వరూపము

వక్త్రంచ పింగళం కృష్ణా జ్వలితాగ్నినిభేక్షణా. 232
వింశదంఘ్రి మహారౌద్రీ వాసినీనామ మర్కటీ,

తా. ముఖము పింగళవర్ణముగలదిగ, శరీరము నలుపువర్ణముగలదిగ, అగ్నివలె జ్వలించుచుండు నేత్రములుగలదిగ, ఇరువది పాదములుగలదిగ, మహాభయంకరముగ నుండునది వాసియను మర్కటీదేవతయని తెలియవలయును.

వాసినీమర్కటీలక్షణము

ఆగ్నేయస్ఫోటకాశ్చైవ జాయంతే తద్విషాధికే. 233
విద్ధ్యంతి సర్వగాత్రాణి పూతిగంధముఖం భవేత్,

తా. అగ్నితో దగ్ధంబైనటుల స్ఫోటకములు జనించి విషమించినపుడు శరీరం బంతయు సూదులతో బొడుచునటుల వేదనగలుగుట, ముఖము దుర్గంధనుగ నుండుట-ఈలక్షణములుగలది వాసినియను మర్కటీరోగమని తెలియవలయును.

వాసినీమర్కటికి ఈశ్వర్యాదిలేపము

ఈశ్వరీ నింబపత్రాణి శ్వేతాకాశా కుశాస్తథా. 234
కషాయైః పంచభి ర్ధౌతే తల్లేపశ్చ సుఖావహః,

తా. ఈశ్వరివేరు, వేపాకు, గరికెవేరు, కుశదర్భవేరు-వీనిని సమభాగములుగ నుదకముతోనూరి యీదిగువ నుదహరించెడి పంచత్వక్కుల కషాయముతో మర్కటీరోగమును గడిగి అభిమంత్రించి లేపనము జేసిన వాసినియను మర్కటీరోగము హరించును.

పంచత్వక్కులకషాయము

ఉదుంబర వటాశ్వత్థ చూత ప్లక్షసముద్భవాః. 235
త్వక్పంచకకషాయేణ శివమంత్ర శ్శివోదితః,

తా. మేడి, మఱ్ఱి, రావి, మామిడి, జువ్వి యను పంచత్వక్కుల దంచి కషాయముగాచి దానితో మర్కటీరోగమును గడుగవలయును. మఱియు దానికి "ఓం నమో భగవతే రుద్రాయ హరహర గచ్ఛతు విషం స్వాహా" అనుమంత్రముతో నభిమంత్రించి పూర్వోక్త ఔషధములను లేపనము జేయవలయును.

మోహినీమర్కటీస్వరూపము

బహుపాదా మహాకాయా బహురూపా విషోత్కటా. 236
మోహినీనామ విజ్ఞేయా విద్ధో భర్తేన జీవితం,

తా. అనేకపాదములు గొప్పశరీరము పెక్కురూపములుగలదై కడువిషముతో గూడియుండునది మోహినీమర్కటీదేవతయని తెలియవలయును. ఇది సోఁకెన మనుజుఁడు జీవింపఁడు.

మోహినీమర్కటీలక్షణము

రోమాంచోఽథ జ్వరో దాహో స్వేదో నిద్రాండవర్ధనమ్, 237
రక్తాంగం శ్వయథుశ్చేతి తయా దష్టస్య లక్షణం,

తా. గగుర్పాటు, జ్వరము, దాహము, చెమట, నిద్రాభంగముగలుగుట, అండములు వృద్ధిఁజెందుట, శరీరము రక్తవర్ణముగ నుండుట, శరీరము వాచుట-ఈలక్షణ

దాహినీమర్కటీలక్షణము

అగ్నితుల్యా బృహత్పాదా దురంతా గరళోత్కటా. 238
దాహినీ చాపరాధీతా మూర్ఛా దాహోఽతిదారుణః,

తా. అగ్నివలెమండుచు గొప్పపాదములుగలదై మృత్యుప్రదంబై అత్యుత్కట మైన విషముతోగూడి యుండునది దాహినీమర్కటి యనంబడును. అదిసోఁకిన మూర్ఛ, కడుభయంకరమైన దాహము గలుగును.

మోహినీమర్కటీచికిత్స

గర్దభాండ ప్రియంగూచ శ్వేతచందన చిత్రకమ్.
శిఖి నీలోత్పలంచాపి త్వాలేపో హంతి తద్విషం,

తా. కలుజువ్వి (ధరణివేరు), ప్రేంకణము, శ్రీగంధము, చిత్రమూలము, మయూరశిఖి, నల్లకలువగడ్డ-వీనిని సమభాగములుగ నుదకముతో మెత్తగనూరి "ఓం నమో రుద్రాయ, హేనవే గౌరీపతయే మహాపక్షరాజాయ పక్షిపాతేనహరవిషంజాహాహ" అనుమంత్రముతో నభిమంత్రించి లేపనముజేసిన మోహిని యను మర్కటిరోగము హరించును.

కాళరాత్రీమర్కటీస్వరూపము

శుక్లా కృష్ణా ఘనాంఘ్రిశ్చ రోమాంచావిషవన్మదా. 240
కాళరాత్రి స్తయాదష్టే నమంత్రం నచ భేషజం.

తా. తెల్లగగాని, లేక నల్లగ గానియుండుట, పాదములు బరువు గలిగియుండుట, రోమములు నిక్కబొడిచికొని యుండుట, గడువిషతుల్యముగ నుండుట-ఈలక్షణములు గలది కాళరాత్రీమర్కటియని తెలియవలయును ఇది సోఁకిన మంత్రౌషధములులేవు.

క్షోభిణీమర్కటీస్వరూపము

బహుపాదాన్వితా శ్వేతా రక్తపాదా నచేక్షణా. 241
క్షోభిణీపాచ విజ్ఞేయా స్ఫోటతోదప్రణాదయః,

తా. అనేకపాదములతో గూడియుండుట, తెల్లగనుండుట, ఎఱ్ఱనిపాదములు గలదిగ నుండుట, దృష్టిలేకుండుట-ఈలక్షణములుగలది క్షోభిణీమర్కటియని తెలియవలయును. ఇది సోఁకిన బొబ్బలు, సూదులతో బొడుచునటుల వేదన, వ్రణములు మొదలగునవి గలుగును.

క్షోభిణీమర్కటిచికిత్సాక్రమము

కషాయైః క్షాళనం త్వగ్భిస్సింధు మధ్వాజ్య లేపనమ్. 242
పశ్చా చ్ఛిన్నేశ్వరీమూలం మధుపర్ణి శతావరీ,

చందనోదక పిష్టానాం చందనం లేపనం హితమ్. 243
సమంత్ర మౌషధం ప్రోక్తం మర్కటీవిషనాశనం,

తా. మర్కటీరోగమును పంచత్వక్కుల కషాయముతోగడిగి సైంధవలవణము లో తేనె, నెయ్యిగలపి లేపనముజేసి తదనంతరము తిప్పతీగె, ఈశ్వరివేరు, గుమ్ముడు వేరు, పిల్లిపీచర అనువానిని సమభాగములుగ శ్రీగంధపురసముతోనూరి లేపనముజేసిన క్షోభిణియను మర్కటిరోగము హరించును. (మఱియు నెనిమిదివిధములైన మర్కటీ రోగములయందు పూర్వోక్త ఔషధలేపనమును, మంత్రాభిమంత్రముల నొక మండలము గాని, లేక రెండుమండలములుగాని జేయవలయును.) వానిచే మర్కటీరోగవిషములు హరించును.

అర్బుదరోగనిదానము

గాత్రప్రదేశే క్వచిదేవదోషా స్సంమూర్ఛితామాంసమసృక్ప్రదూష్య,
వృత్తంస్థిరంమందరుజంమహాంత మనల్పమూలంచిరవృద్ధిపాకమ్. 244
కుర్వంతి మాంసోచ్ఛ్రియమత్యగాధం తదర్బుదంశాస్త్రవిదోవదంతి,
అర్బుదే గ్రంథివ త్కార్యా ద్వేధితం సుతరాం హితమ్. 245
(మాధవనిదానే)

తా. ప్రకోపించిన దోషములు శరీరమునందేదైన నొకభాగమున మాంసరక్తము లం జెఱచి గుండ్రమై స్థిరమై యొకింత నొప్పిగలదై గొప్పదియై లోతుగ వ్యాపించిన మూలముగలదై చిరకాలముమీఁద వృద్ధిజెంది లోతుగలదైయుండు గ్రంథులవలెనే సిరా వేధను సేయుట కడుహితకరంబు. (అర్బుదమన పొరగడ్డ.)

అర్బుదరోగలక్షణము

మృదుస్థూల స్తథా శోఫః క్వచిద్గాత్రే ప్రకాశితః,
సుజాత మర్బుదం జ్ఞేయం చిరాద్వృద్ధిశ్చ పాకకృత్.
భవేత్తం పాచయే చ్ఛోథం లేపనైః పాకకారకైః,

తా. శరీరమునం దేదైన నొకభాగమున మృదువుగ, గొప్పదిగనుండు వాపు జనించి మెఱయుచు చిరకాలముమీఁద బాగుగ వృద్ధిం జెంది పాకమును జెందిన అర్బుద మనంబడును. దీనిని పాకోపయుక్తలేపనమువలన పాకము చేయింపవలయును.

అర్బుదభేదములు

వాతేన పిత్తేన కఫేన చాపి రక్తేన మాంసేన చ మేదసాచ,
తజ్జాయతే తస్యచ లక్షణాని గ్రంథే స్సమానాని సదాభవంతి.

తా. అర్బుదము వాత, పిత్త, కఫ, రక్త, మాంస, మేదజములన నారువిధం బులు. వానియం దెల్లప్పుడు గ్రంథిలక్షణంబులే గలిగియుండును.

రక్తార్బుదలక్షణము

దోషః ప్రదుష్టోరుధిరంసిరాసు సంకుచ్యసంపీడ్యతతోఽస్యపాకం,
సాస్రావమున్నహ్యతిమాంసపిండం మాంసాంకురైరాచితమాశువృద్ధమ్.
కరోత్యజస్రంరుధిరప్రవృద్ధి మసాధ్యమేతద్రుధిరాత్మకం తు,
రక్తక్షయోపద్రవపీడితత్వా త్పాండుర్భవేత్సోఽర్బుదపీడితస్తు. 249

తా. ప్రకోపించిన దోషము సిరలయందు రక్తమును సంకోచపఱచి (అనఁగా జేర్చి) పీడించుటచే మాంసపు ముద్దను ఎత్తుగజేసి యొకింత పండునటులుం జేయుట, కొంచెముగ స్రావముగలదై మాంసపుటంకురములతో వ్యాప్తమై శీఘ్రముగ వృద్ధిం జెందునదియై యుండుటవలన నెల్లపుడు రక్తమును గార్చుచుండుట, రక్తముక్షయించుటవలన, అర్బుదపీడవలన శరీరము తెలుపుబారుట- ఈలక్షణములుగలది రక్తార్బుదమని తెలియవలయును. ఇది యసాధ్యము.

మాంసార్బుదలక్షణము

ముష్టిప్రహారాదిభిరర్దితేఽంగే మాంసంప్రదుష్టం జనయేద్ధిశోథం,
అవేదనం స్నిగ్ధ మనన్యవర్ణ మపాకమశ్మోపమమప్రచాల్యమ్. 250
ప్రదుష్టమాంసస్య నరస్యగాఢ మేతద్భవేన్మాంసపరాయణస్య,
మాంసార్బుదం త్వేతదసాధ్యముక్తం సాధ్యేష్వపీమానితువర్జయేచ్చ.

తా. పిడిదెబ్బలు మొదలగువానివలన అంగపీడితుఁడైయుండి దుష్టమైన మాంసము వేదనారహితంబై మిసమిసలాడుచు చర్మసమానవర్ణముగలదై పాకరహితంబై రాయివలె గట్టిగ చలించినదియై యుండువాపును గలుగంజేసిన మాంసార్బుద మనం బడును. ఇది అసాధ్యము. ఈమాంసార్బుదము మాంసము చెడినవానికిని, ప్రతిదినము మాంసమును భక్షించెడువానికిని తఱుచుగ జనించును. ఈక్రింద జెప్పంబడునర్బుదములు సాధ్యంబులైనను వర్జింపవలయును.

అసాధ్యార్బుదలక్షణము

సంప్రస్రుతం మర్మణియచ్చజాతం స్రోతస్సువాయచ్చభవేదచాల్యం,

తా. మర్మస్థలముపై జనించి స్రావముతోఁగూడియుండు అర్బుదమును, నాసాది మార్గములపై జనించియుండు అర్బుదమును, మఱియు స్థిరముగనుండు అర్బుదమును అసాధ్యంబులు.

అధ్యర్బుదలక్షణము

యజ్జాయతేన్యత్రఖలు పూర్వజాతే జ్ఞేయంతదధ్యర్బుదమర్బుదజ్ఞైః. 252

తా. పూర్వముజనించిన యర్బుదముమీఁద వేరొక యర్బుదము జనించిన అధ్యర్బుద మనంబడును.

ద్విరర్బుదలక్షణము

యద్వాంద్వజాతం యుగపత్క్రమాద్వాద్విరర్బుదంతచ్ఛుభ వేదసాధ్యమ్.

తా. ఏకకాలమునందు గాని, లేక ఒకదానికివెనుక నొకటిగ గాని, రెండర్బుదములు సమీపములుగ జనించిన ద్విరర్బుద మనంబడును. ఇది యసాధ్యము.

అర్బుదపాకానుత్పత్తికారణము

నపాకమాయాంతికఫాధికాద్వా మేదోబహుత్వాచ్చవిశేషతస్తు,
దోషస్థిరత్వాద్గ్రథనాచ్చతేషాం సర్వార్బుదాన్యేవనిసర్గతస్తు. 254

తా. కఫముగాని లేక మేదస్సుగాని యధికముగ నుండుటవలన, దోషములు స్థిరములుగ నుండుటవలన, దోషము లొకదానితో నొకటి జేరుటవలన సర్వార్బుదములయందు స్వభావముగ పాకము గలుగకయుండును.

గంధాదిలేపము

గంధ శిలా విశ్వౌషధ విడంగ నాగభస్మభిస్సమైశ్చూర్ణం,
కృకలాసరక్తయుక్తం లేపాత్సద్యోఽర్బుదధ్వంసి. 255

తా. గంధకము, మణిశిల, శొంఠి, వాయువిడంగములు, నాగభస్మము-వీనిని సమభాగములుగ చూర్ణముజేసి తొండరక్తములో గలిపి లేపనముజేసిన తత్క్షణమున అర్బుదము హరించును.

యవక్షారాదిలేపము

లిప్త్వాయవక్షారవిడంగబీజం గంధోపలైస్సాజ్యక్షస్రుణీకృతైర్యత్,
రక్తేనమిశ్రైస్సరటస్యసద్యస్త్వధ్యర్బుదంశామ్యతినాన్యథైతత్.

తా. యవక్షారము, వాయువిడంగములు-వీనిని ఖల్వములో నునిచి వెన్నతో మర్దించి తొండరక్తమునందు గలిపి లేపనముజేసిన అధ్యర్బుదము తత్క్షణమున నశించును. ఇది మఱియొకవిధముగ నశింపదు.

హరిద్రాదిలేపము

హరిద్రా లోధ్ర పత్తంగ గుడ ధూమ మనశ్శిలాః,
మధుప్రగాఢో లేపోఽయం మేదోర్బుదహరఃపరః. 25[illegible]

ఏతామేవ క్రియాం కుర్యా దశేషాం శర్కరార్బుదే,

తా. పసపు, లొద్దుగ, రసకర్పూరము, బెల్లము, కరుధూపము, మణిశిల-వీనిని ఖల్వములో నునిచి మర్దించి తేనెలో గలిపి లేపనముజేసిన మేదోర్బుదము నశించును. ఈక్రియనే శర్కరార్బుదమునందును జేయందగును.

రౌద్రరసము

శుద్ధసూతం సమం గంధం మర్ద్యం యామచతుష్టయమ్. 258
నాగవల్లీ బలాద్రావైః మేఘనాదపునర్నవైః,
గోమూత్రైః పిప్పలీయుక్తైః మర్ద్య రుధ్వా పుటేల్లఘు. 259
లిహేత్క్షౌద్రై రసోరౌద్రః గుంజామాత్రమితం భవేత్,
పారిజాతాంబుదంచైవ కాసమర్దం చ సంపిషేత్. 260
సింబపత్రోద్భవైశ్చాథ తత్కల్కై శ్శుధ్యతి వ్రణం, (ఆయుర్వేదే)

తా. శుద్ధిజేసిన రసము, శుద్ధిజేసిన గంధకము-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి నాలుగుఝాములు కాటుకవలె మర్దించి పిప్పలిచూర్ణమునుజేర్చి మర్దించి తమలపాకులతొడిమెల రసము, ముత్తవపులగము, చిట్టిముత్తి, తెల్లగలిజేరు, అనువాని రసములతోను, గోమూత్రముతోను మరల నాలుగుఝాములు మర్దించి లఘుపుటంబిడి గురిగింజంత యెత్తును తేనెతో సాయంప్రాతఃకాలముల సేవింపుచుండుటయేగాక పారిజాతపాకు, తుంగముస్తెలు, కసివెందాకు, వేపాకు అనువానిని కల్కముజేసి కాచి లేపనముజేసిన అర్బుదములు హరించును.

అర్బుదమునకు చిత్రమూలాదిలేపము

చిత్రకం చిరిబిల్వం చ శృంగిబేర పునర్నవమ్. 261
లాంగలీ శిగ్రుమూలం చ దంతీ లవణపంచకం,
సకణా మరిచం పిష్ట్వా గోమూత్రేణ ప్రలేపయేత్. 262
సర్వార్బుదా వినశ్యంతే నరోహంతి పునర్వ్రణాం,

తా. చిత్రమూలము, క్రానుగచెక్క, అల్లము, గలిజేరు, చెన్నచర్లగడ్డ, మునగవేరు, నేలదంతి, పంచలవణములు, పిప్పలి, మిరియాలు-వీనిని సమభాగములుగ ఆవుపంచితముతో నూరి లేపనముజేసిన సర్వార్బుదములు హరించి మరల జనింపకుండును.

గళగండనిదానము

నబద్ధ శ్శ్వయథుర్యస్య ముష్కవ ల్లంబతే గళే. 263
మహాన్వా యదివా హ్రస్వో గళగండం తమాదిశేత్,

కంఠమునందు పెద్దదిగ గాని, లేక చిన్నదిగగాని నుండి వాపుజనించి వృషణవ వలె వ్రేలుచుండిన గళగండ మనంబడును.

గళగండసంప్రాప్తి

వాతఃకఫశ్చాపి గళే ప్రదుష్టో మన్యేసమాశ్రిత్య తథైవ మేదః,
కుర్వంతిగండం క్రమశస్స్వలింగై స్సమన్వితం తంగళగండమాహుః

తా. దుష్టములైన వాత, కఫ, మేదస్సులు గొంతునందలి సిరలజెంది క్రమమ వృద్ధింజెంది తమతమలక్షణయుక్తంబై నొకయుంటను గలుగంజేసిన గళగండ మ బడును. (ఇది వాతజ, కఫజ, మేదజములవలన మూడువిధంబులు.)

వాతికగళగండలక్షణము

తోదాన్వితః కృష్ణసిరావనద్ధ శ్శ్యావారుణోవాపదనాత్మకస్తు,
పారుష్యయుక్తశ్చిరవృద్ధపాకో యదృచ్ఛయాపాకమియాత్కదాచిత్
వైరస్యమాస్యస్యచతస్యజంతో ర్భవేత్తథాతాలుగళప్రశోషః,

తా. సూదులతో బొడుచునటుల పీడగలుగుట, నల్లని సిరలతో వ్యాప్త యుండుట, నీలముగ, లేక ఎఱ్ఱగ, కఠినముగ నుండుట, చిరకాలమునుండి పాకము జె కుండుట, ఒకానొకపుడు కారణములేకయే పండుట, నోరు విరసముగ నుండుట, లో డౌడ, గొంతెండుట-ఈలక్షణములు గలది వాతికగళగండమని తెలియవలయును.

కఫజగళగండలక్షణము

స్థిరస్సవర్ణోగురురుగ్రకండూ శ్శీతోమహాంశ్చాపి కఫాత్మకస్తు.
చిరాభివృద్ధింభజతేచిరాద్వా ప్రపచ్యతేమందరుజఃకదాచిత్,
మాధుర్యమాస్యస్యచతస్యజంతో ర్భవేత్తథాతాలుగళప్రలేపః.

తా. స్థిరముగ, చర్మముతో సమానవర్ణముగలదై జడముగ, కడుదురదయుక్తవ చల్లగ, పెద్దదిగ, దీర్ఘకాలముమీద వృద్ధింజెందినదిగ, దీర్ఘకాలముమీద నొకా పుడు పండునదిగ నుండుట, పండునపుడొకింత పోట్లుగలుగుట, నోరు తీపిగనుండ లోడౌడ, గొంతు, కఫముతో నలకంబడినటులుండుట-ఈలక్షణములు గలది కఫజ గండమని తెలియవలయును.

మేదజగళగండలక్షణము

స్నిగ్ధోగురుఃపాండురనిష్టగంధో మేదోభవస్స్వల్పరుజోఽతికండు
ప్రలంబతేఽలాబువదల్పమూలో దేహానురూపక్షయవృద్ధియుక్తః
స్నిగ్ధాస్యతాతస్యభవేచ్చజంతో ర్గళేనుశబ్దం కురుతేచనిత్యం,

తా. మినమినలాడుచు జడముగ, పాండురవర్ణముగ, దుర్గంధముగ, మందమైన పీడగలదిగ, కడుదురదయుక్తముగనుండుట, స్వల్పమూలముగలదై సొరకాయవలె వ్రేలుచుండుట, శరీరము క్షయించిన నదియును క్షయించుట, వృద్ధిజెందిన నదియును వృద్ధిం జెందుట, ముఖము నూనెచే బూయంబడినటుల మినమినలాడుట, మాటలాడునపుడెల్లపుడు గొంతువలన నుపశబ్దము వెడలుట-ఈలక్షణములుగలది మేదజగళగండ మని తెలియవలయును.

అసాధ్యగళగండలక్షణము

కృచ్ఛ్రాచ్ఛ్వసంతం మృదుసర్వగాత్రం సంవత్సరాతీతమరోచకార్తం,
క్షీణం చ వైద్యోగళగండజుష్టం భిన్నస్వరంచాపి వివర్జయేత్తు. 269

తా. కష్టముగ శ్వాసమునేని, లేక సర్వశరీరము మృదువుగనేని, గళగండము జనించి ఒక సంవత్సరకాలం బతిక్రమించియేని, అరోచకంబేని, శరీర క్షయంబేని, స్వరభేదంబేని గల గళగండరోగిని వైద్యుండు వర్జింపవలయును.

సర్షపాదిలేపనము

సర్షపాశ్శిగ్రుబీజాని శణబీజాతసీ యవాః,
మూలకస్య చ బీజాని తక్రేణామ్లేన పేషయేత్. 270
గండాని గ్రంథయశ్చైవ గండమాలాస్తథైవ చ,
ఆలేపాత్తేన శామ్యంతి విలయం యాంతివాచిరాత్. 271

తా. తెల్లావాలు, మునగవిత్తులు, జనపవిత్తులు, అగిసెవిత్తులు, యవలు, ముల్లంగి విత్తులు-వీనిని పుల్లనిమజ్జిగతో నూరి లేపనముజేసిన గళగండము, గ్రంథులు, గండమాల శీఘ్రముగ నశించును.

మండూరలోహము

మహిషీమూత్రవిమిశ్రం లోహమలం సుస్థితం ఘటేమాసం,
అంతర్ధూమవిదగ్ధం మధునా గళగండనాశనం లీఢమ్. 272

తా. లోహకిట్టమును మంటిపాత్రయందునిచి బఱ్ఱెమూత్రము పోసి యొకమాసమువఱకునిచి పిదప దానిని నూరి గజపుటంబిడి తేనెతో సేవించిన గళగండము హరించును.

వాతగళగండమునకు నిచులాదిలేపము

నిచులం శిగ్రుమూలాని దశమూల మథాపి చ,
ఆలేపనం వాతగండే సుఖోష్ణం సంప్రశస్యతే. 273

తా. ప్రబ్బలి, ములగవేరు, దశమూలములు - వీనిని నూరి యొకింత వెచ్చజేసి సుఖోష్ణముగ లేపనముజేసిన వాతగళగండము హరించును.

కఫజగళగండోపచారము

స్వేదోపనాహైః కఫసంభవేపి కృత్వాక్రమం శ్లేష్మహరంవిదధ్యాత్

తా. ఒత్తడము, కట్టుగట్టుట, శ్లేష్మనాశకరక్రియలు అనువానివలన కఫజ గండము హరించును.

దేవదార్వ్యాదిలేపము

దేవదారు ర్విశాలా చ కఫగండే ప్రలేపనం,
ఛర్దనం శీర్షకశ్చైవ సర్వేగండనకే హితాః. 2

తా. దేవదారు, వెఱ్ఱిపుచ్చ అనువాని లేపనమును వమనము, శిరోవిరేచన అనువానిని సర్వగళగండములయందు జేయుట హితకరంబులు.

మేదజగళగండచికిత్సాక్రమము

మేదస్సముత్థేత్రయథోపదిష్టాం విధ్యేచ్ఛిరాంస్నిగ్ధతనోర్నరస్య,
శ్యామాసుధాలోహపురీషదంతీ రసాంజనైశ్చాపిహితఃప్రలేపః. 2

తా. శాస్త్రోక్తప్రకారము స్నేహముచు లేపనముజేసి సిరావేధంజేసి పిప్ప సున్నము, లోహకిట్టము, నేపాళములు, రసాంజనము అనువానిని నూరి మేదజగళగండ నందు లేపనముజేయుట హితకరంబులు.

శ్వేతాపరాజితామూలం ప్రాతః పిష్ట్వా పిబేన్నరః,
సర్పిషా నియతాహారో గళగండప్రశాంతయే. 2

తా. తెల్లగంటెనవేరును నూరి ప్రాతఃకాలమున త్రాగి నేతియన్నము కొల్లపు భుజింపుచుండిన గళగండము శమించును.

తుంబితైలము

విడంగ క్షార సింధూత్థ రాస్నాగ్ని వ్యోష దారుభిః,
కటుతుంబీఫలరసే కటుతైలం విపాచితమ్. 2
చరోత్థమపి నస్యేన గళగండం వినశ్యతి,

తా. వాయువిడంగములు, యవక్షారము, సైంధవలవణము, వస, సన్నరాస్న చిత్రమూలము, త్రికటుకములు, దేవదారు అనువానికషాయముతో చేదుసొరకాయ రసము, తెల్లావనూనె కలిపి చిక్కగగాచి నస్యముజేయించిన చిరకాలముగనుండు గ గండము నిస్సంశయముగ హరించును.

తుంబ్యాదితైలము

తుంబిరసేనకటుకేనచతుర్గుణేన కల్కీకృతైర్మగధజాదిగణౌషధైశ్చ,

తైలంశృతంహరతిదేహిషుగండమాలా మత్యుల్బణామపిగళేగళగండ [రోగాన్. 279

తా. నాలుగింతలు చేదుసొరకాయరసములో పిప్పల్యాదిగణోక్త ఔషధముల కల్కమును, దానికి సమముగ నూనెను గలిపి చిక్కగగాచి లేపనముజేసిన ప్రబలమైన గండమాల, గళగండము హరించును.

సూర్యావర్తాదిలేపము

సూర్యావర్తరసోనాభ్యాం గళగండోపనాహనం,
స్ఫోటాస్స్రావై స్సంప్రయాతి గళగండో నసంశయః. 280

తా. సూర్యావర్తము, వెల్లుల్లి-వీనిని నూరి ముద్దజేసి కట్టుగట్టిన బొబ్బలు, స్రావము- వీనితోగూడియుండు గళగండము నిస్సంశయముగ శమించును.

పలాశమూలలేపనము

తండులోదకపిష్టేన మూలేన పరిలేపితః,
హితః కర్ణే ఫలాశస్య గళగండః ప్రశామ్యతి. 281

తా. మోదుగవేరును బియ్యపుకడుగుతో నూరి చెవులయందు లేపనముజేసిన గళగండము హరించును.

గండమాలభేదములు

చత్వారః క్రిమిభీ రోగా జాయంతే గ్రంథిపూర్వకాః,
హృదయే గండమాలాభం కంఠేజాతం తథైవచ. 282
కపోలగండమాలాచా ప్యుత్తమాంగే చ జాయతే,
దంతవ్రణం కటౌజాతం శ్రవణే నాసగండకే. 283
ఏతే దుర్గంధసంయుక్తా శ్శ్వేతరక్తసమన్వితాః,
ఏతేషాం భైషజం చైవ కథ్యతే పూర్వవేదిభిః. (సిద్ధరసార్ణవే)

తా. క్రిములవలన గ్రంథిపూర్వకముగ నాలుగువిధములైన రోగములు జనించును. హృదయమున జనించిన హృదయగండమాల యనియు, కంఠమున జనించిన కంఠగండమాల యనియు, చెక్కిటజనించిన కపోలగండమాల యనియు, శిరమునజనించిన కపాలగండమాల యనియుఁ జెప్పంబడును. మఱియు పంటియందు జనించిన దంతవ్రణమనియు, కటిప్రదేశమున జనించిన కటివ్రణమనియు, చెవిలోగలిగిన కర్ణవ్రణమనియు, నాసికమునజనించిన నాసికావ్రణమనియు జెప్పంబడును. ఇవియన్నియు దుర్గంధయుక్తంబులై చీమునుగార్చుచు తెల్లగ, ఎఱ్ఱగ నుండును. వీనికౌషధము పూర్వులచే జెప్పంబడియెను.

గండమాలలక్షణము

కర్కంధుకోలామలక ప్రమాణైః కక్షాంసమన్యాగళవంక్షణేషు,
మేదఃకఫాభ్యాంచిరమందపాకైస్స్యాద్గండమాలాబహుభిస్తుగండైః.

తా. మేదస్సు, కఫము అనువానివలన చంకలు, భుజశిరములు, పెడతల, పె నరము, కంఠము, గజ్జలు, అనువానియందు రేగుపండు, మిరియాలు, ఉసిరికకాయ అ వాని ప్రమాణముగల పలువిధములైన గ్రంథులు జనించి సావకాశముమీఁద కొంచెము పాకమునుజెందిన గండమాల యనంబడును.

గండమాలలకు త్రికటుకాదివటికములు

త్రికటుం స విళంగం తు ప్రత్యేకం నవనిష్కకం,
నారికేళం తథాపిష్టం పురాణగుడమేవ చ. 28
ప్రత్యేకం పలమాత్రం తు రసభస్మ చ నిష్కకం,
ఏరండతిలతైలేన భల్లాతక చతుష్పలమ్. 28
మర్దయే త్పచనం కృత్వా మాషమాత్రం చ దాపయేత్,
గండమాలా వినశ్యంతి లవణామ్లాంచ వర్జయేత్. (సిద్ధరసార్ణ

తా. త్రికటుకములు, వాయువిడంగములు-ఇవి దినుసుకు తొమ్మిదినిష్కముల ప్రాతకొబ్బెర, ప్రాతబెల్లము - ఇవి దినుసు కొక్కొకపలము, రసభస్మము ౧ నిష్కమ జీడిగింజలు ౪ పలములు-ఇటుల వీనినెల్ల నేకముజేసి మెత్తగ దంచి అందు ౪ పలము ఆముదము, ౪ పలముల నూనెనుగలిపి వండి మాషప్రమాణము మాత్రలుజేసి సేవించి గండమాలలు హరించును. దీనిసేవనకాలంబున ఉప్పును, పులుసును వర్జించి (కందిపప్ప ఆవునెయ్యి, నల్లనివరివంటకము) అనువానిని భుజింపవలయును.

విడంగాదిచూర్ణము

విళంగేంద్రయవామూలం మహానింబద్రుమత్వచః,
తుల్యం చూర్ణజలైః పీతం కర్షైకం గండమాలనుత్. 28

(మాధవనిదా

తా. వాయువిడంగములు, కొడిసెపేరు, పెద్దవేపచెక్క - దీనియభావంబు (కెం౦ం కరక్కాయలబెరడు) వీనిని సమభాగములుగ దంచి చూర్ణముజేసి కర్షప్రమ ణమును ఉదకానుపానముతోడ సేవించిన గండమాలలు హరించును.

గండమాలలకు తాళకాదివటికములు

శుద్ధతాళం శిలాంశుద్ధాం యవక్షారం స సైంధవం,
చార్వీం సుధాం చూర్ణయేత్తు మాక్షీకేణ సమాయుతమ్. 29

నిష్కార్థం ఘృతయుక్తం చ కంఠరోగేషు దాపయేత్, (ఆయుర్వేదే)

తా. శుద్ధిజేసినతాళకము, శుద్ధిచేసిన శిలాజిత్తు, యవక్షారము, సైంధవలవణము, ప్రానిపసపు, సున్నము-వీనిని సమభాగములుగ గ్రహించి తేనెతో మర్దించి అర్ధ నిష్కప్రమాణము మాత్రలుజేసి నేతియనుపానముతోడ సేవించిన కంఠగండమాలలు హరించును.

క. పూని యొద్దర్తిగడ్డలు, నూనెయు మిరియంబు వండి నూరకత్రాగ
న్నానుగ నలువదిదినములు, మానవతతికెల్ల గండమాలలు మానున్.

క. మిరియంబు నూనె వెల్లులి, బజె బచ్చలిగడ్డ గూర్చి భక్షింపంగా
వరినల్లవడ్లపుకుఱరో,గిరము తినం గండమాల కిల్బిషమడఁగున్.

క. వారిజపుచెక్కరసమును, బేరెన్నక సిందురంబు పిప్పలి మోడిం
గూరిచి సేవించినదా, మారూక్షై కుష్ఠు గండమాల లడంగున్.

గీ. వంగతెల్ల వెలకి సురిచిత్రమూలంబు, నెమలిచెక్క గారనీలిపుప్పి
పిప్పలియును జూర్ణ మొప్పఁగా వెన్నదా, గ్రోల వేగగండమాలలడఁగు.

గీ. కలియుగంబున మున్నూరు కరకకాయ, లించుకని చూడఁబోవక
యింపుతోడ, మండలం బారగింప భూమండలమున, గండమాలలు
కుష్ఠురోగములు మాను.

గీ. గాలనెల్లి త్రికటుకము నల్లపుప్పియు, సమము గూర్చి నూనె సమము
గూర్చి, త్రాగి భానువారత్రయము దధ్యన్నంబు, గుడువ గండ
మాల లడఁగిపోదె.

(ఈరెండు గీతపద్యములయందు జెప్పంబడిన యౌషధములతో పూటకు రెండు చిన్నములయెత్తు రసకర్పూరమును గలిపి వెన్నయనుపానముతోడ దంతములకు దగలక మ్రింగుచుండిన గండమాలలు హరించును.)

గండమాలలకు గంధకాదిలేపము

గంధకం పారదం తుల్యం మర్కటక్షీరేణ సైంధవమ్. 291
పిష్ట్వా చ కాంచనీమూలం లేపోఽయం గండమాలహా,
(చికిత్సాసారసిద్ధసంగ్రహే)

తా. గంధకము, రసము, సైంధవలవణము, దేవకాంచనపట్ట-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి జిల్లేడుపాలతో మర్దించి గండమాలలందు లేపనము జేసి అగ్నియందుకాచిన గండమాలలు హరించును.

ఇంద్రవారుణికామూలం భానుదుగ్ధేశ్చ సైంధవమ్. 292

పిష్ట్వా లేపేన హంత్యాశు ముండీద్రావేణ పేషయేత్,
పిబేత్సప్తదినం యష్టిం గండమాలా వినశ్యతి. (నిత్యనాథీయే) 293

తా. పాపరవేరును జిల్లేడుపాలతో నూరి అందు సైంధవలవణము గలిపి గండమాలలపై లేపనముజేసి నిప్పుసెగయందుగాచిన గండమాలలు హరించును. మఱియు యష్టిమధుకమును బోడతరరసముతో నూరి ఏడుదినములు త్రాగిన గండమాలలు హరించును. (రసము, గంధకము, మైలుతుత్థము - వీనిని సమభాగములుగ నేకముజేసి ఆవువెన్నతో మర్దించి గండమాలపై లేపనముచేసి సెగయందుగాచిన గండమాలలు హరించును,)

గండమాలాకండనరసము

కర్షం సూతం శుద్ధమస్య గంధకం త్వర్ధముత్తమం,
సార్ధకర్షం తామ్రభస్మ మృతం కిట్టం త్రికర్షకమ్. 294
వ్యోషా షట్కర్షతులితా మహార్ధం సైంధవం స్మృతం,
కాంచనారత్వచశ్చూర్ణం పలత్రయమితం క్షిపేత్. 295
పలత్రయం గుగ్గులోశ్చ శుద్ధస్య సముపాహరేత్,
ఏతద్వ్యక్త్యా తు సంమేళ్య సురభీ సర్పిషా దృఢమ్. 296
గండమాలా కండనోయం రసో మాషత్రయాత్మకః,
భుక్తో నిహంతి గండాని గండమాలాం చ దారుణామ్. 297

తా. శుద్ధిజేసిరసము ౧ కర్షము, శుద్ధిచేసిన గంధకము ½ కర్షము, తామ్రభస్మము ౧½ కర్షము, మండూరము 3 కర్షములు, శొంఠి ౨ కర్షములు, మిరియాలు ౨ కర్షములు, పిప్పలి ౨ కర్షములు, సైంధవలవణము ½ అక్షము, దేవకాంచనపుచెక్క-చూర్ణము 3 పలములు, శుద్ధిచేసిన మహిసాక్షిగుగ్గిలము 3 పలములు-ఇటుల వీనినెల్ల క్రమముగ నేకముచేసి ఆవునేతితో దంచి 3 మాషనుల యెత్తు ఉంటలుజేసి సేవించిన భయంకరములైన గళగండము, గండమాలలు హరించును.

గంధకాదిలేపనము

గంధకం టంకణం సింధుం కాంచనీ నవసారకం,
సౌవర్చలం యవక్షారం కాచం రక్తం సుఃర్చికామ్. 298
శీతం రక్తం చ పాషాణం మూషకోత్థం నియోజయేత్,
జేపాలబీజ మజ్జాం చ సమం జంబీరపేషితమ్. 299
శస్త్రైశ్ఛిత్వా ప్రదాతవ్యం వేష్ట్య మేరండపత్రకైః,

ఏవంత్ర్యహాత్సుఘటంత్యేవ దధ్యన్నం దాపయేత్తతః. 300
గండమాలాపచీగ్రంథి ర్బహిర్నిర్యాతి నాన్యథా,

తా. గంధకము, వెలిగారము, సైంధవలవణము, పసపు, నవాసాగరము, సౌవర్చలవణము, యవక్షారము, కాచలవణము, సిందూరము, సర్జక్షారము, కర్పూరము, లక్క, పాషాణము, ఎలుకచెవిపట్ట, నేపాళపువిత్తులు-వీనిని సమభాగములుగ ఖల్వములో నుంచి (నారదపుకాయ) నిమ్మపండు అనుపానిరసములతో మర్దించి శస్త్రముతో గీచి యీయౌషధము నునిచి మూడుదినములు ఆముదపాకులనుబెట్టి కట్టుగట్టిన గండమాల, అపచి, గ్రంథి పగిలి అందలిదోషము నిశ్చయముగ బైలువెడలును. మఱియు దీనియందు పెరుగన్నము నొసంగవలయును.

కపాలగండమాలలక్షణము

కపాలగండమాలా తు హ్యుత్తమాంగే చ జాయతే. 301
ఏషాదుర్గంధసంయుక్తా శ్వేతరక్తసమన్వితా, (ఆయుర్వేదే)

తా. శిరమున గండమాల జనించి దుర్గంధయుక్తమై చీము గారుచు తెల్లగ, ఎఱ్ఱగ నుండిన కపాలగండమాలయని తెలియవలయును. (ఇది హరించుటకై ఇంగిలీకముయొక్క పొగ ఉబ్బ నేని, రసకర్పూరసేవన నేని జేయందగును.)

సీ. రమణతో నాగసరపుగడ్డ ౘసమును వెన్నతోఁగూర్చి సేవింపవలయు
నురువజ్రనీలాకు నూరి మేకపాలతో విశదంబుగాను సేవింపవలయుఁ
గడఁకతో విడి వేళ్ళవడినూనెతోవండి వేడుకతోను సేవింపవలయుఁ
బొసఁగవెల్తురువేళ్ళరసమునునూనెయుమిరియంబుగూరిచి మెసఁగవలయు
గీ. జౌటపులతీఁగెవేళ్ళను సరివి నెఱ్ఱ,గురిజగారలవేళ్ళనుగూర్చి నూనె
మిరియమును గల్పి సేవింప ధరణియందుఁ, బలుగపాలపుగండమా
లలు నడంగు

తా. నాగసరపుగడ్డను నూరి ఏకంతముద్దచేసి వెన్నతో నొకమండలముగాని, లేక రెండుమండలములుగాని సేవించినను, లేక వజ్రనీలాకును నూరి ముద్దజేసి మేకపాలతో సేవించినను కపాలగండమాలలు హరించును. ఈరెండౌషధములు సేవించునపుడు చప్పిడన్నమును, నల్లనరియిగిరికెను భుజింపవలయును. పిడికెడు లవిడివేళ్ళను చిదియగొట్టి సోలెడునూనె గలిపి గాచి ప్రాతస్సాయంకాలమున నొటాకుప్రమాణమును రెండుమండలములు సేవింపుచు లవిడియాకును నూరి లేపనము సేయుచుండిన కపాలగండమాలలు హరించును. దీనియందు చప్పిడివంటకమును భుజింపవలయును. వెల్తురువేళ్ళరసము పావుసేరు, మిరియపుమూర్ణ మొకతులము, నూనె యొకతులము గలిపి రేపు, మాపు సేవన,

నస్యములు జేయింపుచుండిన కపాలగండమాల హరించును. నాసికమునందు మంట గలిగిన కపాలగండమాల హరించెనని యెఱింగి నస్యముల వర్జించి చప్పిడివంటకమునే భుజింపంజేయుచుండవలయును. (చప్పిడియన కందిపప్పుపొడి, కూర, నూనె, నల్లవరి వంటకము అనునవి) చెౌటిపుల్లతీఁగెవేళ్ళు, ఎఱ్ఱగలిజేరువేరు, పుట్టమీఁది గారెవేరు - వీనిని నూరి పావుసేరు రసము దీసి అందు నాటాకు ప్రమాణము మిరియపు చూర్ణముగలిపి అమావాస్యమొదలు మూడమావాస్యలవఱకు పానము జేయించవలయును. వమనముగాకుండిన విడియముసేయవలయును. దీనిసేవనానంతరం బొకఝాము గడచిన పిదప కొఱ్ఱపాలజావను త్రాగించవలయును. తక్కినదినములయందు పావుసేరురసములో నూనె యొకతులము, మిరియపుచూర్ణ మొకతులము గలిపి ప్రతిదిన మొసంగుచు జప్పిడి నాచరించునటులం జేయుచుండిన కపాలగండమాలలు హరించును.

(చాతరాసికూరలో ఉప్పు, పులుసు గలిపి వండి అన్నముతోడంజేర్చి కమికెడు భక్షించినను, లేక గోగుకూరను ఉప్పు, పులుసుతోడంవండి రేపుమాపు కమికెడు చొప్పున భక్షింపుచుండినను, లేక రసఉబ్బనువేసినను గండమాలలు హరించును.)

సీ. బోడతరంబును బొన్నగంటియుఁ బిల్లపెసర గజ్జేరు లింపెసఁగఁదెచ్చి
నలిన మూలంబులు నాలుగునాలుగు సేరులరసముగాఁ జేసి యందు
సరిగాఘృతంబునుభాగమాత్రంబును రెండు సేరులుగూర్చివండికల్క
తలమీఁదమూఁడుజాములుపెట్టి యుష్ణోదకములచేస్నానంబుగానొనర్చి
గీ. యన్నమును దీయగూరయు ననుభవంబు
చేసి పథ్యముచేసినఁ జెడుకపాల
గండమాలలు ధరణిఁ బ్రఖ్యాతముగను
మానవావలి కెల్లను మానుచుండు.

గండమాలాదులయందు పథ్యము

పురాణఘృతపానం చ జీర్ణలోహితశాలయః. 302
యవా ముద్గాః పటోలం చ రక్తశిగ్రు కటిల్లకం,
వాలిశాకం చ వేత్రాగ్రం రూక్షాణి చ కటూని చ. 303
దీపనాని చ సర్వాణి గుగ్గులుశ్చ శిలాజతు,
గళగండే గండమాలాపచి గ్రంథ్యర్బుదాంతరే. 304
యథాదోషం యథావస్థం పథ్యమేతత్ప్రకీర్తితం,

తా. ప్రాతనెయ్యి, ప్రాతయెఱ్ఱబియ్యపువంటకము, యవలు, పెసలు, పొట్ల కాయ, ఎఱ్ఱమునక్కాయ, కాకరకాయ, పొన్నగంటికూర, వెనురుమొలక, రూక్షకర

ద్రవ్యములు, క్షారద్రవ్యములు, దీపనకరసర్వౌషధములు, గుగ్గిలము, శిలాజిత్తు ఇని గళగండము, గండమాల, అపచి, గ్రంథి, అర్బుదము అనువానియందు దోషానుగుణ్యముగ, అవస్థానుగుణ్యమున పథ్యకరంబులు.

కులుత్థా స్సఘృతం సక్తు పథ్యం స్యా ద్గండమాలికా. 305

(మతాంతరే)

తా. ఉలవలు, నెయ్యి, పేలపిండి-ఇవి గండమాలలయందు పథ్యకరంబులు.

గండమాలాదులయం దపథ్యము

దుగ్ధేక్షువికృతీస్సర్వా మాంసంచానూపసంభవం,
పిష్టాన్న మమ్లం మధురం గుర్వభీష్యందికారి చ. 306
గళగండం గండమాలాపచి గ్రంథ్యర్బుదామయాన్,
చికిత్సన్నగదంకారో యశోర్థీ పరివర్జయేత్. 307

తా. పాలు, బెల్లము, పంచదార మొదలగు చెఱకువలననైన ద్రవ్యములు, అనూపదేశమాంసము, పిండివంటకములు, పులుసు, తీపిగలపదార్థములు, జడకరద్రవ్యములు, కఫకరద్రవ్యములు-ఇవి గళగండము, గండమాల, అపచి, గ్రంథి, అర్బుదము అనువానియం దపథ్యకరంబులు. అట్లగుటచే వానిని యశమునుగోరెడి వైద్యుఁడు వర్జింపం జేయవలయును.

కర్ణశూలలక్షణము

సమీరణశ్శ్రోత్రగతోఽన్యథాచరన్సమంతతశ్శూలమతీవకర్ణయోః,
కరోతిదోషైశ్చయథాస్వమావృత స్సకర్ణశూలఃకథితో దురాసదః.

(ఆయుర్వేదే)

తా. కర్ణగతవాతము ప్రకోపించి ప్రతిలోమముగ సంతత సంచరింపుచు "ఏకః ప్రకుపితో దోష స్సర్వానేవ ప్రకోపయేత్" అనున్యాయానుసరణి కఫపిత్త రక్తములం జెరచి వానితోఁడంగూడి తమతమబలానుగుణ్యముగ "శ్లో. మూర్ఛాదాహో జ్వర శ్శ్వాసః క్లమోఽథ వమథు స్తథా, ఉపద్రవాః కర్ణశూలే భవంత్యేతే మరిష్యతః," అనువచనోక్తోపద్రవ్యములతోఁగూడి కష్టసాధ్యమైన శూలను గలుగంజేయును. ఇదియ కర్ణశూల యనంబడును.

కర్ణనాదలక్షణము

కర్ణస్రోతస్థితేవాతే శృణోతి వివిదాన్స్వరాన్,
భేరీమృదంగశంఖానాం కర్ణనాద స్సఉచ్యతే. 309

తా. వాతము చెవిలోనుండి శబ్దవాహిని సిరలసమీపంబున కేగుటవలన భేరీ,

మృదంగ, శంఖాదిక శబ్దమువంటి పలువిధములైన శబ్దముల గలుగంజేసిన కర్ణనాద మనంబడును.

బాధిర్యలక్షణము

యదా శబ్దవహం వాయు స్స్రోతఆవృత్య తిష్ఠతి,
శుద్ధశ్లేష్మాన్వితోవాపి బాధిర్యం తేన జాయతే. 310

తా. వాయువు కఫముతో గలిసిగాని, గలియకగాని శబ్దవాహిని స్రోతస్సుల నడ్డగించుటవలన చెవుడు గలుగును.

కర్ణక్ష్వేడలక్షణము

వాయుః పిత్తాదిభిర్యుక్తో వేణుఘోషసమం స్వనం,
కరోతి కర్ణయోః క్ష్వేడం కర్ణక్ష్వేడ స్సఉచ్యతే. 311

తా. వాయువు పిత్తాదులతోడంగలిసి చెవిలో పిల్లనగ్రోవివంటి శబ్దమును గలుగంజేసిన కర్ణక్ష్వేడ మనంబడును.

కర్ణస్రావలక్షణము

శిరోఽభిఘాతాదథవానిమజ్జనా జ్జలే ప్రపాకాదథవాపివిద్రధేః,
ప్రవేద్ధిపూయం శ్రవణోఽనిలార్దిత స్సకర్ణసంస్రావఇతి ప్రకీర్తితః.

తా. శిరమునందు దెబ్బదగులుటవలనగాని, లేక నీళ్ళయందు దుమికి మునుంగుటవలనగాని, లేక చెవిలోజనించిన విద్రధి పండియుండుటవలనగాని, వాతము ప్రకోపించి చెవివలన చీముగార్చుచుండిన కర్ణస్రావ మనంబడును.

కర్ణకండూలక్షణము

మారుతః కఫసంయుక్తః కర్ణేకండూం కరోతి చ,

తా. కఫయుక్తమైన వాయువు చెవిలో దురదగలుగంజేసిన కర్ణకండు వనంబడును.

కర్ణగూథలక్షణము

పిత్తోష్మశోషితశ్లేష్మా జాయతే కర్ణగూథకః. 313

తా. పిత్తోష్ణముచే కఫమెండి గుబిలిగనైన కర్ణగూథ మనంబడును.

కర్ణప్రతినాహలక్షణము

సకర్ణగూథోద్రవతాంయదాగతో విలాయితోఘ్రాణముఖం ప్రపద్యతే,
తదాసకర్ణప్రతినాహసంజ్ఞితో భవేద్వికారశ్శిరసోఽర్ధభేదకృత్. 314

తా. చెవియందుండు గుబిలి ద్రవించిగాని, లేక స్నేహస్వేదాదులవలన ద్రవించిగాని ముక్కు, నోరు అనువానివలన వెడలిన ప్రతినాహ మనంబడును. దీనివలన నర్ధతల నొప్పి గలుగును.

క్రిమికర్ణలక్షణము

యదాతుమూర్ఛంత్యథవాపిజంతవస్సృజంత్యపత్యాన్యథవాపిమక్షికాః,
తద్వ్యంజనత్వాచ్ఛ్రవణోనిరుచ్యతే భిషగ్భిరాద్యైః క్రిమికర్ణకోగదః.

తా. చెవులో పురుగులు జనించి వ్యాపించుటవలనగాని, లేక ఈఁగలు పిల్లల బెట్టుటవలనగాని, కర్ణమార్గము నడ్డగింపఁబడిన క్రిమికర్ణ మనంబడును.

పతంగాదికీటకలక్షణము

పతంగా శ్శతపద్యశ్చ కర్ణః స్రోతః ప్రవిశ్యహి,
అరతిం వ్యాకులత్వం చ భృశం కుర్వంతి వేదనామ్. 316
కర్ణో నిస్తుద్యతే తస్య తథావై ఫుర్ఫురాయతే,
కీటే చరతి రుక్తీవ్రా నిష్పందే మందవేదనా. 317

తా. మిడుత, జెఱ్ఱి, జోరీగ మొదలగునవి చెవిలో ప్రవేశించుటవలన నెమ్మది లేకుండుట, ప్రాణములు వ్యాకులమును జెందుట, మిక్కిలి వేదనగలుగుట, చెవిలో బొడుచునటు లుండుట, గుబగుబలాడుట, పురుగులు సంచరింపుచుండిన తీవ్రవేదనగలుగుట, సంచరింపక స్తబ్ధముగనుండిన వేదనతగ్గుట-అను నీలక్షణంబులు పతంగాదిక్రిముల వలన గలుగును.

కర్ణవిద్రధిలక్షణము

క్షతాభిఘాతప్రభవస్తువిద్రధి ర్భవేత్తథాదోషకృతోపరఃపునః,
నక్తపీతారుణమస్రమాస్రవేత్ప్రతోదధూమాయనదాహదోషవాన్.

తా. చెవియందు పుడక మొదలగువానిచేనేని, లేక దెబ్బచేనేని, గాయము దగులుటచేనేని, వాతాదిదోషములచేనేని విద్రధిజనించిన కర్ణవిద్రధి యనంబడును. అది పగిలిన వాతాదిదోషక్రమముగ ఎఱ్ఱగ, లేక పసపువర్ణముగ, లేక అరుణవర్ణముగ రక్తము స్రవించుట, పొడిచినటులుండుట, పొగ వెడలునటులుండుట, మంట, శోషగలుగుట-అను నీ లక్షణంబులు గలుగును.

కర్ణపాకలక్షణము

కర్ణపాకస్తు పిత్తేన కోథవిక్లేదకృద్భవేత్,
కర్ణవిద్రధిపాకాద్వా జాయతే చాంబుపూరణాత్. 319

తా. పిత్తమువలనగాని, లేక కర్ణవిద్రధి పండుటవలనగాని, లేక చెవిలో నీళ్లు జేరుటవలనగాని, దౌర్గంధ్యము, ద్రవత్వము అనువానియుక్తముగ కర్ణపాకరోగము (అనఁగా కర్ణవ్రణము) గలుగును.

పూతికర్ణలక్షణము

పూయం స్రవతివా పూతి సజ్ఞేయః పూతికర్ణకః,

తా. చెవులయందు దుర్గంధముగ చీముపెడలిన పూతికర్ణ మనంబడును.

కర్ణశోథార్బుదార్శలక్షణము

కర్ణశోథార్బుదార్శాంసి జానీయాదుక్తలక్షణైః. 320

తా. కర్ణశోథ, కర్ణార్బుదము, కర్ణార్శస్సు అనువాని లక్షణముల పూర్వము వలెనే దెలియందగును.

వాతకర్ణరోగలక్షణము

నదోఽతిరుక్కర్ణమదస్యశోష స్స్రావస్తనుశ్చాశ్రవణంచవాతాత్,
(చరకే)

తా. వాతసంబంధమువలన చెవియందు నాదము, మిక్కుటముగ పోట్లు, చెవి యందలి గులిమి శోషించుట, లేటగ స్రావము, చెవుడు గలుగును.

పిత్తజకర్ణరోగలక్షణము

శోథస్సరాగోదరణంవిదాహ స్సపీతపూతి స్రవణంచపిత్తాత్. 321

తా. పిత్తసంబంధమువలన చెవులు వాచి ఎఱ్ఱగనగుట, పగుళ్ళు, మంట, ఒకింత పసపుఛాయగ, దుర్గంధముగ స్రావము అను నీలక్షణంబులు గలుగును.

కఫజకర్ణరోగలక్షణము

వైశ్రుత్యకండూస్థిరశోథశుక్లా స్నిగ్ధాస్రుతిశ్లేష్మ * భవేతిరుక్చ,

తా. కఫసంబంధమువలన విపరీతముగ వినుపించుట, దురద, వాపు కఠినముగనుం డుట, తెల్లగ, బంకగనుండుస్రావము, మిక్కుటముగ పోట్లు అనునీలక్షణంబులుగలుగును.

సన్నిపాతకర్ణరోగలక్షణము

సర్వాణిరూపాణిచ సన్నిపాతా త్స్రావశ్చతత్రాధికదోషవర్ణః.

తా. సన్నిపాతసంబంధమువలన సర్వదోష లక్షణయుక్తంబై అధికముగనుండు దోషవర్ణమైన స్రావము గలుగును.

కర్ణశోథలక్షణము

సౌకుమార్యాచ్చిరోత్సృష్టే సహసాపి ప్రవర్ధతే,
కర్ణశోథో భవేత్పాళ్యాం సరుజః పరిపోటవాన్. 323

తా. సుకుమారములైన చెవితమ్మలకుట్టి కొంతకాలమువఱకు వృద్ధిపఱచక నుపే క్షించి తదనంతరము శీఘ్రముగ వృద్ధిపఱచుటకై యత్నించుటచే వానియందు వేదన, పగుళ్ళ అనువానియుక్తముగ వాపు జనించును. ఇదియ కర్ణశోథ మనంబడును.

---

* భవేచ్చరుక్చ.

పరిపోటకలక్షణము

కృష్ణారుణనిభ స్తబ్ధ స్సవాతా త్పరిపోటకః,

తా. వాతసంబంధమువలన నల్లగ, లేక ఎఱ్ఱగ, కఠినముగ నుండువాపు జనించి పగిలిన పరిపోటక మనంబడును.

కర్ణోత్పాతలక్షణము

గుర్వాభరణసంయోగా త్తాడనా ద్ఘర్షనాదపి. 324
శోథః పాళ్యాం భవేచ్ఛ్యావో దాహపాకరుజాన్వితః,
రక్తోవా రక్తపిత్తాభ్యా ముత్పాత స్సగదోమతః 325

తా. చెవియందు భారముగల యాభరణముల ధరించుటచేనేని, అభిఘాతముచే నేని, లేక రుద్దుటచేనేని, రక్తపిత్తములు ప్రకోపించి చెవితమ్మెలయందు నీలము, లేక ఎఱుపుగలవాపును గలుగంజేయును. దానివలన మంట, పాకము, పోట్లుగలిగిన ఉత్పాత మనంబడును.

కర్ణోన్మంథకలక్షణము

కర్ణంబలాద్వర్ధయతః పాళ్యాం వాయుః ప్రకుప్యతి,
సకఫం గృహ్య కురుతే శోఫం స్తబ్ధమవేదనమ్. 326
ఉన్మంథక స్సకండూకో వికారః కఫవాతజః,

తా. బలాత్కారమువలన చెవిరంధ్రమును వృద్ధిజెందించుటచే చెవియొక్క తమ్మెయందు వాతము ప్రకోపించి కఫముతోడజేరి కఠినమైన మందవేదనగలవాపును గలుగంజేసి దానియందు దురదను సదా గలుగంజేయుచుండిన ఉన్మంథక మనంబడును. ఇది కఫవాతజన్యంబులు.

కర్ణదుఃఖవర్ధనలక్షణము

సంవర్ధ్యమానే దుర్విద్ధే కండూ దాహ రుజాన్వితః. 327
శోభో భవతి పాకశ్చ త్రిదోషో దుఃఖవర్ధనః,

తా. విరుద్ధస్థలమునందు చెవితమ్మెనుకుట్టి వృద్ధిపఱచుటచే దురద, తాపము, పోటు, పాకము అనువానియుక్తముగ వాపును గలుగంజేసిన దుఃఖవర్ధ మనంబడును. ఇది త్రిదోషమువలన జనించును.

కర్ణపరిలేహిలక్షణము

కఫాసృక్కృమిసంభూత స్సవిసర్పన్నిత స్తతః. 328
లిహేచ్ఛ శష్కులీం పాళీం పరిలేహీత్యసౌ స్మృతః,

తా. చెవియందు కఫరక్తక్రిములవలన వాపు జనించి నంతట తిరుగుచు క
పుటమునందు వ్యాపించి యందలిమాంసమును భక్షించిన పరిలేహి యనంబడును.

కర్ణగండమాలలక్షణము

శ్రవణాంతర్వ్రణం జాతం క్రిమిదుర్గంధసంయుతమ్. 32
తచ్ఛాంత్యర్థం వదిష్యామి భైషజ్యం లోకమోహనం,
(మాధవనిదానే

తా. చెవిలో వ్రణముజనించి క్రిమిదుర్గంధయుక్తంబై చీము గారుచుండిన క
గండమాల యనంబడును. ఇది హరించుటకై లోకమోహనకరమైన యౌషధముల
వచించెదను.

భాషితం రేవణాసిద్ధై రసశ్శీతాంశునామకః. 33
అర్కపత్రరసైః కర్ణే న్నిక్షేప్యం కర్ణరోగజిత్,

తా. పండుజిల్లేడాకురసములో రేవణసిద్ధునిచే జెప్పంబడినశీతాంశురసమును గలి
యొకమండలము చెవిలో బోయుచుండిన అసాధ్యమయిన కర్ణరోగము (అనగా చీము
గారుట) హరించును.

భల్లాతకాదితైలము

భల్లాతక శిలా తాళం తిలజం మూత్ర కుష్టకమ్. 33
పక్వంతైలావశేషం తు క్రిమిదుర్గంధహృద్భవేత్, (మాధవనిదానే

తా. జీడివిత్తులు, శిలాజిత్తు, తాళకము, చెంగల్వకోష్టు-వీనిని సమభాగములుగ
కల్కముజేసి అందు నూనె, గోమూత్రము గలిపి చిక్కగ తైలముగాచి చెవిలో బోయు
చుండిన క్రిమిదుర్గంధములతో గూడియుండు కర్ణరోగము హరించును.

గీ. తామ్రభస్మంబు శ్రవణరంధ్రములనిడియ, నింబఫలసార మామీఁద
నెమ్మిఁ బోయ, నిశ్చయంబుగ మాను మాసితముగాను, జిరతరం
బైన చెవిలోనిచీము లెల్ల.

(గంధకతైలమునుగాని, గుగ్గిలతైలమునుగాని, చెవిలో వేయుచుండిన చీముగారుట
మానును. పైకర్ణరోగములయందౌషధములను రెండుమాసములు చెవిలో బోయుచుండ
వలయును.)

గీ. హరిదళము మాదిఫలమును నమర ఛాగ, మూత్రమున మర్దనము
చేసి శ్రోత్రములను, నిడియుఁ దన్మాత్రమునుబోయ నిఖిలజనుల,
చెవులయందును కారెడిచీము మాను.

క. సారుప్పు నిమ్మపులుసును, నారూఢిగఁ గర్ణరంధ్రమందులఁ బోయ
న్నేరీతియైన చీములు, ధారుణిలో మానుసుమ్ము తథ్యం బరయన్.

క. పెన్నేరుగడ్డరసమును, బన్నుగ నల్లంపురసము బాగుగఁ గ్రోలన్
రెన్నెల్లలోన మానును, జెన్నారఁగ మురికిగల్లు చెవిలోచీముల్.

శృంగబేరాదితైలము

శృంగబేరరసం క్షౌద్రం సైంధవం తైలమేవ చ. 332
కటూష్ణం కర్ణయో ర్ధార్యమేతత్స్యా ద్వేదనాపహం,

తా. అల్లపురసములో తేనె, సైంధవలవణము, తెల్లావనూనె గలిపి తైలము శేషించునటుల కాచి కించిదుష్ణముగ చెవిలోవేసిన కర్ణశూల హరించును.

లశునాదిస్వరసము

లశునార్ద్రక శిగ్రూణాం వరుణా మూలకస్య చ. 333
కదళ్యాః స్వరసశ్శ్రేష్ఠో కటూష్ణః కర్ణపూరణే,

తా. తెల్లగడ్డలు, అల్లము, మునగ, ఉలిమిడివేరు, ముల్లంగి, అరటి-దీనిరసమును ఆవనూనెతోగలిపి కాచి కించిదుష్ణముగ జెవిలోవేసిన కర్ణశూల హరించును.

అర్కాంకురాదిస్వరసము

అర్కాంకురా నమ్లపిష్టా న్సతైలాన్ లవణాన్వితాన్. 334
సన్నిదధ్యా త్స్నుధాకాండే పూరితే మృత్స్నయావృతే,
పుటపాకే తయా స్విన్నం పీడయేదారసాగమాత్.
సుఖోష్ణం తద్రసం కర్ణే ప్రక్షిపే చ్ఛూలశాంతయే,

తా. జిల్లేడుచిగుళ్ళను నిమ్మపండ్లరసములో నూరి అందు నూనె, ఉప్పుగలిపి కల్కముజేసి దీనిని తొలచఁబడిన పచ్చిబొంతజెముడుమ్రానిలో నునిచి దానిపై మూసి చీలమన్ను లేపనముజేసి పుటపాకమునం దునిచి పక్వముచేసి రసమును పిండికొని సుఖోష్ణముగ చెవిలోవేసిన కర్ణశూల హరించును.

అర్కపత్రరసము

అర్కస్యపత్రం పరిణామపీత మాజ్యేనలిప్తం శిఖియోగతప్తం,
ఆపీడతస్యాంబుసుఖోష్ణమేవ కర్ణేనిషిక్తం హరతేతి శూలమ్. 336

తా. పండినజిల్లేడాకులకు నెయ్యిబట్టించి చేతికి నంటించుకొని నిప్పుమీఁద వెచ్చజేసి రసమును బిండికొని సుఖోష్ణముగ చెవిలోవేసిన కర్ణశూల హరించును.

స్యోనాకతైలము

తైలం స్యోనాకమూలేన మందేఽగ్నౌ విధినా శృతం,
హరేదాశు త్రిదోషోత్థకర్ణశూలం ప్రపూరణాత్. 337

తా. దుందిలపువేరు కల్కముతో నూనె గలిపి మందాగ్నితో పక్వముజేసి చెవిలోవేసిన త్రిదోషజకర్ణశూల శీఘ్రముగ హరించును.

హింగ్వాదితైలము

హింగు సైంధవ శుంఠీభి స్తైలం సర్షపసంభవం,
విపక్వం హరతేఽవశ్యం కర్ణశూలం ప్రపూరయేత్. 338

తా. ఇంగువ, సైంధవలవణము, శొంఠి-వీనికల్కములో తెల్లనియావనూనెను గలిపి పక్వముజేసి చెవిలోవేసిన నిశ్చయముగ కర్ణశూల హరించును.

నాగరాదితైలము

నాగరసైంధవమాగధిముస్తా హింగువచాలశునంతిలతైలం,
అర్కసుపక్వపలాశరసేన కర్ణరుజం బధిరం వినిహంతి. 339

తా. శొంఠి, సైంధవలవణము, పిప్పలి, తుంగముస్తెలు, ఇంగువ, వస, వెల్లుల్లిపాయలు అనువానికల్కములో నువ్వులనూనె, పండుజిల్లేడాకురసము, మోదుగరసము గలిపి చిక్కగగాచి చెవిలోవేసిన కర్ణరోగము, చెవుడు హరించును.

అపామార్గతైలము

అపామార్గక్షారజలే తత్కృతకల్కేన సాధితం తిలజం,
అపహరతి కర్ణనాదం బాధిర్యంచాపి పూరణతః. 340

తా. ఉత్తరేణుక్షారోదకము, ఉత్తరేణుకల్కము-వీనిలో నువ్వులనూనె గలిపి కాచి చెవిలోవేసిన కర్ణనాదము, చెవుడు హరించును.

హింగ్వాదితైలము

హింగ్వబ్ద దారు మిసి మూలకభస్మ భూర్జ
త్వక్షార సింధురుచకోద్భిద శిగ్రు విశ్వైః,
సస్వర్జికా బిడవ చాంజన మాతులుంగై
రంభోరసై స్సమధుసూక్త మిదం విపక్వమ్. 341
తైలం ప్రసిద్ధమితి తచ్ఛ్రవణామయఘ్నం
కర్ణప్రణాదబధిరత్వహరం నరాణాం,
భూరి మస్తక శ్రవణ శష్కులికాంతరాళ
శూలాపహం చరక సుశ్రుత పూజితం చ 342

తా. ఇంగువ, తుంగముస్తెలు, దేవదారు, పెద్దసదాప, ముల్లంగిభస్మము, భూజపత్రము, యవక్షారము, సైంధవలవణము, సౌవర్చలవణము, అట్టుప్పు, లేక పట్టిఉప్పు, మునగ, శొంఠి, సర్జక్షారము, బిడాలవణము, * సురమకాయి, మాదీఫలరసము, అరటిరసము, మధుసూక్తము- వీనికల్కములో నువ్వులనూనె గలిపి చిక్కగ గాచి చెవిలో

* సురమ యన కురకలు సాధారణముగ అంజనము వేసికొనెడి నల్లకాయి.

వేసిన కర్ణరోగము, కర్ణనాదము, చెవుడు, కనుబొమలు, శిరము, చెవి, చెవితమ్మె - వీని యందలిశూల హరించునని చరక సుశ్రుతగ్రంథములయందు జెప్పంబడియెను.

బిల్వతైలము

గవాంమూత్రేణ బిల్వాని పిష్ట్వా తైలం విపాచయేత్,
సజలం చ సదుగ్ధం చ తద్బాధిర్యహరం పరమ్. (మాధవనిదానే)

తా. బిల్వకాయను నావుపంచితముతో నూరి అం దుదకము, మేకపాలు, నూనె గలిపి కాచి చెవిలోవేసిన చెవుడు హరించును.

దీపికాతైలము

బృహతః పంచమూలస్య కాండాన్యష్టాంగుళాని చ,
క్షౌమేణావేష్ట్య సంసిచ్య తైలేనాదీపయేత్తతః. 344
యత్తైలం చ్యవతే తేభ్య స్సుఖోష్ణం తేన పూరయేత్,
జ్ఞేయం తద్దీపికాతైలం కుష్ఠం దేవతరో స్తథా. 345

తా. ఎనిమిదంగుళముల ప్రమాణముగల బృహత్పంచమూలములను కట్టగట్టి దానికి తెల్లపట్టుగుడ్డను జుట్టి నూనెలో బాగుగ దడిపి వెలిగించి యందు స్రవించెడి తైలమును గ్రహించి సుఖోష్ణముగ చెవిలోవేసినను, లేక చెంగల్వకోష్ఠు, దేవదారు అనువానియందు పైప్రకారమే తైలమును దీసి చెవిలోవేసినను చెవుడు హరించును.

నిర్గుండ్యాదితైలము

నిర్గుండిజాతిరవిభృంగరసోసరంభా కార్పాసశిగ్రుసురసార్ద్రికకారవేల్యైః,
ఏషాంరసేతిలభవంసవిషంసుపక్వం బాధిర్యనాదకృమివేదనపూయముక్తే.

తా. వావిలి, జాజియాకు, జిల్లేడు, గుంటగలగర, వెల్లుల్లి, అరటి, ప్రత్తికాయ, మునగ, తులసి, అల్లము, కాకర అనువానిరసములలో నువ్వులనూనె గలిపి అందొకింత వసనాభిని వైచి సిద్ధముజేసి చెవిలో వేసిన చెవుడు, కర్ణనాదము, క్రిములు, శూల, చీము గారుట హరించును.

బీజపూరరసము

సర్జకాచూర్ణసంయుక్తం బీజపూరరసం క్షిపేత్,
కర్ణస్రావ రుజాదౌతు ప్రశస్తం నాత్రసంశయః. 347

తా. మాదీఫలరసము సర్జక్షారమును గలిసి చెవిలోవేసిన కర్ణస్రావము, శూల మొదలగునవి నిస్సంశయముగ హరించును.

సముద్రఫేనచూర్ణము

సముద్రఫేనచూర్ణం తు న్యస్తం శ్రవణసంశ్రవే,
పూయస్రావం వ్రణం సాంద్రం హంతి ధ్వాంతమివాంశుమాన్

తా. సముద్రపునురుగు చూర్ణమును చెవిలో వేసిన "సూర్యుం డంధకారమును హరింపంజేయుభంగి" చెవిచీము, వ్రణము, బంక వీనిని హరింపంజేయును.

సర్జత్వక్చూర్ణము

సర్జత్వక్చూర్ణసంయుక్తం కార్పాసీఫలజోరసః,
మధుసంమిశ్రితస్సాధు కర్ణస్రావే ప్రశస్యతే. 349

తా. ప్రత్తికాయలరసములో గుగ్గిలపుపట్టచూర్ణమును, తేనెను గలిపి చెవిలో వేసిన కర్ణస్రావము హరించును.

కర్ణస్రావచికిత్స

జంబ్వామ్రపత్రంతరుణంసమాంశం కపిత్థకార్పాసఫలంచసార్ద్రం,
ధృత్వారసంతన్మధునావిమిశ్రం స్రావాపహంసంప్రవదంతితజ్జ్ఞాః. 350
ఏతైశ్శృతంనింబకరంజతైలం ససార్షపం స్రావహరం ప్రదిష్టం,

తా. పండిన నేరేడాకులను, పండిన మామిడాకులను సమభాగములుగ చూర్ణము జేసి అందు లేతవెలగకాయరసమును, ప్రత్తికాయలరసమును, తేనెను గలిపి చెవిలో వేసినను, లేక పైద్రవ్యములతోడ వేప, క్రానుగ అనువానిని జేర్చి అందు ఆవనూనెను గలిపి చిక్కగగాచి చెవిలో వేసినను కర్ణస్రావము హరించును.

కర్ణరోగమునకు రాస్నాదిచూర్ణము

రాస్నామృతైరండసురాహ్వావిశ్వంతుల్యంవిచూర్ణ్యాథవిమిశ్ర్యఖాదేత్
వాతామయీ కర్ణశిరోగదీచ నాడీవ్రణీచాపిభగందరీచ, (రసరత్నాకరే)

తా. సన్నరాస్నము, తిప్పతీగె, ఆముదపువేరు, దేవదారు, శొంఠి-వీనిని చూర్ణమును సమభాగములుగ జేర్చి సేవించిన వాతరోగము, కర్ణరోగము, శిరోరోగము, నాడీవ్రణము, భగందరము హరించును.

కృమికర్ణచికిత్స

హాలిరవిభక్తివ్యోషా నేకీకృత్య ప్రకల్పయే ద్బద్ధ్వా,
వసనాంతరరసేనవ శ్రవణే పరిపూరయేద్యుక్త్యా. 352
కర్ణజలౌకా నియతం కృమి కీట పిపీలికా స్తథాన్యేపి,
నిపతంతి నిర్విశేషాః కారండాశ్చాపి ముండస్థాః. 353

తా. చెన్నచెర్లగడ్డ, గుంటగలగర, త్రికటుకములు-వీనిని నూరి బట్టలో గట్టి చెవిలో యుక్తిగబిండిన కర్ణములయిందలి సల్ల జెఱ్ఱి, పురుగులు, కీటకములు, చీములు, తలలోనిపురుగులు ఊడిపడును.

కర్ణవిద్రధిచికిత్సాక్రమము

విద్రధౌయాశ్చ కుర్వంతి విద్రధ్యుక్తం చికిత్సితమ్. 354

తా. కర్ణవిద్రధియందు సామాన్యవిద్రధి చికిత్సం జేయవలయును.

ఆమ్రాదితైలము

ఆమ్ర జంబూ ప్రవాళాని మధూకస్య వటస్య చ,
ఏభిస్తు సాధితం తైలం పూతికర్ణగదం హరేత్. 355

తా. మామిడి, నేరేడు, ఇప్ప, మఱ్ఱి అనువానిచిగుళ్లకల్కములో తైలము గలిపి కాచి చెవిలో వేసిన నీరుగారుట హరించును.

గంధకతైలము

చూర్ణేనగంధకశిలారజనీభవేన ముష్ట్యంశకేనకటుతైలపలాష్టకం తు,
ధత్తూరపత్రరసతుల్యమిదంవిపక్వంనాడీజయేచ్చిరభవామపికర్ణజాతామ్.

తా. గంధకము, మణిశిల, పసుపు - వీనిని నాలుగురూపాయలయెత్తు చూర్ణము జేసి అందు 32 రూపాయలయెత్తు తెల్లావనూనె, 32 రూపాయలయెత్తు ఉమ్మెత్తాకు రసముగలిపి పక్వముజేసి చెవిలోవేసిన దీర్ఘకాలముగనుండు కర్ణనాడీరోగము హరించును.

శతావరీతైలము

శతావరీ వాజిగంధా పయస్యైరండబీజకైః,
తైలం విపక్వం సక్షీరం పాలీం సంవర్ధయేత్సుఖమ్. 357

తా. పిల్లిపీచర, పెన్నేరుగడ్డ, ఆముదపువిత్తులు - వీనిని పెరుగుమీఁదినీరుతో నూరి కల్కముజేసి అందు నూనె, పాలు గలిపి కాచి లేపనముజేయుచుండిన చెవితమ్మెలు సుఖముగవృద్ధిజెందును.

జీవనీయతైలము

జీవంత్యాచాశ్వగంధార్క వాకుచీబీజ సైంధవైః,
హాలినీ సురసాభ్యాం చ గోధా కంక వసాన్వితమ్. 358
తైలం విపక్వ మభ్యంగా దున్మథం నాశయే ద్ధ్రువం,

తా. పాలటేర, పెన్నేరుగడ్డ, జిల్లేడుపాలు, భావంచివిత్తులు, సైంధవలవణము చెన్నచెర్లగడ్డ, తులసి, ఉడుము, గద్ద అనువానిక్రొవ్వుల నేకముజేసి తైలములో గలిపి గాచి అభ్యంజనముజేసిన ఉన్మంథకము శీఘ్రముగ హరించును.

కర్ణరోగమునందు పథ్యము

గోధూమా శ్శాలయో ముద్గా యవాశ్చాపి ఘృతం తథా. 359
లావో మయూరో హారిణ స్తిత్తిరి ర్వనకుక్కుటః,
పటోలం శిగ్రు వార్తాకం సునిషణ్ణం కటిల్లకమ్. 360

రసాయనాని సర్వాణి బ్రహ్మచర్య మభాషణం,
ఉపయుక్తం యథాదోష మిదం కర్ణామయే హితమ్. 3

(మాధవనిదా

తా. గోధుమలు, వరిబియ్యము, పెసలు, యవలు, నెయ్యి, లావుకపిట్ట, నెమ జింక, తిత్తిరిపక్షి, అడవికోడి, పొట్లకాయ, మునగ, వంకాయ, చెంచలికూర, కా కాయ, సర్వరసాయనములు, బ్రహ్మచర్యము, మాటలాడకుండుట - ఇవి కర్ణమునం దోషానుగుణముగ పథ్యకరంబులు.

కర్ణరోగమునం దపథ్యము

దంతకాష్ఠం శిరస్స్నానం వ్యాయామం శ్లేష్మలం గురు,
కండూయనం తుషారం చ కర్ణరోగీ పరిత్యజేత్. 3(

తా. దంతకాష్ఠము, శిరస్స్నానము, సంచారము, కఫకరాన్నము, జడాన్నవ గోకుట, మంచు-వీనిని కర్ణరోగముగలవారు వర్జించవలయును.

ముఖరోగనిదానము.

ఓష్ఠరోగసంప్రాప్తి

ఆనూపపిశిత క్షీర దధి మాషాది సేవనాత్,
ముఖమధ్యే గదా న్కుర్యుః క్రుద్ధా దోషాః కఫోత్తరాః. 36

(ఆయుర్వేదే

తా. జలచరజంతుమాంసము, పాలు, పెరుగు, ఉద్దులు, మొదలగు పదార్థముల మిక్కుటముగ సేవించుటచే కఫప్రధానమగు వాతాదిదోషములు ప్రకోపించి నో యందు రోగములు గలుగంజేయును.

ముఖరోగసంఖ్య

దంతే ష్వష్టా వోష్ఠయోశ్చ మూలేషు దశ పంచ చ,
నవ తాలూని జిహ్వాయాం పంచ సప్తదశాముయోః. 36
కంఠే త్రయ స్సర్వసరా ఏకషష్టిశ్చతుఃపరా,

తా. దంతరోగములు ౮, పెదవిరోగములు ౮, దంతమూలరోగములు ౧౫, దౌడరోగములు ౯, నాలుకరోగములు ౫, కంఠరోగములు ౧౭, సర్వపరరోగములు 3. ఇటుల ముఖరోగములు ౬౫ విధంబులు.

వాతికౌష్ఠరోగలక్షణము

కర్కశౌ పరుషౌ స్తబ్ధౌ కృష్ణౌ తీవ్రరుజాన్వితౌ. 365
దాల్యేతే పరిపాట్యేతే ఓష్ఠౌ మారుతకోపతః,

తా. పెదవి గరగరలాడుట, కఠినముగ, జడముగ, నల్లగనుండుట, తీవ్రమైన పీడతోగూడియుండుట, పగలుట, చర్మముపీడుట-ఈలక్షణములుగలది వాతికోష్ఠరోగమని తెలియవలయును.

పైత్తికోష్ఠరోగలక్షణము

చీయేతే పిటికాభిస్తు సరుజాభి స్సమంతతః. 366
సదాహపాకపిటికౌ పీతాభాసౌ చ పిత్తతః,

తా. పెదవులయందంతట చిడుములులేచి నొచ్చుట, పెదవులు మండుట, పాకమును జెందుట, కురుపులు పసపువర్ణముగ నుండుట - ఈలక్షణములుగలది పైత్తికోష్ఠరోగమని తెలియవలయును.

శ్లేష్మకోష్ఠలక్షణము

సవర్ణాభిస్తు చీయేతే పిటికాభిరవేదనౌ. 367
భవతస్తు కఫా దోష్ఠౌ పిచ్ఛిలౌ శీతలౌ గురూ,

తా. పెదవి చర్మముతో సమానవర్ణముగలదై చిడుములతో వ్యాప్తంబైయుండుట, ఒకింతనొచ్చుట, జిగటగనై చల్లగ, జడముగనుండుట-ఈలక్షణములు గలది కఫజోష్ఠరోగమని తెలియవలయును.

సాన్నిపాతకోష్ఠరోగలక్షణము

సకృత్కృష్ణౌ సకృత్పీతౌ సకృచ్ఛ్వేతౌ తథైవచ. 368
సన్నిపాతేన విజ్ఞేయా వనేకపిటికాన్వితౌ,

తా. పెదవు లొకానొకపుడు నల్లగ, మఱియొకపుడు పసపుగ, వేరొకపుడు తెల్లగనుండుట, పెక్కుచిడుములతో వ్యాప్తంబైయుండుట, ఈలక్షణములు గలది సన్నిపాతకోష్ఠరోగమని తెలియవలయును.

రక్తజోష్ఠరోగలక్షణము

ఖర్జూరీఫలవర్ణాభి పిటికాభి ర్నిపీడితౌ. 369
రక్తోపసృష్టౌ రుధిరం స్రవత శ్శోణితప్రభౌ,

తా. పెదపైఖర్జూరపుకాయతో సమానమైన వర్ణముగల కురుపులు జనించి రక్తముగారుట, పెదవి రక్తమువలె నెఱ్ఱగనుండుట-ఈలక్షణములుగలది రక్తజోష్ఠరోగమని తెలియవలయును.

మాంసజోష్ఠరోగలక్షణము

మాంసదుష్టౌ గురూ స్థూలౌ మాంసపిండవదుద్గతౌ. 370
జంతవశ్చాత్ర మూర్ఛంతి నరస్యోభయతోముఖాత్,

రెండుసెలవులయందుతప్ప తక్కిన పెదవులయందు పురుగులుజనించుట - ఈలక్షణములు గలది మాంసజౌష్ఠరోగమని తెలియవలయును.

మేదజౌష్ఠరోగలక్షణము

సర్పిర్మండప్రతీకాశౌ మేదసా కండురౌ గురూ. 371
స్వచ్ఛం స్ఫటికసంకాశ మాస్రావం స్రవతో భృశం,
తయోర్వ్రణో నసంరోహే న్మృదుత్వం చ నగచ్ఛతి. 372

తా. పెదవి పేరిన నేతివలె తెల్లగ, దురదతో గూడినదిగ, జడముగనుండుట, పెదవియందు స్ఫటికమువలె స్వచ్ఛముగనుండు స్రావం బధికముగ గలుగుట, పెదవిపైగలిగిన వ్రణమాంసపూరితముగాకుండుట, కఠినముగనుండుట-ఈలక్షణములు గలది మేదజౌష్ఠరోగమని తెలియవలయును.

అభిఘాతజౌష్ఠలక్షణము

ఓష్ఠౌ పర్యవదీర్యేతే పీడ్యేతేచాభిఘాతతః,
గ్రంథితౌ చ తదాస్యాతాం కండూ క్లేదసమన్వితౌ. 373

తా. పెదవిచుట్టుచీలుట, పోట్లు, గంట్లుగలుగుట, దురదగలిగి బంకగ నుండుట-ఈలక్షణములు గలది అభిఘాతజౌష్ఠరోగమని తెలియవలయును.

దంతమూలగతరోగములు

శీతాదలక్షణము

శోణితం దంతవేష్టేభ్యో యస్యాకస్మాత్ప్రవర్తతే,
దుర్గంధీని సకృష్ణాని ప్రక్లేదీని మృదూని చ. 374
దంతమాంసాని శీర్యంతే పచంతీ చ పరస్పరం,
శీతాదోనామ సవ్యాధిః కఫశోణితసంభవః. 375

తా. దంతములనుండి యకస్మాత్తుగ రక్తము వెడలుట, దంతములయొక్క మాంసము దుర్గంధమై నల్లనై తడిసి మృదువై వీడుట, ఒకదంతముయొక్క పైమాంసము పండిన మఱియొకదానిమాంసమును పండించుట-ఈలక్షణములుగలది శీతాదమను దంతరోగమని తెలియవలయును. ఇది కఫరక్తమువలన గలుగును.

దంతపుప్పుటలక్షణము

దంతయోస్త్రిషువా యస్య శ్వయథు ర్జాయతే మహాన్,
దంతపుప్పుటకోనామ సవ్యాధిః కఫరక్తజః. 376

తా. రెండు, లేక మూడుదంతమూలములయందు గొప్పగ వాపుజనించిన దంతపుప్పుటమని తెలియవలయును, ఇది కఫరక్తమువలన జనించును.

దంతవేష్టలక్షణము.

స్రవంతి పూయం రుధిరం చలా దంతా భవంతి చ,
దంతవేష్ట స్సవిజ్ఞేయో దుష్టశోణితసంభవః. 377

తా. రక్తము, దుష్టంబగుటచే దంతమువలన రక్తము, చీము గారుచు గదలుచుండిన దంతవేష్టమని తెలియవలయును.

సౌషిరలక్షణము

శ్వయథు ర్దంతమూలేషు రుజావా కఫరక్తజః,
లాలాస్రావీ సవిజ్ఞేయ స్సౌషిరో నామనామతః. 378

తా. కఫరక్తమువలన దంతమూలములయందు వాపు జనించి నొప్పిగలిగి జొల్లుగారుచుండిన సౌషిరమని తెలియవలయును.

మహాసౌషిరలక్షణము

దంతా శ్చలంతి వేష్టేభ్య స్తాలుచాప్యవదీర్యతే,
యస్మిన్సర్వగతో వ్యాధి ర్మహాసౌషిరసంజ్ఞకః 379

తా. త్రిదోషమువలన దంతమూలములు కదలుట, అంగిదౌడ పగలుట-ఈలక్షణములుగలది మహాసౌషిరమని తెలియవలయును.

పరిదరలక్షణము

దంతమాంసాని శీర్యంతే యస్మిన్ ష్ఠీవతిచాప్యసృక్,
పిత్తాసృక్కఫజో వ్యాధిర్జ్ఞేయః పరిదరో హిసః. 380

తా. దంతమాంసముపీడి యుమిసిన రక్తముపడిన పరిదరమని తెలియవలయును. ఇది పిత్తరక్తకఫములవలన గలుగును.

ఉపకుశలక్షణము

వేష్టేషు దాహః పాకశ్చ తాభ్యాం దంతా శ్చలంతి చ,
ఆఘాకృతాః ప్రస్రవంతి శోణితం మందవేదనాః. 381
ఆధ్మాయంతే స్రుతే రక్తే ముఖే పూతిశ్చ జాయతే,
యస్మి న్నుపకుశో నామ పిత్తరక్తకృతో గదః. 382

తా. దంతమూలముల నాశ్రయించియుండుమాంసమునందు తాపముజనించి పండుటవలన దంతములు కదలుట, ముఖమునువంచిన నొకింతవేదనగలిగి రక్తముపడుట, రక్తము పడినపిదప మాంసముపండి మరలపొక్కుట, నోటియందు దుర్గంధము వెడలుట, పిత్తరక్తకృతవికారయుక్తంబై యుండుట-ఈలక్షణములుగలది ఉపకుశ మని తెలియవలయును.

వైదర్భలక్షణము

ఘృష్టేషు దంతమూలేషు సంరంభో జాయతే మహాన్,
భవంతి చపలా దంతా స్స వైదర్భో౽భిఘాతజః. 383

తా. దంతము నాశ్రయించియుండు మాంసమును దృఢముగ తోముటచే నధికముగ వాపుగలిగి దంతములు గదలుచుండిన వైదర్భమని తెలియవలయును. ఇది యభిఘాతమువలన గలుగును.

ఖల్లీవర్ధనలక్షణము

మారుతేనాధికోదంతో జాయతే తీవ్రవేదనః,
ఖల్లీవర్ధనసంజ్ఞో వై జాతేరుక్చ ప్రశామ్యతి. 384

తా. వాతసంబంధమువలన పంటిపై మఱియొకపల్లుజనించుట, అది గలుగునపుడు మిక్కుటముగ పోట్లుగలుగుట, పెరిగిన వేదనశమించుట - ఈలక్షణములు గలది ఖల్లీవర్ధనమని తెలియవలయును.

కరాళలక్షణము

శనైశ్శనైః ప్రకురుతే వాయుర్దంతసమాశ్రితః,
కరాళా న్వికటా న్దంతా న్కరాళో నచ సిధ్యతి. 385

తా. వాతము దంతమూలముల నాశ్రయించి మెల్లమెల్లగ దంతముల వంకరగ జేయుచుండిన కరాళమని తెలియవలయును. ఇది యసాధ్యంబు.

అధిమాంసకలక్షణము

హానవ్యే పశ్చిమేదంతే మహాంశ్శోథో మహారుజః,
లాలాస్రావీ కఫకృతో విజ్ఞేయో హ్యధిమాంసకః. 386

తా. దౌడకొనలో పంటిమూలమునందు లావుగ వాపుజనించి కడుపోటును గలుగంజేయుచు మిక్కుటముగ జొల్లును గార్చుచుండిన అధిమాంసకమని తెలియవలయును. ఇది కఫమువలన జనించును.

నాడీవ్రణలక్షణము

దంతమూలగతానాడ్యః పంచజ్ఞేయా యథేరితాః. 387

తా. నాడీవ్రణము వాత, పిత్త, కఫ, సన్నిపాత, ఆగంతుక భేదములవలన నైదు విధంబులని జెప్పంబడియెను. అవి దంతమూలములయందును జనించును. (మఱియు నిదివఱకు జెప్పంబడిన ౧౧ విధములైన దంతలక్షణంబులును, ౫ విధములైన నాడీదంతలక్షణంబులును జేరి ౧౬ విధంబులగును. ఐనను కరాళమనునది సుశ్రుతాచార్యుని మతమునం దధికంబగుటచే దానిలక్షణమును నిచట నుదహరింపంబడియెను.)

దంతరోగములు

దాలనలక్షణము

దీర్యమాణేష్వివ రుజా యస్యదంతేషు జాయతే,
దాలనోనామ సవ్యాధి స్సదాగతినిమిత్తజః. 388

తా. దంతములు పగులఁగొట్టఁబడినటుల పీడగలిగిన దాలన మనంబడును. ఇది వాతమువలన జనించును.

కృమిదంతలక్షణము

కృష్ణచ్ఛిద్రశ్చలస్రావీ ససంరంభో మహారుజః,
అనిమిత్తరుజోవాతా త్సజ్ఞేయః కృమిదంతకః. 389

తా. వాతసంబంధమువలన దంతములయందు నల్లనిఛిద్రములు గలిగి కదలుచు, స్రావమునుజేయించుచు వాపు, మిక్కుటముగ పోట్లు, నిష్కారణముగ నొప్పిగలిగిన కృమిదంత మనంబడును. (దీనియందు నల్లనిఛిద్రములు, క్రిములు దుష్టరక్తమువలన గలుగును.)

భంజనకలక్షణము

వక్త్రం వక్రం భవేద్యస్య దంతభంగశ్చ జాయతే,
కఫవాతకృతో వ్యాధి స్సభంజనకసంజ్ఞితః. 390

తా. నోరు వంకరగనై దంతములువీడిన భంజన మనంబడును. ఇది కఫవాత ప్రకోపమువలన జనించును.

దంతహర్షలక్షణము

శీత రూక్ష ప్రవాతామ్ల స్పర్శానామ సహింవ్విజాః,
పిత్తమారుతకోపేన దంతహర్షస్సనామతః. 391

తా. శీతలము, రూక్ష, పులుసుగలపదార్థస్పర్శవలన, గాలితగులుటవలన సహించుట కశక్యంబుగనుండిన దంతహర్ష మనంబడును. ఇది పిత్త, వాత, ప్రకోపమువలన జనించును. (మఱియు నిది వాతజన్యంబైయుండినను వ్యాధిస్వభావమువలన నుష్ణమును సగా సహించుట కశక్యంబైయుండును.)

దంతశర్కరలక్షణము

మలోదంతగతో యస్తు పిత్తమారుతశోషితః,
శర్కరేవ ఖరస్పర్శా సా జ్ఞేయా దంతశర్కరా. 392

తా. దంతగతమలము పిత్త, వాతములవలన శోషించుటచే నిసుకవలె గరగర లాడుచుండినద [illegible] ంబడును.

కపాలికాలక్షణము

కపాలేష్వివ దీర్ణేషు దంతానాంస్సైవ శర్కరా,

కపాలికేతి సా జ్ఞేయా సదా దంతవినాశినీ. 393

తా. పైఁజెప్పంబడిన దంతశర్కర (దంతమలము) చిల్లపెంకులవలె పగిలిన దంతశర్కర యనంబడును. ఇది యెల్లపుడు దంతముల నశింపంజేయుచుండును.

శ్యావదంతలక్షణము

యోసృఙ్మిశ్రేణ పిత్తేన దగ్ధో దంత స్త్వశేషతః,
శ్యావతాం నీలతాం వాపి గత స్సశ్యావదంతకః. 394

తా. రక్తయుక్తపిత్తమువలన దంతములయందంతట కాలినట్లు నల్లగగాని, లేక నీలముగగాని యుండిన శ్యావదంత మనంబడును.

హనుమోక్షలక్షణము

వాతేనతైస్తైర్భావైస్తు హనుసంధిర్విసంహతః,
హనుమోక్షఇతిజ్ఞేయో వ్యాధిరర్దితలక్షణః. 395

తా. వాతసంబంధమువలన, అభిఘాతాదులవలన, జెక్కిటిసంధులువీడిన హనుమోక్ష మనంబడును. ఇది అర్దితలక్షణయుక్తంబై యుండును.

జిహ్వాగతరోగములు

వాతజలక్షణము

జిహ్వానిలేనస్ఫుటితాప్రసుప్తా భవేచ్చశాకచ్ఛదనప్రకాశా,

తా. నాలుకపగిలి మొద్దుపారి (అనఁగా రసజ్ఞానవిహీనంబై) మిట్టభూముల యందు జనించు వృక్షములయొక్క యాకువలె గరగరలాడుచుండిన వాతజిహ్వకమని తెలియవలయును.

పిత్తజలక్షణము

పిత్తేనపీతాపరిదహ్యతేచ దీర్ఘైస్సరక్తైరపికంటకైశ్చ. 396

తా. నాలుక పసుపువర్ణముగలదై దాహయుక్తంబై పొడవై ఎఱ్ఱగనుండు ముండ్లతో వ్యాప్తంబైయుండిన పిత్తజిహ్వకమని తెలియవలయును.

కఫజలక్షణము

కఫేనగుర్వీబహులాచితాచ మాంసోచ్ఛ్రియైశ్శాల్మలికంటకాభైః.

తా. నాలుక జడముగ, బూరుగముండ్లవంటి మాంసపుమొలకలచే కడువ్యాప్తంబుగనుండిన కఫజిహ్వకమని తెలియవలయును.

అలాసలక్షణము

జిహ్వాతలేయశ్శ్వయథుఃప్రగాఢ స్సోలాససంజ్ఞః కఫరక్తమూర్తిః,
జిహ్వాంసతు స్తంభయతి ప్రవృద్ధో మూలేచజిహ్వా ...

తా. కఫరక్తమువలన నాలుకయందు భయంకరమైన వాపుగలిగిన అలసక మనం బడును. ఇది వృద్ధింజెందిన నాలుకయందు స్తంభనమును నాలుకయొక్క మూలమునందు మిక్కుటముగ పాకమును గలుగంజేయును.

⊰ ఉపజిహ్వకలక్షణము ⊱

జిహ్వాగ్రరూపశ్శ్వయథుస్సజిహ్వా మున్నమ్య జాతఃకఫరక్తమూర్తిః,
లాలాకరఃకండుయుతస్సచోష స్సాతూపజిహ్వాకథితాభిషగ్భిః. 399

తా. కఫరక్తమువలన నాలుకకొనవలె వాపుజనించి పొడవై మిక్కుటముగ జొల్లు గార్చుచు దురద, మంటతోడంగూడియుండిన యుపజిహ్వాక మనంబడును.

తాలుగతరోగములు

⊰ కంఠశుండిలక్షణము ⊱

శ్లేష్మాసృగ్భ్యాంతాలుమూలాత్ప్రవృద్ధోదీర్ఘశ్శోథోధ్మాతవస్తిప్రకాశః,
తృష్ణాకాసశ్వాసకృత్తంవదంతి వ్యాధింవైద్యాః కంఠశుండీదనామ్నా.

తా. కఫరక్తములవలన లోదౌడమూలమున నుబ్బినవస్తివలె దీర్ఘమైన వాపు గలిగి దప్పి, దగ్గు, ఉబ్బసమును గలిగియుండిన కంఠశుండి యనంబడును. (కంఠశుండి యన క్రిందినాలుకపడుట.)

⊰ తుండికేరిలక్షణము ⊱

శోథశ్శూలస్తోదదాహప్రపాకీ ప్రాగుక్తాభ్యాంతుండికేరీమతాతు,

తా. కఫరక్తమువలన శూల, పోట్లు, దాహము, పాకము మొదలగువానియుక్త ముగ వాపుగలిగి యడవిప్రత్తికాయయాకారముగలదిగనుండిన తుండికేరి యనంబడును.

⊰ అధ్రువలక్షణము ⊱

శోథస్స్తబ్ధోలోహితస్తాలుదేశే రక్తాజ్ఞేయస్సోధ్రువోరుగ్జ్వరశ్చ.401

తా. లోదౌడయందు రక్తవికారముచే జడముగ, ఎఱ్ఱగనుండు వాపుజనించిపోట్లు తోడంగూడి జ్వరముగలిగిన అధ్రువ మనంబడును.

⊰ కచ్ఛపలక్షణము. ⊱

కూర్మోత్సన్నో వేదనోశీఘ్రజన్మా రోగోజ్ఞేయఃకచ్ఛపశ్శ్లేష్మణాతు,

తా. కఫదోషమువలన తాంబేటివీపువలె నుబ్బుగ, వేదనాయుక్తముగ నుండు వాపు సావకాశముగ జనించిన కచ్ఛప మనంబడును.

⊰ అర్బుదలక్షణము ⊱

పద్మాకారం తాలుమధ్యేతుశోథం విద్యాద్రక్తాదర్బుదంప్రోక్తలింగమ్.

తా. లోదౌడమధ్యముగ రక్తదోషమువలన తామరమిద్దెవలె వాపుజనించి అర్బుద నిదానోక్త రక్తార్బుదలక్షణయుక్తంబైయుండిన అర్బుద మనంబడును.

కపాలికేతి సా జ్ఞేయా సదా దంతవినాశినీ. 393

తా. పైఁజెప్పంబడిన దంతశర్కర (దంతమలము) చిల్లపెంకులవలె పగిలిన దంతశర్కర యనంబడును. ఇది యెల్లపుడు దంతముల నశింపం జేయుచుండును.

శ్యావదంతలక్షణము

యోఽసృఙ్మిశ్రేణ పిత్తేన దగ్ధో దంత స్త్వశేషతః,
శ్యావతాం నీలతాం వాపి గత స్సశ్యావదంతకః. 394

తా. రక్తయుక్తపిత్తమువలన దంతములయందంతట కాలినట్లు నల్లగాని, లేక నీలముగగాని యుండిన శ్యావదంత మనంబడును.

హనుమోక్షలక్షణము

వాతేనతైస్తైర్భావైస్తు హనుసంధిర్విసంహతః,
హనుమోక్షఇతిజ్ఞేయో వ్యాధిరర్దితలక్షణః. 395

తా. వాతసంబంధమువలన, అభిఘాతాదులవలన, జెక్కిటిసంధులువీడిన హనుమోక్ష మనంబడును. ఇది అర్దితలక్షణయుక్తంబై యుండును.

జిహ్వాగతరోగములు

వాతజలక్షణము

జిహ్వానిలేనస్ఫుటితాప్రసుప్తా భవేచ్చశాకచ్ఛదనప్రకాశా,

తా. నాలుకపగిలి మొద్దుపారి (అనఁగా రసజ్ఞానవిహీనంబై) మిట్టభూముల యందు జనించు వృక్షములయొక్క యాకువలె గరగరలాడుచుండిన వాతజిహ్వకమని తెలియవలయును.

పిత్తజలక్షణము

పిత్తేనపీతాపరిదహ్యతేచ దీర్ఘైస్సరక్తైరపికంటకైశ్చ. 396

తా. నాలుక పసపువర్ణముగలదై దాహయుక్తంబై పొడవై ఎఱ్ఱగనుండు ముండ్లతో వ్యాప్తంబైయుండిన పిత్తజిహ్వకమని తెలియవలయును.

కఫజలక్షణము

కఫేనగుర్వీబహలాచితాచ మాంసోచ్ఛ్రితైశ్శాల్మలికంటకాభైః.

తా. నాలుక జడముగ, బూరుగముండ్లవంటి మాంసపుమొలకలచే కడువ్యాప్తంబుగనుండిన కఫజిహ్వకమని తెలియవలయును.

అలాసలక్షణము

జిహ్వాతలేయశ్శ్వయథుఃప్రగాఢ స్సోఽలాససంజ్ఞః కఫరక్తమూర్తిః,
జిహ్వాంసతుస్తంభయతిప్రవృద్ధో మూలేచజిహ్వాభృశమేతిపాకమ్,

తా. కఫరక్తమువలన నాలుకయందు భయంకరమైన వాపుగలిగిన అలసక మనంబడును. ఇది వృద్ధిఁజెందిన నాలుకయందు స్తంభనమును నాలుకయొక్కమూలమునందు మిక్కుటముగ పాకమును గలుగఁజేయును.

ఉపజిహ్వకలక్షణము

జిహ్వాగ్రరూపశ్శ్వయథుస్సజిహ్వా మున్నమ్య జాతఃకఫరక్తమూర్తిః,
లాలాకరఃకండుయుతస్సచోష స్సాతూపజిహ్వాకథితాభిషగ్భిః. 399

తా. కఫరక్తమువలన నాలుకకొనవలె వాపుజనించి పొడవై మిక్కుటముగ జొల్లు గార్చుచు దురద, మంటతోఁడంగూడియుండిన యుపజిహ్వక మనంబడును.

తాలుగతరోగములు

కంఠశుండిలక్షణము

శ్లేష్మాసృగ్భ్యాంతాలుమూలాత్ప్రవృద్ధోదీర్ఘశ్శోథోధ్మాతవస్తిప్రకాశః,
తృష్ణాకాసశ్వాసకృత్తంవదంతి వ్యాధింవైద్యాః కంఠశుండీదనామ్నా.

తా. కఫరక్తములవలన లోఁదౌడమూలమున నుబ్బినవస్తివలె దీర్ఘమైన వాపుగలిగి దప్పి, దగ్గు, ఉబ్బసమును గలిగియుండిన కంఠశుండి యనంబడును. (కంఠశుండి యన క్రిందినాలుకపడుట.)

తుండికేరిలక్షణము

శోథశ్శూలస్తోదదాహ ప్రపాకీ ప్రాగుక్తాభ్యాంతుండికేరీమతాతు,

తా. కఫరక్తమువలన శూల, పోట్లు, దాహము, పాకము మొదలగువానియుక్తముగ వాపుగలిగి యడవిప్రత్తికాయయాకారముగలదిగనుండిన తుండికేరి యనంబడును.

అధ్రువలక్షణము

శోథస్తబ్ధోలోహితస్తాలుదేశే రక్తాజ్ఞేయఃసోధ్రువోరుగ్జ్వరశ్చ.401

తా. లోఁదౌడయందు రక్తవికారముచే జడముగ, ఎఱ్ఱగనుండు వాపుజనించిపోట్లతోఁడంగూఁడి జ్వరముగలిగిన అధ్రువ మనంబడును.

కచ్ఛపలక్షణము.

కూర్మోత్సన్నో వేదనోశీఘ్రజన్మా రోగోజ్ఞేయఃకచ్ఛపశ్శ్లేష్మణాతు,

తా. కఫదోషమువలన తాఁబేటివీఁపువలె నుబ్బుగ, వేదనాయుక్తముగ నుండు వాపు సావకాశముగ జనించిన కచ్ఛప మనంబడును.

అర్బుదలక్షణము

పద్మాకారం తాలుమధ్యేతుశోథం విద్యాద్రక్తాదర్బుదంప్రోక్తలింగమ్.

తా. లోఁదౌడమధ్యముగ రక్తదోషమువలన దామరమిద్దెవలె వాపుజనించి అర్బుదనిదానోక్త రక్తార్బుదలక్షణయుక్తంబైయుండిన అర్బుద మనంబడును.

మాంససంఘాతలక్షణము

దుష్టం మాంసం నీరుజం తాలుమధ్యే
కఫాచ్ఛూనం మాంససంఘాతమాహుః,

తా. లోదౌడమధ్యమున కఫదోషమువలన మాంసము దుష్టంబై యుబ్బి వేదనారహితంబైయుండిన మాంససంఘాత మనంబడును.

తాలుపుప్పుటలక్షణము

నీరుక్స్థాయీకోలమాత్రః కఫాత్స్యా న్మేదోయుక్తాత్పుప్పుటస్తాలుదేశే.

తా. మేదోయుక్తకఫముచే లోదౌడయందు వేదనారహితంబై స్థిరమై, రేగుపండు ప్రమాణముగలదైయుండు వాపుజనించిన తాలుపుప్పుట మనంబడును.

తాలుశోషలక్షణము

శోషోత్యర్థం దీర్యతేచాపి తాలు శ్వాసశ్చోగ్రస్తాలుశోషోఽనిలాచ్చ,

తా. వాతమువలన లోదౌడ మిక్కుటముగ నెండి పగిలి భయంకరమైన శ్వాసము వెడలుచుండిన తాలుశోష మనంబడును.

తాలుపాకలక్షణము

పిత్తంకుర్యాత్పాకమత్యర్థఘోరం తాలున్యేవం తాలుపాకంవదంతి. 404

తా. రక్తప్రకోపముచే లోదౌడ కడుభయంకరముగ పండిన తాలుపాక మనంబడును.

కంఠగతరోగములు

రోహిణీలక్షణము

గళేనిలః పిత్తకఫౌచమూర్ఛితౌ ప్రదూష్యమాంసంచతథైవశోణితం,
గళోపసంరోధకరైస్తథాంకురైర్నిహంత్యసూన్వ్యాధిరయంహిరోహిణీ.

తా. కంఠమధ్యమున వాత పిత్త కఫములు ప్రకోపించి మాంసరక్తములం జెఱచి కంఠము నడ్డగించెడి యంకురముల గలుగంజేసిన రోహిణి యనంబడును. ఇది ప్రాణముల హరింపంజేయును.

వాతజరోహిణీలక్షణము

జిహ్వాసమంతాద్భృశవేదనాస్తు మాంసాంకురాఃకంఠనిరోధనాయే,
సారోహిణీవాతకృతా ప్రదిష్టా వాతాత్మకోపద్రవగాఢయుక్తా. 406

తా. నాలుకయందంతట కడువేదనాయుక్తమైన మాంసపు మొలకలు జనించి కంఠము నడ్డగించుటవలన కంపస్తంభాదికవాతోపద్రవయుక్తంబై యుండిన వాతజరోహిణి యనంబడును.

పిత్తజరోహిణీలక్షణము

క్షిప్రోద్గమా క్షిప్రవిదాహపాకా తీవ్రజ్వరా పిత్తనిమిత్తజాతా,

తా. శీఘ్రముగ జనించి దాహయుక్తంబై శీఘ్రముగ పండుటవలన తీవ్రజ్వరయుక్తంబై యుండిన పిత్తజరోహిణి యనంబడును.

కఫజరోహిణీలక్షణము

స్రోతోనిరోధిన్యపిమందపాకా స్థిరాంకురాయాకఫసంభవాసా. 407

తా. కంఠమార్గము నడ్డగించి చిరకాలముమీఁద పండునదియై కఠినమైన మొలకలు గలదై యుండిన కఫజరోహిణి యని తెలియవలయును.

త్రిదోషజరోహిణీలక్షణము

గంభీరపాకిన్యనివార్యవీర్యా త్రిదోషలింగా త్రితయోత్థితాసా,

తా. గంభీరపాకము (అనఁగా లోనచీము గలదై) ఔషధోపచారముల కశక్యంబైన పూర్వోక్తత్రిదోషలక్షణయుక్తంబై యుండునది త్రిదోషజరోహిణి యనంబడును. (ఇది తత్క్షణమున ప్రాణముల హరింపంజేయును.)

రక్తజరోహిణీలక్షణము

స్ఫోటైశ్చితాపిత్తసమానలింగా సాధ్యాప్రదిష్టారుధిరాత్మకాతు. 408

తా. బొబ్బలవలన వ్యాప్తంబై పిత్తరోహిణీలక్షణయుక్తంబై యుండిన రక్తజరోహిణి యని తెలియవలయును. ఇది సాధ్యము.

కంఠశాలూకలక్షణము

కోలాస్థిమాత్రః కఫసంభవోయో గ్రంథిర్గళే కంటకశూకభూతః,

ఖరస్థిరశ్శస్త్రనిపాతసాధ్య స్తంకంఠశాలూకమితిబ్రువంతి. 409

తా. కంఠమున కఫమువలన రేగువిత్తులయొక్క ప్రమాణముగలగ్రంథి జనించి ముండ్లు, జలశూకములు - వీనివలె వేదనను గలుగంజేయుచు గరగరగ, కఠినముగనుండిన కంఠశాలూక మనంబడును. ఇది శస్త్రసాధ్యంబు.

అధిజిహ్వాలక్షణము

జిహ్వాగ్రరూపశ్శ్వయథుఃకఫాత్తు జిహ్వోపరిష్టాదపిరక్తమిశ్రాత్,

జ్ఞేయోఽధిజిహ్వః ఖలురోగఏష వివర్జయేదాగతపాకమేనమ్. 410

తా. రక్తయుక్తకఫముచే నాలుకకు పైన వాపు జనించి నాలుకకొనవలెనుండిన అధిజిహ్వాక మనంబడును. ఇది పండిన నసాధ్యంబు.

వలయాలక్షణము

బలాసఏవాయతమున్నతం చ గ్రంథిం కరోత్యన్నగతం నివార్య,

తంసర్వదైవాప్రతివార్యవీర్యం వివర్జనీయం వలయం వదంతి. 411

తా. కఫముచే పొడవుగ, నుబ్బుగ నుండు గ్రంథి జనించి దానివలన అన్నవు లోని దిగక సర్వోపచారముల కసర్వాంబై యుండిన వలయ మనియు, గ్రంథాంతరమున ఘటసర్ప మనియు జెప్పంబడును. ఇది యసాధ్యము.

బలాసలక్షణము

గళేతుశోథంకురుతః ప్రవృద్ధా శ్లేష్మాఽనిలౌ శ్వాసరుజోపపన్నం,
మర్మచ్ఛిదం దుస్తరమేనమాహు ర్బలాససంజ్ఞంనిపుణావికారమ్. 412

తా. ప్రకోపించిన కఫవాతములు కంఠమునందు వాపును గలుగంజేయుటవలన నుబ్బసము గలిగి కంఠమునొచ్చుచు మర్మస్థానమును భేదింపుచుండిన బలాస మనంబడును ఇది యసాధ్యము.

ఏకబృందలక్షణము

వృత్తోన్నతోంతశ్శ్వయథుస్సదాహ స్సకండురోపాకమృదుర్గురుశ్చ,
నామ్నైకబృందః పరికీర్తితోఽసౌ వ్యాధిర్బలాసక్షతజప్రసూతః. 413

తా. కంఠమునందు కఫరక్తములు ప్రకోపించుటవలన గుండ్రముగ, ఉబ్బుగ ఒకింత దాహయుక్తముగ, దురదతోగూడినదిగ నుండు వాపు లోన గలిగి యొకింత పండి, ఒకింత మృదువుగ, జడముగ నుండిన ఏకబృంద మనంబడును.

బృందలక్షణము

సమున్నతంవృత్తమమందదాహం తీవ్రజ్వరం బృందముదాహరంతి,
తంచాపి పిత్తక్షతజప్రకోపా ద్విద్యాత్సతోదం పవనాత్మకం తు. 414

తా. కంఠమునం దుబ్బుగ, గుండ్రముగ, తీవ్రదాహయుక్తముగ, జ్వరయుక్తముగ నుండు వాపు జనించిన బృంద మనంబడును. ఇది వాత, పిత్త, రక్తప్రకోపమువలన జనించి పొడుచునటుల వేదనతో గూడియుండును. ఇది బృందమునం దవస్థావిశేషము గలదిగ నుండుటంజేసి వేఱుగ నెన్నంజనదు.

శతఘ్నిలక్షణము

వర్తిర్ఘనాకంఠనిరోధినీయా చితాతిమాత్రం పిశితప్రరోహైః,
అనేకరుక్ప్రాణహరీ త్రిదోషాత్ జ్ఞేయాశతఘ్నీ తుశతఘ్నిరూపా. 415

తా. కంఠమునందు గుండ్రముగ, పొడవుగ, కఠినముగ నుండు వాపు జనించి కంఠము నడ్డగించుట, వాపునందు మాంసపుమొలకలు తీవ్రముగ, మిక్కుటముగ జనించి పోట్లు, దాహము, దురద మొదలగు పలువిధములైన పీడలతో గూడియుండుట, ముండ్లతో వ్యాప్తంబైన ఫిరంగివలెనుండుట - ఈలక్షణములుగలది శతఘ్ని యనంబడును. ఇది ప్రాణముల హరింపంజేయును.

గిలాయులక్షణము

గ్రంథిర్గళేత్వామలకాస్థిమాత్రస్థిరోఽల్పరుగ్యఃకఫరక్తమూర్తిః,
సంలక్ష్యతేసక్తమివాశనం చ సశస్త్రసాధ్యస్తుగిలాయుసంజ్ఞః. 416

తా. కంఠములో కఫరక్తసంబంధమువలన నుసిరికకాయవిత్తువంటి గ్రంథి జనించి కఠినంబై మందవేదనగలదై యన్నము మ్రింగిన ఘారాళముగ దిగకుండునటులం జేసిన గిలాయు వనంబడును. ఇది శస్త్రసాధ్యము.

గళవిద్రధిలక్షణము

సర్వంగళంవ్యాప్యసముత్థితోయ శ్శోథోరుజస్సంతిచయత్ర సర్వాః,
సపర్వదోషోగళవిద్రధిస్తు తస్యైవతుల్యఃఖలు సర్వజస్య. 417

తా. త్రిదోషసంబంధమువలన వాపు కంఠమునం దంతట జనించి పలువిధవేదనలతోఁగూడి విద్రధిని పూర్వోక్త త్రిదోషలక్షణయుక్తంబై యుండిన గళవిద్రధి యనంబడును.

గళౌఘులక్షణము

శోథోమహానన్నజలావరోధీ తీవ్రజ్వరోవాయుగతేర్నిహంతా,
కఫేనజాతౌరుధిరాన్వితేన గళేగలౌఘఃపరికీర్త్యతేఽసౌ. 418

తా. రక్తయుక్తకఫముచే కంఠమున ప్రబలమైన వాపు జనించి యన్నోదకముల లోనఁగ్రోలుట కశక్యంబై తీవ్రజ్వరయుక్తంబై వాతసంచారరహితంబై యుండిన గళౌఘు మనంబడును.

స్వరఘ్నలక్షణము

యస్తామ్యమానశ్శ్వసితిప్రసక్తం భిన్నస్వరశ్శుష్కవిముక్తకంఠః,
కఫోపదిగ్ధేష్వనిలాయనేషు జ్ఞేయస్సరోగశ్శ్వసహాత్స్వరఘ్నః. 419

తా. కంఠమునందు వాతమార్గములు కఫముచే నడ్డగింపఁబడుచుండ పలుమారు నేత్రములకు జీకట్లు గ్రమ్మి యెల్లపుడు శ్వాసమును విడుచుట, స్వరము భేదించుట, గొంతెండుట, ఉమిని బాగుగ మ్రింగుట కశక్యంబగుట - ఈలక్షణములు గలది స్వరఘ్న మనంబడును. ఇది వాతజన్యంబు.

మాంసతానకలక్షణము

ప్రతానవాన్యశ్శ్వయథుస్సుకష్టో గళోఽపరోధంకురుతేక్రమేణ,
సమాంసతానేతి బిభర్తిసంజ్ఞాం ప్రాణప్రణుత్సర్వకృతోవికారః. 420

తా. కంఠమునందు వాపు జనించి క్రమముగ కంఠమున వ్యాపించి యడ్డగించి కడుకష్టమును గలుగంజేయుచు ప్రాణముల హరింపంజేయునది మాంసతానక మనంబడును. ఇది త్రిదోషజనితంబు.

విదారీలక్షణము

సదాహతోదంశ్వయథుంసుతీవ్ర మంతర్గళేపూతివిశీర్ణమాంసం,
పిత్తేనవిద్యాద్వదనేవిదారీం పార్శ్వేవిశేషాత్సతుయానశేతే. 421

తా. కంఠమున పిత్తప్రకోపముచే తీవ్రముగ వాపు జనించి దాహము, పోట్లు అనునానితోడఁగూడి దుర్గంధయుక్తమై మాంసము వీడుచుండిన విదారి యనంబడును. ఇది పరుండెడి పార్శ్వమునందే విశేషముగ జనించును.

సర్వసరలక్షణములు

స్ఫోటైస్సతోదైర్వదనంసమంతా ద్యస్యాచితంసర్వసరస్సవాతాత్,

తా. వాతసంబంధమువలన నోటియందంతట బొబ్బలుగలిగి సూదులతో బొడుచునటుల పోట్లు గలిగియుండిన సర్వసర మని (అనఁగా ముఖపాక మని) తెలియవలయును.

పైత్తికసర్వసరలక్షణము

రక్తైస్సదాహైఃపిటకైస్సపీతై ర్యస్యాచితంచాపిసపిత్తకోపాత్. 422

తా. పిత్తప్రకోపమువలన ముఖమునందెఱ్ఱగ, పచ్చగ నుండు కురుపులు జనించి మంటతోడం గూడియుండిన పైత్తికసర్వసర మని తెలియవలయును.

కఫజసర్వసరలక్షణము

అవేదనైఃకండుయుతైస్సవర్ణై ర్యస్యాచితంచాపిసవైకఫేన. 423

తా. కఫప్రకోపముచే మందవేదన, దురద గలిగి చర్మముతో సమానవర్ణము గల బొబ్బలు నోటిలో వ్యాపించిన కఫసర్వసర మని తెలియవలయును.

అసాధ్యముఖరోగలక్షణము

ఓష్ఠప్రకోపే వర్జ్యాస్స్యుర్మాంసరక్తప్రకోపజాః,
దంతమూలేషు వర్జ్యౌతు త్రిలింగగతిషోషిరా. 424
దంతేషు చ నసిధ్యంతి శ్యావదాలనభంజనాః,
జిహ్వాతలే ష్వలాసశ్చ తాలవ్యేష్వర్బుదం తథా. 425
స్వరఘ్నో వలయో బృందో బలాసశ్చ విదారికాః,
గళౌఘో మాంసతానశ్చ శతఘ్నీ రోహిణీగళే. 426
అసాధ్యాః కీర్తితాహ్యేతే రోగా నవదశైవతు,
తేషు చాపి క్రియాం వైద్యః ప్రత్యాఖ్యాయ సమాచరేత్. 427

తా. ఓష్ఠరోగములలో మాంసజ, రక్తజ, త్రిదోషజము లన 3 రోగంబులును, దంతమూలగతరోగములలో సన్నిపాతము, నాడీసోషిరము అన ౨ రోగంబులును, దంతరోగములలో శ్యావ, దాళన, భంజనము లన 3 రోగంబులును, జిహ్వాకరోగములలో అలస మను నొకరోగంబును, తాలుగతరోగములలో అర్బుద మను నొకరోగం

ను, కంఠగతరోగములలో స్వరఘ్నమ్, వలయ, బృంద, బలాస, విదారిక, గళౌఘ,
ంసతానక, శతఘ్ని, రోహిణి యను ౯ రోగంబులును, ఈచెప్పిన ౧౯ రోగంబు
ాధ్యంబులు. అట్లగుటంజేసి వానియందు జికిత్సం జేయునపుడు కుదురుట, దుర్లభంబని
ి యౌషధము వైద్యుఁ డొసంగవలయును.

తైలాదిలేపనము

తైలం ఘృతం సర్జరసం ససిక్థం రాస్నా గుడం సైంధవగైరికం చ,
పక్త్వాసమాంశందళనచ్ఛదానాం తద్భేదహంతా వ్రణరోపణం చ. 428

తా. నూనె, నెయ్యి, గుగ్గిలము, మైనము, సన్నరాస్నము, బెల్లము, సైంధవ
ణము, కావిరాయి - వీనిని సమభాగములుగ నేకముజేసి తైలము గాచి పెదవులపై
నముచేసిన పెదవిపగుళ్ళు మాని వ్రణమునందు మాంసము నిండును.

రాళాదిలేపనము

రాళంమధూచ్ఛిష్టగుడేనపక్వం తైలం ఘృతంవావినిహంతిలేపాత్,
త్వక్తోదపారుష్యరుజోధరస్యపూయాస్రసంస్రావమపిప్రహాణ్యాత్.

తా. గుగ్గిలము, మైనము, బెల్లము - వీనిలో నూనెగాని, నెయ్యిగాని కలిపి
చి పెదవులపై లేపనముచేసిన చర్మపీడ, గరగరలాడుట, పోట్లు, చీము, రక్తను
సట - వీనిని హరింపంజేయును.

పిత్తోష్ఠరోగచికిత్స

వేధం సిరాణాం వమనం విరేకం తిక్తస్యపానం రసభోజనం చ,
శీతాః ప్రదేహాః పరిషేచనం చ పిత్తోపసృష్టేష్వధరేషుకుర్యాత్. 430

తా. పిత్తవికారముగల పెదవిరోగములయందు సిరావేధనను, వమనము, విరే
ము, కటురసపానము, రసయుక్తభోజనము, శీతకరలేపనము, పిత్తహరౌషధకషా
ములయొక్క పరిషేకయు మొదలగు నుపచారములను జేయవలయును.

సర్వోష్ఠరోగసామాన్యచికిత్స

ఓష్ఠరోగే ష్వశేషేషు దృష్ట్వా దోష ముపాచరేత్,
తేషు వ్రణత్వం యాతేషు వ్రణవ త్సముపాచరేత్. 431

తా. సమస్తమైన పెదవిరోగములయందు దోషానుగుణ్యమైన చికిత్సలను, లేక
ణంబైయుండిన వ్రణచికిత్సలను జేయవలయును,

శీతాదరోగచికిత్స

శీతాదేహృతరక్తేతు తోయం నాగరసర్షపైః,
నిక్వాథ్య త్రిఫలాంవాపి కుర్యా ద్గండూషధారణమ్. 432

తా. శీతాద మనుదంతరోగమున ముసుపటివలెనే రక్తమును దీసి శొంఠి, తెల్లా

వాలు - అనువాని కషాయముతోగాని, త్రిఫలకషాయముతోగాని, [1]గండూషము సేయవలయును.

కాసీసాదిచూర్ణము

కాసీస లోధ్ర కృష్ణా మనశ్శిలా సప్రియంగు తేజోహ్వా,
ఏషాం చూర్ణం మధుయుక్ఛీతాదే పూతిమాంసహరమ్. 433
తైలం ఘృతం వా వాతఘ్నం శీతాదే సంప్రశస్యతే,

తా. అన్నభేది, లొద్దుగ, పిప్పలి, మణిశిల, ప్రేంకణము, వెక్కుడు, లేక వెణు తురుతీగ అనువానిచూర్ణముతో తేనె గలిపి లేపనముచేసినను, లేక వాతహరతైలమునుగాని, లేక ఘృతమునుగాని లేపనముచేసినను దుర్గంధము గలిగి శిథిలమై యుండు మాంసము హరించును.

దంతపుప్పుటచికిత్స

దంతపుప్పుటకేకార్యం తరుణే రక్తమోక్షణమ్. 434
సపంచలవణక్షార సక్షౌద్రః ప్రతిసారణం,

తా. దంతపుప్పుటరోగమున తరుణావస్థయందు రక్తము దీసి పంచలవణముల క్షారమును తేనెతో గలిపి మెల్లగ రుద్దవలయును.

దంతవేష్టచికిత్స

లోధ్రం పతంగం మధుకం లాక్షాచూర్ణైర్మధుప్లుతైః. 435
గండూషే క్షీరిణో యోజ్యా స్సక్షౌద్రఘృతశర్కరాః,

తా. లొద్దుగ, రసకర్పూరము, అతిమధురము, లక్క - వీనిని చూర్ణముచేసి తేనెతో గలిపిగాని, లేక [2]క్షీరవృక్షముల చూర్ణముతో తేనె, నెయ్యి, పంచదార గలిపిగాని గండూషముచేయించిన దంతవేష్టరోగము హరించును.

జీరకాదిచూర్ణము

జరణ లవణ పథ్యా శాల్మలీకంటకానా
మనుదిన మనుఘృష్టం దంతమూలేషు చూర్ణం,
వ్రణదరణరుగస్రస్రావచాంచల్యశోథా
నపనయతి వివస్వా నంధకారానివాశు. 436

తా. జీలకర్ర, ఉప్పు, కరక్కాయ, బూరుగముండ్లు వీనిని సమభాగములుగ చూర్ణముచేసి దానితో ప్రతిదినము దంతములను తోమిన "సూర్యుం డంధకారమును

1 గండూష మన ద్రవపదార్థములను ధరించి యుమ్మివేయుటయు.
2 క్షీరవృక్షము లన మఱ్ఱి, మేడి, రావి, అంబాళము, కలుజువ్వి అనునవి.

పంజేయుభంగి" దంతవ్రణము, దంతపుపగుళ్లు, పోట్లు, రక్తస్రావము, దంతచల వాపు - వీనిని శీఘ్రముగ హరింపంజేయును.

కణాదిచూర్ణము

కణా సింధూత్థ జరణం చూర్ణం తూర్ణం వ్యపోహతి,
సుర్షణా ద్దంతచాంచల్యం వ్యథా శోథాస్రసంస్రవాన్. 437

తా. పిప్పలి, సైంధవలవణము, జీలకఱ్ఱ- వీనిని చూర్ణముచేసి దంతముల రుద్దిన ములు కదలుట, పోటు, వాపు, రక్తస్రావము శీఘ్రముగ హరించును.

భద్రముస్తాదివటికములు

భద్ర ముస్తాభయా వ్యోష విడంగారిష్టపల్లవైః,
గోమూత్రపిష్టై ర్గుటికాం ఛాయాశుష్కాం ప్రకల్పయేత్. 438

తాన్నిదధ్యాన్ముఖేనిశ్యాం చలదంతాతురో నరః,
నాతఃపరతరం కించి చ్చలదంతస్య భేషజమ్. 439

తా. తుంగముస్తెలు, కరక్కాయ, త్రికటుకములు, వాయువిడంగములు, ఈకు-వీనిని గోమూత్రముతో నూరి యుండలుచేసి నీడ నెండించి రాత్రులయందు ఁయం దునిచికొని పరుండిన దంతములు గట్టియగును. దంతచలనమునందు దీనికంటె ఁమయిన యౌషధం బెద్దియునులేదు.

సౌషిరచికిత్స

సౌషిరేద్ధృతరక్తేతు లోధ్ర ముస్తా రసాంజనైః,
సక్షౌద్రై శ్శస్యతే లేపో గండూషే క్షీరిణో హితః. 440

తా. సౌషిర మనురోగమున రక్తముదీసి లొద్దుగ, తుంగముస్తెలు, రసాంజనము వాని చూర్ణమును తేనెలో గలిపి లేపనముచేయుటయు, లేకక్షీరవృక్షకషాయముతో డూషధారణమును చేయించుటయు హితకరంబులు.

పంచలవణాదిచూర్ణలేపము

కాకోదుంబరికాపత్త్రై ర్వ్రణం విస్రావయే ద్భిషక్,
లవణైః క్షౌద్రయుక్తైశ్చ సవ్యోషైః ప్రతిసారయేత్. 441

తా. బ్రహ్మమేడియాకులతో వ్రణమును రుద్ది రక్తమును స్రవింపంజేసి పంచ ణములు త్రికటుకములు అనువానిచూర్ణములో తేనెను గలిపి మెల్లగ దంతముల ందు రుద్దవలయును.

వైదర్భచికిత్స

శస్త్రేణోత్కృత్య వైదర్భం దంతమూలాని శోధయేత్,
[illegible]

తా. వైదర్భ మను దంతమూలరోగమును శస్త్రముతో జీల్చి రక్తస్రావము జేయించుటయేగాక క్షారలేపనమును, సమస్తమైన శీతకరలేపనములను జేయవలయును.

ఉద్ధృత్యాధికదంతం తు తతో వై సముపాచరేత్.
కృమిదంతకవచ్చాత్ర విధిః కార్యో విజానతా. 443

తా. అధికముగ నుండు దంతమును దీసివేసి కృమిదంతచికిత్సలం జేయవలయును.

అధిమాంసకచికిత్స

ఛిత్వాధిమాంసం సక్షౌద్రై రేతైశ్చూర్ణై రుపాచరేత్,
వచా తేజోవతీ పాఠా సర్జకాయావశూకజైః. 444
క్షౌద్రం ద్వితీయం పిప్పల్యా కబలేచాత్ర కీర్తితం,
పటోల నింబ త్రిఫలా కషాయశ్చాత్ర ధావనః. 445

తా. అధిమాంస మను దంతమూలరోగమును ఛేదించి దానిపై వస, వెక్కుడు తీఁగె, అగరుశొంఠి, లేక చిరుబొద్ది, సర్జక్షారము, యవక్షారము అనువానికల్కములోఁ దేనె గలిపిగాని, లేక పిప్పలిచూర్ణములోఁ దేనె గలిపి నోటియందు ధరింపవలయును. మఱియు చేతిపొట్ల, వేప, త్రిఫలములు అనువానికషాయముతోడ అధిమాంసమును గడుగవలయును.

దంతవిద్రధిసామాన్యచికిత్స

విద్రధ్యుక్తం చ విధివ ద్విదధ్యా ద్దంతవిద్రధౌ,
శస్త్రకర్మ నరస్తత్ర కుశలో నైవ కారయేత్. 446

తా. దంతవిద్రధియందు సామాన్యవిద్రధియొక్క సర్వచికిత్సలం జేయవలయునేగాని శస్త్రకర్మను జేయంజనదు.

స్నైహికోత్ర హితో ధూమో నస్యం స్నైహికమేవ చ,
రసారసయవాగ్వశ్చ క్షీరం సాంతానికం ఘృతమ్. 447
శిరోవస్తి ర్హితశ్చాపి క్రమోయశ్చానిలాపహః,

దంతహర్షరోగమున స్నేహయుక్తధూమము, నస్యము, స్నేహయుక్తమధురాదిరసములు, మాంసరసము, యవాగు, పాలు, సాంతానికఘృతము, శిరోవస్తివాతనాశకరచికిత్సలు-వీనిని క్రమముగ జేయవలయును.

కృమిదంతచికిత్స

సీలీ వాయసజంఘా కటుతుంబీ మూలమేకైకమ్. 448
సంచూర్ణ్య దశనవిధృతం దశనకృమిపాతనం ప్రాహుః,

తా. సీలి, వెలుఁగుసంధి, చేదసొర-వీనివేళ్ళను ప్రత్యేకముగ చూర్ణము చేసి దంతమూలయందు దునిమిన క్రిములు నశించును.

శారిబాపర్ణధారణము

పిష్ట్వాచ శారిబాపర్ణం దృఢం దంతేషు ధారయేత్. 449
పతంతి దంతకీటాశ్చ చాంచల్యం హారతి క్షణాత్,

తా. తెల్లసుగంధిపాలాకులను నూరి యుంటచేసి పండ్లయం దదిమి యుంచికొనిన క్రిములు శీఘ్రముగ నూడిపడి దంతములు గట్టియగును.

కాసీసాదిగుటికలు

కాసీసం హింగు సౌరాష్ట్రీ దేవదారు సమం జలైః. 450
గుటికాం ధారయే ద్దంతే కృమిశూలహరాం పరామ్,

తా. అన్నభేది, ఇంగువ, తొవరిమన్ను, దేవదారు-వీనిని సమభాగములుగ నుదకముతో నూరి మాత్రలుచేసి దంతములపై నునిచిన క్రిమిదంతశూాల హరించును.

శర్కరాచికిత్స

అచ్ఛిందం దంతమూలాని శర్కరా ముద్ధరే ద్భిషక్. 451
లాక్షాచూర్ణై ర్మధుయుక్తై స్తదస్తాం ప్రతిసారయేత్,

తా. దంతమూలములయందు నొప్పి గలుగకుండునటుల వానిపైనుండు శర్కర (మలము)ను గీచితీసి పిదప లక్కచూర్ణమును తేనెలో గలిపి మెల్లగ రుద్దవలయును.

కపాలికాచికిత్స

దంతహర్ష క్రియాం చాత్ర కుర్యా న్నిరవ శేషతః. 452
కపాలికా కృచ్ఛ్రతమా తత్రాప్యేషా క్రియాహితా,

తా. (దంతశర్కరయందును) కపాలిక మను దంతరోగమునందు దంతహర్షమునకై చెప్పంబడిన సర్వచికిత్సలం జేయవలయును.

నాడీవ్రణచికిత్స

ఛిత్వా మాంసాని శస్త్రేణ భవేయుః పరితో యది. 453
ఉద్ధృత్య చ దహేచ్చాపి క్షారేణ జ్వలనేన వా,

తా. నాడీవ్రణమునందు చుట్టు మాంసంబుండిన శస్త్రముతో ఛేదించి క్షారముతోగాని, అగ్నితోగాని, కాల్చవలయును.

దంతరోగసామాన్యచికిత్స

దంతరోగేషు సర్వేషు శస్తో వాతహరో విధిః. 454
పక్వం తైలం కవోష్ణం చ శస్తం కబలధారణే,

తా. సర్వదంతరోగములయందును వాతనాశకరచికిత్సలం జేయుటయేగాక వాతహరద్రవ్యయుక్తముగ నూనెను గాచి సుఖోష్ణముగ నోటిలో ధరించుట ప్రశస్తంబు.

లాక్షాదితైలము

తైలం లాక్షారసం క్షీరం పృథక్ప్రస్థమితం పచేత్. 455
ద్రవ్యైః పలమితై రేతైః క్వాథ శ్చాపి చతుర్గుణైః,
లోధ్ర కట్ఫల మంజిష్ఠా పద్మకేసర పద్మకైః. 456
చందనోత్పల యష్ట్యాహ్వై స్తత్తైలం వదనే ధృతం,
దాలనం దంతచాలం చ దంతమోక్షం కపాలికామ్. 457
శీతాదం పూతివక్త్రం చా ప్యరుచిం విరసాస్యతాం,
హన్యాదాశు గదానేతా న్కుర్యా ద్దంతానపి స్థిరాన్. 458
లాక్షాదికమిదం తైలం దంతరోగేషు పూజితం,

తా. నూనె, లక్కరసము, పాలు వీసిని దినుసు కొక్కొక ప్రస్థముచొప్పున గ్రహించి అందు లొద్దుగ, గుమ్ముడు తేకు, మంజిష్ఠ, దామరయగరులు, చందనము, నల్లకలువగడ్డ, అతిమధురము అనువానియొక్క కషాయమును నూనెకు నాలుగింతలు గలిపి లొద్దుగ మొదలగు ద్రవ్యములయొక్క కల్కమును దినుసు కొక్కొకపలము చొప్పున గలిపి చిక్కగ తైలముగాచి నోటియందునిచికొనిన దాలనము, పండ్లు కదలుట, అకాలమున దంతము లూడుట, కపాలికము, శీతాదము, పూతివక్త్రము, అరుచి, నోటి విరసత్వము-వీసిని శీఘ్రముగ హరింపజేయుటయేగాక దంతముల గట్టిపఱచును. ఇది దంతరోగములయందు కడు శ్రేష్ఠంబు.

దంతరోగమునకు అరిమేదాదితైలము

అరిమేదత్వచం క్షుణ్ణాం పచే చ్ఛతపలోన్మితామ్. 459
జలద్రోణేన తత్క్వాథం గృహ్ణీయా త్పాదశేషితం,
తైలస్యార్ధాఢకం దత్వా కల్కైః కర్షమితైః పచేత్. 460
అరిమేదలవంగాభ్యాం గైరికాగరుపద్మకైః,
మంజిష్ఠా లోధ్ర మధుకై ర్లాక్షా న్యగ్రోధ ముస్తకైః. 461
త్వగ్జాతీఫల కర్పూర కంకోల ఖదిరై స్తథా,
పతంగ ధాతకీపుష్ప సూక్ష్మైలా నాగకేసరైః. 462
కట్ఫలేన చ సంసిద్ధం తైలం ముఖరుజం జయేత్,
ప్రదుష్టమాంసం చలితం శీర్ణదంతం చ సౌషరమ్. 463
శీతాదం దంతహర్షం చ విద్రధిం కృమిదంతకం,

దంతస్ఫుటన దౌర్గంధ్యం జిహ్వా తాల్వోష్ఠజాం రుజమ్. 464

తా. ౧౦౦ పలములు నల్లతుమ్మపట్టను దంచి ద్రోణప్రమాణ ముదకములో వైచి కషాయముగాచి చతుర్థాంశము దించికొని వడియగట్టి అందు నువ్వులనూనె 4 అఢకము, నల్లతుమ్మపట్ట, లవంగములు, కావిరాయి, కృష్ణాగరు, పద్మకాష్ఠము, మంజిష్టి, లొద్దుగ, అతిమధురము, లక్క, మఱ్ఱియూడకొనలు, తుంగముస్తెలు, లవంగపట్ట, జాజికాయ, కర్పూరము, తక్కోలపుట్లు, కాచు, నీటిప్ప, ఆరెపువ్వు, సన్నయేలకులు, నాగకేసరములు, గుమ్ముడుతేకు అనువానికల్కములు ఒకొక కర్షముచొప్పునగలిపి చిక్కగ కాచి నోటిలో ధరించిన దంతములయందలి కుళ్ళినమాంసము, దంతములు కదలుట, దంతములు విరుగుట, సౌషిరము, శీతాదము, దంతహర్షము, దంతవిద్రధి, క్రిమిదంతము, దంతపుపగుళ్ళు, దౌర్గంధ్యము, నాలుక, లోదౌడ, పెదవి-వీనియందలి రోగములన్నియు హరించును.

కుష్ఠాదిచూర్ణము

కుష్ఠం దార్వీ లోధ్ర మబ్ద స్సమంగా పాఠాతిక్తా తేజనీపీతికా చ,
చూర్ణంశ స్తంఘర్ష ణేతద్ద్విజానాం రక్తస్రావం హంతికండూంరుజం చ.

తా. చెంగల్వకోష్టు, మ్రానిపసపు, లొద్దుగ, తుంగముస్తెలు, మంజిష్టి, అగరు శొంఠి, లేక చిరుబొద్ది, కటుకరోహిణి, చాగ, పసపు అనువానిచూర్ణముతో దంతములు తోమిన రక్తస్రావము, దురద, పోట్లు హరించును.

జాతీపత్రాదిచూర్ణము

జాతీపత్ర పునర్నవా గజకణా కోరంట కోష్ఠం వచా
శుంఠీ దీప్య హరీతకీ తిల సమం శ్లక్ష్ణం భృశం చూర్ణయేత్,
తచ్చూర్ణం వదనే ధృతం విజయతే దౌర్గంధ్య దంతవ్యథాం
చాంచల్యత్వ మతివ్రణ శ్వయథు రు కండూ కృమి వ్యాపదః.466

తా. జాజికాయలు, గలిజేరు, గజపిప్పలి, గోరింట, చెంగల్వకోష్టు, వస, శొంఠి, ఓమము, కరక్కాయ, నువ్వులు అనువానిచూర్ణమును సమభాగములుగ గలిపి నోటిలో ధరించిన నోటిదుర్గంధము, దంతశూల, దంతములు కదలుట, దంతవ్రణము, వాపు, పీడ, దురద, పురుగులు హరించును.

దంతరోగములయందు పథ్యము

ఫల్లాన్యమ్లాని శీతాంబు రూక్షాన్నం దంతధావనం,
తథాపి కఠినం భక్ష్య దంతరోగీ వివర్జయేత్. 467

తా. పుల్లనిఫలములు, శీతోదకము. రూక్షాన్నము, దంతధావనము, కఠినపదార్థభక్షణము-వీనిని దంతరోగి వర్జింపవలయును.

ఉపజిహ్వికాచికిత్స

ఉపజిహ్వాం తు సంలిఖ్య క్షారేణ ప్రతిసారయేత్,
క్షీరం విరేక గండూష ధూమైశ్చైనా ముపాచరేత్. 468

తా. ఉపజిహ్వికయందు లేఖనక్రియంజేసి క్షారలేపనము, క్షీరపానము, విరేచనము, గండూషము, ధూమపానము అనువానిచే నుపచరింపవలయును.

వ్యోషాదిచూర్ణము

వ్యోష క్షారాభయా వహ్ని చూర్ణ మేతత్ప్రఘర్షణం,
ఉపజిహ్వికశాంత్యర్థ మేభి స్తైలం చ పాచయేత్. 469
గృహధూమారనాళేన క్వాథం సమధు సైంధవం,
పాణినామర్దయేచ్చాస్య ముపజిహ్వా ప్రశాంతయే. 470

తా. ఉపజిహ్వికరోగశమనార్థంబై త్రికటుకములు, యవక్షారము, కరక్కాయ, చిత్రమూలము అనువానిచూర్ణముతో దంతముల రుద్దవలయును. మఱియు పైద్రవ్యములనే తైలముగాచి గండూషము చేయవలయును. మఱియు కషాయము [illegible] గలిపి కాచి అందు తేనె, సైంధవలవణము గలిపి ఉపజిహ్వ [illegible] మర్దనము చేయవలయును.

కంఠశుండ్యాదిచికిత్స

తుండికేర్యాం ధ్రువే కూర్మే సంఘాతే తాలుపుప్పుటే,
ఏషఏవ విధిః కార్యో విశేష శ్శస్త్రకర్మణి. 471

తా. తుండికేరి, ధ్రువము, కూర్మము, సంఘాతము, తాలుపుప్పుటము- వీనియందు శస్త్రకర్మను జేయునెడ క్రిందజెప్పంబడుచికిత్సల విశేషముగ జేయవలయును.

స్నేహస్వేదౌ తాళుశోషే విధిశ్చానిలనాశనః,

తా. తాలుశోషమునందు స్నేహములను, స్వేదనక్రియలను [illegible] నాశక ఔషధసేవనను జేయవలయును.

తాలుపాకేతు కర్తవ్యం విధానం పిత్తనాశనమ్. 172

తా. తాలుపాకమునందు పిత్తనాశకరచికిత్సల జేయవలయును.

గళశుండిఛేదనవిధి

అంగుష్ఠాంగుళిసందంశే నాకృష్య గళశుండికాం,
ఛేదయే న్మండలాగ్రేణ జిహ్వోపరితు సంస్థితామ్. 473

తా. నాలుకపైన జనించియుండు చిరునాలుకను అంగుష్ఠాంగులతో పట్టియీడ్చి శస్త్రముతో ఛేదింపవలయును.

శుండీఛేదనానంతరోపచారము

పిప్పల్యతివిషా కుష్ఠ వచా మరిచ నాగరైః,
క్షౌద్రయుక్తైస్సలవణై స్తతస్తాం ప్రతిసారయేత్. 474

తా. చిరుసాలుకను ఛేదించినపదప పిప్పలి, అతివస, చెంగల్వకోష్టు, వస, మిరియాలు, శొంఠి అనువానిచూర్ణములో తేనె, ఉప్పు గలిపి వ్రేలితో రుద్దవలయును.

రోహిణీసామాన్యచికిత్స

రోహిణీనాం తు సాధ్యానాం హితం శోణితమోక్షణం,
వమనం ధూమపానం చ గండూషో నస్యకర్మ చ. 475

తా. పంచరోహిణులలో సాధ్యంబగు దానియందు రక్తముదీసి వమనము, ధూమపానము, గండూషధారణము, నస్యకర్మ అను నుపచారముల జేయవలయును.

వాతజరోహిణీచికిత్స

వాతజాంతూర్ధ్వతే రక్తే లవణైః ప్రతిసారయేత్,
సుఖోష్ణా స్స్నేహగండూషా న్ధారయేచ్చాప్యభీక్ష్ణశః. 476

తా. వాతజరోహిణియందు రక్తముదీసి లవణముతో రుద్దవలయును. మఱియు సుఖోష్ణముగ స్నేహగండూషమును పలుమారు ధరింపవలయును.

పిత్తజరోహిణీచికిత్స

విస్రావ్య పిత్తసంభూతాం సితా క్షౌద్ర ప్రియంగుభిః,
ఘర్షయే త్కబలో ద్రాక్షా పరూషైః క్వథితైర్హితః. 477

తా. పిత్తజరోహిణియందు రక్తమునుదీసి పంచదార, తేనె అనువానిలో ప్రేంకణచూర్ణము, గలిపి రుద్ది ద్రాక్ష, ఖర్జూరపండు అనువానికషాయమును నోటియందు ధరింపం జేయవలయును.

రక్తజరోహిణీచికిత్స

పిత్తవత్సాధయే ద్వైద్యో రోహిణీం రక్తసంభవాం,

తా. రక్తజరోహిణియందు పిత్తరోహిణీచికిత్సం జేయవలయును.

కంఠశాలూకచికిత్స

విస్రావ్య కంఠశాలూకం సాధయే త్తుండికేరివత్. 478
ఏకకాలే యవాన్నం చ భుంజీత స్నిగ్ధమల్పశః,

తా. కంఠశాలూకమునందు రక్తమును దీసి తుండికేరివలెనే చికిత్సింపవలయును. మఱియు దీనియందొకింత ఘృతయుక్తముగ జేయంబడిన యవాన్నము నొకప్పూట భుజింపవలయును.

కఫజరోహిణీచికిత్స

అగారధూమకటుకైః కఫజాం ప్రతిసారయేత్. 479
శ్వేతా విడంగ దంతీషు తైలం సిద్ధం ససైంధవం,
నస్యకర్మణి దాతవ్యం కబలం చ కఫోచ్ఛ్రియే. 480

తా. కఫజరోహిణియందు కరుధూపము కారముగలయౌషధములతో రుద్దవలయును. తెల్లతులసి, వాయువిడంగములు, దంతివేరు అనువానితో తైలముగాచి యందు సైంధవలవణమును గలిపి నస్యమును నోటియందు ధారణమును జేయించవలయును.

అధిజిహ్వకచికిత్స

ఉపజిహ్వకవచ్చాపి సాధయే దధిజిహ్వకం,

తా. అధిజిహ్వక రోగమునందు ఉపజిహ్వకరోగచికిత్సం జేయవలయును.

ఏకబృందచికిత్స

ఏకబృందం తు విస్రావ్య విధిం శోధనమాచరేత్. 481

తా. ఏకబృందమునందు రక్తస్రావముచేయించి పిదప శోధనవిధిని చేయింపవలయు.

బృందచికిత్స

ఏకబృందమివ ప్రాయో బృందం చ సముపాచరేత్,

తా. బృందమునందు ఏకబృందచికిత్సం జేయవలయును.

గిలాయుచికిత్స

గిలాయుశ్చాపి యో వ్యాధి స్తంచ శస్త్రేణ సాధయేత్. 482

తా. గిలాయువునందు శస్త్రచికిత్సం జేయవలయును.

గళవిద్రధిచికిత్స

సమర్మస్థం తు సంపక్వం ఛేదయే ద్గళవిద్రధిం,

తా. మర్మరహితస్థలములయందు గలిగిన గళవిద్రధి పండియుండినదానిని ఛేదింపవలయును.

సర్వసరసామాన్యచికిత్స

వాతాత్సర్వసరం చూర్ణై ర్లవణైః ప్రతిసారయేత్. 483

తైలం వాతహరై స్సిద్ధం హితం కబలనస్యయోః,
పిత్తాత్మకే సర్వసరే శుద్ధకాయస్య దేహినః. 484
సర్వః పిత్తహరః కార్యో విధి ర్మధురశీతలః,
ప్రతిసారణ గండూష ధూమ సంశోధనాని చ. 485
కఫాత్మకే సర్వసరే క్రమం కుర్యా త్కఫాపహం,

తా. వాతజసర్వసర మనఁగా ముఖపాకమునందు దాని నుప్పుతో రుద్ది వాతనాశకరౌషధయుక్తముగ సిద్ధముజేయఁబడిన తైలముతో గండూష, నస్యములఁ జేయవలయును. పిత్తజసర్వసరమున తొలుత విరేచనమునకొసంగి పిదప పిత్తహరమైన సర్వమధుర, శీతకరచికిత్సలం జేయవలయును. కఫజసర్వసరమున * ప్రతిసారణ, గండూష, ధూమపాన శోధనములను, సర్వకఫహరచికిత్సలను జేయవలయును.

గళరోగచికిత్స

కంఠరోగే ష్వసృఙ్మోక్షై స్తీక్ష్ణై ర్నస్యాదికర్మభిః. 486
చికిత్సక శ్చికిత్సా తు కుశలో త్రిసమాచరేత్,

తా. గళరోగమునందు రక్తమును దీసి తీక్ష్ణకరౌషధముల నొసంగి నస్యాదికర్మల జేయవలయును.

మృద్వీకాదిచూర్ణము

మృద్వీకా కటుకా వ్యోష దార్వీత్వ క్త్రిఫలా ఘనమ్. 487
పాఠా రసాంజనం దూర్వా తేజోహ్వేతి సుచూర్ణితం,
క్షౌద్రయుక్తం విధాతవ్యం గళరోగే మహౌషధమ్. 488

తా. ద్రాక్షపండు, కటుకరోహిణి, త్రికటుకములు, మ్రానిపసపు, లవంగపట్ట త్రిఫలములు, తుంగముస్తెలు, అగరుశొంఠి, లేకచిరుబొద్ది. రసాంజనము, గరిక, వెక్కుడుతీఁగె అనువానిచూర్ణములో తేనె గలిపి గళమునందు లేపనము చేయవలయును. ఇది గొప్పయౌషధము.

యవక్షారాదిగుటికలు

యవాగ్రజం తేజవతీంసపాఠా రసాంజనందారునిశాంసకృష్ణాం,
క్షౌద్రేణకుర్యాద్గుటికాంముఖేన తాం ధారయేత్సర్వగళామయేషు.

తా. యవక్షారము, వెక్కుడుతీఁగె, అగరుశొంఠి, లేక చిరుబొద్ది, రసాంజనము, మ్రానిపసపు, పిప్పలి, అనువానిచూర్ణములో తేనె గలిపి యుంటలుజేసి నోటిలో నునిచికొనిన సర్వకంఠరోగములు హరించును.

ముఖపాకసామాన్యచికిత్స

ముఖపాకే సిరావేధ శ్శిరసశ్చ విరేచనం,
మధు మూత్ర ఘృత క్షీరై శ్శైత్తైశ్చ కబళగ్రహః. 490

---

* కల్క, అవలేహ, చూర్ణ భేదములచే ప్రతిసారణము మూడువిధంబులు. కావున వానిని వ్రేలికొనతో గ్రహించి నాలుకయందుగాని, లేక నోటియందంతటగాని లేపనము చేయుటయ ప్రతిసారణ మనంబడును.

తా. సర్వముఖపాకములయందు సిరావేధనము చేయించి తేనె, గోమూత్రము, నెయ్యి, పాలు, శీతకరపదార్థములు అనువాని *కబళమును ముఖమునందు ధరింపవలయును.

ముఖపాకచికిత్స

పంచవల్కలజః క్వాథ స్త్రిఫలాసంభవోఽథవా,
ముఖపాకే ప్రయోక్తవ్య స్సక్షౌద్రో ముఖధావనే. 491

తా. పంచత్వక్కులకషాయములోగాని, త్రిఫలకషాయములోగాని తేనె కలిపి నోరును గడిగిన ముఖపాకము హరించును.

తిలాదిగండూషము

తిలా నీలోత్పలం సర్పి శ్శర్కరా క్షీరమేవ చ,
సలోధ్రో దగ్ధవక్త్రస్య గండూషో దాహనాశనః. 492

తా. నువ్వులు, నల్లకలువగడ్డ, నెయ్యి, పంచదార, పాలు, లొద్దుగచూర్ణము వీనిని గండూషము చేసిన ముఖపాకము, దాహము శమించును.

యష్టిమధ్వాదితైలము

యష్టీమధు పలమేకం త్రింశ న్నీలోత్పలస్య తైలస్య,
ప్రస్థం తద్ద్విగుణపయో విధినా పక్వంతు నస్యేన. 493
నిశిపద నస్యస్రావం ఉపయతి గాత్రస్య దోషసంఘాతం,
వపుస్స్వర్ణత్వమవశ్యం క్రమశోఽభ్యంగేన జంతూనామ్ 494

తా. అతిమధురము ౧ పలము, నల్లకలువగడ్డలు ౩౦ పలములు, నూనె ౧ ప్రస్థము, పాలు ౨ ప్రస్థములు-ఇటుల వీనినెల్ల నేకముచేసి మందాగ్నిలో తైలముగాచి రాత్రులయందు నస్యముచేయించిన ముఖస్రావము, శరీరమునకు లేపనము చేయించిన శరీరదోషము హరించి బంగారువంటి కాంతి గలుగును.

హరిద్రాదితైలము

హరిద్రా నింబపత్రాణి మధుకం నీలముత్పలం,
తైలమేభి ర్విపక్తవ్యం ముఖపాకహరం పరమ్. 495

తా. పసపు, వేపాకు, అతిమధురము, నల్లకలువగడ్డ అనువానికల్కములో తైలము గలిపి కాచి నోటిలో ధరించిన ముఖపాకము హరించును.

ఖదిరాదిగుటికలు

ఖదిరస్య తులాం తోయ ద్రోణే పక్త్వాష్ట శేషితే,

---

* కబళ మన కల్కాదుల నోటినిండఁబోసికొని నమిలి యుమ్మివేయుటయు.

జాతీకోశేందుపూగైశ్చ చాతుర్జాతమృగాండజైః. 496
పృథక్కర్షమితైః పిష్టైః శ్లేళయిత్వా చణోపమాః,
గుటీః కృత్వా ముఖే ధార్యా సా నిహంత్యఖిలాన్ గదాన్. 497
జిహ్వోష్ఠ దంత వదన గళ తాళు సముద్భవాన్,

తా. నూరుపలముల నల్లతుమ్మపట్టయందొక ద్రోణప్రమాణ ముదకము పోసి యష్టమాంశముగ కషాయము గాచి వడియ గట్టి అందు జాపత్రి, కర్పూరము, మంచి వక్కలు, లవంగపట్ట, ఏలకులు, లవంగపత్రి, నాగకేసరములు, కస్తూరి-వీనిచూర్ణమును దినుసుకు కర్షప్రమాణముచొప్పున గలిపి సెనగగింజలంత మాత్రలుజేసి నోటిలో నునిచి కొని దానిరసమును మ్రింగుచుండిన సర్వముఖరోగములు, జిహ్వారోగములు, పెదవిరోగములు హరించును.

దంతవ్రణలక్షణము

దంతవ్రణం కపోలోత్థం పూయం స్రవతి సంతతమ్. 498
ఏతద్దోషం సువిజ్ఞాయ తతః కర్మ సమాచరేత్, (చరకే)

తా. చెక్కిట వ్రణము పుట్టి యెల్లపుడు చీము గారుచుండిన దంతవ్రణ మని తెలియవలయును. ఈదోషమును బాగుగ నెఱింగి చికిత్సింపవలయును.

వంధ్యాకర్కోటకీలేపనము

వంధ్యాకర్కోటకీమూలం గోమయేన సుసంశ్రుతమ్. 499
అర్కదుగ్ధేన సంమిశ్ర్య మాతపే శోషయేత్త్రిధా,
క్షారార్కదుగ్ధసహితం శోషయేద్గంధలేపనమ్. 500
కపోలదంతవ్రణకం నాశయేన్నాత్ర సంశయః,

తా. గొడ్డుకాకరగడ్డను ఆవుపేడతో వండి బిళ్ళలుగ కోసి జిల్లేడుపాలతో 3 మార్లు భావనజేసి యెండనెండించి పిదప, ఉప్పు, జిల్లేడుపాలు వీనితో భావనజేసి మరల నెండించి గంధము దీసి రెండుమాసములు లేపనముసేయుచుండిన చెక్కిట జనించిన దంతవ్రణము నిశ్చయముగ మానును.

గోక్షురస్వరసం కర్ణే పార్శ్వే దంతవ్రణస్య చ. 501
పూరితం శాంతయేత్త్వర్థ మిత్యుక్తం మునిపుంగవైః,

(అన్యశాస్త్రే)

తా. దంతపార్శ్వమున వ్రణముగలిగిన నాప్రక్కనుండుచెవిలో పల్లేరురసమును పిండిన దంతవ్రణము శమించును. (మఱియు పల్లేరురసమును వ్రణముపై రెండుదినములు పట్టించి పిదప చేతిబీరవిత్తులగంధమునుగాని, చిత్రమూలగంధమునుగాని లేపనముజేసిన

దంతవ్రణము మానును. మఱియు కలిమేశ్వరపు చెక్కగంధమును భక్షణసేయుచు దానిచే వ్రణముపై లేపనము సేయుచుండిన ౨ మాసములలో దంతవ్రణము మానును. పథ్యము- చప్పిడివంటకమును, ఆవుపెరుగును భుజింపవలయును. దంతవ్రణములయందు రసకర్పూరమును ౨ మాసములు సేవింపుచు చప్పిడివంటకమును భుజింపవలయును.

క. తుంటిలపుచెక్క ననుముల, బొందుగ పచనంబు చేసి భుజియింపఁదగు
న్నందుగను మానిపోవును, దందడి నొప్పించుచున్న దంతవ్రణముల్.

గీ. గొడ్డుకాకరచెట్టులగడ్డనూనె, గూడపాకంబు చేసియుఁ గ్రోలవలయు
సంశయం బేల యిదియ నిశ్చయము సుమ్ము, నరుల బాధించు దంత
ణాలు మాను.

గీ. రమ్యమైనట్టి నాగసరంపుగడ్డ, వెన్నగూరిచి సేవింప వివిధదంత,వ్రణ
ములన్నియు మాను భూవలయమందుఁ, జిరతరంబుగఁ బక్ష్యంబు సే
యుచున్న.

దంతవ్రణలక్షణము

వాతేన దంతచలనం రక్తస్రవణ ముచ్యతే. 502
క్రిమిణా పూయ పీడా చ దంతరోగే తథా భవేత్. (సిద్ధరసార్ణవే)

తా. వాతదోషమువలన దంతములు కదలుచు రక్తము స్రవింపుచుండును. క్రిమివలన దంతముల నొప్పి గలిగి చీముగారును.

కాళింగాదిచూర్ణము

కాళింగ చించా విజయామూలం పుంఖ్యశ్వమారకమ్. 503
చలదంతదృఢత్వస్య ప్రత్యేకం దంతధావనాత్, (మాధవనిదానే)

తా. కొడిసెపాల, చింతగింజలు, తక్కిలివేరు, తెల్లవెంపలి, గన్నేరు - వీనిలో దేనినేని నూరి పండ్లు తోముకొనిన కదలుచుండుదంతములు గట్టిపడును.

జాతీ గోరంటపత్రం వా చర్వయేత్ప్రాతరుత్థితః. 504
స్థిరాశ్చలితాదంతా స్తత్కాష్ఠైర్దంతధావనాత్, (ఆయుర్వేదే)

తా. జాపత్రినిగాని, లేక గోరింటాకునుగాని ప్రాతఃకాలమున నమలినను, లేక వానిపుడకలతో దంతధావనము జేసినను, (లేక ములుగోరింట, మామిడి, పచ్చిజిల్లేడు వీనిపుడకలలో దేనితోనేని దంతధావనముచేసినను కదలుచుండు దంతములు గట్టిపడును. మఱియు విడెములో జీడిగింజల గలిపి విడెము సేయుచుండిన కదలుచుండు దంతములు, దంతవ్రణములు, చీముగారుట హరించును. ఇంగువను ఆవు వెన్నతోడ ౬ మాస

ములు సేవింపుచుండిన దంతశూలలు, క్రిమిసంతములు, కదలుచుండుదంతములు, రక్తస్రవంములు హరించును.)

లాంగల్యాదియోగము

తోయేన లాంగలీమూలం పిష్ట్వాంగుష్టే ప్రలేపయేత్. 505
దంతా న్నిర్యాంతి నో చిత్రం కీటకా కౌతుకావహాః.

తా. చెన్నచర్లగడ్డ నుదకముతో నూరి దంతములయందు వ్రేలితో రుద్దిన దంతశూలలు హరించి పురుగు లూడిపడును. (తెల్లకాచును, మైలుతుత్థమును నూరి పండ్లపై బూసి సెగయందుగాచిన దంతములు గట్టిపడుటయేగాక దంతశూలలును హరించును.)

జాతీపత్రాదిచూర్ణము

జాతీపత్ర పునర్నవా గజకణా గోరంట కుష్ఠం వచా
చవ్యం శుంఠి హరీతకీ సమకృతం చూర్ణం ముఖే ధారయేత్,
వాతఘ్నం క్రిమి దంతశూల కఫజం సర్వామయం నాశయేత్
దుర్గంధాదిసమస్తదోషశమనం దంతశ్చ వజ్రాయతే. (మాధవకల్పే)

తా. జాపత్రి, గలిజేరు, గజపిప్పలి, ములుగోరింట, చెంగల్వకోష్టు, వస, చవ్యము, శొంఠి, కరక్కాయలు - వీనిని సమభాగములుగ దంచి చూర్ణముజేసి దంతములయందు లేపనముజేసిన దంతవాతము, క్రిములు, దంతశూల, చీము, రక్తముగారుట, దుర్గంధము, దంతములు గదలుట మొదలగు నుపద్రవంబులన్నియు శమించి దంతములు వజ్రతుల్యంబు లగును.

ముఖరోగమునందు పథ్యము

స్వేదో విరేకో వమనం గండూషః ప్రతిసారణం,
కబళో సృక్స్రుతి ర్నస్యం ధూమ శ్శస్త్రాగ్నికర్మణి. 507
తృణధాన్యం యవా ముద్గా కుళుత్థా జాంగలోరసః,
బహుపుత్రీ కారవేల్లం పటోలం బాలమూలకమ్. 508
కర్పూర నీరం తాంబూలం తప్తాంబుఖదిరోద్ధృతం,
కటు తిక్తౌచ వర్గోఽయం మిత్రం స్యాన్ముఖరోగిణామ్. 509
(మాధవనిదానే)

తా. చెమటదీయుట, విరేచనము, వమనము, గండూషము, ప్రతిసారణము, కబలధారణము, రక్తమోక్షణము, నస్యము, ధూమపానము, శస్త్రకర్మ, అగ్నికర్మ, దూసరి బియ్యము, లేక వెదురుబియ్యము, యవలు, పెసలు, ఉలవలు, జాంగలమాంసము, నేలమునిసిరిక, చల్లపిల్లిగడ్డలు, కాకరకాయ, చేతిపొట్ల, లేతముల్లంగి, పచ్చకర్పూరము, ఇండ్ర

కము, విడెము, నల్లతుమ్మకషాయము, కారము, జేదుగలరసములు - ఇవి ముఖరోగముల యందు పథ్యకరంబులు.

ముఖరోగమునం దపథ్యము

దంతకాష్ఠం స్నాన మమ్లం మత్స్య మానూపమామిషం,
దధి క్షీరం గుడం మాషం రూక్షాన్నం కఠినాసనమ్. 510
అధోముఖేన శయనం గుర్వభిష్యందికారి చ,
ముఖరోగేషు సర్వేషు దివానిద్రాం చ వర్జయేత్. 511

తా. దంతకాష్ఠము, స్నానము, పులుసు, మత్స్యములు, అనూపజంతుమాంసము, పెరుగు, పాలు, బెల్లము, ఉద్దులు, రూక్షాన్నము, కఠినాసనము, బోరగిల పరుండుట, జడాన్నము, సిండివంటకము, పగటినిద్ర - ఇవి ముఖరోగమునం దపథ్యకరంబు లగుటచే వీనిని వర్జింపవలయును.

తుండివ్రణలక్షణము

శోథా పూయం చ వేదశ్చ శల్యపాతం భవేద్యది,
తదేవ మునిభిః ప్రోక్తం తుండివ్రణమితి ధ్రువమ్. (ఆయుర్వేదే)

తా. వాపు, నొప్పి గలిగి చీమును గార్చుచు లోన శల్యముచివికి యూడి శలబారుటయే తుండివ్రణ మని తెలియవలయును. (దీనియందును, మఱియు సర్వవ్రణముల యందును రసఉబ్బ వేయవలయును.

రసఉబ్బ

ఆకల్ల కైలాసురపుష్పశుంఠీ కృష్ణాస్త్రిణిష్కాశ్చరసంద్వినిష్కం,
జ్యోతిష్మతీవై త్రిఫలా గుడస్య దీప్యస్య చత్వారి పలానియోజ్య.
సంమర్ద్యగాఢం ప్రహారద్వయేన ద్వినిష్కమాత్రంచ ఘృతేనఖాద్యం,
సవాయురోగం సహసానిహంతి మర్మస్థితాం గ్రంథియుతాం స్తథైవ.
ఉదుంబరం కాకణకంచ కుష్ఠం కపాలకండూశ్చ తథా నిహంతి. 515

తా. రసఉబ్బ ౨ విధంబులు. అందు అక్కలకఱ్ఱ, ఏలకులు, లవంగములు, శొంఠి, పిప్పళ్లు, అనునవి దినుసుకు మూడేసి నిష్కములు - శుద్ధిజేసిన పాదరసము, వెణుతురు విత్తులు ఇవి దినుసుకు ౨ నిష్కములు - త్రిఫలములు, బెల్లము, ఓమపుపొట్టు ఇవి దినుసుకు నాలుగేసిపలములు- ఇటుల వీసిని రోటిలో నునిచి రెండుఝాములు రెండురోకండ్లతో బాగుగ దంచి ౨ నిష్కములయెత్తుచు నేతియనుపానముతోడ భక్షింపవలయును. ఇటుల శ్లోకోక్తప్రకారముజేసిన నోరుపట్టునుగావున పైయాపథముతోడ చేరెడు మంచి వేపచెక్కగంధమును గలిపి రెండురోకండ్లతో నొకఝాము బాగుగ మర్దించి ౧౪ యుండలుజేసి ౯ దినములు రేపుమాపు వేపచెక్కగంధములో పొదిగి ౨ నిష్కములయెత్తును

తిరియనుపానముతోడ మ్రింగవలయును. ఇదియ మొదటివిధమగు రసఉబ్బ. మఱియు పగంధములో శైద్రవ్యములను, ౧౦ చిన్నములయెత్తు శుద్ధిజేసిన గంధకమును, పావు యజెల్లమును గలిపి రోటిలో నొకరఘాము దంచి ౧౮ యుంటలుజేసి రేపుమాపు ౨ యుంటలచొప్పున ౯ దినములు ఆవునేతితోడ భక్షింపవలయును. ఇదియ రెండవవిధమగు రసఉబ్బ. ఈరెండు రసఉబ్బల సేవించునపుడు విడెముసేయుచు గాలిలేనితావున నుండ వలయును. ౧౦ యవదినమున నూరకుండి ౧౧-వ దినమున ఆవునేతితో దలయంటికొని ప్పుడిపథ్యము సేయుచుండిన వాతరోగములు, మర్మస్థానములయందు జనించిన గ్రంథులు వ్రణములు), ఉదుంబరకుష్టువు, కాకణకుష్టువు, కపాలకుష్టువు, దురద, చకారమువలన ండ, డొక్కమండ, పేరులేనివ్రణములు, ఫిరంగిరోగములు - ఇవియన్నియు మానును. ఈయుబ్బ జేసినపిదప 3 మాసములు పథ్యముగ నుండి పిదప రసకర్పూరమును సేవింప వలయును.)

. వరచిత్రమూలమూలము, మిరియంబును నూనె గూర్చి మేలుగబా కుం, బరవుగఁ గ్రోలినను భగం, దరమండలు మానుచుండు దంతగ దంబుల్.

. మేదినిని జిత్రమూలము మేఁకపాల, వండి తత్క్షీరములుఁ గ్రోల మండలములు, పథ్యముగ ఛాగదుగ్ధాన్నపానములను, గొన్న జను డొక్కమండలకుల మణంగు.

నూతిపుంటిలక్షణము

పక్ష్మమధ్యే తు యజ్జాతం పూయస్రావోఽభవేద్యది,
తన్నామమునిభిః పూర్వైః కూపవ్రణమితి స్మృతమ్. 516

తా. కంటికొలికివద్ద వ్రణముజనించి నీరువలె చీము గారుచుండిన కూపవ్రణ మని మునులు వచించిరి.

౫. ముఱియుచు వజ్రనీలిరసము స్తలియు స్గడువేగ రాగిముం తను గడుమర్దనంబుగ ముదంబునఁ జేసియు నూతిపుంటిపైఁ దనరఁగఁ బెట్టి కట్టియు నుతింబుగ మూరెడుచెక్క మేఁకపా లనయము గ్రోల మానును జనావళిలోచనజాలరోగముల్.

(ఈనూతిపుంటియందు ౮౦ దినములు కట్టుగట్టవలయును)

జంతి, రాజవ్రణలక్షణము

మధ్యే శరావరూపేణ జాతం ఛిద్రశతైర్యుతం,
పూయశూలే ప్రవర్తేతే జంతికావ్రణ ముచ్యతే. 517

తదేవ పృష్ఠే యజ్జాతం రాజవ్రణమితి స్మృతం,

తా. వ్రణమధ్యభాగము మూకుడుయొక్క యాకారముగలదై శతఛిద్రములు గలదై చీమును గార్చుచు శూలతోడం గూడియుండిన జంతికా వ్రణ మనంబడును. ఇదే వీపులో జనించిన రాజవ్రణ మనంబడును.

సీ. మహిసొప్పు తామ్రభస్మంబును గరకకాయలనుసినూరియునలఁదియొకటి
సన్నపావలికూర సరవిగాఁ బాకంబు చేసి కట్టినఁ బనిచేయు నొకటి
యిల్లిపాషాణంబు నిలపైడి జాజిని దంతవ్రణంబుల దాఁప నొకటి
దంతియాకును దెచ్చి ధన్యంబుగానూరి కట్టుగట్టినను బోకడచు నొకటి
గీ. యరయ నీనాల్గువిధములయౌషధముల, వైర మనిపించు జంతికవ్రణ
ముకెల్ల, జగతి నిందుకుఁ బ్రతిచెప్పసాటిలేదు, నరులకెల్లను మాను
నిర్ణయముగాను.

స్నాయుకవ్రణలక్షణము

దేహే గ్రంథిస్తు సంజాతః పూయం స్రవతి నిత్యశః. 518
తదేవ మునిభిః పూర్వైః స్నాయుకవ్రణముచ్యతే,

తా. శరీరమున కణతివలె జనించి గట్టిగ చీము నెల్లపుడు గార్చుచుండిన స్నాయుక వ్రణమని పూర్వికులైన మునులు వచించిరి.

స్నాయుకవ్రణమునకు గంధకతైలము

అథవార్కస్నుహీక్షీరై ర్వస్త్రం లేప్యం తు సప్తధా. 519
గంధకం నవనీతేన పిష్ట్వా వస్త్రంతు లేపయేత్,
తద్వర్తిం దీపితాం కుర్యా ద్దృఢం ధార్యా దధోముఖమ్. 520
తైలం తత్స్రవతే భాండే గ్రాహ్యం యోగేషు యోజయేత్,
తత్తైలం రసమిశ్రం చ నాగవల్లీ దళేన చ. 521
భక్షణే త్స్నాయుకం హంతి సర్వవ్రణహరం స్మృతం,

తా. జమిలివస్త్రమును జిల్లేడుపాలు, బొంతజెముడుపాలు అనువానిలో నేడేసి మార్లు తడిపి యెండించి దానియందు శుద్ధిజేసిన గంధకమును వెన్నతో నూరి పట్టించి వత్తిగజుట్టి దీపమున వెలిగించి తల్లక్రిందుగబెట్టి అందు వడిసెడు గంధకతైలమును గాజు గిన్నెలో దీసికొని ౧ చిన్నములయెత్తును తమలపాకున జరిమి దానిపై చిన్నమెత్తు శుద్ధి జేసినరసము నునిచి వ్రేలితో రాచి యాతమలపాకును భక్షించి విడెముసేయవలయును. ఇట్టుల ౪౦ దినములు రేపుమాపు సేయుచుండిన స్నాయుకవ్రణము మొదలైన సర్వ

వ్రణములు మానును. (మఱియు స్నాయుకవ్రణమున రసయుబ్బనుసగా జేయందగును పథ్యము చప్పిడి.)

స్నాయుకవ్రణచికిత్స

పాతాళగరుడీమూలం పిబేత్ స్నాయుకనాశనమ్. 522

తా. దూసరివేరును నూరి సేవించిన స్నాయుకవ్రణము మానును.

నృమూత్రైః కాంచనీం పిష్ట్వా లేపస్స్నాయుకజిద్భవేత్,
వార్తాకపత్రం నృమూత్రైః పిండంచాశ్వత్థపత్రకే. 523
సంతప్తం బంధయేచ్ఛీఘ్రం శమయేత్ స్నాయుకం కిల,
(ఆయుర్వేదే)

తా. దేవకాంచనపు చెక్కను నరమూత్రముతో నూరి లేపనముజేసినను, లేక వంగాకును నరమూత్రముతో నూరి ముద్దజేసి రావియాకులో నునిచి వెచ్చజేసి గొబ్బున కట్టుగట్టినను స్నాయుకవ్రణము మానును.

స్తనవ్రణలక్షణము

వాతేన కఠినం శుక్లం స్తనం భవతి దారుణమ్. 524
పూర్వోక్తేన ప్రలేపేన సుఖోష్ణేన సుఖావహం,
పైత్త్యాధిక్యే స్తనేరోగే పీడా భవతి దారుణా. 525
మూలేన కరవీరస్య శీతతోయేన పేషయేత్,
స్తనమాలేపయేత్తేన సుఖమాప్నోతి తత్క్షణాత్. 526
రక్తమోక్షశ్చ వా కుర్యాజ్జలూకైశ్శాంతిమాప్నుయాత్,
శ్వయథు శ్శ్యామవర్ణశ్చ స్తనస్యైవ కఫాధికే. 527
మధుయష్టిం కఫేతోయైః పిష్ట్వాలేపే సుఖావహం,
సర్వేషాం స్తనరోగాణాం రక్తమోక్షః ప్రశస్యతే. (సిద్ధరసార్ణవే)

తా. కఠినముగ, తెల్లగ, చూచుటకు భయంకరముగనుండిన వాతజస్తనవ్రణమని తెలియవలయును. దీనియందు పూర్వోక్తలేపనమును సుఖోష్ణముగ జేసిన మానును. స్తనమున కడుపీడ గలిగి వ్రణ మెఱ్ఱనైయుండిన పిత్తజస్తనవ్రణమని తెలియవలయును. దీని యందు గన్నేరువేళ్ళను శీతోదకముతో నూరి లేపనముజేసిన తత్క్షణమున మానును. లేక జలగలతో రక్తమును దీయించినను మానును. వాచి నల్లనైయుండిన శ్లేష్మజస్తనవ్రణమని తెలియవలయును. దీనియందు యష్టిమధుకమును నీళ్ళతోనూరి లేపనము జేయవలయును. సర్వస్తనవ్రణములయందు రక్తస్రావము జేయించవలయును.

స్తనవ్రణచికిత్స

రసం వా శివబీజం వా బలితైలేన మిశ్రయేత్,
నాగవల్లీదళే పిష్ట్వా ఖాదయే త్తదనంతరమ్. 529
తాంబూలచర్వణం కృత్వా లవణామ్లాని వర్జయేత్,
స్తనవ్రణం నిహంత్యాశు నాసారోగే ప్రశస్యతే. 530

తా. పైఁజెప్పంబడిన గంధకతైలమును తమలపాకున బట్టించి దానిపై పూటకు చిన్నమెత్తు శుద్ధిజేసిన ఇంగిలీకమునుగాని, లేక శుద్ధిజేసిన రసమునుగాని నునిచి వ్రేలితో మర్దించి భక్షింపవలయును. ఇటుల ౪౦ దినములు రేపుమాపు సేవించి విడెముజేసిన స్తననాసావ్రణములు మానును. దీనిని సేవించునపుడు ఉప్పును, పులుసును వర్జింపవలయును. (మఱియు రెండుమండలములు ఇంగువను వెన్నలో గలిపి భక్షించిన స్తనవ్రణములు మానును).

క. ఇమ్మహిం గంధకతైలము, తమ్మలపాకునను జరిమి తగఁ జిన్నంబున్
నెమ్మది నింగిలికంబును,దమ్ములము జేయ మానుఁ దగఁ జనుమాదల్.
కరవీరస్య మూలం చ హ్యష్టిమాత్రేణ పేషయేత్,
తత్క్షణా త్స్ఫుటతే రక్తం శస్త్రైర్వా స్ఫోటయేద్భిషక్. 531
(శస్త్రవైద్యే)

తా. గన్నేరువేళ్ళను లొటిపిటమాత్రముతో నూరి ముద్దజేసి కట్టుగట్టినతత్క్షణమున పగిలి రక్తముగారి స్తనవ్రణము మానును. లేక శస్త్రముతో గీచియైనను రక్తమును గార్చిన మానును.

వటాదికషాయము

వటకోదుంబరాశ్వత్థ ప్లక్షకార్జునకత్వచః,
తోయై శ్చతుర్గుణైః క్వాథం పాదశేషం సమాహరేత్. 532
ఏతేన క్షాళయే న్నిత్యం స్రావపూయం హరేత్ స్తనే,

తా. మఱ్ఱి, మేడి, రావి, జువ్వి, ఏరుమద్ది అనువానిపట్టల సమభాగములుగ దంచి దానికి నాలుగింత లుదకము పోసి నాలవభాగముగ కషాయము గాచి వడియగట్టి దానిచే ప్రతిదినము స్తనమాదల గడుగుచుండిన చీము గారుట మానును.

మధ్వాజ్యై ర్దేవదారుం చ పిష్ట్వా వర్తిం ప్రలేపయేత్. 533
పూయం స్రావ్య స్తనే క్షిప్త్వా రోపణం కురుతే క్షణాత్,

తా. దేవదారుచెక్కను తేనె, నెయ్యి వీనితో నూరి వస్త్రమునకు బట్టించి వర్తిజేసి వ్రణమునం దునిచిన గొబ్బున చీముకారు చనుమాదలు మానును. (మఱియు దీని

యందు ధూపతైలలేపనమునుగాని, తామ్రభస్మలేపనముగాని జేయవలయును. చనుమాదలు గడుసైయుండిన రసకర్పూరమును ౨ మండలములు సేవింపవలయును. మఱియు రసఉబ్బను జేయవలయును. పథ్యము చప్పిడి.)

౼ గ్రంథి, విసర్పులయందు శస్త్రకర్మనిషేధము ౼

రక్తమేవాశ్రయ స్తస్య గ్రంథౌ శస్త్రహతే తదా. 534
శామ్యేద్గ్రంథి విసర్పి ర్నసాత్ర కార్యా విచారణా,
కఫవాతౌ శ్వాసకాసౌ శోష హిధ్మాతిసారకాన్. 535
గ్రంథీనాం కురుతే మాలాం రక్తానాం తీవ్రకజ్వరం,
ఇత్యేవం గ్రంథి వైసర్పి మోహ మూర్ఛాం కరోతి చ. 536

తా. గ్రంథులు రక్తాశ్రితంబులై జనించుటంజేసి యాగ్రంథులను, విసర్పిగ్రంథులను శస్త్రముజేయంజనదు. అటు జేసిన నవి శమింపకుండుటయేగాక కఫవాతప్రకోపమువలన శ్వాసకాసములు, శోష, ఎక్కిళ్ళు, అతిసారము, రక్తగ్రంథులయొక్క వరుస తీవ్రజ్వరము, మోహము, మూర్ఛ మొదలగు నుపద్రవములతో గూడి కష్టసాధ్యంబు లగును.

గ్రంథిః పాషాణ కఠినో యది నైవోపశామ్యతి,
అథాస్యదాహ క్షారేణ రక్తంవాథ విమోక్షయేత్. 537
వారిభి స్సేచయే ద్వైద్యః పాకత స్సర్వకర్మణి, (నిత్యనాథీయే)

తా. గ్రంథులు ఱాయివలె కఠినంబులై శాంతిజెందకుండిన వానియందు దాహ, క్షారకర్మలనుగాని, లేక రక్తస్రావమునుగాని జేయవలయును. (అక్షారకర్మ మెద్దియనిన—సర్జక్షారములో క్రొత్తసున్నముగలిపి గ్రంథులనడుమ మూడుబొట్లు నుంచవలయును.ఈప్రకారము మూడుమారులు జేసిన నవి వ్రణంబులగు.వానిపై పెరుగువత్తిని దడిపి వేసిన మానును. లేక వానియందు రక్తమునైనం దీయవలయును. గ్రంథులన—కంతులు. దీనికి జికిత్స - ఉత్తరేణుక్షారము, ఉమ్మెత్తకట్టెలక్షారము, దొగ్గలివేళ్ళక్షారము, నల్లయుప్పికట్టెక్షారము, క్రొత్తసున్నము - వీనిని గలిపి కంతులనడుమ నొకబొట్టును, మూడు దిక్కుల మూడుబొట్లు నునిచిన వ్రణంబులగును. అవి కరగువఱకు పెరుగులో వత్తుల దడిపి వేయవలయును. అవి కరిగినబిదప నీళ్ళవత్తుల వేయవలయును.

౼ గ్రంథులకు బృహత్యాదిలేపము ౼

బృహతీ చిత్రకం వ్యాఘ్రీ కణౌ సిద్ధార్థక స్తథా. 538
స్నేహేన సిద్ధం కార్యంస్యా త్తీక్ష్ణం శుష్కస్య లేపనం,
సంశోష్య బహుశో గ్రంథీ న్విబధ్నీయా త్పునఃపునః. 539

తా. పెద్దములకవేళ్ళు, చిత్రమూలము, నేలములకవేరు, పిప్పలి, తెల్లావాలు- వీనిని నూరి నూనెలో గలిపి వండి కొంచె ముష్ణముగ లేపనముజేసి యెండించి కట్టుగట్టిన గ్రంథులు మానును. ఇటుల పలుమారు జేయవలయును.

పునర్నవాదిలేపము

పునర్నవార్కాభయశిగ్రుమూలగరంజసింధూత్థమహౌషధానాం,
కల్కంప్రలిప్తంపశుమూత్రపిష్టంగ్రంథ్యర్బుదంహంత్యపచించసద్యః.

తా. గలిజేరువేరు, జిల్లేడువేరు, కరక్కాయలు, మునగవేరు, క్రానుగవేరు, సైంధవలవణము, శొంఠి - వీనిని సమభాగములుగ ఆవుపంచితముతో నూరి కల్కముజేసి లేపనముజేసిన గ్రంథి, అర్బుదము, అపచి తత్క్షణమున మానును.

పూతికరంజలేపము

మూలంపూతికరంజస్య చిత్రకం లవణం పరం,
ఉపలేప్య తథాపిష్టం సమస్తగ్రంథిభేదనమ్. (మతాంతరే) 541

తా. నెమలిచెక్క, లేక నెమలడుగుచెక్క, క్రానుగచెక్క, చిత్రమూలము, సైంధవలవణము- వీనిని నూరి లేపనముజేసి కట్టుగట్టిన సర్వగ్రంథులు పగులును.

గళగ్రంథిస్వరూప, తచ్చికిత్స

గళేగ్రంథిశ్చయోజాత స్తన్నామగళగ్రంథికం,
వక్త్రే నఖాగ్రం నిక్షిప్య భిత్త్వా పిప్పలికాం దదేత్. 542

తా. గళములో గ్రంథిజనించిన గళగ్రంథి యనంబడును. దానిముఖమును గోటితో గీచి పిప్పలిచూర్ణముబెట్టిన మానును.

శిరీషాదిలేపము

శిరీషంచ శివాం శిగ్రుం పంచాంగంచ యవస్యచ,
అమ్లతక్రేణ సుపిష్య గళగ్రంథిం హరేత్పరమ్. 543

తా. దిరిసెనపుచెక్క, ఉసిరికకాయ, మునగపువ్వు, దానియాకు, వేరు, పట్ట, విత్తులు, యవక్షారము - వీనిని సమభాగములుగ పుల్లచల్లతో నూరి యుడికించి కంఠమున లేపనముజేసిన గళగ్రంథి (గళమున జనించినకంతులు) మానును.

వ్యోషాదికషాయము

వ్యోషా తిక్తా విషా పాఠా దారు ముస్తా కళింగకా,
గోమూత్రక్వథితా పేయా కంఠగ్రంథివినాశినీ. 544

(మాధవనిదానే)

తా. త్రికటుకములు, చేదుబీరవిత్తులు, అతివస, శిరుబొద్ది, మ్రానిపసపు, తుంగ

ముస్తెలు, వెఱ్ఱిపుచ్చకాయ - వీనిని గోమూత్రముతో నూరి కాచి త్రాగిన గళమునగలిగిన గడ్డలు కంతులు మానును.

ముస్తాదికషాయము

క్వాథస్సముస్తాతివిషేంద్రదారు కళింగపాఠాకటురోహిణీనాం,
గోమూత్రసింహీమధునాచయుక్తంపయోగళవ్యాధిషుసర్వజేషు. 515

తా. తుంగముస్తెలు, అతివస, పాపర, వెఱ్ఱిపుచ్చాకు, శిరుబొద్దివేళ్ళు, కటుకరోహిణి, అడ్డసరము - వీనిని సమభాగములుగ గ్రహించి నూరి, గోమూత్రము, తేనె, పాలు వీనిలో గలిపి కాచి త్రాగిన కంఠమున జనించిన గడ్డలు మొదలగు సర్వరోగములు మానును.

గళకీలస్వరూపము

వాతదోషప్రభవః ప్రకాశతే జాయతేచ గళకీలవర్ధనం,
దుఃఖమన్నమనిశంతు భుజ్యతే ప్యేవముక్తమథవైద్యపారగైః. 546
(చరకే)

తా. వాతము ప్రకోపించి కంఠమును జెందిన గళకీలకము (అనఁగా కప్పనాగురు) జనించును. దానియం దన్నమును భుజించిన దిగక ప్రతిదినము దుఃఖబెట్టుచు వ్రెళ్ళి వచ్చుచుండును. దీనిని వైద్యవేత్తలు గళకీలక మని వచించెదరు.

గళకీలచికిత్సాక్రమము

స్తనయోరథరేఽంగుళి త్రిసంఖ్యా మంతరాహుతభుజశ్చచేష్టయా,
పాతయేచ్చ గళకీలసంభవం వీరపిప్పలిరసశ్చ భుజ్యతే. 547

తా. గళకీలకమున రెండుచనుమొనలక్రింద మూడువేళ్ళలోనుండి రెండుచంకల ప్రక్కలవఱకు సడ్డముగ రక్షవేయవలయును. లోపలికి వీరపిప్పలి, గంధకముల సేవింపం జేయవలయును.

విషముష్ట్యాది లేపము

విషముష్ట్యభయా శుంఠీ మధునా కర్షమాత్రకం,
గళరోగహారం వక్త్రే ధారయే ద్దినసప్తకమ్. (మాధవనిదానే)

తా. విషముష్టిచెక్క, కరక్కాయలు, శొంఠి - వీనిని దినుసు కొకకర్షప్రమాణముచొప్పున గ్రహించి తేనెతో నూరి యేడుదినములు లేపనముజేసిన గళకీలకము నశించును.

సైంధవలవణ లేపము

లేపయే ద్వానుదుగ్ధేన సైంధవం గళకీలనుత్. 549

తా. జిల్లేడుపాలతో సైంధవలవణమును నూరి లేపనముజేసిన గళకీలకము నశించును.

క. ఆదొండవేరు గంధము, పాదుగ నావాలముద్ద భక్షణసేయన్
వేదేశునికృపచేతను, నాదము లేనట్టికప్పనాగురుమానున్.

ఆస్యస్ఫోటలక్షణ, తచ్చికిత్స

ఆస్యస్ఫోటశ్చ విజ్ఞేయో లక్షణై ర్భిషజోత్తమైః,
చందనం ఘనసారశ్చ హ్యాస్యస్ఫోటవినాశనమ్. (చరకే) 550

తా. నాలుకవిచ్చి పొక్కులవలె పొక్కిన ఆస్యస్ఫోట మనంబడును. దానియందు మంచిగంధములో ౨ వీసములయెత్తు పచ్చకర్పూరమును జేర్చి నేతితో సేవించిన ఆస్య స్ఫోటము మానును.

ఆస్యస్ఫోటలక్షణము

వాతాజ్జిహ్వోష్ఠయోశ్చైవ స్ఫోటభిన్నత్వమాప్నుయాత్,
తన్నామమునిభిః ప్రోక్త మాస్యస్ఫోటకసంజ్ఞికమ్. (ఆయుర్వేదే)

తా. వాతదోషమువలన నాలుక, పెదవులు పొక్కినను, లేక పగిలినను ఆస్య స్ఫోటక మని మునులు వచించిరి.

ఆస్యస్ఫోటకచికిత్స

భల్లాతకీరసంచూర్ణం గళస్ఫోటే ప్రలేపయేత్,
లవణం గృహధూమంచ క్వాథయే త్కాంజికేనతు. 552
గండూషం క్షౌద్రసంయుక్తం గళస్ఫోటహరం పరం,

తా. జీడిచెక్కరసముతో సున్నమును నూరి లేపనముజేసిన ఆస్యస్ఫోటము హరించును. మఱియు ఉప్పు, కరుధూపము-వీనిలో కలిపోసి కషాయముగాచి తేనె గలిపి గండూషముజేసినను (పొట్లపండు, పిప్పలి వీనిని గండూషముజేసినను) ఆస్యస్ఫోటము హరించును.

గైరికాంబు ఘృతం తైలం సర్జ సైంధవ సిక్థకమ్. 553
వీరణంచ యథాపక్వ మాస్యస్ఫోటవ్రణాపహం,

తా. కావిరాయి, కురువేరు, నెయ్యి, నూనె, గుగ్గిలము, సైంధవలవణము, మైనము, వట్టివేరు-వీనిని పక్వముగవండి పెదవులపైఁబూసిన పగుళ్ళ(పొక్కులు), వ్రణము మానును.

సిక్థకాదిలేపము

సిక్థకం ధూపకం తుత్థం కటుతైలం విపాచితమ్. 554

ఓష్ఠపీడాదికం హంతి లేపనం వేదనాపహం,

తా. మైనము, గుగ్గిలము, మైలుతుత్థము-వీనిని ఆవనూనెతో వండి పెదవుల యందు బూసిన పగుళ్ళు, పొక్కులు, వేదన మానును. (పెదవిరోగములయందు శ్లీపద రోగచికిత్సం జేయవలయును. రసకర్పూరము సేవింపవలయును. మఱియు రస ఉబ్బను వేయవలయును.)

కీలకలక్షణము

జఘనేచ కటౌ గ్రంథిర్మాంసమాప్నోతి నవ్యథా. 555
ఆననే గుద పార్శ్వేచ సర్వాంగే పిటికా భవేత్,

తా. పిఱుదు, నడుము, భుజశిరములు, ముఖము, గుదపార్శ్వములు, సర్వాంగములు-వీనియందు గ్రంథులు జనించి నొప్పిలేకుండిన పులిపిర్లని తెలియవలయును.

అశ్వత్థాదిలేపము

అశ్వత్థస్యత్వచోభస్మ చూర్ణేన సమమిశ్రితమ్. 556
నవనీతం ద్వయోస్తుల్యం మర్ద్యం తేన విలేపయేత్,
ఆననే గుదపార్శ్వేచ కటిస్థాః పిటికా జయేత్. 557

తా. రావిచెక్కలబూడిదె, సున్నము-వీనిని సమభాగములుగ గ్రహించి ఈ రెంటికిసమముగ వెన్నగలిపి మర్దించి ముఖము, గుదపార్శ్వము, నడుము-వీనియందు లేపనము జేసిన పులిపిర్లు మానును. మఱియు నక్కపీటాకురసమును లేపనము జేసిన పులిపిర్లు మానును.)

కీలకలేపనములు

ఏవంచించారసైః పిష్టం సైంధవం లేపయేత్ర్యహం,
శిగ్రుమూలత్వచస్తోయైః పిష్ట్వా లేపేన తం జయేత్. 558
పిష్ట్వా కందూం నిహంత్యాశు చిత్రకం వా గవాంజలైః,
నరమూత్రేణ సర్పాక్షీ పిష్టా లేపేన తాం జయేత్. 559

తా. చింతాకురసముతో సైంధవలవణమును నూరి 3 దినములు జేసి లేపనమునను, మునగవేరుపట్ట నుదకముతో నూరి లేపనముజేసినను, పులిపిర్లు మానును. మఱియు చిత్రమూలమును గోమూత్రముతో నూరి లేపనము జేసిన పులిపిర్లు, దురద శీఘ్రముగ మానును. సర్పాక్షిని నరమూత్రముతో నూరి లేపనముజేసిన పురిపిర్లు మానును.

కాలస్ఫోటాదికలక్షణము

కాలస్ఫోటో విషస్ఫోట స్సద్యోహాన్యాత్సవేదనః,
కక్షగ్రంథిర్గళగ్రంథిః కర్ణగ్రంథిశ్చ నాశయేత్. 560

ఆస్యజం స్ఫోటకం తీవ్రం రసభస్మచ నాశయేత్,

తా. కాలస్ఫోటము, విషస్ఫోటము జనించిన తత్క్షణముననే మంటను, వేదనను గలుగంజేయును. చంకలో వ్రణముపుట్టిన కక్షగ్రంథి యనంబడును. కంఠమున వ్రణము పుట్టిన గళగ్రంథి యనంబడును. చెవిమడతయందు వ్రణము పుట్టిన కర్ణగ్రంథి యనంబడును. ఇవి యన్నియు మృత్యుప్రదంబులు. నోట వ్రణముపుట్టిన ఆస్యస్ఫోట మనంబడును. ఇది నివర్తించుటకై శ్లీపదరోగమున జెప్పంబడు రసభస్మమునుగాని, లేక రసకర్పూరమునుగాని అనుపానముతోడ సేవింపవలయును. (లేక రసఉబ్బనేని జేయవలయును.)

కాలస్ఫోటహరలేపనము

గుంజాపత్ర సితా యష్టి గవాంక్షీరేణ పాయయేత్. 561
కాలస్ఫోటం నిహంత్యాశు మజ్జావా పుత్రజీవికా,

తా. గురిజాకు, పంచదార, యష్టిమధుకము-వీనిని నూరి ఆవుపాలతో సేవించినను, లేక పుత్రజీవిగుజ్జును నూరి లేపనము జేసినను, కాలస్ఫోటము శీఘ్రముగ మానును.

విషస్ఫోటహరలేపనము

పుష్యార్కే కాకతుండ్యాస్తు మూలమాదాయ భక్షయేత్. 562
క్షౌద్రేణ స్ఫోటకం హంతి కింవా ముండీరసం పిబేత్,

తా. పుష్యమినక్షత్రము భానువారమునాడు గురిజవేరును దెచ్చి దంచి చూర్ణముజేసి తేనెతో సేవించినను, లేక బోడతరరసమును ద్రాగినను విషస్ఫోటకవ్రణములు మానును.

దంతికొనలు, ౭ మిరియాలు-వీనిని ౭ నూనెబొట్లతో నూరి అరమండలము సేవించిన కక్షగ్రంథియందు సోనవలె నీరు గారును. పిదప ౧౦ చిన్నములయెత్తు మంచి ఇంగువను ఆవువెన్నలో గలిపి రెండుమండలములు సాయంప్రాతఃకాలముల సేవింపుచుండిన కక్షగ్రంథి మానును. ఇటులనే గళగ్రంథి, గండమాల, కర్ణగ్రంథి అనువానియందును ఇంగువను సేవింపందగును.

(రసము, గంధకము, మైలుతుత్థము, కాచు-వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి గజ్జేరాకురసముతో మర్దించి యెండించి చూర్ణముజేసి ఆవునేతితో గలిపి కాకియీకతో లేపనముజేయుచుండిన చెవిమడతయందు జనించిన వ్రణము మానును. ఆస్యస్ఫోటకములయందు రసకర్పూరమును ౨ మండలములు సేవించిన ఆస్యస్ఫోటకము హరించుటయేగాక పైఁ జెప్పఁబడిన సర్వవ్రణములు హరించును. పథ్యము-చప్పిడిషంటకములు భుజింపవలయును.)

॥ శ్లీపదరోగనిదానము ॥

ప్రస్థితో వంక్షణే వాపి రధఃకాయే కఫోల్బణః. 563
దోషజ స్సాస్రవ శ్శోఫ శాలీనా మాకృతి స్తథా,
మేదోమాంసాశ్రితం శోఫం పాదే శ్లీపదముచ్యతే. 564
(మాధవనిదానే)

తా. కఫాధిక్యముగల వాతపిత్తశ్లేష్మములవల్ల గజ్జలయందు వాపు జనించి శరీరాధోభాగమున వ్యాపించి స్రావమునుజేయునట్టి వడ్లగింజల యాకృతిగల కురుపులతో వ్యాప్తంబై మేదోమాంసాశ్రితంబై పాదములయందు వ్యాపించిన శ్లీపద మనంబడును. (మఱియు "తచ్ఛ్లీపదం స్యాత్కరకర్ణనేత్ర శిశ్నౌష్ఠనాసాస్వపి కేచిదాహుః" అను గ్రంథాంతరవచనప్రకారము శ్లీపదము హస్తము, కర్ణము, నేత్రములు, మేఢ్రము, పెదవి, నాసికము అనువానియందును జనించు నని కొందఱు వచించి రనుట.)

॥ శ్లీపదరోగలక్షణము ॥

శ్లీపదం పాదవల్మీకం తత్ర రక్తం విమోక్షయేత్,
భక్షయే త్సూరణవటీ మర్శోరోగచికిత్సకే. (అన్యశాస్త్రే) 565

తా. కాలు పుట్టవలె పెరిగిన శ్లీపదరోగ మనంబడును. దీనియందు రక్తమును దీయవలయును. మఱియు అర్శోరోగమునందలి సూరణవటికముల సేవించిన శ్లీపదము మానును. (ఈసూరణవటికములు అర్శోరోగప్రకరణమున జెప్పంబడియున్నయది.)

అత్యంతస్థూలజంఘోరు శ్లీపదోఽసౌ భిషగ్వరైః,
అతిస్థూలతరం కృష్ణం వల్మీకమితి కీర్తితమ్. 566

తా. పిక్కలు, తొడలు, మిక్కుటముగ లావైయుండిన శ్లీపద మనంబడును. దానినే తొడారుగడ్డ యనియు వచించెదరు. పిక్కలయందుగాని, తొడలయందుగాని మఱియును లావుగలిగి నల్లనై యుండిన వల్మీక మనంబడును.

(హస్తపాదములు పగిలి దురదగలిగియుండిన శ్లీపద మనంబడును. ఇది నివర్తించుటకై గంధకతైలమును సేవింపవలయును. బోడతరరసమును సేవించిన కాళ్ల, చేతులపగుళ్లు మానును. హంసపాదియాకురసము పావుసేరు, మేకనెయ్యి సౌటాకు, మిరెయములు ఒకతులము గలిపి సేవించిన కాళ్ళు చేతులు పగుళ్లు మానును. మఱియు వీనియందు గుగ్గిల తైలమునుగాని, గౌరీ పాషాణము, వేపాకొనలు-వీనిని నూరిగాని మూడుదినములు లేపనము సేయవలయును. మఱియు ప్రతిదినము తప్పక వేపాకు నుడికించి కట్టవలయును.)

॥ శ్లీపదలక్షణము ॥

కరపాదౌ యదాకృష్ణౌ కండూతి స్స్ఫోటసంభవః,
తుషాచర్మ యదాజాతం తదేవ శ్లీపదం స్మృతమ్. 567

తా. చేతులు కాళ్ళు నల్లనై దురదతోగూడి పగిలి చర్మము పొట్టువలె రాలు చుండిన శ్లీపద మని తెలియవలయును.

శ్లీపదచికిత్స

విశ్వాకణాభ్యాంక్వథితం గుళూచ్యాశ్శృతంసుదారుక్వథితంపిబేద్వా,
సమూత్రకంశ్లీపదకంనిహన్యాత్ సిద్ధార్థకాస్తస్యహితఃప్రలేపే. 568
(భావప్రకాశే)

తా. శొంఠి, పిప్పలి, తిప్పతీఁగె అనువానికషాయములోగాని, లేక దేవదారు చెక్కకషాయములోగాని తేనె గలిపి సేవించి తెల్లావాలను నూరి లేపనముజేసిన శ్లీపదము హరించును.

అభయాదిలేపము

అభయా సర్షప నాగర హింగు వచా శిగ్రు రవిమూలైః,
దినకర పయసా పిష్టైః శ్లీపదనాశాయ లేపనం స్యాత్. 569

తా. కరక్కాయలు, తెల్లావాలు, శొంఠి, ఇంగువ, వస, మునగ, జిల్లేడువేరు వీనిని సమభాగములుగ గ్రహించి జిల్లేడుపాలతో నూరి లేపనముజేసిన శ్లీపదము హరించును. (లేక గుగ్గిలతైలమును లేపనముజేసిన శ్లీపదము హరించును. మఱియు నిది నివర్తించుటకై గంధకకల్పమును సేవింపందగును. దీనియందు ఎడమచేతి పెద్దనవ్రేలి గుంట కడ్డముగ ఏడేండ్ల ప్రాతప్రత్తికట్టెనుగాల్చి రక్ష వేసిన శ్లీపదము మానును.)

ఖదిరం సల్లకీ దారు సక్షౌద్రం హరితాళకం,
గవాంమూత్రైః స్సమం పిష్ట్వాపిబేచ్ఛ్లీపదశాంతయే. 570

తా. ఖదిరసారము, అందుగు, దేవదారు, శుద్ధిజేసిన తాళకము—వీనిని సమభాగములుగ గోమూత్రముతో నూరి తేనెగలిపి సేవించిన శ్లీపదము హరించును.

రసకర్పూర మమృతం సేవయే త్సకలామయే,
వంధ్యా చ లభతే గర్భం మృతవంధ్యా చ రక్షయేత్. 571
(మాధవనిదానే)

తా. రసకర్పూరము అమృతతుల్యంబగుటచే సర్వరోగముల హరింపంజేసి గొడ్రాలకు, మృతవంధ్యలకు గర్భధారణమున్నూ గలుగంజేయును. (కావున రసకర్పూరము తులము, బెల్లము నాటాకుప్రమాణము - ఈరెంటెని ఖల్వములో నునిచి రెండుఝాములు మర్దించి ౬౦ మాత్రలుజేసి ౪౦ దినములు ఆవునేతితో సాయంప్రాతఃకాలముల మ్రింగి విడెము సేయవలయును. పథ్యము - వరివంటకము, మేకచల్ల, ఆవుపాలు - వీనిని భుజింపవలయును, ఇటుల పథ్యముగనుండి యొకమండలముగాని, లేక రెండుమండల

ములుగాని, ఔషధమును సేవింపుచుండిన ఫిరంగిరోగములు, వ్రణములు, లూతవ్రణములు, భగందరములు, పురుషునికి జనించెడు పుండ్లు, దంతవ్రణములు, బహువిధవ్రణములు, గ్రంథులు, శలపాశేవ్రణములు, చనుమాదలు, పుండ్లు, నూతిపుండ్లు, కాళ్ళు, చేతులు పగిలి దురదగలరోగములు, నొప్పితోగూడియుండు వాతములు, శూలతోగూడియుండు నేత్రవాతములు, నాలుక నాశ్రయించిన రోగములు, మేఢ్రవ్రణములు, మర్మస్థలమున బుట్టిన వ్రణములు-ఇవి యన్నియు హరించుటయేగాక ఫిరంగివ్యాధులుగల స్త్రీలు గర్భోత్పత్తియైనను నాలవమాసములోపల ప్రతిదిన మొకపూట పైయౌషధములో నొకమాత్రను ఆవునేతితోడ చప్పిడిపథ్యముగనుండి ఒకమాసమువఱకు సేవింపఁ జేసిన ఆస్త్రీయును, గర్భస్థశిశువును నిరోగులై సుఖముగ నుందు రని రసరత్నాకరమునందు జెప్పఁబడియున్నది.)

సీ. అవనిపైఁ దిప్పతీఁగాకురసంబును గోఘృతంబును గొని కూర్చి వండి
చేతలాంశాకును జెన్నుగ శోధించి గోఘృతంబునుగొని కూర్చి వండి
రేగొట్టిచెక్కను బాగుగఁ దెప్పించి గోఘృతంబునుగొని కూర్చి వండి
పెద్దమ్రాన్చెక్కను బేర్మితోఁ దెప్పించి గోఘృతంబునుగొని కూర్చి వండి
గీ. యిట్టియౌషధములయందు నేదియైన
సిందురంబున సేవింప స్త్రీలకెల్ల
చెడ్డవ్యాధులు మైఁబోని బిడ్డలెల్ల
బ్రతుకకుండిన శిశువులు బ్రతుకుచుంద్రు.
సీ. తనరు వాలుడుతైలమును వేప యీనెల
రససిందురము గూర్చి మెసగ నొకటి
మేలువెల్తురువేళ్లు మిరియంబు నెయ్యిని
సిందురంబును గూర్చి సేవనొకటి
మునుసిందురము కోలముక్కియు మిరియంబు
బంచదారయుఁ జేర్చి పాన మొకటి
కారనుములు సూడుగపువేరు గోఘృతం
బున వండి సిందురంబునను నొకటి
గీ. భార్గి యావాలు గోఘృతంబునను వండి
సిందురంబును గూర్చి భక్షింప నొకటి